<	మొనవైపున నున్నది జన్యరూపమనిగాని, పరిణత రూపమనిగాని అర్థము. రెండవ వైపున నున్నది సమీప మాతృక గాని, ప్రాచీన రూపము గాని కావచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ భాగము

1. ఐతిహాసిక ముఖబంధము

2. పూర్వలాక్షణికుల కృషి-
విహంగావలోకనము

3. ధ్వనిపరిణామ చరిత్రము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఐతిహాసిక ముఖబంధము

"సర్వజ్ఞం తదహం వందే పరంజ్యోతి స్తమోపహమ్
ప్రవృత్తా యన్ముఖాద్దేవీ సర్వభాషా సరస్వతీ"

—నాగవర్మ కృత కర్ణాటకభాషాభూషణమ్.

ప్రవేశిక

నిత్య ప్రవర్ధమానము మానవ సమాజము. దాని భావ ప్రకటన సాధనములలో భాష యనునది అత్యంతము శక్తిమంతము. ఇది పరంపరీణము, పరిణామ శీలము. ప్రపంచమునందలి యే భాష యందయినను పదజాలము నిసర్గము (indigenous), ప్రతిదేయము (borrowed) అని ద్వివిధా విభక్తము. మూల భాష నుండి పైతృకముగా సంక్రమించిన శబ్దరాశి నిసర్గము, తదితరము సమస్తము ప్రతిదేయము. పరిసరస్థములగు సజాతీయ సోదర భాషల (cognate languages) నుండి గాని, సమీపవర్తి విజాతీయ భాషలనుండి గాని, మత వాణిజ్య రాజకీయ సాంస్కృతికాది సంసర్గ సంబంధముల మూలమున దూరవర్తి సజాతీయ విజాతీయ భాషలనుండి గాని ఎరవు తెచ్చిన శబ్ద సముదాయము ప్రతిదేయము. పైతృకము శుద్ధ దేశీయము, ప్రతిదేయము సర్వము అన్యదేశీయము. నిసర్గ శబ్దసంపదకు తోడు సంసర్గవశమున సంక్రమించిన శబ్ద సామగ్రియును ఒక భాషను సర్వసంపన్నము గావించుననుట సత్యసమ్మతమగు ప్రతిపాదనము. ద్విభాషా వ్యవహారమునకు గాని, బహుళ భాషా వ్యవహారమునకు గాని విభిన్న భాషా సంఘర్షణమే మూలము. పాలక పాలిత సంబంధము నను సంధించియు మతవాణిజ్యాది సాహచర్యముల ననువర్తించియు, సమీప వర్తిత్వము ననుసరించియు రెండు భాషలకు సంసర్గము సంభవించినపుడు పరస్పరము భాషా విషయకములైన ఆదాన ప్రదానములు ప్రవర్తిల్లుటయు, సంసర్గ స్వరూప స్వభావములకు అనుగుణములగు భావములను బోధించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదములే ప్రచురముగా వినిమయములగుటయు సర్వసామాన్యము. భాషల సంసర్గము నందలి ప్రాథమిక దశలో అమూర్త (abstract) పదార్థ బోధకము లగు పదముల కంటె మూర్త (visible or concrete) పదార్థ బోధకములగు పదములే ప్రాయికముగా ప్రతిదేయములగుట సార్వత్రిక లక్షణము. అనగా ఆ దశలో భావ ప్రధానములగు పదముల కంటె వస్తు ప్రధానములగు పదములకే ప్రాచుర్యము మిక్కుటమని తాత్పర్యము.

చర్చావిషయ ప్రస్తావన

సమాజ వ్యవస్థలో ఆయా వస్తువుల ఆవశ్యకతను బట్టియు, ఆయా భావముల ప్రాబల్యమును బట్టియు తత్తద్బోధకములగు పదముల వ్యవహార యోగ్యత ఆధారపడియుండుననుట సహృదయ ప్రతీతి ప్రసిద్ధము. పరిణామ శీలమగు సమాజమున రుచి భేదమువలన వీని ప్రాధాన్యము క్షీణించినను, తద్బోధకములుగా శక్తిమత్తరములగు పదములు మఱియొక భాషనుండి సంక్రమించినను పూర్వ వ్యవహారమున నుండినవి వ్యవహార విదూరములగుటయు, నూతన పదములు విపుల ప్రచారము నందుటయు చారిత్రక సత్యము. ఒకొక్కప్పుడు ఒక కొన్ని పదములు క్రొత్త యర్థములను గాని విశేషార్థములను గాని సంతరించుకొనియు, ఒక కొన్ని పదములు వర్ణ లోపాది వికారములకు లోనయి క్రొత్త రూపును గైసేసికొని అర్థ విపరిణామమునందియు లేక అందకయు వ్యవహార రంగమున ప్రత్యక్షమగుటయు సంభావ్యము. దేశీయము, ప్రతిదేయము అను విచక్షణతో నిమిత్తము లేక వ్యవహార వశమున గల శబ్ద సామస్త్యమునకంతకు ఈ పరిణామము సర్వ వ్యాపక సూత్రము. ఆర్య ద్రావిడ భాషా వ్యవహర్తల ప్రత్యక్ష పరోక్ష సంసర్గములు కారణముగా ఆయా జాతుల వాగ్వ్యవహారములలో పరస్పర వినిమయము జరిగినదని పరిశీలకుల నిర్ణయము. ఈ సంఘర్షణమునకు లోనయిన ద్రావిడ భాషలలో ఆంధ్ర మొకటి. ఇట్టి వినిమయ మార్గమున ఆంధ్రమున ప్రవేశించిన వైకృత పదముల - సంస్కృత భవ, ప్రాకృత సమ, ప్రాకృత భవముల-సర్వంకష సమాలోకన ఫలమే ఈ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిద్ధాంత వ్యాసము. యథాస్థితములగు భాషా విషయముల సత్య స్వరూప నిరూపణమే ఈ పరామర్శలోని పరమార్థము. ఈ పరస్పర భాషా వినిమయము సందలి స్వరూప స్వభావములను వివేచించుటకు సంసర్గమునకు లోనయిన భాషల లోని ఎరవు మాటలు ప్రబలాధారములు. వీనిని నిష్పాక్షికమును సుశిక్షితమును నైన రీతిలో ప్రపంచించి నిరూపించుట యనగా ఈ రెండు సంస్కృతుల సమాహార స్వరూపము యొక్క సమ్యగ్దర్శనమన్నమాట. ఇట్టి కృషి మున్ముందు పూవు లాఉకాయలుగా వర్ధిల్లవలయునని అధునాతన పరిశోధక లోకము ఆశించుట ముదావహము.

ఆర్య ద్రావిడ సంస్కృతులు

సంస్కృత ప్రాకృతములు ఒక మహోన్నతమైన సంస్కృతికి ప్రాతినిధ్యము వహించు ప్రధాన భాషలు. వైదిక మత ధర్మవాహకముగా, ఆర్ష విజ్ఞాన దర్శకముగా గీర్వాణవాణి నిర్వహించిన పాత్ర మద్వితీయము. జైన బౌద్ధ ధర్మ స్థాపనమునను, తత్సంబంధి విజ్ఞాన వ్యాపనమునను ప్రాకృత్యాదులు నిర్వహించిన పాత్రము ననన్యము. తాత్త్విక చింతనములయందును, తార్కిక విచారముల యందును, తక్కిన విజ్ఞాన విషయక గోష్ఠులయందును వీని ప్రచార ప్రశస్తులు నిస్తులము. ద్రావిడ భాషా కుటుంబమునకు జెంది దక్షిణ భారత దేశమున అధిక సంఖ్యాకులచే వ్యవహృతమగుచున్న భాష తెలుగు. ఆంధ్రము, తెలుగు అనునవి ఈ చర్చలో సమానార్థమున ప్రయుక్తమయిన పర్యాయ పదములు. ప్రస్తుత మాంధ్ర భాషా వ్యవహర్త లించు మించుగా ఆఱు కోట్లు. సాహిత్య చరిత్ర వేయేండ్ల పైమాట. క్రీస్తు తొలినాళ్ళకే ఈ భాష వ్యవహారములో నుండె ననుట పరిశోధక లోకమెఱిగిన మాట. ఈ భాష సంస్కృత జన్యమను వాదము పరాస్తము. మిథ్యాత్వ నియతమగు ఈ వాదమునకు ప్రాణ ప్రతిష్ఠను గావింప వలెనని కొందఱు పరిశోధకమ్మన్యుల వృథా ప్రయత్నము. ఈ పై వాదము వట్టి బూడిద కుప్ప. దీనిని గెదిరినచో బూడిద యెగిరి ముక్కుల కెక్కి ఉక్కిరి బిక్కిరి యగుట తప్ప ప్రయోజనము మాత్రము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హాస్యము. ఆర్యద్రావిడ సంస్కృతులు అనేకత్వము నందేకత్వమును దర్శించు మహోదాత్త గుణ భూషితములు. వీనిని ఏక సూత్ర గ్రథితము సేయగలిగిన మహాశక్తి భారతీయత. ఆర్యద్రావిడములను విభేదములమూలమున ప్రస్తుత రాజకీయ రంగమున తలయెత్తిన అవాంఛనీయ పరిణామములను గూర్చి వితర్కించుట యిట అప్రస్తుతము. సంకుచిత బుద్ధులును, స్వలాభ బుద్ధులును నగు కొందరు కొన్ని కొన్ని ప్రయోజనముల నిమిత్తము ఈ విభేదములను గోరంతలు కొండంతలు సేసిన మాట వాస్తవము. ఆభాస మాత్రములయిన ఇట్టి విభేదములను విస్మరించి శాంతియుతమయిన సహజీవనమును, సౌభ్రాత్రమును సుప్రతిష్ఠిత మొనర్చుట వివేక పరిపాకము గల విజ్ఞుల విధి; విజ్ఞుల సూచనలను సుగ్రీవాజ్ఞలుగా పాలించుట ప్రజానీకము పరమావధి. మంచిని స్వీకరించి చెడును పరిహరించుట బుద్ధిమంతుల లక్షణము.

ఆంధ్రము - హిందూస్థానీ ప్రభావము

ఆదాన ప్రదానములలో ముఖ్య పాత్రము వహించు పదములను స్వీకరించు రీతులు రెండు విధములు. ఎరవు తెచ్చుకొను భాష యొక్క నిసర్గ రూప నిర్మాణ రీతి కనుగుణమగు రీతిలో ఆయా పదములను మార్చి తెచ్చుట మొదటి పద్ధతి. విజాతీయ భాషాధ్వని ఘటితములయి కేవలము ప్రత్యయ మాత్ర పరిణామము గలిగిన వానిని యథా తథముగా కొనితెచ్చుట రెండవ పద్ధతి. ఇట్టిచో సంఘర్షణమునకు పాల్పడిన రెండు భాషలలోని సహజ రూపముల (patterns) లో పరిణామము కలుగుట సంభావ్యము. ఈ పరిణామము పాక్షికముగా నుండుట మిక్కిలి అరుదు. పరిణామ మిరు పక్షముల ననివార్యము. కాని, పరిణామ పరిమాణము ఇరుపక్షముల సరిసమానముగా నుండుననుట అతిశయోక్తి. విజితులు, విజేతలు అను భేదము ఈ పరిణామ వ్యవస్థలో ప్రముఖ స్థాన మాక్రమించుననుట విస్మరింపరాని విషయము. విజేతలయిన వారి భాషా ప్రభావము విజితులయిన వారి భాషావికములపయి అధికముగా విస్తరించుట సహజము. సాహిత్య సామగ్రీ సంపదలో విజితుల భాషకంటె విజేతల భాష సర్వాతిశాయి యయినచో విజితుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాష దాసోహమ్మనక తప్పదు. హింద్వార్య భాషల నిసర్గశక్తి తద్వ్యవహర్తల భుజబలముతోఁగూడిన అధికారము ఏతత్ప్రచార వ్యాప్తులకు దోహదకారి యయ్యె ననుట సుసంగతము. హింద్వార్య భాషా వ్యవహర్తల మత ధర్మములు, సాంఘిక సంప్రదాయములు, సాహిత్య సంస్కృతులు, సమస్త శాస్త్రములు - అవియిది యననేల సర్వమును తెలుగు వారవలంబించి ఆదరించుటతో ఆంధ్ర భూమి సంస్కృతాద్యార్య భాషలకు అనివారుగా నేగు నట్టి సీమ యయినది. ప్రగాఢమయిన ఈ ముద్ర లోకయాత్రా నిర్వాహ మాత్రమయి, అలతి యలతి పలుకులతో వాడుకపడిన తెలుగు బాసను ప్రత్యక్షరమును ప్రభావితము సేసిన దనుట నిర్వివాద విషయము. కాని, నిర్మాణ రీతియందుగల నిసర్గశక్తి అజేయ మయిన దగుటచే తెలుగు భాష తద్భిన్న నిర్మాణ రీతిగలిగిన ఒక మహాశక్తి మాఱొడ్డి నిలిచి తన వ్యక్తిత్వమును చాలమట్టుకు ప్రతిష్ఠించుకొనగలిగిన దను టకు నేటి యాంధ్ర భాషా స్వరూపమే ప్రత్యక్ష సాక్ష్యము. చుళుకితాంభోరాశి యును, ద్రవిడాచార్యుడును నగు అగస్త్యునివలె అపారమయిన గీర్వాణ శబ్ద పారావారమును అలవోకగా ఆపోసనము పట్టిన దాంధ్ర భాష. అందువలననే సంస్కృత శబ్ద రాశి సమస్తము తత్సమ రూపమున మా భాషలో ఒకానొక భాగ మని ఆంధ్రభాషా పండితులు చమత్కరించుట.

ఆర్యుల రాక

పూర్వార్యులు పరభూములనుండి భారతదేశమునకు వలస వచ్చిరా, లేక నిసర్గముగా నిక్కడి వారా యను చర్చ యిట సంక్షేపముగా సంపాదితము. వీరి ఆదిమ నివాసము ఉత్తర ధ్రువమని తిలక్ మొదలగువారును, సైబీరియా మైదాన మని మోర్గాను మొదలగువారును, పామీర్ పీఠభూమి యని మోనియర్ విలియమ్స్ మొదలగువారును, మధ్య ఆసియా అని కార్పెంటర్, కీత్, జాకబ్ గ్రిమ్, పిక్తే, మేక్సు ముల్లర్, రిచర్డు టెంపుల్, విట్నీ మొదలగువారును, రష్యా దేశము దక్షిణ సీమలని మజుందారు మొదలయిన ఆధునికులును[1] భావించుచున్నారు. ఎక్కడి

1. R. C. Majumdar, The History and Culture of Indian People, Vedic Age, p. 22.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారును కారు, ఇక్కడే పుణ్య భూమియగు ఆర్యావర్తము నందే పుట్టి పెరిగిన వారని కే. యం. మున్షీ, గంగానాథ ఝా, లచ్ఛ్మీధర్ కల్లా[2] ప్రభృతులు. పై సీమలనుండి వచ్చిన వారు అను చరిత్రకారు లనేకుల సమీక్షయే సముచితము. ఆర్యులు ముఖ్యముగా మూడు తండములుగా వలస వచ్చినట్లు కొందఱ వాదము. క్రీ. పూ. 4000 - 3000 ల మధ్య ఛాల్డియా, మెసపొటేమియా ప్రాంతముల నుండి వచ్చి సింధు పంజాబుల దక్షిణ సీమల స్థిరపడిన వారు మొదటి తండము. ఐరేనియను పీఠభూమినుండి క్రీ. పూ. 2500 ప్రాంతమున పశుచారణానుజీవు లగు ఆర్యజాతి బృందము సింధునది లోయలకు వచ్చి పచ్చిక పట్టులు గల పర్వత పాద భూములలో స్థిరపడిన వారు రెండవ తండము. ఇంచు మించు కీ. పూ. 1800 ప్రాంతమున సముద్రము మీద వచ్చి కథియవాడు ద్వీప కల్పమున రేవు దిగి సింధునది పరివాహ మార్గమున పడవలలో లోతట్టు సీమ లకు పోయి స్థిరపడిన వారు మూడవ తండము.[3] ఇంతకును ఇక్కడి వారయి నను, ఎక్కడివారయినను వారి వాగ్వ్యవహారము కంటె తెనుగువారి వాగ్వ్య వహారము నాటికి నేటికి భిన్నమనుట స్థితి స్థాపకాంశము. ఈ విషయమున అధిక ప్రపంచన మనావశ్యకము.

వేదకాలము

ఆర్యులకును ద్రావిడులకును సంసర్గము జరిగిన కాలమును, ఋగ్వేద సంగ్రథన కాలమును వివాదగ్రస్తము. ఇందాక వైదిక సాహితీ విమర్శక

2. Lacchmidhar Kalla, The Home of the Aryas, Delhi University Publication, No. 2, Delhi, 1930, R. C. Majumdar, op. cit. pp. 215-217.

3. John Beames, A Comparative Grammar of the Modern Aryan Languages of India, Vol. I, London, 1872, Introduction, p. 3; E. F. Orton, Links with Past Age, 1935, pp. 70, 71, 345-346; A. K. Mazumdar, The Hindu History, Dacca, 1920, pp. 91-97.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రపంచమున ప్రపంచితమయిన సర్వ వాదముల సారము నొకచో క్రోడీకరించినచో ఆ కాలము క్రీ. పూ. వేయి సంవత్సరములనుండి క్రీ. పూ. ఆఱువేల సంవత్సరముల దాక వ్యాపించియున్నట్లు స్పష్టము. వేద సంగ్రథన కాలమును, ఆర్యుల భారత ప్రవేశ కాలమును ఇంచుమించు దరిదాపుల నని వేత్తల నిర్ణయము. వివిధ దృక్పథములను పరిశీలించి కొందఱు పరిశీలకులు నిరూపించిన కాలము ఇది—

1. ఆర్. సి. మజుందారు	క్రీ. పూ. 1000
2. వీలర్	క్రీ. పూ. 1200 - క్రీ. పూ. 600
3. మేక్సుముల్లర్, విల్సన్	క్రీ. పూ. 1500 - క్రీ. పూ. 1200
4. కోల్ బ్రూక్	క్రీ. పూ. 1400
5. లూయి రెనో, పుసల్కేర్, కాల్డ్వెల్	క్రీ. పూ. 1600 - క్రీ. పూ. 1400
6. విట్నీ, వింటర్నిజ్	క్రీ. పూ. 2000 - క్రీ. పూ. 1500
7. హాగ్	క్రీ. పూ. 2400 - క్రీ. పూ. 1500
8. శంకరబాలకృష్ణ దీక్షితులు, అక్షయ కుమార్ మజుందార్	క్రీ. పూ. 3000
9. హెర్మన్ జాకోబీ	క్రీ. పూ. 5000 - క్రీ. పూ. 4000
10. బాలగంగాధర తిలక్	క్రీ. పూ. 6000 - క్రీ.పూ. 5000

పై పట్టికను పరిశీలించిన యెడల చివరి ముగ్గురు తప్ప తక్కిన వారందఱును క్రీ. పూ. 1500 ప్రాంతమునకు దరిదాపులనున్నట్లు స్పష్టము. పదుగురాడుమాట పాటియై ధర జెల్లు. సింధులోయ నాగరికత క్రీ. పూ. 2000 - క్రీ. పూ. 1700 నాటిదనియు, ఇది అనార్య సంబంధియనియు, ప్రాగ్వైదికమనియు, అద్యతన విమర్శకుల విస్పష్టనిర్ణయము.[4] కావున ఆర్యుల రాక క్రీ. పూ. 1700 కు పూర్వము కావనుట అనుమానప్రమాణము. క్రీ. పూ.

4. Wm. Theodore de Barry, Sources of Indian Tradition, Columbia University Press, Newyork, 1958.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1500 ప్రాంతమున ఋగ్వేద సంగ్రథనము జరిగి యుండుననుట సమంజసమని ఆధునిక విమర్శకుల మతము.[5] క్రీస్తునకు పూర్వము అయిదాఱువందలేండ్ల పూర్వ చరిత్ర విషయములో చరిత్రకారులలో ఏక వాక్యత లేదనుట స్పష్టము. అట్టిచో అంధకార బంధురమయిన అజ్ఞాత యుగమును గూర్చిన వివాదములు నిష్ప్రయోజనములు.

ఆదిమవాసులతో వైదికార్యుల సంఘర్షణము

హిందార్యుల దేశకాలము లేవియయినను భారతదేశములో వైదిక భాష ప్రచారమునందుండిన కాలము నుండియు వైదికేతరములయిన భాషలు - అనఁగా ద్రావిడ భాషలు మొదలయినవి - దీనితో ప్రతిభటత్వమును నెఱపి తమ విశిష్టతను వెలార్చినవనుటకు వేదమే ప్రమాణము. ఋగ్వేదములోని అన్ని మండలముల యందును శారీరక లక్షణములను బట్టి - అనాసులు = వికృతాస్యులు లేక చప్పిడి ముక్కు గలవారు, కృష్ణత్వచులనియును, ఆచార విచారములను బట్టి అకర్మలు = విహితకార్యములను జేయనివారు లేక పాపకర్మలు, అదేవకులు = దేవతల నుపాసింపనివారు, అయజ్యులు = హోమాదులు సేయనివారు, అన్యవ్రతులు = భిన్న వ్రతానుష్ఠానపరులు, అయజ్ఞకులు = యాగాదు లొనర్పనివారు, అవ్రతులు = అవిధేయులు- అనియును, స్వభావమును బట్టి మృధ్రవాక్కులు = అశ్లీల భాషకులు అనియును బహువారములు పేర్కొనబడిన దస్యులు (ఋగ్వే. I, 51, 8-100, 8-103, 3-II, 11, 8-11,

5. Caldwell, A Comparative Grammar of the Dravidian or South Indian Family of Languages, Introduction, p. 106.
Nagendranath Ghose, The Aryan Trail in Iran and India, University of Calcutta, 1937, p. 36; A. D. Pusalker, Rgveda and Phallus worship in the Indus Valley, Saruup Bhaarati, Hoshiarpur, Hoshiarpur, 1954, pp. 49-54.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9-III, 12, 6-VI, 16, 15-25, 8-VIII, 39, 8-IX, 47, 2-X, 47, 4-117, 2) ఆర్యులకంటె అన్ని విధముల భిన్నులనుట నిస్సంశయము. వీరి వాగ్వ్యవహారములు వైదిక భాషకంటె భిన్నమనుటయు స్పష్టము. ఆర్య ధర్మాచరణమునుండి పతితులయిన ఆర్యులను దస్యులని వ్యవహరించి యుండకూడదా యని ఒక యాక్షేపము. ధర్మభ్రష్టులగుట లోకమున కలదుగాని సహజముగ శుభ్రవర్ణులగు వారు కృష్ణత్వక్కులగుట అపూర్వము. "....పులిందా మూతిబా ఇత్యుదంత్యా బహవో వైశ్వామిత్రా దస్యూనాం భూయిష్ఠాః" అను ఐతరేయ బ్రాహ్మణోక్తి ప్రకారము కొంద రార్యులు ఆర్యధర్మ భ్రష్టులయి ఆదిమవాసులగు దస్యులతోజేరి యుండుటయు సుసంగతము. కాగా భిన్నమతానుయాయులను, తమ అభివృద్ధిని అరికట్టు వారిని ఆర్యులు దస్యులని వ్యవహరించినట్లు సారాంశము. ఈ దస్యు జాతులలో ద్రావిడులును చేరి యుందురని చరిత్రకారుల నిర్ధారణము.[6]

ఆర్యద్రావిడ సంబంధము

ఐతిహాసిక యుగమునకు పూర్వమే హిందార్య ద్రావిడ భాషలకు సంసర్గము కల్గియుండునని యూహించుట పూర్వోక్త చర్చకు ఫలము. హిందార్యులు భరతఖండమున అడుగిడునాటికె తమిళ కర్ణాటాంధ్రాది ద్రావిడ భాషలు మూల ద్రావిడ భాషనుండి విడివడి ప్రత్యేక భాషలుగా ప్రవర్ధిల్లుచుండినవో లేక మాండలిక రూపములుగ ప్రవర్తిల్లుచుండినవో నిర్ధరింప ననువగు ప్రమాణములు మాత్రము మృగ్యము. హిందార్యులతో తొలుత సంఘర్షణము పడినవారు ఉత్తరభారతమునందలి ద్రావిడభాషీయులు. దక్షిణభారతదేశమున వ్యవహృతము లగుచున్న నేటి తమిళాది దక్షిణ ద్రావిడ భాషలే గాక మధ్యోత్తర హిందూస్థానముల యందును వ్యవహారమునందున్న నాయికీ, గోండి, కురుఖ్, మాల్తో, బ్రాహూఈ మొదలగు ద్రావిడ భాషలు ప్రాచీన ద్రావిడ వాగ్వ్యవహారములకు

6. **Nripendra Kumar Dutt, Aryanisation Of India, Calcutta, 1925, pp. 76-84.**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిణత రూప ప్రతినిధులుగా నిలిచి ప్రాచీన భారతము నందలి ద్రావిడ భాషా వ్యాప్తిని విశదము చేయుట ప్రత్యక్ష ప్రమాణము. హిందూ ఆర్యుల భాషాదిక ప్రభావము దూరదాక్షిణాత్య భూములపై ప్రసరించుట ఐతిహాసిక దృష్టిలో అర్వాక్కాలికము.[7] క్రీ. శ. అయిదారు శతాబ్దులు దాక దక్షిణ భారతము నందలి ప్రభువులు, పండితులు, సామంతులు, శ్రీమంతులు జైన బౌద్ధధర్మాను యాయులనియు, ఉత్తర భారతమున వైదిక ధర్మ ప్రతిష్ఠాపకులగు గుప్తుల కాలమున ఆర్ష ధర్మ పునర్వికాసము జరిగిన తరువాత దక్షిణ ద్రావిడ భాషలకు సంస్కృత భాషతో ప్రగాఢమయిన సంబంధము కలిగినదనియు, అందాక చెదరు చెదరుగా కొన్ని ఆర్య నివాసములు దక్షిణ భారతమున అప్పటప్పట వెలసి యుండవచ్చుననియు కొందఱ యూహము.[8] అర్వాచీన కాలమున గాని వైదికార్యులు దూరదాక్షిణాత్య సీమలకు చొచ్చుకొని రాలేదని వీరి నిర్ణయము. అనగా వైదిక ధర్మవాహకమగు సంస్కృతమున కంటె జైన బౌద్ధ ధర్మ ప్రకాశకములగు ప్రాకృతాదులే దూరదాక్షిణాత్య సీమలలో ముందుగా ప్రవేశించి ద్రావిడ వాగ్వ్యవహారములను ప్రభావితము సేసినవనుట వీరి కథిమతము.[9] ఋగ్వేద కాలము నాటికి ఆర్య ద్రావిడ భాషా సంబంధము సుస్థిరమయిన దనియు, ద్రావిడ భాషలకు నిసర్గములని నిష్కృష్టముగా నిరూపింపదగిన అరణి, ఉఖ, ఉలూఖల, కటుక, కరంభ, కాణ, కుంత, కుల్ఫ, కూట, ఖల, దండ, పిండ, పుష్ప, పూజ, ఫల, బల, బిల, బీజ, మండూక, మయూర, ముంజ, సృగ్ (వ్రేలు) - మొదలగు పదములు కొన్ని ఋగ్వేద భాషలో చేరినవనియు బరో మొదలగు భాషాతత్త్వ పరిశీలకుల అనుమానితము.[10] సంస్కృతమున

7. Ibid. p. 17.
8. T. W. Rhys Davids, Buddhist India, 1916, p. 157.
9. Ibid. pp. 156-157.
10. T. Burrow, TPS, 1946, pp. 22, 23; F. B. J. Kuiper, Proto Munda Words In Sanskrit, Amsterdam, 1946, Introduction.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాకృత పదములు, అరబ్బీ పదములు, గ్రీకు పదములు జేరగా ద్రావిడపదములు జేరుట వింతకారాదు.[11] తమిళమున ప్రాచీన తర రచనమని సంభావితమైన తొల్కాప్పియము రచనా ప్రణాళికయందు సంస్కృత వ్యాకరణ శాస్త్రవాసన గాఢముగా గలదనుట విమర్శక లోకవిదితము.[12] వైదిక ధర్మవాహకమైన సంస్కృతమొక వైపునను జైన బౌద్ధధర్మ ప్రబోధకములయిన ప్రాకృతాదులొక వైపునను ద్రావిడ భాషలను ప్రభావితము సేసినవనుట యుక్తియుక్తము.

హింద్వార్య వాగ్వ్యవహార చరిత్రము

వైదిక సంస్కృతము, లౌకిక సంస్కృతము, పాళి ప్రాకృత భాషా పరంపర, నవీనోత్తరాహ భాషలు-ఇవన్నియు వైదికయుగము నాటి హింద్వార్య వాగ్వ్యవహారమునకు కాలాంతరమందలి, స్థలాంతర మందలి పరిణతరూప ప్రతినిధులు. వైదికయుగము నాటి సంస్కార రూప హింద్వార్య వాగ్వ్యవహారమే వైదికభాష. ఈ వైదికభాషకు తుల్యములును, తత్సమకాలికములును, సామాన్య ప్రజా వ్యవహృతములును నగు హింద్వార్య భాషా మాండలికములలో నొకదానిని సంస్కరింపగా రూపొంది పెంపొందినది లౌకిక సంస్కృతము. పాణిన్యాచార్యులు ఛందశ్శబ్దమును వైదికభాషాపదముగను, భాషా శబ్దమును సంస్కృత భాషా పరముగను ప్రయోగించినట్లు విజ్ఞుల వివేచనము. లౌకిక సంస్కృత తుల్యములును తత్సమకాలికములును ప్రాకృతజన వ్యవహృతములును నగు నాటి హింద్వార్య భాషా మాండలికముల ప్రతి రూపములే పాళి ప్రాకృతాదులు. ప్రాకృతుల వ్యవహారమున నున్నవి ప్రాకృతములు. వీని సంస్కార రూపములు వైదిక లౌకిక సంస్కృతములు. సంస్కారరూప వైదిక లౌకిక సంస్కృతములకు

11. మారేపల్లి రామచంద్రశాస్త్రి, తెనుఁగుతోఁబుట్టువులు, ఆంధ్రపత్రికా ముద్రణాలయము, చెన్నపురి, 1935, పు. 32.

12. P. S. Subrahmanya Sastri, commentary on Tolkaappiyam-Collatikaaram, Annamalainagar, 1945, Preface, pp. i-xxxi.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుల్యములయిన హిందార్య భాషా మాండలికముల జన్యరూపములు గ్రంథస్థ ప్రాకృతాదులు. కావున ప్రాకృతమును సంస్కరింపగా నేర్పడిన భాష సంస్కృతమనుటయు, ప్రాకృతములు సంస్కృత జన్యములనుటయు సూక్ష్మ దృష్టికి విపరీత వాదములు కావని ఆధునిక సమన్వయము.[13] 'భారతీదేవి శైశవ భాషితంబు ప్రాకృతము' (అప్ప. 1-72) అనియు, అపభ్రంశమును 'భాషా భామా శిశుత్వ భాషితము'(వై.చి. 1-73)అనియు అప్పకవిచేసిన ప్రసంగము దీని కనుప్రాసము. దీనిని ఆం.భా.వి. కారులిట్లు వివరించిరి. ఒక మతమున ప్రకృతి యనగా పూర్వ కాలికమయిన సంస్కృతము. రెండవ మతమున ప్రకృతినే సంస్కరింపగా సంస్కృత మేర్పడినదనుట. మొదటజెప్పిన మాండలిక భాషా భేదముల యస్తిత్వము నూహించినచో నీ వైషమ్యము తొలగిపోవును. ప్రప్రథమమున నుండిన వైదిక కాలము నందలి ప్రాకృతములలో (అనగా జనులు మాటాడు మాండలిక భాషా భేదములు) నొక దాని నుండి సంస్కరింపబడిన సంస్కృత రూప భాష బయలు దేరినది కావున సంస్కృతము ప్రాకృత భవమే యగుట సరిగదా! మొదట సంస్కృత మేర్పడిన కాలము నుండి దానితో నభిన్న మనదగిన (మాతృభూత) ప్రాకృత రాశియే క్రమక్రమమున వ్యవహారమున రూపాంతరమునంది నవీన రూపముల నందినది గావున ప్రాకృతము సంస్కృత జన్యమనుటలో విప్రతిపత్తి గలుగదు. సంస్కృత భాషకు పూర్వముండిన ప్రాకృత భాష సంస్కృతమునకు యోని. సంస్కృత కాలమున నుండి సంస్కృత భాషతో నత్యల్ప మాత్ర భేదము గలిగిన సంస్కృత తుల్య ప్రాకృతములు కారణము లగుటచే ననంతర ప్రాకృతములు సంస్కృత భవములనుటలో వింతలేదు. కాబట్టి పూర్వాపర కాల సంబంధ మాత్ర వివక్ష చేత రెండు మతములకును గనుపట్టు వైరుధ్యము తొలగి పోవుచున్నది. ఇదియే పాశ్చాత్య విద్వాంసులయిన గ్రియరుసను గారు మొదలయినవారి యభిప్రాయము ననుట స్పష్టము.[14] దీని నన్యథాకరించిన వారు లేరు గావున ఈ సమన్వయము ఉత్తర పక్షముగా స్వీకృతము.

---

13. G. A. Grierson, Linguistic Survey of India, Vol. I, pp. 121-123.
14. గంటి జోగి సోమయాజి, ఆంధ్రభాషా వికాసము, పు. 63.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాకృత శబ్దము - ప్రాచీన లాక్షణిక నిర్వచనము

భారతీయాలంకారికులును శాబ్దికులును ప్రాకృత శబ్ద నిర్వచన నిరూపణము నెడల ప్రదర్శించిన రీతి ఈ దిగువ ప్రపంచితము -

'ప్రకృతిః సంస్కృతమ్ తత్రభవమ్ తత ఆగతం వా ప్రాకృతమ్'
-హేమచంద్ర (క్రీ. శ. 1088 - 1172), సిద్ధ హేమ చంద్రమ్ లేక మహా హైమ వ్యాకరణమ్, 8-1-1.

'ప్రకృతే రాగతం ప్రాకృతమ్, ప్రకృతిః సంస్కృతమ్'
-ధనికుని (క్రీ.శ. పంద్రెండవ శతాబ్ది) దశరూప వ్యాఖ్య, 2-60.

'ప్రకృతేః సంస్కృతా దాగతమ్ ప్రాకృతమ్'
-సింహదేవుని వాగ్భటాలంకార వ్యాఖ్యా, 2-2.

'ప్రాకృత స్యతు సర్వమేవ సంస్కృతమ్ యోనిః'
-వసంతరాజ (క్రీ. శ. 1350) కృత ప్రాకృత సంజీవనీ, వరరుచి ప్రాకృత ప్రకాశ వ్యాఖ్యా.

'ప్రకృతేః సంస్కృతాయాస్తు వికృతిః ప్రాకృతీ మతా'
-నరసింహ పండితుని ప్రాకృత శబ్ద ప్రదీపికా, పు. 1.

'ప్రకృతిః సంస్కృతమ్ తత్రభవత్వాత్ ప్రాకృతః స్మృతమ్'
-శేషకృష్ణ పండితుని ప్రాకృత చంద్రికా.[15]

'ప్రకృతిః సంస్కృతమ్ తత్రభవమ్ ప్రాకృతముచ్యతే'
-మార్కండేయ కవీంద్రుని (క్రీ. శ. 1700) ప్రాకృత సర్వస్వమ్, [16]సూ. 1.

15. R. Pischel, Comparative Grammar of Prakrit Languages, Translated by Subhadra Jha, paras 1-2, Banerji, Evolution of Maagadhi, Oxford University Press, p.12.
16. Markandeya's Prakrita-Sarvasvam, Ed. by S. P. V. Bhattanathaswami, Grantha Pradarsani New Series, No. 3, The Arsha Company, Vizagapatnam, 1927.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ప్రకృతిః ప్రత్యయాది వ్యుత్పత్తి మత్ ప్రకృతమ్ సంస్కృతమ్ తీత ఆగతమితి ప్రాకృత శబ్ద వ్యుత్పత్తిః'

-అహోబలపండితుని (క్రీ. శ. 1700) కవిశిరోభూషణమ్
(అహోబల పండితీయమ్) సంజ్ఞా. సూ. 12, పు. 177.

ఈ వ్యుత్పత్తులన్నియును పూర్వోక్త సమన్వయమునకు సంవాదకములే కాని బాధకములు కావు.

ప్రాకృత భేదములు

గ్రియరుసనుగారి మతము ప్రకారము ప్రాథమిక ప్రాకృతములు, ద్వితీయ ప్రాకృతములు, తృతీయ ప్రాకృతములు అని కాల భేదమునునుసరించి ప్రాకృతములు మూడు విధములు. అత్యల్పములయిన మాండలిక భేదములతో గూడిన వైదికార్య వాగ్రూప వ్యవహారములు ప్రాథమిక ప్రాకృతములు. అనంతర కాలము నందలి వైదికార్య భాషా వికారములు ద్వితీయ ప్రాకృతములు. వీని కాలము క్రీ. పూ. 600 నుండి క్రీ. శ. 1000. ఈ ద్వితీయ ప్రాకృతముల పరిణామము నందలి స్వరూప స్వభావముల ననుసరించి మూడు ముఖ్య యుగములు సంభావ్యములు.

మొదటి యుగము - క్రీ. పూ. 600 నుండి క్రీ. శ. 100
మధ్య యుగము - క్రీ. శ. 100 నుండి క్రీ. శ. 500
మూడవ యుగము - క్రీ. శ. 500 నుండి క్రీ. శ 1000

మొదటి యుగము నాటి భాషా స్వరూపము నెఱుగుటకు ప్రబలాధారములీ క్రింది రచనలు-

1. హీనయాన బౌద్ధమతము యొక్క త్రిపిటకములు, మహావంశము, మహావస్తు, బోధిసత్వభూమి, జాతక కథలు మొదలగు బౌద్ధ ధార్మిక గ్రంథములయందుపయుక్తమయిన పాలీ భాష.
2. జైన ధార్మిక గ్రంథములయందుపయుక్తమయిన అర్ధమాగధీ, జైన మహారాష్ట్రీ, జైన శౌరసేనీ మొదలగు భాషలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. అశోకశాసనము లందలి ప్రాచీన శాసన భాష.

4. అశ్వఘోషుని నాటక భాష.

మధ్యయుగము నాటి భాషా స్వరూపము నెఱుగుటకు ఆధారములయిన రచనలివి-

1. సేతు బంధము, గౌడవహో, సత్తసఈ మొదలగు ప్రాకృత కావ్యముల లోని మహారాష్ట్రీయ భాష.
2. భాసకాళిదాసాది సంస్కృత కవుల రూపకములలో ఉపయుక్తమయిన శౌరసేన్యాది భాషలు.
3. వరరుచి, చండుడు మొదలగు ప్రాచీన ప్రాకృత వ్యాకరణకారుల లక్షణ గ్రంథముల యందును, భరత ప్రోక్తమగు నాట్య శాస్త్రము నందును ఉదాహృతమయిన ప్రాకృత పరంపర.
4. శ్వేతాంబర జైన సంప్రదాయ సంబంధి రచనలుకల మహారాష్ట్రీ భాషయు, దిగంబర జైన సంప్రదాయ సంబంధి రచనలు కల శౌరసేనీ భాషయు.[17]

మూడవ యుగము నాటి ప్రాకృతములకు అపభ్రంశ భాషా సాహిత్య రచనలు ఆధారములు. కుమార పాల చరిత, జసహర చరిఉ, ణాయకుమార చరిఉ, భవిసత్త కహా మొదలగునవి ఈ భాష యందలి ప్రముఖ రచనలు.

తృతీయ ప్రాకృతములకు నవీనోత్తరాహభాషలు (New Indo-Aryan) నిదర్శనము.

ప్రాకృత భాషా చరిత్ర

క్రీ. పూ. 600 నుండి క్రీ. శ. 1000 వరకు సుమారు పదునాలు శతాబ్దుల పాటు జైన బౌద్ధ ధర్మ వాహకములుగా ఆయా ధార్మిక గ్రంథ

17. Pandit Hargovind Das Trikamchand Seth, paaia sadda mahaNNavoo, Calcutta, 1928, Introduction, p. 12.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంచయము నందును, అశోకుని ధర్మ లిపి శాసనముల యందును వర్ధిల్లిన ఆర్య భాషా శాఖా భేదములను, సంస్కృత నాటకముల యందు పాత్రోచితముగా ప్రయుక్త మయిన సంస్కృతేతరార్య భాషా పరంపరయును, ఏతద్దేశ కాలముల యందలి గేయరూప సాహిత్య భాషలును సామూహికముగా ప్రాకృత భాషలని పరిశోధక చర్చలలోని వ్యవహారము.[18] ఇది భారతీయాలంకారికులును, శాబ్దికులును గూడ వాడిన మాట. ప్రాచీన లాక్షణికుల చర్చలలో పాలీ, మహారాష్ట్రి, శౌరసేనీ, మాగధీ, అర్ధమాగధీ, పైశాచీ, చూళికా పైశాచీ, అపభ్రంశము మొదలగు ప్రధాన ప్రాకృతములే గాక వీని యవాంతర భేదములగు పాంచాలి, ప్రాచ్యా, శాకారీ, శాబరీ మొదలగునవి ప్రచురముగా నుదాహృతములయిన భాషలు. ప్రాకృత వ్యాకర్తలు గాని ప్రాచీనాలంకారికులు గాని పాలీని ప్రాకృత భాషలలో నొకటిగా పరిగణింపకపోయినను ప్రస్తుతము విపులార్థమున పాలీనిగూడ చేర్చుట యుక్తమని పండిత పరిశోధకుల సూచన.[19] ఈ యీ భాషలు వ్యాపించిన భౌగోళిక మండలముల ననుసరించియు, వ్యవహరించుచున్న జాతులనుబట్టియు వానికి ఆయా నామములు సంకేతిత మగుట సుప్రసిద్ధము. రామాయణ మహేతిహాస రచయిత వాల్మీకి మహర్షి వాల్మీకి సూత్రము అనుపేర నొక ప్రాకృత భాషా వ్యాకరణమును రచించెనని పుక్కిటి పురాణము. ప్రాకృత శబ్దానుశాసనకర్తయగు త్రివిక్రముడు (క్రీ. శ. 13 వ శతాబ్ది) వాల్మీకి కృతములగు సూత్రావళికి వ్యాఖ్య వ్రాసెనని పరంపరాయాత ప్రతీతి. ఇవి వాల్మీకి కృతములేయని షడ్భాషా చంద్రికా కారుడు లక్ష్మీధరుడు (క్రీ. శ. 16వ శతాబ్ది) తన కృతిలో స్పష్టపఱచుట ఈ యూహమున కాధారము. త్రివిక్రముడే యీ సూత్రములను రచించెననియు వాని ప్రచార

18. E. B. Cowell, A Short Introduction to the Ordinary Prakrit of the Sanskrit Dramas, Lond, 1875, p. 5.

19. S. M. Katre, Prakrit Languages and their Contribution to Indian Culture, Bhaaratiiya Vidya Bhavan, Bombay, 1945, p. 1.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాశస్త్యముల నిమిత్తము వాల్మీకి కృతములను వాడుక ఏర్పడెననియు కొందఱు విమర్శకుల మతము. త్రివిక్రముడీ కూటకరణము సేసినను సేయకపోయినను రామాయణ నిర్మాతయగు వాల్మీకి ఈ సూత్రావళికి కర్తకాదని పెక్కురు విమర్శకుల యభిప్రాయము.[20] అష్టాధ్యాయి కర్తయగు పాణిని మహర్షియును ప్రాకృత లక్షణమను పేర ప్రాకృత భాషా స్వరూప నిరూపకమగు నొక గ్రంథమును రచియించెననియు నొక గాథ. దీని జోగాములు నిర్ధారింప బలమయిన ప్రమాణములు మృగ్యము. వరరుచి కృతముగా సంభావితమగు ప్రాకృత ప్రకాశము లభ్యములయిన ప్రాకృత భాషా వ్యాకరణములలో మొదటిది. ప్రాకృత ప్రకాశము (క్రీ.పూ. 300)న మహారాష్ట్రీ, మాగధీ, శౌరసేనీ, పైశాచీ-ఈ నాలుగు ప్రాకృతముల స్వరూపము మాత్రము నిరూపితము. నాట్యశాస్త్రకర్త భరతముని (క్రీ.శ. 300) "మాగధ్యవంతి జా ప్రాచ్యా శూరసేన్యర్థ మాగధీ, బాహ్లీకా దాక్షిణాత్యాచ సప్తభాషాః ప్రకీర్తితాః"(నాట్యశాస్త్ర. అధ్యా.17, శ్లో.49) అని ప్రాకృతముల నేడింటిని పేర్కొనుట గమనార్హము. హేమచంద్రుడు మహారాష్ట్రీ, శౌరసేనీ, మాగధీ, పైశాచీ, చూళికా పైశాచీ, అపభ్రంశము - అను నీ యాఱింటిని మాత్రము తన కృతిలో సూత్రించినాడు. "షడ్విధా సా ప్రాకృతీచ శౌరసేనీచ మాగధీ, పైశాచీ చూళికా పైశాచ్యపభ్రంశ ఇతి క్రమాత్" (షడ్భాషా. శ్లో. 25) అని లక్ష్మీధరుని నిర్ణయము.[21] ప్రాకృత సర్వస్వకర్త మార్కండేయ కవీంద్రుని మతము మఱియొక విధము. భాషా విభాషా అపభ్రంశ పైశాచ్యములన్నవి ప్రాకృత భాషా విభజనములోని ఈయన ముఖ్య భేదములు. మార్కండేయుని మతము మేరకు మహారాష్ట్రీ, శౌరసేనీ,

20. P. L. Vaidya, Trivikrama's Prakrit Grammar, Jaina samsRkti samrakSaka sangh, Sholapur, 1954, Introduction.

21. K.P.Trivedi, Lakshmidhara's *saDbhaaSaa chandrikaa*, Govt. Central Press, Bombay, 1916.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచ్యా, అవంతీ, మాగధీ- ఇవి పంచ విధ భాషలు. శాకారీ, చాండాలీ, శాబరీ, ఆభీరికా, టాక్కీ - ఇవి పంచవిధ విభాషలు. నాగర వ్రాచడోప నాగరములని అపభ్రంశము త్రివిధము. కేకయ పైశాచికీ, శౌరసేన పైశాచికీ, పాంచాల పైశాచికీ యని పైశాచ్యము త్రివిధము. వెరసి ప్రాకృతములు షోడశ భేదములని మార్కండేయ కవీంద్రుని మతము.

ప్రాకృత లక్షణ గ్రంథములు ప్రాచ్యములు, ప్రతీచ్యములు అని ద్వివిధము. ప్రాచ్యశాఖ (Eastern school) కు ప్రాకృత ప్రకాశకర్త వరరుచి ఆచార్య పీఠము. ప్రతీచీ శాఖ (Western school) కు వాల్మీకి సూత్ర కర్త యగు వాల్మీకి గురుస్థానము. ప్రాకృతానుశాసన కర్త పురుషోత్తముడు, ప్రాకృత కల్పతరు[22] కర్త రామశర్మ తర్కవాగీశ భట్టాచార్యుడు, ప్రాకృత సర్వస్వకర్త మార్కండేయుడు, ప్రాకృత కామధేను కర్త లంకేశ్వరుడు, ప్రాచ్య శాఖానుయాయులు. సిద్ధ హేమ శబ్దాను శాసనకర్త హేమచంద్రాచార్యుడు, ప్రాకృత శబ్దాను శాసనకర్త త్రివిక్రమదేవుడు ప్రాకృత రూపావతార[23] కర్త సింహరాజు, షడ్భాషా చంద్రికా కారుడు లక్ష్మీధరుడు, ప్రాకృత మణిదీపికా[24] కర్త అప్పయ్య దీక్షితులు ప్రతీచ్య శాఖానుయాయులు. వాల్మీకి మూల సూత్రములనే తాము వ్యాఖ్యానించుచుంటిమని లక్ష్మీధర ప్రభృతుల వ్రాతలు. హేమచంద్రాచార్యుడు వాల్మీకిని పేర్కొనలేదు కాని తత్కృత మహా హైమ వ్యాకరణము (అష్టమాధ్యాయము) నందలి సూత్రములకు త్రివిక్రమాదులు ఉదాహరించిన వాల్మీకి సూత్రములకు త్రివిక్రమాదులు ఉదాహరించిన వాల్మీకి సూత్రములు ఇంచుమించుగా ప్రతిబింబములు. ప్రాచ్య శాఖానుయాయులకును

22. *praakRta kalpataru*, Ed. by Manmohan Gosh, The Asiatic Society, Calcutta, 1954.

23. *praakRta ruupaavataara*, Ed. by E. Hultzsch, Royal Asiatic Society, Hertford, 1909.

24. *praakRta maNidiipikaa* of Appaya dikshita, Published in Grantha Pradarsani Series, Arsha Press, Vizagapatnam.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతీచ్య శాఖానుయాయులకును ప్రధానమైన మత భేదములు కొన్ని: దకారము మాత్రము పైశాచీ భాషలో త్వానతను పొందునని ప్రతీచ్య శాఖానుయాయుల మతము. వర్గ తృతీయ చతుర్థ వర్ణములన్నియు తత్తద్వర్గీయ ప్రథమ ద్వితీయ వర్ణములుగా పైశాచీ భాషలో పరిణతి నందునని ప్రాచ్య మార్గానుసారుల మతము. ప్రాచ్య శాఖానుయాయుల ప్రాపున పైశాచీ అందల మెక్కినది. ప్రతీచ్య శాఖానుయాయుల ప్రాపున అపభ్రంశ ముంబారీ యెక్కినది. హేమచంద్ర త్రివిక్రమ లక్ష్మీధరాదుల రచనలే ఆంధ్రదేశము నందలి లాక్షణికులకు అందుబాటులోనివి, అలవాటులోనివి. ప్రాచ్యశాఖకు జెందిన ఒక్క ప్రాకృత ప్రకాశము తప్ప తక్కినవానికి ఆంధ్రదేశమున ప్రచారమున్నట్లు ప్రమాణము మృగ్యము. అప్పకవ్యాదుల రచనలలో ప్రసక్తుడైన అధోక్షజు డెప్పటివాడో ఎక్కడివాడో ఇంతవరకు నిర్ణీతము కాని సమస్య.

కతిపయ ప్రాకృతముల సంక్షేప చరిత్ర మీ దిగువ వివృతము.

అపభ్రంశము

అపభ్రంశ పదము ప్రప్రథమమున పతంజలి మహర్షి మహాభాష్యమున ప్రసక్తము. "ఏకైక స్యహి శబ్దస్య బహవోఽపభ్రంశాః, తద్యథా గౌరిత్య స్య శబ్దస్య గావీ, గోణీ, గోతా, గోపోతాదికే త్యేవ మాదయోఽపభ్రంశాః" (మహా భాష్య. 1. 1. 1.). మహాభాష్య కర్త ప్రసంగము నందలి అపభ్రంశ పదము ఆధునిక భాషాతత్త్వ పరిశీలనార్థమున ప్రయుక్తమయినది గాదు. సంస్కృత గోశబ్ద వికారములను పతంజలి మహర్షి అపభ్రంశములని మాత్రము పేర్కొని నట్లు విదితము. పై పట్టికలో అపభ్రంశములుగా పతితమయిన పదములు ప్రాకృతాది భాషలలో ప్రసిద్ధములు. క్రీ. శ. మూడవ శతాబ్ది నాటి భరతనాట్య శాస్త్రమున 'విభ్రష్ట' శబ్దము[25] సంస్కృత దేశ్య పదములకంటె భిన్నమయిన పదములను బోధించు నర్థమున ప్రయుక్తమయినట్లు స్పష్టము. క్రీ. శ. ఆఱవ శతాబ్దినాటి భామహుని కావ్యాలంకారమున నపభ్రంశ శబ్దము ప్రయుక్తము.

25. నాట్యశాస్త్ర. 17-3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శాస్త్రేతు సంస్కృతాదన్యదపభ్రంశతయోదితమ్" అనియు, "సంస్కృతమ్ ప్రాకృతంచాన్యదపభ్రంశ ఇతిత్రిధా" అనియు, "ఆభీరాదికజాం భాషామపభ్రంశమ్ ప్రవక్షతే" అనియు కావ్యాదర్శకర్త దండి అభిప్రాయము. క్రీ. శ. ఆరేడు శతాబ్దుల నాటి వలభిరాజగు ధారాసేనుని తండ్రి గుహసేనుడు "సంస్కృత ప్రాకృతాఽపభ్రంశ భాషాత్రయ ప్రతిబద్ధ ప్రబంధ రచనా నిపుణతరాంతఃకరణు"డట.[26] ఉద్ద్యోతనుని (క్రీ. శ. 778) కువలయమాలా కావ్యములో అపభ్రంశ భాష ప్రయుక్తమయినట్లు పరిశోధకుల మతము.[27] 9 వ శతాబ్దము నాటి రుద్రటుడు (క్రీ. శ. 800-850) "షష్ఠోఽత్ర భూరిభేదో దేశ విశేషాదపభ్రంశః" (కావ్యాలంకార. 2-12) అని పేర్కొనుటయు, పదియవ శతాబ్దినాటి రాజశేఖరుని (క్రీ. శ. 900-920) బాల రామాయణము (1-10)న "సుభవ్యోఽపభ్రంశః" అని కీర్తింపబడుటయు పరిశీలనార్హము. రాజశేఖరుని కావ్యమీమాంస యందలి అపభ్రంశ భాషా మీమాంస అతి ప్రసిద్ధము. ధనంజయుని (క్రీ. శ. 974-994) దశరూపము, భోజుని (క్రీ. శ. 1030-1050) సరస్వతీ కంఠాభరణము రాజశేఖరుని అపభ్రంశ భాషా సంబంధి నిర్ణయములను ధ్రువపఱుచు కృతులు. "అపభ్రష్టం తృతీయంచ తదనంతమ్ నరాధిప, దేశభాషా విశేషేణ తస్యాంతో నేహ విద్యతే (విష్ణుధ. 3-3) అని విష్ణుధర్మోత్తరము. "దేశేషు దేశేషు పృథగ్విభిన్నమ్ నశక్యతే లక్షణతస్తు వక్తుమ్, లోకేషు యత్ స్యాదపభ్రష్ట సంజ్ఞమ్ జ్ఞేయం హి తద్దేశ విదోఽధికారమ్" (విష్ణుధర్మోత్తరే మార్కండేయ వజ్రసంవాదే ప్రాకృత భాషా లక్షణమ్ నామ సప్తమోఽధ్యాయః). పదునొకొండవ శతాబ్దినాటి పురుషోత్తముని

---

26. Ind. Anti. 1881. *h u ivamsa kochDav*, Apabhramsa Sahitya.

27. L. B. Gandhi, Introduction to *apabhramsa Kaavya-trayii* pp. 97-98; G. V. Tagare, Historical Grammar of Apabhramsa, Deccan College Dissertation Series, Poona, 1948, p. 2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాకృతాను శాసనమున (అధ్యా. 13, 14) అపభ్రంశ భాషా లక్షణములు వివృతము. వాగ్భటుని (క్రీ. శ. 1123-1156) వాగ్భటాలంకారమున "అపభ్రంశస్తు యచ్ఛుద్ధమ్ తత్తద్దేశేషు భాషితమ్" (2-3) అని నిరూపితము. ప్రసిద్ధ ప్రాకృత వ్యాకర్త హేమచంద్రుని వ్యాకరణమున 118 సూత్రములు అపభ్రంశ భాషా నిరూపములు రచితము (హేమచంద్ర వ్యాకరణమ్ - అష్టమాధ్యాయః 4-329 నుండి 446). ప్రాకృత చంద్రికా కారుడగు శేష కృష్ణ పండితుడు షడ్భాషలలో నొకటిగా అపభ్రంశమును పేర్కొనియు "అపభ్రంశస్తు యో భేదః షష్ఠః సోఽత్ర నలక్ష్యతే, దేశ భాషాది తుల్యత్వాన్నాటకా దావ దర్శనాత్, అనత్యంతోపయో గాచ్చాతి ప్రసంగ భయాదపి" అని అపభ్రంశ భాషను వ్యాఖ్యానింపలేదు. క్రీ. శ. మూడవ శతాబ్దము నాటికే అపభ్రంశ భాష అవతరించి యుండునని పరిశీలకుల నిర్ణయము.[28] ధారాసేనుని శాసనము ప్రకారము ఆఱవ శతాబ్ది నాటికే అపభ్రంశ భాష సాహిత్య స్థాయినందుకొనినట్లు నిర్ణీతము. నాగరాపభ్రంశము గుజరాతు దేశ సంబంధియనియు వ్రాచడాపభ్రంశము సింధుదేశ సంబంధియనియు పండితుల అభిప్రాయము. దిగంబర జైన సంప్రదాయానుయాయులు లౌకిక విషయ బోధకు, ఇతర ధార్మిక గ్రంథ రచనలకు వాడిన భాష ఇది. కుమార పాల చరిత, జసహర చరిఉ, ణాయకుమార చరిఉ, భవిసత్తకహా మొదలగునవి ఈ భాషలోని మేలైనవగు రచనలు.

68995
...कालय
...कुल कांगड़ी विश्वविद्यालय

అర్ధమాగధీ

శ్వేతాంబర జైన సంప్రదాయ సంబంధి ధార్మిక సూత్రములు సంగ్రథితము సేయబడిన పవిత్ర భాష యిది. జైన శాబ్దికుల దృష్టిలో నిది ఆర్షభాష. మహావీరుడీ భాషయందే తన బోధలను వ్యక్తము చేసెనని వారి విశ్వాసము. "ఆరిస వయణే సిద్ధం దేవాణం అద్ధమాగధా వాణీ" అని రుద్రటుని కావ్యాలంకారముపై వృత్తి వ్రాసిన నమి సాధు నిరూపణము (కావ్యాలంకార. 2-12). "రాక్షసీ శ్రేష్ఠి చేటాను కర్మాత్యదే రర్ధమాగధీ" అని భరతుడు. "చేటానామ్

28. Tagare, op.cit. p. 1.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజపుత్రీణామ్ శ్రేష్ఠినాం చార్ధ మాగధీ" (సాహిత్య దర్పణ). "శౌరసేన్యా ఆదూరత్వాది య మేహార్ధ మాగధీ" యని ప్రాకృత సర్వస్వ కారుడు మార్కండేయుడు (ప్రాకృత సర్వస్వమ్ ద్వాదశ పాదః. శ్లో. 38). మాగధ శౌరసేన దేశముల మధ్య సీమలలో ఆనాడు వ్యవహారము నందుండిన భాష ఇది. భరత నాట్య శాస్త్రము, సాహిత్య దర్పణముల సూచనల ప్రకార మీ భాష సేవకులు, రాజపుత్రులు, వణిక్ప్రముఖులు మొదలగువారు మాటాడునట్టిది.

అవంతీ

సాహిత్య దర్పణము లక్షణము మేరకు అవంతికా భాష ధూర్తుల భాష. మృచ్ఛకటికలోని వీరకుని భాష అవంతి. "అవంతీ భాషా ప్రతి పద్యతేఽస్మా ద్బాహ్లీక భాషాచ విభిన్న పాత్రా, సిద్ధిః సమున్మీలతి శౌరసేనీ ప్రాచ్యాద్వయంవా సంకరతో యదీయా" అని రామశర్మ తర్క వాగీశ భట్టాచార్యుల వివరణ. (ప్రాకృత కల్పతరు, ద్వితీయ శాఖా కుసుమ. 5). "అవంతీ స్యాత్మహారాష్ట్రీ శౌరసేన్యోస్తు సంకరాత్" అని మార్కండేయుడు (ప్రాకృత సర్వస్వం ఏకాదశ పాదః).

చూళికా పైశాచీ

హేమచంద్రుడు పేర్కొనిన షడ్విధ ప్రాకృతములలో నిది యొకటి. హైమ వ్యాకరణము (8-4-325 నుండి 329)న అయిదు సూత్రములలో నీభాషా లక్షణము వివృతము. షడ్భాషా చంద్రికా కారుడు లక్ష్మీధరుడు కూడ ఈ భాషను వ్యాకరించినాడు. ఈ భాష యందలి విశిష్ట లక్షణములు కొన్ని : తృతీయ తురీయముల స్థానమున అవి ద్వితీయములు ఆదేశములగును (హైమ 8-4-325). రేఫము లకారముగా మార్పు నందుట ఇందు వైకల్పికము. (రస్యలోవా-హైమ. 8-4-326). ఇతర వ్యాకరణముల మతముల ప్రకారము చూళికా పైశాచికలో వర్గ తృతీయ చతుర్థ వర్ణముల స్థానమున ఆద్య ద్వితీయములు రావు. "నాది యుజ్యో రన్యే షామ్" (హైమ. 8-4-327) అనగా కొందఱ మతమున పదాదియందు ఆద్య ద్వితీయములు రావని యర్థము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

చూ. పై. జీమూతో <సం. జీమూతః; చూ. పై. దామోతరో <సం. దామోదరః; చూ. పై. భకవతీ <సం. భగవతీ; చూ. పై. గకనమ్ <సం. గగనమ్. ఏదాటి యందును ఆద్యద్వితీయములు వచ్చిన పక్షమున పై రూపములు చీమూతో, తామోతరో, ఫకవతీ, కకనమ్ అని ఉండును.

పాలీ

దీని దేశకాలములు వివాదాధ్యాసితములు. మాగధీ మాండలికమని కొందఱు. ఉజ్జయినీ పరిసరముల వ్యవహృతమయిన ఒకానొక మాండలికమని మఱికొందఱు. సింహళమున బౌద్ధమత ప్రచారము సల్పిన మహిందుని మాతృభాష ఉజ్జయినీయే యని పరిశోధకుల విశ్వాసము. బౌద్ధముతో పాటు తద్ధర్మవాహకముగా క్రీ. పూ. 307 ప్రాంతమున సింహళ దేశమునకు కొంపోబడిన మాగధీ ప్రాకృతమే పాలీయని జాన్ బీమ్సు ఉద్దేశ్యము.[29] ఉజ్జయినీ మాండలికము అశోకుని గిర్నారు శాసన భాషకు స్వరూప స్వభావములలో చాల సమీపము. పాలీ శబ్ద వ్యుత్పత్తి గూడ వివాదగ్రస్త విషయము. అనేకములయిన వ్యుత్పత్తులు ఈ విషయమున ప్రతిపాదితము. ఇవి యన్నియును ఆయా పరిశోధక పండితుల పాండితీ ప్రకర్షను ప్రకటించునవే కాని సత్య స్వరూప నిరూపక సమర్థములు కావు. ఒక కొన్ని వ్యుత్పత్తు లిట వివృతము. పాలీ అనగా సీమ, సరిహద్దు అని హీనయాన బౌద్ధము వారి అభిప్రాయము. గ్రంథ పాలి బౌద్ధ ధర్మ వాహకములయిన గ్రంథ పరంపర కలది కావున గ్రంథ పాలియే 'పాలీ' అయినదట. ప్రకట, పాలడ, పాలల, పాల-ప్రకటమగు ప్రాకృతుల భాషయే పాలీ అయినదని ఈ వ్యుత్పత్తి.

తక్కిన ప్రాకృతముల కంటె పాలీ భాష శబ్ద సాదృశ్యము నందు సంస్కృతమునకు చాలా సన్నిహితము. పాలీ భాషలో అయిదింట రెండు వంతులు తత్సమములు, తక్కినవి తద్భవములని కొందఱ పరిగణనము. లౌకిక సంస్కృతమున కానరాక వైదిక సంస్కృతమున ప్రచురములగు పదము లనేకము

29. John Beams, op. cit. Vol. I, Introduction, p. 8.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలీ భాషలో ప్రయుక్తములయి యున్నవనియు వీరి వివేచనము. జాతీయ పౌష్కల్యము, జన వ్యవహారోచిత సరళియు పాళీ భాషా విశిష్ట లక్షణములు.[30] మాగధ్యేతర ప్రాకృతములలోవలె పాళీ భాషలో పదాది యకారము జకారముగా పరిణామము చెందదు. ఉదా. పాలీ. సెయ్యా <సం. శయ్యా; పా. యమో <సం.యమః;యక్ఖో<సం.యక్షః.సాంస్కృతిక శషలు పాలీలో స గామారును. సంస్కృతములోని ఋ,ౠ,ఌ,ౡ,ఐ,ఔలు,శ,ష,విసర్జనీయము పాలీలోకానరావు. మూర్ధన్య ళకార వ్యాప్తి ఇందు ప్రచురము. సంయుక్తాక్షరములు సమీకరణము నంది, దీర్ఘాచ్చులు హ్రస్వములగుటయు కొన్ని తావుల స్వరభక్తి విశేష ప్రాధాన్య మును వహించుటయు, ద్వివచనము లుప్తమగుటయు, ఈ భాషలోని కొన్ని విల క్షణ లక్షణములు.

పైశాచీ

ఒకానొక జాతి పరముగా పిశాచ శబ్దము చాల ప్రాచీనము. వైదిక సాహిత్యమున అసుర రాక్షసులతోపాటు పిశాచులును ఉదాహృతులు. దాక్షాయణి యను పిశాచ వలన పుట్టిన వారు గావున పిశాచులని విష్ణు పురాణ కథనము. ఆయుధ పిశాచి, కామ పిశాచి మున్నగు ప్రయోగ పద్ధతుల ననుసరించి ఏదేని ఒక విషయమునందత్యంతాసక్తి కలిగిన వారని ఒక వ్యుత్పత్తి. గోధుమ వన్నె ఒడలు కలవారు - పింగాంగులు - కావున పిశాచులను నామ మన్వర్థ మని కొందఱు. పిశితాశనులు కావున పిశాచులు అని మరి కొందఱు. పిశాచ జాతి జనుల వాగ్వ్యవహారము పైశాచీ. "పైశాచీ స్యాత్ పిశాచవాక్" (సాహిత్య. పరిచ్ఛే. 6). కథాసరిత్సాగరాదులందు పిశాచ భాషయను మాట ప్రయుక్తము. దీనికే భూత భాష యనియు, భూత వచనమనియు రాజశేఖరాద్యాలంకారికుల వ్యవహారము. "భూత భాషా కవయః" అని కావ్యమీమాంస. బృహత్కథ భూత భాషామయమని కావ్యాదర్శము సాక్ష్యము. పైశాచీ భాషా మయమని సంభా

30. **Me ḍepalli Venkataramanacharyulu,** *p aakRta bhaa-Soo patti*, **British Model Press, Madras, pp. 11-13.**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్రుతమైన గుణాఢ్యుని బృహత్కథ నామమాత్రావశిష్టము. అది సోమదేవుని కథా సరిత్సాగరమునకు, క్షేమేంద్రుని బృహత్కథా మంజరికి మొదలు సంచి యని విమర్శకుల నిర్ధారణము. రాజశేఖరుడు బాల భారతమున భాషా భేదముగా పేర్కొనిన భూత వచనము పైశాచీ ప్రాకృతము కానగునని ఐతిహాసికుల అనుమానము.[31] ప్రాకృత వ్యాకర్తలలో ప్రసిద్ధులందఱును పైశాచీపై చేయి వేసిన వారే. వరరుచి పేర్కొనిన ప్రాకృత భాషలు నాల్గింటిలో పైశాచి యొకటి. భరతముని ప్రాకృత భాషా పరిగణనమున పైశాచీ లేకుండుట విచార్యము. "పిశాచానాం భాషా పైశాచీ" అని భామహుడు (చూ. ప్రాకృత ప్రకాశ వ్యాఖ్య). పైశాచీ భాషకు మూల ప్రకృతి శౌరసేనీ యని ప్రాకృత ప్రకాశ నిర్ణయము. "పైశాచీ ప్రకృతిశ్శౌరసేనీ" (ప్రా. ప్ర. దశమోఽధ్యాయః. సూ. 1.2). కైకేయ, గౌడ, పాంచాల, మాగధ, వ్రాచడ, శౌరసేన, సూక్ష్మ భేదములను విభాగములతో శుద్ధ పైశాచిక సప్త విధములనియు, భాషా, విశుద్ధ, అర్ధ శుద్ధ, చతుష్పాదశుద్ధ, అశుద్ధ యను విభాగములతో సంకీర్ణ పైశాచిక చతుర్విధము లనియు రామశర్మ తర్కవాగీశ భట్టాచార్య నిర్ణయము (చూ. ప్రాకృత కల్పతరు). ప్రాకృత సర్వస్వకర్త మార్కండేయుడు భాషావిభాషాపభ్రంశ ములతో పాటు పైశాచీని నాలుగవ దానిగా పేర్కొని కైకయ పైశాచి, పాంచాల పైశాచి, శౌరసేనీ పైశాచి అనునవి దీని విభాగములని నిర్ణయించినాడు. ప్రాకృత వ్యాకర్తల యుదాహరణములు, సంస్కృత రూపకోదాహరణములు దృశ్యాదృశ్యముగ దీని స్వరూపము నెఱుగుటకు శరణములు. బౌద్ధులలో నొక రగు స్థవిర సంప్రదాయాను సారులు దీనిని సాహితీ భాషగా సవదరించినట్లు గాథ. కాని అదియును అనుపలబ్ధములు. పిశాచ దేశమేదియో అస్పష్టమని బీమ్సు పండితుని అభిప్రాయము.[32] గాంధార దేశ పరిసరమున నిది వ్యవహారము నందుండినట్లు బెనర్జీ మొదలగు వారి వ్రాతలు. హేమచంద్రుని వ్యాకరణమున ఇరువది మూడు సూత్రములతో ఈ భాషా లక్షణములు వర్ణ్యము. ణ, న గాను,

31. Benerji, Evolution of Maagadhi, Oxford, 1922.
32. John Beams, op.cit. Vol. I, Introduction, p. 7.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ల, శ గాను, శషలు, స గాను, జ్ఞ, ణ్య, న్య - లు ఞ గాను మారుట ఈ భాషలోని కొన్ని ధ్వని పరిణామములు. అపదాది వ్యంజనములు తక్కిన ప్రాకృతములలో వలె ఇందు లుప్తము కావు. ఉదా. పై. మతన < సం. మదన; ప్రా. మఅణ<సం. మదన-; పై. తామోతర, ప్రా. దామోఅరో<సం. దామోదరః; పై. మతి, ప్రా. మఇ, శౌ., మా. మది<సం. మతిః, ర్య, స్న, ష్ట, సంస్కృతములోని ఈ సంయుక్తాక్షరములు పైశాచీ భాషలో స్వరభక్తిని పొంది- రియ, సిన, సట-లుగా పరిణమించును. (హైమ. 8-4, 303-324).

ప్రాచ్యా

"ప్రాచ్యావిదూషాదీనామ్" (నాట్యశాస్త్ర. 17-51) అని భరతముని. "ప్రాచ్యావిదూషక విటాది హాస్య పాత్రభాషా" అని ప్రాకృత సర్వస్వము. "భాషైషాంతు విదూషక ప్రభృతి ర్వ్యాఖ్యాత్ర నాట్యాగమే" (ప్రా. కల్పతరు, ద్వితీయశాఖా) అని రామశర్మ. ఈ భాషాసిద్ధి శౌరసేనీ మూలముని మార్కండేయ కవీంద్రుని సూచన. "ప్రాచ్యాసిద్ధిః శౌరసేన్యాః'' (ప్రా. సర్వస్వము. పు. 97, గ్రంథ ప్రదర్శినీప్రతి). ''సా శౌరసేనీ ప్రకృతిః" అని రామశర్మ. మార్కం డేయుడు 12 సూత్రములలో, రామశర్మ నాలుగు కుసుమములలో దీని స్వరూపమును నిరూపించిరి. మూర్ఖ శబ్దము మురుఖ్ఖయగును. ''మూర్ఖ మురుఖ్ఖః" (సూ. 3). భవతి భోది యగును. "భవత్యాం భోది" (సూ. 4). వక్ర శబ్దము వక్రు, వంకం యగును. "వక్రేతు వక్రుచ. చకారాత్ వంకం" (సూ. 5) 'హీమాణహే' అద్భుత ప్రకటనమునందును, 'అవిద' విషాద ప్రకటనము నందును, 'హీహీభో' పరితోష ప్రకటనమునందును ప్రయుక్తములు (సూ. 9, 11, 12).

మహారాష్ట్రి

ప్రాకృత ప్రకాశకారుడగు వరరుచి పేర్కొనిన నాలుగు ప్రాకృతము లలో నిది మొదటిది. నాట్య ప్రయోక్తియందు గీతములకు మహారాష్ట్రి ప్రాకృత మును వాడవలయునని ఆలంకారికుల మతము. "మహారాష్ట్రాశ్రయామ్ భాషామ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకృష్టం ప్రాకృతం విదుః, సాగరస్సూక్తి రత్నానాం సేతు బంధాది యన్మయమ్" అని కావ్యాదర్శకారుని ప్రశంసకు పాత్రమయినది ఈ భాష. ప్రాకృత వ్యాకర్త లందఱును తమ తమ వ్యాకరణములలో మహారాష్ట్రి ప్రాకృతమును గూర్చి విశేషముగా వివరించుటయు, తక్కిన ప్రాకృతాదులను గూర్చి సూత్రించునపుడు ఏవో కొన్ని విశిష్ట లక్షణములను మాత్రము పేర్కొని 'శేషం మహారాష్ట్రి వత్' అని సూచించుట సంప్రదాయము. ప్రవర సేనుని సేతు బంధము, వాక్పతి రాజ కృతమగు 'గఉడ వహో', హాల ప్రభు సంకలితమును, ముక్తక కావ్య మౌక్తికమును అగు 'సత్తసఈ' వంటి ఉత్తమ సాహితీ గ్రంథములు మహారాష్ట్రి ప్రాకృతమున సంగ్రథితములు. క్రీ. శ. మూడవ శతాబ్దినుండి క్రీ. శ. 14 వ శతాబ్ది దాక శ్వేతాంబర జైన సంప్రదాయానుసారులు కథా వాఙ్మయ సృష్టిలో ఉపయుక్తము సేసిన భాష జైన మహారాష్ట్రి యని చరిత్రకారుల వ్యవహారము. విమలసూరి (క్రీ.శ. 3 వ శతాబ్ది) రచిత పఉమచరియ, హరిభద్రసూరి (క్రీ. శ. 8 వ శతాబ్ది) సమరాఇచ్చకహా (గద్యభాగము), ధర్మదాసుని ఉవఏసమాలా - జైన మహారాష్ట్రిలో వ్రాయబడిన ముఖ్య రచనలు.[34]

మాగధీ

వరరుచి ప్రాకృత ప్రకాశములో చర్చింపబడిన నాలుగు ప్రాకృతములలో మాగధీ యొకటి. "మాగధ్యవంతి జా ప్రాచ్యా శూరసేన్యర్ధ మాగధీ" (నాట్య. 17 - 48) అని భరతముని పేర్కొనిన సప్త విధ ప్రాకృతములలో మాగధీ మొదటిది. కాని ప్రాకృత వ్యాకర్తలలో ప్రాచీనుడని భావింపబడిన చండుని ప్రాకృత లక్షణమున మాగధీ ప్రాకృత ప్రసక్తి లేకపోవుట వింత. బౌద్ధ మతానుయాయుల విశ్వాసములో ఇది మూల భాష. "అత్రోక్త మాగధీ భాషా రాజాంతఃపుర చారిణామ్" అని సాహిత్య దర్పణము. "రాక్షస భిక్షు క్షపణక చేటా ద్యా మాగధీమ్ ప్రాహుః ఇతికోహలః" అని మార్కండేయుని

34. S. M. Katre, op.cit., pp. 19-20.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిరూపణము. "అథేహ మాగధ్యనుశిష్యతే యా శక్రావ్యాద భిక్షు క్షపణాదికానామ్" అని ప్రాకృత కల్పతరు కర్త రామశర్మ అభిప్రాయము. క్రింది తరగతులకు జెందిన పరిచారకులు, జాలరులు, గుజ్జులు, విదేశ గూఢచారులు, మావంతులు మాగధీని వాడుట నాట్య శాస్త్ర విధి. ముద్రారాక్షసములోని జైన సాధువు, ప్రబోధ చంద్రోదయములోని చార్వాకుడు మాగధీ భాషా వ్యవహర్తలు. ప్రాకృత ప్రకాశములో పదునేడు సూత్రములలోను, హేమచంద్రుని వ్యాకరణములో పదునాఱు సూత్రములలోను మాగధీ భాషా లక్షణములు వివృతము. శౌరసేని దీనికి ప్రకృతియని ప్రాకృత వ్యాకర్తల అభిప్రాయము. "మాగధీ-ప్రకృతిః శౌరసేనీ" (ప్రా. ప్ర. ఏకాదశః పరిచ్ఛేదః. సూ. 1. 2). కాని "అస్యా మహారాష్ట్రీశ శౌరసేన భాషే ప్రవీణైః ప్రకృతి నిరుక్తే" అని రామశర్మ వ్యాఖ్యానము (ప్రా. కల్ప. ద్వితీయశాఖా). శ, స లు శ గాను, జ - య గాను, ర్య, ర్జ - లు య్య గాను, క్షకారము శ్క గాను, ర - ల గాను, ణ్య, న్య జ్ఞ - లు ఞ్ఞ గను మాఱుట ఈ భాషలోని ప్రధాన ధ్వని పరిణామ సూత్రము. "రసోర్లశౌ" అని హేమచంద్రుఁడు (8-4-288). ఉదా. మా. పులిశే, ప్రా. పురిసో, సం. పురుషః; మా. నలే, ప్రా. ణరో, సం. నరః; మా. తాలిశే, ప్రా. తారిసో, సం. తాదృశః. "రోలః" అని పురుషోత్తముడు (ప్రాకృతానుశాసనం ద్వాదశోఽధ్యాయః). "సర్వత్రరోలః" అని ప్రాకృత కల్పతరు. ప్రాకృత ప్రకాశమును పలుతడవలు పేర్కొనిన మన అప్పకవి "జో యః" అను ప్రాకృత ప్రకాశస్థ సూత్ర విధిని విస్మరించి జక్కులు మాగధీ తద్భవమని నిరూపించుట చింత్యము (చూ. అప్ప. పుటలు 36, 37). స్ల, స్ప, స్న, స్ట, స్త, శ్చ, స్క, ష్ఠ - లు సమీకరణమునందవు (చూ. హైమ. 8 - 4 లో సూ. 289, 298). ఈ భాషలో మహత్త్వపథమైక వచన ప్రత్యయము "——ఏ". ఉదా. మా. లశ్కశే, ప్రా. రక్ఖసో < సం. రాక్షసః; మా. యశ్కే, ప్రా. జక్ఖో, పా. యక్ఖో, < సం. యక్షః; మా. శే., పా. ప్రా. సో < సం. సః; మా. ఇయలే, పా. ఇతరో, ప్రా. ఇఅరో < సం. ఇతరః. మాగధీ ప్రాకృతము సర్వలక్షణములను సులువుగా గుర్తించుటకు లాక్షణికు లుదాహరించెడి కొండ గుర్తు ఈ క్రింది శ్లోకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

“లహాశ వశ నమిల శుల శిల విఅలిద
మందాల లాయిదంహి యుగే
వీలయిణే పక్ఖాలదు మమ శయల
మవయ్య యంబాలం !”

దీని ఛాయా

“రభసవశ నమ్ర సుర శిరో విగలిత
మందార రాజితాంఘ్రి యుగః
వీరజినః ప్రక్షాలయతు మమ సకల
మవద్య జంబాలమ్॥

శాకారీ

రామశర్మ పరిగణనము మేరకు నవ విధ విభాషలలో నొకటి. “శకార స్యేయమ్ శాకారీ” అని నిర్వచనము. రాజస్యాలకుడు శకారుడు. వీడు దుష్కులీనుడు. మదమూర్ఖతాభిమాని. ఇది కేవలము సంస్కృత రూపక పరిమితమయిన ప్రాకృత భాషా విశేషముగా పరిశీలకుల పరిగణనము. శూద్రకుని మృచ్ఛకటిక మందలి శకారుడీ భాషా వ్యవహర్త. దీనికి ప్రకృతి మాగధీ ప్రాకృతము. ‘అస్యాస్తు సిద్ధిః ఖలు మాగధీతః’ అని రామశర్మ. “మాగధ్యాః శాకారీ” (ప్రా. సర్వస్వం. పు. 105). క్షకారము శ్చగా గాని చ్ఛగా గాని మాఱును. ఉదా. శా. శలిశ్చే <సం. సదృక్షః, పక్షమున శా. శలిచ్ఛే. “వర్ణానామ్ వికార లోపాగ మాశ్చ స్యుః” (పైచి. సూ. 6) “లోపః సుపామ్ క్వచిత్ స్యాత్” (పైచి. సూ. 8) మొదలగునవి ఈ భాషలోని ముఖ్య సూత్రములు.

శౌరసేనీ

మనుధర్మశాస్త్ర వ్యాఖ్యాతలలో నొకడైన కుల్లూక భట్టు వివరణము మేరకు ఉత్తరహిందూస్థానము నందలి మథురా పట్టణము చుట్టును గల సీమలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శూరసేన దేశము.[35] శౌరసేని శూరసేన దేశోద్భవము. "పురుషాణా మనీచానామ్ సంస్కృతం స్యాత్ కృతాత్మనామ్ శౌరసేనీ ప్రయోక్తవ్యా తాదృశీనాంచయోషితామ్" అని సాహిత్యదర్పణకారుడు. వరరుచి పేర్కొనిన నాలుగు ప్రాకృతములలో నిది యొకటి. ప్రాకృత ప్రకాశము నందలి ముప్పది రెండు సూత్రములు శౌరసేనీ ప్రాకృతమునకు సంబంధించినవే. హేమచంద్రుడు ఇరువది యేడు సూత్రములలోను (హైమ. 8-4-లో 260 నుండి 286), రామశర్మ ముప్పది తొమ్మిది కుసుమములలోను (ప్రాకృత కల్పతరు, ద్వితీయశాఖా, ప్రథమ స్తబకము) శౌరసేనీ ప్రాకృత లక్షణములను వివరించిరి. దీనికి ప్రకృతి సంస్కృతమని ప్రాకృత ప్రకాశము, మహారాష్ట్రి ప్రాకృతము మూల ప్రకృతి యని రామశర్మ మతము. "విరచ్యతే సంప్రతి శౌరసేనీ పూర్వైవ భాషా ప్రకృతిః కిలాస్యాః" (ప్రా. కల్పతరు, ద్వి.శాఖా ప్రథమస్తబకః). "శౌరసేనీ మహారాష్ట్ర్యాః సంస్కృతానుగమాత్ క్వచిత్" అని మార్కండేయ కవీంద్రుడు శౌరసేనీకి మూల ప్రకృతి మహారాష్ట్రియనియు, క్వాచిత్కముగ సంస్కృతానుగమము కలదనియు సవరించినాడు. (ప్రా. సర్వస్వం, నవమపాదః) అపదాదియందలి త, ద గాను, థ, ధ గాను మారుట ఈ భాషలోని విశేషాంశము. 'ర్య', 'య్య' యగుట వైకల్పికము. పక్షమున మహారాష్ట్రిలోవలె 'జ్జ' యగును. ఉదా. శౌ. కయ్య, కజ్జ, ప్రా. కజ్జ, పై.కారియ <సం. కార్య-; శౌ. అయ్యఉత్త, అజ్జఉత్త, ప్రా. అజ్జఉత్త, పై. అరియపుత్త <సం. ఆర్యపుత్ర; శౌ. పజ్జాఉల, పయ్యాఉల, ప్రా. పజ్జాఉల, పై. పరియాకుల <సం. పర్యాకుల (చూ. హైమ. 8-4 లో 262, 266, 267 సూ).

దిగంబర జైనుల ధార్మిక గ్రంథ సంచయమున కాకరమయిన భాష జైన శౌరసేని. దీనిపై అర్ధమాగధీ శౌరసేనీ భాషా ప్రభావము మిక్కుటము.[36]

35. T. H. Colebroke, On Sanskrit and Prakrit Poetry, Asiatic Researches, fn. p. 66.

36. S. M. Katre, op. cit. pp., 20-21.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకను చాండాలి, టాక్కి, శాబరీ-మొదలగు ప్రాకృతభేదము లెన్నియో ప్రాకృత సర్వస్వాదుల పరిగణితము. చాండాలి మాగధీ మాండలికము. మాగధీ లక్షణములు సామాన్య విధులు. మఱి తొమ్మిది విశేష విధులు మార్కండేయ కృతిలో వివృతము. టాక్కి, సంస్కృత శౌరసేనీ భాషల సంకీర్ణభాష యని మార్కండేయ మతము. శాబరికి చాండాలి ప్రకృతి యట! చాండాలికి మూలములుగా సంభావితములగు శౌరసేనీ, మాగధీ, శాకారీ భాషల లక్షణములును నిందు క్వాచిత్కము.

ప్రాకృతాంధ్రములకు గల సంబంధము

ఇట్టి ప్రాకృత భాషలతో నాంధ్రభాషకు గల సంసర్గ సంబంధ మీ ప్రకరణమున విచారణీయము. ఆంధ్రభాషావ్యవహార ప్రాంతమునకు ఉత్తరదిశ యందే ఆర్యభాషా కుటుంబ భాషలు వ్యవహృతము. సమీపవర్తి భాషలకు సాధారణముగా సన్నిహితసంబంధ మధికము. పశ్చిమోత్తర దిగ్భాగమున మరాఠీ భాషయును తూర్పుకొస యందు ఓఢ్ర భాషయును భౌగోళికముగా తెలుగునకు పరిసరస్థభాషలు. ఐతిహాసిక యుగములనుండియు నీ భాషలతోడను వీని మాతృకలుగా నిర్ణీతములయిన మహారాష్ట్రీ మాగధీ ప్రాకృతములతోడను కొలదిగనో గొప్పగనో ఆంధ్రభాషకు ప్రత్యక్షమయిన సంబంధములుండినట్లు చరిత్రము. విశేషించి మహారాష్ట్రాంధ్ర దేశములకు గల సంబంధ బాంధవములు ఈనాటివి కావు, ఇక్ష్వాకుల తాతముత్తాతల నాటివి. ఇక్ష్వాకులకు పూర్వులు శాతవాహన చక్రవర్తులు. మౌర్య సామ్రాజ్య మస్తమించిన రెండు శతాబ్దుల కాలములో దక్షిణాపథమున రెండు మహాసామ్రాజ్యము లవతరించినవి. సిముకుడు మూలపురుషుడుగా గోదావరి పరీవాహమండలమున శాతవాహనులు ఆంధ్ర సామ్రాజ్యమును, ఖారవేలుడు మూలపురుషుడుగా మహానది పరీవాహ ప్రదేశముల చేత వంశీయులు కళింగ సామ్రాజ్యమును స్థాపించి ప్రభుతను నెఱపిన యుగముల నుండియు ఆంధ్రులకీ ఉభయ సామ్రాజ్య నిర్వాహకులతో ప్రగాఢమయిన సంబంధములు ఉండినట్లు ఐతిహాసిక నిరూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పణము.[37] ఈ రెండు సామ్రాజ్యములలోని రాజ భాషలు ప్రాకృతములని వారు వేయించిన నూరాఱు శిలాశాసనములు ప్రత్యక్ష సాక్ష్యములు. క్రీ.శ. రెండవ శతాబ్దము చివర మహారాష్ట్రములోని శాతవాహనుల యధికారము ఆభీరుల హస్తంగతము కాగా, ఆంధ్ర దేశములోని శాతవాహన రాష్ట్రములు ఇక్ష్వాకులకు, పల్లవులకు వశములయినవి. శాతవాహన చక్రవర్తుల పరిపాలన కాలమున క్రీ. పూ. 200 - క్రీ. శ. 200 వరకు ఇంచుమించు నన్నూఱేండ్ల పాటు మహారాష్ట్రి ప్రాకృత వ్యవహర్తలును, నాంధ్ర భాషా వ్యవహర్తలును ఒక గొడుగు నీడ కూడి మాడి యుండుట జగమెఱిగిన చరిత్ర. జగ్గయ్యపేట, నాగార్జున కొండలలో లభ్యమయిన ప్రాకృత శాసనములు ఇక్ష్వాకుల ప్రాభవమును వెలార్చు నట్టివి. క్రీ.శ. నాలుగవ శతాబ్ది మధ్యమున జరిగిన సముద్రగుప్తుని దక్షిణ భారత దండయాత్రలతో దక్షిణాపథ రాజ్యములన్నియు ఛిన్నాభిన్నములయినవి. గుప్తులతో సమకాలికులగు వాకాటకులు ఉత్తరాంధ్ర సీమలకు కొంత కాలము అధిపతులని చరిత్రకారుల నిర్ణయము. ఆంధ్ర దేశమందలి అమరావతిలోని ఒకానొక ప్రాకృత శాసనమున వాకాటకుల ప్రసక్తి వచ్చినదట!

ఆంధ్రదేశమునందు దొరకిన ప్రాకృత భాషామయ శాసనములను పరిశీలించినచో క్రీ.పూ. మూడవ శతాబ్ది నుండి క్రీ.శ. మూడవ శతాబ్ది వరకును గల ఆఱు శతాబ్దముల కాలము ప్రాకృత భాషలు ఆంధ్ర దేశమున అప్రతిహతమయిన ప్రభుత్వమును నిర్వహించినట్లు నిర్ణయింపనగును. నేటి కర్నూలు, కృష్ణా, గుంటూరు, గోదావరి మండలములలో దొరకిన ప్రాకృత శాసనముల సంఖ్య 252. దక్షిణ వర్గమునకు చెందిన ప్రాకృత శాసనావళిలో చాల పాలు ఆంధ్ర దేశమున లభ్యమయినట్లు శాసన పరిశోధక శాఖవారి నివేదిక. ప్రస్తుత చర్చాయుగమునందు వేయింపబడిన ప్రాకృత శాసనములు దక్షిణ వర్గమునకు సంబంధించినవి 255. మాత్రమే. ఇందు 252 శాసనములు ఆంధ్రదేశ సంబంధులని పైన నిర్ణీతము.

37. H. C. Ray Chaudhuri, Political History of India, pp. 331-333.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తక్కిన మూడు శాసనములు నేటి మైసూరు రాష్ట్రమున లభించినవి. వీనిలో కర్నూలు మండలము ఎఱ్ఱగుడి గ్రామములో వెలువడిన పదునాలుగు ధర్మలిపి శిలా శాసనములు చేరలేదు. ఇదే కాలమున మహారాష్ట్రీ ప్రాకృతమునకు పుట్టినిల్లయిన మహారాష్ట్రదేశమున లభ్యమయిన ప్రాకృత శాసనములు 210 అని మాత్రమే గుర్తుంచుకొనుట ఆవశ్యకము.[38] క్రీ. శ. 575 నుండి క్రీ. శ. 1100 దాక లభ్యమయిన సంపూర్ణాంధ్రభాషామయ శాసనములు నూట యేబదికి లోనూట యను సంశమును పరిశీలనార్హము. ఒకే యుగమునందు ఒకే వంశమునకు చెందిన రాజుల పాలనము నందున్న మహారాష్ట్రాంధ్ర దేశములలో మహారాష్ట్ర దేశమునందు దొరకిన శాసనముల సంఖ్య కంటె ఆంధ్ర దేశస్థ ప్రాకృత శాసన సంఖ్య అధికమగుట ప్రాకృత భాషలకు ఆంధ్ర దేశమునందు ఉండిన ప్రచుర వ్యవహారమునకు ప్రబల నిదర్శనము.

రాజకీయ సంబంధముల వలన నేర్పడిన సంసర్గమే కాక మతము నిర్వహించిన పాత్రము కూడ ఈ సందర్భమున పరిగణింపదగినది. ఆంధ్ర దేశమున వెలసిన బౌద్ధారామములును, జైన బసదులును, అశోకుని ధర్మలిపి శాసనములును ఇందులకు ప్రత్యక్ష నిదర్శనములు. ప్రాచీనాంధ్ర చారిత్రకావశేషములన్నియును బౌద్ధమత సంబంధులయి యుండుట ఒక విశేషము. ఆంధ్ర దేశమునందు విస్తరించిన బౌద్ధము ప్రాగాశోకము (Pre-Asokan) అని ఐతిహాసికుల యభిప్రాయము.[39] కర్నూలు మండలము ఎఱ్ఱగుడి గ్రామములోని ధర్మలిపి శిలా శాసనములలో నొకటి అశోకుని (క్రీ. పూ. 270 - 232) ఆంధ్ర దేశ దర్శనమునకు నిదర్శనమని చరిత్రకారుల యూహము.[40] క్రీస్తు

38. M. A. Mehendale, Historical Grammar of Inscriptional Prakrits, Deccan College Dissertation Series, Poona, 1948, Introduction, pp. xv, xvi.
39. K.R. Subramanian, Buddhist Remains in Andhra, Andhra University Publication, Waltair, 1932, p. 3.
40. Ibid. p. 4.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శకారంభమునకు అటునిటు మూడేసి శతాబ్దముల కాలము సాగర తీరము నందలి మధ్యాంధ్ర మహీమండలము బౌద్ధమతాక్రాంతమయి యున్నట్లు విజ్ఞుల వివేచనము.[41] తెలుగు చోడ దేశము-నేటి నెల్లూరు కర్నూలు మండలముల భాగము-నందలి ప్రజలు తీర్థిక మతానుయాయులు అనగా జైన సంప్రదాయానుసారులుగా నుండినట్లు యువాన్‌చ్వాంగ్ (క్రీ.శ. 629-645) వ్రాతలు.[42] ఆంధ్ర దేశమున వెలసిన ప్రసిద్ధ శైవ క్షేత్రమగు శ్రీశైలమునకు మహారాష్ట్ర జనులు యాత్రార్థులై ఏటేట పాల్కుఱికి సోమనాథుని కాలమునాటికే వచ్చుచుండెడివారని పండితారాధ్య చరిత్రము ప్రమాణము. చందవోలులో తెలుగు చోడుల యాస్థానమున మల్లికార్జున పండితారాధ్యు లొనరించిన బౌద్ధాచార్యుల తోడి వాద ప్రతివాదములు క్షీణదశకు వచ్చిన ఆంధ్ర బౌద్ధమునకు సాక్ష్యములు. గాథాసప్తశతిలోని రచయితలలో కొందఱయినను తెలుగువారయి యుందురనియు, సత్తసఈ గాథలలో పెక్కింటికి ఆంధ్ర దేశము నందలి సుందర దృశ్యములే నేపథ్యమును నిర్వహించియుండుననియు సాహిత్య సత్య వ్రతుల నిర్ణయము. అనాదియును అవిచ్ఛిన్నమును నయిన యిట్టి సమీప సంసర్గ సంబంధముల వలన మహారాష్ట్రాంధ్రములలోని వ్యవహార భాషలు పరస్పరము ప్రభావితమయి యుండుననుట యుక్తి యుక్తము. తెలుగు దేశమున మత భాషగా, రాజభాషగా, వైజ్ఞానిక భాషగా జైన బౌద్ధ యుగముల యందు వ్యవహారము నందుండిన ప్రాకృతాదుల ప్రభావము తెలుగు మీద ప్రసరించుట సుసంభవము. వైజ్ఞానిక చర్చల ద్వారమునను, వ్యాకర్తల యుదాహృతులవలనను, కవుల కల్పనలవలనను, ఇతర వైజ్ఞానిక ప్రచార సాధనముల వలనను సమీపస్థమగు మహారాష్ట్రీప్రాకృతము నుండియే కాక తదితర ప్రాకృతములనుండియు, సంస్కృతము నుండియు పదము లనేకము వ్యవహారవశమున తెలుగున ప్రవేశించి యుండుననుట

41. C. Narayana Rao, History of Telugu Language, Andhra University Publication, Waltair, 1937, Vol. I, p. 10.

42. K. A. Nilakanta Sastri, Foreign Notices, p. 101.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వులకు సమ్మతము. అర్వాచీన యుగముల యందు పతనపాతముల నుండి తొలగిపోయినను ఆంధ్ర లాక్షణిక ప్రపంచము ప్రాకృత భాషా పరంపరను పూర్తిగా విస్మరింపలేదు. కావ్యాలంకార చూడామణికర్త "విశ్రుతులు హేమ చంద్ర త్రివిక్రమాదు లొనరఁజూపిరి ప్రాకృతంబునకుఁ ద్రోవ...." (కావ్యా. చూ. 9-8) అనియు, త్రిలిఙ్గశబ్దాను శాసన కర్త "హేమచంద్రాది మునిభిః కథితం చాంధ్రలక్షణమ్" అనియు, కాకునూరి అప్పకవి "ఇలఁద్రివిక్రమ రచిత వృత్తులను హేమచంద్ర సూరిప్రణీత భాష్యంబు చేతఁదనరు వాల్మీకి మూల సూత్ర ముల వలనఁ బ్రాకృతాది షడ్భాషలుద్భవముఁ జెందె" (అప్ప. 1-79) ననియు, వికృతి వివేక కర్త "ప్రాకృతే షడ్విధే చాపి వాల్మీకిం వా మహేశ్వరమ్" (వికృతి వివేక. సంజ్ఞా. 5) అనియు ప్రాకృత భాషా వ్యాకర్తలను పదేపదే స్మరించుటయు, అప్పకవి ప్రాకృత సమభవముల రూపనిష్పాదనము సేయు సందర్భమున ప్రాకృత ప్రకాశాది ప్రాకృత వ్యాకరణముల నుండి అనేక సూత్రముల నుదాహరించుటయు, "ఆద్యప్రకృతిః ప్రకృతిశ్చాద్యే...." అను చింతామణి సూత్రమును బాలసరస్వతి వ్యాఖ్యానించుచు శౌరసేన్యాది ప్రాకృత భాషా పరంపరను లక్ష్యసమన్వితముగా పేర్కొనుటయు, మంచెళ్ళ వాసుదేవకవి షడ్భాషా జన్యములగు వైకృతములను నిరూపించు నిమిత్తము వైకృత చంద్రికను రచియించుచో షడ్విధ ప్రాకృత రూపముల నుదాహరించుటయు దృశ్యాదృశ్యమగు ప్రాకృత భాషా ప్రచారమునకు నిదర్శనములు. ప్రాకృత శబ్దానుశాసనకర్త త్రివిక్రముడును, ప్రాకృతరూపావతారకర్త సింహరాజును, షడ్భాషా చంద్రికా కారుడు లక్ష్మీధరుడును ఆంధ్రులని విజ్ఞుల విశ్వాసము. అప్పకవీయము నందక్కడక్కడ ప్రాకృత భాషా సంబంధిగా నుదాహృత మయిన అధోక్షజ ఫక్కి ఎక్కడిదో ఎప్పటిదో నిర్ణీతము కాని సమస్య.

మీది చర్చవలన ఆంధ్ర భాషకు ప్రాకృతముల - ముఖ్యముగా మహా రాష్ట్రీ ప్రాకృతము - తోడి సంబంధము చిరకాల సమీచీనమనియు, ప్రాకృ తాంధ్రములకు పోష్యపోషక భావసంబంధమే కాని జన్యజనక భావ సంబంధము లేదనియు తాత్పర్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రభాష - శబ్దజాల విభజనము

ఆంధ్రభాషయందలి నిసర్గదేశ్యభాగమును శుద్ధాంధ్ర దేశ్యముగను, తదన్యమును అన్యదేశ్యముగను నిర్దేశించుట ఆధునిక భాషాతత్త్వ శాస్త్ర పరిగణనమునకు సంవాదకమగు శాస్త్రీయ సమన్వయము. కాని, సంస్కృత ప్రాకృత భాషలనుండి ప్రతిదేయమయిన పదజాలమును తత్సమతద్భవములనియు, తదితర పదసముదాయమును దేశ్యమనియు వ్యవహరించుట ప్రాక్తనాంధ్ర వ్యాకరణ సంప్రదాయము. ఈ సంప్రదాయమును ప్రాకృతభాషా వ్యాకరణ మర్యాదానుసారి. "ఒక భాషలోని ఇతర భాషలనుండి సంక్రమించిన పదములన్నిటిని అన్యదేశ్యములుగాఁ బరిగణించిన జాలదా యని విచారించినచో వీనికీ సంప్రదాయము ప్రాకృతవ్యాకరణముల ఫక్కి ననుసరించుటవలన వచ్చినదని తెలియకపోదు."[43] నిరంతర సంస్కృత ప్రాకృత భాషా వ్యాకరణ శాస్త్రాధ్యయనమువలని వాసనమూలమున ఆంధ్రవ్యాకర్తలు తమ రచనా సందర్భములయందు తచ్ఛాస్త్ర పరిభాషను అతివేలముగా వినియోగించుకొనుట సర్వపండిత హృదయైకవేద్యము.[44] ప్రాక్తనాంధ్ర వ్యాకర్తల దర్శనములో నాంధ్రమును నొక ప్రాకృతము.

"విశ్రుతులు హేమచంద్ర త్రివిక్రమాదు
లొనరఁ జూపిరి ప్రాకృతంబునకుఁ ద్రోవ
నంధ్ర భాషయుఁ ప్రాకృతాహ్వయమ కాన
వలయుఁ దల్లక్షణంబులు వరుసఁ దెలియ" (కావ్యా. చూ. 9-8)

"వదలక సిద్ధాక్షరములఁ
బొదవిన వర్ణములఁ దూలిపోఁ బలుకఁగ న
ర్థదమై ప్రాకృత నిభమగు
నది తద్భవ పదమునాఁగ నభినుతమయ్యెన్" (పైది. 9-14)

43. కోరాడ రామకృష్ణయ్య, 'ఆంధ్రదేశ్యము-అన్యదేశ్యము', భాషాచారిత్రక వ్యాసములు, పు. 111.

44. గంటిజోగి సోమయాజి, ఆంధ్రభాషావికాసము, 'తెనుగువ్యాకరణములలోని సంస్కృత వ్యాకరణానుకరణము, పుటలు 179-197.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తెలుఁగుం బ్రాకృత భంగిన
బలియుటచే........." (పైది. 9-72)

"ప్రాకృతాదులు చెని తజ్జపదములగుచుఁ
బలు తెలుంగులఁ దనలోనఁ గలసి యుండు
కతన నీయాంధ్ర భాషయుఁ గవిమతంబు
నందుఁ బ్రాకృత భేదంబె యనఁగ నొప్పు" (అప్ప. 1-75)

"....త త్త్రిలింగపదము తద్భవంబగుటచేఁ
తెలుగనఁ దగె నట్టి తెలుఁగు ప్రాకృ
తాభిధానము గాన నా లక్షణమ్ములు
తొలుతఁ గవులకెల్లఁ దెలియవలయు........ (ఆం. కౌ. పు. 1)

"ప్రాకృతే తద్భవే చాపి చజౌ దంతభవౌస్మృతౌ" (వికృతివివేకము, సంజ్ఞా. కారికా. 8) అను లాక్షణికుల భావము లిట పరిశీలనార్హములు. ప్రకృతి ద్వయ సమము తత్సమము. ప్రకృతిద్వయజన్యము తజ్జము లేక తద్భవము. తత్సమ తద్భవ రూపాంధ్రభాష ప్రకృతి ద్వయసంబంధి యగుటచే ఏతద్భాగము మాత్రము ప్రాకృతమని వ్యవహృతమగుట సముచితము. తత్సమ తద్భవేతర మయిన దేశ్యభాగమునకు సంస్కృత ప్రాకృత జన్యత్వము లేదనుటయు సుసంగతము.[45] తత్సమ తద్భవాపేక్షచే ఆంధ్రభాష సంస్కృత ప్రాకృతము లకు వికృతిరూపము కావున వైకృతమనుటయు నన్వర్థము. కాగా, వ్యుత్పత్తి పరముగా పృథగ్జన్యత్వము వలన ఉభయ విలక్షణత్వమును, ప్రవృత్తి

45. 'అప్పటికి ఐదక పండిత సమ్మతమైన సిద్ధాంతము తెలుఁగు ద్రావిడ భాషల లోనిదని. ఆర్యభాషాస్వరూపమునకు భిన్నములును, ద్రావిడ భాషకు సాధారణములును అగు లక్షణములు మన భాషలో చాల కలవు. పుట్టుకను గూర్చి ఈ రహస్య మంగీకరింపక తప్పదు. పోషణలో మాత్రము తెలుఁగునకు సంస్కృతమువలని యుపకారమే యెక్కువ కలిగినది.' -పింగళి లక్ష్మీకాంతం, గౌతమ వ్యాసములు, ద్వి. ము. 1961, పు. 2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరముగా ప్రకృతిద్వయ సంబంధము వలన తదుభయానుసారిత్వమును ఆంధ్ర భాష యొక్క విశిష్ట లక్షణములని ఆధునికుల సమన్వయము. నిర్దిష్టమును నిర్దుష్టమునైన ఈ దృక్పథమును విస్మరించి కేవలము ప్రాకృత మార్గము పట్టిన పండితుల గతి ప్రమాదముల పాలగుట మన కన్నుల యెదుట జరిగిన సంఘటన.

ఆంధ్రభాషయందలి ఈ ఉభయ విలక్షణత్వమును, ఉభయానుసారిత్వమును ఆంధ్రభాషాభూషణకర్త మూలఘటిక కేతన—

"సంస్కృత ప్రాకృతాది లక్షణముఁ జెప్పి
తెనుఁగునకు లక్షణముఁ జెప్పకునికి యెల్ల
కవిజనమ్ముల నేరమి గాదు నన్ను
ధన్యుఁ గావింపఁ దలఁచిన తలఁపు గాని" (ఆం. భా. భూ. 7)

"తల్లి సంస్కృతంబె యెల్ల భాషలకును
దానివలనఁ గొంత కానఁబడియెఁ
గొంత తాన కలిగె నంతయు నేకమై
తెనుఁగు బాస నాఁగ వినుతికెక్కె" (వైది. 14)

అని వివరించుట చక్కని సమన్వయము. కేతన ప్రతిజ్ఞలోని పూర్వభాగము, సర్వభాషలకును సంస్కృతము మాతృక యనుట, ఇది పాక్షిక సత్యము. అట్టి సంస్కృతమువలన గొంత కానబడి, కొంత తాన గలిగి అదియిది అంతయు నేకమై తెనుగు బాస నాగ వినుతికెక్కెన దనుట ఉత్తర భాగము. ప్రతిజ్ఞలోని పూర్వ భాగము సంగీకరించి ఉత్తర భాగమును అన్యథా కరించుట అసమంజసము. కేతన యొక్క ఈ సూక్తిని మెచ్చి కాచోలు —

"జనని సంస్కృతంబు సకల భాషలకును
దేశభాషలందుఁ దెనుగుఁ లెస్స...." (క్రీడా. పు. 13)

అని క్రీడాభిరామకర్త తన కృతిలో న్నామోదించుట! "....తెలుఁగున కెల్లఁ దల్లియగుఁ దెల్లము సంస్కృత భాష......." (ద్వా. 1-36) అని కొలవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోపరాజునకును నచ్చినదీ సూక్తి. తత్సమ తద్భవరూప భాగమునకే జన్యజనక రూపమగు ప్రకృతి వికృతి భావము ప్రవర్తిల్లుననుట పై చర్చకు ఫలము. ఇట్టి యాంధ్ర శబ్దరూప నిష్పాదన విషయమున నాద్యద్వితీయ ప్రకృతులగు సంస్కృత ప్రాకృత భాషల వ్యాకరణము లందు పఠితమైన అనేక వ్యాకరణ కార్యములును, సంజ్ఞావిశేషములును ఆంధ్రవ్యాకరణములలో నిర్దేశింపబడలేదనియు అట్టి అనుక్త విషయము లెల్ల సంస్కృత ప్రాకృత వ్యాకరణములనుండి ఉచిత రీతిని గ్రహింపవలయుననియు సంప్రదాయజ్ఞుల సూచన.[46]

తత్సమ తద్భవ దేశ్యములను పరిభాషతోడి పదవిభాగప్రక్రియ ప్రాకృత భాషాపదముల నిసర్గతత్త్వ ప్రకాశకము. ప్రాకృత వ్యాకరణముల లోని తచ్ఛబ్దము సంస్కృత భాషా పరముగా వ్యవహృతము. ప్రాకృత భాషా పరంపర సంస్కృత భాషాజన్యమని సంభావిత మగుట వలన పూర్వోక్త వ్యవహారము శాస్త్రీయము. ప్రాకృత భాషల లోని పదవిభాగ ప్రక్రియ యందలి పరిభాషా కల్పనమున ప్రాచీన భారతీయాలంకారికులును, శాబ్దికులును త్రొక్కిన త్రోవల అనువర్ణన మిట్లు :

1. భరతముని (క్రీ.శ. 300) నాట్యశాస్త్రము	సమానశబ్దం	విభ్రష్టం	దేశీమతం
2. చండుడు (క్రీ.శ. 300 లేక 500) ప్రాకృత లక్షణము[47]	సంస్కృత సమ	సంస్కృత యోని	దేశీప్రసిద్ధం
3. దండి (క్రీ.శ 650), కావ్యాదర్శము	తత్సమ	తద్భవ	దేశి
4. ధనికుడు (క్రీ.శ. 11 వ శతాబ్ది), దశరూపక వ్యాఖ్య	తత్సమ	తద్భవ	దేశి

46. వజ్ఝల చినసీతారామస్వామి శాస్త్రి, ఆంధ్ర వ్యాకరణ సంహితా సర్వస్వము, ఆంధ్ర విశ్వకళాపరిషత్ప్రకాశితము, వాల్తేరు, 1951, పు. 10.

47. Canda's *praakRtalakSaNam*, Ed. by Revatikanta Bhattacharya, Published by Sanskrit Pustakalaya, Calcutta, 1923.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. వాగ్భటుడు (క్రీ.శ. 1150), వాగ్భటాలంకారము	తత్తుల్య	తజ్జా	దేశ్య
6. హేమచంద్రుడు (క్రీ. శ. 1088-1172), మహాహైమ వ్యాకరణమ్(సిద్ధహేమ శబ్దాను శాసనం)	తత్సమ	తద్భవ	దేశీ
7. త్రివిక్రమదేవుడు (క్రీ. శ. 1236 - 1300) ప్రాకృత శబ్దానుశాసనము	తత్సమ	తద్భవ	దేశ్య
8. పురుషోత్తమదేవుడు (క్రీ. శ. 1265), ప్రాకృతానుశాసనము	తత్సమ	తద్భవ	దేశ్యము
9. సింహరాజు (క్రీ.శ. 14 వ శతాబ్ది ప్రాకృతరూపావతారము	సంస్కృత సమ	సంస్కృత భవ	దేశ్య
10. లంకేశ్వరుడు (క్రీ.శ.? రామ శర్మకు పూర్వుడు), ప్రాకృత కామధేను.[48]	తత్సమ	తద్భవ	దేశజ
11. రామపాణిపాద (క్రీ. శ.?), ప్రాకృత వృత్తి (ప్రాకృత ప్రకాశ వ్యాఖ్య)	తత్సమ	తద్భవ	దేశ్య
12. లక్ష్మీధరుడు (క్రీ.శ. 1541-1565), షడ్భాషా చంద్రికా	—	తద్భవ	—
13. అప్పయ్య దీక్షితులు (క్రీ. శ. 1545 - 1626), ప్రాకృత మణి దీపికా	—	—	—

48. 'దేశరుచ్యా ప్రతీతానాం తద్భవానాం నిగద్యతే
లక్షణం నేహ యత్సిద్ధం తత్సమం దేశజం చ తత్'-ప్రాకృత కామధేను, అవతారికా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14. రామశర్మ తర్కవాగీశ భట్టాచార్యుడు[49] (క్రీ.శ.? 1650), ప్రాకృత కల్పతరు	—	—	—	
౧౫. మార్కండేయ కవీంద్రుడు (క్రీ.శ. 1664-1699) ప్రాకృత సర్వస్వము	తత్సమ	తద్భవ	దేశ్య	

మీద పట్టికలో తత్సమ తద్భవ దేశ్యములను పరిభాషయే ప్రచురముగా వ్యవహృతమయినట్లు స్పష్టము. హేమచంద్ర సింహరాజాదుల ప్రక్రియలో తద్భవము సిద్ధమాన సాధ్యమాన భేదముచే ద్వివిధము. ఆంధ్ర లాక్షణికులు తమ రచనలలోని శబ్దజాల వివరణ ప్రకరణమున ప్రాకృతవ్యాకర్తల ననుసరించి తత్సమ తద్భవ దేశ్యములను పరిభాషతోపాటు 'గ్రామ్యము' అను నొక క్రొత్త విభాగమును నిర్దేశించినట్లు క్రింది పట్టిక వలన నిరూపితము. గ్రామ్యమను పరిభాష ఆలంకారిక సంబంధి.

1. నన్నయ (క్రీ.శ. 1022-1063), ఆంధ్రశబ్దచింతామణి	సమ	తజ్జ	దేశ్య	గ్రామ్య
2. మూలఘటిక కేతన (క్రీ.శ. 1250), ఆంధ్ర భాషాభూషణము	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
3. విన్నకోట పెద్దన (క్రీ.శ. 1405), కావ్యాలంకార చూడామణి	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
4. అనంతుడు (క్రీ.శ. 1420) ఛందోదర్పణము	తత్సమ	తద్భవ	దేశజ, దేశి	—
5. కొఱవి గోపరాజు (క్రీ.శ. 1450), సింహాసన ద్వాత్రింశిక	—	తద్భవ	దేశి	—

49. రామశర్మ క్రీ.శ. 1200-1600 మధ్యకాలమువాడు కానగునని ప్రాకృతకల్పతరు సంపాదకులు, మనమోహనఘోష్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6.	ఎలకూచి బాలసరస్వతి (క్రీ. శ. 1560), బాలసరస్వతీయము	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
7.	గణపవరపు వేంకటకవి (క్రీ. శ. 1600), ఆంధ్ర కౌముది	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
8.	కాకునూరి అప్పకవి (క్రీ. శ. 1650), అప్పకవీయము	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
9.	మంచెళ్ళ వాసుదేవ కవి (క్రీ.శ. 1670) ఆంధ్రశబ్ద చింతామణి వృత్తి (అముద్రితము)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
10.	అహోబల పండితుడు (క్రీ. శ. 1700), కవి శిరోభూషణము (అహోబల పండితీయము)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
11.	వికృతి వివేకము (కాలము, కర్తృత్వము వివాదగ్రస్తము)	తత్సమ	తద్భవ	దేశ్య, అన్య దేశీయమ్	గ్రామ్య
12.	కూచిమంచి తిమ్మకవి (క్రీ. శ. 1700-1757), సర్వలక్షణ సారసంగ్రహము	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
13.	అడిదము సూరకవి (క్రీ. శ. 1750), కవిసంశయ విచ్ఛేదము	తత్సమ	తద్భవ	దేశ్య	—
14.	కిమ్మూరి నరసరాజు (క్రీ. శ. 1780), కవిజనాంజనము	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
15.	వేదము పట్టాభిరామశాస్త్రి (క్రీ.శ. 1760-1820) పట్టాభిరామ పండితీయము	తత్సమ	తద్భవ	దేశ్య	—
16.	రావిపాటి గురుమూర్తిశాస్త్రి (క్రీ. శ. 1770-1836) తెలుఁగు వ్యాకరణము	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

17.	పుదూరి సీతారామశాస్త్రి (క్రీ. శ. 1834), ప్రశ్నోత్తరాంధ్ర వాక్యరణము	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
18.	ఛార్లెస్ ఫిలిప్ బ్రౌను (క్రీ. శ. 1798-1884), బ్రౌణ్యము[50]	తత్సమ (పు. 385)	తద్భవ (పు. 385)	దేశ్య (పు. 459)	గ్రామ్య (పు. 297)
19.	పరవస్తు చిన్నయసూరి (క్రీ.శ. 1806-1862), శబ్దలక్షణ సంగ్రహము (క్రీ.శ. 1853)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
20.	వేదము వేంకటరమణశాస్త్రి (క్రీ.శ. 1877-1900), లఘువ్యాకరణము (నరసాపుర వ్యాకరణము)	తత్సమ	తద్భవ	దేశ్య	—
21.	ఉదయగిరి శేషయ్య (క్రీ.శ. 1857), శేషయ్య వ్యాకరణము	తత్సమ	తద్భవ	దేశ్య	—
22.	పరవస్తు చిన్నయసూరి, బాల వ్యాకరణము (క్రీ.శ. 1858)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
24.	పాపినేని అప్పాయి నాయుడు, ఆంధ్ర వ్యాకరణ సంగ్రహము (క్రీ.శ. 1868)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
24.	కల్లేపల్లి వరాహనృసింహపట్నాయక్, (నరసింహ వ్యాకరణము) (క్రీ.శ. 1872)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
25.	శ్రేష్ఠలూరి కుప్పుసయ్యంగారు, సర్వలక్షణసార సంగ్రహము (క్రీ.శ. 1884)	తత్సమ	తద్భవ	దేశ్య	—

50. C. P. Brown, A Telugu - English Dictionary, SPCK, Madras, 1852.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

26.	బహుజనపల్లి సీతారామాచార్యులు (క్రీ.శ. 1830-61)				
	అ. శబ్దరత్నాకరము (1885)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
	ఆ. వైకృత దీపిక (1885)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
	ఇ. త్రిలిఙ్గలక్షణ శేషము (ప్రౌఢవ్యాకరణము, 1885)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
27.	తాడికొండ వెంకయ్య (ఆంధ్ర వ్యాకరణము (క్రీ.శ 1892)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
28.	కందుకూరి వీరేశలింగము (క్రీ. శ. 1848-1919), సంగ్రహవ్యాకరణము.	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
29.	మల్లంపల్లి మల్లికార్జున శాస్త్రి, పద్యాంధ్ర వ్యాకరణము (క్రీ.శ. 1897)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
30.	వావిలకొలను సుబ్బారావు, సులభవ్యాకరణము.	తత్సమ	తద్భవ	దేశ్య	—
31.	కల్లూరి వేంకటరామ శాస్త్రి, బాలవ్యాకరణ గుప్తార్థ ప్రకాశిక (క్రీ. శ. 1929)	తత్సమ	తద్భవ	దేశ్య	గ్రామ్య
32.	నాదెళ్ల పురుషోత్తమకవి, పురుషోత్తమ కవీయము (క్రీ. శ. 1918)	తత్సమ	తద్భవ	—	—
33.	నేలటూరు పార్థసారథిఅయ్యంగారు, ఆంధ్ర వ్యాకరణ సర్వస్వము (1921)	తత్సమ	తద్భవ	దేశ్య	—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

34. మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, తత్సమ తద్భవ దేశ్య —
ఆంధ్రభాషానుశాసనము.

35. వజ్ఝల చిన సీతారామస్వామిశాస్త్రి,
అ. వైయాకరణ పారిజాతము (క్రీ.శ. 1937) తత్సమ తద్భవ దేశ్య గ్రామ్య
ఆ. ఆంధ్ర వ్యాకరణ సంహితా సర్వస్వము(క్రీ.శ.1951) తత్సమ తద్భవ దేశ్య గ్రామ్య
ఇ. బాలవ్యాకరణోద్ద్యోతము (1959) తత్సమ తద్భవ దేశ్య గ్రామ్య

36. చర్ల నారాయణశాస్త్రి నారాయణీయాంధ్రవ్యాకరణము, 1937. తత్సమ తద్భవ దేశ్య గ్రామ్య

37. వడ్లమూడి గోపాలకృష్ణయ్య, వ్యావహారిక భాషావ్యాకరణం (క్రీ. శ. 1958) తత్సమ తద్భవ దేశ్య గ్రామ్య

38. దువ్వూరి వేంకటరమణశాస్త్రి, రమణీయము (బాల వ్యాకరణ సమీక్ష, 1964) తత్సమ తద్భవ దేశ్య గ్రామ్య

పై పట్టికలోని అంశముల నొకసారి సంగ్రహముగా సమీక్షించుటావశ్యకము.

ఆంధ్రశబ్ద చింతామణికారుడు తప్ప తక్కిన వారందఱును తత్సమ తద్భవ దేశ్యములను పరిభాషనే స్వల్పమయిన రూపభేదములతో వాడినట్లు స్పష్టము. తద్భవ దేశ్యములను కలిపి అచ్చతెనుగని వ్యవహరించుట కూడ ప్రచురము. సంస్కృత సమేతరమయిన భాష ఆచ్ఛికమని కొందఱు వ్యవహారము. దేశ్యభాగము సహజాంధ్ర దేశ్యభవము, దేశ్యోద్భవము అని రెండు రీతులుగా కావ్యాలంకార చూడామణి కర్త విభజన. విన్నకోట పెద్దన సహజాంధ్ర దేశ్యభవ విభాగము అప్పకవి నిరూపించిన ఉర్దూంధ్ర దేశ్యవిభాగమునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమానము. పెద్దన పేర్కొనిన దేశోద్భవము అప్పకవి చెప్పిన అన్యదేశజాంధ్రమునకు ఇంచుమించు పర్యాయవాచి. అనంతుడు నిర్వచించిన దేశి దేశజములను పరిభాషలోని సూక్ష్మవిభాగము దురూహము. కొలని గోపరాజు లాక్షణికుడుగా పదవిభజన సేయలేదు కాని "రుచుల్ దనరఁ దెనుంగు దేశియును దద్భవమున్ గలయంగఁ జెప్పెదన్" (ద్వా. 1-32) అని తన కావ్య భాషా ప్రయోగ పద్ధతిని గురించి నిర్దేశించినాడు. వికృతి వివేక కర్త నిరూపించిన అన్యదేశీయమను పరిభాషయొక్క స్వరూపస్వభావము లస్పష్టము. ఏతద్విషయక మయిన మన శాస్త్రార్థములు బహుధా విప్రతిపత్తి మూలకములు. పెద్దన, అప్పకవి పేర్కొనిన దేశ్యోద్భవాన్యదేశజాంధ్రములును ఇట్లే లాక్షణికుల అస్పష్ట దర్శనమునకు నిదర్శనములు. 'దేశ్యము రెండు విధములు. అచ్చదేశ్యమనియు, అన్యదేశ్యమనియు. అచ్చ దేశ్యమనఁగా తెలుఁగు దేశపు మాటలు. అన్యదేశ్యమనఁగా తెలుఁగు విభక్తుల చేర్చి పలుకఁబడుచున్న ద్రావిడాది దేశముల మాటలు' అని నిర్వచించిన రావిపాటి గురుమూర్తి శాస్త్రి (చూ:రా.వ్యా. పు. 27) కబురు, కసాలా, ఖజానా, జవాబు, పితూరీ, పైసలా, సవారీ, సవాలు అను అరబ్బీ పారసీ జన్యములను, ఇంకీ, నెంబరు, పెన్సలు, పేనా, సమ్మను - ఇత్యాద్యాంగ్ల పదములను మాత్రమన్యదేశ పదపట్టికలో నుదాహరించి (చూ. పైడి. పు. 69) నిర్వచనము నందలి ద్రావిడాది పదములకు నుదాహృతు లొసగకుండుటకు కారణము చింత్యము.

వైకృతపద నిర్వచనము

సంస్కృత దేశ్యేతర పదసముదాయమునకు వైకృతమను పరిభాషను తొలుత వాడిన లాక్షణికుడు మంచెళ్ళ వాసుదేవకవి. సంస్కృతభవ ప్రాకృత సమభవములు వైకృతములు అని స్పష్టపఱిచి విస్తృతమగు ప్రచారమును కల్పించిన లాక్షణికుడు సీతారామాచార్యులు. తద్భవ దేశ్యముల సమాహార స్వరూపభాషను వైకృతమని వ్యవహరించుటకు ఆంధ్ర చింతామణి కారుడు మొదటివాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"స్వస్థాన వేషభాషాభి మతా స్సంతో రసప్రలుబ్ధ ధియః
లోకే బహు మన్యంతే వైకృత కావ్యాని చాన్యపదహాయ"

(ఆం. శ. చిం. సంజ్ఞా. సూ. 5)

ఇట వైకృతకావ్యములనగా దేశభాషాకావ్యములని బాలసరస్వతీయము. "వికృతౌ క్వచిచ్చ లోపో మోర్ధ్వశ్చాత ఆదిమస్య భవేత్" (వైది. అజంత. 43) అను చింతామణి సూత్రమునకు "అత్రి వికృతౌ విత్యనేన సంస్కృత సమ పర్యుదాసః క్రియతే" అని అహోబల పండితీయ వ్యాఖ్య (చూ. అహో. పు. 373). "వికృతౌ సర్వేశబ్దాః క్లీబసమాః స్త్రీ సమాశ్చ నాన్యేసుః" (ఆం.శ.చి. అజంత. 22). ఇందలి వికృతి శబ్దము సంస్కృత సమేతర పరమని బాల సరస్వతీయ నిరూపణము. "సంకీర్ణత్వమ్ వికృత్యాద్యానుకృత్యా మంజులం భవేత్" (సంజ్ఞా. 26), "వికృతాత్ పరుషాశ్చస్యుః" (సంధి. 16), "వికృతావత్ర లోపస్స్యాత్సంబుద్ధ్యోయి పదేతు" (అజంత. 1) అని వికృతి వివేక కారుడు వికృతి శబ్దమును అచ్చికమను నర్థముననే ఉపయోగించినట్లు స్పష్టము. బాలవ్యాకరణకారుడు సైతము వికృతి శబ్దమును పై యర్థమునందే ప్రయుక్తము చేసినట్లు బాలవ్యాకరణము ప్రమాణము. "వికృతి యందికారాంత ముల ఉపోత్త మేత్వంబునకు బహువచనము పరంబగునపుడు ఉత్వంబగు" (బాలవ్యా. తత్సమ. సూ. 46). "ఇచ్చట వికృతి శబ్దముచే సంస్కృత సమే తరంబు గ్రహింపవలయు" నని చిన్నయసూరి వృత్తి. ఉభయానుసారిత్వము వలన తత్సమ తద్భవ రూపాంధ్ర భాషకు వికృతియను వ్యవహారము యుక్తి యుక్తమని ఇతఃపూర్వము నిర్ణీతము. అనగా ఆంధ్రభాషా సర్వస్వము నందేక దేశమునకు వికృతినామ వ్యవహారము సమంజసమని యర్థము. ఏకదేశమున కుద్దిష్టమయిన ఈ వ్యవహార నామము తత్సమము వినా తక్కిన యాంధ్రభాషకు సాముహిక నామముగా సంక్రమించినది. ప్రస్తుత సమీక్షలో వైకృతమను పరి భాష తద్భవములను ప్రాకృతసమములును కల సమాహార పదసముదాయము నకు చర్చా సౌలభ్యము నిమిత్తము పరిమితార్థమున ప్రయుక్తము. వాసుదేవ సీతారామాచార్యులు ఈ యర్థముననే వైకృత శబ్దమును వాడియుండుట విమర్శక లోక విదితము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రావిడభాషా వ్యాకర్తల శబ్దవిభాగ పద్ధతి

తమిళాంధ్ర కర్ణాట మలయాళములతోపాటు తుళు కొడగు భాషలను కాల్డ్వెల్ నాగరక భాషలుగా నిరూపించినను, ప్రాచీన సాహితీ వ్యవసాయమును లాక్షణిక నిరూపణమును తుళు కొడగు భాషలలో లేవనుట స్పష్టము. తక్కిన అనాగరక ద్రావిడ భాషలలో ఐదం యుగీనులు ఐరోపియనులు కూర్చిన కోశ వ్యాకరణాదులు వినా అక్షర రూపమెత్తిన వాఙ్మయ మా భాషలలో శూన్యము. కావున అనాగరక ద్రావిడ భాషల ప్రసంగమిట అప్రస్తుతము. ద్రావిడ భాషలలో సాహిత్య స్థాయి నందిన వానిలో మొదటిది తమిళము, రెండవది కన్నడము, మూడవది తెలుగు, నాలుగవది మలయాళము. ఈ యీ భాషా వ్యాకరణముల యందలి శబ్దజాల విభాగ విధానమును తద్భవ ప్రక్రియ ఫక్కియును స్థాలీపులాకముగా పర్యాలోచించుట కీ ప్రకరణముద్దిష్టము.

అ. తమిళము

తమిళ భాషా వ్యాకర్తలలో తొల్కాప్పియనారు ప్రథముడు, ప్రముఖుడు. తొల్కాప్పియ మీయన కృతి. ఇది ఎళుత్తతికారమ్, చొల్లతికారమ్, పొరుళతికారమ్ అను మూడు అధికార విభాగములు గలిగిన లక్షణ గ్రంథము. వీనిలో రెండవది యగు చొల్లతికారమున తొమ్మిదవ అంతర్విభాగము ఎచ్చవియల్ (= ముక్తక లక్షణ వివేచనము) అనునది. ఈ ప్రకీర్ణక ప్రకరణమున అఱువది యేడు సూత్రములు వివిధ విషయనిర్ణాయకములు సంగ్రథితము. ఇందులో మొదటి యైదు సూత్రము ప్రస్తుత చర్చకు సంబంధించినవి. ఈ యైదు సూత్రములలోను తమిళ భాషా గత శబ్దముల విభజనము సూత్రితము.

"ఇయఱ్ చొల్ తిరి చొల్ తిచైచ్చొల్ వటచ్చొల్ ఎన్ఱు
అనైత్తేచెయ్యుళ్ ఈట్టచ్చొల్లే" (సూ. 397, ఎచ్చయల్, చొల్, తొల్.)

పద్యములందు వాడుపదములు ఇయఱ్‌చొల్, తిరిచొల్,తిచైచ్చొల్, వటచొల్ అని నాలుగు పదములు - అని ఈ సూత్రమున కర్థము. తిచైచ్చొల్, వటచొల్ అనునవి విశేష్యములుగా మాత్రము ప్రయుక్తమని తొల్కాప్పియ వ్యాఖ్యాత చేనావరైయరె వివరణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అవట్రుళ్
ఇయఱ్చొల్ తాామే
చెంతమిళ్ నిలత్తు వళక్కొడు చివణిల్
తమ్ పొరుళ్ వళామై ఇచైక్కుం చొల్లే"

(సూ. 398, ఎచ్చ. చొల్. తొల్.)

వీనిలో ఇయఱ్చొల్ అనునది రెండవిబ సీమలో వ్యవహృతమగు శుద్ధదేశ్యము.

"ఒరు పొరుల్ కుఱిత్త వేఱుచొల్ లాకియుం
వేఱు పొరుళ్ కుఱిత్త వొరు చొల్లాకియుం
ఇరుపాఱ్ఱె న్ప తిరిచొల్ కిళవి" (సూ. 399, ఎచ్చ. చొల్. తొల్.)

తిరిచొల్ రెండు రకములు. పర్యాయ పదము లొక రకము, నానార్థకము లొక రకము.

"చెన్ తమిళ్ చేర్న్త పన్నిరు నిలత్తున్
తన్ కుఱిప్పినవే తిచైచ్చొల్ కిళవి"

(సూ. 400, ఎచ్చ. చొల్. తొల్.)

తమిళ సీమకు సరిహద్దులలో గల పంద్రెండు నాడులనుండి తమిళములోనికి ఎరవు తెచ్చిన మాటలు తిచైచ్చొల్ వర్గము. ఒళినాటు, తెన్పాణ్టినాటు కుట్టనాటు, కుటనాటు, పన్ఱినాటు, కఱ్కానాటు, చీతనాటు, పూళినాటు, మలైనాటు, అరువానాటు, అరువావటతలై - ఇవి పదునొక్కండును పంద్రెండు నాడులలోని, వని తొల్కాప్పియరు వ్యాఖ్యాతలగు ఇళంపూరణర్ (క్రీ. శ. పదియవశతాబ్ది), చేనావరైయర్ల అభిప్రాయము. పంద్రెండవ దానిపేరు వివాదగ్రస్తము. పొతుం కర్ అని ఇళంపూరణర్ తలంపు. పొంకర్ అని చేనావరైయర్ అభిప్రాయము. తొల్కాప్పియ వ్యాఖ్యాతలలో మఱియొకడగు తెయ్వచ్చిలైయార్ వక్కాణమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై పంౘరెండు నామములును కనప్పట్టవు. వీనికి బదులు క్రొత్తపట్టిక యొకటి ఉట్టంకితము. పఱంతీపమ్, కొల్లమ్, కూపకమ్, ఛింకళమ్, కన్నటమ్, వటుకమ్, కరికమ్, తెలింకమ్, కొంకణమ్, తుళువమ్, కుటకమ్, కున్దకమ్-అను నీ పంౘరెండును తెయ్వచ్చిలైయార్ పట్టికలోనివి. ఈ మువ్వురకును అర్వాచీనుడగు తొల్కాప్పియ వ్యాఖ్యాత నచ్చినార్క్కినియర్ పైరెండు పట్టికలలోని నాడులను అంగీకరించి మొదటి పట్టికలోని పంౘరెండును తమిళదేశాంతర్గతములయి తమిళ దేశపు సరిహద్దు రేఖకు లోపైపున గలవనియు రెండవ పట్టికలోనివి తమిళనాడు సరిహద్దు రేఖకు వెలిపైపునగల నాడులనియు సమన్వయించినాడు. "చెన్తమిళ్ చేర్న్త పన్నిరు నిలత్తుమ్" అనుదానికి నచ్చినార్క్కినియర్ చేసిన యీ వ్యాఖ్యానము ఆధునికైతిహాసిక పరీక్షకు నిలువజాలినది. మొదటి పట్టిక ప్రకారము సమీప దేశములనుండి ఎరవుతెచ్చిన పదములు తిచైచ్చొల్ అనియు, రెండవ పట్టిక ప్రకారము తమిళ దేశములోని మాండలిక భేదములే తిచైచ్చొల్ అనియు నిర్ధారించుట నిర్బాధము. చిన్నకోట పెద్దన వివరించిన బహుదేశానేయములును దేశోద్భవములునునగు పదములిట్టివి, అప్పకవి చెప్పినఅన్యదేశజాంధ్రములుకూడ ఈ కుదురునందలివి.

> "వటచొల్ కిళవి వటెవెళుత్తొ రీఇ
> ఎళుత్తొటు పుణర్న్త చొల్లాకుమ్మే"
>
> (సూ. 401. ఎచ్చ. చొల్. తొల్.)

ఇట 'వటచొల్' అనగా ఉత్తరదిశాగతశబ్దము - ఆర్యభాషాశబ్దము ఉద్దిష్టము. 'వటచొల్' శబ్దమునుగూర్చి తొల్కాప్పియ వ్యాఖ్యాతలలో రెండు మతములు. చేనావరైయర్ (క్రీ.శ.పదునాలుగవ శతాబ్ది), నచ్చినార్క్కినియర్ (క్రీ.శ. పదునాలుగవశతాబ్ది) ఈ ఇరువురును మీది సూత్రము నొద్ద సంస్కృతమునుండి ఎరవు తెచ్చిన మాటలనే పేర్కొనుటచేత 'వటచొల్' అనగా వీరిదృష్టిలో సంస్కృత పదములు అను పరిమితార్థమున ప్రయుక్తమయినట్లూహించుట యుక్తము. వీరి కర్వాచీనుడగు తెయ్వచ్చిలైయార్ ప్రాకృతములనుండి ఎరవు తెచ్చిన మాటలను సైతము ఉదాహరించుటచే సంస్కృత ప్రాకృతములు రెండును 'వటచొల్'కు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాతృకలని నిర్ధారించుట సమంజసము. తెయ్‌వచ్చిలై యార్ మతమే సత్యసమ్మతమని తొల్కాప్పియాద్యతన వ్యాఖ్యాత సుబ్రహ్మణ్య శాస్త్రిగారి అభిప్రాయము.[51]

క్రీ. శ. పదుమూడవ శతాబ్దికి జెందిన నన్నూల్ అను తమిళవ్యాకరణము-పవణంతి కృతము-న 'వటమొళియాక్కమ్' (తద్భవప్రకరణము) అను విభాగము నందలి అయిదు సూత్రములలో 'అరియమొళి వటమొళియా తఱ్ఱుచ్చియప్పువిది' ఆర్యభాషాపదములను తమిళములోనికి ఎరవుతెచ్చుటలోగల ధ్వని పరిణామములు వివృతము (నన్నూల్, 146-150 సూత్రములు..) 'వటమొళి' యన్నది సంస్కృతము నుండి ఎరవు తెచ్చి తమిళమునందు వ్యవహారములో నున్న పదమను నర్థము నందు వ్యవహృతము. నన్నూల్ సయితము 'అరియమొళి'- సంస్కృతభాషనే సమీపమాతృకగా ప్రదర్శించుట చింత్యము. కొన్ని ప్రధాన సూత్రములను మాత్రముదాహరించి తక్కినవాని రూపనిష్పాదన ప్రక్రియ శిష్టప్రయోగముల జ్ఞేయమని నన్నూల్‌కర్త ఈ ప్రకరణమున నిర్దేశించినాడు.

నన్నూల్‌లో ముఖ్యములయిన సూత్రములు కొన్ని—

1. 'ఋకారము' 'ఇ' లేక 'ఇరు' అగును;
   ఉదా. త. ఇరుటి <సం. ఋషి-
   త. ఇటపమ్ <సం. ఋషభ-

2. 'వర్గ ద్వితీయ, తృతీయ, చతుర్థములు వర్గాద్యములగును'
   ఉదా. త. నకమ్ <సం. నఖ-
   త. పాక్కియమ్ <సం. భాగ్య-

3. 'అజ్మధ్య జకారము యకారమగును'
   ఉదా. కయమ్ <సం. గజ-

51. P.S. Subrahmanya Sastri, *tolkaappiyan-collatikaaram*, Annamalai University, Annamalainagar, 1945, P. 249.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. 'పదాది శకారము 'చ'గాను, అపదాది శకారము 'య'గాను మాఱును'

ఉదా. త. చత్తమ్ <సం. శబ్ద-

త. తేయమ్ <సం. దేశ-

5. 'పదాది షకారము 'చ'గాను, అపదాది షకారము 'ట'గాను పరిణతము'

ఉదా. త. చమ్ముకన్ <సం. షణ్ముఖ-

త. విటయమ్ <సం. విషయ-

6. 'పదాది సకారము 'చ'గాను, అపదాది సకారము 'త'గాను పరిణతము'

ఉదా. త. చమయమ్ <సం. సమయ-

త. మాతమ్ <సం. మాస-

7. 'హకారము వికల్పముగా 'క', 'య'-లుగా మాఱును'

ఉదా. త. మయిటమ్ <సం. మహిష-

త. మోకమ్ <సం. మోహ-

8. 'పదాంతమందలి 'ఆ', 'ఐ'గాను 'ఈ', 'ఇ'గాను మాఱును.

ఉదా. వేలై <సం. వేలా

నతి <సం. నదీ. (సూ. 147. వటమొఴియాక్కమ్, ఎలుత్తతికారమ్, నన్నూల్)

"రవ్విఱ్కు అమ్మతల్ ఆము క్కిఱులుమ్
లవ్విఱ్కు ఇమ్మతల్ ఇరండుమ్
యవ్విఱ్కు ఇ య్యు మొఴి ముతలాకి మున్ వరువే"

(సూ. 148. వటమొఴి యాక్కమ్. ఎలుత్తతికారమ్, నన్నూల్)

'రేఫాది రూపములకు పూర్వమందు అ, ఇ, ఉ అనువానిలో నొకటియు, లకారాదులకు తొలుత ఇ, ఉ లలో నొకటియు, యకారాదులకు ముందు ఇకారము నిల్చును' (నన్నూల్, వటమొఴియాక్కమ్, సూ. 148).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా. త. అరఙ్కమ్ < సం. రంగ

త. ఇరామన్ < సం. రామ -

త. ఉరోమమ్ < సం. రోమ -

త. ఇలక్కుమి < సం. లక్ష్మి -

త. ఇలఙ్కై < సం. లంకా

త. ఉలోపమ్ < సం. లోభ -

త. ఇయమన్ < సం. యమ -

కాని నన్నూల్ వ్యాఖ్యాత చంకరనమచ్చివయర్[52] యకారాదిరూపము లకు ముందు అ, ఉ-లు కూడ నిల్చునని వ్యాఖ్యానించుట ప్రామాదికమని పరిశీల కుల యభిప్రాయము.[53]

"ఇణై న్తియల్ కాలై యరలక్కి కరముమ్
మవ్వక్కుకరము నకరక్క కరముమ్
మిచై వరుమ్ రవ్వటి యువ్వు మామ్పిఱ"
(సూ. 149, పదమొటియాక్కమ్, ఎలుత్తతికారమ్, నన్నూల్)

'సంయుక్తాక్షర శబ్దములలో స్వరభక్తి ప్రవర్తించుట. సంయుక్తతలో ద్వితీయములగు య, ర, ల-లకు పూర్వమందు ఇ కారమును, మ, వ-లకు పూర్వము ఉకారమును, నకారమునకు పూర్వము అకారమును చేరును.'

52. *nannuul*, Text and Commentary by Cankaranamaccivayar, Ed. by U. V. Swaminatha Iyer, 2nd Edition, Madras, 1935.

53. P. C. Ganesh Sundaram and S. Vaidyanathan, An Evaluation of Sanskrit Loan-words in Tamil from the point of view of *nannuul*, Indian Linguistics, Turner Jubilee Volume I, Poona, 1958, pp. 63-70.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా. త. వాక్కియమ్ సం. వాక్య-
త. చుక్కిలమ్ సం. శుక్ల-
త. వక్కిరమ్ సం. వక్ర-
త. పతుమమ్ సం. పద్మ-
త. పక్కువమ్ సం. పక్వ-
త. అరతనమ్ సం. రత్న-

తమిళమునందు ఆర్యభాషలోని శృంగార శబ్దభవములగు చిఙ్గారమ్, చిరుఙ్గారమ్ అను రెండురూపములు ఉన్నవి. చిఙ్గారమ్ ప్రాచీనము, ప్రాకృత సింగార శబ్దభవము. చిరుఙ్గారమ్ ఆధునిక వ్యవహారమునందలిది, సంస్కృత శృంగార శబ్దభవము. వాస్తవస్థితి యిట్లుండ సంస్కృతము నుండి భిన్న కాలములలో ఎరవు తెచ్చిన పదములివి యను గణేశసుందరము ప్రభృతులవ్రాతలు విచార్యము.[54]

ఆ. కన్నడము

ప్రాచీన కర్ణాటక వ్యాకరణములను పరిశీలింపగా సమసంస్కృతము, తత్సమము, తద్భవము (అపభ్రంశము), దేశి యను పదములు ఆ భాషయందలి వివిధపదవిభాగమును సూచించు నిమిత్తమేర్పఱచిన పరిభాషగా ద్యోతకము. అచ్చతెనుగువలె అచ్చగన్నడమను విభాగము సయితము కర్ణాటలాక్షణికులు గుర్తించుట పరిశీలనార్హము. సమసంస్కృతమను పరిభాష తెలుగునందలి సంస్కృతసమము అను పరిభాషకు సమము. రాష్ట్రకూటచక్రవర్తి అమోఘవర్ష నృపతుంగుని (క్రీ.శ. 814-877) కవిరాజమార్గమున ఈ సమసంస్కృతమను పదము తొలుత ప్రయుక్తము.

'సమసంస్కృతంగళోళ్ సయ్తు
అమర్దిరె కన్నడమం అఱిదు పేళ్దె ఎంబుదిదు ఆ
గమ కోవిద నిగదిత మార్గం....' (పద్య. 51 పరిచ్ఛేద, 1, కవిరాజమార్గ).

54. **Ibid**, fn. 5, pp. 64-65.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్ణాటక భాషా భూషణ కర్త ఇమ్మడి నాగవర్మ (క్రీ. శ. 1145)[55]

'సమసంస్కృతం దేశీయపదేన సమం సమస్యతే' (సూ. 132, సమాస విధానం, కర్ణాటకభాషాభూషణమ్, పు. 51).

వృత్తి. 'సంస్కృతపదసమం యత్పదమ్ తత్ సమసంస్కృతమ్, తద్దేశీయ పదేన సమం సమస్యతే'

ఉదా. పరదేసం, పరమండశిగం, మంగళారతి, కడారాగం, పాదవీశం. కర్ణాటక భాషాభూషణకర్త యగు పై ఇమ్మడి నాగవర్మయే కర్ణాటక భాషలో రచించిన కావ్యావలోకన[56] మను లక్షణ గ్రంథము సమాస ప్రకరణమున సమ సంస్కృత పద ముపయుక్తము.

"అరసి సమసంస్కృతం గ
ళ్పరె కన్నడదొళగె సమతెఇందం సల్గుం
నిరవద్యమాగి పదవిధి
విరుద్ధమక్కుం తదన్యథా వృత్తిగళోళ్" (సూ. 63. సమాసప్రకరణమ్, కావ్యావలోకనం. పు. 46). సంస్కృతమునుండి యథాతథముగా కన్నడమున ప్రవేశించినది సమసంస్కృతము. కర్ణాటక వ్యాకర్తలలో ప్రసిద్ధుడగు కేశిరాజు (క్రీ. శ. 1260) తన శబ్దమణిదర్పణమున—[57]

55. Nagavarma's *karNaaTaka bhaaSaa bhuuSaNam*, Revised Edition, Ed. by R. Narasimhachar, Mysore Govt. Press, Bangalore, 1903.

56. Nagavarma's *kaavyaavalookanam*, Ed. by R. Narasimhachar, Mysore Govt. Press, Bangalore, 1903.

57. Kesiraja's *sabdamaNidarpaNam*, Ed. by A. Venkata rao and H. Sesha Ayyangar, Madras University Publication, Madras, 1939; also the edition by Rev. F. Kittel, Published by the Kanerese Mission Book and Tract Depository, Mangalore, 1920.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సముదిత సంఖ్యావ్యయ రహి
తమెనిసి వర్తిప నిఘంటుదిన నామపదో
త్తమ వర్ణ ప్రకృతి గళం
సమసంస్కృత వెసరనిట్టు లింగం మాల్పర్."
(సూ. 82, నామప్రకరణమ్, శబ్దమణిదర్పణం)

అని సమసంస్కృత పద నిర్వచనమును గావించుట కర్ణాటకలక్షణశిక్షాను గుణము. "సమసంస్కృత వెంబుదు కన్నడక్కె సరిమాడిద సంస్కృతద నామ ప్రకృతి" అని ఆధునిక కర్ణాట పండితుల వివరణము. ఆంధ్రమున సమసంస్కృతమను పరిభాష కన్పట్టదు. కన్నడమునందలి సంస్కృతము తెలుగు నందలి సంస్కృత సమమునకు సమానము.

తత్సమమను పరిభాష కర్ణాటక భాషా విశిష్టలక్షణ ద్యోతకము.

"తత్సమ వెంబుదు సంస్కృత శబ్ద కోశక్కె అంగీకృతవాద కన్నడ శబ్ద"- అనగా సంస్కృతశబ్దకోశమునందు అంగీకృతమయిన కన్నడ శబ్దము - అని ఆధునికుల నిరూపణము. శబ్దమణిదర్పణకారుడగు కేశిరాజు తన వ్యాకరణమున అపభ్రంశ ప్రకరణము నందలి రెండు సూత్రములలో ఈ తత్సమ పదముల పట్టిక నొసగి కర్ణాటక భాష యందలి తత్సమము లేవో నిరూపించినాడు.

"మణి మంచం పట్టం తో
రణ మట్టం గోణి సబళ పంకం లతె కం
కణ మెసెప కోంటె బలమం
గణం బిలం బంది మాలె జాళం గండం."

"గల్లం మల్లం తళమిం
తెల్లం తత్సమ...."
(సూ. 301, 302, అపభ్రంశప్రకరణం, శబ్దమణి దర్పణం).

పై పద్యములలో ఉదాహృతమయిన ఇరువది యొక్క పదములు తత్సమములని కర్ణాటలాక్షణిక సంప్రదాయము. ఇట్టి యీ విభాగము తెలుగున కన్పట్టదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక దేశి శబ్దము కర్ణాటక దేశ్యము అను సర్థమున కర్ణాటలాక్షణికులు వ్యవహరించుట ప్రసిద్ధము. మొదటి నాగవర్మ (క్రీ. శ. 1000) రచించిన ఛందోంబుధి[58] (కన్నడ ఛందస్సు)లో

"నవరసముణ్మె, మాతు పొసతాగిరె, దేశి యదేశి పెత్తుదెం
బ వొలిరె, జాణమనంగొళిసె పొణ్దిరె తోర్ప కృతి ప్రబంధమం...."
(16, అవతారిక)

అని దేశి శబ్దమును ప్రయోగించినాడు. శబ్దమణిదర్పణము నందును దేశి శబ్దము పలుతావుల ప్రయుక్తము.

1. దేశీయవు (సూ. 22, సంజ్ఞా, శ. మ. ద.),
2. దేశియోళు (సూ. 34, సంజ్ఞా, శ. మ. ద.),
3. దేశీయం (సూ. 36, సంజ్ఞా, శ. మ. ద.),
4. దేశి (సూ. 162, నామ, శ. మ. ద.),
5. దేశియపదకం (సూ. 302, అపభ్రంశ, శ.మ.ద.)

కాని కర్ణాట లాక్షణికు లెవ్వరును దేశ్యపదనిరూపణ సందర్భములందు ఆంధ్రలాక్షణికులవలె ఈ దేశి శబ్దమును విస్పష్టముగ వ్యవహరించిరనుటకు ప్రమాణములు మృగ్యము.

కన్నడ భాషలో అపభ్రంశ తద్భవ శబ్దములు రెండును ఇంచుమించు సమానార్థమున వ్యవహృతములు.

"సక్కదద తద్భవంగళ
లక్కణమం కన్నడక్కె లక్షిసి పేళ్వెం......."
(సూ. 256, అపభ్రంశప్రకరణం, శబ్దమణిదర్పణం).

ఇంకను ఈ తద్భవమను శబ్దము శబ్దమణిదర్పణములో 279, 293, 300 మొ. సూత్రముల యొద్దను ప్రాసంగికముగా ప్రయుక్తము. కాని అపభ్రంశ

58. Nagavarma's *chandoombudhi*, Ed. by F. Kittel.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనునదియే కర్ణాటలాక్షణికులు గుర్తించి వ్యవహరించినట్టి ప్రసిద్ధ పరిభాష. లాక్షణికు లందఱును తద్భవప్రక్రియ నిరూపితమయిన గ్రంథభాగమును అపభ్రంశ ప్రకరణమనియే వ్యవహరించుట దీనికి ప్రమాణము. కర్ణాటకభాషా భూషణకర్త ఇమ్మడి నాగవర్మయు అపభ్రంశశబ్దమునే ఉపయోగించుట గమనార్హము. "అపభ్రంశేఽప్యేవం కారస్య" (సూ. 187, తద్ధితవిధానం, క. భా. భూ., పు. 68).

అని తద్భవమను నర్థమున అపభ్రంశమను పరిభాష యిట నుపయుక్తము. కర్ణాటకభాషా భూషణమునందు తద్భవప్రక్రియ విస్తరించి చెప్పబడలేదు. కాని యుష్మదాది విధానమను పరిచ్ఛేదమునందలి 116, 117, 118, 122- ఈ నాలుగు సూత్రములలో తద్భవ ప్రక్రియా సంబంధములయిన కతిపయ ధ్వని పరిణామములు ప్రాసంగికముగా వివృతము.

1. "శషయోః సం" (సూ. 116. యుష్మ. క. భా. భూ., పు. 47).
వృత్తి. శకార షకారయోః సకారోభవతి.
ఉదా. ససి, సేసె, సిసు, మసి.

2. "రేఫ సంయోగే తదంతరే త్విః" (సూ. 117, పైది. పు. 47).
వృత్తి. రేఫ సంయోగేసతి శషయోః రేఫస్యచాంతరే ఇకారో భవతి.
ఉదా. పరిసం, సిరి, హరిసం, బరిసం, సరిసపం.

3. "హకారస్యోః" (సూ. 118. పైది. పు. 47)
వృత్తి. రేఫ సంయోగేసతి హకార రేఫయోరంతరే ఉకారో భవతి.
ఉదా. అరుహం, బరుహం, అరుహంతం, గారుహపత్యం.

4. "ఆదేఋరిః" (సూ. 122, పైది. పు. 48)
వృత్తి. ఆదిభూతస్య ఋకారస్య స్థానే రికారో భవతి.
ఉదా. రిణం, రితు, రిసి.

దీనిని బట్టి నాగవర్మ సయితము తద్భవములకు సంస్కృతమునే సమీప మాతృకగా భావించెనని నిర్ణయించుట యుక్తము. యాదవకటకాచార్య కేశిరాజ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృత శబ్దమణిదర్పణము అపభ్రంశ ప్రకరణమున అపభ్రంశ ప్రపంచలక్షణము నలువదియాఱు సూత్రములలో (సూ. 256-302) ప్రపంచితము. శబ్దమణి దర్పణమునకు వ్యాఖ్యయగు సూత్రాన్వయ రత్నమాల- లింగణారాధ్య (క్రీ.శ. పదునేడవశతాబ్ది) విరచితము- కర్ణాటక భాషలో సుప్రసిద్ధము. ఈ యపభ్రంశ ప్రపంచమునందు సంస్కృత రూపములే సమీపమాతృకలుగా నిరూపితములగు టచే కేశిరాజు సంస్కృత పక్షపాతము స్పష్టము. సూత్రాన్వయ రత్నమాలా వ్యాఖ్యలోని ఉదాహృతులు పరశ్శతములు. సమీప మాతృకా నిర్ణయమున లింగ ణారాధ్యుడును దర్పణమతానుయాయి.

మంగుళూరులోని బేసెల్ మిషనరీ సంఘమువారు ప్రచురించిన పళగన్నడ వ్యాకరణము[59] కేశిరాజు శబ్దమణిదర్పణమునకు వచనరూప వివరణము వంటిది. ఇందలి పండ్రెండు ప్రకరణములలో నేడవది అపభ్రంశ ప్రకరణము (పు. 90-106), 51 సూత్రములు (సూ. 132-172). ఉదాహరణములన్నియు నించు మించు సూత్రాన్వయరత్నమాలకు నకలు.

కృష్ణమాచార్య విరచితమగు 'హొసగన్నడ నుడి గన్నడి' (నవ్య కర్ణా టక శబ్దదర్పణము)[60] లోని తత్సమ తద్భవ ప్రకరణముల (పు. 100-126) యందుపయుక్తమయిన తచ్ఛబ్దము సంస్కృత ద్రావిడ భాషాపరమగుట ఒక విశిష్టరీతి. సంస్కృతమునుండియు, తమిళము నుండియు వ్యవహారవశమున కన్నడమున జొచ్చిన మార్పాటు లేని పదములు తత్సమములనియు, మార్పాటు కలది తద్భవములనియు కృష్ణమాచార్య నిర్ణయము. ఇందలి ఎనిమిదవప్రకరణము

59. A Grammar of the Ancient Dialect of Canerese Language, Published by Basel Mission Book and Tract Depository, Mangalore, 1889.

60. A Grammar of the Modern Canerese Language by Krishnamacharya of Srirangapattanam, Basel Mission Book and Tract Depository, Mangalore, Second Edition, 1882.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తద్భవప్రక్రియాసంబంధి (పుటలు. 113-126). తత్సమతద్భవ ప్రకరణము లలో ప్రాకృతములు అప్రసక్తములగుట మఱియొక విశేషము. వేదభాష యగు సంస్కృతమువలె తమిళభాష అనాదిభాష యగుటవలనను ఆర్యావర్తభూమికిని ద్రావిడభూమికిని మధ్య గల ఆంధ్ర, కర్ణాటక, తౌలవ, కేరళ దేశములందలి భాషావ్యవహర్తలందఱును సంస్కృతపదములతోపాటు తమిళపదములను తత్సమ తద్భవ రూపమున సంయితము ఉపయోగించుటవలనను తచ్ఛబ్దమునకు లక్ష్యముగా తమిళభాషను గూడ తాను జేర్చినట్లు ఆచార్యులుగారి యుక్తి. ఇది కేవల సత్యము కాకపోయినను ఆధునిక భాషాశాస్త్రపద్ధతులకు కొంతకొంత సమీపము.

కిట్టెల్[61] స్పెన్సర్[62] మొదలగు పాశ్చాత్యవిద్వాంసులు సంతరించిన కర్ణాట వ్యాకరణముల యందును తత్సమ తద్భవ పదములు నిరూపితములయినను సమీపమాతృక సంస్కృతముగా ప్రదర్శితము. మైసూరు విశ్వవిద్యాలయము వారు ప్రచురించిన 'కన్నడకైపిడి[63] యందు 'కెలవు తద్భవగళు ప్రాకృతదింద బందిరువువు ఎందు ఆధునికవిద్వాంసరు అభిప్రాయపడుత్తారె. తద్భవగళు సంస్కృతదింద నేరవాగి కన్నడక్కె బందంతె హళగన్నడ వ్యాకరణ గళల్లి హేళిదె' - కొన్ని తద్భవములు ప్రాకృతము నుండియు వచ్చినవని ఆధునిక

61. Rev. F. Kittel, A Grammar of the Kannada Language in English, Basel Mission Book and Tract Depository, Mangalore, 1903 - contains 28 chapters of which 27 th chapter deals with words corrupted from Sanskrit, pp. 432 - 439.

62. Harold Spencer, A Kanerese Grammar, Printed at the Wesleyan Mission Press, Mysore, 1914.

63. *kannaDa kaipiDi*, Ed. by B. M. Srikantayya, University of Mysore, Mysore, 1927, Vol. I. *tadbhava-prakaraNa* (pp. 53-57), in the list appended (pp. 91-94) 268 *tadbhava* words with the Sanskrit equivalents are listed.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విద్వాంసులు అభిప్రాయపడుచున్నారు. తద్భవములు సంస్కృతమునుండి నేరుగా కన్నడములోనికి వచ్చినవని ప్రాచీన కర్ణాటక వ్యాకరణములయందు చెప్పబడి యున్నది-అను నభిప్రాయము స్పష్టపఱుపబడినది.

ఇ. మలయాళము

మలయాళ భాషా పండితులును వ్యుత్పత్తి నిర్ణయము పట్ల సంస్కృత రూపమునే సమీపమాతృకగా ప్రదర్శించిరి. లీలాతిలకము నందును, కేరళ పాణినీయము నందును ఇట్టి విధానమే అనుసరింపబడినది. ఆయా సందర్భములను బట్టి సంస్కృత ప్రాకృతములను రెండింటిని మూలములుగా జూపుట యుక్తి యుక్తమని ఆధునిక మలయాళ పరిశోధకుల అభిప్రాయము.[64]

64. K. Godavarma, Indo-Aryan Loan-words in *malayaaLam* Published by Ramavarma Bros. Mavelikara, 1946, pp. 19, 20.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వలాక్షణికులకృషి - విహంగావలోకనము

ఇంతవరకు వేయేండ్ల ఆంధ్ర వ్యాకరణ చరిత్రమును పర్యాప్తముగా పరిశీలించినచో ఆంధ్రభాషాగతమగు శబ్దజాలము విభజన పట్ల ఏ వ్యాకర్తకును సుస్పష్టమయిన అభిప్రాయమున్నట్టు కనుపట్టదు. వీరి విభాగ ప్రక్రియ శాస్త్రీయ పద్ధతికి, చారిత్రక గతికి విరుద్ధము. విశేషించి ఆయా విభాగముల పరిభాషా నిర్మాణములో, ప్రతిజ్ఞా నిర్వహణములో, విషయనిరూపణములో నేకవాక్యత గోచరింపదు. ఒక్క తత్సమశబ్దములకు సంబంధించినంత వరకు వీరి నిర్వాహము సమంజసముగా శాస్త్రానుసారముగా నున్నట్టు అంగీకరింపక తప్పదు. ముఖ్యముగా తద్భవ దేశ్య విభాగముల యెడల అంధ పరంపరగా అందఱును ప్రమాదముల పాలయినారనుటకు క్రింది నిరూపణము ప్రమాణము. వీరి పరిభాషాకల్పనము విశేష వ్యత్యయముల కాలవాలము, నిర్వచనములు అవ్యాప్త్యతివ్యాప్తి దోషముల కాకరములు, నిరూపణములు ప్రతిలోదితములు. సంగ్రహముగా ఆంధ్రలాక్షణికుల కృషి పరిగణనమునకే యెత్తుగడ.

ఆంధ్ర శబ్ద చిన్తామణి [1]

నన్నయ కృతమును, ఆంధ్రభాష కాదిమవ్యాకరణమును నని సంభావిత మగుచున్న ఆంధ్ర శబ్ద చింతామణి 'తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా చేయం

1. **నన్నయకృతమనువారు:** బాలసరస్వతి (బాలసరస్వతీయము, పీఠి. 3, 4, 11), అప్పకవి (అప్ప. పీఠి. 40, 42, 44, 48, 50 - 53), మంచెళ్ళ వాసుదేవ కవి (వాసుదేవవృత్తి) అహోబలుడు (అహో. పీఠి. 63 - 75) కిమ్మూరి నరసింహరాజు (కవిజనాంజ. సంజ్ఞా. 3) మొదలగు ప్రాచీనలాక్షణికులును, వజ్ఝల చిన సీతారామస్వామిశాస్త్రి (చింతామణి విషయ పరిశోధనము), గంటి జోగిసోమయాజి (ఆం. భా. వి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతుర్విధా - భవతి ప్రకృతి ద్వయ జా తజ్జా తుల్యాతు సమాప్రవాహినీ దేశ్యా' (సంజ్ఞా. సూ. 4) అని శబ్దజాలవిభజనమును వివరించినది. ఇట ఉదాహృతులు లేనందున దేశ్యస్వభావమును గూర్చి, చింతామణి హృదయము అస్పష్టము. 'దీర్ఘాణాం హ్రస్వసాన్ని స్న చ దేశ్యపదేన చైక వర్ణేపి' (అజంత. సూ. 47, 48) అను సూత్రము నందలి దేశ్యపదసంబంధి చర్చ వివాదగ్రస్తము. అపదా విగా నన్నయనాటి భాషలో సిద్ధదీర్ఘత యుండదు. అమాస, ఇలాయి, ఉపాసము, కటారి, గుదారము, జగా, తరాజు, తురాయి, తేజి, దుమారము, నవలా, నేజా, పల్లకి, బదాయి, మసీదు, మిటారి, రమారమి, లకోరీ, విలాయితీ, సవారి, హజారము - ఇత్యాద్యపదాది దీర్ఘఘటిత రూపములన్నియును నన్నయ కర్వాచీనములు. "నైక వర్ణేన దేశ్యేఽపి హ్రస్వో దేశ్యేతు వా క్వచిత్, తద్భవస్యాపి శబ్దస్య దీర్ఘాంతత్వం క్వచిద్భవేత్" (అజంత. కారికా. 30) అను వికృతి వివేకస్థ కారిక యందలి దేశ్యతద్భవరూపసంబంధి భాగము తదర్వాచీనాంధ్ర భాషాస్థితి ప్రదర్శక మగుటచే చింతామణి నన్నయ కృతమగుటయు, వికృతి వివేక మాథర్వణీక మగుటయు అసంభవము. నన్నయాథర్వణులనాటికి దేశ్య తద్భవములలో దీర్ఘాంతత మృగ్యము. భవిష్యద్యుగీన భాషాస్థితి ప్రదర్శకముగా వ్యాకరణము రచితమగు ననుట మిథ్యావాదము. చింతామణి హృదయమని యూహింపబడుచున్న బాలసరస్వతీయ వ్యాఖ్య ఏతత్సూత్రమును వివరించుచు చేసిన ప్రసంగము, నన్నయాథర్వణుల నాటి భాషా ఫక్కికి ప్రతికూలము. దేశీయపు తెనుగు పేర బాలసరస్వతి యుదహరించిన నవలా, నేజా, లకోరీ లు దేశ్యములు కావు. నవలా అర్వాక్కాలికమగు తద్భవము, నేజా, లకోరీలు నిన్నా మొన్నటి అన్యదేశ్యములు. అన్యదేశ్యములును దేశ్యము లందంతర్భూతములు

పుటలు 156, 157), దివాకర్ల వేంకటావధాని (నన్నయ భారతము, ద్వి. సం. పు. 1063);

నన్నయకృతము కాదనువారు: (కందుకూరి వీరేశలింగము పంతులు (క. చ. 1, పు. 43), చిలుకూరి నారాయణరావు (ఆం. భా. భ. 1582-83), చాగంటి శేషయ్య (ఆం. క. త.) మొ. వారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావా యను పూర్వపక్షము వారి యాక్షేపము వృథావాదము. "నన్నయ కాలము నకు తురుష్కులయు నాంగ్లేయులయు భాషలు తెల్గున ప్రవేశించుట కవకాశము లేకుండుట చేత నన్నయ చింతామణిలో నన్యదేశ్యమును పేర్కొనలేదు. తన భారతమున ప్రయోగింపను లేదు. యయాతిచరిత్ర, మనుచరిత్రాదులలో నన్యదేశ్య (తురుష్క) శబ్దములు ధారాళముగా వాడబడినవి. కాన నేటి వ్యాకరణములలో నన్యదేశ్యము నొక భాగము నంగీకరించుట యుక్తము" (కళాప్రపూర్ణ వజ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారి బాలవ్యాకరణ ద్యోతము. సంజ్ఞా. సూ. 3, పు. 10) 'నామంబులకు హ్రస్వంబగు, పదాద్యేకాక్షర దేశ్యంబులకుఁగాదు, వృథా పల్లక్యాదుల కొండె' అని తన శబ్ద లక్షణ సంగ్రహము (చూ. శబ్ద లక్షణ సంగ్రహము, 1853, తృతీయ పరిచ్ఛేదము. 83, 84, 85 సూత్రములు) న సూత్రించిన చిన్నయసూరి "నామంబుల తుది దీర్ఘంబునకు హ్రస్వంబగు, ఏకాక్షరంబులకు హ్రస్వంబు లేదు" అని బాల వ్యాకరణము (చూ. బాల. వ్యా. తత్సమ. 54, 55 సూ.) న దేశ్యమను దళమును వదలుట దేశ్యములగు నామములలో తుది దీర్ఘముండదని దీర్ఘ పరిశీలనము మూలమున తెలిసియా? లేక తత్సమ పరిచ్ఛేదమున దేశ్యపదరూప నిష్పాదనము కూడదనియా? విజ్ఞులు నిర్ణయింతురుగాక.

కేతన - ఆంధ్రభాషాభూషణము

"తత్సమంబు నాఁగ దద్భవంబన నచ్చ
తెనుఁగు నాఁగ మఱియు దేశ్యమనఁగ
గ్రామ్య భాష నాఁగఁగల వైదు తెలుఁగులు
వేఱువేఱ వాని విస్తరింతు" (ఆం. భా. భూ. 19) అని ప్రతిజ్ఞ

చేసిన కేతన-అగ్గువ, అచ్చము, అసము, ఆన, ఆనతి, ఈరసము, కర్జము, కొలము, గొనము, జక్కులు, జముఁడు, జూదము, డిగ్గియ, దెస, దోసము, నిద్దము, పసదనము, బన్నము, బాస, ముగుదుఁడు, మొగము, లచ్చి, విప్పచ్చుఁడు, వేరము, సమ్మెట్ట, సిరి - అను నిరువది యాఱు తద్భవములను (చూ. ఆం.భా.భూ. 21, 22) ఉదాహరించినాఁడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తల నెల వేసవి గుడి మడి
పులి చలి మడుఁ గూరు పేరు బూరుగు మగవాఁ
డలుక యని యెల్ల వారికిఁ
దెలిసెడి యా పలుకు లచ్చతెనుఁగనఁ బరఁగున్ (ఆం. భా. భూ. 23)

ఎల్లవారికిదెలిసెడి యా పలుకు లచ్చ తెనుగని నిర్వచించుట అశాస్త్రీయము. ఎల్ల వారికి తెలిసెడు పదములు తత్సమ తద్భవములు పెక్కులు, ఎల్లవారికి తెలియని అచ్చతెనుగు లనేకము. "ఎఱుకువ నెత్తమ్మి యెరగలి యెసకంబు నొసలింతి తేఁటి పెక్కసము నెమ్మి .... విన్నదనంబు .... బాగు .... సరి జోటి వేనలి.... వీఁపు లుల్ల ముదిద .... గనయ మిట్టితెలుఁగు పలుకులు ధర దేశితెనుఁగు లయ్యె" (ఆం. భా. భూ. 24.), "తెమ్మర తెలమావి తెలిగన్ను క్రొన్నన వల రాజు రేఁడు వాలుగంటి .... ఎలనాగ ముద్దియ చెలువ చిగురుఁబోఁడి .... తనివి వల వంత చెంత మంతన మనంగఁ-దేరనాడిన దేశ్యంపుఁ దెనుఁగులయ్యె" (పైది. 25). మఱి, మీది రెండు పద్యములలోని దేశి తెనుగులును, దేశ్యంపు తెనుగులును భిన్నములా, అభిన్నములా యను ప్రశ్నము నటుండనిండు, ఈ రెండు పద్యముల యందుదాహృతమయిన ఇంతి, ఉవిద, చాయ, జోటి, నాన, మంతనము, ముద్దియ, సరి - మొదలగునవి తద్భవములనుట నిర్వివాదము. వీనిని దేశి తెనుగులనియు, దేశ్యంపు తెనుగులనియు నిరూపించుట ప్రమాదము. "....ఎల్లవారికి దెలిసెడి యా పలుకు లచ్చతెనుఁగనఁ బరఁగున్" (ఆం. భా. భూ. 23) అని పూర్వప్రకరణమున జేసిన ప్రసంగమునకు-

తత్సమంబు దక్క తక్కిన నాలుగు
నచ్చతెనుఁగు లందు రఖిలజనులు
నందులోన గ్రామ్యమనఁగ నెవ్వరు నొప్ప
రొరులఁ దెగడు చోట నొప్పునదియు' (పైది. 27)

అనునది వివరణము కాబోలు. ఇట తత్సమ మనగా సంస్కృత ప్రకరణ మును బట్టి నిర్ణీతము. సంస్కృత సమములును ప్రాకృత సమములును వెరసి తత్సమ మనుట ఇట అన్వయింపదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మును సంస్కృత పదములపైఁ
దెనుఁగు విభక్తులు ఘటించి తేట పడఁగఁ జె
ప్పిన నది తత్సమ మనఁజను
వనము ధనము పురుషుఁడబల వసుమతి యనఁగన్' (ఆం.భా.భూ. 20)

అను ప్రసంగమును బట్టియు నిది స్పష్టము. కాగా తత్సమ సంబంధి నిర్వచన మిట అవ్యాప్తి దోష దూషితము.

విన్నకోట పెద్దన - కావ్యాలంకార చూడామణి

'భువిలోఁ దత్సమమును త
ద్భవమును సహజాంధ్ర దేశభవమును దేశ్యో
ద్భవమును గ్రామ్యము నాఁ బం
చ విధములై తెలుఁగుఁ బలుకు జాతము పరఁగున్' (కావ్యా.చూ. 9-11)

అని ఆంధ్ర శబ్ద జాలము పంచ విధములని వివరించి-

'పరఁగ సంస్కృతంబు పైఁ దెనుఁగు విభక్తు
లునుపఁబడి పొసంగి యుండె నేని
తత్సమంబు నాఁగఁ దగునండ్రు సుకవులు....' (పైది. 9-12)

అని తత్సమ లక్షణమును నిరూపించుట కేతన రీతి కనుప్రాసము. తత్సమముపట్ల పెద్దన నిర్వచన నిరూపణములు అవ్యాప్తి దోషజుష్టములు.

'వదలక సిద్ధాక్షరములఁ
బొదివిన వర్ణములఁ దూలి పోఁబలుకఁగ న
ర్థదమై ప్రాకృతనిభమగు
నది తద్భవ పదము నాఁగ నభినుతమయ్యెన్' (పైది. 9-14)

ఇదీ తద్భవమును గూర్చిన పెద్దన నిర్వచనము. ప్రాకృతనిభమగునది తద్భవ మగుట వింత! పెద్దన దృష్టిలో తెలుగు నొక ప్రాకృతము.

'విశ్రుతులు హేమచంద్ర త్రివిక్రమాదు
లొనరఁ జూపిరి ప్రాకృతంబునకుఁ ద్రోవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృత భాషయుఁ బ్రాకృతాహ్వయము కాన
వరుసఁ దల్లక్షణంబులు వరుసఁదెలియ' (పైడి. 9-8)

'తెలుగుం బ్రాకృత భంగిన
బలియుటచే.........' (పైడి. 9-72)

పెద్దన పట్టికలో కుక్క, గుజ్జుఁడు, చందమామ, జతనము, జన్నము, జాది, జోగము, జోదు, పుడమి, పొత్తము, ప్రోడ, బిద్దము, సెజ్జ, వెన్నుఁడు, సెజ్జ- ఈ పదియేనును సంస్కృత పుంల రూపములతో సైతము తద్భవములుగా ప్రదర్శితము (చూ. పైడి. 9-15). జోగి, బిందము అనునవి పాఠాంతరముల యందుపయుక్తమయిన రూపములు.

'శ్రేయములై బహుదేశా
నేయములై చక్కఁదనము నెఱదనములునై
యాయానెలవులఁ జెవులకుఁ
దీయములగు పలుకు లెల్ల దేశ్యము లరయన్' (పైడి. 9-16)

ఈ దేశ్య పద నిర్వచనమునకు లక్ష్యముగా నుదాహరించిన ముప్పదియేడు పదములలో అచ్చెరువు, ఒయ్యారము, ఉల్లపాటు, మోము, వంగడము మొదలైన తద్భవములుండుట వింతలలో వింత (చూ. పైడి. 9-17). పూర్వోక్తమయిన తత్సమ తద్భవ దేశ్యములు

ఈ మూఁడు తెలుంగులలో
నేమిటనున్ దొరలకున్న నెల్లజనులకున్
లోమిగులఁ దేటపడియెడు
నా మాటలె యచ్చతెనుఁగులన నెగడొందున్ (పైడి. 9-18)

'తత్సమంబు దక్క తక్కిన నాలుగు నచ్చతెలుఁగులందు రఖిలజనులు' అను కేతన నిర్వచనమున కంటె పెద్దన యీ వచనము విశిష్టము. 'తత్సమ తద్భవ దేశ్యములకంటె భిన్నములయి యెల్లజనులకు మిగులఁ దేటపడియెడునవి' అచ్చ తెనుఁగు'లట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఎనుములు గుఱ్ఱము లొమ్మదవు లెద్దులు బండ్లు పండు లుప్పు బ
ప్పుసుములు కొల్లు లాముదము లాకులుఁ బోఁకలు నేయి నూనె....'
(పైడి. 9-19)

ఇవి అచ్చతెనుగునకు లక్ష్యములు. ఈ ప్రసంగము పూర్వభాగమునందు పేర్కొనబడిన 'సహజాంధ్రదేశభవమును దేశ్యోద్భవమును' అను పరిభాష ఉత్తర భాగము నందు నిరూపింపబడిన అచ్చతెనుగు, దేశ్యములతో దేనియెడల సమన్వయింప వలయునో దురూహము.

అనంతుడు - ఛందోదర్పణము

ఛందోదర్పణము చతుర్థాశ్వాసమున కారక ప్రక్రియను వివరించుచు అనుషంగికముగా తత్కృతి కర్తయగు అనంతుడు చేసిన ప్రసంగ మీ దిగువ నుదాహృతము.

'సంస్కృతము తెనుఁగైనఁ దత్సమ పదంబు
దానంబుట్టి తెనుంగైనఁ దద్భవంబు
దేశితెనుఁగు దేశజ మచ్చతెనుఁగు తెనుఁగు
నిర్మలుఁడు సిరి యొడయఁడు నిక్కమనఁగ' (ఛందో. 4-105)

తత్సమ, తద్భవ పద నిర్వచన సందర్భమున ప్రాకృతము అనంతుని దృష్టి కానినట్లు లేదు. ఆద్యప్రకృతి కావున సంస్కృతమే మూల మాతృక యను చూపుతో అనంతుడీ నిర్వచనమును రూపొందించెనని యూహించుట శ్రేయము. 'దేశితెనుఁగు దేశజము, అచ్చతెనుఁగు తెనుఁగు' అనుచో కవి హృదయము నెఱుఁగుట దుశ్శకము. పరిసరస్థములగు అన్యభాషా వ్యవహారములనుండి స్వీకృతమయిన పదజాలము దేశజము కాబోలు! మఱి అచ్చతెనుఁగన అచ్చికము కాబోలు!! లక్ష్యములుగా నుదాహృతములయిన ఒడయఁడు, నిక్కము-ఈ రెండును శుద్ధదేశ్యములు. ఒడయఁడు దేశజమగుట యందును, నిక్కము అచ్చతెనుఁగగుట యందును ప్రవర్తితమగుచున్న సూక్ష్మభేదమేదియో సూరిజనులు సూచింతురు గాక!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అప్రసిద్ధములౌ ఙఞ లు శబ్దాదియందు
ఞాజ సంయుక్తి తద్భవ వ్యాజమునను
నణ లతోఁ బొందు విరతి యాజ్ఞప్తి యనఁగ
జలరుహోద రాశ్రితులు సుజ్ఞానులనఁగ' (ఛందో. 1-113)

అని తద్భవవ్యాజయతి సంబంధి చర్చను సాగించుచు అనంతుడు-

'యజ్ఞమునకు జన్న మాజ్ఞప్తి కానతి
యాజ్ఞ కాన సంజ్ఞ కరయ సన్న
విన్నపంబు వెండి విజ్ఞాపనమునకు
జ్ఞా కుఁ దద్భవంబు నా ధరిత్రి' (పై. 1-114)

అని- ఆన, ఆనతి, జన్నము, విన్నపము, సన్న-అను తద్భవములను సంస్కృతమూల మాతృకా పూర్వకముగా నిరూపించినాడు.

ఎలకూచి బాలసరస్వతి - బాలసరస్వతీయము

'ఆద్యప్రకృతిః ప్రకృతిశ్చాద్యే
ఏషా తయోర్భవే ద్వికృతిః
కేవలతయాఽను సర్వ
త్యభేచ యేయం యథాతథం భాషా' (సంజ్ఞా. 3)

అను ఆంధ్రశబ్ద చింతామణి సూత్రమునకు టీక వ్రాయుచు బాలసరస్వతి "కొన్ని తెలుఁగు మాటల సంస్కృతమునకే ప్రత్యేకముగాఁ దద్భవ తత్సమము లౌను. కొన్ని ప్రాకృతమునకే ప్రత్యేకముగాఁ దద్భవ తత్సము లౌను. అవి యెట్లంటేని సముద్రమునకు సంద్రము, చంద్రునకు చందురుఁడు మొదలైనవి ప్రాకృతమును మించి మొదలి సంస్కృతమునకే తద్భవము లైనవి. ప్రాకృతమున కైన సముద్దము, చందుఁడు అని రావలయును. కృష్ణుఁడు మొదలైనవి సంస్కృతమునకే తత్సమము లైనవి. ఇంక లక్ష్మి కి లచ్చి, ఖడ్గమునకు ఖగ్గము మొదలైనవి సంస్కృతమును ముట్టక ప్రాకృతమునకే తద్భవము లైనవి. సిరి, మట్టి, పొరి మొదలైనవి ప్రాకృతమునకే తత్సమములు. ఈ లాగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననే ప్రాకృత భేదములైన శౌరసేన్యాది భాషలకును బ్రత్యేక ప్రత్యేకములుగాఁ దద్భవ తత్సమము లౌను. సూక్తికి సుద్ది, ద్యూతమునకు జూదము శౌరసేనీకే తద్భవములు, యక్షులు జక్కులు మాగధీ తద్భవము. గుణము గొనము పైశాచీ తద్భవము. రాచకులము రాచకొలము చూలికా తద్భవము. స్నిగ్ధము నిద్దము, మూక మూఁగ అపభ్రంశ తద్భవము. ఈ లాగునఁ దత్సమములును దెలిసి కొనునది." (బాలసరస్వతీయము, కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు వారి ప్రతి, పుటలు 9-7) అని తత్సమ తద్భవ నిర్వచన నిరూపముల సందర్భమున సంస్కృతముతోపాటు ప్రాకృతమును సైతము సమీప మాతృకగా గుర్తింపవలసిన యావశ్యకతను వ్యక్తపఱిచి అంతదాఁక తప్పుదారి బట్టిన ఆంధ్రవ్యాకర్తల గతిని ప్రాకృత మార్గమునకు మరలించి నాఁడనుట కేవలము స్వభావోక్తి. వాద సౌలభ్యము నిమిత్తము ఆంధ్ర శబ్ద చింతామణి నన్నయకృతమని అంగీకరించినచో 'ప్రకృతి ద్వయజాతజ్ఞా తుల్యాతు సమా....' అను దృష్టి నన్నయ నాటికె పండిత ప్రపంచమున సంచారించి యున్నదనుట యుక్తియుక్తము. నన్నయ కర్వాచీనులగు కేతనాదులీ దృష్టిని విడనాడి సంస్కృతమును మాత్రమే మాతృకగా ప్రదర్శించుట చింత్యము. ఆంధ్రశబ్ద చింతామణి ప్రతులను వీరు చూడకపోయినను, బాలసరస్వతులకు వలె శివయోగివర్యుడో, సిద్ధులలో గలసిన సారంగధరుగో చింతామణి ప్రతిని ప్రసాదింపక పోయినను నన్నయ నాటి వ్యాకరణసంప్రదాయము సైతము సత్సథాంతర సరసీ వనములతో పాటు గోదావరిలో లీనమయినదా? అది విషయాంతరము. తత్సమ తద్భవముల విషయమై బాలసరస్వతి చేసిన ఈ చర్చ ఆధారముగా అప్పకవ్యాదులు ప్రాకృతములపై ప్రత్యేక దృష్టినుంచి ఏతత్ప్రసంగమును నిర్వహించుట సంభవించినది. వైయాకరణులు సాధారణముగా తాము ప్రమాణముగా గ్రహించిన వ్యాకరణ గ్రంథముల నుండి తదుదాహృత లక్ష్యములనే స్వీకరించి ఉదాహరించుచు తక్కుంగల యంశముల యందును వారి ననుసరించుట శాస్త్రసంప్రదాయము. స్వీయవ్యాఖ్యా సహితములయిన ప్రాకృతవ్యాకరణసూత్రములను బాలసరస్వతి టీకకు జోడించి అప్పకవి యీ చర్చను విస్తరించి వ్రాసినట్లు అప్పకవీయము మనకు ప్రత్యక్ష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాక్ష్యము. అందలి ప్రత్యక్షరమును బాలసరస్వతి సంక్షిప్త సూచనకు విపుల వ్యాఖ్యానము. వక్ష్యమాణ విషయములచే నిది వివృతము.

కాకునూరి అప్పకవి-అప్పకవీయము

సంస్కృత ప్రాకృతాద్యష్ట భాషా నిరూపణము (అప్ప. 1-71 నుండి 81)ను గాదించి కావ్యనాటకాదుల వాని ప్రయోగ విధానము (పైది. 1-82,83) ను వివరించి అప్పకవి—

'ప్రకృతులను రెంట రెండు రూపముల నమరు
తద్భవములు ప్రత్యేక మాంధ్రంబులగుచుఁ
జంద్రునకుఁ జందురుండని సంస్కృతమునఁ
జందుఁడని ప్రాకృతమున నీ చందనమునను' (పైది. 1-85)

అని బాలసరస్వతి అభిప్రాయమునే ఆమ్రేడించినాడు. ప్రాకృత వ్యాకరణ మూలసూత్రముల మూలమున బాలసరస్వతి ఉట్టంకించిన తద్భవముల రూప నిష్పాదనక్రమమును సూచించుటొక విశేషము.

'తెలుఁగు లెక్క కొన్ని దేవతా భాషనె
తద్భవంబులగుచుఁ దనరుచుండు
ధరణిఁ గొన్ని ప్రాకృతముననె యగుచుండుఁ
దెలియ వలయు వాని తెలుఁగులెల్ల' (పైది. 1-88)

'ప్రాకృతము నంటక నిలింపభాష నద్యోఁ
దజ్జము సముద్రమునకు సంద్రంబటంచు
నాకసద్భాష నంటక ప్రాకృతమున
నైనచో దానిని సముద్దమనఁగ వలదె' (పైది. 1-89)

'నాకుల భాషను ముట్టక
ప్రాకృతమున లచ్చి దాఁ బరఁగు లచ్చియనన్
నాకోక్తి యైన లక్ష్మికిఁ
బ్రాకటముగ లక్కిమి యని పలుకఁగవలదే' (పైది. 1-90)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శౌరసేని జూదంబు పైశాచి యందు
సాన చూళిక యనియెడువాన రాచ
కొలము మఱియపభ్రంశోక్తి వలన మ్రుంగ
దసరు మాగధి జక్కులు తద్భవములు' (పైశి. 1-94)

ఈ నాలుగు పద్యములలో ప్రతిపాదితమైన యంశములు సర్వమును బాల సరస్వతి వచనరూప ప్రసంగమునకు పద్యరూప ప్రతిబింబము. ఆయా పద్యముల కడ నుదాహృతములయిన ప్రాకృత వ్యాకరణ సూత్రముల యెత్తుగడ మాత్రము క్రొత్తదనమును, అప్పకవి గొప్పతనమును నిరూపించునట్టివి. కాని, జక్కులు మాగధీతద్భవమన్న బాలసరస్వతి సూచనకు ప్రాకృత వ్యాకరణ సూత్రముల మూలమున సాధించుటలో అప్పకవి చేసిన కసరత్తు నేలవిడిచిన సాము. జక్కులు మాగధీతద్భవమను బాలసరస్వతి ప్రతిపాదనమును అవిమర్శముగా అంగీకరించుట అప్పకవి మొదటి తప్పు. మ్రింగుడుపడని ప్రాకృత-వ్యాకరణ-సూత్రములను ఏతద్రూప నిష్పాదనమున అన్వయింపజేయుట రెండవతప్పు. "ఆదేర్యోజః" అను వరరుచి ప్రాకృత ప్రకాశ (2-31) సూత్రము మాగధీ భాషాసంబంధి కాదు. 'జోయః - యాయదే సం. జాయతే' (ప్రా. ప్రకాశ. 11-4) 'జర్యయోః యః', 'క్షస్యస్కః' (పురుషోత్తమ దేవ-ప్రాకృతానుశాసనమ్, ద్వాదశోధ్యాయః, మాగధీ. సూ. 4, 5). మాగధీ యందు పదాది యకారము స్థితిలో మార్పుండదు. య, య గానే నిల్చుట నిత్యసూత్రము. పైశాచీ, చూళిక లలో నిది వికల్పము, 'య', 'య' గా నుండవచ్చు, పక్షమున 'జ' గా మార వచ్చు. మాగధీలో పదాది జకారము సైతము యకారముగా మారుట నిత్యవిధి (చూ. వరరుచి 11-4, జద్యయాంయః, హేమచంద్ర. 4-292, సంక్షిప్తసార. 5-60). మాగధీ. జాణాది < సం. జానాతి; మా. యణపద < సం. జనపద; మా. యలహల < సం. జలధర. అపభ్రంశ, అర్ధమాగధీ, జైనమహారాష్ట్రీ, జైనశౌరసేనీ, శౌరసేనీ మొదలగు ప్రాకృతముల యందే 'ఆదేర్యోజః' లను సూత్రము ప్రవర్తితమగు నసుట వేత్తలెఱిగిన యంశము. సంస్కృత యక్ష శబ్దము పాలిలో యక్ఖో అనియు మాగధీలో యశ్కే అనియు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తక్కిన ప్రాకృతములలో జక్కో అనియు పరిణతము. అసలు విషయ మిట్లుండ విపరీతరీతిలో అప్పకవి దీనిని వివరించుట చింత్యము. మొత్తము మీద అప్పకవి తద్భవములని స్పష్టపఱిచి చెదరు చెదరుగా ఉదాహరించిన రూప ములు ఎనుబదినాలుగును దిగువ ప్రదర్శితము. చందు, చందురుఁడు (అప్ప. 1-85), సంద్రము (పైది 1-89), లక్కిమి, లచ్చిమి (1-91), జక్కులు, జాదము, మూఁగ, రాచకొలము, సాన (1-94), ఇటికె, ఇవము, ఓలి, కట్టె, కంతి, కరాటము, కుక్క, కుప్పసము, కూళ, గజ్జి, గుజ్జు, గుండము, గోలెము, చిక్కము, చిన్నె, చేఁత, జతనము, జాతర, దిగ్గి, తోరము, దయ్యము, దాది, దెస, నిద్దము, పగ్గె, పిట్టు, పీఁట, పుబము, పుడమి, పెట్టె, పెరిమె, పొత్తము, పోఁక, ప్రోడ, బత్తి, బన్నము, బికిరము, బీరము, బూది, మట్టె, ముత్తియము, రక్కసి, రవణము, రిక్క, లక్క, లచ్చన, లయ్య, లాగు, వంక, వడుగు, వదినె, వన్నె, వీడెము, వెన్నుఁడు, సిక, సింగము, సుద్ది, సెజ్జ (1-98), తెలుఁగు (1-100), తీఁగ (2-123), చక్కెర, చందమామ, చామ, జల్లు, జాజి (2-125), జడ (2-127), ఎద, ఏల (2-186), ఆన, ఆనతి, జన్నము, విన్నపము, విన్నాణము, సన్న (3-54). వీనిలో ఎద, కూళ, చేత, జల్లు, తీఁగ-లు దేశ్యములు.

'వైకృతి దమన తత్సమమనఁ దద్భవమన
దేశ్యమన గ్రామ్య భాషనాఁ దెనుఁగు నాల్గు
విధము లందుఁ దత్సమమును విడిచి మూఁడు
నాంధ్రమునెె యొందు నందు గ్రామ్యంబు దిరుగు' (అప్ప. 1-101)

అని శబ్ద జాలము విభజనమును వినరించి అప్పకవి-

'వటలు సిద్ధాక్షరములలో వర్ణ సమితి
దూలఁ బోఁ బల్క నర్థంబు దొడరు కొనుచు
సంస్కృత ప్రాకృతాఖ్య భాషాద్వయమున
నుద్భవించిన తెలుఁగులు తద్భవములు' (పైది. 1-102),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'తెనుఁగు విభక్తుల కడపఁ
దనరారఁగ నిలుప సంస్కృత ప్రాకృతముల్
గను పట్టుఁ దత్సమములనఁ
వనజాక్షుఁడు జముఁడు దనుజవరులకు ననఁగన్' (వైకృ. 1-103)

ఈ రీతి తత్సమ తద్భవములను నిర్వచించినాడు.

ఆంధ్ర దేశ్యభేదములను వివరించు నెడల అప్పకవి త్రొక్కిన త్రోవ దుర్గమము. ఆంధ్ర దేశ్యము శుద్ధాంధ్ర దేశ్యము, అన్యదేశజాంధ్రము అని ద్విధా విభక్తమట! ఆంధ్ర దేశీయులకు తేట తెల్లమగు మాటలెల్ల శుద్ధాంధ్ర దేశ్యములట; పాలు, పెరుగు, నెయ్యి, వాలాయము, ఉట్టి, జోలు, జోలి ఇవి శుద్ధాంధ్ర దేశ్యముల కుదాహరణములు (అప్ప. 1-107). "....ఆంధ్రులు నానాదేశంబుల యందు నిలిచి తెలుఁగులె తత్తద్దేశోక్తు లంటబలికిన నా శబ్దము లన్యదేశ జాంధ్రము లయ్యె" (వైకృ. 1-108) నట; వీనికి లక్ష్యములుగా ప్రదర్శితమయిన వానిలో (చూ. వైకృ. 1-109) అక్క, ఇంతి, కయ్యము, గొనయము - మొదలైనవి తద్భవములు. శుద్ధాంధ్రదేశ్యములకు లక్ష్యమయిన 'జోలి' సైతము తద్భవము. సంస్కృత సమములు దొరలక తజ్జదేశ్యముల మాటను సంధిలు కేవలాంధ్రము లచ్చ తెనుగులట! తెలుగు మఱుగులు ప్రాదెనుగులట! ఇంకేమోయట! ఇందు పాండితీ ప్రకర్ష జాస్తి, ప్రక్రియాలాఘవము నాస్తి.

అప్పకవి చేసిన అన్యదేశజాంధ్ర నిర్వచనము అయోమయము. అన్యదేశజమనగా ఆంధ్రమహీమండలమునకు పరిసరముల యందున్న తమిళ కర్ణాటాది ద్రావిడ భాషల నుండి కాని, ఓఢ్ర మహారాష్ట్రాది గౌడ భాషలనుండి కాని ఎరవు తెచ్చిన పదములు కావని అప్పకవి ఫక్కి వలన నిర్ణీతము. ఆంధ్రులు నానా దేశములకు వలస వెడలి తమ తెలుగు మాటలను తత్తద్దేశోక్తులంట వ్యవహరించినచో అవి అన్యదేశజాంధ్రములట! రంగమునకో శ్రీరంగమునకో పోయి స్థిరపడిన ఆంధ్రులు స్థానికమైన 'యాస'తో ఉచ్చరించెడి తెలుగు పలుకులు అప్పకవి దృష్టిలో అన్యదేశజాంధ్రములు కాబోలు! లేక ఆంధ్ర దేశమునందలి నానా మండలములలో విశిష్ట మాండలిక భేదములు కలిగిన మాండలి భాషలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావోలు; విన్నకోట పెద్దన నిరూపించిన బహుదేశానేయములగు దేశ్యములే అప్ప కవి దృష్టిలో అన్యదేశజాంధ్రములు. అక్క, అరజము, అంము, డెందము, నెల, నెంత, వంత, వావిరి, వెన్ను, సోయగము మొదలైనవి ఈ యిర్వుర లక్ష్య పట్టికలలోను సమము. వాలాయము పెద్దన దృష్టిలో బహుదేశానేయము, అప్పకవి దృష్టిలో శుద్ధాంధ్ర దేశ్యము.

గణపవరపు వేంకటకవి - ఆంధ్ర కౌముది

'........తత్త్రిలింగపదము తద్భవంబగుటచేఁ

దెలుఁగనఁదగె నట్టి తెలుఁగు ప్రాకృ

తాభిధానము గాన నాలక్షణమ్ముల

తొలుతఁ గవుల కెల్లఁ దెలియవలయుఁ

దత్సమంబనఁగను దద్భవంబును నాఁగ

దేశ్యమనఁగ నచ్చ తెనుఁగనంగ

గ్రామ్యంబు నాఁగను గల వైదు తెలుఁగులు

వానిని వివరింతు వరుస తోడ........" (ఆంధ్రకౌముది, పు. 1)

అను సుపోద్ఘాతముతో గణపవరపు వేంకటకవి తన సీసమాలిక యందు

అగ్గువ, అరుసము, అసము, ఆతుము, ఆసతి, కంటము, కబ్బము, కంబము, కర్జము, కొమరుఁడు, కొలము, గసము, గని, గందము, గరువము, గుజ్జు, గొనము, చందు, చందురుఁడు, జక్కవ, జక్కులు, జతనము, జన్నము, జముఁడు, జూదము, దక్క, డాలు, దిగ్గియ, తాత (బ్రహ్మ), తానము, తెలుఁగు, దక్కెనము, దనము, దరమము, దాకిరము, దార, దుగిణుఁడు, దుగ్గి, దెస, దోగి, దోయి' దోసము, నిద్దము, నెబసరి(నృకేసరి), పుడమి ,పున్నెము, పొం, బన్నము, బారము, బాస, బికిరము, బిద్దము, బీరము, బొమ్మ, బొమ్మాచారి, మది, మరియాద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరుఁడు, ముగుద, మొకము, రతనము, రిక్క, రుదురాక, రూఢి, రోసము, లగువు, లచ్చి, వాలు, వితము, విది, విద్దె, వీది, పెంచు, పెన్నుఁడు, వేరము, సంక, సంజ, సంద్రము, సిక, సిరి, సుక్కురుఁడు, సుద్ది, సెజ్జ, సెల్లుఁడు - అను నీ యెనుబది నాలుగింటిని తద్భవములుగా సంస్కృత మాతృకలతో సైతము ప్రదర్శించినాడు. దేశ్యపద పట్టిక యందు చూపిన ఉప్పవడము, ఎల్లిదము, ఓహరి, సాహరి, పొత్తిక, బమ్మెర, మోము, సంక్యాటము - మొదలైనవియును తద్భవములే !

మంచెళ్ల వాసుదేవకవి - వైకృత చంద్రిక

అష్టభాషా కవిత్వ సామ్రాజ్య పట్టభద్ర బిరుదాంకితుడు వాసుదేవకవి తెలుగు నందలి తద్భవములకు మూల ప్రకృతులను జూపు నెడల పరంపరాయాత పద్ధతిని పరిత్యజించి సంస్కృతముతో పాటు ప్రాకృతాదులను సైతము ప్రదర్శించిన వారిలో ముఖ్యుడు వాసుదేవకవి. మీదు మిక్కిలి తద్భవ విభాగమును విపులముగా నిర్వహించిన వారిలో నితడే మొదటివాడు. సంస్కృతభవములతో పాటు ప్రాకృత శౌరసేనీ మాగధీ పైశాచీ చూళికా పైశాచ్యపభ్రంశ భాషాభవ ములను వేర్వేఱు ప్రకరణములలో ససూత్రముగా నిరూపించి వాసుదేవుడు తన బిరుదమును సార్థక పఱచికొనినాడు.

'షడ్విధా సా ప్రాకృతీ చ శౌరసేనీ చ మాగధీ

పైశాచీ చూళికా పైశాచ్యపభ్రంశ ఇతిక్రమాత్' (26 శ్లో. అవతారికా, షడ్భాషా చంద్రికా) అను లక్ష్మీధరుని (క్రీ.శ. 1541-1565) అనుశాసనము వాసుదేవకవి ప్రక్రియావిభాగమును ప్రబలముగా ప్రభావితము సేసినట్లగపడు చున్నది. లక్ష్మీధరుడచ్చముగా ఆంధ్రుడు, అందును కృష్ణాతీరవాసి, అష్టభాషా కవి పట్టభద్ర బిరుదవిరాజితుడగు తిమ్మయసోమయాజి మనుమడు. లక్ష్మీధరుడు వాసుదేవకవి కించుక పూర్వుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృతభవప్రకరణమున వాసుదేవకవి అంచ, ఆశ్రమము, ఇటుక, ఉంగరము, ఏకతము, కంచు, గీము, గొల్ల, చామన, జాజి, జాతర, తరఁగ, తేగము, దుద్దురు, నిద్దుర, ప్రతిన, బంతి, మోము, రాతిరి, వక్కరము, సేమము మొదలైన వానిని నూటికిపైగా సూత్రబద్ధము గావించినాడు. వీనిలో ఆశ్రమము, జాతర, తరఁగ, తేగము, దుద్దురు, నిద్దుర, ప్రతిన, రాతిరి, వక్కరము లను సంస్కృత భవములనుట యొప్పు. తక్కిన వానిని ప్రాకృత భవములుగా నిరూపించుట యొప్పు. ఈ ప్రకరణమున శుద్ధదేశ్యములగు చెవి, చేయి పదములను జేర్చుట తప్పు.

ఈద్గృహస్య - గీము, కుబ్జాదిత్వం - గుజ్జు, ఇరిసాక్షిణః - సాకిరి, ఏకాంతశబ్దే బిందోర్లుక్స్యాత్ - ఏకతము, వినాయక శబ్దే యకార కకార యోర్వ్యత్యయస్స్యాత్ - వెనకయ్య, హంసాదిషుశః చస్స్యాత్- అంచ, కంచు, చామన, చేమంతి, హేత్ పితృసింహబంధ వినాయకేషు - పెతర, చెముడు, వెనకయ్య, ప్రతిజతుకయోర్వః-జవుక, అంబాతాంబూలయోర్మః - తమ్ములము-కొన్ని మాదిరి సూత్రములు.

అథ ప్రాకృత భవాః.

అచ్చెర, ఆరెకులు, ఒజ్జ, కదియము, గాము, చక్కెర, బమ్మి, డిగ్గియ, లెవడ, దోరము, పవడము, బొమ్మ, మంజన, రోరవము, వంగసము, సవతి మొదలయిన పదములు డెబ్బది వరకు ఈ ప్రకరణమున ప్రపంచితము. ఒక్కఁడు, వేసవి మున్నగు దేశ్యములనిట తద్భవములుగా ప్రదర్శించుట చింత్యము. కంసో శబ్ద భవముగా 'కంచు'ను ఈ ప్రకరణమున జూపుట యుక్తము. సంస్కృత భవముగా ప్రదర్శించుట భ్రాంతిమూలకము కాబోలు.

అథ శౌరసేని భవాః.

ఇందు, జన్నిదము, జాడు, పన్నిదము, హరిదళము ఈ యైదింటిని శౌరసేనీభవములుగా ప్రదర్శించుట జరిగినది. ఇందు = ఈఁదు < శౌ. హిందాల, సం. హింతాల-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అథమాగధీ భవాః.

కస్తి, గేస్తు, నేస్తము, లేమ - ఈ నాలుగును మాగధీ భవములు.

ఇందు కస్తి ని మాగధీభవమనుట చింత్యము. ఇది సంస్కృత కష్ట శబ్ద సంబంధి. ప్రాకృత వ్యాకర్తలందఱును సంయుక్త వర్ణమగు - ష్ట, మాగధీలో- స్ట గా మాఱునని నిరూపించుట పండిత విదితము.

'చిట్ఠస్య చిష్టః'- చిట్ఠస్యస్థానే చిష్ట ఇత్యయ మాదేశో భవతి. (14 సూ. ఏకాదశః పరిచ్ఛేదః, మాగధీ, ప్రాకృత ప్రకాశః).

'స-షోః సంయోగే సోఽగ్రీష్మే' (8-4-289, హేమచంద్ర ప్రాకృత వ్యాకరణమ్), మాగధ్యాం సకారషకారయోః సంయోగే వర్తమానయోః సో భవతి గ్రీష్మ శబ్దేతు నభవతి. ఊర్ధ్వలోపా ద్యపవాదః. శుస్కదాలు < సం. శుష్కదారు, కస్టం < సం. కష్టమ్, విస్ణుం < సం. విష్ణుమ్.... అగ్రీష్మ ఇతి కిమ్? గిమ్హవాశలే < సం. గ్రీష్మవాసర- (పైది.)

'ట్ట - ష్ఠయోస్టః' (8-4-290, పైది). ద్విరుక్తస్య టస్య షకారాక్రాన్తస్య చ ఠకారస్య మాగధ్యాం సకారాక్రాన్తః టకారో భవతి. పస్టే< సం. పట్ట-, భస్టాలికా < సం. భట్టారికా, భస్టిణీ < సం. భట్టినీ, శుస్టుకదం<సం. సుష్ఠుకృతమ్, కోస్టాగాలం < సం. కోష్ఠాగారమ్ (పైది).

'సః సషోః సంయోగేఽగ్రీష్మే' (3-2-35, షడ్భాషాచంద్రికా) అనాదౌ ఇత్యనువర్తతే. అనాదిమయోః సంయోగేవర్తమానయోః సకార షకారయోః మాగధ్యాం సకారోభవతి. అగ్రీష్మే. గ్రీష్మేతు నభవతి. ఊర్ధ్వలోపాద్యపవాదః. హస్తే<సం. హస్తః, విస్మఏ<సం. విస్మయః, శుస్కే<సం. శుష్కః ఇత్యాద్యూహ్యమ్ (పైది). కాని పైశాచీలో-ష్ట-సట గా పరిణతినందుట సాధారణమగు ధ్వని పరిణామ సూత్రము. 'ష్టస్య సటః' (9 సూ. దశమః పరిచ్ఛేదః, ప్రాకృత ప్రకాశః) ష్ట ఇత్యస్యస్థానే సట ఇత్యయ మాదేశో భవతి. కసటం మమవట్ట ఇ< సం. కష్టం మమవర్తతే (పైది).

......

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ర్య-స్న-ష్టాం రియ-సిన-సటాః క్వచిత్' (8-4-314, హేమచంద్ర ప్రాకృత వ్యాకరణమ్), పైశాచ్యాం ర్యస్నష్టాం స్థానే యథా సంఖ్యాంరియ సిన సట ఇత్యాదేశః క్వచిత్ భవతి. భారియా <సం. భార్యా, సినాతం <సం. స్నాతమ్, కసటం <సం. కష్టం (పైచి).

'ర్యస్నష్టాంరిఅసిన సిటాః క్వచిత్' (3-2-50, పైశాచ్యాం సుబంత విభాగః, షడ్భాషా చంద్రికా) కసిటో <సం. కష్ట-.

గేస్తు, లేమ-లు మాగధీభవములు. పూరోక్తమగు హేమచంద్ర వ్యాకరణ సూత్రము 8-4-289 మేరకు సంస్కృతము నందలి-స్త, మాగధీలో-స్త గానే యుండుననుట నిర్వివాదము. 'రసోర్లశౌ' (8-4-288) అను హేమచంద్రుని సూత్రము ప్రకారము సం. రామా శబ్దము మాగధీలో లామా యయినది. 'లేమ' తెలుగున తద్భవము.

నేస్తము శుద్ధదేశ్యము (cf. DED, 2977.)

అథ పైశాచీ భవాః

ఉన్ని, చుప్పనాక, తెలుంగు, నిచ్చెన, పయనము, పున్నమ, మానికము, లత్తుక, విన్నపము, సిక మొదలైన యిరువది పదములు పైశాచీభవములుగా నిట ప్రదర్శితము. పైశాచీ ప్రాకృతము విశిష్టలక్షణములుగా ప్రసిద్ధ వ్యాకర్తలు నిర్ణయించిన వానికి విరుద్ధనిర్మాణ రీతిగల పదజాలమీ ప్రకరణమున ప్రపంచింపబడుట చింత్యము. తెలుగునందలి జవ్వనము, జోగి-పదములకు మూలములని జొవ్వనం, జోగో- పఠితమగుట ప్రామాదికము, పైశాచీ ప్రాకృతమున య, జ గా మాఱదు (చూ. హేమ. 8-4-317, 324). కన్నియకు సమీపమాతృకగా ప్రదర్శితమయిన కన్నకా రూపము తప్పు. ఇది కఞ్ఞకా అని యుండనగు. 'న్య-ణ్యోర్ఞః (హేమ. 8-4-305) పైశాచ్యాంన్యణ్యోర్జ్ఞాం ఞర్' (షడ్భాషా. 3-2-44), న్యణ్యో ఞ ఇత్యే తేషాం పైశాచ్యాం ఞ కారో ఞిన్ భవతి. ఞిత్వాద్ ద్విత్వమ్. పఞ్ఞో<సం. ప్రాజ్ఞః, దఞ్ఞో<సం. ధన్యః, గఞ్ఞో<సం. గణ్యః. . . . . .

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్కిలము, తెలుఁగు-లకు మూలములని కథితమయిన సక్ఖులి, తిలింగ శబ్దములు దంతమూలీయ పార్శ్వికవర్ణ ఘటితములగుట చింత్యము. సంస్కృతము నందలి లకారము పైశాచీ ళకారముగా మాఱుట నిత్యవిధి. 'లో ళః' (హేమ. 8-4-308, షడ్భాషా. 3-2-49). 'పైశాచ్యాం లకారస్య ళకారో భవతి, కమళం, కుళం, జళం, సళిళం, సీళం (హేమ.).

పలుకు, కల్లు (= మద్యము), గొంతు, నెలవు, మీను- మొదలయిన శుద్ధ దేశ్యములను పైశాచీ భవములుగా నిరూపించుట చింత్యము.

కస్యగః. కఠో>గొంతు, ఖరఖేలస్యగురు రేఫస్యాత్ మొదలగునవి మాదిరి సూత్రములు.

అథ చూళికా పైశాచీ భవాః

కప్పురము, పాలికె, పోఁక, మొకము మున్నగు పదునైదు పదములు చూళికా పైశాచీ ప్రాకృత సంబంధులుగా ఈ ప్రకరణమున నుదాహృతము. పాతికె, పోఁక, మొకము- అనునవి 'చూళికా పైశాచికే తృతీయ తుర్యయోరాద్య ద్వితీయౌ' (హేమ. 8-4-325) అను సూత్రము మేరకు సిద్ధములు.

పయిరు, పెద్ద, ప్రొద్దు, పొన్నులను వీహి (వ్రీహి), బిద్దో(వృద్ధః), పద్దా, (బ్రధ్న), పసడి (స్వర్ణ)-శబ్దభవములుగా సాధించుట శాస్త్రవిరుద్ధము. తెలుగున నివి శుద్ధదేశ్యములు. 'రో లస్తు చూళికా పైశాచ్యామ్' (షడ్భాషా. 3-2-64) అను సూత్రమునకు కప్పురా శబ్దోదాహృతి విపరీతము.

అథాఽపభ్రంశ భవాః

అంచు, కసవు, కారము, చన్ను, జమిలి, దాపండు, సవరము-మున్నగు నిరువదియేను పదము లీ ప్రకరణమున అపభ్రంశ భవములుగా నిరూపితము. 'తమోఽజ్ వమ్' (షడ్భా. 3-3-3) అజ్మధ్యమును, అచ్పరుక్తమునునగు 'మ్' అపభ్రంశభాషలో 'వ్' గా మాఱునను సూత్రమునకు 'సవరము' లక్ష్యము. 'స్యమోరస్యోత్' (హేమ. 8-4-331) అపభ్రంశే అకారస్య స్యమోః పరయోః ఉకారో భవతి' - ప్రథమా ద్వితీయావిభక్తులలో అపభ్రంశభాషలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అత్తునకుత్తు ఆదేశమగుటకు అంచలు, జమలు(=జమిలి), జూటు(=జుట్టు), థను(=చన్ను), బంభణు(=బాఁపన) రూపములు లక్ష్యములు.

ఎక్కు(=ఎక్కిలి), చదుపు, మావి(=మామిడి). షద్ధదేశ్యములగు వీనిని అపభ్రంశభవములనుట విచార్యము.

వైకృత చంద్రిక యొక్క స్థూల స్వరూపమిది.

మంచెళ్ల వాసుదేవ కవి - వాసుదేవ వృత్తిః

ఆంధ్రశబ్ద చింతామణికిది వ్యాఖ్యాన గ్రంథము.

చంద్రుఁడు, వనము ఇత్యాద్యాస్సంస్కృతసమాః
చందురుండు, సంద్రము ఇత్యాద్యాస్తద్భవాః
జడ, జముండు ఇత్యాద్యాః ప్రాకృత సమాః
కంబము, బోనము ఇత్యాద్యాస్త ద్భవాః
ఏవం శౌరసేన్యాదిష్వపి తత్సమ తద్భవత్వం చింత్యం.

అహోబలపతి-అహోబలపండితీయము

తనకు ప్రాచీనులగు బాలసరస్వతి, అప్పకవి మొదలగు వారి మతముల నెడనెడ ప్రస్తావించి ఆవశ్యక భాగముల విస్తరించుచు, మతభేదమున్న తావుల పరాస్తము సేయుచు అహోబలపతి తద్భవ ప్రకరణమును నిర్వహించి యున్నాడు. 'అనుసరణ ప్రకార స్త్వేవ-చంద్రుఁడు, వనము, ధనము, ముఖము ఇత్యాద్యాస్సంస్కృతసమాః. చందురుఁడు, సంద్రము ఇత్యాద్యాస్తద్భవాః. జడ, జముఁడు, మేర, మట్టి, రాణి ఇత్యాద్యాః ప్రాకృత సమాః. రాణీశబ్దౌరాజ్ఞీ శబ్దాన్నిష్పన్నః. జ్ఞోణ ఇతి ణాదేశానుశాసనాత్. కంబము, అలది, నాణెము, విన్నాణము, చిన్నె, బోనము ఇత్యాద్యాస్తద్భవాః ప్రాకృతేతు సతథా ఖంభో, హళద్దీ, ణాణం, విణ్ణాణం, చిణ్ణం, బోణం ఇత్యేవం రూపసిద్ధిః'. అప్పకవి నిరూపించిన (చూ. అప్ప. 1-98) తద్భవపట్టికను సంస్కృతీకరించినాడు. జూదము శౌరసేనికే తద్భవమని బాలసరస్వతి చేసిన వాదము 'ఏవంస్థితే జూదశబ్దః. శౌరసేనీతద్భవ ఇతి సరస్వత్యోక్తం తద్విచారమాంద్యేనైవ. ఏవమన్యేపి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞేయాః' అని అహోబలపతిచే పూర్వపక్షము చేయబడినది. ప్రసంగవశమున ప్రాకృతాదుల స్వరూపవినియోగములును వివృతము. దండ్యాది ప్రాక్తనాచార్యుల మతములును అక్కఱగల తావుల ఉద్ధృతము. సుదీర్ఘమయిన (చూ. అహో. పుటలు. 170-181) అహోబలుని చర్చలో సంవాదాభియోజనము వినా సత్యమతావిష్కరణము శూన్యము.

వికృతి వివేకము

దీని కాలము, కర్తృత్వము వివాదగ్రస్తము.[2] ఏతన్నిరూపితమగు భాషా ఫక్కిని పరిశీలించినచో అది ఆథర్వణికమగుట అసంభవము. ప్రాకృతములు షడ్విధములనియు (చూ. సంజ్ఞా. కారికా. 5), పలువిధములగు తద్భవ పదములందు అనేక విధములగు వర్ణలోప వర్ణాగమాదులు కలుగుచున్నవనియు(చూ.కారికా. 7), సంస్కృతీయమగు తద్భవము నందు స్థలాంతరములందు కాదాచిత్కముగా వర్ణవ్యత్యయ వర్ణాదేశాదులు కవిసమ్మతమనియు (పైది. కారికా. 8), తద్భవ శబ్దమునకు సైతము దీర్ఘాంతత్వము క్వాచిత్కమనియు (పైది. అజన్త. కారికా. 30) వికృతివివేకకారుని యాశయము.

'నైక వర్ణేన దేశ్యేఽపి హ్రస్వో దేశ్యేతు వాక్వచిత్

తద్భవ స్యాపి శబ్దస్య దీర్ఘాంతత్వం క్వచిద్భవేత్' అను కారిక క్రింది యుదాహరణములు అర్వాక్కాలికములు. నన్నయాథర్వణుల నాటికి దేశ్య తద్భవములలో దీర్ఘాంతత మృగ్యము. దీర్ఘాంతత ప్రచురముగా నుండిన కదా తల్లోప ప్రసక్తి? ఇక, 'అహేయమన్యదేశీయం యత్తదేవ ప్రయుజ్యతే' (పైది. సంజ్ఞా. 9) యను కారికా హృదయము వివాద విషయము. ఇందుపయుక్తమయిన 'అన్యదేశీయ' శబ్దము, తమిళ కర్ణాటాది ద్రావిడ భాషల నుండి ఎరవుతేబడిన శబ్దరాశి కుద్దిష్టమని కొందఱు వాకొందురు గాని యది సంప్రదాయము తెలియని మాట. పరిసరసీమల నుండి వచ్చిచేరిన శబ్దజాలమును 'తిచైచ్చొల్' అని పరిగణించుట తమిళభాషా వ్యాకరణ మర్యాద. పూర్వోక్త కారికను వివరించుచు అన్యదేశీయముల

2. చాగంటి శేషయ్య, ఆంధ్ర కవితరంగిణి, 3 వ సం. పుటలు 83, 84, వడ్లమూడి గోపాలకృష్ణయ్య, ఆం. భా. భూ. పీఠిక, పు. 32, వికృతి వివేక కర్తృత్వము, భారతి, జూన్, 1959.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేర నుదాహృతములయిన తీవి, తవరలు వాస్తవముగా ప్రాకృతసమములు (చూ. పదపట్టిక). 'తవర తీవి తేవ తావును ధాకయు మొదలుగా ద్వితీయములు చతుర్థ వర్ణములునుగలుగు వాక్యంబు లన్యదేశ్యములు గాని వైకృతములు కావు' (అప్ప 2-139) అను అప్పకవి మతమును కారికా టీకాకర్త అనుసరించి నట్లూహ్యము.

కూచిమంచి తిమ్మకవి-సర్వలక్షణసార సంగ్రహము

'ధాత్రిపైఁదత్సమంబును దద్భవంబు
నచ్చతెనుఁగును దేశ్యగ్రామ్యంబునాఁగఁ
దెల్లమిగ నైదు తెఱఁగులఁదెనుఁగు బాస
దనరుఁదద్విధ మెఱిఁగింతు విను మహేశ' (సర్వ.ల.సా.సం. 1-13)

అని తిమ్మకవి ఆంధ్రభాషాపదముల నైదు తెఱగులని వచించినాడు. ఆ పిమ్మట తత్సమాదుల నిర్వచనమొనర్చి ప్రామాణిక కవి ప్రయోగముల నొసగి లక్ష్య లక్షణ సమన్వయము సేసినాడు. తద్భవములకు మాతృకలను నిరూపించుచో సంస్కృత ప్రకృతులను మాత్రము ప్రదర్శించినాడు.

'సూరిజనుల్లోక వ్యవ
హారంబగు బాస దేశ్యమంద్రదదియె హితం
బారఁగ నచ్చతెనుంగని
యారూఢిగఁ గొందఱందు రగజాధీశా' (పైది.1-పు.14)

అని దేశ్యమును అచ్చ తెనుగును ఇంచు మించు పర్యాయ పదములన్న ధోరణిలో తిమ్మన్న ప్రసంగము నడచినది.

అక్కరము, అగ్గువ, అచ్చము, అసము, ఆన, కత, కర్జము, కొలము, గుజ్జు, గొనము, చందమామ, జక్కులు, జతనము, జంత్రము, జన్నము, జముఁడు, జవ్వని, జాతర, జోగి, జోదు, తమ్మలము, తోసము, దోసము, నిద్దము, పక్కి, పీట, పుడమి, పొత్తము, ప్రోడ, బన్నము, బాద, బాస, బిందము, బీరము, బూది, మొకము, మొగము, రిక్క, రూడి, రోసము, లక్క, లచ్చి, విది, వీది, వెన్నుఁడు, వేసము, సజ్జ, సత్తి, సంతోసము, సన్న, సాదు, సాన, సీక, సిగ, సిరి, సెజ్జ, సెపియించు, సెల్లుఁడు-ఈ యేబదియెనిమిదింటిని కూచిమంచి తిమ్మకవి తద్భవములుగా సంస్కృత మూల ప్రకృతులతో సైతము ప్రదర్శించినాడు. వీనిలో అచ్చము, కత, బాద, మొకము, మొగము, రూడి, విది, వీది, సత్తి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంతోసము, సాదు, సిక, సిగ, సెజ్జ, సెపియించు, సెల్లుడు - ఈ పదనాటింటికి ప్రామాణిక ప్రయోగములు ప్రదర్శించినాడు తిమ్మకవి.

అడిదము సూరకవి - కవిసంశయ విచ్ఛేదము

తద్భవ ప్రక్రియను కొంతలో కొంత విపులముగ, ఒక పాటి సూత్రములతో తెనుగున వివరించిన ఆంధ్రవైయాకరణులలో అడిదము సూరకవి ఆద్యుడు. సూరకవి కవిసంశయ విచ్ఛేదము నందలి తృతీయ తరంగము పూర్తిగా తద్భవ రూప సాధన ప్రక్రియకే వినియుక్తము. తద్భవ ప్రక్రియను ప్రదర్శించుటలో సూరకవి, సంస్కృతభవములతోపాటు ప్రాకృతసమ, ప్రాకృతభవములను సైతము సంస్కృత ప్రకృతులనే సమీపమాతృకలుగా నిరూపించుట అశాస్త్రీయము. సూరకవి రచించిన పట్టికలో 385 పదములు తద్భవములని నిరూపితము. ఆయా పదముల యందు కానవగు ధ్వని పరిణామ భేదముల ననుసరించి యేబదియొక్క ధ్వనిపరిణామ సూత్రములను రచించినాడు సూరకవి. ఈ యేబదియొక్క సూత్రములను పదునాకొండు పద్యములతో (కవి సం. 3-1 నుంచి 11) నిబంధించినాడు. అపిమ్మట పద్య గ్రథితములగు సూత్రములను వేర్వేఱుగా నుట్టంకించుచు, తత్తత్సంబంధి తద్భవ పదజాలమును సంస్కృత ప్రకృతులతో నిరూపించినాడు (చూ. కవి సం. పుటలు. 64-73). సంస్కృత ప్రకృతుల నుదాహరించుచో సంస్కృత రూపములు కాక తత్సమ శబ్దములు ప్రదర్శితము. మూల ప్రకృతులను నిర్ణయించు పట్లను, ధ్వని పరిణామములను నిరూపించు పట్లను పెక్కుసారులు ప్రమాదములు దొరలినవి. మాదిరికి కొన్ని సూత్రములిట పరామృష్టములు.

1. "ఏత్వమునకు ఇయాదేశము" (కవి సం. 3-4) వన్నె - వన్నియ, కన్నె-కన్నియ. ఇందలి రెండు జంటలలోని పదములును తద్భవములు. జంటలలోని తొలి పదములు అర్వాచీనములు, మలి పదములు ప్రాచీనములు. అనగా ఇయాంతత ప్రాక్కాలికము, ఎదంతత అర్వాక్కాలికము. ఈ సూత్రము మూలిము వలన వాస్తవ స్థితి విపరీత వ్యవస్థా ప్రకాశకమయినది.

2. "హయల కాదేశము లచ్చులగును" (పైది. 3-4) హంస - అంచ, యశము-అసము, ఇట నాదేశమనుట భ్రాంతి, పదాది వర్ణలోపము వాస్తవస్థితి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. "శపచలకెల్లను సత్వమగును" (పైది. 3-6) చ-కు ఉదాహరణములు చూపలేదు.

4. "ఋత్వమునకు నెత్వము" (పైది. 3-8) నృత్యము-నెత్తము. ఉదాహరణము సరికాదు. ఇది నేత్ర శబ్ద సంబంధి (చూ. పదపట్టిక).

5. "హజ్భలకు గత్వమాదేశము" (పైది. 3-9) ఉదాహరణములు తప్పు.

6. "అచ్చులకు వత్వమాదేశము" (పైది. 3-10) ఉదా. అన్నము-వణ్ణము, అశ్వము-వారువము, ఉష్ణము-వెచ్చ, ఓఢ్ర-వడ్డె, ఆఖేటము-వేఁట, ఉత్కృష్టము - వెక్కసము. మూలప్రకృతులన్నియు తప్పు. వణ్ణము విశాఖ మండలమున పామర జన వ్యవహారము, వారువము బాడబ శబ్ద సంబంధి. వెక్కసము, వెచ్చ, వేఁటలు శుద్ధదేశ్యములు. వడ్డె పామరజన వ్యవహారము. కాగా నీ సూత్రము వ్యర్థము.

తక్కిన వన్నియును పోలు పొందిక లేని యిట్టి తప్పుల తిప్పలు. అసలు అన్నింటికిని సంస్కృతమునే సమీపమాతృకగా నుట్టంకించుట ప్రధానలోపము.

సూరకవి తద్భవములుగా నుదాహరించిన దేశ్యములు 75 ఆయా రూపములకు ప్రకృతులపేర నిచ్చినవి కుండలీకరణములలో ప్రదర్శితము. యత్కించిత్ శబ్దమాత్రసారూప్యము నాధారముగా గొని విజాతీయములగు శబ్దములకు సాజాత్యమును స్థాపింప సమకట్టుట సాహసము. అంగడి (అంగణము), అడుగు (అంఘ్రి), అమ్మ (అంబ), అమ్ము (అస్త్రము), ఇంచు (ఇక్షు), ఈఁదు (హింతాలము), ఎక్కు (ఏక), ఎండ (ఆతపము), ఏవము (హేయము), ఒక్కఁడు (ఒక్క) కడమ (కుశలము), కని (కణిశము), కడుపు (గర్భ), కయి, కై (కరము), కలికి (కలకంఠి), కలువ (కల్హార), కాచు (ఖదిరము), కారు (కాలము), కాలువ (కుల్య), కావి (కషాయము), కూళ (క్రూరుఁడు), కొండ (కుధ్రము), కోడి (కుక్కుటము), క్రంత (కక్ష్య), క్రొమ్ముడి (కబరి), గింజ (బీజము), గిబ్బ (వృషభము), గుడిసె (కుటీరము), గుద్దెము (కూబరము), గూడు (కులాలము), గెద్ద (గృధ్ర), గొంతు (కంఠము), గ్రద్ద (గృధ్ర), చెట్టు (తరు), చెయ్వు (చేష్ట), చెవి (శ్రవస్) చేదు (తిక్త), చోటు (స్థలము), తడవు (చిర), తాడి (తాళము), తీగె (త్రికము), తుమ్ము (క్షువ), తురము (ధమ్మిల్ల), తూము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ద్రోణము), తెగువ (త్యాగ), తెలి (ధవళము), త్రాడు (తంతువు), నువ్వు (తిల), నేర్పు (నైపుణ్య), పడమర (పశ్చిమము), పడవ (ప్లవ), పండువు (పర్వ), పన్నీరు (పనీరము), పాము (ఫణి), పిండి (పిష్ట), పుట్ట (వల్మీకము), పూ (పుష్ప), పెండి (వధూటి), పెద్ద (వృద్ధ), పొడి (పరాగము), పొల్లు (పలాల), ప్రాంచి (ప్రాచీనము), ప్రోలు (పురము), బొల్లి (పాండురము), మిన్న (మృదువు), మీను (మీనము), మ్రుచ్చు (మలిమ్లుచ), రే, రేయి (రాత్రి) వలువ (వస్త్ర), వాయి (వక్త్రి), వావిలి (శేఫాలిక), విత్తు (బీజము), వెక్కసము (ఉత్కృష్టము), వెచ్చ (ఉష్ణము), వెట్ట (ఉష్ణము), వేంట (ఆఖేటము), సైకము (సూక్ష్మము).

కత్తళుండు, గంజాయి, గొంగళి, సులతాని-ఈ నాలుగును అన్యదేశ్యములు. [3]

మూలమాతృకలు తప్పుగా నిచ్చిన తద్భవములు.

ఆరోపము	సూచనమాతృక	సమీపమాతృక	మూలమాతృక
ఉప్పరిగె	ఉపరిగేహ	ఉపకారికా, ఉప ఆరిఆ, ఓవరిఆ,	ఉపకారికా
కత్తి	ఖడ్గము	కత్తీ	కర్త్రీ
కత్తెర	కర్తరము	కత్తిరీ	కర్తరీ
కయ్యము	కలహము	మా. కయ్య-	కార్య-
కవ్వడి	కిరీటి	కవడ్డి	కపర్ది
గన్నేరు	కరవీరము	కణ్ణిఆర	కర్ణికార-
జగడము	సంగరము	ఝగడ-	ఝకట-
తావు	స్థలము	ధావ; అప.ధాఉ	స్థాప
తుమ్మి	ద్రోణశాకము	తుంబీ	తుంబీ
తెడ్డు	దర్వి	తడ్డూ	తర్దు
దిట్టము	దృఢము	దిట్ఠ-	దృష్ట-
దేవళము	దేవాలయ	దేవఉల	దేవకులమ్

3. 'శ్రీనాథయుగము, అన్యదేశ్యములు' : 'ఆంధ్రప్రదేశ్' పత్రిక, హైదరాబాదు, 1963, మార్చి, ఏప్రిల్, మే, జూన్, జులై సంచికలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాణెము	నాణె	నాణయ	నాణక
నాన	లజ్జ	జాణం	జ్ఞానమ్
నెత్తము	నృత్యము	ణెత్తం	నేత్రమ్
పజ్జ	ప్రాంతము	పచ్చా	పశ్చాత్
పన్నిదము	పణము	పణిదం	పణితమ్
పల్లెము	పాత్రము	పల్లం	పల్యమ్
బేరులు	వైశ్యులు	వేవహారి	వ్యవహారిన్
ముల్లె	ముల్లి	ముల్లయ	మూల్యక-
వారువము	అశ్వము	వడవా	వాడబ
సంత	సంకేత	సంథా	సంథా
సింగిణి	సంజని	సింగిణీ	శృంగిణీ

సూరకవి తద్భవములుగా జూపిన తత్సమములు తొమ్మిది. అవి ఇవి: కళంకు, తపసు, దుష్టు, ధూర్తు, మనసు, మూర్ఖు, వయసు, వర్గు, వృద్ధు.

కేవల వ్యవహారరూపములు: వడ్డె, వణ్ణము.

దేశ్యములు 75, తత్సమములు 9, అన్యదేశ్యములు 4, వ్యవహారరూపములు 2, వెరసి తొంబది పోగా సూరకవి నిరూపణమునందు నికరముగా తేలిన తద్భవములు రెండు వందల తొంబదియైదు (తక్కిన వివరములకు చూ. పై. పా. పుటలు. 87-140).

కిమ్మూరి నరసరాజు - కవిజనాంజనము[4]

ఇది ఆంధ్రశబ్దచింతామణికి వ్యాఖ్యానము.

4. నేను పరిశీలించిన తాళపత్ర ప్రతులు రెండు. ఒకటి-బొబ్బిలి పండితులు శ్రీ నిష్ఠల సీతారామశాస్త్రిగారి యొద్ద నున్న ప్రతి, రెండవది-విశాఖ పట్టణము శ్రీ వరవస్తు వారి ఆర్ష గ్రంథాలయము ప్రతి. ఈ రెండు ప్రతులనుండి నాకావశ్యకములగు భాగములను ఎత్తి వ్రాసికొన్నాను. ఇటీవల మిత్రులు శ్రీ గూడపాటి సాంబశివరావు (విజయనగర సంస్కృత కళాశాలాధ్యాపకులు) గారి తోడ్పాటున ముద్రితప్రతిని చూచుట తటస్థపడినది. సుదర్శనీ సీరీసు నెం. 4 గా సుదర్శనీ ముద్రాక్షరశాలలో విశ్వేశ్వరాయపురమున కస్తూరి శివశంకరకవిచే 1911 లో ప్రకటితమయినదీ ప్రతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'దేశభాషా విధానంబుఁదెలిసి తెలిసి
తెలుఁగు పలుకుల మర్మముల్ గలయ వెదకి
కవుల కాధారముగను వ్యాకరణమొకటి
జేసె సూత్రానుగతి శబ్దశాసనుండు' (కవిజనాంజ. సంజ్ఞా. 3)

'హ్రస్వముగఁ దీక బాలసరస్వతుండు
చేసె దానికి నేను విశేషముగను
కవిజనోక్తులు లక్ష్యముల్గాఁగఁజేతుఁ
గవిజనాంజన మనెడు వ్యాఖ్యాన మొకటి' (వైది. సంజ్ఞా. 4)

అను నవతారిక వలన స్పష్టము. చిన్నకోట పెద్దన్నను, బాలసరస్వతిని యథాక్షరమనుసరించి 'వ్రాయఁగాఁ దగుతటి వ్రాసెద నితరకవి మతంబుల నెల్లన్' (వైది. సంజ్ఞా. 5) అని కవి తాను చేసిన ప్రతిజ్ఞను సార్థకము చేసినాడు. పెద్దనయును బాలసరస్వతియును ఉదాహరించిన తద్భవములను క్రమముగా సకలు వ్రాసి సరసరాజు 'ఈ శబ్దములు తద్భవములయిన క్రమమును సూక్ష్మముగా నెఱిఁగించెద' నని చెప్పి ముప్పది మూడు సూత్రములను సంస్కృత శ్లోక రూపమున వ్రాసి ఆయా సూత్రములకు లక్ష్యములగు పదములను సైతముట్టంకించి యున్నాడు. కవిసంశయ విచ్ఛేదమున అడిదము సూరకవి ప్రదర్శించిన తద్భవ ప్రక్రియను కవిజనాంజనకర్త ఇంచుమించుగా సంస్కృతీకరించె ననుట స్పష్టము.

ఆ సూత్రముల అనువర్ణన మిది:

1. ఉత్వస్య వా భవేదోత్వమ్ - ఉదా. కులము-కొలము, గుణము-గొనము, ముఖము-మొకము, మొగము. ఇది వికల్పము గనుక రాకుండినచో స్వరూపముననే యుండును. ఎట్లన కూష్మాండము-గుమ్మడి.

2. ఓత్వమౌత్వస్య జాయతే-ఉదా. ప్రౌఢ-ప్రోఢ.

3. ఋకారస్య భవేద్రిత్వ మేత్వమిత్వం భవేదుతా-ఉదా. ఋక్షము-రిక్క, మృగము-మెకము, బృందము-బిందము, మృత్యువు-మిత్తి, పృథివి-పుడమి.

4. ఇకారస్య భవేదేత్వమ్-ఉదా. వైరము-వేరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. బిందుర్లోపాథవిష్యతి-ఉదా. ఏకాంతము-ఏకతము, కాంత-కాత.

6. ఊర్ధ్వరేఫస్యబిందుస్స్యాత్-ఉదా. వర్తి-వత్తి.

7. అధోరేఫస్యవా భవేత్-ఉదా. ప్రౌఢ-ప్రోడ, ధాత్రి-దాది.

8. అధోయత్వస్యలోపస్స్యాత్-ఉదా. మాణిక్యము-మానికము.

9. ద్విత్వస్యైకస్యలుగ్భవేత్-ఉదా. కూష్మాండము-గుమ్మడి.

10. తవర్గస్య టవర్గస్య మైత్రీస్యా దితరేతరమ్ - ఉదా. చిత్రము-చిట్టలు, ఖడ్గము-కత్తి.

11. అధోయత్వస్య చైత్వం స్యాత్ - ఉదా. కన్యా-కన్నె, విద్యా-విద్దె, వర్ణము-వన్నె, చిహ్నము-చిన్నె.

12. ఇయో భవతి తస్యచ-ఉదా. కన్నియ, గద్దియ, పన్నియ.

13. ఏకస్మిన్నేవ బిందుస్స్యాత్-ఉదా. ఇక్షు-ఇంచు, గేదంగి, వర్లంగి.

14. క్షస్యద్వికచసాః క్వచిత్-ఉదా. పక్కి, లక్క, లచ్చి, ఇంచు, సేమము.

15. ద్వితీయస్య చతుర్థస్య తదాదిర్భవతి క్రమాత్-ఉదా. ముఖము-మొకము, ప్రౌఢ-ప్రోడ.

16. కఖయో రపి గ ప్రాప్తి-ఉదా. మొగము.

17. శషయో స్సత్వముచ్యతే - ఉదా. ఆశ - ఆస, ఆకాశము - ఆకసము, దోషము - దోసము, భాష - బాస.

18. తటయోర్ణళ రేఫాణాం దత్వాదేశోభవేదిహ - ఉదా. పతాకము - పడగ, పృథివి - పుడమి, కదంబము - కడిమి, వృద్ధి - వడ్డి, అటవి - అడవి, గ్రామణి - గామిడి, నారికేళము - నారికడము, సంగరము - జగడము.

19. క్షణలానాం భవేన్నత్వమ్-ఉదా. యక్షము - జన్నము, గుణము-గొనము, లాంగలము - నాగలి, శ్యామల - చామన, త్రిలింగము - తెనుగు.

20. కహయో ర్యత్వముచ్యతే - ఉదా. మల్లికా - మల్లియ, దీర్ఘికా - దిగ్గియ, సందేహము - సందియము.

21. తవర్గస్య చవర్గస్య రలయోశ్చ సయోస్తథా - ఫవయో శ్చాపి మిత్రత్వమ్ - ఉదా. భూతము - బూచి, సూచి - సూది, స్థూలము -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోరము, గంధర్వము - కత్తెరము, నారాచము - నారసము, హంస - అంచ, ద్రౌపది - ద్రోవది, శవము - సవము.

22. హ్రస్వోభవతి దీర్ఘతః - ఉదా. కస్తూరి - కస్తురి
23. హజడాం పూర్వబిందూనాం గత్వాదేశోభవేదిహ - ఉదా. సింహము - సింగము, సంజిని - సింగిణి, కంబళము - గొంగళి
24. యకారస్యజకారస్స్యాత్ - ఉదా. యజ్ఞము - జన్నము
25. అచాంపత్వ ముదీరితమ్ - ఉదా. అన్నము - వణ్ణము, ఉష్ణము - వెచ్చ, ఉత్కృష్టము - వెక్కసము
26. మకారస్య వకారస్స్యాత్ - ఉదా. హిమము - ఇవము, క్రమము - కవము, స్మరము - సవరము, సమత్వము - సవతు, చామంతి-చావంతి
27. పకారస్యచ గోభవేత్ - ఉదా. పవడము - పగడము.
28. తవర్గస్య యకారస్స్యాత్ - ఉదా. రాత్రి - రేయి, వక్త్ర - వాయి, గృంజన - గంజాయి.
29. రేఫోభవతి చక్వచిత్ - ఉదా. తంతు - త్రాడు.
30. హకారోచంసమం ప్రాప్నోతి-ఉదా. హంస-అంచ, హిమము - ఇవము.
31. ఇరీరముడిచైరిచ-సాక్షిభిక్షా ప్రేమదేవీ శబ్దానాం స్యుః క్రమాదిహ - ఉదా. సాక్షి-సాకిరి, భిక్షా-బికిరము, ప్రేమ-ప్రేముడి, దేవి-దేవేరి.
32. క్వచిదంత్యే సవర్ణస్స్యాత్-ఉదా. రేఖ-రేక, జట-జడ, శ్రీ-సిరి, అటవి - అడవి, తంతు - త్రాడు.
33. క్వచిదత్వం భవేదితః-ఉదా. యువతి-ఉవిద, నిశ్రేణి - నిచ్చెన.
34. క్వచిదస్య భవేదిత్వమ్-ఉదా. ఖడ్గము-కత్తి, గృంజనము - గంజాయి.
35. ఉవతస్య క్వచిద్భవేత్- ఉదా. అర్ఘము - అగ్గువ, పర్వము - పండువ, సత్వము-సత్తువ, త్యాగము - తెగువ.

'ఈ చెప్పిన ప్రకారము మించి వర్ణలోపములు వచ్చినను, వర్ణాధిక్యములు వచ్చినను పైశాచికా అపభ్రంశ భాషలని తెలియునది.[5] అది యెట్టి దనిన-

5. 'ఇటువలెనే పైశాచిక రూపములు' అను కవి సంశయ విచ్ఛేదకారుని సూచన (చూ.పు. 73) కిది విస్తృతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ణాధిక్యము = చంద్రమాః-చందమామ, వేణి-వేసలి, శూర్పణఖా-చుప్పనాలి, పణము-పన్నిదము, ఇట్టివి. వర్ణలోపము లెట్లనిన; పున్నాగము-పొన్న, కానము-కాన, తామరసము-తామర, సోమయాజి-సోమాసి, హింతాలము - ఈదు. మధ్య-వర్ణలోపము లెట్టులనిన: కుక్కుటము - కోడి, ఉపహారము - ఉపారము, కాషాయము - కావి, చతుర్థి - చౌతి, జీవితము - జీతము. గ్రంథము విస్తరించుచున్నదని బాల శబ్దములుదాహరించుట లేదు.' (కవిజనాంజ. పుటలు 11, 12).

చిన్నకోట పెద్దన ఉదాహృతులనుండి ఎరవు తెచ్చినవి పదునైదు. బాలసరస్వతికి సకలు వ్రాసినవి పదునైదు. సూత్రోదాహరణముల క్రిందజూపినవి నూటయేడు. పునరుక్తులు పోను వెరసి 15 + 15 + 107—5 = 132. సూత్రోదాహరణములలో జూపిన పదములు ముక్కాలు మువ్వీసము సూరకవి ఉదాహృతుల నుండి సకలు వ్రాసినవి. కాగా, కవిజనాంజనకర్త సొంతము హళ్ళికి-హళ్ళి, సున్నకు-సున్న. పూర్వోక్త సూత్రముల మీదను, తల్లక్ష్యముల మీదను వ్యాఖ్యాన మనావశ్యకము. ఉదాహృతులలో చాలపాలు దేశ్యములు, ఒక కొన్ని అన్యదేశ్యములు. సమీప మాతృకయగు ప్రాకృత భాషాసామస్త్యము ప్రస్తకము కానందున కవిజనాంజన కారుని ప్రసంగము సమస్తము వృథా ప్రయత్నము. శాస్త్ర సమ్మతము కాని యీ మతము వజ్ఝలవారి యామోదమును బొందుట ఆశ్చర్యము (చూ. వై. పా. పుటలు 74-75).

వేదము పట్టాభిరామశాస్త్రి - పట్టాభిరామపండితీయము

'తద్భవంబులును మఱియుఁ దత్సమములు
దేశ్యముల్ గ్రామ్యములన నల్దెఱఁగు బరఁగుఁ
దెలుఁగు నుడుపులు వానికిఁ దేటగాను
లక్షణంబులు సెప్పెద నీ క్షణంబ' (సంజ్ఞా. 18) అని పట్టాభిరామశాస్త్రి గారి ప్రతిజ్ఞ.

'ప్రథమభాష వలననేని ప్రాకృతంబు
వలననేని వర్ణాగమ వ్యత్యయోన
తాధికత్వాదికము చేతనైన శబ్ద
మిలను తద్భవంబని చాలఁ బలుకఁబడును' (సంజ్ఞా. 19) తద్భవమనగా నిది వీరి నిర్వచనము. ఆద్యప్రకృతితోపాటు ద్వితీయ ప్రకృతిని సైతము మాతృ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కగా వీరంగీకరించినట్లు సుస్పష్టము. గోడ, చందురుఁడు, సంద్రము-ఈ మూఁడును సంస్కృత భవములనియును (చూ. 20 వ పద్యము), కంచు, పవడము, సరి-ఈ మూఁడును ప్రాకృతభవము లనియును (చూ. సంజ్ఞా. 21 వ ప.), ఱడ, జముఁడు-ఈ రెండును ప్రాకృతసమము లనియును (చూ. సంజ్ఞా. 22 వ ప.) రూప నిష్పాదన విధాన సహితముగా పట్టాభిరామపండితీయమున నిర్ణీతము.

రావిపాటి గురుమూర్తిశాస్త్రి - తెనుఁగు వ్యాకరణము

ఈ గ్రంథమునందలి 171-185 సూత్రములలో తద్భవ ప్రక్రియ నిరూపితము. 'వర్ణముం యొక్క ఆదేశము-లోపము-ఆగమము మొదలైన వాటి చేత సంస్కృత శబ్దముల వల్లను నిష్పన్నములైన తద్భవ శబ్దములు కొన్ని ము-ఉడు-మొదలైన కొన్ని వర్ణకములను బొందును. కొన్ని అవి లేకయే యుండును. ఈ రెండు విధములైన శబ్దములును దేశ్య శబ్దముల లక్షణములనే అనుసరించుచున్నవి' (రా. వ్యా. పుటలు 64, 65). మొత్తము మీద తన పరిశీలనము వలని ఫలితములను శాస్త్రిగారు పదునాలుగు సూత్రములలో పొందు పఱిచినారు. ఈ పదునాలుగు సూత్రముల క్రింద ఉదాహృతమయిన తద్భవ ములు ఏఁబదియెనిమిది. మూలములుగా సంస్కృత ప్రకృతులు మాత్రము ప్రదర్శితము, ప్రాకృత రూపము లప్రసక్తము. కాని, ఉదాహృత శబ్దములు ముక్కంపాలు ప్రాకృతభవములు. 'నన్నయ భట్టీయంబును, బాలసరస్వతీయం బును, అహోబలపండితీయంబును, పట్టాభిరామీయంబును, అప్పకవీయంబును.... మొదలైన ఆంధ్ర వ్యాకరణములను జూచి బాలురకు సులభముగాఁ దెలియు నట్టు వచన రూపముగాఁజేయఁబడ్డ ....' (రా. వ్యా. ప్రథమ ముద్రణ పీఠిక) ఈ వ్యాకరణమునందు ప్రాకృతభాషారూప సంబంధి ప్రసంగము రాకపోవుట ఆశ్చర్యము.[6] సమీపమాతృకానిర్ణయమున దొరలిన ప్రమాదము, సూత్రముల

6. "తెలుఁగు భాష. దేశ్యము - తత్సమము-తద్భవము - గ్రామ్యము అని నాలుగు విధములుగా నుండును. దేశ్యము రెండు విధములు. అచ్చదేశ్య మనియు, అన్యదేశ్యమనియు.... తత్సమమనఁగా తెలుఁగు విభక్తులను చేర్చి పలుకఁబడుచున్న సంస్కృత ప్రాకృత శబ్దములు. తద్భవమనఁగా వర్ణ లోపాగమాదులచేత వికారమును బొంది తెలుఁగు భాషయందు వ్యవహరింపఁ బడుచున్న సంస్కృత ప్రాకృతశబ్దములు' (రా. వ్యా. విశేష్య ప్రక రణము, 82 వ యంశము.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందలి పొరపాటులకు మూలము. ధ్వని పరిణామ ప్రదర్శనము అజ్ఝల్వి భాగానుసార మగుటచేత శాస్త్రిగారి శాస్త్రీయ దృక్పథము ద్యోతక మగుచున్నది. అచ్చుల పరిణామములు మొదటి యైదు సూత్రముల యందును (చూ. రా. వ్యా. 172-176), హల్లుల పరిణామములు తరువాత తొమ్మిది సూత్రముల యందును (చూ. పైది. 177-185) సంగ్రథితము. సంస్కృత మాతృకాపూర్వకముగా ఈయన యుదాహరించిన తద్భవములివి. స్వర పరిణామ సూత్రముల క్రింద పదునేడు, వ్యంజనపరిణామ సూత్రములక్రింద నలుపది యొకటి, వెరసి- ఏబది యెనిమిది.

అక్కరము (అక్షర), అగ్గి (అగ్ని), అంకుసము (అంకుశ), అడవి (అటవీ), ఆన (ఆజ్ఞా), ఆనతి (ఆజ్ఞప్తి), కత (కథా), కన్నె (కన్యా), కప్పురము (కర్పూర), కాసు (కాచ), కేతి (ఖ్యాతి), కొంగ (కంహా), కొట్టము (గోష్ఠ), గడియ (ఘటికా), గొనము (గుణ), చక్కెర (శర్కరా), చాయ (ఛాయా), చిన్నె (చిహ్న), చుక్క (శుక్ర), జన్నము (యజ్ఞ), జన్నిదము (యజ్ఞోపవీతము), జముఁడు (యమ), జాము (యామ), జొరము(జ్వర), తమల (తాంబూల), తేగము (త్యాగ), తొవర (తువర), దెస (దిశ), దొని (ధ్వని), దోదసి (ద్వాదశి), నేయము (న్యాయ), పక్క (పక్ష), పయనము (ప్రయాణ), పీట (పీఠ), పున్నమ (పూర్ణిమా), బంతి (పఙ్క్తి), బాస(భాషా), బుద్ది (బుద్ధి), బేస్తవారము (బృహస్పతివార), మది (మతి), మెకము (మృగ), మొగము (ముఖ), మోసము (మోష), రాణి (రాజ్ఞీ), రిక్క (ఋక్ష), రూక (రుక్మ), లక్క (లాక్షా), లచ్చనము (లక్షణ), విద్దె (విద్యా), వెగటు (వికట), వెత (వ్యథ), వెత్తేసము (వ్యత్యాస), వెయము (వ్యయ), వెసనము (వ్యసన), సింగము (సింహ), సింగారము (శృంగార), సొరము (స్వర).

వీనిలో కొంగ దేశ్యము, (చూ. **DED**, 1767.)

కేతి, జొరము, దొని, బేస్తవారము, వెత్తేసము, వెయము - ఈ యాఱును శిష్టవ్యావహారికమునందలి రూపములు. వీనికి కావ్యప్రయోగములు మృగ్యము.

కత, తేగము, దోదసి, వెత - ఇవి మాత్రము సంస్కృత భవములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుదూరి సీతారామశాస్త్రి-ప్రశ్నోత్తరాంధ్ర వ్యాకరణము

సంజ్ఞాపరిచ్ఛేదాంతర్గత భాషా ప్రకరణమునందు ఆంధ్ర భాష సంస్కృత ప్రాకృత భాషల వలన పుట్టినదనియు, ఆంధ్రభాష తత్సమ తద్భవ దేశ్య గ్రామ్యములని నాలుగు విధములనియు వివృతము. సంస్కృత ప్రాకృత శబ్దంబుల మీదనున్న విభక్తులను చెరిపి తెనుగు విభక్తులు మొదలగువాటిని గలిపి పలుకఁబడునవి తత్సమములని నిరూపితము. దేవః, వనితా, వనమ్ అను సంస్కృత శబ్దములకు దేవుఁడు, వనిత, వనము అనునవి తత్సమములు. జడా, జమో అను ప్రాకృత శబ్దములకు జడ, జముడు అనునవి తత్సమములు.

సంస్కృత ప్రాకృత శబ్దంబులయందున్న వర్ణములకు కొన్నియెడల లోపము, కొన్నియెడల నాధిక్యమును గలిగి పలుకఁబడునది తద్భవము. సముద్రః, చంద్రః, కుడ్యమ్ అను సంస్కృత శబ్దములకు సంద్రము, చందురుఁడు, గోడ అన్నవి తద్భవములు. కంసో, పవాలో, సరిసో అను ప్రాకృత శబ్దములకు కంచు, పవడము, సరి అన్నవి తద్భవములు.

లోక వ్యవహార సిద్ధములై శాస్త్రనిషిద్ధములు కానివి దేశ్యములట! త్రిలింగ దేశ్యము, అన్య దేశ్యము అని దేశ్యము ద్వివిధావిభక్తము. స్పష్టార్థకములై యొత్తక్షరములు మొదలైన వర్ణంబులు లేక పలుకఁబడునవి త్రిలింగ దేశ్యములట! పాలు, పెరుగు, నెయ్యి, రోలు, రోకలి మొదలైనవి వీనికుదాహరణములు. తెలుగు వారు అన్యదేశ్యభాషను తమ భాషతో గలిపి పలుకగా వాడుకపడినవి అన్యదేశ్యములట. వీని కుదాహరణములుగా నొసగిన కొను, మేను, మోవి పదములు శుద్ధ దేశ్యములు. తావు, బళిలు ప్రాకృత సమములు.

వర్ణప్రకరణమున సంస్కృతాంధ్ర భాషా వర్ణ సమామ్నాయమును పేర్కొనుటతోపాటు ప్రాకృత వర్ణమాలను సైతము పఠించుట పరిశీలనార్హము.

'చందురుఁడు, జాతర, సంద్రము ఇత్యాదులు సంస్కృత తద్భవములకు మూఁడు లింగములకు క్రమముగా నుదాహరణములు. ఝముఁడు, జడ, పవడము ఇత్యాదులు ప్రాకృత తద్భవములకు మూఁడు లింగములకు క్రమముగా నుదాహరణములు' అని మిశ్రప్రకరణమున వివృతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేదము వేంకటరమణశాస్త్రి - లఘువ్యాకరణము

సంజ్ఞాపరిచ్ఛేదమున ప్రాకృత వర్ణసమామ్నాయము కథితమగుట (వ్యా. సంజ్ఞా. 4,5,6) విశేషము. "సంస్కృత ప్రాకృతాక్షరంబులవలననే యాంధ్ర భాష పూర్ణముగా సిద్ధించుటవలన వాని వివరణంబావశ్యకం" బని వృత్తిని వ్రాయుట పరిగణింపదగినది. 'తత్సమాది భేదంబులచేఁ జతుర్విధంబగు నీ యాంధ్ర భాష యేఁబది యాఱు వర్ణంబుల చేతఁబూర్ణంబుగ సిద్ధించున్నది' అని వ్రాయుట వినా, తత్సమాదు లేవో, వాని స్వరూప స్వభావము లెట్టివో లఘు వ్యాకరణకర్త వివరింపలేదు.

పరవస్తు చిన్నయ సూరి - శబ్ద లక్షణ సంగ్రహము[7]

బాలవ్యాకరణమునకు నేపథ్యమును సమదరించిన రచన యిది. గాజుల లక్ష్మీనరసింహశ్రేష్ఠి సెట్టిగారి కంకితము. సంజ్ఞా, సంధి, శబ్ద, క్రియా, ప్రకీర్ణక ములను నైదు పరిచ్ఛేదములును, 570 సూత్రములును గల "సంస్కృత ప్రాకృతంబులు ప్రకృతులు", "ఈ యవి వికృతి", "ఈ భాష తత్సమంబు తద్భవంబు దేశ్యంబు గ్రామ్యంబునా నలు విధంబులం బరఁగు", "ప్రకృతిద్వయ తుల్యంబు తత్సమంబు", "తజ్జాతంబు తద్భవంబు" (సూ. 3, 4, 36, 37, 38 సంజ్ఞా). పాణినీయ ఫక్కిలో కైసేయ తలపెట్టిన కృతి కావున సూత్రములు తప్ప వృత్త్యుదాహరణాదులిందు గానరావు.

ఉదయగిరి శేషయ్య వ్యాకరణము

'తెలుగు భాషను గ్రొత్తగా నభ్యసించెడు బాలురకు నత్యంతోపయుక్త ముగా నుండునట్లు విశేష సంధి లేక స్పష్టముగా దెలియునట్టి సాధారణమయిన మాటలతో నొక వ్యాకరణ సంగ్రహమును జేయవలయునని దొరతనము వారి సాధారణ విద్యావిచారణ ముఖ్యాధికారులగు.... దొరగారు నాతో సెలవిచ్చి నందున వారి యనుమతి ప్రకారమీ పుస్తకమును సాధారణ విద్యాశాలల నిమిత్తము చేయఁబడమయినది' అని కాలేజి మునిషియగు ఉదయగిరి శేషయ్యగారి పీఠిక.

7. ప్రథమ ముద్రణ ప్రతి, 1853 జూలై నెల.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథము మొత్త మేబది యాఱు పుటలు. ఇందు క్రియా ప్రకరణము ముక్కాంపాలు-అనగా సరిగా నలువది రెండు పుటలు. తక్కిన పదునాలుగు పుటలలో అక్షర లక్షణము, సంధి, విశేష్య, విశేషణ ప్రకరణము లేర్పడబడినవి.

“తెలుగుభాష దేశ్యము-తత్సమము-తద్భవము-గ్రామ్యము అని నాలుగు విధములు గలదిగా ఉన్నది” (సూ. 23, పు. 4. విశేష్య ప్రకరణము).

‘తద్భవమనఁగా-వికారమును పొంది తెలుఁగున వ్యవహరింపబడేటటువంటి సంస్కృత ప్రాకృత శబ్దములు’ (సూ. 26 పు. 4, విశేష్య ప్రకరణము) ఉదా. అగ్ని-అగ్గి, రుక్మ-రూక, కహ్వ-కొంగ. ఈ యుదాహరణములు రావిపాటి తెనుఁగు వ్యాకరణము నందలివి.

ఈ కృతియందు ప్రతిధ్వని తప్ప ప్రతిభ పొడకట్టదు.

పరవస్తు చిన్నయసూరి - బాల వ్యాకరణము

తత్సమ తద్భవ దేశ్య గ్రామ్యములను చతుర్విధ విభజనము సూరికి సమ్మతమగు మతము. ‘సంస్కృత సమేతరంబయిన యీ భాష యచ్చయనంబడు’ (సూ. 1. అచ్చిక. బాల. వ్యా.) అనుచో ‘నచ్చ’ శబ్దము సంస్కృతభవ ప్రాకృత సమ ప్రాకృత భవ దేశ్యములను సమాహారముగా నిరూపించునట్టిది. సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష తత్సమం’ బనియు సంస్కృత ప్రాకృత భవంబగు భాష తద్భవం’బనియు సూత్రించుటలో ప్రాకృతముల ప్రాధాన్యమును సూరి గుర్తించుట స్పష్టము. అగ్గి, ఆడి, ఓలి, కారము, గారవము, జడ, జముడు, మేర, రాణి, సింగారము, సిరి-ఈ పదునొకండును ప్రాకృతసమములుగా నిరూపితము. అరణము, ఆకసము, గోడ, చందురుడు, తమగము, తామర, నారసము, నెపము-నెవము, మరుడు, మొకము-మెగము, మొగము-మొగము, వంకర, వేసడము, సంద్రము, సూది, హరిదళము-ఇవి సంస్కృత భవములు. అనగా ప్రాకృతముల నంటక సంస్కృతమునుండి ప్రత్యక్షముగా తెలుగున ప్రవేశించిన శబ్దములు. అచ్చర, అచ్చెరువు, ఇంగలము, కంబము, జన్నము, తోరము, పగడము, పనస, పయనము, పవడము, పుడమి, మచ్చరము, లచ్చి, వెజ్జు, వెన్నుడు-ఇవి ప్రాకృతము ద్వారమున ప్రతిదేయము లయినవి కావున ప్రాకృత భవములనుట సంగతము. ఇటు, సమీపమాతృకతో పాటు [illegible] మాతృకను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడ ప్రదర్శించుట సూరి విశిష్టత. బాలసరస్వత్యప్పకవ్యాదులు ఈ రీతి ప్రక్రియకాద్యులు.

పాపినేని అబ్బాయి నాయుడు :
ఆంధ్రవ్యాకరణసంగ్రహము[8]

క్రీ. శ. 1868లో దీని ప్రథమ ముద్రణము. 1919 నాటికి పది ముద్రణముల నందిన వ్యాకరణము. నన్నయభట్టు, చిన్నయసూరి ఇంకను ఇతరులు రచించిన వ్యాకరణములకంటె నిది విశిష్ట పద్ధతిని రచితమయినదని నాటి పత్రికా సమీక్ష (Madras Standard, 1896). సంస్కృతభాష ఆద్యప్రకృతి, ప్రాకృతము ద్వితీయ ప్రకృతి, ఆంధ్రభాష వికృతి యని సూత్రించి వికృతియనగా సంస్కృత ప్రాకృత భాషా వికారమని వివరించినాడు. ఈ యాంధ్రభాష తత్సమ తద్భవ దేశ్య గ్రామ్యములను నాలుగు విధములు గలది యని పేర్కొని 'సంస్కృత ప్రాకృత భాషా సమము తత్సమంబు, అది సంస్కృత సమము, ప్రాకృత సమమని ద్వివిధంబు' అని తత్సమ పద నిర్వచనము సేసినాడు (పు. 9). ప్రాకృత సమమున కుదాహరణములు సూరికి నకలు. తద్భవంబనగా వర్ణలోప వర్ణాగమ వర్ణాదేశ వర్ణవ్యత్యయంబులం బొంది యాంధ్రవిభక్తులం గూడి వ్యవహరింపబడునది. అది సంస్కృతభవము, ప్రాకృతభవమని రెండు విధములు' అని తద్భవపదము మీది వ్యాఖ్యానము- సంస్కృత భవ ప్రాకృత భవములకు లక్ష్యములు సూరి యొసగిన వానికి మక్కికి మక్కి. 'ఈ క్రింద మఱి కొన్ని సంస్కృత భవములు వ్రాయఁబడినవి' అని 11, 12 పుటలలో ఉదాహృతమయిన అక్కరము, ఆన, ఆనతి, కంచము, కత, కప్పురము, కేలి, కొంగ, గడియ, గొనము, చిన్నె, చుక్క, జాము, జొరము, తమలము, తేగము, దొ౦, పక్క, పీఁట, బంతి, బాస, రూక, లక్క, లచ్చనము, వెత, వెత్తేసము, వెయము, సింగారము, సొరము-ఈ ఇరువది తొమ్మిదియును రావిపాటివారి వ్యాకరణము నందలి 173-185 అంశముల క్రింద లక్ష్యములుగా నీబడిన తద్భవ పదపట్టికల నుండి క్రమము తప్పించి స్వీకరించి నట్టివి.

---

8. కాక్స్టన్ప్రెస్, మదరాసు, 1919, 10 వ ముద్రణము.

VN-7

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళ్లేపల్లి వరాహనరసింహ పట్నాయక్ - నరసింహ వ్యాకరణము[9]

కర్త కళింగసీమవాడు. కృతి క్రీ. శ. 1872లో విశాఖపట్టణము నందలి ఆల్బియన్ ముద్రాక్షర శాలలో ముద్రితము.

'తత్సమ తద్భవ దేశ్య గ్రామ్యంబులని మిశ్రంబు చతుర్విధంబు' (సూ. 6 సంజ్ఞా.) ఇదీ శబ్దజాల విభజనము. మిశ్రంబనగా వ్యవహారసిద్ధంబగు నాంధ్ర భాషయని వివరణము. సంస్కృత ప్రాకృతభాషా సమంబు తత్సమంబు. ఉదా. రామః - రాముఁడు, సీతా - సీత, సిరీ - సిరి (సూ. 7 సంజ్ఞా.) సంస్కృత ప్రాకృత భాషాభవము తద్భవము. ఉదా. చంద్రః - చందురుఁడు, పవాహో - పవడము (సూ. 8, సంజ్ఞా).

'సంస్కృతంబులట్ల ప్రాకృత సమంబులును గ్రాహ్యంబులు' (సూ. 90 శబ్ద) అని సూత్రించి, అగ్గి, కారము, గారవము, జడ, జముఁడు, రాణి, సింగారము, సిరి యను సూర్యుదాహృతులనే లక్ష్యములుగా నొసగినాడు.

తద్భవ ప్రక్రియ నిమిత్తము ప్రత్యేకమొక ప్రకరణమును రచించి (చూ. పుటలు 37-41) 17 సూత్రములలో 119 రూపము లిచ్చినాడు. 'వర్ణా దేశ లోపాగమాది వికారంబులం బొంది తెలుగున వ్యవహరింపంబడు సంస్కృత ప్రాకృత శబ్దంబులు తద్భవంబులనంబడు' (సూ. 1. తద్భవ ప్రకరణము) అని నిర్వచనము.

అక్కరము, అచ్చర, అచ్చెరువు, అంచ, అడవి, అమవస, అమ్మ, అరణము, ఆకసము, ఆన, ఆనతి, ఆస, ఇగము - ఇవము, ఇంగలము, ఇట్టిక, కంచము, కట్టియ, కంతి, కన్నియ, కప్పురము, కంబము, కర్జము, కుకక, కొలము, గజ్జి, గడియ, గద్ద-గెద్ద, గని, గాజు, గారె, గొనము, గొంతి, గోద,

9. శ్రీకాకుళపుర మందున్న యాంగ్లో వర్నాక్యులరు పాఠశాలాంధ్రోపాధ్యాయులగు కళ్లేపల్లి వరాహ నృసింహ పట్నాయకునిగారిచే రచియింపఁబడి పోలిసెట్టి బాపనయ్యగారి సహాయము వలన విశాఖపట్టణమందున్న ఉల్లియమ్ బెర్రిగారి స్వకీయమగు అల్బియన్ ముద్రాక్షర శాలయందు' ముద్రితమై 1872లో ప్రకటితము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్కెర, చందురుఁడు, చాయ, చిన్నె, జతనము, జన్నము, జవ్వనము, జాతర, జాతి, జాము, జోగము, జోదు, డిగ్గియ, తమ్మలము, తామర, తేగము, తోరము, దయ్యము, దాది, దెస, దొన, నారసము, నిబ్బరము, నిమ్మ, నెపము - నెవము, నేయము, పక్క, పక్కి, పనస, పయసము, పవడము, పీట, పుడమి, పున్నమ, పుష్పము, పెట్టియ, పోఁక, ప్రోడ, బత్తి, బంతి, బాస, బూది, మచ్చరము, మది, మద్దెల, మరుఁడు, మానికము, మిత్తి, ముత్తి, మునుఁగ, మెకము - మెగము, మొకము-మొగము, రక్కసి, రతనము, రెక్క, రోసము, లచ్చి, వంకర, వడుగు, వదినె, వన్నె, విడ్డె, విన్నపము, విన్నాణము, విసము, వీడియము, వెగటు, వెజ్జు, వెత, వెన్నుఁడు, వేసడము, వేసము, సత్తి, సంతోసము, సంద్రము, సన్న, సప్పము, సాన, సామి, సిక - సిగ, సింగము, సుతి, సూది, సజ్జె, హరిదళము.

'ఉకారంబునకు నొకారంబునుం గొన్నిట నోకారంబగు' (సూ. 5. తద్భవ), 'శబ్దంబుల నడుమ నుండెడు దీర్ఘంబులు గొన్నిట హ్రస్వంబులగు' (సూ. 6. తద్భవ) మొ॥వి శాస్త్రపరీక్ష కాగజాలని సూత్రములు.

'తాలవ్య చజ లు దంత్య చజ లగును' ఉదా. సం. జాతి, తె. జాతి, (సూ. 8. తద్భవ) ఇది విశిష్ట సూత్రము. దంత్యతను తద్భవ లక్షణముగా గుర్తించిన వ్యాకర్తలలో నీతడొకడు. (ప్రాకృతే తద్భవేచాపి చజౌ దంత్యౌభవే స్మృతౌ' (కారికా. 8. సంజ్ఞా. వికృతివి.) ఇట ప్రాకృత శబ్ద మాంధ్ర దేశ్య పరమని వజ్ఝలవారి వ్యాఖ్యానము (చూ. వై. పా. పు. 577, ఆం. వ్యా. సం. సర్వ. పు. 72) తత్సమములందలి చజలకు దంత్యత లేదనుట స్పష్టము. ప్రాకృతములందు దంత్యత కలదనుట అవిచారమూలకము. దంత్యయుక్తములగు మంచము, లంచము - శబ్దము లీ విశిష్టతవలననే తద్భవములుగా గ్రాహ్యము. "రాజు, మంచము, మున్నగు చోటులందుఁగల్గిన దంత్యత విభక్తి నిమిత్తకము కామింజేసి యట్టి దంత్యత వానికి వైకృతత్వాపాదకమగుచున్నదనుటకు సందేహము లేదు" (వై. పా. 581.) అను వజ్ఝల వారి వ్రాత ఇట అనుసంధింపదగినది. "పరిశీలింపఁగా నీ దంత్యోచ్చారణము ద్రావిడభాషలనుండియే మరాటీభాషలోఁ బ్రవేశించినదని తోచుచున్నది. ....గౌడభాషలలో నొక్క మరాటీభాషయందు మాత్రమె యది వెలయుచున్నదనుటచేతను నట్టి యుచ్చారణము ద్రావిడభాషల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంపర్కమువనె మరాఠిలోఁ బ్రవేశించెనని చెప్పుట మిక్కిలి యుక్తియుక్తమయి యుండును." (వై. పా. పు. 588).

నరసింహవ్యాకరణము ఈ ప్రకరణము నందలి ఉదాహరణము లన్నియు పూర్వవ్యాకరణముల నుండియు సంగృహీతములు.

బహుజనపల్లి సీతారామాచార్యులు - శబ్దరత్నాకరము

శబ్దరత్నాకరము ప్రథమ ముద్రణము 1885 నాటిది. 1912 నాటి రెండవ కూర్పు ఆచార్యుల మరణానంతరము (1891) జరిగినది. శ. ర. తొలి కూర్పునకును మలికూర్పుల (1912, 1922, 1929, 1937, 1958) కును చాల వ్యత్యాసము కలదు. 'తెనుఁగున వాడుకలోనికి వచ్చిన యన్యదేశీయ శబ్దములు కొన్ని యీ క్రొత్తకూర్పునందుఁ జేర్పబడినవి. బ్రౌణ్యనిఘంటువులో నుండి యిట్టి శబ్దములు గొన్ని చేర్పఁబడినవి' (నియమనిధాన క్రమమునందలి 27 వ నియమము, పుట. 20, 1912 ముద్రణము). కావున ఆచార్యులవారి ఫక్కి నెఱుగగోరువారు ప్రథమ ముద్రణ ప్రతిని పరిశీలించుట శ్రేయము. మలికూర్పులలో దొరలిన దోసంగులకు ఆచార్యులుగారిని ఉత్తరవాదులుగా నొనర్చుట అన్యాయ్యము.

'ప్రాకృతము ప్రకృతియగు సంస్కృతముయొక్క వికృతి యగుటంజేసి యీ నామంబుంబడసె. ఇది తత్సమము, తద్భవము, దేశ్యమునని త్రివిధము. రామో, హరీ, గురూ- ఇత్యాదులు తత్సమములు. వచ్చో, వణం ఇత్యాదులు తద్భవములు. ఉరక్కి, కందోట్టం ఇత్యాదులు దేశ్యములు (శ. ర. ప్ర. ము. 1885, భాషా ప్రశంస. పు. 9).

'సంస్కృత పదంబులు వికారముం బొంది కొన్ని మొదలఁ బ్రాకృతముం జొచ్చి యందుండియుఁ గొన్ని ప్రాకృతముంజొరకయు సరిగాను నాంధ్రమునం బ్రవేశించెడి' (పైది. పు. 9).

'ప్రకృతియందు వర్ణలోపాగమాది వికారములను బొంది వ్యవహరింప బడినది తద్భవము' (పైది. పు. 10).

ఆచార్యులుగారు భాషాప్రశంసలో షడ్విధప్రాకృతములను పేర్కొని, వాని నామనిర్దేశ నిర్వచనములనొసర్చి, సంస్కృత నాటకాదులలో పాత్రోచిత భాషా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రయోగముపట్ల ప్రాకృత భాషా సామర్థ్యము ప్రయోజనమును వివరించి, ఏత ద్భాషాకవులను, లాక్షణికులను ప్రసిద్ధులను సంస్మరించి స్థూలముగా ప్రాకృత స్వరూపమును నిరూపించిరి. 'ఆద్యా ప్రకృతిః ప్రకృతిశ్చాద్యే' అని చింతామణి సూత్రించుటవలనను, సంస్కృతంబట్ల యిదియు నాంధ్రభాషకు మూలమగు ద్వితీయ ప్రకృతిగా నుండుటవలనను, ప్రాకృత భాషా సంబంధియగు, తమ ప్రస్తావనము ప్రయోజనాపేక్షకలదియని ఆచార్యులుగారి సమర్థనము. ఆంధ్ర భాషా పరిజ్ఞానము కోరువారికి సంస్కృత ప్రాకృత భాషా పరిజ్ఞానము అత్యంతా వశ్యకమని ఆచార్యులుగారి ఆశయము.

శబ్దరత్నాకరమున తద్భవమన్నది కాక, వైకృతమను సంజ్ఞ తద్భవ మను దానికంటె మఱికొంత విశాలమగు నర్థమున ప్రయుక్తము. సంస్కృత ప్రాకృత భవము తద్భవము. ప్రాకృత సమమును సంస్కృత ప్రాకృత భవము లునునైన పదములు వైకృతములను నర్థమున వ్యవహృతములు (సంజ్ఞా వివరణ పట్టిక, పు. 21.)

"శబ్దరత్నాకరమునఁగల 35,055[10] పదములలోను 14,814 పదములు సంస్కృత సమములు.... 3,891 పదములకు వై. అనఁగా వైకృతములను సంజ్ఞ నాతఁడుంచినాఁడు. ప్రాకృత సమములు, సంస్కృత భవములు, ప్రాకృత భవములునను మూఁడు వర్గములును నీ వర్గములోనికి చేరినవి.... 302 ఉభయ ములు, అనఁగా నొక యర్థమున వైకృతములు వేఱొక యర్థమున దేశ్యములు నైన పదములు" అని బిలుకూరి వారి పరిగణనము. మొత్తము 4,193 పదములు

10. శబ్దరత్నాకరము నందుపయుక్తములయిన పదములసంఖ్య 33,572 అనియు, అందు సంస్కృత పదములు 14,957 అనియు, తెలుఁగు పద ములు 18,815 అనియు ఆంధ్ర వాచస్పత్యకారుల అంచనా (చూ. ఆం. వాచ. సంపుటము, 4, కాకినాడ, 1940.)

"In Telugu, according to *Sabdaratnakaramu* there are 12,337 *deeya* words, 14,814 *tatsama* words and 2,000 *tadbhava* words (History of Kannada Language, p. 115).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైకృత సంజ్ఞా చిహ్నితములు. ఈ సంఖ్యలో రూపాంతరములును, జన్యపదములును అంతర్భూతము.

ప్రతి పత్రమునందలి యారోపములను విడివిడిగా లెక్కించి కూడగా నా పరిశీలనమున వైకృత సంజ్ఞలిడబడినవి 3,952 గా తేలినవి. ఉభయములు 302 వీనికి చేర్పగా వెరసి 4,258 ఆరోపములు. ఈ సంఖ్యలో జన్యపదములు రూపాంతరములు తీసివేయగా ప్రధానారోపము లించుమించు రెండు వేలు తేలగలవని అంచనా.

పరిపూర్ణమయిన ప్రామాణికనిఘంటు వింత వరకును నిర్మితము కాకుండుట తెలుగు వారి దురదృష్టము. ప్రామాణిక కృతిగా పండిత ప్రపంచమున సంభావితమగుచున్న శబ్ద రత్నాకరము పరిధి చాల పరిమితము. ఏతన్నిఘంటు రచనా కాలమునకు ముద్రణమునందలి ఉత్తమ గ్రంథములు పాతికకు బొటాబొటి. అవియును సుష్ఠు ముద్రణములు కావు. ముక్కాలు మువ్వీసము బజారు ముద్రణములు. ఆనాటికి లభించిన గుజిలీ ప్రతులను, కాగితపు ప్రతులను, తాళదళ సంపుటములను ఆధారముగాగొని ఆచార్యులుగారీ నిఘంటువును సంతరించిరి. ఇందనేక పదములు మృగ్యము. ఉన్న వాని కర్థములు సరిగా లేవు. కొన్ని సుపరీక్షితములు కావు. కొన్ని అవిచారమూలకములు. కొన్ని యర్థము లూహాసిద్ధములు. కొన్ని సందర్భముననుసరించి గుటికి బారెండు దూరముగా నూహించి నిర్ణీతములయినవి. ఇక, తత్సమ దేశ్య వైకృత విభాగమున నిర్దిష్టమయిన విధాన మవలంబింపబడలేదు. ఆచార్యులవారు ప్రదర్శించిన దేశ్యములలో కొన్ని వైకృతములు. వైకృతములని నిర్దేశింపబడిన వానిలో కొన్ని దేశ్యములు, ఒక కొన్ని అన్యదేశ్యములు. సంజ్ఞానిర్దేశమునను నిర్దుష్టమయిన నియతి పాటింపబడలేదు.

వైకృతములుగా ప్రదర్శితములయిన దేశ్యములు రమారమి నాలుగు వందలు. మాదిరికి కొన్ని - అక్కజము, అగడిత, అడబాల, అంత, అందలు, అపుడు, అబ్బు, అరపడి, అలివాణము, ఇంచు, ఉసులు, ఎంద్రి, ఎదుగు, ఎనుము, ఏతము, ఏనిక, ఒగరు, ఒంటి (ఒంటిరితనము), ఓర్తు, కయివారము, కలువ, కల్లు, కావడి, కీడు, కురులు, కూర, కూళ, కేలు, కై, కొడుకు, కొండ, కొఱను, కోల, కౌఁగిలింత, గండి, గుట్ట, గుడిసె, గొటియ, గోరు, చిచ్చు, చిలు, చిలుక, చూపు, చెడ్డ, చెదలు, చెంబు, చెలి, చెవుడు, చేయి, తప్పు, తీఁగ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుఱుము, తెల్ల, దారి, నక్క, నెరుడు, నీరు, పగ, పంగ, పచ్చ, పన్నీరు, పసుపు, పిటికి, పురుగు, పెక్కు, పెత్తనము, పెఱ, ప్రొద్దు, ప్రోలు, బయలు, మల, మిన్న, మీను, ముక్కు, ముట్టడి, మోరు, మ్రగ్గు, రేయి, వరి, వల, వాయి, వెదురు, వెన్న, వెల్ల, వేసవి, హెగ్గడి- మొదలయినవి.

దేశ్యములుగా ప్రదర్శితమయిన వైకృతములు అంచాజుగా మూఁడు వందలు. మచ్చునకు కొన్ని-అక్కట, అక్కసము, అక్కు, అజ్జ, అండెము, అరఁగు, ఆద, ఆయితము, ఆరె, ఆవ, ఉక్కెస, ఉగాది, ఉంకువ, ఉంగరము, ఉన్ని, ఉప్పవడము, కొటారము, గంటము, గన్నేరు, గాండ్ల, గాసుగ, గాయము, గొరగ, గొల్ల, చిప్ప, చిప్పె, చెక్కుము, చెత్త, జక్కి, జట్టి, జవ, జవళి, జాది, జుమ్మఁడు, జెట్టి, జోహారు, డిల్లము, డీలు, తద్దె, తిరు, దచ్చి, దాయ, దోవతి, నత్తు, పంతులు, పన్నె, పరస, పవ్వళింత, పావడ, పేరంటము, బజ్జి, బలిజె, బియ్యము, బేసి, బొమ, బోయ, మాదిరి, రెడ్డి, వేయి, సాఁతు, సొసుపులు, సివము, సోనంగి- మొదలయినవి.

వైకృతములుగా ఉట్టంకితమయిన అన్యదేశ్యము లించుమించు నూట యేబది. మాసలాకు కొన్ని. అంగరేకు, అభిని, ఆసరా, ఉలుపా, కచ్చేరి, కత్తలాని, కాగితము, కుళ్లాయ, గంజాయి, చిరునామా, చెకడా, జరి, జాగా, జామ, జాలరు, జూటు, తండా, తంబుర, తాపీ, తాయెతు, తివాసి, తుపాసి, దివాణము, నిగా, ముచ్చె, లంగరు, సురతాణి, సమ్మె, సెల్లా మొదలయినవి.

శ. ర. తొలి ముద్రణము ఆచార్యులుగారి జీవితకాలమున 1885 లో జరిగి నట్లు ఇతఃపూర్వమే నిర్ణీతము. ఆయన మరణము 1892 సంవత్సరమునందు. శ.ర. మలి ముద్రణము 1912 సంవత్సరమునందు. తొలి ముద్రణమున లేని ఆంగ్లాదన్య భాషా పదములు మలి ముద్రణమున ప్రవేశించినవి. ఇటులే ముద్రణ మునజేరిన యాంగ్లపదములు 128.ఆ తరువాతి 1922, 1929, 1937, 1958 ముద్రణములు యందును యథాపూర్వముగా నీయాంగ్ల పదములు ముద్రితములు. నమూనాకు కొన్ని ఆంగ్ల పదములు - అడ్వాన్సు, ఆర్డరు, ఇన్స్పెక్టరు, ఎకరము, కమిషన్, కాఫి, కోర్టు, గవర్నరు, గ్లాసు, చార్జి, చెక్కు, జడ్జి, టికెట్టు, టీచరు, డజన్, డాక్టరు, ట్రేజరి, నంబరు, నోటు, పబ్లీకు, పింఛను, పేనా, పోలీసు, ఫారం, ఫీజు, బారిష్టరు, బీరు, బుక్కు, బోర్డు, మార్కు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీటింగు, మెంబరు, మేష్టరు, మైనరు, మౌంటు, రిమిషన్, రీజన్, రూలు, రైలు, రోడ్డు, లాయరు, లీస్టు, లేటు, లైసు, వారంటు, షర్టు, సమను, సార్జంటు, సివిలు, సీకు, సెంటెన్సు, సైడ్డు, స్టాంపు, స్టీమరు, స్టేషన్, స్లేటు, హెడ్డు-మొదలయినవి.

'దేశ్యము ఆంధ్రదేశ్యము, అన్యదేశ్యమని ద్వివిధము. ఆంధ్రదేశ్యము - తల్లి, తండ్రి లోనగునది. అన్యదేశ్యము ఉ.తావి, మోవి లోనగునది' (పు. 11 భాషా ప్రశంస, శ.ర., 1885) ఇదీ శ.ర. కారుని చూపు. 'అన్యదేశ్యము దేశ్యముతోఁ జేర్పబడినది గాన దానికిఁ బ్రత్యేకముగా సంజ్ఞయిడఁబడదు' (4 వ నియమము, నియమ విధానక్రమము, పు. 28 శ.ర.) కాని, శ.ర.లో ఈ నియమము సక్రమముగా పాటింపబడలేదనుట క్రింది ఉదాహరణముల మూలమున స్పష్టము. శ.ర. తొలి ముద్రణమునందే అటనట 'ఇది అన్యదేశ్యము' అని కొన్ని పదములయొద్ద సూచితము. శ.ర. మలిముద్రణములో హిం. (= హిందూస్తానీ), అన్యదే. (= అన్యదేశ్యము) అను సంకేతములు ధారాళముగా ఉపయుక్తము. "నవీన ముద్రణమునఁ గన్పట్టుచున్న యట్టి యన్యదేశ్యము లెవ్వియుఁ బ్రాచీన ముద్రణమున లేవు. ఇవి యెల్ల నేఁటివారి ప్రక్షిప్తములె. ఇవి శబ్దరత్నాకర కర్తృ సమ్మతమని భ్రమింపరాదు"[11] అను వజ్ఝలవారి నిర్ణయము అవిచార మూలకము. అన్యదేశ్యములని సంకేతింపబడిన తావులు శ.ర. తొలి ముద్రణము ప్రతినుండి మచ్చునకు కొన్ని—

1. అచ్చాళు[12]: దే. విణ. (అచ్చము + ఆళు) జంజాటము లేనివాడు.... (ఆళు అన్యదేశ్యము). శ. ర. తొలి ముద్రణము, 1885, అనుబంధము, పుట 1125.

2. జెండా. దే. వి. టెక్కెము, ధ్వజము.... (అది అన్యదేశ్యము), అను. పు. 1142.

3. దస్తూరి: దే.వి. వ్రాఁత....(ఈ యన్యదేశ్య మీ గ్రంథమునందు మాత్రము కనఁబడెడి). పు. 530.

11. వజ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రి, ఆం. వ్యా. సం. సర్వ పు. 48, అథస్సూచిక.

12. తమిళము. ఆళ్ = వీరుడు, సమర్థుడు, శక్తుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. నగాసు: దే. వి. చిత్రము (ఇది అన్యదేశ్యము), అను. పు. 1146.
5. నంబెరుమాళ్లు[13]: దే. వి. బ. (నమ్ + పెరుమాళ్లు) శ్రీరంగనాయకులు (ఇది అన్యదేశ్యము). అను. 1146. మలిముద్రణములలో 'ఇది అన్య దేశ్యము' అను సూచన తొలగింపబడి, అర. (= అరవము) దే.వి.బ. గా మార్పబడినది (చూ. శ. ర., 1912 ప్రతి, పు. 575).
6. సలాము: దే.వి. నమస్కారము.... (ఇది యన్యదేశ్యము). పు. 1079.
7. సిపాయి: దే. వి. కాలిబంటు. (ఇది అన్యదేశ్యము) పు. 1089.
8. హుషారు: దే. వి. జాగ్రత్త.... (ఇది యన్యదేశ్యము) పు. 1122.
9. హొన్ను[14]: దే. వి. పొన్ను, బంగారు.... (ఇది యన్యదేశ్యము), పు. 1123.
10. హోళి: (దే. వి. కామునిపండుగ కడపటినాఁడు తగులఁబెట్టుటకై పోగు చేసెడి గడ్డికంప, (ఇది యన్యదేశ్యము), పు. 1124.

మీది పరిశీలనము ననుసరించి నవీనోత్తరాహభాషాపదములతోపాటు, తమిళ కర్ణాటాది ద్రావిడ భాషలనుండి ఎరవుతెచ్చిన ఆళు, నంబెరుమాళ్లు, హొన్ను మొదలగు పదములును శ.ర. కారుని దృష్టిలో అన్యదేశములని నిర్ధారించుట యుక్తియుక్తము. కాని, శ.ర. 'భాషాప్రశంస'లో అన్యదేశ్యమునకు లక్ష్యముగా

---

13. తమిళము. నంబెరుమాళ్ (నమ్ <నామ్ + పెరుమాళ్) = శ్రీరంగము నందలి క్షేత్రమూర్తియగు విష్ణువు, పెరుమాళ్ = స్వామి, ప్రభువు, విష్ణువు.
14. కన్నడము. పొన్, పొన్ను, పొమ్, హొన్, హొన్ను, హొమ్ = బంగారు. పకారము, హకారముగా వికారమునందుట కర్ణాటభాషా విశిష్టస్వభావము. ఇది క్రీ. శ. పదియవ శతాబ్దినాటినుండి కర్ణాటభాషలో ప్రవర్తితమయిన ధ్వని పరిణామము. తెలుగునందలి హత్తు, హదను, హాయి, హుళక్కి, హెగ్గడి, హెచ్చు, హేరాళము, హోరాటము మొదలగు పదాది హకార ఘటితములు కన్నడమునుండి ఎరవుతెచ్చిన పదములు. వివరములకు చూ. 'ఆంధ్రభాష-హకారాదిపదములు' (ఆంధ్రప్రదేశ్ పత్రిక, ఏప్రిల్, మే నెల సంచికలు, 1964.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుదాహృతమయిన తావి, మోవి పదములే దృష్టితో చూచినను అన్యదేశ్యములగుట అసంభవము. శ.ర. కారుని ఈ పరిగణనమునకు పూర్వవ్యాకర్తల నిరూపణము ఆధారము. అప్పకవి 'మోవి'ని అన్యదేశ్యజాంధ్రముగా నిరూపించుట శ.ర. కారుని వ్రాతకు ఊత. కేతన **కెమ్మోవి** కమ్మ**తావు**ల తోపాటు కెం**జాయ**, మంతనము - అను తద్భవములను దేశ్యంపు తెనుగులలోను, ఉవిద, జోటి, సరి- అను తద్భవములను దేశి తెనుంగులలోను పఠించుట విచార్యము. (చూ. ఆం. భా. భూ. 25,26). తావి, మోవి పదములు ఆంధ్రదేశ్యములని సవరించిన బాలవ్యాకరణోద్ద్యోత మార్గము శాస్త్రీయము.

బహుజనపల్లి సీతారామాచార్యులు - త్రిలింగలక్షణశేషము

ప్రౌఢ వ్యాకరణమనునది దీని ప్రచురమగు వ్యవహారనామము. ఆంధ్ర శబ్దరత్నాకరము పరిసమాప్తియయిన పిమ్మటనే ఇది సంతరింపబడినట్లు త్రిలింగ లక్షణ శేషమునందలి ఉపోద్ఘాతమునుబట్టి నిర్ణీతము. ఇందు శబ్దజాల విభజనమునకు సంబంధించిన చర్చ చాలస్వల్పము. సంజ్ఞాపరిచ్ఛేదమునందలి నాలుగైదు సూత్రములు మాత్రము (సూ. 6,9,10,11,13) ఏతద్విషయ పరామర్శకములు. ఇవియును బాలవ్యాకరణము సంజ్ఞా పరిచ్ఛేదమునందలి 10,18,19,21 సూత్ర విషయములకు పరిపూరకములుగా నుండవలయునని ఉద్దేశించి వ్రాయబడినవి. ఈ బహుతావుల సూరిగారిని పేర్కొనక పోయినను శబ్దరత్నాకరమున ఆచార్యులుగారి యెత్తుగడ స్పష్టపడినది. 'పెఱ. వై.స. అన్యము........ (ఇట్లు పెఱ, చెఱ ఇత్యాద్యనేక శబ్దముల యందు శకటరేఫము కనబడుచుండగా చిన్నయ సూరిగారు "శకటరేఫము తత్సమ తద్భవములందు లేదు" అని చెప్పుటకు అభిప్రాయమేమో తెలిసినదికాదు). (శ.ర.1885, పు. 712, 713).

'శకటరేఫము తత్సమ తద్భవములందు లేదు' అని సూరి తన బాల వ్యాకరణమున 'యరలవలు లఘువులని యలఘువులని ద్వివిధంబు' (సంజ్ఞా. 18) అను సూత్ర వివరణ సందర్భమున ప్రాసంగికముగా వివరించినాడు. దీనిపై శ.ర. కర్త సవరణ పూర్వోక్తము.

'తద్భవములందును నలఘురేఫము గలదు' అని ఆచార్యులు గారుదాహరించిన శబ్దములన్నియు తద్భవములు కావు. కఱ, కఱ్ఱ (జీలకఱ్ఱలోనిది) కాఱియ, గఱి, గొఱ్ఱె, పఱికి, పెఱ-లు దేశ్యములు. తెలుగునకు సజాతీయములగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమిళ కర్ణాటాది భాషలలో జ్ఞాతి పదసముదాయము సాయమున వీని దేశ్యత్వమును నిరూపింపనగు. గొఱపము, గోఱజము, మొఱకు, ఱాఁగ - ఈ పదములు శకటరేఫ ఘటితములనుటకు నిర్ధారక ప్రయోగములు మృగ్యము. ఒక్క నన్నయ రచన వినా ఆంధ్ర సాహిత్యమున రేఫ సాంకర్యములేని కృతిలేదు.

రాజు శబ్దము సూరి దృష్టిలో తత్సమము. ఆచార్యులుగారి వివేచనతో ఒకచోట తత్సమము, ఒకచోట వైకృతము. శబ్దరత్నాకరము మేరకు తత్సమము, త్రిలింగలక్షణ శేషము ప్రకారము వైకృతము. శబ్దరత్నాకర, త్రిలింగ లక్షణశేషములు రెండును ఆచార్యులు గారికి రెండు కన్నులు. ఒక కంట జూచిన తత్సమము, వేఱొక కంటజూచిన వైకృతమునగుట విస్మయజనకము. ఇట్టి చూపు దోష దూషితము.

కారము, కటు శబ్దమనుటకంటె క్షార శబ్దభవమనుట సమీచీనము. ధ్వని పరిణామ స్వభావమునకు సమీపము. అర్థవిపరిణామము కలదందురా, అది లాక్షణికులంగీకరించిన యంశము.

కోట పేఁటలలో కోట దేశ్యము, 'కోట్టారఘట హట్టాశ్చ' అను అమర త్రిలింగ శేషోక్తి ప్రామాణికముకాదు, ప్రసిద్ధ నిఘంటు కారులకిది సమ్మతము కాదు. ఇది శుద్ధద్రావిడ పిండము. పేఁట వైకృతమనుట యొప్పు.

ఏకకర్తృకములయినను శబ్దరత్నాకర త్రిలింగలక్షణశేషములకు తద్భవ దేశ్యపద నిరూపణమున మతభేదములు గానవచ్చుట వింత. భిన్న కర్తృకము లగుచో రుచి భేదమువలన, మతభేద మనివార్యమగుట సర్వసాధారణము. శబ్దరత్నాకర త్రిలింగ లక్షణవిశేషములు రెండును ఇంచుమించు ఏకకాలమున ముద్రితమయిన కృతులు. ఈ రెండు కృతుల ప్రథమ ముద్రణ ప్రతులలోని మతభేదములు మాదిరికి ఈ దిగువ ప్రపంచితము.

1. రాజు. సం. వి. స్. పుం. ఱేఁడు, పుడమి ఱేఁడు, రాచవాఁడు, యక్షుఁడు, ఇంద్రుఁడు, చంద్రుఁడు (దీని గొందఱు వైకృతపదముగా వాడియున్నారు. అది చింత్యము) శ. ర., పు. 918.

'రాజు వైకృతంబని కొందఱందురు' (అపుడు తత్సమంబునందలి చజలు దంత్యములు కావని యూహించునది). రాజు చూడంగ చెప్పంగరాని కడిమి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీదియలఁ గ్రుచ్చి నొంచిరిలేటి మగల' (యయా. 2-17) (సూ. 6. సంజ్ఞా. ప్రౌఢ. 1885 పు. 2.)

ఈ రెండు కృతులలోను ఇంత హడావిడి చేసి ఇన్నిరూపులెత్తిన 'రాజు' ఆచార్యులుగారి మఱియొక కృతియగు వైకృత దీపికలో కానరాకపోవుట ఆశ్చర్యము. వైకృత దీపికలో ప్రసక్తము కానందునను, శ.ర.లో తత్సమముగా నిరూపితమయినందునను, విశేషించి వైకృతముగా కొందఱు వాడుట చింత్యమని సూచించినందునను, రాజు వైకృతంబని కొందఱందురని పేర్కొనినందునను ఆచార్యులుగారి మతమునను 'రాజు' తత్సమమనుట సత్యదూరము కాదని సారాంశము.

2. సామి. వై. వి. రాజు, పెనిమిటి, కుమారస్వామి (శ. ర., పు. 1085).

'దేశ్యంబులం గొన్నియెడల స్త్రీ వాచక స్త్రీ సమంబులగు సంబోధ్య వాచకశబ్దంబుల మీఁద నేక వచనంబునఁ గాన శబ్దంబొండును, అల యను నవ్యయంబొండును గానంబడియెడి. అల దీర్ఘాంతంబునగు (సూ. 15, శబ్ద. ప్రౌఢ. పు. 13). ఈ సూత్రము క్రింది యుదాహృతులలో 'సామి' శబ్దమును కలదు. మఱి 'సామి' శబ్దము దేశ్యమగునా? ఆచార్యులవారి ఈ సూత్రమును వ్యాఖ్యానించుచు "సూత్రంబున దేశ్య మనక సమేతరంబని చెప్పి యుండిన మేలు. ఏల యనఁగా 'సామి' వైకృతమగునేగాని దేశ్యము గాదు" అని కుమారదేవ పండితీయము సవరించుట ఔచితీ భూషితము (చూ. కు.దే.పం., పు. 40) ఇంకను ఈ సూత్రోదాహృతులలోని అక్క, అమ్మలు శ.ర. మతమున వైకృతములు (చూ. అక్క. వై. వి., శ. ర., పు. 12, అమ్మ. వై. వి., శ. ర., పు. 45.)

3. సరి. వై. విణ. ఏ. సమము. 'అది దీనికి సరిగాపు' (సభా. 1-59) (శ.ర., పు. 1077) అనగా శ.ర. మతము 'సరి' వైకృతమనియే. వైకృత దీపిక (చూ. పు. 110).

'దేశ్యముసం దక్కడాదులు నిత్యైకవచనాంతములు' (సూ. 28. శబ్ద. ప్రౌఢ) అను సూత్రముతో దేశ్యశబ్దముల ఏక వచనాంతతను నిరూపించుటకు ఎత్తుగడ సేసి 'సమానార్థకములయిన యీ'డెన, సరి, సాటి, లోనగు దేశ్యవిశేషణ శబ్దములును' (సూ. 32, శబ్ద. ప్రౌఢ. పు. 18) నిత్యైకవచనాంతములని రూప నిష్పాదనము సేసినపట్ల సరి శబ్దమును దేశ్యమని వ్యవహరించుట శ.ర.మతమునకు విరుద్ధము. శ. ర. మతమున దేశ్యమగు 'సాటి' వాస్తవముగా తద్భవము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. నలుపు. వై.వి. నీలవర్ణము గలది, (శ.ర.పు. 574).

"గుణరసవాచకములైన దేశ్య విశేషణ శబ్దములును" (సూ. 33. శబ్ద. ప్రౌఢ. పు. 19) ఉ. ఈ కాళ్లు తెలుపు, ఆ కాళ్లు నలుపు.

ఇట్లీ ఉదాహృతి యందలి 'నలుపు' దేశ్యముగా వివక్షితమగుట శ. ర. వాదమునకు పూర్వపక్షము. వైకృత దీపికలో 'నల్ల' ఉదాహృతము. వ్యుత్పత్తి పరముగా నలుపు, నల్ల శబ్దములు శుద్ధ దేశ్యములు.

5. అమ్మ (శ. ర., పు. 45), అయ్య (శ. ర., పు. 46), నాయఁడు (శ. ర., పు. 581), రాజు (శ. ర., పు. 919), సెట్టి (శ. ర., పు. 1099) - ఇవి శ. ర. మతమున వైకృతములు. ఇవి వైకృతములనియే వైకృతదీపిక ఆమోదముద్ర. (చూ. వై. దీ., పుటలు. 14, 68, 97, 114). కాని త్రిలింగలక్షణశేషము తీరు వేఱు.

'తఱచుగా స్త్రీసమంబులగు దేశ్యశబ్దంబులకుఁ గడపలఁ గొన్నింటి కేక వచనంబునఁ బూజ్యతయందు గారు శబ్దంబగు'. అయ్యగారు, అమ్మగారు, తల్లి గారు, తండ్రిగారు, రాజుగారు, సెట్టిగారు, నాయఁడుగారు, దేవిగారు. మొ. 'మామగారనుటయ కాని మా దశరథావనిభర్తకు మీకు భేదమే' ఉ. రా. 5 - 252. మొ. (నాయఁడు గారు, దేవిగారు వీనికిఁదఱచు శబ్దంబు శరణంబు) (సూ. 39, శబ్ద. ప్రౌఢ. పు. 20).

వెనుక పెద్ద రగడ సేసిన 'రాజుగారు' మరల నిట ప్రత్యక్షమగుట మనకు బెడద. తత్సమము 'దేవిగారి'కి బోలె 'రాజుగారి'కిని తఱచు శబ్దము శరణము కాకపోదు. 'దేవిగారితో' పాటు 'నాయఁడుగారు'ను ఒక అరలోచేరుట అన్యాయ్యము. 'నాయఁడు'గారు వైకృతమని శ. ర. కారులు. ఉదాహృతపద్యమందలి 'మామ' గారు కూడ వైకృతము (చూ. శ. ర. 850). ఇట దేశ్యశబ్దమునకు పిళ్లగారి సూచనమేరకు వైకృతములకు అనియో, భాష్యకారాచార్యుల భాష్యము మేరకు ఆచ్ఛికములకనియో అన్వయించుట సొగసు. (చూ. తత్త్వబోధినీ వ్యాఖ్య. పు. 91). ఇప్పట్లి తగవు సేయని వారిద్దరే మిగిలినవారు. వారే తల్లి, తండ్రి.

6. ఒక్కఁడు, ఒకరుఁడు (శ. ర. పు. 163)-ఇవి శ. ర. లో వైకృత ములు. అవునని వై. దీ. ఆమోదము (చూ. పు. 22).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'దేశ్యంబునం గొన్నియెడల మహన్మహత్యర్థక బహువచనాంత నామంబులపై మరల బహువచన ప్రత్యయంబులు చూపట్టెడు....' (సూ. 48. శబ్ద. ప్రౌఢ. పుటలు. 22, 23) ఈ సూత్రము క్రింది యుదాహృతులలో 'ఒకరులు' చేరియుండుటవలన నిది దేశ్యమని భావన. వ్యుత్పత్తిపరముగా నాలోచించినచో 'ఒకరులు' దేశ్యము.

7. ఈ క్రింది యుదాహరణము దేశ్య వైకృత వివాద సంబంధి కాకపోయినను చర్చలోని రెండు కృతుల విరుద్ధమతముల కాకృతి నొసఁగుటచే నుద్ధృతము.

'పెటుక. దే.స.క్రి. ....మోయు "ఎ. గీ. బలిమిఁగొనిన ధనము పదివేలయొంటెలు - పెటికరాఁగ వైరిభీకరుండు - వచ్చె నకులుండు"(సభా. 1-267) (శ. ర. 1885 ప్రతి. పు. 713) తరువాతి యన్ని ముద్రణముల పాఠమును ఇదే. 'వాస్తవార్థ పరిజ్ఞాన సిద్ధికిని, విశేషపద ప్రాప్తికిని మూలకారణంబగు నాంధ్ర భారతాది గ్రంథపరిశోధనంబునందత్యంత సముత్సుకుం'డగు సీతారామాచార్యులుగారు చూచిన భారత ప్రతిలోని పాఠమిది.

ఇక త్రిలింగలక్షణ శేషోద్ధృత పాఠము చూడుడు.

'కొన్నియెడల నజడంబు తృతీయా సప్తములకును బహుత్వంబున ద్వితీయ చూపట్టెడి' (సూ. 18. కారక. ప్రౌఢ. పు. 49) ఉదా. సప్తమికి. - "బలిమిఁగొనిన ధనము పదివేల యొంటెలఁబెటికరాఁగ వైరిభీకరుండు - వచ్చె నకులుండు...." (సభా. 1-267). 'జడంబు తృతీయాసప్తములకు ద్వితీయ బహుళంబుగానగు' (సూ. 22. కారక. బాలవ్యా.) అను బాలవ్యాకరణమునకు పూర్వోక్త ప్రౌఢ సూత్రము సవరణ. 'పదివేల యొంటెలు పెటికరాఁగ' = పదివేల యొంటెలు మోసికొనిరాఁగా....' అని శ. ర. అన్వయరీతి. 'పదివేల యొంటెలఁబెటికరాఁగ ....' = పదివేల యొంటెలయందు అని ప్రౌఢమార్గము.

చూచినదేమో ఒకప్రతి. కాని, పాఠములు రెండు. అనేక ప్రతులను చూచి యుండరాదా యని ఆక్షేపము. చూచియుందురనుట మాకును సమ్మతము. కాని, ఎన్ని ప్రతులను పరిశీలించినను, ఎన్ని పాఠాంతరములను దర్శించినను సాధుపాఠ మొక్కటే కాని రెండో మూడో కావనుటతో విప్రతిపత్తి అనావశ్యకము. రెండును ప్రామాణికములయిన లాక్షణిక గ్రంథములు. ఒకదానిలో నొక పాఠమును,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేఱొకదానిలో వేఱొకపాఠమును పఠించుట లాక్షణికుల లక్షణము కాదు. ఇచట ఈ రెండు పాఠములును అసాధువులు. 'పదివేల యొంటెల పెఱికరాఁగ' అని కవి హృదయము. పెఱిక యనగా ఎద్దులోనగు వానిమీద వేసి మోయించెడు గోనె మూట....ముద్రితా ముద్రిత భారత ప్రతులయందు పాఠాంతరములు పెక్కులీ సందర్భమున గానవచ్చుచున్నవి. వాని పరిశీలన మిట అప్రస్తుతము. శబ్దరత్నాకర త్రిలింగలక్షణశేషములకు పలుతావుల మతభేదములు కలవని పిండితార్థము.

బహుజనపల్లి సీతారామాచార్యులు-వైకృత దీపిక[15]

"అంతట నానిఘంటువు (శబ్దరత్నాకరము) వ్రాయనుద్యమించి వ్రాయుచుఁ దన్మూలంబున విద్యార్థి జన సహాయంబుగ వైకృత దీపిక....విరచించి ముద్రింపించి....అట్లు మిగులఁబూనికతోఁ బ్రారంభించి వ్రాయుచుండిన యా గొప్ప నిఘంటువును వ్రాసి పరిసమాప్తిఁబొందించితిని...." (ఉపోద్ఘాతము, త్రిలింగ లక్షణ శేషము, ప్రథమ ముద్రణము, 1885) అను ఆచార్యులు గారి వ్రాఁత వలన వైకృత దీపికా ప్రకటనము శబ్దరత్నాకర ప్రచురణ కాలమునకు పూర్వ మనుట తేటతెల్లము. పరిష్కృతముద్రణమునందలి ఆరోపసంఖ్య ఆచార్యులుగారి అంచనా ప్రకారము రెండువేల మున్నూట యిరువదేను.[16] పూర్వ వ్యాకర్తలు తమరచనల యందు తత్సమ తద్భవ దేశ్య గ్రామ్యములను భేదములచే ఆంధ్ర భాషకు చాతుర్విధ్యము గల్పించిరనియు, అందు ప్రాకృత సమంబులును దద్భ

15. పరిశీలించిన ప్రతి వివరములు: వైకృత దీపిక By B. Seetharamacharyulu, Late Head Telugu Pandit, Government Normal School, Madras, Third Edition, Revised and improved. Published by Y. Sunjeeviah, Printed at the Meenatchivilasum Press, No. 360, Mint Street, Madras, 1900.

16. ఇందలి పదములు ఇంచుమించు రెండువేలని ఆనాటి ఒక పత్రికా సమీక్ష. Opinion of the Editor of the Madras journal of Education, No. 104;
ఇందలి పదములు దాదాపు రెండువేల నాలుగు వందలని గ్రంథకర్తగారి ఆంగ్లపీఠిక. చూ.పు. 4.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంబులను సంస్కృత సమంబులకంటె విలక్షణములై యున్నను దేశ్యములతో గలసి తత్సదృశాకారములుగా వ్యవహరింపబడుటంజేసి వానికి బ్రత్యేక పుస్తక మొక్కటి లేక దేశ్యమున కంటె భేద మెఱుంగుట దుష్కరముగా నున్నదనియు, నన్నయ భట్టీయ వ్యాకరణవ్యాఖ్యాతలును మఱికొందరు లాక్షణికులు నట్టి భాషా స్వరూప నిరూపణ ఘట్టముల యందు గొన్నికొన్ని యట్టి శబ్దములను మాత్ర మిట్టివియని తెలిపిరనియు, అవి విద్యార్థులకు వొత్తిగా జాలినవి కావనియు, కాబట్టి కేతన సూరనాదులు సూచించిన రీతిలో వైకృతములను వాని యాద్యప్రకృతు లను జేర్చి దీనిని రచించితిమనియు ఆచార్యులు గారి పీఠిక. 'ఇందలి పదముల కన్నిటికి సంస్కృత ప్రకృతులు మాత్రము వ్రాయఁబడినవి కాని ప్రాకృత ప్రకృతులు వ్రాయఁబడినవి కావ'ని పీఠికయందు సూచితము (చూ.పు.7). సంస్కృతాది శబ్దములు వికారమును బొంది తెనుగున గలయుచో గలుగు వర్ణ లోపాగ మాదేశ వ్యత్యయ భిన్నత్వాదులు సంక్షేపరూపమున నిందు వివృతము.

వీనిలో పెక్కింటికి రూపాంతర ప్రదర్శనకూడ కలదు. రూపాంతరము లను తొలగించినచో ప్రధానారోప సంఖ్య రెండువేలు దాటదు. కాంచనము, కుంకుమ, కోమలి, చండి, చీర, చేల, జగము, నాటకము, వేకము మొదలయినవి తత్సమములు. అరివాణము, అరుసు, తాయి, హెగ్గడి మున్నగునవి కర్ణాటభాషా పదములు. అంగరేకు, అంగీ, అభిని, అస్తరు, ఉలుపా, కచ్చేరి, కత్తలాని, కప్పలి, కలము, కాగితము, కిల్లాకు, కుళ్లాయ, గోడా, చిరునామ, డమాయి, తుపాసి, తురక, తురికి, దనియాలు, దివాణము, నిగా, పద్దు, పాయపోసు, పేణీ, బజాటీ, బజీతు, బడవా, బాజాబు, బాబు, మక్కా, ముచ్చె, లంగరు, సెల్లా మొదలగునవి అన్యదేశ్యములు కాని వైకృతములు కానేరవు.

అక్కజము, అగడిత, అంత, అంతట, అంతియ, అప్ప, అబ్బ, అబ్బి, అంపి, అంబు, అమ్ము, అరత, ఇంచు, ఈయ, ఉసుబు, ఊరుచు, ఎత్తు, ఎజ్జి, ఏతము, ఏదు, ఏనుఁగు, ఏలకి, ఒకఁడు, ఒడ్డు, ఒండు, కక్కెర, కద, కదుపు, కయివారము, కలువ, కల్లు, కవుఁగిలి, కాడు, కారు, కావడి, కించు, కిత్తి, కీడు, కుచిర, కురులు, కూర, కొంగ, కొలను, కోడి, కోరు, క్రక్కెర, క్రంత, కియ్యు, క్రుయ్యు, గండి, గవుసెన, గాడిద, గుడిసె, గొజ్జె, చంక, చిచ్చు, చిలుత, చిలుక, చూచు, చెట్టు, చెదలు, చెఱ, చెవి, చేయు, తప్పు, తుఱుము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెల్ల, దారి, దువ్వి, నక్క, నల్ల, నేయి, పచ్చ, పడవ, పది, పంపు, పలుగు, పిట్ట, పిటికి, పెక్కు, పెద్ద, పెలు, పెల్లు, పేడి, ప్రొద్దు, ప్రోక, ప్రోలు, బయలు, మీను, ముట్టడి, మెదుచు, మ్రగ్గు, వంచు, వాయి, వెయ్యి, వెలుతురు, వెల్ల, వ్రచ్చు, సొగయు మొదలగునవి దేశ్యములు.

తా. వెంకయ్య-ఆంధ్ర వ్యాకరణము

సూత్ర రచన యందును, ఉదాహృతుల యందును సూరి రచన కివి ప్రతిబింబము. 'తద్భవము, తత్సమము, దేశ్యము, గ్రామ్యము అని ఆంధ్ర భాష నాలుగు విధము గలది' యని వెంకయ్య వ్యాకరణము (సూ. 25). సంస్కృతప్రాకృతముల వలనఁ బుట్టినది తద్భవము. సంస్కృత ప్రాకృత భాషాసమము తత్సమము. లోక వ్యవహార సిద్ధము దేశ్యము. లోక వ్యవహార సిద్ధమై శాస్త్ర విరుద్ధమైనది గ్రామ్యము. తద్భవమనఁగా వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయములను శాస్త్ర ప్రకారము పొంది వ్యవహరింపఁ బడినది. అది సంస్కృతభవము ప్రాకృతభవము అని ద్వివిధము. ఉదా. చందురుడు, సంద్రము ఇవి మొ. సంస్కృత భవములు. ఉదా. పవడము, కంచు ఇవి మొ. ప్రాకృత భవములు. తత్సమమనఁగా ఆంధ్ర విభక్తి వల్లనైన వికారము గలది (సూ. 27).

అది సంస్కృత సమము ప్రాకృత సమము అని ద్వివిధము.
సరి, రాణి, ఇవి మొదలగు ప్రాకృత సమములు,

తవర తావులు-అనాంధ్ర వర్ణ ఘటితములగు అన్యదేశ్యములను నిర్ణయము తప్పు. తవర తావులు ప్రాకృత సమములు.

మల్లంపల్లి మల్లికార్జున శాస్త్రి - పద్యాంధ్ర వ్యాకరణము

'భాష తత్సమ తద్భవ గ్రామ్య దేశ్య భే
దంబుచే నాల్గు విధంబులందు
గ్రామ్యమలక్ష్య లక్షణ సమాదృతము దే
శ్యంబు త్రిలింగ భూవ్యవహృతంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ణలోపాగమ వ్యత్యయాదేశాది
    వికృతిని జెందిన ప్రకృతినిందుఁ
దద్భవ మందు రాంధ్ర ప్రత్యయాదుల
    వికృతిని జెందిన ప్రకృతి తత్స

మంబు........' (పద్యాంధ్ర వ్యాకరణము, శబ్ద పరిచ్ఛేదము, విభాగ ప్రకరణము, పు. 9).

భాష తత్సమ తద్భవ గ్రామ్య దేశ్య భేదంబుచే నాల్గు విధంబులు (సూ. 1) తద్భవము: ఉభయ ప్రకృతులనుండి కలిగినవి.

వర్ణలోపాగమ వ్యత్యయాదేశాది వికృతిని జెందిన ప్రకృతి నిందుఁదద్భవ మందురు. (సూ. 4).

ఆగమంబు : వర్ణాధిక్యము ఉదా. చంద్రుఁడు - చందురుఁడు
ఆదేశము : మాఱుగ వచ్చునది. ఉదా. ముఖము - మొకము, మొగము.
వర్ణలోపము : ఉదా. సముద్రము - సంద్రము.
వర్ణవ్యత్యయలోపాదేశంబులు. ఉదా. పారావతము - పావురము
స్వార్థత్యాగము - నక్రము - నక్క.

కేతనాదులవలె ఆద్యప్రకృతి యగు సంస్కృతమునే మల్లికార్జునశాస్త్రి సమీప మాతృకగా ప్రదర్శించినాడు. నక్క దేశ్యము.

కందుకూరి వీరేశలింగము పంతులు - సంగ్రహ వ్యాకరణము

తత్సమ తద్భవ దేశ్యములను పరిభాష యిందుపయుక్తము. సంస్కృత ప్రాకృతములు రెండును మూలప్రకృతులుగా అంగీకృతము.

వర్ణాగమ వర్ణలోప వర్ణాదేశములు లోనుగాగల వికారములను విధి పదములు తద్భవములనియు, విభక్తి ప్రత్యయ మాత్ర పరిణామముకల సంస్కృత ప్రాకృత పదములు తత్సమములనియు, త్రిలింగ దేశ వ్యవహారము దేశ్యమనియు నిరూపితము.

ఆగమాదేశలోపములకు సంస్కృత ప్రాకృత పదములగు తద్భవములు తత్తదుచిత సమీప మాతృకలలో ఉదాహృతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంతులుగారి ఉదాహృతులివి :

సంస్కృత భవములు : అంకణము, అరదము, తామర

ప్రాకృత భవములు : అచ్చెరువు, పనస, పుడమి.

వావిలకొలను సుబ్బారావు - సులభ వ్యాకరణము

తత్సమ తద్భవ దేశ్య గ్రామ్యములను పరిభాష యిందు వ్యవహృతము. తద్భవములు సంస్కృత ప్రాకృత జన్యములను రీతి స్వీకృతము. సంస్కృతం బాద్యప్రకృతి, ప్రాకృతము ద్వితీయప్రకృతి యను ప్రాక్తనోక్తి యథారీతిని ఉద్ధృతము. వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయములు గలది తద్భవమనియు, సంస్కృత ప్రాకృత శబ్దములతో సమానమైనది తత్సమమనియు,దేశమున వాడ బడునది దేశ్యమనియు, శాస్త్ర నిషిద్ధము గ్రామ్యమనియు పూర్వనిర్వచనములే పునరావృత్తము.

అరదము, ఉజ్జని, ఊఁకర, ఏఁతము, కంచు, కముఁజు, కలఁక, కాఁడ, కాళాస్తి, కూఁక, గళంతియ, గవుఁడు, గీఁక, గూఁటి, గోరింట, చంక, చందురుఁడు, చిచ్చు, జా(జే), తామర, తెలుఁగు, దేవర, నాడెము, నాఁగేలు, పవదము, పేఁట, ప్రాఁత, బాఁపఁడు, బొజుఁగు, బోనము, ప్రోఁతి, మండెఁగ, రాణి, సంద్రము, సిరంగము, సిరి, సీరాముసేన-ఇవి సులభ వ్యాకరణమున ఆయా సూత్రములకడ నుదాహృతములయిన రూపములు. వీనిలో ఏఁతము (యంత్ర) కలఁక (కలంక), కూఁక (ఘూంక), గీఁక (ఘీంక), చంక (కక్ష), చిచ్చు (శుచి), ప్రాఁత (ప్రాచీన), శబ్దములు దేశ్యములు. గవుఁడు గోండ భవమనుట ప్రామాదికము. గవుఁడ, గవుండ, గౌఁడు ప్రా. గామఉడ సం. గ్రామకూటః (గ్రామాధికారి).

సులభ వ్యాకరణ కారుడు అన్యదేశ్యములని పేర్కొనిన తవర శావులు ప్రాకృత సమములు.

నాదెళ్ల పురుషోత్తమకవి-పురుషోత్తమకవీయము

ఇది ప్రకృతి వికృతి రూప ప్రకాశక మగు పద పట్టిక. 'అసలు మన తెలుఁగు బాస స్వల్పసంఖ్యగలమాటలె కలది. కైహెగ్గడి తవరాది సమీప దేశ భాషాపదములును, గిరపు పాదుసా సిపాయి ప్రభృతి దూరదేశభాషాపదములును గొంచెము కొంచెముగా సంక్రమించినది. మించిన సంగతిగా నెంచబడనే తగదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక నిది బాగుపడినదెల్ల సకల భాషాజననియగు సంస్కృతము మూలమునసే. తొల్లింటి యార్యసంతతిలో నేసామాన్యులో పలుకఁగాఁబుట్టి యేర్పడియున్నది ప్రాకృతము. ఇప్పటికి నాటకములందు నీచపాత్రలకిది యుపయోగించునదియై యుండుటకు రుజువు. అట్టి సంస్కృత ప్రాకృతములందలి పదములను దాదాపుగా నన్నింటిని దగిన యంత్య నియమములతోఁ దెచ్చుకొని యిందు వాడుకొనుచున్నారు. అని తత్సమ పదములనబడుచు లక్షలున్నట్టున్నవి. ఆంధ్రులం దాదికాలపు వాంధ్ర యుభయ భాషా శబ్దముల నుచ్చరింపఁబూనఁగా వారికి నోరు తిరుగమి నవి కొన్ని వికార రూపములతో వినఁబడనయ్యెను....' ఇట్లు కవిగారు తమపట్టికలోని వైకృతములను సంస్కృతప్రాకృతములు రెండును మూల భాషలని అంగీకరించియును సంస్కృత మాతృకను మాత్రమే ప్రదర్శించుటకు కారణము సంప్రదాయబలము. రూపాంతరములు, జన్యపదములతో కలిపి ఈ పట్టికలోని పదములు అయిదు వేలని కవిగారి అంచనా. ప్రదర్శిత రూపములలో అనేకములు దేశ్యములు, అన్యదేశ్యములు లేకపోలేదు. పూర్వనిఘంటువులలో వైకృతమని నిర్దేశింపబడిన ప్రతి పదమును అవిమర్శముగా నిందు స్వీకృతము. సమీప మాతృకా నిర్ణయమున జరిగిన ప్రమాదములుండ, సంస్కృత మూలరూపముల నుదాహరించుట యందును దొసఁగులు పెక్కులు దొరలుట ప్రత్యక్ష ప్రమాణము.

వైకృతములుగా నిర్దేశింపబడిన దేశ్యములు మాటికి-

అక్కజము, అగడిత, అడసాల, అంతకు, అంతె, అప్ప, అబ్బ, అంటు, ఇంచు, ఇంచుక, ఉసులు, ఊర్పు, ఎక్కిలి, ఎత్తు, ఎనుము, ఎట్టి, ఎలుక, ఏడు, ఏనుఁగు, ఏఁతము, ఒకఁడు, ఒగరు, ఒడపు, కట్టడి, కయివారము, కయ్య, కలకు, కలుపు, కట్టి, కలఁక, కలువ, కల్లు, కవుఁగిలి, కాడు, కాయు, కాలువ, కావడి, కించు, కిత్తి, కీడు, కుదిర, కులుచ, కూర, కూళ, కొంగ, కొంచెము, కొడుకు, కొండ, కొలను, కోడి, కోరు, క్రంత, క్రయ్య, క్రియ్య, గండి, గాడిద, గుడిసె, గూడు, గొట్టె, గొసెన, చంక, చాకు, చాలు, చిక్కు, చిచ్చు, చిన్న, చిలుక, చిలుక, చూచు, చెంచు, చెట్టు, చెదలు, చెంబు, చెయి, చెయ్దము, చెలు, చెవి, చెవుడు, చేటు, చేయు, జరుగు, తసరు, తప్పు, తీఁగ, తులము, తెల్ల, దారి, నక్క, నలుపు, నీరు, నుసురు, నేత, నేరుపు, నొసలు, పచ్చ, పడి, పన్నీరు, పంపు, పరపు, పరువు, పలుగు, పసుపు, పిలికి, పురుగు, పూచు, పూవు, పెక్కు, పెద్ద, పెలు, పెల్లు, పేడి, ప్రత్తి, ప్రిదులు, ప్రెగ్గడ, ప్రేలు, ప్రోద్దు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రోలు, బయలు, బలియు, మయిదు, మార్కము, మీసు, మొయిలు, మ్రగ్గు, రేయి, రోఁకలి, పరువాత, వలచు, వాయి, వెక్కసము, వెంకఁడు, వెన్న, వెల్లి, వేసవి, సీకాయ - మొదలయినవి.

వైకృతములుగా ఉట్టంకితమయిన అన్యదేశ్యములు మచ్చునకు-

అంగరేకు, అంగీ, అటకాపు, అటకాయించు, అభిని, అత్తరు, ఆసరా, ఆసాను, ఉలుపా, కచ్చి, కచ్చేరీ, కదాని, కత్తలాని, కన్నోజా, కప్పలి, కాగితము, కామాటము, కార్పారి, కుక్కాయి, గంజాయి, గలాము, గొంగడి, గోదా, చిరునామా, చెకదా, చెడీ, జాగా, జామ, తాణా, తమామి, తండా, తంబురా, తరాజు, తివాసి, తుపాసి, తుపాకి, దనియాలు, దాణా, దివాణము, దుబాసి, నిగా, పంపర పనస, పచారు, పద్దు, పరాయి, పాణి, పాపోసు, పురాయించు, పేణీ, పౌజు, బజాఖు, బజీతు, బడవా, బయానా, బాఁకీ, బాజాబుము, బాజు, బాజుబందు, బాబు, బోదలా, మక్కా, మస్తీ, ముచ్చె, రాపు, లంగరు, లాటీ, సరబారు, సికా, సుప్పాణి, సెమ్మె, సెల్లా - మొదలయినవి.

అరివాణము, అరుసు, ఏరాళము, తాయి, హెగ్గడి - మొదలగు కర్ణాట పదములును, కమండలము, కాంచనము, కుంకుమము, కోమలి, చంది, చీర, చేల, జంపతి, నావ - మొదలగు తత్సమములును వైకృతములుగా ప్రదర్శితమగుట చింత్యము. ఆర్భట, పన్నీరు, హరివాణ, హేరాళ శబ్దములను సంస్కృత ప్రకృతులుగా నిరూపించుట ప్రామాదికము. అసలివి సంస్కృత పదములు కావు.

వజ్ఝల సీతారామస్వామిశాస్త్రి - వైయాకరణ పారిజాతము

ఇందలి తద్భవ ప్రకరణము (పుటలు. 68-140, ద్వి. ము.)న నిశ్చలి వివేక కారికలు ముఖ్యాధారములుగా అహోబల పండితీయము, కవిసంశయ విచ్ఛేదము, కవి జనాంజనము మున్నగు రచనలు తోడుగా శాస్త్రిగారు తద్భవ ప్రక్రియను నిరూపించిరి. తద్భవ ప్రక్రియను ప్రదర్శించుటలోగల రెండు రీతులను వివరించి ప్రాకృతములను సమీపమాతృకగా నిర్దేశించురీతిని శాస్త్రిగారు స్వీకరించుట అశాస్త్రీయము. ఈ సందర్భమున వైయాకరణ పారిజాతకర్త ప్రతిపాదించిన మూడు ప్రతిపాదనలను పరిశీలించుటావశ్యకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. సంస్కృతము మాటలాడెడి యార్యులు తెలుగు దేశమునకు వచ్చి యట్లు సంస్కృతముతో మాటలాడుకొనుచుండగా వారికి లొంగిపోయి తెలుగు వారును నట్టి సంస్కృతముతో మాటలాడ యత్నించుటలో నపభ్రష్టమై వికృతి భాష యేర్పడినదా?

2. సంస్కృత సమము సంస్కృత భవము ప్రాకృతదేశ్యము అను మూడు తెగలుగల ప్రాకృతమును మాటలాడువారు తెలుగు దేశమును వశపఱుచు కొని యట్టి ప్రాకృతముతో మాటలాడుచుండగా తెలుగువారును నద్దానితో మాట లాడ యత్నించుటలో నపభ్రష్టమై యీ వికృతి భాష యేర్పడినదా?

3. సంస్కృత ప్రాకృత పండితులు ముఖ్యముగా సంస్కృతపండితులు తెల్గుదేశమునకు వచ్చి తెల్గురాజులను తమ విజ్ఞానాతిశయమున వశపర్చుకొని దేశమున ప్రాముఖ్యమునంది తెలుగు భాషకలవాటుపడి తెల్గుభాష యలంతియగుట చేతను తమ సంస్కృత ప్రాకృతముల యలవాటుచేతను సంస్కృత శబ్దముల కును నరుదుగా ప్రాకృత శబ్దములకును తెలుగు విభక్తులను జేర్చి తెలుగుగా మాటలాడుచుండగా నట్టి వానినాంధ్రులు వాడుటలో నపభ్రష్టములయి యీ తద్భవము లేర్పడినవా?

వీనిలో మూఁడవ మతము వై.పా. కర్తకు సమ్మతము. సంస్కృత శబ్ద ములను దఱుచుగను ప్రాకృతశబ్దముల నరుదుగను నాంధ్రవిభక్తులతో నార్యులు వాడుచుండగా నాంధ్రులు వానిని వాడుటలో ననేకము లపభ్రష్టములుగాగా వానిలో కవులకు వచ్చినవి దేశ్యములవలెనే సాధువులుగ గ్రహింపఁబడి గ్రాంథికములయ్యె నని వారి సిద్ధాంతము. ఇంతలోనాగక '(ప్రాకృతముల దేశ్యమత్యల్పమై యుండుట చేతను ప్రాకృతములలోని విభక్తులు సైతము సంస్కృత విభక్తుల పరిణామములై యుండుటచేతను నుత్తరదేశమునందార్యుల బలమధికమై తద్దేశీయులను వారిభాష లను నడంచివేసెననియు నక్కారణమున నచట సంస్కృతభాషయె వెలసిన దనియు, ననఁగా నచటివారును సంస్కృతమునే మాటలాడ యత్నించినందున వారి మాతృభాషలలోని పదములల్పముగను సంస్కృతభవము లధికముగను వెలసెననియు దోఁచుచున్న' (మా.వై.పా,పు. 87) దనియొకవింత సిద్ధాంతమును వెనదీసిరి. ప్రాకృతములందలి దేశ్యములును, ద్రావిడభాషలలోని దేశ్యములును సమానధర్మములు కలవియను భావన వై.పా. కర్త వ్రాతవలన స్పష్టము-అనగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాకృతభాషీయులు ప్రాకృతములకంటె భిన్నమును వారికి పైతృకమును అగు ఒక భాషను వ్యవహరించిరనుట నిర్మూలకము. ఈసందర్భమున తెలుగునందలి దేశ్యభాగమును, ప్రాకృతములందలి దేశ్యభాగమును వివరించుట అత్యావశ్యకము.

ప్రాకృతాంధ్రములలోని తత్సమ తద్భవరూప భాష ఆర్యభాషాజన్య మనుటలో విప్రతిపత్తి యనావశ్యకము. రెంటింటియందలి దేశ్యమును అవ్యుత్పత్తికము. అవ్యుత్పత్తికమయి, ఆర్యభాషాజన్యత్వములేని దేశ్యభాగమును కలిగి యుండియు ప్రాకృతమార్య భాషాజన్యముగా పరిగణితము. అట్లే అవ్యుత్పత్తికమయి ఆర్యభాషాజన్యత్వములేని దేశ్యభాగమును గలిగిన ఆంధ్రభాషయును ఆర్య భాషాజన్యము కారాదా?' యను ప్రాకృతపథానుయాయుల ప్రశ్నమునకు తోడు బోయినది పై.పా. కర్త సూచన.

ప్రాదేశికమును, అవిజ్ఞాతప్రకృతికమును నగు ప్రాకృత భాషాగత పద జాలము ఏతద్భాషా వ్యాకర్తల దర్శనములో దేశ్యము. ఆంధ్ర లాక్షణికుల చూపులో తెలుగునందలి దేశ్యభాగమును అవ్యుత్పత్తికము. 'దేశ్యమవ్యుత్పత్తి మత్వాత్ ప్రాకృతత్వేనకథ్యతే'యని వీరి అంచనా (చూ.అహో.పు. 128). కాని, ఆంధ్రము సందలి దేశ్య భాగమునకును ప్రాకృతమునందలి దేశ్య భాగమునకును నామమాత్రపు సాదృశ్యము తప్ప స్వరూప స్వభావములలో యత్కించిత్ సారూప్యమును అసంభావ్యము.

వ్యాకర్తల పరిగణనము ప్రకారమీ యుభయ భాషల యందును 'దేశ్య' నామక పదజాలము నిర్దేశిత మగుట వాస్తవము. ఆంధ్రమునందలి దేశ్యభాగము పైతృకము, తక్కిన ద్రావిడ భాషలకు సగోత్రకము. విశేషించి నిత్యవ్యవహారోపయోగి. ఈ భాగమును పరిహరించినచో తెలుగున వ్యవహార హాని కలుగక తప్పదు. ప్రాకృతములోని దేశ్యము తత్సమతద్భవేతరము. వ్యుత్పత్తిదుర్జ్ఞానముగావున ప్రాకృత వ్యాకర్తలు దీనిని వేఱుగా పరిగణించుట. ప్రాకృతములలో అవ్యుత్పత్తికమని భావించిన దేశ్యభాగము ఆనాటికి అవిజ్ఞాత ప్రకృతికము. హేమ చంద్రునినాటి కిట్టి పదము లించుమించు నాలుగువేలు. వీనిలో ఒక కొన్ని తత్సమములనియు, మఱికొన్ని ప్రాచీన తద్భవములనియు ఆధునిక పరిశీలనమువలన నిర్దిష్టముగా నిర్దుష్టముగా నిర్ణీతము. తక్కినవానిలో చాలుపాలు ద్రావిడాద్యనార్య భాషా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మయములని ఆధునిక భాషాతత్త్వపరిశోధకుల సోపపత్తిక నిర్ణయము.[17] ప్రాకృతములలో అత్యల్పమయిన ఈ భాగము యొక్క ప్రయోజనము అనుకల్పము కావున నది లుప్తమయినను ప్రాకృతములలో వ్యవహారహాని సంధిల్లదు. ప్రాకృతమునందలి దేశ్యభాగముతో తెలుగునందలి దేశ్యభాగమును పోల్చి చూచినచో తెలుగు దేశ్యము విస్తారమయినది. తమిళ కర్ణాటాది ద్రావిడ భాషలతో సజాతీయమయిన పంద్రెండువందల క్రియావాచి మూలధాతువులు కల భాష తెలుగు. నామధాతువులీ సంఖ్యలో చేరలేదు. క్రియాధాతువులయు, నామధాతువులయు రూపాంతరములు, వాని జన్యపదములు పాతిక వేల పై చిలుకు. హేమచంద్రుని పట్టికలో సగము విజ్ఞాతప్రకృతికముగను, మిగిలిన సగము అనార్యభాషలనుండి ఎరవు తెచ్చిన ప్రతిదేయ శబ్దరాశిగను ఆధునిక పరిశోధనముల వలన నిరూపితము. కాగా, ప్రాకృతముల లోని దేశ్యభాగము నామమాత్రావశిష్టము, అందువలన ఆభాసరూపము. అత్యల్పమును, అర్వాక్కాలికమును, విశేషించి ప్రవృత్తిపరముగా అనుకల్పమును, వ్యుత్పత్తి పరముగా ప్రతిదేయమును నగు ప్రాకృతమునందలి ఆభాసరూప దేశ్యభాగమును, అనల్పమును అనాదియును నిసర్గమును నిత్యోపయుక్తమును నగు తెలుగు నందలి దేశ్యభాగముతో పోల్చి విపరీత సిద్ధాంతములను సేయుట అసంగతము, అర్థరహితము. నామమాత్రపు సాదృశ్యము నాధారముగా స్వీకరించి ప్రాకృతాంధ్రములలోని దేశ్యభాగమునకు సాదృశ్యమును స్థాపింప సమకట్టుట వితండవాదము. స్వరూప స్వభావములలో రెండింటికిని సామ్యము లేదు. రెండింటికిని హస్తిమశకాంతర మున్నది, కృష్ణవాసుదేవునకును పౌండ్రక వాసుదేవునకునుగల యంతరమున్నది. ఇద్దఱును వాసుదేవులు; కాని, పౌండ్రకుడు సర్వోపనిషద్రహస్యవేత్తయగు గీతాచార్యుడు

17. Rev. Dr. R. Caldwell, Comparative Grammar of the Dravidian or South Indian family of Languages, 1875. pp. 56-64; Dr. R. Pischel, Comparative Grammar of the Prakrit Languages, Introduction, para 9, F.B.J. Kuiper, Proto-Munda words in Sanskrit, Amsterdam, 1946, Introduction.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాగలదా? సుదర్శననామక కృతక చక్రాయుధమును ధరించునుగాక, పౌండ్రకుడు కంసచాణ శిశుపాలాది విపక్ష శిక్షాదక్షుడు కాగలడా? అది విషయాంతరము.

వై. పా. కర్త ప్రతిపాదించిన మీది మూడు ప్రతిపాదనములలో మొదటిది అసంభవము. వైజ్ఞానిక భాషగా తప్ప సామాన్య ప్రజల వ్యవహార రూపమున సంస్కృతమేనాడును లేదనుట వేత్తలంగీకరించిన యంశము. కాని వైజ్ఞానిక చర్చలలో, సాహిత్య గోష్ఠులలో, ధార్మికబోధలలో కొంతభాష పరిచితమయి సహజముగనో, కృతకముగనో వికారాదులకు లోనయి కవిపండిత సమ్మతిని బడసి కావ్యాదుల కెక్కి యుండుననుటయు సత్యదూరము కాదు. సంస్కృతాద్యార్య భాషా శబ్దములను ఆంధ్ర విభక్తి ప్రత్యయ యుక్తములుగా ఆర్యులు వాడుచుండిరను మూడవ వాదము నీరసవాదము. ప్రాకృతము నాంధ్రులు వాడుటలో నపభ్రష్టమయి వికృతిభాష యేర్పడెనను రెండవవాదమే కొంతలో కొంత సత్యమునకు సమీపము. క్రీ.పూ. ఆఱవ శతాబ్దినుండి క్రీ. శ. పదియవశతాబ్ది వరకుగల పదునాఱు శతాబ్దుల కాలము ప్రాకృత భాష అందలమెక్కిన రోజులు. అశోకుని ధర్మలిపి శాసనముల మూలమునను, ప్రాకృతభాషా ప్రియులగు శాతవాహన సమ్రాట్టుల సాహచర్యము వలనను, ఆంధ్రమహీమండలమున సుస్థాపితమయిన జైనబౌద్ధారామముల సంబంధము వలనను తెలుగువారికి ప్రాకృతభాషలతో ప్రత్యక్ష పరోక్ష సంబంధములు ప్రగాఢముగా నుండెననుట ప్రత్యక్షర ప్రమాణ బద్ధము.

ఇక, వైకృతములకు సమీప మాతృకలను నిర్ణయించుటలో ఆంధ్రవ్యాకర్తలలో రెండు మతములున్నట్లు స్పష్టము. ఆద్యప్రకృతియగు సంస్కృతమునే ప్రాకృతసమ ప్రాకృత భవములకు సైతము సమీపమాతృకగా ప్రదర్శించువారొక వర్గము. మూలఘటిక కేతన, చిన్నకోట పెద్దన, అనంతుడు, గణపవరపు వేంకటకవి, కూచిమంచి తిమ్మకవి, అడిదము సూరకవి, కిమ్మూరి నరసరాజు, ఏనుగుల లక్ష్మణకవి, కస్తూరి రంగకవి, రావిపాటి గురుమూర్తి శాస్త్రి మొదలగు లాక్షణికులీ వర్గమువారు.

వ్యుత్పత్తి నిర్ణయము వర్ణనాత్మక వ్యాకర్తల (Descriptive grammarians) పని కాదు. వ్యవహారమునందున్న రూపములను సూత్రసంగ్రథనము సేయుట వారిపని. కాని అధ్యేతల సౌలభ్యము నిమిత్తము అప్పటప్పట వ్యుత్పత్తి నిర్ణయము సేయుట సంప్రదాయము. చారిత్రక దృష్టితో వివేచించినపుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాకృతమును కూడ సమీప మాతృకగా నిరూపించుట శాస్త్రీయము, ప్రాకృత సమ ప్రాకృత భవములకు సైతము సంస్కృతమును సమీప మాతృకగా చూపుట అశాస్త్రీయము.

ఇందులకొక్క ఉదాహరణము—

సంస్కృతమునందలి యమ శబ్దము పాలిమాగధ్యేతర ప్రాకృతములో జమో అయి తెలుగున జముఁడుగా పరిణమించినది. ఇది తత్సమమని కొందఱు, తద్భవమని కొందఱు '....తత్సమములన వనజాక్షుఁడు జముఁడు దనుజవరులకు ననఁగన్' (అప్ప. 1-103) అని అప్పకవి మొదట దీనిని తత్సమమని నిర్ధారించినవాఁడు. 'వనము ధనము జముఁడు ఇత్యాద్యాస్సంస్కృత పాకృతసమాః" అని అహోబల పండితుడు (అహో. పు. 232), వేదము పట్టాభిరామశాస్త్రి (పట్టాభిరామపండితీయము, 22) పుదూరి సీతారామశాస్త్రి (ప్రశ్నోత్తరాంధ్ర వ్యాకరణము, సంజ్ఞా. పు. 8), చిన్నయసూరి (బాల వ్యా. సంజ్ఞా. సూ. 19) మొదలగువారును దీనిని ప్రాకృత సమముగా పరిగణించినవారు.

'యముఁడు జముండగు' (ఆం. భా. భూ. 22) అని ములుగుటిక కేతన, 'యముఁడుజముఁడు'(ఆం.కౌ., పు. 1)అని గణపవరపు వేంకటకవి, 'యముఁడు జముఁడు' (సర్వ. ల. సా. సం. 1-31) అని కూచిమంచి తిమ్మకవి, రావిపాటి గురుమూర్తిశాస్త్రి (చూ. రా.వ్యా.,పు. 67) మొదలగువారు దీనిని తద్భవముగా నిరూపించినారు. ప్రాకృతసమ ప్రాకృత భవములకు ప్రాకృతమును సమీప మాతృకగా ప్రదర్శించిన వారి వివేచనలో 'జముఁడు' ప్రాకృత సమము. ఆద్య ప్రకృతియగు సంస్కృతమును మాత్రమె మాతృకగా దర్శించినవారి చూపులో 'జముఁడు' తద్భవము. భిన్నదర్శనమువలన భిన్ననిర్ణయములు అనివార్యము. మిక్కిలి దంత్యతాఘటితమగు జముఁడు ప్రాకృతసమమగుట చింత్యము. తత్సమమను అప్పకవ్యాదుల దృష్టిలో ప్రాకృతముల దంత్యత యున్నట్లు సంభావ్యము. కాని ప్రాకృతములలోని ఆభాసమాత్రము. ప్రసిద్ధులగు పాకృత వ్యాకర్త లెవ్వరును ప్రాకృతములందు దంత్యతకలదని సూచింపలేదు. అప్పకవి ప్రమాణముగా ప్రదర్శించిన 'చజౌతజ్జే ప్రాకృతేచ దంత్యావేవన సంశయః' అను అధోక్షజవచనము వివాదగ్రస్తము. మీద అధోక్షజభక్కిని, 'ప్రాకృతే తద్భవేచాపి చజౌదంత భవౌస్మృతః' (వికృతివివేక. సంజ్ఞా. కారికా. 8) అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వికృతివివేకకారుని మతమును సమీక్షించుచు 'ఇట ప్రాకృత శబ్దమాంధ్ర దేశ్య పర' మని వ్యాఖ్యానించిన వజ్ఝలవారి వ్యాఖ్యానము (ఆం. వ్యా. సం. సర్వ., పు. 72, వై.పా. 577) పరిశీలనార్హము.

ఇక నొక్కమాట. 'జముఁడు'తో పాటు జడకూడ తత్సమమనికదా సూరి నిర్ధారణము (చూ. బాలవ్యా. సంజ్ఞా, సూ. 19)ఎందువలన? సం. జటా, ప్రా. జడా, తె.జడ. ఇట రమా, వనితా సీతాదులకుఁబోలె నామంబుల తుది దీర్ఘంబునకు హ్రస్వంబు (బాలవ్యా. తత్సమ. 54) వచ్చి ప్రాకృతమందలి జడా, తెలుగున జడ యయినది. కావున ప్రాకృతసమము. అనగా ఏసూత్రము మేరకు జముఁడు తత్సమమో జడ కూడ అదే సూత్రము ప్రకారము తత్సమము. 'జముఁడు'ను తత్సమముగా నిరూపించిన అప్పకవి (చూ., అప్ప. 1-103)-

'తొడరు జటా శబ్దమునకు
జడయనునది తద్భవంబు చదలును జానుం
గడునచ్చ తెనుఁగు లివి పద
పడి మూఁడును దంత్యములుగఁ బలుకఁదగు హరీ.' (అప్ప. 2-126)

అని జడను తద్భవమని నిర్ధారించుట అచ్చు తప్పా, అసలు తప్పా? యతి ప్రాసాది నిర్ధారక స్థల నిబద్ధము కాదుకావున 'తత్సమంబు' అని దిద్దరాదా యని పూర్వపక్షము. దిద్దుట చాల తేలిక. ముందు వెనుకలు చూచికొనక దిద్ది, ఆపిమ్మట ఎదురగు చిక్కుల నెదుర్కొనుట నేలమీది రాతిని నెత్తికెత్తికొనుట; ప్రకరణము తద్భవ సంబంధి కావున, ఇచ్చవచ్చినట్లు పాఠములను దిద్దవలసి పడదు.

అసలు ప్రసంగము వదలి చాలదూరము వచ్చితిమి. ప్రకృత మనుసరామః. పరిగేయశబ్దముల మాతృకలను నిర్ణయించుచో సమీప మాతృకలను పరిగణించుట శాస్త్రీయము కాని, మూలమాతృకా ప్రదర్శనము ప్రయోజన శూన్యము. విశేషించి యిది భాషాతత్త్వనిర్ణేతృ క్షేత్రము. రూపనిష్పాదన ప్రక్రియా మాత్ర బద్ధులగు వ్యాకర్తల కీ దృష్టితో ప్రమేయము లేదు. "మన దేశమున నిపుడు ప్రాకృతము వాడుకలో లేకపోవుటచేతను ఇది ప్రాకృతసమము ఇది ప్రాకృతభవమని విభజించుటకు వీలులేకపోవుట చేతను, తద్భవములన్నియు నిపుడు సంస్కృతభవములుగానే పరిగణింపబడుచున్నవి" అని మల్లాదివారి సమన్వయము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(చూ. ఆంధ్ర భాషానుశాసనము, ప్ర. భా., పు. 30). "మన ప్రాచీన వ్యాకరణ కర్తలు ప్రాకృత సమభవాలను ప్రత్యేకంగా పరిగణించారు. సంస్కృత సమ దేశ్యేతరమైన భాషకు సంస్కృతభవంగానే గణన కాబట్టి వ్యాకరణశాస్త్రంలో పృథక్పరిగణనం వృథా - చరిత్రకేగాని శాస్త్రానికి అటువంటి పృథక్పరిగణనంతో పనిలేదు" అని వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారు వ్రాయుట సముచితము (చూ. వ్యావహారిక భాషా వ్యాకరణం, సంజ్ఞా. పు. 12).

గంటి జోగిసోమయాజి - ఆంధ్రభాషావికాసము

ఆంధ్రభాషావికాసమునందలి మువ్వదియవ ప్రకరణమున (పుటలు 550-600) తద్భవములను గూర్చి విపులముగా వివృతము. ఆంధ్రశబ్దజాలమును విభజించుపట్ల నాంధ్రలాక్షణికు లవలంబించిన ప్రక్రియ ప్రాకృత వ్యాకర్తల విభాగ ప్రక్రియ కనుప్రాసమని వివరించి, తత్సమ తద్భవ స్వభావములను నిరూపించి, తద్భవ దేశ్యములను వేఱుపఱచు విధానమును సంక్షేపముగా సూచించి, తద్భవములలోని యక్షర పరిణామమును కరిపఱచు సూత్రములతో సంగ్రహముగా ప్రదర్శించిరి.

సంస్కృత ప్రాకృతములను రెండింటిని ప్రకృతులుగా అంగీకరించుట వీరికిష్టము. తెలుగు వైయాకరణులు ప్రాకృత సమభవములు తెనుగునగలవని యంగీకరించిన వారయ్యును ప్రకృతులను జూపునపుడు సంస్కృత ప్రకృతులనే నిరూపించుటకుగల హేతువులు వీరి చర్చలో ప్రస్తావితము. తెలుగున ప్రామాణిక సాహిత్యము తలయెత్తునాటికి ప్రాకృతభాషా వ్యవహారము క్షీణించి, వైజ్ఞానిక భాషగా పఠనపాఠనములలో సంస్కృత ప్రభావము విస్తరించుటయు, ప్రాకృత భాషాభిమానులకును మూలప్రకృతి సంస్కృతమే కావున వారి వ్యక్తిత్వము సుప్రతిష్ఠితము కాకపోవుటయు, ప్రాకృత సమముల కంటె సంస్కృత సమములను తెలుగున సాధ్యమానములుగా సంతరించికొని ఉపయోగించుట తేలికయగుటయు, పండితులకు ప్రాకృత భాషమీది అధికారము తక్కువగుటయు మొదలగునవి వీరు నిరూపించిన హేతువులు. 'పయి హేతువులచేత ప్రాకృత సమభవములను వైయాకరణులును కోశకారులును పూర్ణముగా నిరూపింపఁబ్రయత్నింపకున్నను గొన్ని శబ్దములను సంస్కృత భవములనుటకంటె ప్రాకృత భవములనుటయే యుక్త' మని వీరి విశ్వాసము (చూ. ఆం. భా. వి., పు. 585,)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక నానాభాషాపదజాలము తెనుగున నెట్లు ప్రవేశించినది యను విషయమును గూర్చి వివరించుచు ఆం. భా. చ. కర్త సంస్కృత సమములు కొన్ని వ్యవహారమునం బ్రవేశింపగా వాని స్వరూపమును గ్రహించి యారీతినే యనేక శబ్దములను గల్పించుకొని నన్నయాదులు తెనుగున వాడిరనియు, ప్రాకృత భేదములన్నింటి నుండియు బండితులపూలమున తెనుగులోనికి తత్సమతద్భవములు ప్రవేశించి యుండుననియు, ప్రాకృతము వ్యవహారములో నున్నకాలమున ప్రాకృత సమ భవములు తెనుగున ప్రవేశించి యుండుననియు, మీది తద్భవరూపముల రూప నిర్మాణముతో సదృశములగు వానిని మరికొన్నింటిని కవులు, పండితులు కల్పించియుందురనియు, అట్టి కృతక తద్భవములు అచ్చతెనుగు కావ్యములలో ప్రచురమనియు ప్రతిపాదించిరి(చూ. పైది. పుటలు. 586-588). తద్భవ ప్రక్రియను చారిత్రక దృష్టితో సమీక్షించిన వీరు అక్షరపరిణామ సందర్భమున సంస్కృతమునే సమీపమాతృకగా నిరూపించుట మాత్రము విచార్యము (చూ. పై ది. పు. 589).

ఇతరులు

వైకృత రూపాంధ్ర భాషకు ప్రాకృతాద్యార్యభాషలతోగల జన్యజనక సంబంధ మీమాంసయును, ప్రాకృత భాషా వికాసచర్చయును క్రింది పరిశోధక పండితుల రచనల యందును వివృతము.

1. ఆదినారాయణశాస్త్రి, పంచాగ్నుల
'ప్రాకృత గ్రంథకర్తలూ - ప్రజాసేవానూ' గిడుగువ్యాససంగ్రహము.

2. నారాయణరావు, చిలుకూరి
'ఆంధ్రభాషా చరిత్రము' 2 సంపుటములు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ప్రకాశితము, వాల్తేరు, 1937.

3. నారాయణాచార్యులు, పుట్టపర్తి
'అపభ్రంశము' సంగ్రహాంధ్రవిజ్ఞాన కోశము, హైదరాబాదు, 1958, పుటలు 208-212.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. మహాదేవశాస్త్రి, కోరాడ
'తెనుఁగు: ప్రాకృతము' విజ్ఞాన సర్వస్వము, 3 వ సంపుటము, తెలుగు భాషా సమితి, మదరాసు, 1959, పుటలు 42-48.

5. రామకృష్ణయ్య, కోరాడ
'ఉత్తర హిందూస్థాన భాషలు-దేశి' భారతి, షష్ఠివైశాఖసంచిక. 'ఆంధ్ర దేశ్యము-అన్యదేశ్యము' భాషాచారిత్రక వ్యాసములు. పుటలు. 89-138.

6. రామచంద్ర, తిరుమల
'గాథాసప్తశతిలోని తెలుగు పదాలు'

7. లక్ష్మీకాంతం, పింగళి
'పాళి-తెలుఁగు' భారతి, ప్రమోదూత ఫాల్గున సంచిక.

8. వేంకటరమణాచార్యులు, మేదేపల్లి.
'ప్రాకృత భాషోత్పత్తి' (ఆంధ్ర సాహిత్యపరిషత్ప్రకాశితము, బ్రిటిష్ మోడల్ ముద్రాక్షరశాల, చెన్నపురి, 1921).

9. వేంకటరావు, నిడుదవోలు.
'తద్భవ దేశ్య పదములు' (శ.ర, అను. పుటలు 58-97)

10. సీతారామస్వామి, దిగుమర్తి.
సప్తశతిసార పీఠిక, ఆంధ్ర విశ్వ కళాపరిషత్ప్రకాశితము.

11. సుందరరామశర్మ, కోట.
'గన్నేరు - పేరంటం' భారతి, ఖర మార్గశీర్ష సంచిక
'ఆంధ్ర ప్రాకృతముల జన్యజనక సంబంధ మీమాంస': విజ్ఞానసర్వస్వము, 3 వ సంపుటము, తెలుగు భాషాసమితి, మదరాసు, 1959, పుటలు 36-42.

సింహావలోకనము

ఇట్లు ఇంచుమించు పదిశతాబ్దుల కాలములో విస్తరించిన ఆంధ్రలాక్షణిక రచనలయందలి వైకృతపదసంబంధిచర్చను సమీక్షింపగాదేలిన ముఖ్యాంశముల సంక్షేపస్వరూప మిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. శబ్దజాలవిభజనము సంబంధించినంతవరకు ఆంధ్రలాక్షణికులలో పరిభాషానిర్మాణమునందుగాని, ప్రక్రియానిరూపణము నందుగాని, ప్రతిజ్ఞా నిర్వహణము నందుగాని ఏకవాక్యత మృగ్యము.

2. తత్సమ తద్భవ దేశ్యమను పరిభాషా కల్పనము ప్రాకృత వ్యాకర్తల నుండి ప్రతిదేయము. గ్రామ్యమను మాట ఆలంకారిక నిరూపణము నందలిది యిట అపభ్రంశమయిన భాషా రూపమునకు పర్యాయ పదముగా వ్యవహృతము.

3. సహజాంధ్ర దేశభవము, దేశోద్భవము, శుద్ధాంధ్రదేశ్యము, అన్య దేశజాంధ్రము, అన్యదేశీయము, అచ్చతెనుఁగు, తెలుఁగు మఱుఁగులు - ఇత్యాది పరిభాష ఆంధ్రలాక్షణికుల నూతన కల్పన. ఈ పరిభాషను సృష్టించినవారు తప్ప ప్రాయికముగా రెండవవారు పాటించినట్లు ప్రమాణములు నాస్తి.

4. వైకృతమను పరిభాషను సంస్కృతసమ దేశ్యేతరమను నర్థమున తొలుత వ్యవహరించిన లాక్షణికుడు మంచెళ్ల వాసుదేవకవి. ఆయన వైకృత చంద్రికయే దీనికి ప్రమాణము, ఆచ్ఛికమను సర్థమున ప్రాచీనుల వ్యవహారము. వాసుదేవకవి యీ పరిభాషను ప్రచురపఱిచిన వారు బహుజనపల్లి సీతారామా చార్యులు.

5. వైకృతములకు సమీప మాతృకలను నిర్దేశించుటలోని మతభేదముల ననుసరించి ఆంధ్రలాక్షణికులు రెండు వర్గములు.

సంస్కృత భవములను సంస్కృత ప్రకృతులనుండియు, ప్రాకృతసమ ప్రాకృతభవములను ప్రాకృత ప్రకృతులనుండియు నిరూపించువారు సంస్కృత ప్రాకృత మతానుయాయులు. చింతామణికర్త, బాలసరస్వతి, కాకునూరి అప్ప కవి, మంచెళ్ల వాసుదేవకవి, అహోబలపండితుడు, వేదము పట్టాభిరామశాస్త్రి, పుదూరి సీతారామశాస్త్రి, పరవస్తు చిన్నయసూరి, శ.ర. పీఠికను బట్టి బహుజన పల్లి సీతారామాచార్యులు, కందుకూరి వీరేశలింగము పంతులు, శేషగిరి కుప్ప సయ్యంగారు, వావిలకొలను సుబ్బారావు, తా. వెంకయ్య, మల్లంపల్లి మల్లికార్జున శాస్త్రి, ఉద్యోతినీ వ్యాఖ్యాకర్త పారసంగి రామశాస్త్రి మున్నగు వారీ మతాను యాయులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైకృతములను - సంస్కృతభవ, ప్రాకృతసమ ప్రాకృత భవములను - అన్నింటిని సంస్కృత ప్రకృతుల నుండి నిరూపించువారు కేవల సంస్కృతమతానుయాయులు. మూలఘటిక కేతన, విన్నకోట పెద్దన, అనంతుడు, గణపవరపు వేంకటకవి, వికృతి వివేక కర్త, కూచిమంచి తిమ్మకవి, అడిదము సూరకవి, కిమ్మూరి నరసరాజు, ఏనుగు లక్ష్మణ కవి, కస్తూరి రంగకవి, రావిపాటి గురుమూర్తిశాస్త్రి, కశ్లేపల్లి వరాహ నృసింహ పట్నాయకుడు, వైకృత దీపికనుబట్టి బహుజనపల్లి సీతారామాచార్యులు, నాదెళ్ల పురుషోత్తమ కవి మున్నగు వారీ మతానుయాయులు.

6. సూత్రరచన లోప భూయిష్టము.

ఉదా. 'థర యథాపూర్వవర్ణ శబ్ద ప్రతతికి
నోలిఁగొన్నిటి కాదేశ ముత్వమగును (కవి సం. 3-5) అను సూత్రమునకు లక్ష్యములయిన దుష్టు, ధూర్తు, మూర్ఖు, వృద్ధు, శీతు-లు తద్భవములుకావు.

'అచ్చులకు వత్వమాదేశమగును....' (వైకి. 3-10), అచాంవత్వముదీరితామ్ (కవిజనాంజ. సంజ్ఞా.) సూత్రములకు లక్ష్యములుగానీబడిన అన్నము-వణ్ణము, అశ్వము-వారువము, ఆఖేట-వేఁట, ఉత్కృష్టము-వెక్కసము, ఉష్ణము-వెచ్చ, ఓఢ్ర-వడ్డె అనునవి సరియయినవి కావు. వెక్కసము, వెచ్చ, వేఁట-లు శుద్ధ దేశ్యములు, ఉత్కృష్టము, ఉష్ణము, ఆఖేటముల కివి తద్భవములనుట తప్పు. వారువ మశ్వశబ్దభవము కాదు. వడ్డె, వణ్ణము-లు కేవలము పామరజన ప్రయుక్తములు. కాగా, మీఁది సూత్రములనావశ్యకము. తంతు-త్రాడు. రేఫో భవతి క్వచిత్ (కవిజనాంజ.), రాత్రి-రేయి, వక్త్రి-వాయి. తవర్గస్య యకారస్స్యాత్ (వైకి). ఈ రెండు సూత్రముల లక్ష్యములు దేశ్యములు కావున ఈ సూత్ర రచన నిష్ప్రయోజనము.

7. ఉదాహృత శబ్ద భాగము రకరకములయిన ప్రమాదముల కాకరము.

అ. తత్సమములను తద్భవములుగా ఉదాహరించుట-

ఉదా. కమండలము, కళంకు, కాంచనము, కుంకుమ, కోమటి, చీర, చేల, జంపతి, తపసు, దుష్టు, ధూర్తు, నాటకము, నావ, మనసు, మూర్ఖు, వర్గు, వృద్ధు, శీతు - మొదలైనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ. దేశ్యములను వైకృతములుగా పేర్కొనుట-

ఉదా. అక్కజము, ఇంచు, ఉసుఱు, ఎనుము, ఏనుఁగు, ఒదవు, కటువు, కాడు, కీడు, కుఱుచ, కొడుకు, కోరు, గండి, గాడిద, గుడిసె, గొట్టె, చంక, చిచ్చు, చెఱ, చేయి, తప్పు, తెలుపు, దారి, నక్క, నుదురు, నేరుపు, పసుపు, పాము, పురుగు, పెఱ, ప్రత్తి, పెగ్గడ, ప్రొద్దు, ప్రోలు, బయలు, మొగిలు, రేయి, వాయి, వెన్న, వేసవి, సొగయు మొదలయినవి.

ఇ. అన్యదేశ్యములను వైకృతములుగా ఉట్టంకించుట-

ఉదా. అస్తరు, ఆసరా, ఉలుపా, కచ్చేరీ, కాగిదము, కార్భారి, కుశ్కాయి, గంజాయి, గొంగడి, గోడా, చిరునామా, చెకడా, జరీ, జాగా, టాణా, డమామి, తంబురా, తరాజు, తివాచి, తుపాకీ, దాణా, దివాణము, దుబాసి, నిగా, పద్దు, పాయపోసు, ఫౌజు, బజారు, బయానా, బాకీ, బాజు, మక్కా, లంగరు, లాటీ, సరదారు, సులతాని మొదలయినవి.

ఈ. ఇతర భాషాపదములను వైకృతములుగా పఠించుట -

ఉదా. కన్నడము - అరివాణము, అరుసు, ఏరాళము, తాయి, హెగ్గడి

డచ్చి - పంపరపనస

తమిళము - మోరు

మలయన్ - కప్పలి

ఉ. వాస్తవముగా వైకృతములగువానిని దేశ్యములుగా నిర్దేశించుట-

ఉదా. అకట, అక్కసము, అరఁగు, ఆద, ఆయితము, ఉంకువ, ఉంగరము, ఉన్ని, ఎల్లిదము, ఓహరిసాహరి, గానుగ, గాయము, గొరగ, చిప్పె, చెక్కెము, చెత్త, జక్కి, జట్టి, జవళి, జాటి, జుమ్మఁడు, జెట్టి, జోహారు, డీలు, తద్దె, దచ్చి, నత్తు, పరస, పవ్వళింత, పావడ, పేరంటము, బలిజె, బేసి, మావిరి, రెడ్డి, వేయి, సివము మొదలయినవి.

ఊ. నిసర్గముగా వైకృతములగు వానిని అన్యదేశ్యములుగా నిరూపించుట-

ఉదా. తవర, తావు-మొదలయినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎ. పామరజన వ్యవహారములను ఉదాహృతులుగా నిచ్చుట-

ఉదా. ఆగాత్యము, ఓగాత్యము, వడ్డె, వణ్ణము మొదలయినవి.

ఏ. ప్రకృతి రూపములను తప్పుగాజూపుట-

ఉదా. అకట<అక్క, ఆద<ఆధి, ఇంగలము<అంగారము, కత్తి<ఖడ్గము, కవ్వడి<సవ్యసాచి, గన్నేరు<కరవీర, గవుఁడు<గోండి, గోసంగి<గోహింసక, తావు<స్థల, దేవళము<దేవాలయ-, పావడ<ప్రావార-, బేరులు<వైశ్యులు, వారువము < అశ్వము, వైనము < వ్యాఖ్యానము, సంత<సంకేత - మొదలయినవి.

ఐ. ప్రకృతి రూప భాషను తప్పుగా నిర్దేశించుట-

ఉదా. ఐక్కులు-మాగధీతద్భవమని బాలసరస్వతి (బాలస. సంజ్ఞా. శ్లో. 4, అప్పకవి (అప్ప. పు. 37), అహోబలుడు (అహో. పు. 173). మాగధీ భాషారూపము 'యశ్కే' యని పండితలోక విదితము.

ఒ. సంస్కృతమున లేని అన్యభాషా పదములను సంస్కృత ప్రకృతి యను పేర ప్రదర్శించుట.

ఉదా. ఆర్భటము, కైవారము, జామీ (=జామిపండుకు మూలమట) పన్నీర, పంపరా (=దచ్చివారి పంపరపనసకు ప్రకృతి యట), రహట, హేరాళము మొదలయినవి.

ఓ. కొన్ని రూపముల విభాగ నిర్దేశము పట్ల మత భేదములు-

ఉదా.

అయ్య - వైకృతమని శబ్దరత్నాకరము (పు. 46)
దేశ్యమని త్రిలింగ లక్షణశేషము (పు. 20).

జడ - తత్సమమని వేదము పట్టాభిరామశాస్త్రి, చిన్నయసూరి; తద్భవమని అప్పకవి (అప్ప. 2-127).

జముఁడు - తత్సమమని బాలసరస్వతి, అప్పకవి, అహోబలపతి, చిన్నయసూరి, సీతారామాచార్యులు;
తద్భవమని కేతన, తిమ్మకవి, గ. వేంకటకవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోవి - దేశ్యంపు తెనుఁగని కేతన (ఆం. భా. భూ. 25).
అన్యదేశజమని అప్పకవి (అప్ప. 1-109).
అన్యదేశ్యమని శ.ర., వెంకయ్య, సులభ వ్యాకరణము.
దేశ్యమని వజ్ఝల (బాలవ్యాకరణోద్ద్యోతము).

సరి - వైకృతమని శబ్దరత్నాకరము (పు 1077)
దేశ్యమని త్రిలింగలక్షణ శేషము (పు 18)

సెట్టి - వైకృతమని శబ్దరత్నాకరము (పు. 1099)
దేశ్యమని త్రిలింగలక్షణశేషము (పు. 20).

తద్భవములు - అలఘు రేఫము-

అ. తద్భవములం దలఘు రేఫము కలదన్నవారు.

1. మంచెళ్ళ వాసుదేవకవి. 'ఖరఖేలస్యగురురేఫస్య స్యాత్' ఖర-కలుకు, వైకృత చంద్రిక (తాళపత్రప్రతి).

2. అహోబలపతి. 'నసుయడి పాటు శబ్దస్య తద్భవత్వం తర్హి గురు రేఫః కథమితి చేత్ నైషదోషః. ఉక్కెఱ, కలుకు, మొఱకు ఇత్యాది తద్భవేష్వపి తచ్ఛ్రవణాత్ (అహో. పు. 308).

3. ఓగిరాల రంగనాథకవి. 'బండిఱాలు తద్భవములందుఁగానఁబడు' (ద్విరేఫ వర్ణ దర్పణము, 3-108).

4. బ. సీతారామాచార్యులు. 'తద్భవములందును నలఘు రేఫముగలదు' (త్రిలింగ లక్షణశేషము, సంజ్ఞా 9.) 'పెఱ. వై.స. అన్యము.... (ఇట్లు పెఱ, చెఱ ఇత్యాద్యనేక శబ్దముల యందు శకట రేఫము కనఁబడుచుండఁగా చిన్నయ సూరిగారు "శకటరేఫము తత్సమ తద్భవములందు లేదు" అని చెప్పుటకు అభిప్రాయమేమో తెలిసినది కాదు)' - శబ్దరత్నాకరము, 1885 ముద్రణము, పుటలు 712,713.

5. కల్లూరి వేంకటరామశాస్త్రి. "ఇట్లు శకట రేఫంబు నునికికిఁగవుల యనాది ప్రయోగ ప్రవాహమే గతిగాఁదోఁచుచున్న"దని శకట రేఫ పక్షమవలంబించిరి (బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక, పు. 15).

6. మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారికిని తద్భవములందు అలఘురేఫము కలదనుట అంగీకార్యము (ఆంధ్రభాషానుశాసనము, ప్రథమ భాగము, పు. 23).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. ఆం.భా. చ. కారులకును శ.ర. మతము సమ్మతము (ఆంధ్రభాషా చరిత్రము, పుటలు 275, 276).

8. "పల్కఁబడి కమనీయంబగుటం జేసియె తద్భవంబులందు నలఘురేఫము సంక్రమించిన"దని గాణపతసూత్ర వివరణకర్త (పు. 31.)

ఆ. తద్భవములందు అలఘురేఫములేదను పక్షము వారు-

1. గణపవరపు వేంకటకవి. "....తద్భవములనొప్పను.... రేఫలై...." (రేఫనిర్ణయ తారావళి).

2. కాకునూరి అప్పకవి. "....క్రియాపదముల తుదలను సంస్కృత పదములందును దద్భవములయందును బకారములు లేవు...." (అప్ప. 2-196 బకారసీస మాలిక).

3. చిట్టకవి వేంకటార్యుడు. "....తద్భవంబుల-రేఫగాని శకట రేఫ గాదు" (కూచిమంచి తిమ్మకవిచే నుదాహృతము)

4. కూచిమంచి తిమ్మకవి.[18]

'పదము మొదలు నిడుదతుదిఁ దద్భవంబుల
రేఫకాని శకట రేఫ కాదు
నిక్కమనుట సుగుణనిధి చిట్టి వేంకటా
ర్య వరుఁడు నుడివె నది పలుకక్కె' (సర్వ.ల.సా.సం. 3-10).

'పదము మొదల నిడుదతుది గురురేఫలు
గలిగియుండుఁ గృతుల గాటముగను

18. 'తిమ్మకవిగారు పై వెంకటార్యుని మాట విశ్వసింపక తమ సర్వ.ల.సా.సం. శకట రేఫ ప్రకరణమునందు.... త్రోసివేసిరి' అని బా.గు.ప్ర. కారులు వ్రాయుట ప్రామాదికము (చూ.బా.గు.ప్ర.పు. 15). తిమ్మకవి తొలి పద్యమును మాత్రము చూచిన వేంకటార్యుని మతము నిరాకృతమయినట్టు కనఁబట్టును. కాని, తరువాత పద్యము పదము మొదల, నిడుద తుదిని, తద్భవముల - అను మూఁడింటిలో మొదటి రెండింటినే త్రోసి రాజనుట జరిగినది. తద్భవములయందు శకటరేఫము లేదనుట తిమ్మకవికి సమ్మతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలియ వలయు దీని తెలుఁగెల్ల సుకవులు
తేట పఱుతు వినుము త్రిపుర మథన' (పైది 3-11) అని
పదము మొదలనిడుద తుదిని గురురేఫలు కృతులలో నుండునని తిమ్మకవి
సవరణ. తద్భవ ప్రసక్తినెత్తనందున తత్సమ సంబంధియగు వేంకటార్య
మతము తిమ్మకవికి సమ్మతమని నిర్ధారించుట సుసంగతము.

5. అదిదము సూరకవి 'తద్భవములఁదవిలిన యారేఫ రేఫగాని శకట రేఫగాదు' (కవి సం. 2-1).
శ్రీ-సిరి, స్మరుండు-మరుండు, అప్సరస-అచ్చర, కర్పూరము - కప్పురము, నిర్భరము-నిబ్బరము, స్థిరము-తిరము,........
ఆశ్చర్యము-అచ్చెరువు.... ధర్మము-దరమము ఇట్టి తద్భవముల మీఁద వచ్చిన రేఫలు శకట రేఫలుగావు' (పైది. 2-2)
6. భారతము లక్ష్మీపతి. 'శకట మతద్భవ మతత్సమమ్' (శకట రేఫనిర్ణయము, పు. 46).
7. పరవస్తు చిన్నయసూరి. 'శకటరేఫము తత్సమ తద్భవములందు లేదు' (చూ. బాలవ్యా. సంజ్ఞా. సూ. 18)
8. పాపినేని అబ్బాయి నాయుడు. 'శకటరేఫము తత్సమ తద్భవము లందు లేదు' (ఆంధ్ర వ్యాకరణ సంగ్రహము, పు. 6).

తద్భవము లందలఘురేఫము కలదను వారుదాహరించిన శబ్దములలో పెక్కులు దేశ్యములు. తక్కిన తద్భవములు శకటరేఫ ఘటితములనుటకు ప్రామాణికములును నిర్ధారకములునునగు ప్రయోగములు మృగ్యము. కావున తద్భవములందు అలఘురేఫము లేదనుట సిద్ధాంతము.

ప్రాచీన ద్రావిడ భాషలో శకటరేఫము లేదని ద్రావిడ భాషా పరిశోధకు లంగీకరించిన యంశము[19]. ప్రాచీన ద్రావిడ భాషయందలి దంతమూలీయ స్పర్శ (alveolar plosive) మగు త కారమె అజ్మధ్యముగా అద్విరుక్తత యందు శకటరేఫము (దంతమూలీయ కంపితము (alveolar trill) గను, అపదాది ద్విరుక్తత యందు తెలుగున '-ట్-' గను; కన్నడమున -'త్త-' గను,

19. Bh. Krishnamurti, TVB, p. 44.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమిళ, మలయాళముల '-ఱ్ఱ్-' (దీని యుచ్చారణము -'ట్ర్'-) గను పరిణతి నందినదని వేత్తల మతము.

తె.	క.	త, మ.
చుట్టు	సుత్తు	చుఱ్ఱు (= చుట్రు)
పట్టు	పత్తు, హత్తు	పఱ్ఱు (= పట్రు)
పెట్టు	పెత్తు, హెత్తు	పెఱ్ఱు (= పెట్రు)
ముట్టు	ముత్తు	ముఱ్ఱు (= ముట్రు)

నన్నయకాలముదాక దంతమూలీయ తాడిత (alveolar flap) మగు సాధురేఫముతో గలియక వేఱుగా మసలుచు వచ్చిన శకటరేఫము నన్నయానంతరము సాధురేఫముతో సాయుజ్యమందినది. ప్రాచీన ద్రావిడ భాషలో లేదు; గ్రాంథికవాదుల 'చాదస్తపు' వ్రాతలలో తప్ప ఆధునికాంధ్ర భాషలో లేదు. అనగా 'నడుమంతరము'గావచ్చి 'నడుమంతరము' గానే అదృశ్యమయినది. వచ్చుట పోవుట యట్లుండనిండుగాని, వర్ణ వ్యవస్థపై దృఢ విశ్వాసముగల లాక్షణికులకు పెద్ద బెడదను తెచ్చిపెట్టినది. కొందఱమతమున అచ్చాంధ్రవర్ణ సమామ్నాయమున శకటరేఫమునకు పృథగ్గణనము సైతము శూన్యము. వర్ణ సమామ్నాయ కథితము కాని ఈ శకటరేఫమనిన కవులకు గుండెదిగులు, లాక్షణికులకు తెగని తగవు. ప్రాచీనవాసన సడలక, నవీనాభ్యాసము అబ్బక చాల మంది కవులు ర, ఱ - వర్ణముల సాంకర్యమునకు హేతుభూతులయిరి. ఈ వర్ణసాంకర్యమును తొలగించి వర్ణముల భిన్నత్వమును పునఃప్రతిష్ఠాపన సేయ వలయునని రేఫ ఱకార నిర్ణయ మాలికలు, ద్విరేఫ వర్ణ దర్పణములు, రేఫ ఱకార చంద్రికలు ఎన్నెన్నో అవతరించినవి. కాని, సముద్రపు లోతులను చూడవలయునని సముద్రములో మునిగిన ఉప్పుబొమ్మ పగిది వీని ప్రయత్నములు వృథాయయినవి. రేఫసాంకర్యము చేసిన కొన్ని మహాకవిప్రయోగములను తప్పనుటకు మనసొప్పక ఆయాతావులలోని ఆయాపదములు ఉభయరేఫఘటితము లని సమ్మతించి లాక్షణికులు ఈ అవ్యవస్థను మఱింత క్లిష్టమొనర్చిరి. తాను దూర సందు లేదు మెడకు డోలొకటి అన్నట్లు, ఉన్నపదములలో తన ఉనికిని గట్టిగా నిలువబెట్టుకొనలేని శకటరేఫము, తద్భవ పదములయందు సైతము తన యంబేద దొరతనమును చెలాయించినదనుట పట్టి బీదమాట. చిరునామా, తంబూరా, పైజారు, బజారు, మైజారు, హజారము - మొదలయిన అన్యదేశ్యములను కూడ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిబునామా, తంబుడా, పైజాలు, బజాలు, మైజాలు[20], హజాలము - అని యిట్లు శకటరేఫ ఘటితములుగా పఠించుట శకటరేఫ సంబంధియయిన వెఱ్ఱికి పరాకాష్ఠ. అది విషయాంతరము.

9. తద్భవ ప్రక్రియపై ప్రత్యేక దృష్టినుంచి పరిశ్రమించినవారు-

మొదటివాడు వైకృత చంద్రికా కారుడగు మంచెళ్ళ వాసుదేవకవి. షడ్విధ ప్రాకృతములనుండియు అనేకోదాహరణముల నొసంగి ప్రక్రియను విపులముగా ప్రదర్శించుట వాసుదేవకవి విశిష్టత. కవి సంశయ విచ్ఛేదకారుడు అడిదము సూరకవి రెండవవాడు. కవి సంశయవిచ్ఛేదము నందలి తృతీయ తరంగ మంతయు నేతత్ప్రక్రియాప్రదర్శకము. తప్పులో ఒప్పులో విశేషోదాహరణ ముల జూపెట్టుట సూరకవి విలక్షణత. సూరకవి ప్రక్రియను సూత్రోదాహరణ సహితముగా యథాక్షరమనుసరించి సంస్కృతీకరించినవాడు కవిజనాంజనకారుడు కిమ్మూరి నరసరాజు మన యంచనాలో మూడవ మూర్తి. ఈ మూర్తిత్రయమున మొదటివాడు సంస్కృత ప్రకృతులతోపాటు ప్రాకృత ప్రకృతులను సైతము ప్రదర్శింపగా, తక్కిన యిరువురును సంస్కృత ప్రకృతులను నిరూపించు టతో సంతృప్తిపడిరి. పట్టికారూపమున వైకృతములను వేయాలులను ప్రదర్శించిన వారిద్దరు. వైకృత దీపికాకర్త బహుజనపల్లి సీతారామాచార్యులు, పురుషోత్తమ కవీయ కర్త నాదెళ్ళ పురుషోత్తమ కవి. వజ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రి, గంటి జోగి సోమయాజి ప్రభృతులు చారిత్రక దృష్టితో ఈ విభాగమును వివేచించిన విద్వత్పరిశోధకులు.

10. పరిగణింప దగినంత కృషి కాకపోయినను వైకృతములందలి అర్థ విపరిణామమును గురించి రేఖామాత్ర సూచనను గావించిన ఘనత బహుజనపల్లి సీతారామాచార్యులు గారిది.

20. 'శ్రీనాథయుగము - అన్యదేశ్యములు', ఆంధ్రప్రదేశ్ పత్రిక, హైదరాబాదు, జూలై, 1963, పుటలు 24-25.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధ్వనిపరిణామ చరిత్రము

వైకృతపద నిర్వాహక వర్ణములు-స్థానకరణ ప్రయత్న వివరణము

ప్రస్తావన

ఆహార స్వీకారమునందును, శ్వాస వ్యాపారమునందును ముఖ్య పాత్రము నిర్వహించు కొన్ని శారీరకావయవములనే ధ్వన్యుత్పత్తి వ్యాపారము నందును వినియోగించుకొనుట మానవుని విశిష్టత. ఈ యీ అవయవముల సహజ వ్యాపారము శ్వసన క్రియయు, ఆహార స్వీకారమును. సాంక్రామిక వ్యాపారము భాషాధ్వన్యుత్పత్తి. అనగా శ్వసనక్రియాదికము ముఖ్యవృత్తి, ధ్వన్యుత్పత్తి గౌణవృత్తియని తాత్పర్యము. భాషింపబడునది కావున భాష. ఇది యుచ్చారణమునేగాక శ్రావణమును. చాక్షుషమగు రూపము ప్రస్తుత చర్చలో నప్రస్తుతము. శ్రవణేంద్రియపరముగాకంటె, వాగింద్రియపరముగా భాషా ధ్వనులను వర్గీకరించుట సుకరము. ప్రాయికముగా శ్వాసకోశములనుండి వాయు నిర్గమనము జరుగునపుడు ఆస్యాంతర్బహిర్భాగముల యందలి ధ్వన్యుత్పత్తి అవయవముల చలనాదికము వలన భాషాధ్వను లుచ్చరితములగుట సాధారణము. ధ్వన్యుత్పత్తి క్రమమునందు స్థానకరణ వివేకము చాల ప్రధానము. జిహ్వాదులు ధ్వన్యుత్పత్తికరణము [articulator) లు, తాల్వాదులు ధ్వన్యుత్పత్తి స్థానము (Point or region of articulation) లు. స్థానకరణములతోపాటు ప్రయత్నము (method of articulation) ను సమ ప్రాధాన్యము కలది. వైకృతపద భాగమునకు సంబంధించినంతవరకు తెలుగునందలి ధ్వనుల స్థాన, కరణ, ప్రయత్నములను నిరూపించి వాని వర్ణత్వమును స్థాపించుటకీ యెత్తుగడ.

వర్ణనిర్ణయము

అచ్చతెనుగునకు వర్ణములు అ,ఐ-లతో కలిపి ముప్పదినాలుగు. 'షట్ త్రింశదత్ర తేఽన్యేచాను ప్రవిశంతి శబ్దయోగవశాత్' అని ఆంధ్రశబ్దచింతామణి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిప్రాయము. 'సప్తత్రింశ దిహాన్యేచాను ప్రవిశంతి శబ్దయోగవశాత్' అని చింతామణి సూత్రమునకు అప్పకవి అంగీకరించిన పాఠాంతరము. తెనుగునకు వర్ణములు ముప్పది యాఱని సూరి. ఏతత్సంబంధములయిన వాదప్రతివాదములతో నిమిత్తములేక వైకృత పదనిర్వాహకములగు వర్ణముల చరిత్రము మాత్ర మిట సంక్షేపరూపమున నిరూపితము. తెలుగునందలి వర్ణములలో స్వరవర్ణములు (vowels) పండ్రెండు మాత్రము. ఇవి సమానాక్షరము (simple vowel) లనియు, సంధ్యక్షరము (diphthong) లనియు ద్వివిధము. అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ, ఎ,ఏ,ఒ,ఓ-లు పదియును సమానాక్షరములు, ఐ,ఔ-లు రెండును సంధ్యక్షరములు. అ,ఇ,ఉ,ఎ,ఒ-లు ఈ అయిదును హ్రస్వములు, ఆ,ఈ,ఊ,ఏ,ఓ-లు ఈ అయిదును దీర్ఘములు. ఇ,ఈ,ఎ,ఏ-లు నాలుగును తాలవ్యములు, తక్కినవి తాలవ్యేతరములు. ఉ,ఊ,ఒ,ఓ-లు నాలుగును ఓష్ఠ్యములు, తక్కినవి నిరోష్ఠ్యములు. అచ్చులన్నియును అస్పృష్టములు, అల్పప్రాణములు, నాదతమములు. క,గ,చ,జ,ట,డ,ణ, త,ద,న, ప,బ,మ, య,ర,ఱ,ల,శ,ఴ,వ,స,హ-లు వంజ్యనములు. సంపూర్ణ స్పృష్టములు, నేమ స్పృష్టములు, ఈషత్ స్పృష్టములు అని వ్యంజనములు త్రివిధములు. కొందఱమతమున 'జ' కారమును దేశ్యాంధ్రవర్ణము[1]. సంగ్రహముగా మీదివర్ణముల యనువర్ణనమిది.

స్వరములు

అ = తాలవ్యేతర సంపూర్ణవివృతస్వరము (Complete open non-front). మృదుతాలువు (velum) ముందుభాగము స్థానము, జిహ్వాపృష్ఠము (dorsum) ముందుభాగము కరణము, స్థానకరణముల గరిష్ఠ దూరావస్థితి యందుచ్చరితము కావున అస్పృష్టము, నిరోష్ఠ్యము, అల్పప్రాణము, నాదము, హ్రస్వము. కంఠ్యమని సంస్కృత వ్యాకర్తలు.

ఆ = అన్నియు పైయట్లు; కాలభిన్నమగు దీర్ఘతమాత్రమిందు విశేషము.

ఇ = సంపూర్ణ సంవృతాగ్రస్వరము (high front unrounded vowel) కఠిన తాలువు స్థానము, జిహ్వామధ్యము కరణము. స్థానకరణముల గరిష్ఠ సమీపావస్థితియం దుచ్చరితమయినను అస్పృ

1. Bh. Krishnamurti, TVB, pp. 1,2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ష్టము. తాలవ్యము, నిరోష్ఠ్యము (విస్తారితము spread), అల్పప్రాణ నాదము, హ్రస్వము.

ఈ = పైయట్లు; దీర్ఘత విశేషము.

ఉ = సంపూర్ణసంవృత పృష్ఠస్వరము (high back rounded vowel) మృదుతాలుపృస్థానము, జిహ్వామూలము కరణము, స్థానకరణముల గరిష్ఠ సమీపావస్థితి యందుచ్చరితము, స్థానకరణముల స్పర్శ లేనందున అస్పృష్టము, ఓష్ఠ్యవర్తులీకృత స్వరము (rounded vowel) అల్పప్రాణము, నాదము, హ్రస్వము.

ఊ = పైయట్లు; దీర్ఘత విశిష్టత.

ఎ = అర్థసంవృత విస్తారిత తాలవ్యస్వరము (half close unrounded front vowel) స్థానకరణములు ఇకారమునకువలె, అల్పప్రాణము, నాదము, హ్రస్వము.

ఏ = పైయట్లు; దీర్ఘత విశేషము. కంఠతాలవ్యమని సంస్కృతీయులు. సంస్కృతములో నిది సంధ్యక్షరముగా పరిగణితము. ద్రావిడమున సమానాక్షరముగా సంభావ్యము. కాలపరిమాణ భిన్నతచే 'ఎ' యను సమాక్షరమునకు దీర్ఘరూపము.

ఒ = అర్థసంవృతౌష్ఠ్యస్వరము (half close back rounded vowel) స్థానకరణములు ఉకారమునకువలె; అల్పప్రాణము, నాదము, హ్రస్వము.

ఓ = పైయట్లు, దీర్ఘత విశేషము. కంఠోష్ఠ్యమని సంస్కృత వ్యాకర్తలు. సంస్కృతములో నిది సంధ్యక్షరముగా సంభావితము. ద్రావిడమున సమానాక్షరము, కాలపరిమాణ భిన్నతచే 'ఒ' అనుదానికి దీర్ఘ రూపము.

ఐ, ఔ = ఈ రెండును సంధ్యక్షరములు. అయ్, అవ్-అన్నవి క్రమముగా వీని పూర్వరూపములు. ద్విస్థానీయములు కావున సంధ్యక్షరములను పరి భాషా శాస్త్రీయము. ఐ కంఠతాలవ్యమనియు, ఔ కంఠోష్ఠ్యమనియు, ఏ, ఓ-లు ప్రశ్లిష్టసంధ్యక్షరములనియు, ఐ, ఔ-లు విశ్లిష్టసంధ్యక్షర ములనియు సంస్కృతవ్యాకర్తల నిరూపణము. ఏ, ఓ-లు క్షీరోదక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్యాయమునను, ఐ, ఔ - లు ప్రాంసూదకన్యాయమునను ప్రవర్తిల్లు చున్నవని భారతీయ లాక్షణికుల ఆలంకారికోక్తి. ఐ, ఔ-లు మాత్రమే సంధ్యక్షరములనియు, ఏ, ఓ-లు సంస్కృతమున చారిత్రక సంధ్యక్షరములు (Historical diphthongs)అనియు నవ్యుల సమన్వయము.

వ్యంజనములు

'పూర్తిగాఁగాని కొంతవఱకుఁగాని కృకాగ్రము నుండి మీఁది భాగమున నెచ్చటనైనను వినదగిన యొఱపిడిగాని, సశబ్దస్ఫోటనముగాని గలిగి నాదాత్మకముగా గాని, నాద విరహితముగాగాని యుండునట్టి ధ్వనులు'[2] వ్యంజనములు. క, గ, చ, జ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ - లు వర్గీయములు, స్థాన కరణముల సంపూర్ణస్పర్శ కలది కావున సంపూర్ణ స్పృష్టములు. య, ర, ఱ,ల, ళ, ఴ, వ-లు అంతస్థములు. స, హ లూష్మములు. నాదతంత్రులు (Vocal cords) దూరావస్థితియందున్నపుడు ఉచ్చరితములగు ధ్వనులు శ్వాసము (Unvoiced)అనియు నాదతంత్రులు సమీపావస్థితి యందున్నపుడు ఉచ్చరితములగు ధ్వనులు నాదము (voiced) అనియు విజ్ఞులవివేచనము.

క = జిహ్వామూల హనుమూలీయ శ్వాస స్పర్శము(unvoiced unaspirated dorso-velar stop) హనుమూల జిహ్వామూలములు క్రమముగా స్థానకరణములు. స్పర్శ ప్రయత్నము, శ్వాసము, అల్పప్రాణము. కవర్గీయములు కంఠ్యములని సంస్కృత వ్యాకర్తల పరిగణనము.

గ = జిహ్వామూల హనుమూలీయ నాదస్పర్శము (Voiced unaspirated dorso-velar stop), స్థానకరణాదికములు పైయట్లు, నాదత మాత్రము విశేషము.

చ = తాలవ్య స్పృష్టోష్మ శ్వాసము (Unvoiced unaspirated palated affricate). కఠినతాలువు స్థానము, జిహ్వామధ్యము కరణము. స్పృష్టోష్మప్రయత్నము. అల్పప్రాణము, శ్వాసము. స్థానకరణముల సంపూర్ణస్పర్శవలన తత్పశ్చాద్భాగమున నగు వాయుస్తంభన కాల

2. Noel Armfield, General Phonetics, p. 8, quoted by G.J. Somayaji, *aan.hrabh.aSavikaasamu*, P.280, fn. 3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున స్పర్శలక్షణమును, వాయుస్ఫోటన కాలమున ఊష్మతాలక్షణము గల ధ్వనులు స్పృష్టోష్మములు. చవర్గీయములు తాలవ్యములని సంస్కృతీయులు.

జ = తాలవ్యస్పృష్టోష్మనాదము (voiced unaspirated palatal affricate) స్థానకరణాదికములు పైయట్లు. నాదత దీని విశిష్టత. చజలు రెండింటికి దంత్య చ, జ - చ, జ - లు సవర్ణములు (allophones) అని పరిశీలకుల నిర్ణయము. పరస్పర పరిపూరక సన్నివేశములయందు వ్యాప్తి (complementary distribution)ని కలిగియుండుట వలన నివి సవర్ణములు.[3] తాలవ్యస్వరములు (front vowels or palatal vowels) తో కూడినపుడు తాలవ్యములుగను, తాలవ్యేతర స్వరముల (non - front vowels) తో కూడినపుడు దంత్యములుగను ఇవి ఉచ్చరితములగుట స్పష్టము.

ట = మూర్ధన్యశ్వాసస్పర్శము (unvoiced unaspirated retroflex stop) మూర్థము స్థానము, ప్రతివేష్టిత జిహ్వాగ్రము కరణము, స్పర్శ ప్రయత్నము, అల్పప్రాణము, శ్వాసము.

డ = మూర్ధన్యనాదస్పర్శము (voiced unaspirated retroflex stop). స్థానకరణాదికములు పైయట్లు. నాదత దీని విశిష్టత.

ణ = మూర్థన్యాను నాసికము (retroflex nasal), స్థానకరణాదికములు పైయట్లు. అనునాసిక ప్రయత్నము అల్పప్రాణము, నాదము. అనునాసిక ధ్వనుల నుచ్చరించు పక్షమున వాయుస్ఫోటనకాలమున నాసికారంధ్రము ద్వారమున అధికముగా వాయు నిర్గమనము జరుగుట అనునాసిక ప్రయత్నము.

త = దంత్యశ్వాస స్పర్శము (unvoiced unaspirated dental stop). పైదంతముల వెనుకభాగము స్థానము, జిహ్వాగ్రము కరణము, స్పర్శ ప్రయత్నము, అల్పప్రాణము, శ్వాసము.

ద = దంత్యనాదస్పర్శము (voiced unaspirated dental stop) స్థానకరణాదికములు పైయట్లు, నాదత విశిష్టత.

3. Bh. Krishnamurti, TVB, P. 2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న = దంతమూలీయానునాసికము (alveolar nasal) ఊర్ధ్వదంతమూలము లేక వర్త్స్యము (tooth ridge, alveolar region) స్థానము, జిహ్వాగ్రము కరణము, అనునాసిక ప్రయత్నము, అల్పప్రాణము, నాదము. దంత్యాను నాసికమని సంస్కృత వైయాకరణుల నిశ్చయము. ఆంధ్రవ్యాకర్తలును దంత్యాను నాసికమని పేర్కొనుట గీర్వాణవ్యాకరణ మర్యాదానుసరణము. దంత్యస్పర్శముల తోడి సంయుక్తతయందు పూర్వ వర్ణమగు పక్షమున మాత్రమిది దంత్యానునాసికముగా నుచ్చరితము. తక్కిన తావుల - పదాదియందున, అజ్మధ్యముగను, ద్విరుక్తతయందును దంతమూలీయాను నాసికముగా నుచ్చరితము. తెలుగున నిట్లు పరస్పర పరిపూరక వ్యాప్తికలదగుటచే దంత్యానునాసికమును దంతమూలీయాను నాసికమునకు సవర్ణము (allphone)గా నంగీకరించుట యుక్తియుక్తము.

ప = ఉభయోష్ఠ్యశ్వాస స్పర్శము (unvoiced unaspirated bilabial stop), మీది పెదవి స్థానము, క్రింది పెదవి కరణము, స్పర్శ ప్రయత్నము, అల్పప్రాణము, శ్వాసము, సంస్కృతీయుల మతము దీనికి సంవాదకము.

బ = ఉభయోష్ఠ్య నాదస్పర్శము (voiced unaspirated bilabial stop). స్థానకరణాదికములు పైయట్లు, నాదత విశిష్టత.

మ = ఉభయోష్ఠ్యానునాసికము (bilabial nasal), స్థానకరణాదికములు పైయట్లు, అనునాసిక ప్రయత్నము, అల్పప్రాణము, నాదము.

య = తాలవ్యాంతస్థము (palatal semi-vowel), కఠినతాలువు స్థానము, జిహ్వామధ్యము కరణము. ఈషత్ స్పృష్టము, అల్పప్రాణము, నాదము. ఈషత్ స్పృష్టములు దుఃస్పృష్టములని కొందఱ వ్యవహారము.

ర = దంతమూలీయతాడితము (alveoler flap). ఊర్ధ్వ దంత మూలము స్థానము, జిహ్వాగ్రము కరణము. తాడిత ప్రయత్నము, అల్ప ప్రాణము, నాదము. దీనిని మూర్ధన్యముగా ఆంధ్ర వ్యాకర్తలు పరిగణించుట పాణినీయమత ప్రభావమువలన.[4] ప్రాతిశాఖ్యలయందును, పాణినికి

4. 'స్యుః మూర్ధన్యా ఋటురషాః' పాణినీయ శిక్షా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచీనములగు శిక్షలయందును రేఫము దంతమూలీయముగానే పరిగణితము.[5] పాణిని మతానుయాయులు దీనిని మూర్ధన్యమనుట ఏతద్యుగీనమగు విశిష్ట మాండలిక రీతిని వ్యక్తపఱచు ఉచ్చారణ ప్రభావమూలమున కానోపు. రేఫము దంత్యమనుట యుక్తమని కొందఱు ఆధునికులు.[6]

ఱ = దంతమూలీయకంపితము (voiced alveolar trill). స్థానకరణాదికములు సాధురేఫమునకనుప్రాసము. కంపిత ప్రయత్నముగలది కావున కంపితము. ప్రాచీన ద్రావిడభాషలోని దంతమూలీయస్పర్శ వర్ణము (alveolar stop) నకు ఇది పరిణత వర్ణమని తత్త్వ జిజ్ఞాసువుల నిరూపణము. తమిళ వ్యాకర్తల పరిగణనమున నిది పృథగ్వర్ణము. కొందఱాంధ్ర వ్యాకర్తల నిరూపణమున దీనికి ప్రథృగ్గణనము లేదు. వీరి దృష్టిలో సాధురేఫమునకు అల్పభేదమగు రూపము.

ల = దంతమూలీయ పార్శ్వికాంతస్థము (alveolar lateral) ఊర్ధ్వదంతమూలము స్థానము, జిహ్వాగ్రము కరణము. పార్శ్వికప్రయత్నము, అల్పప్రాణము, నాదము. నాలుకయొక్క యొకపార్శ్వమునగాని, ఉభయపార్శ్వములగాని వాయు నిర్గమనము జరుగుట పార్శ్వికప్రయత్నము. దంత్యమని ఆంధ్రలాక్షణికులనుట సంస్కృత వ్యాకరణప్రభావమునకు చిహ్నము.

ళ = మూర్ధన్యపార్శ్వికాంతస్థము (retroflex lateral) మూర్ధము స్థానము. ప్రతివేష్టితజిహ్వాగ్రముకరణము, పార్శ్వికప్రయత్నము, అల్పప్రాణము, నాదము.

ఴ = మూర్ధన్యపార్శ్వికాంతస్థోష్మము (voiced retroflex lateral fricative) మూర్ధము స్థానము. ప్రతివేష్టిత జిహ్వాగ్రము కరణము. పార్శ్వికప్రయత్నమును ఊష్మప్రయత్నమును యౌగపద్యముగ కల విశిష్టవర్ణము. అల్ప

5. 'రోదన్తమూలే' శుక్లయజుర్వేదప్రాతిశాఖ్య. అధ్యా. 1, సూ. 68. 'రేఫే జిహ్వాగ్ర మధ్యేన ప్రత్యగ్దన్తమూలేభ్యః' తైత్తిరీయ ప్రాతిశాఖ్య. అధ్యా. 2, సూ. 41.

6. పఱ్ఱుల చిన సీతారామస్వామి శాస్త్రి, ద్రావిడభాషాపరిశీలనము, పు. 80.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణము, నాదము. ప్రాచీనద్రావిడ భాషలో అపదాదియందే దీనికి వ్యాప్తి. ఆంధ్రశాసనభాషలో పదుమూడవశతాబ్దము దాక చెదరు చెదరుగా వ్యవహృతము. ప్రామాణికభాషలో నన్నయ కాలము నాటికే వ్యవహార విదూరమని తత్త్వప్రవణుల నిర్ధారణము.[7]

వ = ఉభయోష్ఠ్యాంతస్థము (bilabial semi vowel) మీది పెదవి క్రింది పెదవి వరుసగా స్థానకరణములు. ఈషత్ స్పృష్టము, నాదము, అల్ప ప్రాణము. దంతోష్ఠ్య (lobio-dental) మని సంస్కృతీయులు, ఆంగ్లేయులు. సంస్కృతాంధ్రములయందలి 'వ' అంతస్థమని ప్రాచీన మర్యాద. ఆంగ్లమునందలి 'v' ఊష్మము (fricative) అని వేత్తల మతము. ఆంగ్లమునందలి 'w' ఉభయోష్ఠ్యము, తెలుగు నందలి 'వ' కు ఉచ్చారణక్రమమున సమీపము. దీని దంతోష్ఠ్యత్వము తెలుగులో సవర్ణతా లక్షణము. ఇదియును సాగరాంధ్రసీమల విశిష్టమాండలిక రీతి, విశేషించి అర్వాక్కాలికము.

స = దంతమూలీయోష్మము (alveolar fricative) దంతమూలము స్థానము. జిహ్వాగ్రము కరణము. ఊష్మప్రయత్నము. స్థానకరణముల నడిమి ఇఱుకు దారినుండి శ్వాసవాయువు ఒత్తిడితో నిర్గమించుట ఊష్మ ప్రయత్నము. ప్రాచీన ద్రావిడభాషలో ఈ వర్ణము లేదని పరిశీలకుల యభిప్రాయము. కర్ణాటాంధ్రాది భాషలలోని దీని యునికి ఏతద్భాషల నూతనరీతి (innovation)కి తార్కాణము.[8] ఆర్యభాషలతోడి సంసర్గ సంబంధము వలన ఘటితశబ్దములు ఆంధ్రమున పెక్కులుపయుక్తము.

హ = కంఠమూలీయోష్మము (glottal aspirate). కంఠమూలము స్థానము, జిహ్వాపృష్ఠము కరణము. ఊష్మప్రయత్నము, మహాప్రాణము, శ్వాసము.[9] కంఠ్యమని సంస్కృతీయులు.

7. For full particulars vide : Bh. Krishnamurti, 'Proto - Dravidian *z', Indian Linguistics, Turner Jubilee vol. I, Poona, 1958, pp. 259-293.

8. P. S. Subrahmanya sastri, Comparative Grammar of the Tamil language, 1947, pp. 69, 70.

9. 'ఆంధ్రభాష-హకారాదిపదములు', 'ఆంధ్రప్రదేశ్' పత్రిక, హైదరాబాదు, 1964 ఏప్రిల్, మే నెల సంచికలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాకృతసమములును అనాంధ్ర వర్ణఘటితములునునగు కొన్ని వైకృతములలో ఖ, ఘ, ఝ, ఠ, ఢ - లు కన్పట్టుచున్నవి. వానియనువర్ణనమిట్లు:

ఖ = జిహ్వామూల హనుమూలీయ శ్వాస స్పర్శము (unvoiced aspirated dorso-velar stop)స్థానకరణాదికములు తక్కిన క వర్గీయములకువలె. మహాప్రాణము, శ్వాసము.

ఘ = జిహ్వామూల హనుమూలీయ నాదస్పర్శము (Voiced aspirated dorsovelar stop) స్థానకరణాదికములు తక్కిన కవర్గీయములకు వలె. మహాప్రాణము, నాదము,

ఝ = తాలవ్య స్పృష్టోష్మము(Voiced, aspirated, Palatal, fricative) స్థానకరణాదికములు తక్కిన చ వర్గీయములకువలె. మహాప్రాణము, నాదము.

ఠ = మూర్ధన్యశ్వాసస్పర్శము(unvoiced, aspirated, retroflex, stop). స్థానకరణాదికములు తక్కిన ట వర్గీయములకువలె. మహాప్రాణము, శ్వాసము.

ఢ = మూర్ధన్యనాద స్పర్శము (voiced, aspirated, retroflex, stop). స్థానకరణాదికములు తక్కిన ట వర్గీయములకు వలె. మహాప్రాణము, నాదము.

ఆంధ్రవర్ణసమామ్నాయమున పఠితమయిన ఋ,ౠ-లు వైకృతపదముల మృగ్యము. పూర్ణార్థానుస్వారములు వర్గపంచమ వర్ణములకు ప్రత్యామ్నాయ లిపి సంకేతములే కాని ప్రత్యేక వర్ణములు కావు.

ఆర్యభాషా వర్ణ సమామ్నాయ చర్చ

వైదిక సంస్కృతభాషకు వర్ణములు అఱువది నాలుగనియు కావ్య సంస్కృత భాషకు యేబదియనియు వ్యాకర్తల మతము. వీనియందు ళకారము నునికి వివాదగ్రస్తము. [10] ళకారమును వైదిక సంస్కృతమున కలదనుట

10. S.M. Katre, Prakrit Languages, Bharatiya Vidya Bhavan, Bombay, 1945, P. 45.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరాస్తము. క్ష సంయుక్త వర్ణము కావున వర్ణ సమామ్నాయ కథితమనుట నీరసవాదము. ఌ కార దీర్ఘరూపము పాణిని మతమున కసమ్మతము. ఆంధ్ర వ్యాకర్తల పరిగణనము మేరకు 'ఆద్యాయాః పంచాశద్వర్ణాః' అని నిర్ణయము. ప్రాకృతవర్ణసమామ్నాయము పట్ల సయితము పండితుల యభిప్రాయములు భిన్న మతానుసారములు. చింతామణి మతము ప్రకారము ప్రాకృతమునకు వర్ణములు నలువది. 'ప్రాకృతేస్తుదశోనాస్యుః' (చింతామణి, సంజ్ఞా. 4). కాని యీ సంఖ్య మహారాష్ట్రీ ప్రాకృతమున కుద్దిష్టము కాబోలు! ప్రాకృతమనగా మహారాష్ట్ర ప్రాకృత మొక్కటియేకాదని పూర్వప్రకరణముల నిరూపితము. ప్రాకృతములలో ప్రకృష్టము మహారాష్ట్రీ ప్రాకృతము. ప్రాకృత కావ్య పరంపరయందును, ప్రాకృతలక్షణగ్రంథసందోహమునందును, పాత్రోచితముగా గీర్వాణ రూపకముల యందును ప్రచురముగా ప్రయుక్తమయిన ప్రాకృతములతోపాటు పాలీభాషయును విపులార్థమున ప్రాకృతభాషలను నిర్ణయము నవీనులది. విపులార్థమందు వ్యవహరింపబడిన ప్రాకృతభాషాపరంపరయందు ఉపయుక్తమయిన వర్ణసముదాయము నొకచో జేర్చి నివేచించినచో విశాల ప్రాకృతమునందలి వర్ణ సమామ్నాయ సంఖ్య నలువదిని దాటుననుట నిర్వివాదము. హేమచంద్ర, క్రమదీశ్వరాదులు ప్రాకృతములలో ఋ వర్ణము కలదని నిరూపించిరి. (హైమ, 8-4-329,336,341,394మొ; క్రమదీ.5-102,5-106). హ్రస్వవక్రములును వక్రతమములును ప్రాకృతమున గలవని హేమచంద్రసూరి వ్రాతలు. 'కొందఱ మతంబున హ్రస్వవక్రంబులును వక్రతమంబులును ప్రాకృతంబున గల' వను సూరి సూచన (సూ. 3, సంజ్ఞా. బాలవ్యా.) హేమచంద్ర లక్షణము నుద్దేశించి కాబోలు! ప్రాకృతమునందలి దంత్య చజ ల యునికి సందేహాస్పదము. 'చజౌ తజ్జే ప్రాకృతేచ దంత్యా వేవ నసంశయః' అని అప్పకవి తన ఛందోగ్రంథమున అధోక్షజ ఫక్కిని ఉదాహరించుట వినా ప్రమాణము మృగ్యము. అహోబలుని ఏతత్సంబంధి చర్చ యంతయు అప్పకవి యెత్తుగడకు నకలు. ప్రాకృతమున దంత్యచజలు కలవనుట నిలువనేరనిమాట. మరాఠ్యాది నవీనోత్తరాహ భాషలలోని వీని యునికికి హేతువు తెలుగు భాషయొక్క ప్రగాఢ ప్రభావమనుట ప్రాయోవాదము. దంత్యోచ్చారణమును దెలుపు నిమిత్తము ప్రాకృతములలో గొన్నింట ఆయా శబ్దముల ముందు యకారమును జేర్చుచుండిరను హాయర్నెలు పండితుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాత సరికాదు. యకారమును జేర్చుచుండిన మాట వాస్తవము. చలతి = య్చలది అని యిట్లు స్పష్టోచ్చారణము నిమిత్తము యకారమును చేర్చుట ప్రాకృత వ్యాకరణములలో విధింపబడినది. విసర్గము మహారాష్ట్రీప్రాకృతమున లేదు. కాని, మాగధీప్రాకృతమున జిహ్వామూలీయము ప్రచురము. 'కవర్గీ యానునాసికము ప్రాకృతమున గనుపట్టదుగాని దానియుచ్చారణము మాత్రము కవర్గీయాక్షరములకుఁ బూర్వమున్న'దని ఆంధ్రభాషాచరిత్రకారుల యభిప్రాయము (చూ.పు. 199). ప్రాచీనకాలముననే వ్యవహార విదూరమయిన ప్రాకృతభాషల లోని ఈ యుచ్చారణ విధానము నేడు నిర్ణయించుట దుశ్శకము. పాద సౌలభ్యము నిమిత్తముకవేళ యున్నదని అంగీకరించినను అది సవర్ణమే కాని ప్రత్యేకవర్ణమనుటకు ప్రమాణములు నాస్తి. పాళిభాషలో ఇది కలదని మఱికొందఱ వాదము. చవర్గీ యానునాసికము పాళీ, పైశాచీ, మాగధీ ప్రాకృతములయందు ప్రచురము. యకారము పాళి మాగధీ భాషలకు పరిమితము. శకారము మాగధీ భాషలయందు విశేష వ్యాప్తికలది. మాగధీభాషావిశిష్టతను దెలుపు 'రసోర్లశౌ' అను సూత్రమిట పరిశీలనార్హము. షకారము అశోక శాసనభాషయందు ప్రచురమట (చూ. ఆం.భా. చ.పు. 197). ఇట్లు సర్వప్రాకృతములను, వాని మాండలికములను పర్యాప్తముగా పరిశీలించినచో ఇంచుమించుగా సంస్కృతమునందలి అన్ని వర్ణములును ప్రాకృతములలో ప్రయుక్తమైనట్లు కన్పట్టుననుట స్వభావోక్తి!

వైకృత పదములు - వర్ణనియతి

స్వరవర్ణములు పండ్రెండును పదాదియందు ప్రయుక్తము.

ఉదా. అగ్గువ, ఆరతి, ఇచ్చ, ఈటె, ఉంగరము, ఊసర, ఎక్కటి, ఏకతము, ఐదువ, ఒజ్జ, ఓలగము, ఔదు మొ.వి.

వీనిలో పదాది హ్రస్వస్వరఘటితములు 2301, దీర్ఘస్వరఘటితములు 985 (ఐకారాదులు, ఔకారాదులు కాక). పదాదియందును దీర్ఘస్వర ఘటిత రూపముల కంటె హ్రస్వస్వర ఘటితరూపము లెక్కువనుట స్పష్టము. అపదాది స్వర నిర్మాణము ఆంధ్రభాషలో చాల విశిష్టము. అపదాది హ్రస్వస్వరఘటిత పద నిర్మాణపద్ధతి ఆంధ్ర భాషలో ప్రాచీనము, పైతృకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదాది స్వర వర్ణముల ఆవృత్తి (Frequency of Initial Vowels)

ఆరోపములు	అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఎ	ఏ	ఒ	ఓ	మొత్తము
అజాదులు	152	63	23	10	73	5	6	5	15	36	388
కకారాదులు	163	29	6	5	26	2	-	9	51	12	303
గకారాదులు	88	42	4	5	33	5	1	3	24	27	232
చకారాదులు	98	13	7	2	9	3	20	5	7	-	164
జకారాదులు	78	25	4	4	3	3	9	2	2	20	150
టకారాదులు	3	1	1	1	-	-	-	1	-	1	8
ఠకారాదులు	5	5	-	1	-	-	-	1	-	-	12
డకారాదులు	5	1	4	1	-	-	-	-	1	2	14
తకారాదులు	49	13	13	6	7	-	9	7	10	3	117
దకారాదులు	53	23	29	12	26	9	4	14	17	14	201
నకారాదులు	18	42	40	5	-	-	12	6	1	-	124

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

పకారాదులు	161	63	26	2	17	3	16	9	19	9	325
బకారాదులు	109	53	25	6	14	16	10	14	22	9	278
మకారాదులు	56	36	10	3	22	6	9	11	25	12	190
రేఫాదులు	38	24	6	-	11	3	4	4	5	4	99
లకారాదులు	40	10	4	1	2	-	4	6	13	3	83
వకారాదులు	95	38	49	20	-	-	28	22	-	-	252
సకారాదులు	155	36	23	7	31	11	14	13	19	24	333
హకారాదులు	8	2	1	-	1	-	-	1	-	-	13
వెరసి	1374	519	275	91	275	66	146	133	231	176	3286
శాతము	41.8	15.8	8.4	2.8	8.4	2	4.4	4	7	5.4	

	మొత్తము	శాతము
హ్రస్వాదులు	2301	73.1
దీర్ఘాదులు	985	26.1

హ్రస్వదీర్ఘముల క్రమ నిష్పత్తి 3 : 1 (సుమారు)

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద మధ్య స్వర వర్ణముల ఆవృత్తి (Frequence of Medial Vowels)

ఆరోపములు	అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఎ	ఏ	ఒ	ఓ	మొత్తము
అకారాదులు	85	11	16	-	18	-	13	-	-	1	144
ఆకారాదులు	39	-	10	-	7	1	7	-	1	3	68
ఇకారాదులు	9	-	10	-	5	-	-	-	-	-	24
ఈకారాదులు	4	2	1	-	2	-	1	-	-	-	10
ఉకారాదులు	49	6	6	1	8	-	7	1	-	-	78
ఊకారాదులు	4	-	1	-	-	-	-	-	-	-	5
ఎకారాదులు	4	-	1	-	-	-	1	-	-	-	6
ఏకారాదులు	2	1	1	-	-	-	-	-	-	-	4
ఐకారాదులు	-	-	-	-	1	-	-	1	-	-	2
ఒకారాదులు	7	3	1	1	-	-	3	-	-	-	15
ఓకారాదులు	22	1	7	-	2	-	2	-	-	-	34
ఔకారాదులు	1	-	-	-	1	-	-	-	-	-	2
కకారాదులు	141	28	73	1	33	2	34	2	-	1	315
గకారాదులు	101	14	46	2	50	3	21	1	-	2	240
చకారాదులు	77	3	33	-	30	-	9	-	-	-	152

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జకారాదులు	64	5	36	-	29	-	11	-	-	-	145
టకారాదులు	18	-	9	1	8	-	-	-	-	-	36
తకారాదులు	60	1	23	-	22	-	7	-	-	1	114
దకారాదులు	104	7	48	-	30	-	20	1	-	-	210
నకారాదులు	63	6	14	-	20	-	11	1	-	1	116
పకారాదులు	166	24	72	-	32	-	37	3	-	-	334
బకారాదులు	126	27	69	1	44	-	16	2	-	-	285
మకారాదులు	80	6	53	-	23	-	22	1	-	-	185
రేఫాదులు	45	3	19	-	23	-	1	-	-	1	92
లకారాదులు	35	2	18	-	22	-	3	-	-	-	80
వకారాదులు	126	19	46	1	32	2	25	-	-	-	251
సకారాదులు	155	31	65	-	46	-	31	1	1	1	331
హకారాదులు	4	1	4	-	3	-	-	-	-	-	12
వెరసి	1591	201	682	8	491	8	282	14	2	11	3290
శాతము	48.4	6.1	20.7	.2	9	.2	9	.4	-	.4	

	మొత్తము	శాతము
హ్రస్వమధ్యములు	3048	92.65
దీర్ఘమధ్యములు	242	7.35

హ్రస్వదీర్ఘముల క్రమనిష్పత్తి 13 : 1 (సుమారు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదాంత స్వర వర్ణముల ఆవృత్తి (Frequency of Final Vowels)

ఆరోపములు	అ	ఆ	ఇ	ఈ	ఉ	ఎ	ఏ	ఓ	మొత్తము
అకారాదులు	38	2	18	-	74	13	4	-	149
ఆకారాదులు	12	1	23	-	40	2	-	-	78
ఇకారాదులు	7	-	5	-	12	-	-	-	24
ఈకారాదులు	2	-	-	-	7	1	-	-	10
ఉకారాదులు	26	-	9	-	44	1	-	-	80
ఊకారాదులు	4	-	-	-	1	-	-	-	5
ఎకారాదులు	2	-	2	-	2	-	-	-	6
ఏకారాదులు	1	-	-	-	3	-	-	-	4
ఐకారాదులు	1	-	1	-	-	-	-	-	2
ఒకారాదులు	4	-	-	1	8	3	-	-	16
ఓకారాదులు	7	-	7	-	21	1	-	-	36
ఔకారాదులు	-	-	-	-	2	-	-	-	2
కకారాదులు	88	3	63	2	141	25	-	-	322
ఖకారాదులు	-	-	-	-	-	1	-	-	1
గకారాదులు	80	2	28	2	109	16	-	-	237
చకారాదులు	58	2	19	-	65	7	-	-	151
జకారాదులు	50	1	31	2	58	3	-	-	145

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

టకారాదులు	-	-	4	-	4	-	-	-	8
ఠకారాదులు	4	-	4	-	6	-	-	-	14
డకారాదులు	4	-	2	-	7	-	-	-	13
తకారాదులు	33	-	25	-	56	5	-	-	119
దకారాదులు	58	1	44	3	95	9	-	-	210
నకారాదులు	22	2	25	-	71	3	-	-	123
పకారాదులు	93	2	49	2	187	14	-	-	347
బకారాదులు	63	1	65	2	137	14	3	-	285
మకారాదులు	53	-	41	1	86	10	-	-	191
రేఫాదులు	32	-	23	-	43	3	-	-	101
లకారాదులు	32	-	15	-	36	3	-	-	86
వకారాదులు	65	4	43	-	128	20	-	-	260
సకారాదులు	88	1	52	2	173	16	-	-	332
హకారాదులు	2	-	4	-	6	-	-	-	12
వెరసి	929	22	602	17	1622	170	7	-	3369

	మొత్తము	శాతము
హ్రస్వాంతములు	3323	98.65
దీర్ఘాంతములు	46	1.35

హ్రస్వదీర్ఘముల క్రమనిష్పత్తి 73 : 1 (సుమారు)

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తద్భిన్నమగు నపదాది దీర్ఘస్వరఘటిత పదనిర్మాణపద్ధతి అర్వాచీనము, అప్రియము, పరభాషాప్రభావ సూచకము, ప్రతిదేయశబ్దగ్రథితము. అపదాదిస్వర నిర్మాణమును వివేచించు నిమిత్తము పరిశీలింపబడిన 3290 పదములలో-ఇందులో రెండవ యక్షరము మీది స్వరములన్నియును చేరినవి-హ్రస్వస్వర ఘటితములు 3048, దీర్ఘస్వర ఘటితములు 242. వీని శాతము, నిష్పత్తి ఇందు జతపఱుప బడిన పట్టికవలన స్పష్టము. రెండవ యక్షరముమీది దీర్ఘస్వర నిర్మాణము చాల కృతకముగా కన్పట్టుచున్నది. ఉక్కీడు, ఒడ్డీ, కసీసము, గంటీలు మొదలగు పదములలోని రెండవ యక్షరము మీది ఈకారమును, అబూతి, కర్జూరము, గంబూర, విబూది-మొదలగు వీనిలోని రెండవ అచ్చగు ఊకారమును, ఉజ్జేని, ఐరేని, కోనే, గన్నేరు, దేవేరి, బలే మొదలగు వానిలోని రెండవ యచ్చగు ఏకార మును, అపోసనము, సంతోసము-ఈ రెండింటిలోని రెండవ యచ్చగు ఒకార మును, అపోసనము, నిజోగి, రట్టోడి, సంతోసము మొదలగు వానిలోని రెండవ యచ్చగు ఓకారమును తెలుగు నిసర్గ నిర్మాణరీతికి విరుద్ధమయిన పద్ధతిలో సంఘటితములు. వీని సంఖ్య 43. ఇట్లే రెండవ యక్షరము మీద వచ్చిన ఆ-కారముతో కూడిన పద నిర్మాణమును తెలుగునకు సహజముకాదు. అమాస, ఉపారము, ఉపాసము, కటారము, దుమారము, పటాలము, సజ్జారము, హంకారము వంటి పదముల నిర్మితిలోగల విజాతీయత వెల్లడియగుచున్నది. పదాంతమున అ,ఇ,ఉ, ఎ లను నాలుగు స్వరవర్ణములు హ్రస్వములు మాత్రము నిల్చుట ప్రసిద్ధము. ఒదంతములగు పదములు తెలుగున మృగ్యము. పదాంత దీర్ఘస్వర ఘటితములును, అత్యల్పములు. అన్నియును అర్వాచీనములు. తెలుగు నిసర్గ నిర్మాణ రీతికివి విపరీతము. అకటా, కటా, కట్టా, గంబురా, చందువా, జతనా, దుగా, నవలా, నిద్దా, పారువా, బలా, షరా, సత్తా మొదలగువానిలోని పదాంతమందలి ఆకారమును, ఒడ్డీ, కటారీ, గుజరీ, దివ్వటీ, పల్లకీ, బలిజీ, సాహిణీ మొదలగువానిలోని ఈకారమును, అయ్యారే, కోనే, బలే, బాపురే మొదలగువానిలోని ఏకారమును, ఇట్టి పదమధ్య దీర్ఘ స్వరములవలె పదాంత దీర్ఘ స్వరముల ఆవృత్తియు ఇట్లే అప్రియమని పక్కపట్టికవలన స్పష్టము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆదిమధ్యాంతముల స్వరవర్ణముల ఆవృత్తి (Frequency of Vowels in all Positions)

ఆవృత్తి సంఖ్య, నిష్పత్తి

స్వరము	పదాద్యావృత్తులు	పదమధ్యావృత్తులు	పదాంతావృత్తులు	వెరసి ఆవృత్తులు
అ	1374	1591	929	3894
ఆ	519	201	22	742
ఇ	275	682	602	1559
ఈ	91	8	17	116
ఉ	275	491	1622	2388
ఊ	66	8	-	74
ఎ	146	282	170	598
ఏ	133	14	7	154
ఒ	231	2	-	233
ఓ	176	11	-	187
హ్రస్వములు	2301	3048	3323	8672
దీర్ఘములు	985	242	46	1273
వెరసి	3286	3290	3369	9945
హ్రస్వదీర్ఘముల క్రమనిష్పత్తి (సుమారు)	3:1	13:1	73:1	7:1

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిల్లర బాపతును దీసివేయగా మిగిలిన ఆరోపములలో 1622 ఉదంతములు, 929 అదంతములు, 602 ఇదంతములు, 170 ఎదంతములు. మొత్తము హ్రస్వాంతములు 3323. దీర్ఘము లేఁబదికి బొటాబొటి. ప్రస్తుత పరిశీలనము నందలి వైకృతపదముల ఆది మధ్యాంతముల (initial, medial, final) ఆవృత్తి (frequency) ని కలిపి పరిశీలించినచో ఆయా స్వరవర్ణములకు గల ప్రాధాన్యము స్పష్టపడును. మొత్తము ఆవృత్తి సంఖ్య 9945. హ్రస్వ స్వరముల ఆవృత్తి మొత్తము 8672. దీర్ఘ స్వరముల యావృత్తి 1273. హ్రస్వ దీర్ఘముల కించుమించు 7:1 నిష్పత్తి యన్నమాట. 3894 ఆవృత్తులతో హ్రస్వ అకారము ప్రథమ స్థానమును- అనగా మొత్తమావృత్తిలో మూడవ వంతునకు పైమాట - 2388 ఆవృత్తులతో ఉకారము ద్వితీయ స్థానమును, 1559 ఆవృత్తులతో ఇకారము తృతీయ స్థానమును ఆక్రమించుచున్నవి. 'అక్షరాణాం అకారోస్మి' యను గీతావాక్య మీ పరిశీలనమును బట్టియు ప్రత్యక్షర సత్యమని నిర్ణీతము. అపదాది దీర్ఘస్వర ఘటితములన్నియు అర్వాచీన తద్భవములనుట నిర్వివాద విషయము. సమీప మాతృకయందు అపదాది దీర్ఘస్వరమున్నచో దానిని హ్రస్వముగా మార్చి ఆంధ్ర భాషయొక్క నిసర్గ నిర్మాణరీతి కనుగుణముగా వైకృతముల రూపొందించుట ప్రాచీన లక్షణము. తద్విపరీతము అర్వాకాలికము, అప్రియము. స్పష్టప్రతిపత్తి నిమిత్తము కొన్ని యుదాహరణములు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అకసము	ఆకాస-	ఆకాశ-
ఇంగలము	ఇంగాల-	అంగార-
అందలము	అందోల-	అందోల-
కప్పురము	కప్పూర-	కర్పూర-
కుప్పసము	కుప్పాస-	కూర్పాస-
జలగ	జలూగ-	జలౌక-
పవడము	పవాల-	ప్రవాల-
బండరువు	భండాఆర-	భండాగార-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మందసము	మంజూసా-	మంజూషా-
వక్కణము	వక్ఖాణమ్	వ్యాఖ్యానమ్
సంతసము	సంతోస-	సంతోష-

సంస్కృతభవములలోను ఇట్టి మార్పు కలదనుటకీ క్రింది పట్టిక.

తెలుగు	సంస్కృతము
అనద	అనాథ-
కస్తురి	కస్తూరి
పసదనము	ప్రసాధనమ్
విరటుఁడు	విరాటః
సదమదము	సదామద-
సోపనము	సోపాన-

వ్యంజన వర్ణనియతి

1. పదాదియందు క, గ, చ, జ, ట, ఠ, త, ద, న, ప, బ, మ, ర, ల, వ, స, హ- ఈ పదునేడు వర్ణములును ప్రచురముగా నిల్చుట పరిపాటి. పదాదిగా ఖ, డ - ల వ్యాప్తి మిగుల పరిమితము.

ఉదా. కప్పురము, ఖాణము, గడియ, చక్కెర, జక్కులు, టాపు, ఠవర, డీలు, తిరము, దీవియ, నాఁగలి, పున్నమ, బేరము, మానికము, రాణి, లచ్చి, వక్కణము, సంతసము, హరుసము - మొదలగునవి.

2. అపదాదియందు అజ్మధ్యముగా క, గ, చ, జ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ, య, ర, ల, శ, వ, స, హ - ఈ ఇరువది వర్ణములును ప్రచురముగా ప్రయుక్తము. ఘ, ఠ, ధ-ఈ మూఁడును ఒక్కొక్క పదమునందు ప్రయుక్తము. ఈలా పదములను అల్పప్రాణఘటితములుగ పఠించినను తకరారులేదు.

ఉదా. ఆకసము, పగడము, పాచిక, సాజము, పల్లటము, కడియము, వీణియ, సవతి, చదుకము, ఆనతి, నెపము, సొబగు, దామెన, రాఘసము, పేరంటము, ఠలియ, హాళది, దవసము, వేసము, సింహాణి - మొదలగునవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవఘోషము, పైఠాణము, పరిభవము క్రమముగా ఘ, ఠ, ధ - లకు ఉదాహరణములు.

3. అనునాసికములకు పరముగా ఆయా వర్గీయాక్షరములు నిల్చుట నిత్యసూత్రము.

ఉదా. అంకుసము, అంగుటము, కంచము, బింజము, కంటియ, బండరువు, మంతనము, మందసము, సంపాసారము, కంబము మొదలయినవి.

4. ద్విరుక్తత (అపదాదియందు మాత్రమే). క, గ, చ, జ, ట, డ, త, ద, న, ప, బ, మ, య, ల, వ, స - లీ పదునాఱింటికి మాత్రము ద్విరుక్త స్థితి గలదు. ఝ, ఠ - లు రెండు, మూడు పదములలో ద్విరుక్తములుగా దృష్టము, ఏతన్నిర్వాహకములయిన ప్రయోగములు అర్వాచీన యుగీనములు.

ఉదా. అక్కరము, పగ్గము, అచ్చర, కజ్జము, కొట్టరువు, గుడ్డ, కత్తెర, మద్దెల, వన్నియ, కుప్పసము, నిబ్బరము, కుమ్మరి, కయ్యము, మల్లియ, జవ్వనము, దుస్ససేనుఁడు - మొదలగునవి.

అజ్ఝము, అఠ్ఠము-లు ఝ, ఠ లకు ఉదాహృతులు.

5. సంయుక్తత-ద్రావిడభాషలలో సంయుక్త వర్ణ నిర్మాణము లేదు. సమీప మాతృకలలో సంయుక్తవర్ణములున్నచో సమీకరణమువలననో, విప్రకర్ష వలననో సంయుక్తతను పరిహరించి ద్రావిడ భాషల సహజనిర్మాణ రీతికనుగుణముగా ఈ ఎరవు మాటలను సిద్ధింపజేయుట తెలుగుభాషలోని విశిష్టత. సమీకరణమునకు కొన్ని ఉదాహరణములు.

తెలుగు	సంస్కృతము
చుప్పనాక	శూర్పణఖ
నిత్తెము	నిత్యమ్
సత్తెము	సత్య-
సొత్తు	స్వత్వ-
వెత్తేసము	వ్యత్యాస-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వరభక్తికి కొన్ని యుదాహరణములు :

తెలుగు	సంస్కృతము
అలుపము	అల్ప-
కీరితి	కీర్తి
చందురుఁడు	చంద్ర-
దరమము	ధర్మ-
పాతర	పాత్ర-
బగిరి	భక్తి-
మంతరము	మంత్ర-
మరియాద	మర్యాదా-
మూరితి	మూర్తిః
రాతిరి	రాత్రి-
లగనము	లగ్న-
విసువాసము	విశ్వాస-

కాని చెదరు చెదరుగా కొన్నిరూపములలో సమీపపూర్వకా ప్రభావము వలన సంయుక్త వర్ణ ఘటిత రూపములు కన్పట్టుచున్నవి.

ఉదా : ఆస్త, ఆస్తి, కార్తె, జాత్ర, కర్జము, కర్జూరము మొదలగునవి.

రెండవ యక్షరము (Syllable) మీది ఇత్తునకు య పరమయినపుడు ప్రాయికముగా 'ఇ' లుప్తమయి సంయుక్తత ఏర్పడుట అర్వాక్కాలిక లక్షణము.

ఉదా: కన్నియ-(కన్న్ + య-) ఇందలి 'ఇ' లోపింపగా కన్య అను రూపము సిద్ధించును. సంస్కృత కన్యా శబ్దమునకు తత్సమమగు కన్యకంటె నిది భిన్నము. ఇట్లే కళ్యము<కళ్లియము, దివ్య< దివ్వియ, పళ్యము<పళ్లియము, మిర్యము<మిరియము, ముత్యము<ముత్తియము, వీడ్యము<వీడియము-మొదలగునవి.

ఈ మాదిరిగానే అబ్రము, కప్రము అను సంయుక్తవర్ణఘటితరూపములు అబ్బురము, కప్పురము అను పూర్వరూపములకు పరిణతరూపములు. వర్ణవ్యత్యయము వలన సిద్ధించిన ఆత్రము సంస్కృతమునందలి ఆతుర పదజన్యము. మొల్లరామాయణము దీనికి మొదటి ఆకరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రతము, వ్రతున, వ్రదంగి మున్నగు తావుల మూర్ధన్యవర్ణముల మీది రేఫసంయుక్తత విచార్యము.

6. పదాదిరేఫ ఘటిత సంయుక్తత: ప్రాచీన ద్రావిడమునందు పదాది సంయుక్తతయు సహజముకాదు. తమిళ, మలయాళాది ద్రావిడ భాషలలో సయితము పదాది సంయుక్తత కనుపట్టదు. వర్ణవ్యత్యయము కారణముగా తెలుగు, కుఇ, కువి, కొండదొర మొదలగు భాషలలో పదాదియందు రేఫ ఘటిత సంయుక్తత యేర్పడుట ఈ భాషలలోని నూతనరీతికొక నిదర్శనము. ఈ సంయుక్తతయందు ప్రధానపాత్రమును వహించు వర్ణములు: క,త,ప,గ,ద,బ,స,మ,వ,లు. ఇవి ప్రథమ వర్ణములుగాను రేఫము ద్వితీయవర్ణముగాను సంయుక్తతను నిర్వహించునట్టివి. ఇట్టి పదాదిరేఫ ఘటిత సంయుక్తరూపములు తెలుగు దేశ్యక్రియలలో 75 కలవని డాక్టర్ కృష్ణమూర్తిగారి నిరూపణము.[11]

దేశ్యములం కుదాహరణములు

తమిళము	కన్నడము	తెలుగు	కువి
మఱుఙ్కు	మఱుగు	మ్రగ్గు	మ్రఫ్
మరమ్	మర	మ్రాను	మ్రహ్న
కురఙ్కు	కుర్గ	క్రుంగు	క్రూఇ
కొఱుప్పు	కొర్బు	క్రొవ్వు	కొరావ

ఈ ధ్వని సూత్రము మేరకేర్పడిన వైకృతరూపములు తెలుగున రెండు మాత్రము కన్పించుచున్నవి.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
క్రీడి	కిరీడి	కిరీటిన్
క్రోవి	కురవయ-	కురువక-

పదాదిరేఫ ఘటిత సంయుక్తములు సంస్కృత భవములలో కొన్ని నిలిచియున్నవి. ఈ సంయుక్తతలో క,గ,త,ప,బ,వ-లు మొదటి వర్ణములు, రేఫము రెండవ వర్ణము.

11. Bh. Krishnamurti, T. V. B.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :-

తెలుగు	సంస్కృతము
క్రోసు	క్రోశః
గ్రాము	గ్రాహః
త్రిక్కటి	త్రికాష్ఠీ
త్రేడి	త్రివేదిన్
ద్రోణము	ద్రూణ-
ద్రోవది	ద్రౌపదీ
ప్రగ్గము	ప్రగ్రాహః
ప్రతిన	ప్రతిజ్ఞా
ప్రబ	ప్రభా
ప్రబలు	ప్రబల-
ప్రెక్కణము	ప్రేక్షణమ్
ప్రోడ	ప్రౌఢ-
బ్రమ	భ్రమా
వ్రే	వ్రజ.... .... మొదలగునవి.

వర్ణవ్యత్యయము హేతువుగా క్రీడి, క్రోవి శబ్దములవలె నేర్పడిన సంస్కృతభవములు.

ఉదా:

తెలుగు	సంస్కృతము
త్రెడ్డు	తర్ద్దూ, తర్దూ
ప్రబ్బము	పర్వ-

వైకృతములకును వాని సమీప మాతృకలకును గల ధ్వని పరిణామములు దిగువ ప్రదర్శితము. ఆద్యప్రకృతియగు సంస్కృతమును ద్వితీయ ప్రకృతియగు ప్రాకృతమును తెలుగునకు సమీపమాతృకలు గావున ప్రాకృతసమ ప్రాకృతభవ సంబంధి ధ్వని పరిణామములు ఒక ప్రకరణము నందును, సంస్కృతభవ సంబంధి ధ్వని పరిణామములు మఱియొక ప్రకరణము నందును వేర్వేఱుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వికృతములు. పరిణామమునందును ప్రాధాన్యమునందును ప్రాకృతసమ ప్రాకృత భవములు ప్రథమస్థానీయములగుటవలన తత్సంబంధి ధ్వని పరిణామ ప్రక్రియ ప్రథమ ప్రకరణమున ప్రపంచితము.

అ-

పదాదివర్ణములు[12] (స్వరములు)

1. అ - < అ - సమీప మాతృక యందలి పదాది అకారము తెలుగున అకారముగానే నిల్చును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము[13]
అక్కరము	అక్ఖర-	అక్షర-
అగ్గడి	అగ్గణీ	అగ్రణీ
అగ్గువ	అగ్ఘ-	అర్ఘ-
అంకుసము	అంకుస-	అంకుశ-
అచ్చర	అచ్ఛరా	అప్సరాః
అజ్జ	అజ్జ	అద్య-
అడవి	అడవీ	అటవీ
అద్ద	అద్ధ-	అర్ధ-
అమవస	అమావసా	అమావాస్యా
అసడ్డ	అసడ్ఢా	అశ్రద్ధా

2. అ - < ఆ - సమీప మాతృకయందలి పదాది 'ఆ' కారము తెలుగున అకారముగా మాఱును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అపోసనము	ఆపోసణ	ఆపోశన-
కసవు	ఘాస-	ఘాస-

12. పదాదిస్వరములనగా పదాదియందు నిల్చినవియు, పదాదివ్యంజనవర్ణము లతో గూడినవియు అని ప్రస్తుత చర్చలో వ్యవహృతము.

13. ఈ ప్రకరణమునందలి వైకృతములకు సంస్కృతము సమీప మాతృక కాకపోయినను స్పష్టప్రతిపత్తి నిమిత్తము మూలమాతృకలుగా సంస్కృత రూపము లుదాహృతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. అ - < ఒ - సమీప మాతృకయందలి ఒకారము తెలుగున అకారముగా నిల్చును.

జవ్వనము (తె.) జొవ్వణమ్ (ప్రా.) యౌవనమ్ (సం.)

4. రేఫాదియగు సమీపమాతృకకు పూర్వమొక అచ్చు నిల్చి వైకృతమగుట: ప్రాచీన ద్రావిడభాషలో పదాదియందు దంతమూలీయ మూర్ధన్యవర్ణములు లేవనుట వేత్తలు నిర్ధారించిన యంశము. కాని తెలుగు మొదలగు కొన్ని ద్రావిడభాషలయందు వర్ణవ్యత్యయము జరిగి పదాదియందు దంతమూలీయ మూర్ధన్యవర్ణములు నిల్చుట ఆంధ్రభాషావికాసమున నూతన పరిణామము. పదాది రేఫ యేర్పడని ప్రాచీన దశలో రేఫాది రూపములను ఇతర భాషలనుండి ఎరవు తెచ్చు నెడల ఈ రేఫమునకు ముందొక యచ్చును చేర్చుట సంప్రదాయముగా నుండెడిది. తమిళము నందలి అరంగమ్, అరశన్, ఇలక్కణమ్, ఉలగమ్ మొదలగునవియును, కన్నడమునందలి అరసు మొదలగునవియును దీనికి తార్కాణములు. ప్రాకృత భవములలో అరఁగు, ఉరుపు అనునవి మాత్రమిట్టి మార్పునకు లోనయి యేర్పడినట్టు కన్పట్టెడివి. సంస్కృతభవమగు అరదము నిట్టి మార్పునకు లోనయి యేర్పడినట్టిదే.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అరంగు (= వేదిక)	రంగ-	రంగ-

5. పదాది హకారలోపము. సమీపమాతృక యందలి పదాది హకారము లోపించి అజాదిరూపముగా తెలుగున నేర్పడుట.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అత్తెము (= హస్త కవచము)	హత్థ-	హస్త-
అనుమఁడు	హణుమ-	హనుమత్
అరిదళము	హరిదళ-	హరితాళ-
అరుసము	హరిస-	హర్ష-
అళది	హళద్దీ	హరిద్రా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ-

1. ఆ -< ఆ - సమీప మాతృక యందలి పదాది 'ఆ' కారము తెలుగున యథాతథముగ నుండును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆకసము	ఆకాస	ఆకాశ -
ఆన	ఆణా	ఆజ్ఞా
ఆరెకుఁడు	ఆరక్షిఅ-	ఆరక్షకః
ఆలరి	ఆలత్తి	ఆలప్తిః
ఆస	ఆసా	ఆశా
కాలియ	కాలిఆ	కాలికా
సామ(= స్త్రీ)	సామా	శ్యామా
బారసి	బారసి	ద్వాదశీ
సామి	సామి-	స్వామిన్
సాల	సాలా	శాలా

2. పదాది 'స' లోపము: ప్రాచీనద్రావిడభాషలలోని చవర్ణాది పదముల తొలి వర్ణము ప్రాచీన దక్షిణద్రావిడమున లోపించి అజాదిరూపముగా పరిణమించుట తఱచగు లక్షణము. తెలుగు దేశ్యభాగమునందలి ఇచ్చు, ఉప్పు, ఎన్ను మొదలగునవి క్రమముగా చీ, చుప్, చెన్ అను చకారాదిఘటిత రూపముల కర్వాచీనములుగా సంభావితము. ఇది దక్షిణ ద్రావిడ భాషలకే పరిమితమైన విశిష్టలక్షణము. ఈ పరిణామపద్ధతి వైకృత పదములకును ఆదశలో వర్తించుట సహజము, సమంజసము. తెలుగునందలి ఉంకువ, ఏమరు మొదలగు రూపములు ఈ ధ్వనిపరిణామ పద్ధతికి లోగి సిద్ధించిన వనుట ప్రత్యక్ష ప్రమాణము. వీనికి పూర్వదశయందలి రూపములగు సుంకము, సేమము అను రూపములును సాహిత్యమున సంగ్రథితము. ఇట్లే 'ఆవ' పదము సయితము పదాది సవర్ణలోపము కారణముగా నేర్పడినదని యూహింపనగును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆవ	సరిసవ, సస్సవ, సాసవ	సర్షపః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని ఈ ధ్వనిపరిణామము సూత్రబద్ధమగుట దుర్ఘటము. కన్నడమున నిది సాసవి, సాసవె, సాసివె అనియు, తమిళమున అయవి, ఐయవి అనియు వ్యవహృతము. ప్రాకృత సాసవ రూపదశకును తెలుగు 'ఆవ' రూపదశకును నడుమ నుండిన యంతరువులను వ్యక్తపఱచు రూపములు లభ్యమయినగాని దీని నిజస్వరూపము బోధపడదు.

ఇ-

1. ఇ- < ఇ-. సమీప మాతృకయందలి ఇకారము తెలుగున ఇకారముగా నిల్చును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఇంగలము	ఇంగాల	అంగార
ఇచ్చ	ఇచ్ఛా	ఇచ్ఛా
ఇట్టి	ఇట్ఠి	ఋష్టిః
(= ఆయుధవిశేషము)		
ఇట్టిక	ఇట్టికా	ఇష్టకా
ఇంతి	ఇత్థీ	స్త్రీ
తిరము	థిర-	స్థిర-
దిట్టము	ధిట్ఠ-	ధృష్ట
రిక్క	రిక్ఖ-	ఋక్షమ్
రిత్త	రిత్త	రిక్త
సిరి	సిరీ	శ్రీ

2. పదాది 'స' లోపము. ప్రాచీన ద్రావిడ భాషయందలి పదాది చవర్ణ లోపమును గుఱించి పూర్వభాగమున వివృతము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఇందు (ఉప్పు)	సింధు-	సింధు-

3. పదాది హ లోపము: పదాది హ లోపమును గుఱించి పూర్వము చర్చింపబడినది.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఇంగిలికము	హింగుల	హింగులి
(= ఖనిజరాగద్రవ్యము)		
ఇంగువ	హింగు	హింగు
ఇవము	హిమ-	హిమ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ-

1. ఈ - < ఇ -. (ఇచటి పదాది ఇకారము ద్విత్వవర్ణమునకు పూర్వ స్వరము. సమీప మాతృకయందలి ద్విరుక్తత తెలుగున తొలగుట వలన తత్పూర్వ స్వరము దీర్ఘమయినది).

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఈటె	ఇట్ఠి	ఋష్టిః

2. ఈ - < ఈ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఈసు	ఈసా	ఈర్షా
గీడియ	గీదిఆ	గీతికా
డీలు	ఢీల-	శిథిల-
దీవియ	దీవిఆ	దీపికా
వీడియము	వీడియా	వీటికా
సీతు	సీత-	శీత-

ఉ-

1. ఉ - < అ -. సమీపమాతృకయందలి పదాది అకారము తెలుగున ఉకారముగా నిలుచును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉంగరము	అంగుళీయ	అంగులీయక-
ఉంగుటము	అంగుట్ఠ-	అంగుష్ఠః

2. ఉ - < ఉ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉక్కడము	ఉక్కడ -	ఉత్కటః
ఉక్కెర	ఉక్కేర -	ఉత్కారికా
ఉగ్గడన	ఉగ్ఘాడణ -	ఉద్ఘాటన -
ఉజ్జనము	ఉజ్ఝణమ్	ఉజ్ఝన
ఉన్ని	ఉణ్ణీ	ఊర్ణా, ఊర్ణీ
పుడమి	పుఢవీ	పృథివీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
బుత్తి	భుత్తి	భుక్తి -
ముత్తి	ముత్తి	ముక్తి -
సుద్ది	సుద్ధి	శుద్ధి -
సున్నము	చుణ్ణమ్	చూర్ణ -

3. పదాది 'స' వర్ణలోపము

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉంకువ	సుంకో	శుల్క-

4. పదాది 'హ' వర్ణలోపము

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉడుక	హుడుక్కా	హుడుక్కా

దేశ్యమనియు, వస్తుతః అజాది అనియు, ధ్వన్యనుకరణమనియు దీని వ్యుత్పత్తి వివాదగ్రస్తము. అంతదనుక దీనిని వైకృతమనుట ఉత్తరపక్షము.

5. సమీపమాతృకలోని పదాదిరేఫకు ముందొక అచ్చు (prothetic vowel) నిలిచి వైకృతమగుట.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉరుపు	రూప-	రూప-

ఊః-

1. ఊః - < ఊః - సమీపమాతృకయందలి 'ఊః' కారము తెలుగున 'ఊః' కారముగా నిలుచును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఊసర	ఊసర -	ఊషర -
జూదము	జూద -	ద్యూత -
దూలము	థూలం	స్థూలమ్
బూమియ	భూమియా	భూమికా
రూఢి	రూఢి	రూఢి

ఎ-

1. ఎ < అ - . సమీప మాతృక యందలి పదాది 'అ' కారము తెలుగున 'ఎ' కారముగా మాఱును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చెక్కెము	చక్కియ-	చక్రికా, చక్రియ
(=ఎముకల యందుండునేయి)	(=తైలము)	
చెత్త	చత్త -	త్యక్త -
చెమరు (=మాలకాకి)	చమ్మార -	చర్మకార -
చెరవము	సరావ -	శరావ -
జెలగ	జలూగ -	జలూక
దెస	దసా	దశా

2\. ఎ - < ఇ - . సమీప మాతృకయందలి పదాది 'ఇ' కారము తెలుగున 'ఎ' కారముగా మారును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దెస	దిసా	దిశా
మెగము	మిగ -	మృగ -
వెగడు	విగడ	వికట -
వెన్నుఁడు	విణ్హు	విష్ణుః
సెక	సిఖా	శిఖా

3\. ఎ - < ఎ - . ద్విరుక్తతకు పూర్వమందున్న హ్రస్వమగు ఎకారము తెలుగున ఎ కారముగా మారును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఎక్కటి	ఎక్కట్ఠ -	ఏకస్థ -
ఎగ్గతము	ఎక్కంత -	ఏకాన్త -
జెట్టి	జెట్ఠి -	జ్యైష్ఠికః
పెక్కణము (=నాట్యవిశేషము)	పెక్ఖణం	ప్రేక్షణమ్
సెట్టి	సెట్ఠి	శ్రేష్ఠి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏ-

1. ఏ-. < ఆ-. సమీప మాతృకయందలి పదాది 'ఆ' కారము తెలుగున 'ఏ' గా మారుట చాల విరళమగు ధ్వని పరిణామము. ప్రాచీన ద్రావిడము నందలి 'య' కారము తెలుగున ఏ కారముగా మారుట కలదు కాని ప్రస్తుతోదాహరణము అట్టి సన్నివేశమునకు సంబంధించినది కాదు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
లేమ	లామా	రామా
	(మాగధీ ప్రాకృతము)	

2. ఏ - < ఎ -. ద్విరుక్తతకు పూర్వమందున్న హ్రస్వమగు ఎకారము తెలుగున ద్విరుక్తతను కోల్పోయి పదాది హ్రస్వము దీర్ఘమగుట.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఏకతము	ఎక్కంత-	ఏకాన్త-

3. ఏ - < ఏ -. సమీప మాతృక యందలి పదాది 'ఏ' కారము తెలుగున 'ఏ' గా నిలుచును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఏర-	ఏర-	ఇతర-
(ఏరాలు)		
కేడెము	ఖేడయ-	ఖేటక-
చేడియ	చేడిఆ	చేటికా
తేరసే	తేరసి	త్రయోదశీ
పేరంటము	పేరంత	పర్యన్త-
వేసము	వేస-	వేష-
సేద	సేద	స్వేద-
సేనము(= చిన్నయుని)	ఛేణం, ఛేయణం	ఛేదనమ్

ఐ-

1. ఐ - < అఇ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కైరవడి	ఖఇరవడి	ఖాదిరవటీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. ఇ - < అఈ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కైసరుఁడు	కఈసరో	కవీశ్వరః

3. ఐ - < అయ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పైనము	పయాణం	ప్రయాణమ్
మైనము	మయణం	మదన-
వైనము	వయణం	వచనమ్

ఒ-

1. ఒ - < అ-. సమీప మాతృక యందలి పదాది అకారము తెలుగున ఒ కారముగా మాఱును. ఉదాహృతులన్నియును ఓష్ఠ్యాదులు. అందువలన ఉభయోష్ఠ్యవ్యంజనములమీది నిరోష్ఠ్యమగు అకారము ఓష్ఠ్యస్వరమగు ఒకారముగా మాఱుట శాస్త్రీయము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పొత్తరము	పత్థర-	ప్రస్తర-
బొంద (= దారము)	బంధో	బంధః
బొబ్బర (= సస్యవిశేషము)	బబ్బరో	బర్బరః
బొమ్మ	బంభ	బ్రహ్మన్
బొమ్మరము (= బొంగరము)	భమ్మర	భ్రమరక

2. ఒ - < ఉ-

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కొంతము	కుంత-	కుంత-
కొరపము	ఖురప్ప-	క్షురప్రః
కొలము	కుల-	కుల-
గొనము	గుణ-	గుణ-
మొట్టు	ముట్ఠి	ముష్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. ఒ - < ఒ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఒగ్గాళము (= వినిర్గమయోగ్యము)	ఒగ్గాల- (వెలికితీయుట)	ఉద్గారః (క్రక్కుడు)
ఒజ్జ	ఒజ్ఝా	ఉపాధ్యాయ
ఒడ్డె	ఒడ్డియ	ఓడ్రక
ఒంటియ	ఒట్ఠియ	ఔష్ట్రిక
ఒప్పు (గించు)	ఒప్ప-	అర్ప-
కొంచ	కొంచ-	క్రౌంచ-
గొంతి	కొంతీ	కుంతీ
పొత్తము	పొత్థ-	పుస్తక-
బొందము	బొండం (ఫల విశేషము)	వృన్త ?
మొండి	మొండం	ముండమ్

4. ఒ - < ఓ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కొణిగ (= ముంజూరు)	కోణగ- (= ఇంటిలో ఒక భాగము)	కోణక-
దొన	దోణ-	ద్రోణః
సొబగు	సోభగ్గ-	సౌభాగ్య-

ఓ-

1. ఓ - < ఊ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పోఁక	పూగ-	పూగ-

2. ఓ - < ఓ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఓగిరము	ఓగిర- (= బియ్యము)	అపగిర-, ఉపగిర-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఓలగము	ఓలగ్గం	అవలగ్న-
ఓవము	ఓవం	అవపాతః
ఓసరు	ఓసర	అపసర-
ఓవరి	ఓవరిఅ	అపవరకః
కోసు	కోస-	క్రోశః
తోరము	థోరం	స్థూరమ్
బోనం	భోణం, భోయణం	భోజనమ్
రోసము	రోస-	రోష-
సోల	సోలహ్, సోలా	షోడశ-

ఔ-

1. ఔ- <అఉ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చౌ- (= నాలుగు)	చఉ-	చతుః

2. ఔ- <అవ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కౌడు	కవడ-	కపట-

అపదాదివర్ణములు (స్వరములు)

అ-

1. -అ- < -అ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అక్కరము	అక్ఖర-	అక్షర-
ఆనతి	ఆణత్తి	ఆజ్ఞప్తి
ఇవము	హిమం	హిమః
ఊసర	ఊసర-	ఊషర-
జవ్వనము	జొవ్వణం	యౌవన-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తానము	థాణం	స్థాన-
మొల్లము	మొల్లం	మౌల్య-
రోసము	రోస-	రోష-
లచ్చనము	లచ్ఛణం	లక్షణ-
సనగ	చణగ-	చణక-

2. - అ - < - ఆ -. తెలుగు భాషలోని పదనిర్మాణములో ప్రథమేతర స్వరము దీర్ఘముగా నుండదని పూర్వప్రకరణముల బహువారములు వ్యక్తము. సమీప మాతృక యందలి ప్రథమేతర దీర్ఘస్వరము తెలుగున హ్రస్వముగ మాఱుటను వ్యక్తపఱచు నుదాహరణము లీ దిగువ ప్రదర్శితము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అమవస	అమావస్సా	అమావాస్యా
అకసము	ఆకాస-	ఆకాశ-
ఇంగలము	ఇంగాల-	అంగార-
ఉగ్గడన	ఉగ్ఘాడణం	ఉద్ఘాటన-
కుప్పసము	కుప్పాస-	కూర్పాస-
చెరవము	సరావ-	శరావ-
పడగ	పడాగా	పతాకా
పయనము	పయాణం	ప్రయాణమ్
పల్లనము	పల్లాణం	పర్యాణమ్
వక్కణము	వక్ఖాణం	వ్యాఖ్యానమ్

3. - అ - <- ఇ -. ఇది చాల అరుదగు ధ్వని పరిణామము

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సడలు	సఢిలో	శిథిల-

4. - అ - <- ఉ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉంగరము	అంగురీయ-	అంగులీయ-
దేవళము	దేఉలం	దేవకులమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. - అ - < - ఊ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అనుగలము	అణుగూల-	అనుకూల-
జలగ	జలూగ-	జలూక-

6. - అ - < - ఓ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అక్కసము	అక్కోసం	ఆక్రోశ-
అందలము	అందోల-	ఆందోల-
సంతసము	సంతోసం	సంతోష-

-ఆ-

1. -ఆ- < - అ - . ప్రథమేతరస్వరము దీర్ఘముగానుండుట తెలుగున మిగుల అరుదగు లక్షణము. ప్రథమేతర దీర్ఘస్వర ఘటిత పదనిర్మాణము ప్రచురముగా గల్గిన భాషలతోడి ప్రగాఢ సంబంధము వలననో, గణనిర్వాహము నిమిత్తమేర్పడిన కవుల కక్కుఱితి వలననో తెలుగు నిసర్గనిర్మాణరీతికి విపరీతమైన ప్రథమేతర దీర్ఘస్వర ఘటిత రూపములు అర్వాచీన కవిప్రయోగముల ప్రయుక్తము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కొటారు	కొట్ఠార-	కోష్ఠాగారమ్
దువారము	దువారం	ద్వారమ్
బండారము	భండార, భండాఆర-	భండాగార-
సజ్జారము	సజ్జార-	శయ్యాగార-
సంబారము	సంభార-	సంభారః
సింగారము	సింగార-	శృంగార-

-ఇ-

1. - ఇ - < - అ - . సమీపమాతృకయందలి ప్రథమేతర స్వరమగు అకారమునకు పరముగా తాలవ్యమగు యకారము ఉన్నపుడును, స్వరాకర్షణము (Vowel harmony) వలనను వైకృతములలో అట్టి అకారము ఇకారముగా మాఱును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కడియము	కడయం	కటకమ్
జమిలి	జమల-	యమల-
మయినము	మయణం	మదన-
వడియము	వడయం	వటకమ్
వీడియము	వీడయం	వీటక-
సాహిణి	సాహణీ	సాధనీ

2. - ఇ - < - అ -. ఇది చాల అరుదగు ధ్వనిపరిణామము. ఒక్కటే ఉదాహరణము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉక్కిస	ఉక్కాస-	ఉత్కాశ-

3. - ఇ - < - ఇ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అగిని	అగిణి	అగ్నిః
గీదియ	గీదిఆ	గీతికా
గోడిగ	ఘోడిగా	ఘోటికా
చేడియ	చేడిఆ	చేటికా
పడిహారి	పడిహారి	ప్రతిహారి-
బూమియ	భూమిఆ	భూమికా
మానికము	మాణిక్కం	మాణిక్య-
వానియము	వాణిఅం	వాణిజ-
సాలియ	సాలిఆ	శాలికా
సుకియ	సుక్కియ	సుష్కృత-

4. - ఇ - < - ఉ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అందియ	అందుయ	అందుకా
ఇంగిలికము	హింగులి	హింగులి
గుగ్గిలము	గుగ్గుల-	గుగ్గుల-
చక్కిలము	సక్కులీ	శష్కులీ
మానిసి(= స్త్రీ)	మాణుసీ	మానుషీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. - ఇ - < - ఏ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉక్కివము	ఉక్ఖేవ	ఉత్క్షేపక-

-ఉ-

1. - ఉ - < - అ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కవుడు	కవడ-	కపట-
గగ్గురు	గగ్గర-	గద్గద-
జక్కువ	చక్కవాఅ	చక్రవాక-
జనుము	సణ-	శణ-
సణుగు	సణ-	స్వన-

2. - ఉ - < - ఇ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తెలుఁగు	తేలింగ	త్రిలిఙ్గః
పరుస	పరిసా	పరిషత్
పరుసము (=స్పర్శమణి)	ఫరిస	స్పర్శ -
హరుసము	హరిస -	హర్ష -

3. - ఉ - < - ఉ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అంకుసము	అంకుస -	అఙ్కుశ -
అంగుటము	అంగుట్ఠ -	అంగుష్ఠ -
చదుకము	చదుక్కం	చతుష్క -
బసుమము	భసుమ -	భస్మ -
వడుగు	వడుగో	వటుకః

4. - ఉ - < - ఊ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కజ్జురము	ఖజ్జూర -	ఖర్జూర -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కప్పురము	కప్పూర -	కర్పూర -
సిందురము	సిందూరం	సిందూరమ్

-ఎ-

1. ఎ - < - అ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆమెత	ఆమంతణం	ఆమంత్రణ-
ఆరెకుడు	ఆరక్ఖిఅ-	ఆరక్షక
ఉమ్మెత్త	ఉమ్మత్త-	ఉన్మత్త-
కత్తెర	కత్తరీ	కర్తరీ
చక్కెర	సక్కరా, సక్ఖరా	శర్కరా
దామెన	దామణీ	దామనీ
బచ్చెన	పచ్ఛణ్ణ-	ప్రచ్ఛన్న-
మండెగ	మండగ-	మండక-
మద్దెల	మద్దలిఅ	మర్దలః
వాసెన	వాసణం	వాసనమ్

2. - ఎ - < - ఉ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కంచెల	కంచులిఆ	కంచులికా

3. - ఎ - < - ఏ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉక్కెర	ఉక్కేర- (= కానుక)	ఉత్కారిక
ఉద్దెసించు	ఉద్దేస-	ఉద్దేశ-

-ఏ-

1. - ఏ < - అఇ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉజ్జేని	ఉజ్జఇణీ	ఉజ్జయినీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. - ఏ <- ఇఆ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గన్నేరు	కణ్ణిఆర	కర్ణికార

- ఒ -

1. - ఒ - <- ఓ -. ప్రథమేతరస్వరము ఒకారఘటితముగా నుండుట చాలవింత. దేశ్యములయందును అందొలు వంటి రూపములు మిక్కిలి విలక్షణము. '..... అపారబలంబులన్, నెఱయునెడ భీమునకు నందొలుఁ గీడ్పడఁ దొడఁగి యుద్ధతులు రాజసుతుల్' (ఆది. 5-146) '....అలవియే యనిన నందొలకు నిట్టులనియె ద్రుపదవిభుఁడు', (ఆది. 7 - 254). ఇట్టి ప్రయోగములు క్వాచిత్కము. వైకృతములందును ఒక్కచోట మాత్రము ఒకారము ద్వితీయ స్వరముగా కన్పట్టుచున్నది. (చూ. నిర్వ. 7 - 14).

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సంతొసము	సంతోస-	సంతోష-

- ఓ -

1. - ఓ - <- ఓ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అపోసనము	ఆపోసణ-	ఆపోశన-

ఇట్టి ప్రథమేతర దీర్ఘస్వర ఘటిత ప్రయోగములను ఉద్ధతులగు కవుల ప్రౌఢ వాక్పాటవమునకు నిదర్శనములుగా స్వీకరించుట యుక్తము.

పదాది వర్ణములు (వ్యంజనములు)

క -[14]

1. క - < క -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కచ్చు	కచ్చా	కచ్చా

14. లేఖన సౌలభ్యము నిమిత్త మిట్లు క, గ, చ.... అని ఉదాహరించుట. వీని యందలి హల్మాత్ర ధ్వనులు మాత్రము పరిణామ ప్రక్రియలో ఉద్దిష్టము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కంచు	కంసో	కాంస్య
కజ్జము	కజ్జ-	కార్య-
కడియము	కడయం	కటకమ్
కుమ్మరి	కుంభార-	కుంభకార-

2. క - < ఖ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కగ్గము	ఖగ్గ-	ఖడ్గ-
కజ్జము	ఖజ్జ-	ఖాద్య-
కందుఁడు	ఖంద-	స్కందః
కంబము	ఖంభో	స్తంభః
కాణము	ఖాణ-, ఖాయణ-	ఖాదనమ్
కేడెము	ఖేడయ-	ఖేటక-
కొరపము	ఖురప్ప-	క్షురప్రః

3. క - < గ -. సమీప మాతృకయందలి నాదవర్ణాదులు తెలుగున శ్వాస వర్ణాదులగుట చాల ప్రాచీన లక్షణము. ద్రావిడ భాషల అత్యంత ప్రాచీన దశలో శాసవత్స్పర్శము (unvoiced stops) లేగాని నాదవత్స్పర్శము (voiced stops)లు లేవని పరిశీలకుల సిద్ధాంతము. ద్రావిడ భాషా వ్యాకర్తలలో ప్రాచీనుడయిన తొల్కాప్పియనారు సయితము నాదవత్ స్పర్శములను గూర్చి ప్రసంగింపలేదు. ప్రాచీన ద్రావిడ భాషలో నాదవత్స్పర్శములే లేవనుచుండగా గోదవర్మ, ఛాటర్జీ, యూల్ బ్లాక్ మొదలగు పండితులు పదాదియందును ద్రావిడ భాషలలో నాదవత్స్పర్శములు కలవని రాద్ధాంతము సేయుట యుక్తియుక్తము కాదని కృష్ణమూర్తిగారి చివరిమాట.[15] ద్రావిడ భాషలో నాదవత్ స్పర్శములు లేవనుట ప్రామాణికులగు పెక్కురు పరిశోధకు లంగీకరించిన విషయము. ఇట్టిచో నాదవత్ స్పర్శ వర్ణఘటిత పదనిర్మాణము గలిగిన భాషలనుండి మాటలను ఎరవు తెచ్చుచో ద్రావిడ భాషల ప్రాచీన దశలో వానిని శ్వాసవత్ స్పర్శఘటిత

15. Bh. Krishnamurti, TVB, pp. 20-23.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములుగా మార్చి వ్యవహరించుట సంప్రదాయముగా నుండెడిది. క్రింది యుదాహరణములు అట్టి ప్రాచీన దశకు ప్రాతినిధ్యము వహించు రూపములని యూహించుట సత్యదూరము కాదు, ఒక్క కకారాదుల యందేకాక తకారాదులయందును, పకారాదులయందును ఇట్టి లక్షణము కన్పట్టుచున్నది.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కంతి	గంథి	గ్రంథి
కొట్టము (= గోశాల)	గొట్ఠ-	గోష్ఠః
కోన (= గో సమూహము)	గోణ	గోణః, గౌః

4. క - < ఘ - . ఈ సూత్రమున కుదాహృతమగు పదము వైకృతమనుట వాదవిషయీభూతము. ఇది దేశ్యమును కావచ్చునని బరో మొదలగువారు.[16]

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కసవు	ఘాస-	ఘాసః

ఖ -

1. ఖ - < ఖ - . దీనికుదాహరణ మొక్కటే లభ్యము. అదియును నిర్ధారక ప్రయోగముకాదు. దీనిని అల్పప్రాణముగా పఠించినను ఫరవాలేదు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఖాణము	ఖాణం, ఖాయణం	ఖాదనమ్

గ -

1. గ - < క -. సమీపమాతృకయందలి పదాది నాదవత్స్పర్శ ఘటిత రూపములను సయితము శ్వాసవత్స్పర్శ ఘటితరూపములుగా ఎరవు తెచ్చికొనుట తెలుగున ప్రాచీన భాషా లక్షణ ప్రదర్శకమని పూర్వభాగములందు వివృతము. పదాది నాదవత్ స్పర్శఘటితరూపములను మార్పు

16. DED, 916.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేకుండ యథాతథముగా గ్రహించుట ద్రావిడ భాషావికాసములోని రెండవదశ. శ్వాసవత్ స్పర్శ ఘటితరూపములను నాదవత్స్పర్శ ఘటిత రూపములుగా స్వీకరించుట మూడవదశ. వీనినే మహాప్రాణములుగా ఉచ్చరించు నేటి అలవాటు ఏతద్విషయకమైన ధ్వని పరిణామమునకు పరకాష్ఠ.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గంత	కంథా	కంథా
గన్నేరు	కణ్ణిఆర-	కర్ణికార-
గరగ	కరగ-	కరకః
(=జలపాత్ర)		
గరిడియ	కరండియ-	కరండికా
(=బుట్ట)		
గుమ్మడి	కుంభండ-	కూశ్మాండ-
గొజ్జఁగ	కుజ్జగ-	కుబ్జక-
గొంతి	కొంతీ	కున్తీ
గోరంట	కోరంటగ	కురంటక

2. గ - < ఖ -. ఈ ధ్వని పరిణామము చాల అరుదు. పరిమిత పదము లందు మాత్రమిది ప్రవర్తితము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గని	ఖణి	ఖని
గొద	ఖుధా	క్షుధా
(=ఆకలి)		
గొరపము	ఖురప్ప-	క్షురప్రః

3. గ - < గ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గగ్గురు	గగ్గర	గద్గద
గజ్జియ	గజ్జియ	గర్జిత-
గోలఁతియ	గలంతిఆ	గలంతికా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గాణ	గాణ, గాయణ-	గాయణ-
గాసము	గాస-	గ్రాస-
గిద్దు (= డేగ)	గిద్ధ-	గృధ్ర-
గీదియ (= వృత్తభేదము)	గీదిఅ	గీతికా
గొనము	గుణ-	గుణ-
గొరవ (= శివభక్తుడు)	గురవ-, గోరవ (= గురుత్వము)	గురు-, గౌరవ
గోలెము	గోలయ-	గోలక-

4. గ - <ఘ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గడియ	ఘడిఆ	ఘటికా
గమ్మము	ఘమ్మ-	ఘర్మ-
గరిత	ఘరత్థో	గృహస్థ-
గాయము	ఘాయ-	ఘాత-
గాను(గు)	ఘాణ-, ఘాయణ-	ఘాతన-
గుమ్మ	ఘుమ్మ-	ఘూర్ణ-
గోడిగ	ఘోడగ-	ఘోటక-
గోరము	ఘోర-	ఘోర-
గోసంగి	ఘోసగ-	ఘోషకః
గోసనము	ఘోసణం	ఘోషణమ్

5. గ < స -. ఇది చాల విశిష్టమయిన ధ్వని పరిణామము. ఈ ధ్వని పరిణామమునకు లక్ష్యముగా లబ్ధమయిన గిరిసెము, దిరిసెమునకు రూపాంతరము, సంస్కృతమందలి శిరీష శబ్ద సంబంధి. గిరిజపుచెట్టు అని రాయలసీమ వ్యవహారము. దీని వ్యుత్పత్తి ఇంకను విచారణీయము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గిరిసెము	సిరిస-, సిరీస-	శిరీష-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ-

1. చ - < చ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చవుకము	చదుక్కం	చతుష్కమ్
చవుతి	చవుత్థీ	చతుర్థీ
చాగము	చాగ-	త్యాగ-
చాళియము	చాలియ-	చాలిత-
(= మల్లబంధ విశేషము)		
చిత్త	చిత్తా	చిత్రా
చిత్తిని	చిత్తిణీ	చిత్రిణీ
చిన్నె	చిణ్హ-	చిహ్న-
చెక్కెము	చక్కియం	చక్రిక-
చేడియ	చేడిఆ	చేటికా
చొక్కము	చొక్ఖ-	చోక్షః

2. చ - < ఛ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చక్కు	ఛక్క-	షట్క-
(= ఆఱు)		
చందము	ఛంద-	ఛందస్-
చప్పరము	ఛప్పర-	ఛత్వర-
చాన(పి)	ఛాణం, ఛాఅణం	ఛాగణ-
(= కలయంపి)		
చాయ	ఛాయా	ఛాయా
చురియ	ఛురిఆ	క్షురికా, ఛురికా

3. చ - < త -. దంత్యస్పర్శము స్పృష్టోష్మమగుట శాస్త్ర సమ్మతము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చెమ్మ	తిమ్మ-	తిమ్, స్తిమ్, తేమ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. చ - < థ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చను (= కుచము)	థణ-	స్తన-

1. చ - < స -. ప్రాచీన ద్రావిడభాషలో సకారము లేదని విజ్ఞుల మతము.[17] ద్రావిడ భాషావికాసమున ద్వితీయదశలో కర్ణాటాంధ్రభాషలలో సకార ఘటితరూపము లేర్పడినవని సంభావితము. ఈ రెండు భాషలలోని సకార ఘటితరూపములు వ్యుత్పత్తి పరముగా రెండు విధములు. ప్రాచీన దశలో స్పృష్టోష్మశ్వాసవత్ స్పర్శముగానుండి అనంతరకాలమున దంతమూలీయోష్మముగా పరిణతినందిన సకార ఘటిత రూపములు దేశ్యములు. సమయు, సెలవు, సొగయు, సొలయు, స్రుక్కు - మొదలగునవి సకార ఘటిత దేశ్యములు. ఆర్యభాషలనుండి ఎరవు తెచ్చిన పదములలోని సకార ఘటిత రూపములు కొన్ని. ఇవి తత్సమ తద్భవములని రెండు విధములు. సేవ, మాసము మొదలగునవి తత్సమములు. సదలు, సణగు, సామి, సేస, సైఁచు మొదలగునవి తద్భవములు. సకార ఘటిత రూపములను సకారఘటితములుగా ఎరవు తెచ్చుట అర్వాచీనము. ద్రావిడభాషలలో సకారము లేని ప్రాచీనదశలో సకార ఘటితరూపములను ఆర్యభాషలనుండి ఎరవు తెచ్చునపుడు ఉచ్చారణలో సకారమునకు సమీపమగు చకారము సకారస్థానములో ఉచ్చరితమయియుండుట సాధారణము.[18] అట్టి ప్రాచీనదశాలక్షణములను వ్యక్తపఱుచు రూపములు క్రింద ఉట్టంకితము.

17. Bh. Krishnamurti, TVB, 20-23; P. S. Subramanya Sastri, Comparative Grammar of the Tamil Language, p. 69.

18. 'వటచొల్ కిళవి వట వెఴుత్తొరీఇ, ఎఴుత్తొటు పుణర్న్త చొల్లాకుమ్మే' (సూ. 401, ఎచ్చవియల్, చొల్లతికారమ్, తొల్కాప్పియమ్)
'చితైసన వరిను మియైసన వరెయార్' (సూ. 402, పైది).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చక్కిలము	సక్కులీ	శష్కులీ
చక్కెర	సక్కరా, సక్ఖరా	శర్కరా
చామ	సామా	శ్యామా
చామన	సామల-	శ్యామల-
చామలు	సామాఅ-	శ్యామాకః
(= ధాన్యవిశేషము)		
చిక్కము	సిక్కం	శిక్య-
చిప్పె	సిప్పిఅ-	శిల్పిన్
(= కుట్టుపనివాడు)		
చుక్క	సుక్క-	శుక్రః
(= నక్షత్రము)		
చెందిరము	సిందూరం	సిందూరమ్
చెరవము	సరావ-	శరావ-

జ-

1. జ - < చ -. సమీప మాతృకయందలి శ్వాసవత్ స్పర్శము నాదవత్ స్పర్శముగా వైకృతములఁ పరిణామము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జక్కువ	చక్కవాఅ	చక్రవాకః
జక్కి	చక్కి	చక్రిన్
(= తిరుగలి)		
జల్లెడ	చాలణీ	చాలనీ
జాళెము	చాలియ	చాలిత-
(= అశ్వగతి విశేషము)		

2. జ - < జ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జక్కులు	జక్ఖో	యక్షః
జన్నము	జణ్ణ-	యజ్ఞ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జమిలి	జమల-	యమల-
జముడు	జమో	యమః
జలగ	జలూగా	జలూకా
జవ్వనము	జొవ్వణం	యౌవనమ్
జాము	జామ-	యామ-
జూదము	జూద-	ద్యూత-
జోగము	జోగ-	యోగ-
జోస్యము	జోఇసియం	జ్యోతిషమ్

3. జ - <ఝ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జగడము	ఝగడ	?ఝకట-
జంపె	ఝంపా	ఝంపా

4. జ - <స -. సమీపమాతృకయందలి పదాది సకారము వైకృతముల జకారమగును. కాని స, జ గా పరిణమించుటలో నడుమ మఱియొక అంతరుపు ఉండియుండవలయును. ఆ మధ్య దశను సూచించు పదము లేదియు సాహిత్యమున సంగ్రథితము కాలేదు. కాని వ్యవహారములో సిడ్డు-జిడ్డు, సిబ్బి - జిబ్బి, సెల - జెల, సొన - జొన, సోసంగి - జోసంగి మొదలగు యుగళములు, స, జ - వర్ణముల పరస్పర వినిమయమునకు లక్ష్యములుగా కన్పట్టుచున్నవి.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జట్టి (= అమ్మకము)	సట్ట- (= మాఱుబేరము)	సార్థః
జడ (= సింహాదుల కేసరములు)	సడా	శటా, సటా
జనము	సణ	శణ
జమ్మి	సమీ	శమీ
జావ	సావ-	స్రావ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ట-

1. ట - <ట -. ద్రావిడ భాషలలో పదాదియందు దంతమూలీయమూర్ధన్య వర్ణములుండవని ఇతః పూర్వము సూచితము. కాని అనంతర దశలో వర్ణవ్యత్యయమును, ఆర్య భాషా సంసర్గమును కారణములుగా తెలుగు నందును, మఱి కొన్ని మధ్య ద్రావిడ భాషలయందును పదాదియందు దంతమూలీయ మూర్ధన్యవర్ణము లేర్పడినవి. ఆర్య భాషలనుండి ఎరవు తెచ్చిన పదాది మూర్ధన్యఘటిత రూపము లత్యల్పములు. వానిలో నీ టకార మొకటి.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
టోపి	టోపిఅ	స్తుప్

2. ట - <ఠ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
టాపు	ఠావ	స్థాప-

కాని టాపు ఘటిత ప్రయోగము కృతకముగా కన్పట్టు చున్నది.

ఠ-

1. ఠ - <ఠ -. పదాదిమూర్ధన్యవర్ణముల చరిత్ర దిఙ్మాత్రముగా పూర్వ సూత్ర సందర్భమున వివృతము. ఈ ఠకారాది రూపములన్నియు ప్రాకృతసమములు. వీనిలో కొన్నింటి నాంధ్రలాక్షణికులు అన్యదేశ్యము లుగా నిరూపించుట అగ్రాహ్యము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఠవర	ఠవిర	స్థవిర
(= నేర్పరి)	(= శక్తిమంతమయిన)	(= వృద్ధుఁడు, బలశాలి)
ఠాణము	ఠాణం	స్థానమ్
ఠాయము	ఠాయం	స్థాయ-
ఠాయి	ఠాఇ	స్థాయిన్
ఠావు	ఠావ-	స్థాప-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఢ-

1. డ - < డ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
డమరుగము	డమరుగ	డమరుకః
డంబు	డంభో	దంభః

2. డ - < ఢ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
డక్క	ఢక్కా	ఢక్కా
డిల్లము	ఢిల్ల- (< సఢిలో)	శిథిల-

3. డ - < ద -. తెలుగుభాషలో పదాది డ వర్ణము ద వర్ణమగుట ప్రచురమగు ధ్వని పరిణామము. దేశ్యపదములలో నీ పరిణామము ప్రసిద్ధము. ఈ పరిణామమున ప్రధానపాత్రమును వహించు డ కారము ప్రాచీన ద్రావిడ భాషయందలి అజ్మధ్యమగు ఴ కారమునకు పరిణత రూపము. దేశ్యపదములకు కొన్ని యుదాహరణములు. డక్కు - దక్కు, డయ్యు - దయ్యు, డాగు - దాగు, డాపల - దాపల, డాయు - దాయు, డిగు - దిగు, డూయు - దూయు, డెప్పరము - దెప్పరము, డొంగ - దొంగ, డొప్ప - దొప్ప, డోఁగు - దోఁగు మొదలగునవి. ఈ ధ్వని పరిణామమునకు విపరీతమగు రూపమొకటి వైకృతములలో కన్పట్టు చున్నది.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
డిగ్గియ	దిగ్ఘిఆ	దీర్ఘికా

దిగ్గియ, దీర్ఘికా శబ్దసంబంధి కావున డిగ్గియకు పరిణత రూపమనుట పొసగదు. లేక డిగు ధాతువునుండి డిగ్గియ ను కల్పింపవచ్చునేమో. ఆపక్షమున నిది దేశ్యము.

త-

1. త - < త -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తంతి	తంతీ	తంత్రీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తరఁగ	తరంగో	తరంగః
తిగ	తిగ-	త్రిక-
తేరసి	తేరసీ	త్రయోదశీ
తోసము	తోస-	తోష-

2. త - < థ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తళియ	థాలిఆ	స్థాలికా
తాణెము	థాణయం	స్థానికమ్
తావరము	థావరం	స్థావరమ్
తిరము	థిరం-	స్థిరమ్
తోరము	థోరం	స్థూరమ్

3. త - <ద -. పదాది నాదవత్ స్పర్శమిట శ్వాసవత్ స్పర్శముగా మాఱుట విశిష్టత.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తోరము	దోరో	దోరః
(= వ్రత సూత్రము)		

ద-

1. ద - <జ -. పదాది తాలవ్య స్పృష్టోష్మము పదాది దంత్యస్పర్శముగా మాఱుట ద్రావిడభాషలలోని ఒక ధ్వనిపరిణామము. ఉదా. జడియు-దడియు, జొత్తిగ-దొత్తిగ, జోటి-దోటి మొదలగునవి తెలుగు నందలివి. తులనాత్మక పరిశీలనమున ద్రావిడ భాషలన్నిట నిట్టి ధ్వని పరిణామము ప్రచురముగాకలదని నిరూపింపనగును. ఉదా. తె. దాఁటు, క. దాంటు, త., మ. తాంటు: మ. చాటుక; తె. దేవు, తు. తేపుని, మ. తేవుక: తె. చేఁదు, దేవు, క. సేదు మొదలగు ఉదాహరణములు కృష్ణమూర్తిగారి నిరూపణమునందలివి. [19] వైకృతములయందును పదాది జవర్ణము దవర్ణముగా మాఱుట కలదు.

19. Bh. Krishnamurti, TVB, p. 26,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దంట (<జంట, జమట) (= జంటయైనది)	జమల-	యమల
దవసము (= ధాన్యము)	జవసం (= గోధుమలు మొ. ధాన్యము)	యవసమ్
దోస్యము	జోఇసియం	జ్యోతిషమ్

2. ద - < డ -. దేశ్యభాగమునందును మూర్ధన్యనాదస్పర్శము దంత్యనాదస్పర్శముగా పరిణతమగుట తఱచగు లక్షణమని పూర్వసూత్రముల కడ నిర్ణీతము. వైకృతమునను నిట్టి పరిణామము పరివర్తితము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దొమ్మరి	డొంబ-	డోంబః

3. ద - < ఢ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దిల్లము	ఢిల్ల- (సఢిలో)	శిథిల-
దీలు	ఢీల-	శిథిల-

4. ద - < త -. శ్వాసవత్స్పర్శము నాదవత్స్పర్శమగుట ఈ పరిణామమందలి విశేషము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దొన	తోణ-, తూణ-	తూణః
దోరణము	తోరణం	తోరణమ్

5. ద - < థ -. శ్వాసవన్మహాప్రాణము, నాదవదల్పప్రాణముగా పరిణతము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దాలి	థాలీ (పాకపాత్రము)	స్థాలీ
దూలము	థూలం	స్థూలమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. ద - < ద -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దళము	దలం	దలమ్
దండుగ	దండ-	దండ-
దవనము	దమణగం	దమనకమ్
దామెన	దామణీ	దామనీ
దీవియ	దీవిఆ	దీపికా
దుగినుఁడు	దుహిణ-	ద్రుహిణః
దువారము	దుఆరం, దువారం	ద్వార-
దేవుళము	దేఉలం	దేవకులమ్
దోదసి	దోదసి	ద్వాదశీ
దోదోయి	దో	ద్వయ-

7. ద - <ధ -. మహాప్రాణ మల్పప్రాణ మగును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దట్టుఁడు	ధట్ఠ-	ధృష్టః
దమ్మము	ధమ్మ-	ధర్మ-
దవళము	ధవల	ధవల-
దాది	ధాఈ	ధాత్రి
దిట్టము	ధిట్ఠ-	దృష్ట-
దూళి	ధూలీ	ధూలి-

8. ద - <స -. తాలవ్యస్పృష్టోష్మము దంత్యస్పర్శముగా మాఱుట ద్రావిడ భాషా లక్షణమని పూర్వ ప్రకరణముల ప్రస్తావితము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దిరిసెనము	సిరిస-, సిరీస-	శిరీష

న-

1. న - < ణ-. పూర్వప్రకరణముల నిరూపించిన ప్రకారము మూర్ధన్యానునాసికమగు ణకారము పదాదియందుండదు కావునను, ప్రాచీన ద్రావిడము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సందలి అపదాది ణకారము సయితము ఎణ్ - ఎన్ను, కణ్ - కన్ను, పణ్ - పన్ను, మణ్ - మన్ను అని యిట్లు నకారముగా మాఱుట కలదు కావునను, సమీప మాతృకలలోని 'ణ' కారము వైకృతముల 'న' కారముగా మాఱుట సుసంగతము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
నత్తు	ణత్థా	నస్తః
నాఁగలి	ణంగల	లాంగల
నాయము	ణాయ-	న్యాయ-
నారసము	ణారాచ-	నారాచ-
నిద్దము	ణిద్ధ	స్నిగ్ధ-
నిబ్బరము	ణిబ్భరమ్	నిర్భరమ్
నిసి	ణిసి	నిశా, నిశీథ
నెత్తము	ణేత్త-	నేత్ర-
నేమము	ణిఅమ	నియమః
నేవళము	ణేవుర	నూపుర-

2. న - < ల -. వైకృతములందు అపదాది లకారము నకారముగా తెలుఁగు - తెనుఁగు, పలవు - పనవు అని యిట్లు మాఱుట కలదు. వ్యవహారాంధ్రమునందు లావు - నావు, లెగు - నెగు, లేత - నేత, లొల్లి - నొల్లి అని యిట్లు ల, న గా మాఱుటయును కలదు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
నాగవాసము	లగ్గవాస-	లగ్నపాశ

ప-

1. ప - < ప -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పక్కి	పక్ఖి	పక్షిన్
పజ్జ	పచ్ఛా	పశ్చాత్
పడగ	పడాగా	పతాకా
పయినము	పయాణం	ప్రయాణమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పవడము	పవాల-	ప్రవాల-
పాచిక	పాసక	పాశకః
పాయవట్టము	పాయవట్ట	పాదపట్ట-
పాలియము	పాలయం	పాలకమ్
పావడము	పాడఅ-	ప్రావృత-
పున్నమ	పుణ్ణిమా	పూర్ణిమా

2. ప - < ఫ -. మహాప్రాణ మల్పప్రాణమగును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పట్టు	ఫద్దా	స్పర్ధా
పన్నె	ఫణయ	ఫణక-
పరుసము	ఫరిస	స్పర్శ-
(= స్పర్శమణి)	(= స్పర్శవేది)	
పలము	ఫలం	ఫలమ్
పలుగు	ఫలగ	ఫాలక

3. ప - < బ -. నాదవత్స్పర్శము శ్వాసవత్స్పర్శమగుట ప్రాచీన భాషాలక్షణమని ఇదివఱకు నిరూపితము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పాలసుడు	బాలిస	బాలిశః

4. ప - < భ -. అరుదైన ధ్వని పరిణామమిది. క. త. మ. పడ = యుద్ధము, తె. పడవ = యుద్ధము. 'పడవల', 'పడవాలు' - ఇట్లు పడవాలును దేశ్యముగా నిరూపింపనగునేమో? ఆ పక్షమున నీ సూత్రమనావశ్యకము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పడవాలు	భడవాలో	భటపాలః
(= అల్పసేనాధిపతి)		

బ-

1. బ - ప -. శ్వాసవత్స్పర్శము నాదవత్స్పర్శముగా పరిణతమగుట ఇచటివిశేషము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
బచ్చెన	పచ్ఛణ్ణ	ప్రచ్ఛన్న-
బంతి	పంతి	పంక్తిః
బాసట	పాసట్ఠ-	పార్శ్వస్థ-
బాసము	పాస-	పాశః
బూరెయ	పూరిఆ	పూరికా

2. బ- < బ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
బందము	బంధ	బంధ-
బాఁపన	బంభణ-	బ్రాహ్మణ-
బార	బారహ	ద్వాదశ-
బాహత్తరి (= డెబ్బది రెండు)	బాహత్తరి	ద్విసప్తతి
బిందము	బింద-	బృంద-
బీయము	బీయ-	బీజ-
బుద్ది	బుద్ధి	బుద్ధి
బెలము	బిలం	బిలమ్, బైల-
బొందు	బంధో	బంధః
బొబ్బలి (= వృక్ష విశేషము)	బబ్బూలో	బర్బూర

3. బ- < భ-. మహాప్రాణ మల్పప్రాణమగును.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
బగ్గము	భగ్గ-	భగ్న-
బత్తి	భత్తి	భక్తి-
బన్నము	భంగ-	భంగ-
బరువు	భారో	భారః
బల్లెము	భల్లయ	భల్లక-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
బిచ్చము	భిచ్చ-	భిక్షా
బుత్తి	భుత్తి	భుక్తి
బూమి	భూమి	భూమీ
బేరి	భేరీ	భేరీ
బొమ	భుమా	భ్రువ, భ్రూ
(= కనుబొమ)		

4. బ - < మ - . పదాది మకారము బకారమగుట దేశ్యభాగమునందును కలదని దిగువ ప్రపంచితము. ఉదా. తె. బొక్కు (నోటనిండ వేసికొని తిను), క. ముక్కు, తు. ముక్కుని, త. ముక్కు, కుఇ. ముక, కురుఖ్. మోఖ్, మాల్తో. మోక్, ప్రా. ద్రా. లో ముక్, మూక్ లేక మొక్, మోక్ అయి యుండవచ్చునని యూహము. ఇట్లే బ్రుంగు, బ్రుయ్యు మొదలగు బకారాది దేశ్యక్రియలు ప్రాచీనద్రావిడమునందలి మకారాది రూపమునుండి ఏర్పడినవని ఆచార్య శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తిగారి నిర్ణయము.[20] కావున వైకృతములందలి ఈ మార్పు దేశీయధ్వని పరిణామ సూత్రముల కనుగుణమని నిశ్చయించుట యుక్తము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
బానసము	మహాణస-	మహానస-

5. బ - < వ - . ఈ ధ్వని పరిణామమును తెలుగున కన్నడ ప్రభావము వలనను, ప్రత్యేకముగను ఏర్పడియుండవచ్చునని పరిశీలకుల అభిప్రాయము.[21]

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
బచ్చు	వెస్స-	వైశ్య
బావి	వావీ	వాపీ
బిడియము	విడ్డా, వీడా	వ్రీడా
బిత్తరము	విత్థార-	విస్తార-
బెత్తము	వెత్త-	వేత్ర-

20. **Bh. Krishnamurti; TVB, P. 28,449,450.**

21. **Ibid. P. 27.**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ-

1. మ - <మ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
మచ్చరము	మచ్ఛర-	మత్సర
మద్దెల	మద్దల	మర్దలః
మానికము	మాణిక్కం	మాణిక్య-
మానిసి	మాణుసీ	మానుషీ
మిత్త	మిత్తం	మిత్రమ్
(= స్నేహితుఁడు)		
మిరియము	మిరిఅం	మిరికా
ముత్తి	ముత్తి	ముక్తిః
ముల్లియ	ముల్లియ-	ముంల్యక-
మెగము	మిగ-	మృగః
మేడి	మేఢి	మేథిః

ర-

1. ర - <ర -. రేఫము దంతమూలీయము కావున ద్రావిడభాషలలో ప్రాచీన దశ పదాదియందుండదు.[22] అర్వాచీనదశలో దేశ్యక్రియలయందు రేఫాది రూపములు చాలతక్కువ. వానిలో అధికభాగము వర్ణవ్యత్యయము వలన ఏర్పడినట్టివి. ప్రాచీన ద్రావిడభాషలో పదాదిస్వరములకు పరముగ వచ్చిన రేఫము వర్ణవ్యత్యయమువలన పదాదిని నిలుచుట అనంతరదశ యందలి ధ్వనిపరిణామము. ప్రాచీనదశలో రేఫాది రూపములను ఎరవు తెచ్చుకొనుచో రేఫమునకు ముందొక స్వరమును చేర్చు సంప్రదాయ ముండెడిదని ఈవరకే నిరూపితము. కాని అర్వాచీనదశలో రేఫాది పద ములు మార్పులేకుండ వైకృతములుగా స్వీకృతములు.

22. R. Caldwell, A Comparative Grammar of the Dravidian or South Indian family of languages, London, 1913, pp. 143, 144.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
రక్కసి	రక్ఖసీ	రాక్షసీ
రచ్చ	రచ్ఛా	రథ్యా
రాచ-	రాచ- (పై.)	రాజ-
రాణి	రాణీ	రాజ్ఞీ
రిక్క	రిక్ఖ	ఋక్ష
రిత్త	రిత్త	రిక్త-
రువ్వము	రూవం	రూప-
రూఢి	రూఢి	రూఢి
రొద	రుద	రుతా
రోసము	రోస-	రోష-

ల-

1. ల - < ల -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
లక్క	లక్ఖా	లాక్షా
లచ్చి	లచ్ఛీ	లక్ష్మీ
లాభము	లాభ-	లాభ-
లావుక	లావక	లావకః
లెక్క	లెక్ఖా	లేఖ్యా
లెప్పము	లెప్ప-	లేపః
లెస్స	లెస్సా	లేశ్యా
లేమ	లామా	రామా
లొద్దుగ	లొద్దగ-	లోధ్రక-
లోవి	లోహి	లోహీ

౨. ల - < వర్ణవ్యత్యయము

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
లత్తుక	అలత్తక-	అలక్తక-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ-

1. వ - < బ -. ఈ ధ్వనిపరిణామమును ద్రావిడభాషావికాసమున అంగీకృతము.[23] కాని ఉదాహృతరూపము సహజముగా సిద్ధించిన సిద్ధరూపము వలె కాక కవులు పండితులు కృతకముగా కల్పించిన సాధ్యరూపమేమో యని సందేహము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
వివ్వచ్చుఁడు	బీభచ్ఛో	బీభత్సః

1. వ- < వ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
వక్కాణము	వక్ఖాణం	వ్యాఖ్యానమ్
వంజ	వంఝా	వంధ్యా
వడుగు	వడుగ-	వటుకః
వన్నియ	వణ్ణిఆ	వర్ణికా
వాడ	వాడ-	వాట-
విన్నాణము	విణ్ణాణం	విజ్ఞానమ్
వీణియ	వీణిఆ	వీణికా
వెజ్జు	వెజ్జో	వైద్యః
వెట్టి	వెట్ఠి	విష్టిః
వేరము	వేరం	వైర-

3. వ < ఉ అ - లేక స - .

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
వేయి	సహస్స-	సహస్ర-

సహస్ర శబ్ద సంబంధులుగా కన్నడమున సాయిర, సావర, సావిర, సాసిర్, సాసిర మొదలగురూపములును, తమిళ మలయాళములలో ఆయిరమ్ అను రూపమును తుళుతో సాయిర, సావిర, సార-లును, కొడగులో 'అయిర' యును కన్పట్టుచున్నవి. తెలుగునందలి 'వేయి' రూపనిష్పాదనక్రమము సువిచారితము కావలసియున్నది.[24]

23. Ibid, P. 161; also TVB, P. 20.
24. 'The Telugu word for thousand, *Ve l-u*, is a purely Dravidian word....' Caldwell, opo. cit. p. 354.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స-

1. స - < చ -. ప్రాచీన ద్రావిడమున దంతమూలీయోష్మమగు సకారము లేనందున తత్సమీపధ్వనియును, తాలవ్యస్పృష్టోష్మమును నగు చకారము దాని స్థానమున నిల్చినదని పూర్వ ప్రకరణముల వివృతము. ప్రస్తుత చర్చలోని ధ్వనిపరిణామము దానికి విపరీతము. తాలవ్యస్పృష్టోష్మమగు చకారము దంతమూలీయోష్మమగు సకారముగా పరిణమించుట కర్ణాటాంధ్రభాషలకు పరిమితమయిన విశిష్టమాండలిక పరిణామము. సమీప మాతృకలోవలె తెలుగునందును చకారముండగా దాని స్థానమున సకారము నిల్పుట ఇచటి విశేషము. చకారము పరుషవర్ణము, సకారము ఊష్మ వర్ణము. పరుషము ఊష్మముగా మాఱుట సహజము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సనగ	చణగ-	చణకః
సంబరి	చమ్మార-	చర్మకార-
సమ్మెట	చమ్మట్టి, చమ్మెట్ఠి	చర్మపట్ట, చర్మయష్టి, చర్మేష్టి
సమ్మాళిగ	చమ్మపాడుఆ	చర్మపాదుకా
సవరము	చమర-, చామర-	చమర, చామర-
సున్నము	చుణ్ణ-	చూర్ణమ్
సూడిగము	చూడగ-	చూడా
సూల	చూలా	చూలా

2. స - < ఛ -. ఇదియును పూర్వ సూత్రమున కనురూపము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సురియ	ఛురిఆ	క్షురికా, ఛురికా,
సేనము (= చిన్నయులి)	ఛేణం, ఛేయణం	ఛేదనమ్

3. స - < జ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సత్తు	జసద-	యశద-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. స - <స -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సన్నము	సణ్హా	శ్లక్ష్ణ
సాన	సాణ-	శాణః
సిరి	సిరీ	శ్రీ
సున్న	సుణ్ణ-	శూన్య-
సువారము	సూవార-	సూపకార -
సెంక	సంకా	శంకా-
సేస	సేస-	శేష-
సొంటి	సొంఠీ	శుంఠ -
సొన్నము	సొణ్ణం	స్వర్ణమ్
సోల	సోలహ	షోడశ -

హ-

1. హ - < హ - . ప్రాచీనద్రావిడ భాషయందు హవర్ణము ఉనికి సందేహాస్పదమనియు ద్రావిడభాషావికాసమున అనంతరదశయందేర్పడిన నూతన రీతికిదియొక నిదర్శన మనియు పరిశీలకులు నిర్ణయించిన అంశము.[25] తమిళ వ్యాకర్తలలో ప్రసిద్ధుడును,ద్రావిడభాషా వ్యాకర్తలలో ప్రాచీనుడును నగు తొల్కాప్పియనారు హకార కల్పకమయిన 'ఆయ్దమ్' (∴) ను ప్రధాన వర్ణమాలలో పఠింపకపోవుట పరిశీలనార్హము. ప్రాచీన తమిళసాహిత్యమున దీని వ్యాప్తి ఇంచుమించు అజాగళ స్తనము వంటిది. పరాశ్రయ భాగిత్వముకల ఈ 'ఆయ్దమ్' సంస్కృతభాషయందలి విసర్గమునకు వికృతి కాబోలునని పి. యస్. సుబ్రహ్మణ్యశాస్త్రి గారి యూహము.[26] మీదు మిక్కిలి అపదాదిగానే దీని అస్తిత్వము, అదియును అతివిరళము. ఇదంయుగీనమగు తమిళములో జిహ్వామూల హనుమూలీయ శ్వాసవత్స్పర్శ (dorso - velar stop) వర్ణమగు 'క' కారమును

25. Caldwell, opo. cit, p. 147; P. S. S. Sastri, opo. cit. p. 69; G. J. Somayaji, *aandhra bhaaShaavikaasamu*. pp. 356, 357; TVB, pp. 23, 24.

26. P. S. S. Sastry - op. cit.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజ్మధ్యముగా 'హ' కారముగా నుచ్చరించుట తమిళుల కలవాటు. పదాది పకారము హకారముగా మాఱుట కర్ణాటభాషావికాసమున విశిష్ట లక్షణము. క్రీ. శ. పదియవ శతాబ్దమునుండియు కర్ణాటభాషావ్యవహారమండలము లన్నింటను ప్రవర్తితమైనది ఈ ధ్వని పరిణామము. క్రీ. శ. తొమ్మిదవ శతాబ్దాంతముదాక కన్నడము నందలి పకారము ఈ మార్పునకు లోను కాలేదు. ఆ పిమ్మట పదాది పకారము హకారముగా వికృతినందినది.[27] పత్వమునకు హత్వవ్యవస్థ కర్ణాటభాషా లాక్షణిక సమ్మతము. పదు నొకండవ శతాబ్దికి చెందిన ఇమ్మడి నాగవర్మకృత కర్ణాటక భాషా భూషణమునందు 'పేహోవా' అని సూత్రితము.[28] 'పకారస్య స్థానే హకారోవా భవతి' అని దీనివృత్తి. అందువలన నిది ఆనాటికి వికల్ప మనుట స్పష్టము. పదుమూడవ శతాబ్దినాటి కేశిరాజకృత శబ్దమణి దర్పణమునందు అద్విరుక్తమగు పకారమే హకారమగుచున్నదనియు, ఈ పరిణామమును వికల్పమనియు, ఇది కావ్యసౌందర్యహేతు వనియు, ద్విత్వ పకారము హకారమగుట లాక్షణికమతమున నసమ్మతమనియు వివృ తము.[29] ఆంధ్రభాషయందలి హకారాదిపదములలో రమారమి మూడింట రెండువంతులు తత్సమములు. వైకృతములు పదికి బొటాబొటి. కన్న డము నుండి ప్రతిదేయములు నలువది పైచిలుకు. మిగిలినవానిలో ముక్కాలు మువ్వీసము అరబ్బీపారశీకాది భారతీయేతర భాషలనుండియు, మరాఠ్యాది నవీనోత్తరాహ భాషలనుండియు సంసర్గవశమున ప్రవేశించిన లన్యదేశ్యములు. ఒక కొన్ని ఆంగ్లపదములు, మఱికొన్ని పండితులును పామరులును సృష్టించిన కృతకప్రామాణికములు. తక్కినవి వ్రేళ్ళ మీదికి చాలని ధ్వన్యనుకరణ శబ్దములు. ప్రవృత్తి పరముగా ఆంధ్రభాషా వ్యవహారమందున్న హకారాదిపదములు వెరసి ఇన్నిపద్దులక్రింద చెల్లు

27. A. N. Narasimha, A Grammar of oldest Kannada Inscriptions, pp. 1-25.
28. సూ. 115, యుష్మదాదివిధానం, కర్ణాటకభాషాభూషణం, Ed. by R. Narasimhachar, Mysore Govt. Central press, Bangalore, 1903.
29. Ed. by F. Kittel, Re-edited by P. Mangesh Rau, Mangalore, 1920.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడగా తెలుగువారికి సొంతముగా మిగిలిన హకారాది పదములు హళ్ళికి హళ్ళి సున్నకు సున్న. కాగా, వ్యుత్పత్తి పరముగా హకారాది పదములు ఆంధ్రభాషయందు లేవని సిద్ధాంతము.[30] హకారాదులుగా నున్న వైకృతి ములనుండి కొన్నియిట నుదాహృతములు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
హత్తము	హత్థం	హస్తః
(=హస్తత్రాణము)		
హత్తి	హత్థి	హస్తిన్
హరిదళము	హరిదాల-	హరితాల-
హరుసము	హరిస-	హర్ష-
హళది	హలద్దీ	హరిద్రా

2. హ - < వర్ణవ్యత్యయము

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
హంకారము	అహంకారో	అహంకార-

3. హ < కృతక ప్రామాణికము (Super standardisation) గా అజాది రూపము నుండి సిద్ధించినది. హకారాది పదముల తొలి వర్ణము లోపించి అజాది రూపములగుట తెలుగున సాధారణమగు ధ్వని పరిణామ మనిపూర్వ సూత్ర వివరణముల నుల్లేఖ్యము. హజ్జ-అజ్జ, హత్తు-అత్తు, హరివాణము-అరివాణము, హరుసము-అరుసము, హితవు-ఇతవు, హెచ్చు-ఎచ్చు ఈ జంట నుడులలో హకారాదులు ప్రాథమికములు, అజాదిరూపములు వాని పరిణతరూపములు. ఇట్టి కొన్ని అజాదిరూపములకు హకారాది మాతృక లుండు సాదృశ్యమువలన నిసర్గముగా అజాదులగు రూపములకును హకారాది మూర్తులు సృష్టింపబడుటయే కృతక ప్రామాణికమని ఇట వ్యవహృతము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
హారతి (<తె.ఆరతి)	ఆరత్తియమ్	ఆరాత్రికమ్

30. 'ఆంధ్రభాష-హకారాదిపదములు', 'ఆంధ్రప్రదేశ్' పత్రిక, హైదరాబాదు, 1964, ఏప్రిల్, మే నెల సంచికలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట వాస్తవముగా సహజమగు ధ్వని పరిణామ సూత్రము మేరకు సిద్ధించిన వైకృతము 'ఆరతి'. దీనికి హారతి కృతక ప్రామాణికమనుట స్వభావోక్తి.

అపదాది వ్యంజనములు (అజ్మధ్యములు)

-క-

1. -క- < -క-. సంస్కృత భవేతరములగు వైకృతములలో ఈ పరిణామము మిక్కిలి అరుదు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆకసము	ఆకాస-	ఆకాశ-
తానకము	థాణక	స్థానకమ్
పటికము	ఫలిక-	స్ఫటిక-
పల్లకి	పల్లంక-	పర్యంక-
పులకరము	పులక-	పులక-

2. -క- < -క్క-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చదుకము	చదుక్కం	చతుష్క-
చవుకము	చఉక్కం	చతుష్క-
తికము	తిక్క-	త్రిక-
పాకెన	పక్కణ్ణ	పక్వాన్న
మానికము	మాణిక్కం	మాణిక్య-

3. -క- < -క్ఖ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దాక	దక్ఖా	ద్రాక్షా
పరికించు	పరిక్ఖ-	పరీక్ష
రాకాసి	రక్ఖసీ	రాక్షసీ
సుకియ	సుక్ఖియ-	శుష్కిత-

4. -క- < -ఖ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
లేక	లేఖా	లేఖా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సుకము	సుఖం	సుఖమ్
సెక	శిఖా	శిఖా

5. -క- < -గ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జోక	జోగ-	యోగ-

-గ-

1. -గ- < -గ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అగిని	అగిణి	అగ్నిః
చాగము	చాగ-	త్యాగ-
జోగము	జోగ-	యోగ-
తిగ	తిగ-	త్రిక-
దుగ	దుగ-	ద్వికా-

2. -గ- < -గ్గ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఓలగము	ఓలగ్గ-	అవలగ్న
పడిగము	పడిగ్గహ	పతత్గ్రహ-, ప్రతిగ్రహ-
లాగు	లగ్గ-	లగ్న-
సౌబగు	సోభగ్గ-	సౌభాగ్య-

3. -గ- < -వ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఇగము(<తె.ఇవము)	హిమ-	హిమ-
తగరము (<తె. తవరము)	తమరం	తమరమ్
తెగడ	తివుడ-	త్రిపుట-
పగడము (<తె. పవడము)	పవాల-	ప్రవాల-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. - గ - < - హ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దుగినుఁడు	దుహిణ-	ద్రుహిణః
దోగి	దోహి-	ద్రోహి-

-చ-

1. - చ - < - జ -. ఇది చాల అరుదగు ధ్వనిపరిణామము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
రాచ-	రాచ- (పై.)	రాజ-

2. - చ - < - చ్ఛ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పాచితము	పచ్ఛిత్తం, పాయచ్ఛిత్తం	ప్రాయశ్చిత్తమ్

3. - చ - < - స -. పదాదియందీ పరిణామము ప్రచురముగా నున్నట్లు పూర్వ ప్రకరణముల నిర్ధారితము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పాచిక	పాసక-, పాసగ-	పాశకః

-జ-

1. - జ - < - జ -. ఇది చాల అరుదగు ధ్వనిపరిణామము. ప్రాకృతముల అజ్మధ్యముగా 'జ' నిలుచుట విపరీతము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సాజము	సహజ-	సహజ-

2. - జ - < - జ్జ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆవజము	ఆవజ్జ-	ఆతోద్య-
కాలెజము	కాలిజ్జ	కాలేయః
బలిజ	వాణిజ్జ-	వాణిజ్య-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. - జ - <- జ్ఝ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఓజు (<తె. ఒజ్జ)	ఒజ్ఝా	ఉపాధ్యాయః
గుజ-(గుజగుజలు)	గుజ్ఝ-	గుహ్య-

4. - జ - <- ద -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జూజము	జూద-	ద్యూత
జూజి	దూదీ	దూతీ

- ట -

1 - ట - <- ట్ట -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఓహటము	ఓహట్ట-	అవఘట్ట-
నివ్వటిలు	నివ్వట్ట-	నిర్వర్త-
పల్లటము	పల్లట్ట-	పర్యస్త
బటువు	వట్ట-, పట్టుల-	వృత్త, వర్తుల
రాటసము	రహట్ట-	అరఘట్ట

2. - ట - < - ట్ఠ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అంగుటము	అంగుట్ఠ-	అంగుష్ఠ-
ఉంగుటము	అంగుట్ఠ-	అంగుష్ఠ-
బాసట	పాసట్ఠ-	పార్శ్వస్థ-
మరాటి	మరహట్ఠీ	మహారాష్ట్రీ
రుటము	రుట్ఠ-	రుష్ట-

3. - ట - < - ల -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పటికము	ఫలిక -	స్ఫటిక-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-ఠ-

1. - ఠ - < - ష్ఠ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పైఠాణము	పఇట్ఠాణం	ప్రతిష్ఠాన-

- డ -

1. - డ - < - ట -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అడవి	అడవీ	అటవీ
ఉక్కడము	ఉక్కడం	ఉత్కట-
కడియము	కడయం	కటకమ్
కేడెము	ఖేడయ-	ఖేటక -
గడియ	ఘడిఆ	ఘటికా
చేడియ	చేడిఆ	చేటికా
జడ	జడా	జటా
దాడి	ధాడీ	ధాటీ
వీడియము	వీడిఆ	వీటికా
సూడిగము	చూడగ	చూడా

2. - డ - < - ఢ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గాడి	గాఢ-	గాఢ-
(= గాటము)		
పుడమి	పుఢవీ	పృథివీ
మేడి	మేఢి	మేథిః
రూడి	రూఢి-	రూఢి-
సడలు	సఢిలో	శిథిల-

3. - డ - < - ణ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అగ్గడి	అగ్గణీ	అగ్రణీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గడన	గణణా	గణనా
గామిడి	గామణీ	గ్రామణీ
చల్లడము	చల్లణ-	చలనక-
జల్లెడ	చాలణీ	చాలనీ

4. - డ - < - ర -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
వేసడము	వేసరో	వేసరః

5. - డ - < - ల -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తడిగ	థాలిగా	స్థాలికా
తడిమము	తలిమ-	తలిమ-
దడము	దల-	దల-
పవడము	పవాల-	ప్రవాల-
పుత్తడి	పుత్తలీ	పుత్తలీ

—ణ—

1. - ణ - < - ణ -. 'ణ', 'న' గా మాఱక నిలిచినది క్రింది ఉదాహరణములు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కాణము	ఖాణ-	ఖాదన-
గాణ	గాణ-	గాయన-
జాణ	జాణ-	జ్ఞాన-
పెక్కణము	పెక్ఖణం	ప్రేక్షణమ్
రాణి	రాణీ	రాజ్ఞీ
లంకణము	లంఘణం	లంఘనమ్
వక్కణము	వక్ఖాణం	వ్యాఖ్యానమ్
విన్నాణము	విణ్ణాణం	విజ్ఞానమ్
వీణియ	వీణిఆ	వీణికా
సణుగు	సణ-	స్వన-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-త-

1. త- < త- . అజ్మధ్యముగా 'త' నిలుచుట ప్రాకృతమున విపరీతము కావున ఈ ధ్వనిపరిణామము చాల అరుదు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆమెత	ఆమంతణ	ఆమంత్రణ
కతము	కత-	కృత-

2. -త- < త్త -

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆనతి	ఆణత్తి	ఆజ్ఞప్తి
ఆరతి	ఆరత్తియం	ఆరాత్రికమ్
ఆలతి	ఆలత్తి	ఆలప్తి
జతిగెలు	జొత్తియ-	యౌక్త్రిక-
సవతి	సవత్తీ	సపత్నీ

3. - త - < - త్థ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కొతిమెర	కొత్థుంభరీ	కుస్తుంభరీ
గరిత	ఘరత్థీ-	గృహస్థ-
గాతి	గత్థి	గ్రస్త-
చవుతి	చఉత్థీ	చతుర్థీ
సాతు	సత్థో	సార్థ-

-ద-

1. - ద - < ద -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆద	ఆద (శౌ.)	ఆర్కస్
గీదియ	గీదిఆ	గీతికా
చదుకము	చదుక్కం	చతుష్క-
జూదము	జూద-	ద్యూత-
మది	మది	మతి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. - ద - < - ద్ద -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
హళది	హలద్దీ	హరిద్రా

3. - ద - < - ధ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కద	కధా (శౌరసేని)	కథా

-న-

1. - న - < - ణ -. ఈ మార్పు పదాదియందు నిత్యము. అపదాదిగా విభాష.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆన	ఆణా	ఆజ్ఞా
ఆనతి	ఆణత్తి	ఆజ్ఞప్తి
గానుగు	ఘాణ-	ఘాతన-
గొనము	గుణ-	గుణ-
జనము	సణ-	శణ-
జవ్వనము	జొవ్వణం	యౌవనమ్
తానము	ఠాణ-	స్థాన-
దోని	దోణీ	ద్రోణీ
బోనము	భోణం	భోజనమ్
సాన	సాణ-	శాణః

2. - న - < - ణ్ణ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పనస (= వేదభాగము)	పణ్ణాసా-	పంచాశా

3. - న - < - ల -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అనుగము	అలాబూ	అలాబూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చామన	సామల-	శ్యామల-
తెనుఁగు	తేలంగ	త్రిలింగ-
పనవు	పలావ-	ప్రలాప-

-ప-

1. - ప - < - ప -. ఈ పరిణామము విలక్షణము. ఏలయన అజ్మధ్యముగా పకారము ప్రాకృతముల చాల అరుదు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తాపు (= ఖచించు)	థావ-	స్థాప-
సాపెన (= శాపము)	సావ-	శాప-
సెపి (యించు)	సవ-, సావ-	శాప-

2. - ప - < - ప్ప -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కపురము (<తె. కప్పురము)	కప్పూర-	కర్పూర-
కుపసము (<తె. కుప్పసము)	కుప్పాస	కూర్పాస-
కోరపము	ఖురప్ప-	క్షురప్రః

3. - ప - < ? - భ -. ఈ పరిణామ మింకను విచారణీయము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
నెపము	ణిభ-	నిభః, నిభమ్

-బ-

1. - బ - < - ప -. ఈ పరిణామమునకు లక్ష్యమొక్కటే చిక్కినది కావున పరిణామ ప్రక్రియ చింత్యము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కుబుసము(<తె.కుపసము, కుప్పసము)	కుప్పాస-	కూర్పాస-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. - బ - < - భ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దూబ	దూభ, దూభగ-	దుర్భగ-
పబువు	పభు-	ప్రభు-
లాబము	లాభ-	లాభ-
సొబగు	సోభగ్గ-	సౌభాగ్య-
సోబనము	సోభణం	శోభనమ్

- మ -

1. - మ - < - మ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చామ	చామా	శ్యామా
జమిలి	జమల-	యమల
దామెన	దామణీ	దామనీ
లేమ	లామా	రామా
సామి	సామి	స్వామిన్

2. - మ - < - మ్మ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కమసాలి	కమ్మసాలి	కర్మశాలిన్

3. - మ - < -వ-. ప్రాచీన ద్రావిడభాషలో అజ్మధ్యములగు మ, వ-లు పరస్పరము వినిమయవర్ణములు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కముజు	కవింజల	కపింజల-
పుడమి	పుఢవీ	పృథివీ

- య -

1. - య - < - య -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆయగము (= చిత్రకంబళము)	ఆఘగం	ఆజకమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గాయము	ఘాయ-	ఘాత-
చాయ	ఛాయా	ఛాయా
మయినము	మయణం	మదన-
రాయసము	రాయస-	రాజస-

2. - య - < - హ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సయించు	సహ-	సహ-

-ర-.

1. - ర - < - ర -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆరతి	ఆరత్తియం	ఆరాత్రికమ్
తావరము	థావర	స్థావర-
తిరము	థిర-	స్థిర-
తేరసి	తేరసీ	త్రయోదశీ
బారసి	బారసీ	ద్వాదశీ
సరస-	సరిస-	సదృశ-
సిరి	సిరీ	శ్రీ
హరుసము	హరిస-	హర్ష-

2. - ర - <- ల-. ఈ మార్పును విశిష్టము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కాలెజము	కాలిజ్జ-	కాలేయః

-ల-

1. - ల - <- ణ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
బలిజ	వాణిజ్జ-	వాణిజ్య-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. - ల - < - ర -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తావలము	థావరం	స్థావరమ్

3. - ల - < - ల -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆలతి	ఆలత్తి	ఆలప్తి
ఇంగలము	ఇంగాల-	అంగార-
కొలము	కుల-	కుల-
గోలెము	గోలయ-	గోలక-
తలియ	థాలియా	స్థాలికా
దుగలము	దుగలం	ద్వికలా
పాలియము	పాలయం	పాలకమ్
మాలె	మాలిఆ	మాలికా
సంకలియ	సంఖలిఆ	శృంఖలికా
సాల	సాలా	శాలా

- ళ -

1. - ళ - < - ల - .

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అప్పళింత	అప్ఫాల-	ఆస్ఫాల-
చాళియము	చాలియ-	చాలిత-
పాళెము	పాలయం	పాలకమ్
సాళువము	సాలివ-	శాలివ-
హళిది	హలద్దీ	హరిద్రా

- వ -

1. - వ - < మ - .

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఇవము	హిమ-	హిమ-
కవము	కమ-	క్రమ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తలివము	తలిమ-	తలిమ-
తవరము	తమరం	తమరమ్
దవసము	దమణ-	దమసక-

2. - వ - < - వ - .

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆవము	ఆవాయ-	ఆవాపః
ఉరుపు	రూప-	రూప-
ఓవము	ఓవం	అవపాతః
ఓవరి	ఓవరఅ	అపవరకః
కవుడు	కవడ-	కపట-
గవతము	గవత్థం	గవార్థ-
దీవియ	దీవిఆ	దీపికా
పవడము	పవాల-	ప్రవాల-
బావి	వావీ	వాపీ
సవతు	సవత్తో-	సపత్నః
(= సమానము)	(= శత్రువు)	(= విరోధి)

3. - వ - < - హ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పావడము	పాహుడం	ప్రాభృత-
(= కానుక)	(= ఉపహారము)	
లోవి	లోహీ	లాహీ
(= వంటపాత్ర)		

-స-

1. - స - < - చ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
నారసము	నారాచ-	నారాచ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. - స - < - స -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అంకుసము	అంకుస-	అంకుశ-
ఆస	ఆసా	ఆశా
ఊసర	ఊసర-	ఊషర-
గాసము	గాస-	గ్రాస-
దోసము	దోస-	దోష-
బాస	భాసా	భాషా
మోసము	మోస-	మోష-
రోసము	రోస-	రోష-
వేసము	వేస-	వేష-
సిసువు	సిసు-	శిశుః

3. - స - < - స్స -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దూసరి	దుస్సర-	దుస్స్వరః
(= అపవాదము)		
దేవసము	దేవస్సం	దేవస్వమ్
(= దేవభాగము)		
సిసువుఁడు	సిస్సో	శిష్యః

-హ-

1. - హ - < - వ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
రాహుత్తుఁడు	రావుత్తో	రాజపుత్రః

2. - హ - < - హ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అరుహుఁడు	అరుహ-	అర్హ-
ఆహి	ఆహి	ఆధి
ఓహటము	ఓహట్ట	ఆపఘట్ట-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జోహారు	జోహార-	జయకార-
పడిహారి	పడిహారి	ప్రతిహారి
బాహత్తరి	బాహత్తరి	ద్విసప్తతి
లోహండి	లోహభండిఅ	లోహభాండికా
సాహిణి	సాహణీ	సాధనీ

అపదాది వ్యంజనములు (అనునాసికయుక్త స్పర్శములు)

ఈ విభాగమునందు అనునాసికములకు పరముగా నుండు స్పర్శవర్ణముల ధ్వనిపరిణామ విధానము వివరింపబడుచున్నది.

-ంక-

1. -ంక- < -ంక-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అంకుసము	అంకుస-	అంకుశ-
అంకె	అంకిఅ	అంకిత-
ఉంకువ	సుంక-	శుల్క-
వంకర	వంకర-	వక్ర-
సుంకము	సుంక-	శుల్క-

2. -ంక- < -బిందుపూర్వక ఖకారము-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పంకించు	పంఖ-	పక్ష-
రంకు	రంఖోలిర	రంఖ్-
సంకలియ	సంఖలిఆ	శృంఖలికా
సంకు	సంఖో	శంఖ-

3. -ంక- <-ంగ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అంకణము	అంగణం	అంగనం

4. -ంక- <-ంఘ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
లంకణము	లంఘణం	లంఘనమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-ంగ-

1. -ంగ- < -ంక-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కంగేళి	కంకేలి	కంకేలి
సంగడము	సంకడ-	సంకట-

2. -ంగ- < -ంగ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అరంగు	రంగ-	రంగ-
ఇంగలము	ఇంగాల-	అంగార-
ఇంగువ	హింగు	హింగుక
పంగెన (= ఓదము)	పంగణం-	ప్రాంగణమ్
సింగారము	సింగార-	శృంగార-

3. -ంగ- < -ంఘ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జంగ	జంఘా	జంఘా
లంగ	లంఘ-	లంఘా
సంగడము	సంఘాడ-	సంఘాత-
సింగము	సింఘ-	సింహః
సింగళము	సింఘళ-	సింహళ-

4. -ంగ- < -బిందుపూర్వక సకారము- (ఇట అనుస్వార సకారములకు గకారమాగమము).

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
వంగసము	వంసో	వంశ-

-ంచ-

1. -ంచ- < -ంచ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అంచె	అంచియ	అంచిత-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కంచి	కంచీ	కాంచీ (పుర)-
కంచెల	కంచులియ	కంచులికా
కొంచ	కొంచ-	క్రౌంచ-
మంచియ	మంచఅ-	మంచక-

2. - ంచ - < - బిందుపూర్వక సకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అంచ	హంసో	హంసః
అంచు	అంసుయ	అంసక-
కంచము	కంసం	కాంస్యమ్
కంచు	కంసో	కాంస్యః

-ంజ-

1. - ంజ - < - బిందుపూర్వక జకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కముఁజు	కవింజల	కపింజల
పంజళి (= నృత్య విశేషము)	పంజలి	ప్రాంజలి
పింజియ (= వస్త్రపు కుచ్చె)	పింజిఅ	పింజికా (= నూలిచుట్ట)
మంజస	మంజూసా	మంజూషా
లంజియ	లంజిఅ	లంజికా

2. - ంజ - < - బిందుపూర్వక ఝకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
వంజ	వంఝా	వంధ్యా
వింజము	వింఝ-	వింధ్య-
సంజ	సంఝా	సంధ్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-ంట-

1. - ంట - < - బిందుపూర్వక టకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
గంట	ఘంటా	ఘంటా
గంటి(లు)	ఘంటియా	ఘంటికా

2. - ంట - < - బిందుపూర్వక ఠకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కంటసరము	కంఠసరో	కంఠసరః
కంటియ	కంఠిఆ	కంఠికా
గంటు	గంఠి	గ్రంథి
పెంట	పింఠా	పింఠా
సొంటి	సొంఠీ	శుంఠి

3. - ంట - < - బిందుపూర్వక తకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పేరంటము	పేరంత-	పర్యంత-

-ండ-

1. - ండ - <- బిందుపూర్వక డకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కండపడము	కండవడ-	కాండపట-
గుండిగ	కుండిగా	కుండికా
బండము	భండం	భాండమ్
బండరువు	భండార-	భాండాగార-
మండెఁగ	మండక-	మండక-

-ంత-

1. - ంత - <- బిందుపూర్వక తకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కొంతము	కొంత-	కుంత-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొంతి	కొంతీ	కుంతీ
తంతి	తంతీ	తంత్రీ
బంతి	పంతి	పంక్తిః
మంతనము	మంతణం	మంత్రణ-

2. - ంత - < - బిందుపూర్వక థ కారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కంతి	గంథి	గ్రంథిః
గంత	కంథా	కంథా

-ంద-

1. - ంద - < - బిందుపూర్వక జకారము-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
మందసము	మంజూసా	మంజూషా

2. - ంద - < - బిందుపూర్వక దకారము-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అందలము	అందోల-	అందోల-
అందియ	అందుయ	అందుక
చందము	ఛంద-	ఛందస్
సందియము	సందేహ-	సందేహ-
సిందురము	సిందూర -	సిందూర -

3. - ంద - < - బిందుపూర్వక ధకారము-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఇంద్ (ఉప్పు)	సింధు	సింధు
కందము (= పశువులమూపు)	ఖంధో	స్కంధః
గందము	గంధ-	గంధ-
బందము	బంధం	బంధ-
బొందు	బంధో	బంధః
సంది	సంధి-	సంధి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-ంప-

1. - ంప - < - బిందుపూర్వక పకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
జంపు (= వ్యర్థ ప్రసంగము)	జంప	జల్ప-
జంపె	ఝంపా	ఝంపా
సంపెంగ	చంపగ-	చంపక-
సంపాసారి (= వణిజుఁడు)	సంపసారయ	సంప్రసారకః

-ంబ-

1. - ంబ - < - బిందుపూర్వక పకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
సంబెల	సంపుడ	సంపుట-

కాని, 'సంపుడ' లోని ద్వితీయ స్వరమగు 'ఉ' - సంబెలలోని ద్వితీయ స్వరమగు 'ఎ'గా మాఱుట విలక్షణమయిన పద్ధతి. సమీపమాతృక సరియయినవి కాదేమో అని శంక.

2. - ంబ - < - బిందుపూర్వక బకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అంబలి	అంబిల	ఆమ్ల-
కంబడి	కంబల-	కంబల-
దొంబరి	డోంబ-	డోంబ-
లంబు	లంబో	లంబః
సంబడము	సంబలం	శంబలమ్

3. - ంబ - < - బిందుపూర్వక భకారము -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కంబము	ఖంభో	స్కంభః
సంబారము	సంభారో	సంభారః
సంబుఁడు	సంభు-	శంభుః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపదాది వ్యంజనములు (ద్విరుక్తములు)

-క్క-

1. -క్క- < -క్క-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అక్కసము	అక్కోస-	ఆక్రోశ-
ఉక్కడము	ఉక్కడ-	ఉత్కట-
కక్కసము	కక్కస-	కర్కశ-
చిక్కము	సిక్కం	సిక్యమ్
జక్కవ	చక్కవాఅ	చక్రవాక-

2. -క్క- < -క్ష-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అక్కరము	అక్ఖర-	అక్షర-
ఉక్కివము	ఉక్ఖేవం	ఉత్క్షేపమ్
దక్కినము	దక్ఖిణ-	దక్షిణ-
పక్కెర	పక్ఖరా	ప్రక్షర-
రక్కసుఁడు	రక్ఖసో	రాక్షసః

-గ్గ-

1. -గ్గ- < గ్గ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉగ్గడుపు	ఉగ్గాఢ-	ఉద్గాఢ-
ఒగ్గాళము	ఒగ్గాల-	ఉద్గారః
గగ్గురు	గగ్గర-	గద్గద-
దుగ్గ	దుగ్గా	దుర్గా
పగ్గము	పగ్గాహ-	ప్రగ్గాహ-
లగ్గ	లగ్గ-	లగ్న-

2. -గ్గ- < -ఘ్న-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అగ్గించు	అగ్ఘ-	అర్ఘ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉగ్గడన	ఉగ్ఘాడణ-	ఉద్ఘాటన-
గగ్గులు	ఘగ్ఘర-	ఘర్ఘరక-
దిగ్గియ	దిగ్ఘిఆ	దీర్ఘికా

-చ్ఛ-

1. - చ్ఛ - < - చ్ఛ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
నిచ్చ	ణిచ్చ-	నిత్య-
నిచ్చలము	ణిచ్చల-	నిశ్చల-

2. - చ్ఛ - < - చ్ఛ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అచ్చర	అచ్ఛరా	అప్సరాః
ఇచ్చ	ఇచ్ఛా	ఇచ్ఛా
పచ్చడము	పచ్ఛడ-	ప్రచ్ఛద-
మచ్చెము	మచ్ఛ	మత్స్య-
లచ్చి	లచ్ఛీ	లక్ష్మి

3. - చ్ఛ - < - స్స -. ప్రాచీన దశాలక్షణమును దెలుపు ధ్వని పరిణామ మిది. సకార ద్విత్వము ద్రావిడ భాషలలో అలవాటులేని ఆపోసనము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
నిచ్చెన	నిస్సేణి	నిశ్రేణిః
బచ్చు	వెస్సో	వైశ్యః

-జ్జ-

1. - జ్జ - < చ్ఛ -. (ఇంకను విచారణీయము)

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
పజ్జ	పచ్ఛా	పశ్చాత్

2. - జ్జ - < - జ్జ-.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అజ్జ	అజ్జ-	అద్య-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కజ్జము	ఖజ్జమ్	ఖాద్యమ్
పజ్జ	పజ్జా	పద్యా (= దారి)
వెజ్జు	వెజ్జో	వైద్యః

3. - జ్జ - <- జ్ఝ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఉజ్జనము	ఉజ్ఝణం	ఉజ్ఝనమ్
ఒజ్జ	ఉవజ్ఝా, ఒజ్ఝా	ఉపాధ్యాయః
వెజ్జము	వేజ్ఝ-	వేధ్య-
సొజ్జె	సొజ్ఝ-	సోధ్యక-

- జ్ఝ -

1. - జ్ఝ - <- జ్ఝ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అజ్ఝము	అజ్ఝాఅ, అజ్ఝాయ	అధ్యాయః
అజ్ఝరె	అజ్ఝారే	?ఆర్య-రే
ఒజ్ఝ	ఒజ్ఝా	ఉపాధ్యాయః

- ట్ట -

1. - ట్ట - <- ట్ట -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆలవట్టము	ఆలావట్ట-	ఆలావర్తః
పట్టెయ	పట్టిఆ	పట్టికా
పాయవట్టము	పాయవట్ట-	పాదపట్ట-
ఒట్టి	ఘట్టి	(ఘాష్టి)
ఒట్టు	ఘట్టో	ఘట్టః

2. - ట్ట - < - ష్ఠ -.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కట్టెయ	కట్ఠిఆ	కాష్ఠికా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కొట్టము	గొట్ఠి	గోష్ఠి
పిట్టు	పిట్ఠ	పిష్ట
మొట్టు	ముట్ఠి	ముష్టి-
సెట్టి	సెట్ఠి	శ్రేష్ఠిన్, శ్రేష్ఠీ

-ట్ఠ-

1. -ట్ఠ- < -ట్ఠ-.

అట్ఠము (= వేదభాగము)	అట్ఠ-	అష్టక-

-డ్డ-

1. -డ్డ- < -డ-.

కడ్డి	ఖడి, ఖడీ	ఖటికా

2. -డ్డ- < -డ్డ-.

ఒడ్డె	ఒడ్డియ	ఔడ్రిక-
జడ్డ	జడ్డ-	జాడ్య-
జడ్డు	జడ్డ-	జాడ్య-
తెడ్డు	తడ్డూ	తర్దూః
లడ్డువము	లడ్డుఅ	లడ్డుకః

3. -డ్డ- < -డ్ఢ-.

అడ్డ (= ఒకానొక కొలత)	అడ్ఢ	అర్ధ-
అసడ్డ	అసడ్ఢా	అశ్రద్ధా
వడ్డన	వడ్ఢణ-	వర్ధన-
వడ్డి	వడ్ఢి	వృద్ధిః
సడ్డ	సడ్ఢా	శ్రద్ధా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము

-త్త-

1. - త్త - < - త్త -.

కత్తెర	కత్తరీ	కర్తరీ
పొత్తి	పొత్తీ	పుత్రీ
రిత్త	రిత్త	రిక్త-
వత్తి	వత్తి	వర్తి
సత్తి	సత్తి	శక్తిః

2. త్త - < - త్థ - .

అత్త (మిల్లు)	అత్థమియ-	అస్తమిత-
కొత్తిమెర	కొత్థుంభరీ	కస్తుంబరీ
పొత్తము	పొత్థం	పుస్తక-
పొత్తరము	పత్థరం	ప్రస్తర-
హత్తి	హత్థి	హస్తిన్

-ద్ద-

1. - ద్ద - < త్త - . ఈ పరిణామ ప్రక్రియను స్థాపించుటకు ఇంకను పుష్కలమగు ఉపపత్తులు ఆవశ్యకము. కర్ణాటాంధ్రములలోని కొన్ని దేశ్యపదములలో ఈ మార్పు కన్పట్టుచున్నది. ఉదా. తె. ఎద్దు < క. ఎత్తు, తె. ప్రొద్దు < క. పొత్తు, హొత్తు.

సుద్ది	సుత్తి	సూక్తిః

2. - ద్ద - < - ద్ద - .

దద్దు	దద్దూ	దద్రూః
పద్దియము	పద్దం	పద్యమ్
మద్దెల	మద్దల-	మర్దలః
సద్దు	సద్దో	శబ్దః

3. - ద్ద - <- ద్ధ -.

అద్ద-	అద్ధ-	అర్ధ-
ఉద్దరువు	ఉద్ధారో-	ఉద్ధారః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
నిద్దము	ణిద్ధ-	స్నిగ్ధ-
ముద్ద (రాలు)	ముద్ధా	ముగ్ధా
లొద్దుగ	లొద్ధగ-	లోధ్రక-
సుద్దము	సుద్ధ-	శుద్ధ-

-న్న-

1. - న్న - <- బిందుపూర్వక గకారము సమీకరణమునొందుట -.

బన్నము	భంగ-	భంగ-

2. - న్న - <- ణ -.

జన్ని	సణి	శని
పన్నిదము	పణిదం	పణిత
పన్నె	ఫణయ	ఫణక-

3. - న్న - <- ణ్ణ -.

పున్నమ	పుణ్ణిమా	పూర్ణిమా
పున్నెము	పుణ్ణఅం	పుణ్యకమ్
వన్నియ	వణ్ణిఆ	వర్ణికా
సన్న	సణ్ణా	సంజ్ఞా
సొన్నము	సొణ్ణం	స్వర్ణమ్

4. - న్న - <- ణ్హ -.

కన్న(య్య)	కణ్హో	కృష్ణః
చిన్నె	చిణ్హ-	చిహ్న-
తిన్న(= మనోజ్ఞము)	తిణ్హ-	తీక్ష్ణ-
పన్నము	పణ్హో	ప్రశ్నః
వెన్నుఁడు	విణ్హూ	విష్ణుః
సన్నము	సణ్హ-	శ్లక్ష్ణ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము

-ప్ప-

1. - ప్ప - < - ప్ప -.

అప్పనము	అప్పణం	అర్పణమ్
కప్పడము	కప్పడ-	కర్పట-
చప్పరము	ఛప్పర	ఛత్వర
దెప్పరము	దెప్ప-	దీప-
లెప్పము	లెప్పం	లేపః

2. - ప్ప - < - ప్ఫ -.

అప్పళించు	అప్ఫాల-	ఆస్ఫాల-
ఉప్పళించు	ఉప్ఫాల-	ఉత్ఫాలః
పుప్పము	పుప్ఫ	పుష్ప-

-బ్బ-

1. - బ్బ - < - బ్బ -.

కబ్బము	కబ్బం (పా.)	కావ్యమ్
గబ్బి	గబ్బ-	గర్వ
చిబ్బెము	చిబ్బ-	చిప్య-
పబ్బము	పబ్బ-	పర్వ-
పుబ్బ	పుబ్బా-	పూర్వా

2. - బ్బ - < - బ్భ -.

అబ్బెసము	అబ్భిస-, అబ్భాస-	అభ్యాస-
దబ్బ	దబ్భ	దర్భ-
నిబ్బరము	ణిబ్భర-	నిర్భర-
సిబ్బెము	సిబ్భం	సిధ్మ-

-మ్మ-

1. మ్మి - < - మ - .

జమ్మి	సమీ	శమీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. - మ్మ - < - బిందుపూర్వక బకారము -. అంబు - అమ్ము, ఇంబు - ఇమ్ము ఇట్లు దేశ్యములయందును నిట్టి పరిణామము ప్రసిద్ధము.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కమ్మి	కంబీ	కంబీ
జమ్ము	జంబు	జంబూః
తమ్ములము	తంబోలం	తాంబూల-

3. - మ్మ - < - బిందుపూర్వక భకారము - .

కుమ్మరి	కుంభార-	కుంభకార-
గుమ్మడి	కుంభండ-	కుష్మాండః
బొమ్మ	బంభ-	బ్రహ్మన్

4. - మ్మ - < - మ్మ - .

కమ్మరి	కమ్మార-	కర్మారః
జుమ్మఁడు	జుమ్మ-	యుగ్మ-
(= విలాసపురుషుఁడు)		
తమ్మి	తమ్మియ	తర్మన్
దమ్మము	ధమ్మ-	ధర్మ-
నిమ్మళము	ణిమ్మల-	నిర్మల-

-య్య-

1. - య్య - <- య్య -.

అయ్య	అయ్యొ	ఆర్యః
కయ్యము	కయ్య-	కార్య-

దయ్యము, లయ్య, ఎయ్యము మొదలగు వానిని సూత్రబద్ధము సేయుట పొసగలేదు.

-ల్ల-

1. - ల్ల - <- ల్ల -.

అల్లము	అల్ల-	ఆర్ద్ర-
పల్లనము	పల్లాణం	పర్యాణ-
బల్లెము	భల్లయ-	భల్లక-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
మల్లియ	మల్లిఅ	మల్లికా
సెల్లుఁడు	సెల్లో	శల్యః

-ళ్ళ-

1. -ళ్ళ- < -ల-.

కళ్ళము	ఖల-	ఖల
కళ్ళెము	ఖలీణ-	ఖలీన-
కొళ్ళు	కులత్థో	కులత్థః
చొళ్ళియము	చోలియం	చూలక-
పళ్ళియము	పాలియా	పాలికా

-వ్వ-

1. -వ్వ- < -వ-. సమీప మాతృకయందలి రెండవ యక్షరము వకారమై దానికి పూర్వము దీర్ఘస్వరమున్నచో వకారము ద్విరుక్తమగును.

దవ్వు	ధావ-	ధావ-
దివ్వటి	దీవట్టి	దీపయష్టి
నివ్వరి (= ధాన్యవిశేషము)	ణీవార-	నీవార-
బువ్వము	భోఅ, భోవ	భోగ-
రువ్వము (= ఆవృత్తి)	రూవం	రూప-

2. -వ్వ- < -వ్వ-.

జవ్వనము	జొవ్వణం	యౌవనమ్
నివ్వటిల్లు	ణివ్వట్ట-	నిర్వర్త-

-స్స-

1. -స్స- < -స్స-. ప్రాచీన ద్రావిడభాషా నిసర్గనిర్మాణ రీతికి విజాతీయమగు లక్షణమును ప్రదర్శించునవి సకారద్విత్వఘటిత రూపములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచీన ద్రావిడమునందు సకారము లేదనియు, అనంతర దశయందది కరిపయ భాషలయందు విశిష్టముగా నేర్పడినదనియు పూర్వప్రకరణముల నిర్ధారితము. ప్రాచీన ద్రావిడభాషయందు లేత, క్రొత్త, పచ్చరంగు అను మూలార్థముల గల *పచ్ / *పయ్ - ధాతుజన్యములుగా తెలుగున పచ్చ, పచ్చని, పచ్చి, పచ్చిక, పయిరు, పసరు, పసి, పసిఁడి, పసుపు, పెయ్య, పైదలి - మొదలగు రూపములు ఏర్పడినవి. ఈ రూపములందలి మూలధాతు భాగము పూర్వ నిరూపణము మేరకు *పచ్-/ *పయ్-. ఈ రూపములందలి చకారము సకారమగుట అర్వాచీన లక్షణము. కాని ద్విరుక్తతయందు నేటికిని శిష్ట వ్యవహారమునందు చకారమే వ్యవహృతము. సమీప మాతృకయందు సకారద్విత్వమున్నను దానిని చకార ద్విత్వముగా మార్చి వైకృతముగా రూపొందించుట ప్రాచీన భాషాస్థితికి ముఖ్య లక్షణము. నిచ్చన, బచ్చు మొదలగునవి ఇట్లేర్పడిన వైకృత రూపములు. కాని సకార ప్రభావము గాఢమయిన అర్వాచీన దశలో సకార ద్విత్వ ఘటిత రూపములును యథాతథముగా వైకృతములయినవి. ఈ అర్వాచీన దశకు ప్రాతినిధ్యము వహించు వైకృతము లీక్రింది రూపములు.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
దిస్స (మొల)	దిస్స-	దిశా
దుస్ససేనుఁడు	దుస్సాసణో	దుశ్శాసనః
లెస్స	లెస్సా	లేశ్యా
విస్సందు	విస్సందో-	విస్యందః
(= ముల్లిబంధ విశేషము)	(= జాఱుట, స్రవించుట)	(= ప్రవహించు)
సస్సెము	సస్సం	సస్య-

ఇదికాక కసవ- (కస్సవ - < కశ్యప -), విస్సన (విస్స - <విశ్వ -) వంటి వ్యక్తి వాచకములు, కస్సుమను, తుస్సుమను, బుస్సుమను మొదలగు ధన్యనుకరణములును అర్వాచీన దశలో అవతరించినట్టివి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశిష్టము

పూర్వోక్తములగు ధ్వనిపరిణామములు కాక తక్కిన ధ్వనిపరిణామములు కొన్ని క్రింద ప్రదర్శింపబడుచున్నవి.

1. **బిందులోపము :** సమీప మాతృక బిందు ఘటితమయి యుండగా వైకృతము నిర్బిందుకమగుట.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆమెత	ఆమంతణ-	ఆమంత్రణ-
ఉల్లబము	ఉల్లంబ-	ఉల్లంబ-
ఏకతము	ఎక్కంత-	ఏకాంత-
గరిడియ (= బుట్ట)	కరండియా	కరండికా
గుమ్మడి	కుంభండ-	కూష్మాండ-
పల్లకి	పల్లంకిఆ	పర్యంకికా

2. బిందాగమము (1) నిర్బిందుకమగు సమీపమాతృక వైకృతమున సబిందుకమగుట.

ఇంతి	ఇత్థీ	స్త్రీ
ఒంటె	ఒట్టిఆ	ఔష్ట్రిక
కుంటెన	కుట్టణీ	కుట్టనీ
గంబూరము	కప్పూర-	కర్పూర-
పోక	పూగ-	పూగ-

3. బిందాగమము (2) సమీప మాతృకయందలి గకారంతములగు కొన్ని పదములలో గకారమునకు ముందు బిందువు ఆగమముగా వచ్చును.

గోసంగి	ఘోసగ-	ఘోషక-
జోనంగి	సుణగ-	శునక-
మండెంగ	మండగ-	మండక-
ముల్లంగి	మూలగ-	మూలక-
వడ్రంగి	వడ్డగ	వర్ధక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. అపదాది హకారలోపము

సమీపమాతృక యందపదాదిగానున్న హకారము వైకృతమున లుప్తమగుట.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కాళియ	కాహలిఆ	కాహలికా
గాము	గహం	గ్రహ-
గీము	గిహం	గృహ-
పార	పహర-	ప్రహర-
మంతు	మహంతో	మహత్, మహంతః
మరాటి	మరహట్ఠీ	మహారాష్ట్రీ
మేన-	మేహుణ-	మైథున-
రాటము	రహట్ట	అరఘట్ట
సాజము	సహజ-	సహజ-
సాని (అప్పసాని, అల్లసాని, చలసాని, పెమ్మసాని, లక్కంసాని......మొ. లగు గృహనామములలోని ఉత్తరభాగము)	సాహణీ	సాధనీ

సంస్కృత భవముల ధ్వని పరిణామ చరిత్రము

సంస్కృతభవ ప్రాకృతసమ ప్రాకృత భవములగు వైకృతముల ప్రధానారోపములు వెరసి 2365. వీనిలో సంస్కృత భవములు మాత్రము 550, వీనిలో చాలపాలు సహజ రీతులలో కంటె కృతకమార్గముల నెక్కుడుగా నేర్పడినట్లు స్పష్టపడుచున్నది. సంస్కృత భవేతరములగు వైకృతములలోని కొన్ని ధ్వని పరిణామ పద్ధతులను దృష్టి యందిడికొని ఆంధ్ర భాషా వ్యవహర్తలు ముఖ్యముగా కవులు, పండితులు సంస్కృత సమములను సంస్కృత భవములుగా సంతరించినట్లు కన్పట్టుచున్నది. అతకరించు, అతగుఁడు, ఉత్తుఁడు, ఉడుబటుఁడు. ఓగితము, ఓజించు, కరువ, కారిసము, కిరుదెస, కుతగుఁడు, కుపకము, కేట,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రొంచుగూఁటి, గొబ, గోటాపన, గ్రాము, చక్కరవతి, చుప్పనాక, చేఁతరాసి, తరకటించు, తిరసకరించు, తేగము, దాతు, దుమగతికేతు, దెత్తి, దేకి, నిగితము, నియ్యోగి, పరియంకము, బిస్సాటి, బుబ్బుదము, మరకటము, రాగవుఁడు, రుదురాచ్చ, వాలుమికి, విసువాసము, సబ్బిణో, సమసకము, సమసారము సీమాటి- మున్నగునవి ఛందస్సంబంధములగు ఇబ్బందులను పరిహరించు నిమిత్తము కవి పండితులు సంస్కృతము నుండి సాధించిన రూపములని సమన్వయించుట సత్యమునకు సమీపము. విప్రకర్షవలన నేర్పడిన రూపము లించుమించు నలువది. ఉదాహరణమునకు కొన్ని.

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
అంపము	అర్ప-	అప్ప-
ఆరితి	ఆర్తి	అత్తి-
కసుమాలము	కశ్మల-	కష్మల-
కీరితి	కీర్తి	కిత్తి
గరువము	గర్వ-	గవ్వ-
జాతర	యాత్రా	జత్తా
చందురుఁడు	చంద్రః	చందో
దరమము	ధర్మ-	ధమ్మ-
బగనము	భగ్న-	భగ్గ-
మరకటము	మర్కట-	మక్కడ-
రాతిరి	రాత్రి	రత్తి-
విసువాసము	విశ్వాస-	విస్సాస-

పదాది యకారలోపము సంస్కృత భవములలోని ఒక విశిష్ట లక్షణము సంస్కృతమునందలి పదాదియకారము పాళి, మాగధీ ప్రాకృతములు వినా తక్కిన ప్రాకృతములలో 'ఆదేర్యోజః' అను సూత్రము మేరకు జకారముగా పరిణతము. తెలుగున సంస్కృతభవములలో పదాదియకారము లోపించిన రూపములు చాల స్వల్పము. వీనిలో అమడలు, ఉవిద యను రెండు పదములు తప్ప తక్కినవి వట్టి కృతకరూపములని తోచుచున్నది. వాని యనువర్ణనమిట్లు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
అమడ(లు)	యమల-	జమల
ఆయవారము	యయవార-	——
ఉగము	యుగ-	జుగ
ఉగాది	యుగాదిః	జుగ-
ఉత్తుఁడు	యుక్తః	జుత్తో
ఉవిద	యువతీ	జువరః
ఎక్కలి	యక్షః	జక్ఖో
ఓగితము	యుక్తమ్	జుత్త-
ఓజించు	యోజ్-	జోడ్-

సంస్కృత భవములలోని ముఖ్యమయిన ధ్వని పరిణామములే క్రింద ప్రదర్శితము.

ఏవాది వర్ణములు (స్వరములు)

అ-

1. అ- <అ-.

అచ్చుతుఁడు	అచ్యుతః	అచ్చుయ
అదరము	అధర-	అహర
అనద	అనాథ-	అణాహ-
అలుపము	అల్ప	అప్ప
కరువము	కర్మ-	కమ్మ-
గరువము	గర్వ-	గవ్వ-
చందురుఁడు	చంద్రః	చందో
దద్దురు	దద్రూః	దద్దూ
పతిమ	ప్రతిమా	పదిమా
సందరము	సముద్రః	సముద్దో

2. అ- < ఉ-.

దరువు	ధ్రువా	దువా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము

3. అ - < య -. పదాదియకార లోపము.

అమడ (లు)	యమల-	జమల-

4. అ - < హ -. పదాది హకారలోపము.

అరణము	హరణమ్	హరణ-

5. అ - < రేఫమునకు ముందు చేరెడి 'అ' -. ప్రాచీన ద్రావిడ భాషలో రేఫాది రూపములుండవనియు, రేఫాది రూపములను తక్కిన భాషల నుండి ఎరవు తెచ్చునపుడు రేఫమునకు ముందొక అచ్చు చేరుటయు, సర్వ సాధారణమని పూర్వ ప్రకరణమున వివృతము.

అరదము	రథ-	రహ-

ఆ-

1. ఆ - < అ -.

ఆరంజోతి	అరుంధతీ	—

అరుంధతీ శబ్దము ఉత్తర భాగమున ఏతన్నామక నక్షత్ర స్వభావము ననుసరించి 'జోతి' శబ్దముచేరి 'ఆరంజోతి' అయినది. (Folk etymology.)

2. ఆ - < లోపదీర్ఘత -. అపదాది హకారలోపమువలన దత్పూర్వహ్రస్వ స్వరము దీర్ఘమగుట.

ఆము	అహమ్	అహం
గ్రాము	గ్రహమ్	గహ-

3. ఆ - < ఆ -.

ఆత్రము	ఆతుర-	ఆఉర-
ఆదరువు	ఆధార-	ఆహార-
ఆయుదము	ఆయుధ-	ఆఉహం
ఆరితి	ఆర్తి	అత్తి
మాదిగ	మాతంగ-	మాయంగ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
రాతిరి	రాత్రి	రత్తి
సాదన	సాధన-	సాహణ-

4. అ - < య -. (పదాది యకారము లోపము).

అయవారము	యాయవార	—

ఇ-

1. ఇ - < ఇ -.

కిన్నెర	కిన్నరా	—
చిత్తరువు	చిత్ర-	చిత్త-
నిజము	నిజ-	ణియ-
నిద్దుర	నిద్రా	ణిద్దా
బిలువము	బల్వ-	బిల్ల-

2. ఇ - < ఋ - .

తిత్తి	దృతిః	-
మిత్తి	మృత్యు	మిచ్చు

3. ఇ - < పదాది శవర్ణలోపము, శవర్ణముమీఁది ఋకారము ఇకారమగుట-.

ఇంగిలీకము	శృంగి-	సింగు-
ఇంగిలీకి	శృంఖలకః	-

4. ఇ - < హకారలోపము - .

ఇతము	హిత-	హిఅ-
ఇవక	హిమక-	హిమగ-

ఈ-

1. ఈ - < ఈ - .

ఈరస	ఈర్ష్యా	ఈసా
కీరితి	కీర్తి	కిత్తి
తీవరము	తీవ్ర-	తివ్వ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
బీతు	భీతి	భీఇ
వీది	వీథీ	వీహీ

ఉ-

1. ఉ - < ఉ -.

ఉదుబటుఁడు	ఉద్భటః	ఉబ్భడ-
ఉపోసము	ఉపవాస-	ఉవవాస-
ఉప్పరిగ	ఉపకారిక	ఓవరిఅ
ముగుద	ముగ్ధా	ముద్ధా
సుగుడి	సుగుణిన్	——

2. ఉ - < పదాది యకార లోపము -.

ఉగము	యుగ-	జుగ-
ఉగాది	యుగాదిః	జుగ-
ఉత్తుడు	యుక్తః	జుత్తో

ఊ-

1. ఊ - < ఉ. -. (వ్యుత్పత్తి ఇంకను విచార్యము)

ఊదర	ఉదారః	——

2. ఊ - < ఊ -.

చూరణ (= మల్లవిద్యా విశేషము)	చూర్ణ-	చుణ్ణ-
దూపము	ధూప-	ధూవ-
బూతము	భూత-	భూయ-
బూది	భూతి	భూఇ
మూసిక (= నానుక్రోవి)	మూషికా	మూసిఅ

3. ఊ - < ఉ -. పదాద్యక్షరమునకు పరముగా నుండు హకారలోపము-.

మూరుతము	ముహూర్త-	ముహుత్త-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎ-

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
1. ఎ - < అ -.		
చెందిరిక (= దుడ్డు)	చంద్రక-	చందయ-
2. ఎ - < ఇ -.		
చెందిరిక (= కుసుంభ వర్ణము)	సిందూరక	సిందూరయ
వెగటు	వికట-	విగడ-
వెనకయ్య	వినాయకః	విణాయగ-
3. ఎ - < ఋ -.		
మెదుక	మృదుకః	మిఉ
4. ఎ - < ఏ -.		
మెదడు	మేదస్	మేఅ-
మెంతి	మేంథి	మేంఠీ
5. ఎ - < ఐ -.		
దెత్తి	దైత్యః	దఇచ్చో
6. ఎ - < పదాదియకారలోపము-		
ఎక్కలి	యక్షః	జక్ఖో

ఏ

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
1. ఏ - < ఇ -,		
తేది	తిథిః	తిహి
2. ఏ - < ఏ -.		
గేదంగి	కేతకీ	కేఅగీ
రేక	రేఖా	రేహా
సేమము	క్షేమ	ఖేమ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
3. ఏ - < పదాది హకారలోపము -.		
ఏల	హేలా	—
ఏలిదము	హేలిత	—
	ఐ-	
1. ఐ - < అయ -.		
వైసు	వయస్	వయం
2. ఐ - < అవి -.		
ఐదువ	అవిధవా	అవిహవా
3. ఐ - < ఐ -.		
కైక	కైకేయీ	కఇగఈ
	ఒ-	
1. ఒ - < అ -. ఉభయోష్ఠ్య స్పర్శముతో కూడిన నిరోష్ఠ్యమగు అకారము ఉభయోష్ఠ్య స్వరముగా మాఱుట సహజము.		
పొట్లము	పటలమ్	పడలం
2. ఒ - < ఉ -.		
ఒప్పరికించు	ఉపేక్ష్-	ఉవేఖ్-
దొండ	తుండీ	తుండీ
పొటము	పుటమ్	పుడం
బొజుఁగు	భుజంగః	భుయంగో
మొకము	ముఖ-	ముహ-
3. ఓ - < ఔ -.		
క్రొంచ	క్రౌంచః	కొంచో
	ఓ -	
1. ఓ - < ఓ -.		
క్రోసు	క్రోశః	కోసో
గోదుమ	గోధూమ-	గోహూమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
2. ఓ - < ఔ -.		
ద్రోవది	ద్రౌపదీ	దోవఈ
ప్రోడ	ప్రౌఢ-	పోఢ
3. ఓ - < పదాదియకారలోపము -.		
ఓజించు	యోజ-	జోడ్-

ఔ-

1. ఔ - < ఔ -.		
ఔదు	ఔదికా	—

అపదాది వర్ణములు (స్వరములు)

-అ-

1. -అ- < -అ-.		
అచ్చరము	అక్షర-	అక్ఖర-
ఇతము	హిత-	హిఅ-
పలక	ఫలక-	ఫలగ-
మేగము	మేఘః	మేహో
సేమము	క్షేమ-	ఖేమ-
2. -అ- < -ఆ-.		
పసదనము	పసాధనమ్	ప్రసాహణం
విరటుఁడు	విరాటః	విరాడో
వెనకయ్య	వినాయకః	విణాయగో
సదమదము	సదామద-	సయామయ-
సోపనము	సోపాన-	సోపాణ
3. -అ- < -ఉ-.		
చదర	చతుర-	చఉర-
చదరంగము	చతురంగ-	చఉరంగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
చదరము	చతురశ్రమ్	చఉరంస
దుందగము	దుండుకః	

-ఆ-

1. - ఆ - < - అ -.

కసుమాలము	కశ్మల-	కమ్హల-
కామాల	కామలా	—
చుప్పనాక	శూర్పణఖా	—
జీవాళము	జీవల-	—
సీమాతి	శ్రీమతి	—
మేదావి	మేధావి	మేహావి-

2. - ఆ - < - ఆ -.

65. **అని** : యుద్ధము (ఆది. 8-202, హర. 7-146), సేన (విజయ. 3-48), < ప్రా. అణియ-, అణీయ: సేన, అంచు, అమాగ. అణీయ-: చతురంగ బలములతో కూడిన సేన, పా. అనీక- :సైన్యము, సం. అనీక-: ముఖము, వరుస, సేన.

క. అణి :వరుస, సైనికుల బారు, సేన, త. అణి: సైనికుల వరుస, అణియం; సేన, మ. అణి: పైది, పో. చూ.

66. **అనుగలము** : అనుకూలము (నిర్వచ. 8-105, శాంతి. 3-488), ఆశ్రయము, స్థానము (దశకు. 5-81), సమానము (పాండు. 4-10), అనుగలించు: ఇష్టపడు (వరాహ. 6-51), < ప్రా. అణుగూల-: ప్రియమైన, అనుగుణమయిన, సం. అనుకూలం -: యుక్తమయిన, తగిన, హితము.

అనుమఁడు : చూ. హనుమ. హనుమంతుడు (అచ్చ. రా. 6-406), ప్రా. హణుఅ, హణుమ, హణుమంత, హణుయంత, మా. హణూమే, శౌ. హనుమంత, సం. హనుమాన్, హనుమత్: ఆంజనేయుడు.

క. అణువ, అనుమంత, త. అనుమన్, అనుమాన్, తు. అనుమంత.

67. **అంతస్తు** : కక్ష్య, తొట్టికట్టు (విష్ణుమాయావిలాసము, ఉ. 4, శ. ర.) <సం. అంతస్థం: నడుమనుండునది.

క. అంతస్తు: మధ్యనుండునది, మేడపైభాగము, త. అంతస్తు: స్థితి, మేడ నిలువు, తు. అంతస్తు : మేడపైభాగము.

అంతిపురము : చూ. అంతిపురి. అంతఃపురము (సభా. 1-149,కు.సం. 6-14, నై. 3-96).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

68. **అంతిపురి :** రూ. అంతిపురము. అంతఃపురము, శుద్ధాంతము (శాంతి. 6-266)<పా. అంతేపురం, అంతోపుర: అంతఃపురము, ప్రా. అంతేఉర. అంతేఉరిగా, అంతేఉరియా, అంతేఉరీ, అమాగ. అంతేఉరం, అంతేఉరియా, శౌ. అందేఉర, సం. అంతఃపురం, అంతఃపురీ.

క. అంతపుర, త. అంతప్పురం.

69. **అంతు :** మొత్తము, చివర, పర్యవసానము. <ప్రా. అంతో :కడపటిది, సం. అంత-: చివర, తుద.

క. అంతు: మొత్తము, పెరసి.

70. **అందము :** చక్కదనము, సౌందర్యము (విరా. 1-228), అలంకారము (నై. 2-102), యోగ్యము (సారంగ. 2-227), <ప్రా. అంతో, అంతగ : మనోజ్ఞము, సుందరము, సం. అంతః : రమ్యము.

క. అంద, త. అంతం, మ. అందం, తు. అంద.

71. **అందలము :** పల్లకి (విరా. 1-228, ఉద్యో. 1-179, శాంతి. 1-350), 'అన్దలంబును' (చేబ్రోలు శాసనము, క్రీ.శ. 1118), 'అన్దలమ్బు' (ద.హిం.శా. 10-38, క్రీ.శ. 1132), పక్కలను కప్పు లేక కుర్చీవలె నుండు వాహనము (కళా. 8-29), అందలములు : బాలక్రీడావిశేషము (వి.పు. 7-202), <ప్రా. అందోలి, అందోలో, అందోలయ, అమాగ. అందోలగో, పా. అందోలయ :ఊయల, సం. అందోలః.

క. అందణ, అందళ, అందళవు, త. అంతళం, తు. అందణ, కొడగు. అందల.

72. **అందియ:** రూ. అందె. నూపురము, స్త్రీల కాలినగ (పండితా. పర్వత, విరా. 4-26, నై. 6-29), బిరుదుగా కాలికి తొడిగికొను నగ (రా. వి. 2-46), < ప్రా. అందు, అందుయ : సంకెల, సం. అందుక, అందూ, అందూక: గొలుసు, సంకెల, నూపురము, అందతి: బంధించు.

క. అందిగె, అందుగ, అందుగె, కువి. హందులి: మడమ.

అందె: చూ. అందియ. నూపురము (పండితా. పర్వత., మను. 6-31), బిరుదుగా కాలికి తొడిగికొను నగ (భీమ. 5-112).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

73. **అన్నెము**[1]: ఇతరము, వేఱగునది (కు. సం. 6-72, క్షేత్రయ), < ప్రా. అణ, అణ్ణ, అణ్ణఓ, అన్న, అన్నఓ : ఇతరము, పరము, రెండవ, అప. అణ్ణ, అవాగ. చూ. పై. జైమహా. పై. అన్న, పా. అఞ్ఞ, మా. అఞ్ఞ, శౌ. అణ్ణ, అణ్ణదో, అశోక శాసనములలో 'అఞ-' (గిర్నార్), 'అణ-' (మాన్సేరి), సం. అన్య, అన్యక, అన్యత్: వేఱొక, ఇతరము.

త. అన్నియం :వేఱు, ఇతరము, అన్నియాన్ : ఇతరుడు, పరదేశీయుడు, ఒరయాన్. నన్నా: ఇతరము.

74. **అన్నెము**[2]: పాపము (సారంగ. 3-82, శుక. 2-110), అన్యాయము (శశాం. 2), < ప్రా. అణ్ణాఅ, అణ్ణాయ, అన్నాయ: న్యాయాభావము, న్యాయ విరుద్ధము, శౌ. అణ్ణాయ్య-:న్యాయము తప్పినది, సం. అన్యాయః: న్యాయములేనిది, అయుక్తము, అక్రమము.

క.అన్నయ, అన్నెయ, త.అనాయం, అన్నియాయం, మ.అన్నియాయం.

అపోసానము: చూ. ఆపోసనము (భీమ. 2-136).

75. **అప్పన**[1]: అనుమతి, ఆజ్ఞ (బసవ. 3-28) < సం. ఆజ్ఞాపన- ఆజ్ఞ చేయుట, నియోగించుట, ప్రా. అణ్ణావణ: ఆజ్ఞాపనము.

క. అప్పణె, త. అప్పణై తు. అప్పణె.

అప్పన[2] : చూ. అప్పనము. కానుక (శుక. 2-216), అప్పనసేయు: అధీనముచేయు (భా. రా. అర. 336, హరి. పూ. 5-200, రుక్మా. 2-44).

76. **అప్పనము** : రూ. అప్పన[2]. పన్ను, కప్పము (ఆది. 6-266, ఆను 2-62, హరి. పూ. 5-6), కానుక (మార్క. 7-207, శశాం. 5-119), అధీనము, వశము (ద్వి. హరిశ్చ. ఉ. 2437), అప్పగించు: వశముచేయు (విరా. 1-249), < ప్రా. అర్పణం : ఉపహారము, దానము, అప్పిణ : అర్పించు, ఇచ్చు, అప్పఇ : అర్పించు, పా. అప్పనా: ఒక విషయముపై మనసును కేంద్రీకరించుట, లగ్నమొనర్చుట, సం. అర్పణ- : ఇచ్చుట, అర్పించుట, అప్పగించుట, తిరిగి ఇచ్చుట, కేంద్రీకరించుట.

క. అప్పన: కప్పము, కానుక, బాడుగ, శిస్తు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

77. **అప్పళించు :** ఆస్ఫాలనముచేయు, చఱచు (విరా. 2-7), ఉత్సహించు (పైది 2-45, నై. 1-60), అదిమి పట్టుకొను (సౌ. 1-18), ఆక్రమించు, క్రమ్ము (భా. రా. అర. 1-14), తాకు (హరి. పూ. 8-38), అంటు (నై. 2-141), < ప్రా. అప్ఫాల స. క్రి. ఆస్ఫోటనము చేయు, చఱచు, తాడించు, అప్ఫాలఅ : తాడనము, ఆఘాతము, అప్ఫాలియ: ఆస్ఫాలితము, అప. అప్ఫాల-ఇ : అస్ఫాలయతి, అమాగ. అప్ఫాలణ-: చఱచుట, తట్టుట, సం. ఆస్ఫాలః : కదలించుట, చఱచుట, ఆస్ఫాలన : తాడనము, చాలనము

క. అప్పళిసు, త. అప్పళి, తు. అప్పణిపుని.

అప్పళింత : చఱచుట (రామా. 7-168), చూ. అప్పళించు.

78. **అబ్బురము :** రూ. అబ్రము. ఆశ్చర్యకరము (తాళ్ళ. 4-120, ఉ. రా. 3-104), అరిది (కళా. 5-189), అబ్బురపడు:ఆశ్చర్యపడు (యయా. 2-18),అబ్బురపాటు : ఆశ్చర్యము (మను. 2-28), < ప్రా. అబ్భుత, అబ్భుయ, పా. అబ్భుత, సం. అద్భుత-.

79. **అబ్బెసము :** అలవాటు (నై. 1-67, కాశీ. 5-232), < ప్రా. అబ్భస, అబ్భాస- :స.క్రి. అభ్యసించు, అబ్భసణ : అభ్యసనము, అబ్భసియ: అభ్యస్తము, అబ్భాసో : శిక్ష, సాధన, అమాగ. అబ్భాస, సం. అభ్యాసః: సాధన, శిక్షణ, అలవాటు, ఆవృత్తి.
క. అబ్బెస, మ. అబ్భియాసం, తు. అబ్బేస.

అబ్రము : చూ. అబ్బురము (నృ. 5-63, ప్రభా. 1-56).

80. **అమడ :** జంట, అమడలు: కవలపిల్లలు (తాళ్ళ. 8-4, రఘు. 6-42), < సం. యమల-:జంట, జత, మిథునము, పా. యమల-: జత, ప్రా. జమల-:యుగ్మము, యుగళము.

క. అమళ, అవళ, అవళి, తు. అమరు : కవలలు, జత, గోండి. యెమల్ : కవలలు, పర్జి. యేయెరుల్ : కవలలు.

అముడు : చూ. అముదు (చెన్నుపల్లిశాసనము, 1073, సూ.ని.).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

81. **అమవస** : రూ. అమాస. అమావాస్య, పంచపర్వములలోనొకటి. (ఆది. 5-66, భీష్మ. 2-217, దశకు. 7-119, హరి. పూ. 2-136, భా. రా. అర. 1-280, రుక్మా. 2-43), < ప్రా. అమావసా, అమావస్సా, అమావాసా, అప. అమవాస, అమాగ. అమావాసా, సం. అమావాస్యా: కూడియున్న చంద్రసూర్యులుగలది, అమవస.

క. అమసె, అమవాసె, అమావాసె, అమాస, అవసె, త. అమావాచి, అమావాచై, తు. అమాసె, అమావాసె.

అమాస : చూ. అమవస (దశా. 2-199, బహు. 5-4, శశాం. 2-136).

82. **అముదు** : రూ. అమదు. అమృతము, అముదుపడి: నిత్యము దేవునకు నివేదింపబడు అన్నము (ద.హిం.శా. 4-1288, సూ.ని.), < శౌ. అమదం: అమృతము, అప. అమయ, ప్రా. అమయ, అమిఅం, అముయం, సం. అమృత-

క. అమర్దు, అవర్దు, త. అముతు, ఆమదు, ఆముద, తు. అమర్త.

83. **అంబలి** : పిండితోకొంచెము పలుచగా కాచిన పదార్థము (వేం. పంచ. 1-558), అంబకళము: ఒక దినుసు జావ (ఆము. 1-81, అప్ప. 5-122), < ప్రా. అంబిల, అమాగ. అంబిలో :జావవంటి నీరు, అంబం: మజ్జిగతో తయారుచేసిన పదార్థము, జై.మహా., అంబిల, పా. అంబిలయాగు :జావ, మా. అంబిల, సం. అమ్ల-: పుల్లపెరుగు.

క. అంబలి, అంబకళ, అంబిల, అంబులు, అమ్ల, త. అంపలి :రాగి జావ, మ. అంబవణ, అంబోణ, అంబిళ :జావ, తు. అంబులి: రాగి జావ.

84. **అంబాళము**: ఆమ్రాతకము (రం.రా.ఉ.పు. 116, పం. 15), < ప్రా. అంబాడగ, అంబాడయ, అమాగ. అంబాడగ, పా. అంబాటక, సం. ఆమ్రాతకము.

క. అంబాడె. ఆమాటె, తు. అంబటె, అంబడె :అడవిమామిడి, కొడగు. అంబటె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయ: చూ. అయ్య. పురుషనామములకనుప్రయుక్తము (భీమ. 1-1), పూజ్యతను దెలుపును (పరమ. 3-172), అయగారు: గురువు (యయా. 3-131), పూజ్యపురుషుడు (ప్రబంధ. 216).

అయారె : చూ. అయ్యారే. ఆశ్చర్యప్రశంసాదులను దెల్పును (కాశీ. 5-303).

అయారే : చూ. అయ్యారే (శకాం. 4-67).

85. **అయిదువ:** రూ. ఐదువ, పతివత్ని, సువాసిని (బిల్హ.3-207),< సం. అవిధవా: విధవకానిది, పుణ్యస్త్రీ, పతివత్ని, ప్రా. అవిహవా.

క. అయిదె, అయిరె, అర్దె, ముత్తద్దె: వృద్ధసువాసిని, అర్దువె.

86. **అయ్య :** రూ. అయ. తండ్రి (ఆది. 3-137, ద్రో. 5-32) పూజ్య పురుషుడు (హర. 2-57), వాత్సల్యమున కుమారుడు (అర. 7-270, భాగ. 10. పూ 525), పురుషవాచకము-వాడు (ఉ.రా. 1-185),< అశోకశాసన. ప్రా. అయ, అయ్య, పా. అయ్య- :పూజ్యుడు, మాన్యుడు, ప్రభువు, ప్రా. అజ్జ, అరియ, మా. అయ్య, శౌ. అజ్జ, సం. ఆర్య-, ఆర్యక-

క. అజ్జ, అయ, అయ్య, త. అచ్చన్, అయ్యా, మ. అచ్చన్, అయ్యన్, అరియన్, తు. అజ్జె, అయ్యె: అర్చకుడు, మంత్రి, గురువు, ప్రభువు.

అయ్యరే : చూ. అయ్యారే (చంద్రికా. 2-97).

అయ్యారె : చూ. అయ్యారే (కిరా. 2-115).

87. **అయ్యారే :** రూ. అజ్జారె, అజ్జారే, అజ్ఝరె, అయారె, అయారే, అయ్యరే, అయ్యారె. ఆశ్చర్య ప్రశంసాదులను దెలుపును (విజయ. 1-38), < అయ్యా + రే, చూ. అయ్య.

88. **అరంగు :** రూ. అరుంగు, తిన్నె, వేదిక (ఆము. 5-4, ఉ.రా. 6-24), <ప్రా.రంగ-: నాట్యశాల, ప్రేక్షాభూమి, జయభూమి, యుద్ధమండపము, అమాగ. రంగ -: వేదిక, నాట్యశాల, రంగభూమి, సం. రంగ-.

క. అరగు, అరిగు, అరుగు: అంచు, త. అరంకమ్: రంగభూమి, యుద్ధ రంగము, పండితసభ, మల్లభూమి, అరంగు: వేదిక, నాట్యశాల,ద్యూతశాల.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరణము : వివాహకాలమందు వధూవరులకిచ్చు ధనాదికము (ఆది. 8-215, 8-221, కు. సం. 9-140, భా.రా.అయో. 171), < సం. హరణ- : పెండ్లి కానుక, పా. హరణక-: రవాణా సామగ్రి, హరణ: స్వీకరించుట, గ్రహించుట.

క. అరణ: పెండ్లికానుక, దేశ్యమని కిటెల్ 97.

90. **అరదము** : రథము, తేరు (ఆది. 6-139, సభా. 1-99, కు. సం. 2-25, విరాట. 5-5, భీష్మ. 1-84, 1-103, ద్రో. 1-338), < సం. రథః :రథము, వాహనము, అప. అమాగ. ప్రా. రహ-: రథము, యానవిశేషము, అమాగ. రహి- :రథికుడు, పా. రథ, ప్రా. రహి, రహిల: రథికుడు.

క. అరద :తేరు (చంద్రప్రభాపురాణ), త. ఇరతం : తేరు, ఇరతికన్ రథికుడు, ఇరతసత్తమి: రథసప్తమి.

అరిదళము : చూ. హరిదళము. పసుపుపచ్చని ధాతువిశేషము (ఆం.భా. 2-280).

క. అరదళ, అరదాళ, అరిదళ, అరిదాళ, త. అరితాళం, మ. అరితాలం, తు. అరదళ, అరదాలె, అరెదళ, అర్దళ.

91. **అరిసె** : మూలవ్యాధి, అర్శోరోగము (చికిత్స. చి.ని.,సూ.ని.), < ప్రా. అరస, అరిస :మూలవ్యాధి, అమాగ. అరసియా, పా. అరిస, సం. అర్శః, అరిషః, అర్శికా.

క. అరిసె, త. అరచం, మ. అరిశస్స.

అరుంగు : చూ. అరంగు (పాంచా. 4-21).

అరుసము : చూ. హరుసము. సంతోషము (ఉ.రా. 2-6).

త. అరిచం :అనందము, హాయి, మ. హరిషం: సంతోషము.

92. **అరుహుఁడు** : తగినవాడు, పాత్రుడు (తాళ్ళ. 5, 33),<ప్రా. అరహ-: పూజ్యుడు, అరిహ, అరుహ :యోగ్యుడు, మాన్యుడు, అప. అరిహ, అమాగ. అరహ, జైమహా. అరుహ, జైశౌ. అరహంత, పా. అరహతి :తగినట్టిది, అరహంత-:పూజ్యుఁడు, మా. అలిహ-:యోగ్యుడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరిహంత-: మాన్యుడు, మహారిహ-: మహార్హుడు, శౌ. అరిహ-: అర్హుడు, అరిహది :అర్హత, అరిహా: పూజ, సం. అర్హ- : తగిన, సమర్థత, అర్హాంత్: పూజ్యుడగు.

క. అరుహ.

అల : చూ. అలా. సంబోధనాంతములకు ప్రయుక్తము (నిర్వ. 2-24).

93. **అలకి** : ఒకవిధమగు కుండ (అశ్వ. 3-156, హరి. పూ. 5-221) < దే. ప్రా. అలుగా :అల్పఘటము, సం. అలు, అలుకీ: చిన్నఘటము, తెప్ప.

94. **అలవ** : కంచె, దడి, మండలతో అల్లిన ఆవరణము (హరి. పూ. 6-123, రా.వి. 3-81), < సం. అలవ- :కోతలయిన పొలములో మిగిలిన పంటకొయ్యలు, మండలు, పా. ఆలక: ఆవరణ, సం. ఆలవాల శబ్దభవమని కాంబెల్, పు. 46.

95. **అలసందియలు** : ధాన్యవిశేషము, పెద్దబొబ్బరలు (మార్క. 3-203) అలచందలు అని వ్యవహారము < అమాగ. అలిసందగ, అలిసందగ: ధాన్య విశేషము, "సం. అలసాంద్రః, ప్రా. అలసందో. చి. ని." అని సూ.ని.అలసాంద్ర, అలసందో లు నిఘంటువుల మృగ్యము. నాగటిచాళ్ళ నడుమ (హలసంధి) నితైడి ధాన్యము కావున 'హలసంధి', అలసందియలు అయి యుండునా? దేశ్యమని కాంబెల్, పు. 45.

క.అలసంది.అలసందిగె,అలసండె, దేశ్యమని కిట్టెల్ దొరగారి నిరూపణము, పు. 112, మరాఠీ- అళసుందా: ఒక దినుసు పప్పు ధాన్యము (కులకర్ణి. మరాఠీ వ్యుత్పత్తి కోశము, పు. 55)

అలిపిరి : చూ. అలుపము. దుర్బలము, అల్పము (ద్వి.భాగ. 2-24).

96. **అలుపము** : అల్పము, కొంచెము (ఉద్యో. 3-117), < సం. అల్ప- కొంచెమైనది, తక్కువైనది, క్షుద్రము, అప. అమాగ. జైమహా. పా. ప్రా. శౌ. అప్ప-: అల్పము.

క. అలుప (శబ్దమణిదర్పణ), త. అరుప్పం, అర్పం: అల్పము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలుపుఁడు : అల్పుడు, హీనుడు (కు. సం. 1-30, వీరా. 1-266), చూ. అలుపము.

97. **అల్లము** : ఆర్ద్రికము (కాశీ. 7-185, రుక్మా. 3-6), < ప్రా. అల్ల, అల్లగ, అల్లయ, అద్ద, పా. అద్ద, అల్ల-, అప. అద్దియ, సం. ఆర్ద్రిక: అల్లము, తడి, ఆర్ద్రశాక-: అల్లము.

క. అల్ల, త. అల్లం, ఆత్తిరకం, పర్జి. అద, కువి. అలొమి, ఒరయాన్. అన్ఖి.

98. **అళకము** : ఒక జాతి కీటకము (శాంతి. 1-21), < సం. అలర్క-: అలర్క సంబంధమయినది, అలర్క: ఒక జాతి కీటకము. 'అష్టాపదం తీక్ష్ణదంష్ట్రం సూచీభిః పరిసంవృతం, రోమభి స్సన్నిరుద్ధాంగ మలర్కం నామ నామతః' సం. భారత. శాంతి. అధ్యా. 3, శ్లో. 13, ప్రా. అలక్క, అలయ, పా. అలక్క.

అళది: చూ. హళది. పసుపురంగు (రామా. 7-278, ఆం.భా. 1-108).

అవగడము: చూ. ఆగడము. అపాయము (శుక. 2-298), ప్రమాదము, (పైడి. 3-327), అపాయకరము, హానికరము (పైడి. 3-391), చెడ్డది (విప్ర. 4-49), అనన్య సాధ్యము (ద్వి. పరమ. పు. 523, పంక్తి 39), < ప్రా. అవగడ-, సం. అవకట-: విరుద్ధము, ప్రాతికూల్యము.

క. అవగడ :అడ్డు, ప్రతిబంధకము, దుర్లభము, అనన్యసాధ్యము, త.మ. అవకటం, తు. అవగడ : అపాయము, చెఱుపు, తుంటరి, కష్టము.

99. **అవఘళము**: చూ. ఔఘళము. అకృత్యము (ద్వి. హరిశ్చ. ఉ. 262), అధికము (పైడి. ఉ. 944), సామర్థ్యము (దశా. 1-43), అసాధ్యము (ద్వి. ప్రభు. 2. పు. 16, పంక్తి, 1), అవఘళించు :అడచు (హర. 7-164), తుల్యమగు (నై. 1-37), వ్యాపించు (కాశీ. 1-45), అతిక్రమించు (కై.భా. 8-73), అవఘుడుకు : పసుపుడు (మై. 3-141). < ప్రా. అవఘడ: కొట్టుట, చంపుట, సం. అవఘాత- :పరిపంపజేయుట, త్రోయుట, అవఘాత-: దెబ్బ, ప్రహారము, మరాఠీ. అవఘళ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

100. **అవారి**[1]: రూ. అవ్వారి[1] అధికము, బహుళము (కావ్యా. 2-41, వేం. పంచ. 4-567, వసు. 6-61), < ప్రా. అవార-: పారరహితము, అనంతము, అప. అమాగ. అవార పా. అవార: అపరిమితము, సం. అపార-: పారము లేనిది, మితిలేనిది.

101. **అవారి**[2]: రూ. అవ్వారి[2]. అడ్డములేనిది, నిరంకుశము (వేం.పంచ. 3-78) < ప్రా. అవారియ- (అడ్డు పెట్టరాని, ఆపరాని, ఆటంకములేనిది, సం. అవారిత-: వారింపబడనిది, అవార్య-: వారింపనలవికానిది, వారింపదగనిది. త. అవారి: అడ్డులేనిది.

అవ్వారి[1]: చూ. అవారి[1] బహుళము, విస్తారము (విక్ర. 5-113, కిరా. 3-20).

అవ్వారి[2]: చూ. అవారి[2]. నిశ్శంకముగా (విప్ర. 5-14).

102. **అసడ్డ** : అశ్రద్ధ, తృణీకారము (శాంతి. 4-426), < ప్రా. అసడ్ఢ-: శ్రద్ధారాహిత్యము, ఉపేక్ష, అప. అసద్ధ- : నమ్మికలేని, అసన్ధ: తిరస్కారము, సం. అశ్రద్ధా: అశ్రద్ధ, నమ్మికలేనిది.

క. అసడ్డె, త. అచట్టై, తు. అసడ్డె, చూ. సడ్డ.

103. **అసము**[1] : యశము, కీర్తి (ద్రో. 1-31, ఆం.భా.భూ.ప.22), 'కుసుమ మిచ్చెఁ దనకు నసము వెరుగ' (ద.హిం.శా. 4-1007, క్రీ.శ. 1065) < సం. యశస్ :కీర్తి, గౌరవము, ఘనత, అమాగ. యస: కీర్తి, పా.యస, యసో, ప్రా. జస-.

క. జస (శబ్దమణిదర్పణ, 343).

104. **అసము**[2] :అహంకారము, గర్వము, దర్పము (విరా. 5-234), ఉత్సాహము (ద్రో. 2-104, హరి.పూ. 1-137), < ప్రా. హస, హాస-: హసించు, గర్వించు, హాస్యము, సం. హస్-: మీఱు, అతిశయించు, హస-: నవ్వు, పరిహాసము, హాస-: గర్వము, దర్పము.

క. అస: బలము.

105. **అసము**[3] : అవకాశము, వీలు (వేం.పంచ. 4-18,) చనవు (శుక. 1-335), < ప్రా. అస్సము :స్థానము, చోటు, సం. ఆశ్రమ-: కుటీరము, ఆలయము. సం. వశ: - సంబంధియగునా యని సూ. ని. కారుల యూహము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ

106. **ఆతతాయి** : తుంటరి, దుష్టుడు (వి. పు. 2-124, హంస. 5-113) < సం. అతతాయిన్ : చంప నుద్యుక్తుడయినవాడు, హంతకుడు.

107. **ఆకసము** : ఆకాశము (అర. 4-74, విరా. 5-168, కు.సం. 3-12, భీమ. 3-44), < ప్రా. అకాస-, ఆగాస-, అమాగ. జైమహా. ఆగాస, పా. ఆకాస, సం. ఆకాశః.

క. ఆకస, ఆకాస, ఆగస, త. ఆకాచం, ఆకాయం, మ. ఆకాశం, కాయం, తు. ఆకాస. బ్రాహుఈ. ఆసమాన్.

108. **ఆగడము** : రూ. అవగడము. అకార్యము, కొంటెపని (అను.5-312), వంచన (మా. 8), అపరాధి (భాగ. 10. పూ. 1416), వంచకుడు (వేం. పంచ. 1-519), ఉత్పాతము (ఉ. రా. 6-235), దుష్కార్య చిహ్నము (సారంగ. 3-48), దుర్నీతి (అచ్చ. రా. 1-147), దౌష్ట్యము (నీలా. 3-27), ఆగడించు : ధిక్కరించు (పండితా. మహి. 306), ఆగడీడు: అకార్యము చేయువాడు (దశకు. 11-112) <సం. అగస్: అపరాధము, పాపము, అపకృత-: అపకారము చేయబడినది.

క. ఆగడ: పరిహాసము, దూషణ, త. ఆకటియం :పరిహాసము.

ఆఁకరము : చూ. హంకారము. చలము (ఆది. 8-200, భా. రా. యు. 534), ఆము, మదము (ఆం. భా. 1-133).

109. **ఆడి** : ఒక జాతి బాతు, ఆడేలు (మార్క. 2 - 2), ఆడెలు (సుద. 3-194), ఆడేలు: జలపక్షివిశేషము, శరారి (మార్క. 2-8), < ప్రా. ఆడి, ఆడిల్ల: పక్షివిశేషము, జలచరము, చేప, అమాగ. ఆడా : నీటిపిట్ట, సం. ఆటిః : పక్షి విశేషము, ఆతిః : జలపక్షి.

క. ఆటి, ఆడి, ఆతి, ఆడేలు-దేశ్యమని కిట్టెల్, పు. 151, మ. అడి: బాతు.

110. **ఆణము** : మాంసరసము (ఆం.భా. 2-252), < ప్రా.అయణ, భోజనము, భక్షణము, జావ, పా. అదన :భుజించుట, భోజనము, సం. అదన-: తినుట, అదతి: భుజించుట, ఆదయతి: తినిపించుట, మేపుట.

త, మ. ఆణం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

111. **ఆణెము**: దేశము. 'అణెమం చనంగ దేశాహ్వయంబు' (ఆం.భా. 2-7), < ప్రా. ఆయణం : గమనము, నడక, ఆయణీయ : పథము, దారి. పా. అయన: దారి, గమ్యస్థానము, సం. అయనం: పోవుట, నడచుట, పథము. దక్షిణాపథమువలె తెలంగాణము, తెంకణము, కొంకణము (కొంగు + అణెము, కొంగు = కొంగుదేశము, నేటి కొంకణము), మాగాణము: మా = మహా-

112. **ఆతుమ** : ఆత్మ, మనస్సు (తాళ్ళ. 9, 35, కళా. 6-161), < సం. ఆత్మన్, ఆత్మా, పా. ఆతుమన్, అమాగ. అత్తా, జైమహా. మా. అత్త, ప్రా. అత్తా, జైశౌ. ఆద, శౌ. అత్త, ఆద. ఈయారోపమునొద్ద సూ. ని. కారులు 'ఆతుమా'యను పాళీభాషాపదమును ప్రదర్శింపగా శ్రీ గిడుగు రామమూర్తి పంతులు గారు 'ఆతుమ పాళిలో లేదు' అని వ్రాయుట (చూ. ప్రతిభ, 4వ సంపుటి, పు. 72) ప్రామాదికము. ప్రసిద్ధమయిన Rhys David's Pali Dictionary ని గిడుగువారు చూచినట్లు లేదు.

క. ఆఠుమ, త. ఆత్తుమా, ఆన్మా.

113. **ఆత్రము** : రూ. అత్తరము. త్వర (సమీర. 4-143), విపత్తు (ఆం. సం. మాన. 59), ఆత్రపడు : కళవళపడు (మొ. రామా. 1-45), < సం. ఆతుర- : బాధపడుట, మనఃక్షోభము, పా. ఆతుర- : జబ్బు, జబ్బుపడిన, బాధాకరము, అమాగ. ప్రా. ఆఉర: కుతూహలము, ఉత్కంఠ, వికలమయినది.

క. ఆతుర, త. ఆతురం, ఆత్తిరం, మ. ఆత్తరం, తు. ఆతుర.

114. **ఆద** : మనస్సు (ఆం. భా. 1-100), ఆదమఱచు: వివశత్వమునొందు (సౌ. 1-51, పద్మపు. ఉ. 9-116, 363, వరాహ. 11-126) < జైశౌ. శౌ. ఆద, ఆదా : ఆత్మ, జైమహా. మా. శౌ. అత్త, సం. ఆత్మన్. 'ఆద' (= విచారము) దేశ్యముగా శ.ర.లో సుట్టంకితము (చూ.పు. 74) ఆధి (= మనోవ్యథ) శబ్దభవమని పురుషోత్తమకవీయము (చూ. పు. 8). 'ఆదమఱచు'లోని 'ఆద'కు, పారసిబాసయందలి 'యాద్' (= జ్ఞప్తి, స్మృతి)తో జన్యజనక సంబంధము కలదను ఆచార్య శ్రీ కోట సుందర రామశర్మగారి ప్రతిపాదనము (Vicissitudes of a

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Telugu word, Proceedings of the Linguistic Circle of New Delhi, Ed. by Prof. A. C. Sekhar, New Delhi, 1955) చింత్యము, ఆదముఃః జ్ఞప్తి భ్రంశే. అ. క్రి. అని ఆంధ్ర ధాతు మాల, పు. 5.

115. **ఆదపువు** : ఆధారము, ప్రాపు (పల్నా. పు. 68, యయా. 1-42), < సం. ఆధార- : ఆశ్రయము, ప్రాపు, అమాగ. ఆధార-: ప్రాపు, అమాగ. ప్రా. ఆహార- :ఆధారము, అవలంబనము, అధికరణము.

త. ఆతరవు, తు. ఆదార.

116. **ఆన** : ఆజ్ఞ, ఉత్తరువు (శాంతి. 3-66, అర. 5-358, కాశీ. 4-37), ఒట్టు, తోడు (ద్రో. 2-311, నై. 3-144), ఆజ్ఞాముద్ర (కళా. 3-193), < ప్రా. అణ్ణా, ఆణ, ఆణా, అప. ఆణ, అమాగ. జై మహా. పా. మా. శౌ. అణా. పా. ఆఞ్ఞా, సం. ఆజ్ఞా.

క. ఆణె, అణెయం, త. ఆక్కినై, ఆణై, మ. ఆణ, తు. ఆజ, ఆణె.

117. **ఆనతి** : ఆజ్ఞ, సెలవు (ఆది. 1-18, విరా. 3-80, భా. రా. అయో. 272, ఆం. భా. భూ. ప. 22, అర. 7-287, విక్ర. 1-154),< ప్రా. ఆణత్తి: ఆజ్ఞ, అప. అమాగ. అవంతీ. పా. మా. శౌ. ఆణత్తి, ఖరోష్ఠీశాసన. ఆనతి, సం. ఆజ్ఞప్తి: ఉత్తరువు.

క. ఆణతి, త. ఆణత్తి.

118. **ఆనుగము** : సొర, అలాబువు (ఆను. 3-189, మార్క. 3-203), అనప, ఆనప, అనుగు, ఆనుపు మొ. వి. వ్యవహారరూపములు < ప్రా. అలా-ఉ, అలా-ఊ, అమాగ. అలా-ఉ, అలా-ఊ, లాఊ, పా. అలాపు, అలాపూ, అలాబు, అలాబ్బా, లాపు, లాబు, లాబుక, శౌ. అలాపూ, సం. అలాబుక, అలాబూ :సొర, అలాబు: 'అలాబూ', ఆష్ట్రోఏషియాటిక్ భాషా శాఖకు చెందిన పదమని Przyluski JA, 1926, p. 31; vide: R. L. Turner, Nepali Dictionary p. 563.

త. అలాపు, అలావు, ఆణకం, ఆళకం. cf. DED, 292.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆపోసనము : చూ. ఆపోసనము (భోజరా. 6-194).

119. **ఆపోసనము** : రూ. అపోసానము, అపోసనము. భోజన కాలమందు సమంత్రకముగా పుడిసిటితో నీరు త్రాగుట (నై. 5-68), < ప్రా. ఆపోసస- :ఆపోశనము, సం. ఆపోశనం: భోజనాదియందును భోజనాంతమందును మంత్ర పూర్వకముగా పుడిసిటి నీరు పుచ్చుకొనుట, అట్టి జలము.

క. ఆపోచన, త. ఆపోచనం, మ. ఆభోజనం.

120. **ఆబ** : పంటిపాప (ఆం. భా. 2-143) < ప్రా. ఆభా :ప్రభ, కాంతి, తేజము, అమాగ. పా. ఆభా: లావణ్యము, కాంతి, మూర్తి, ఆకృతి, సం. ఆభా: ప్రతిబింబము, అందము, దృశ్యము, కాంతి.

121. **ఆబూతి** : పెనుతిండి (ఆం. భా. 2-260) < సం. ఆభుక్తి.

122. **ఆమతించు** : ఆమంత్రించు, ఆహ్వానించు (అను. 4-122, అర.6-70), విందుపెట్టు (మార్క. 1-72) < ప్రా. ఆమంత-: ఆహ్వానించు, అభినందించు, సం. ఆమంత్ర్-, ఆమంత్రయతే: సంబోధించు, ఆహ్వానించు, అభినందించు.

ఆమతించు : విందు (బళిరకటివేల్పు శతకము, 79). చూ. ఆమతించు.

123. **ఆమదము** : రూ. ఆమిదము, ఆమిదెము, ఆముదము, ఏరండతైలము (గోచికిత్స, చి. వి. అని సూ.ని.) < సం. అమండః, ఆమండః, ఆమండకః : ఏరండ వృక్షము.

క. అపుడం, అవుడలికె, అవుడలు, అవడ్ల, అనుడ్లు, అపుండ్లు, ఆపుండ్లు, త. అమణక్కు, ఆమణక్కు, మ. ఆమణక్కు, తు. ఆలంబుడ, పర్జి, దీడ, ఒరయాన్. ఇర్డీ, కోలామీ. ఆమెద్దా. cf. DED, 302, and Kittel, 84, cer. ND.

124. **ఆమవడ**: పొగచిన పుల్లపెరుగుతో నానవేసిన వడ (బ్రహ్మో. 3-330, హంస. 1-105) < ప్రా. అమ్మవడగ-: ఖాద్యవిశేషము, సం. ఆమ్ల వటికా.

క. ఆమవడె, ఆంబోడె, ఆంబోడె, త. ఆమవడై, తు. ఆమవడె, ఆంబోడె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమి : చూ. అము (సీతావి. 4-21).

అమిక : చూ. హామిక (విజయ. పీఠి. 42).

అమిదము : చూ. ఆమదము (చికిత్సా 2, చి.ని. అని, సూ.ని).

అమిదెము : చూ. ఆమదము (సాంబ.మాన. 47).

125. **అము :** రూ. అమి. మదము, గర్వము (భీమ. 2-55, విజయ. 3-23). అముకొను: మత్తిల్లు (హరి.పూ.7-91), <సం. అహం, ప్రా. అహలం, జైమహా. అహయం, అప. హఉ(, మా. హగె.

త. అకం: గర్వము.

అముదము : చూ. ఆమదము (ఆం.భా.భూ. 127, కాశీ. 7-234)

126. **అమెత :** విందు (మను. 2-11, చంద్ర. 1-5, రసిక. 4-154), <ప్రా. ఆమంతణం : ఆహ్వానము, ఆమంతణీ : సంబోధన, ఆమంత: ఆహ్వానించు, సం. ఆమంత్రణ-, చూ. ఆమతించు.

తు. అపుతణ, అవుతన: పెద్దవిందు, వేడుక.

127. **అంబురము :** ఆమ్లరసము '.......దోసగింజ సంబారపుటాంబురంబు తని మజ్జిగ....' (వేం.పంచ. 1-687), < ప్రా. అంబిరం : మామిడిపండు, అంబిల: ఆమ్లరసము, సం. ఆమ్లం, ఆమ్రః.

క. అంబర.

128. **అయగము :** గజాదులపై వేసెడి చిత్రకంబళము (కు.సం. 8-25, 12-3), < ప్రా. అయగం: మేకఉన్నితో నేయబడినది, అమాగ. ఆయగం, ఆయం : ఆడుమేక ఉన్నితో తయారయిన కంబళము, గుడ్డ, సం. ఆజ- :ఆజసంబంధమయిన, ఆజక, ఆజాదిక: గొఱ్ఱెల, మేకల వెండ్రుకలతో తయారయినది.

129. **ఆయము :** ఆయువుపట్టు, మర్మస్థానము (పాండు. 3-53), మర్మము, రహస్యము (కళా. 1-40), ఆయములు: మర్మములు, (ఆం.నా.శే. 51), < ప్రా. ఆయ: జీవము, ఆత్మ, శరీరము, జ్ఞానము, అమాగ. ఆయా, సం. ఆత్మన్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. ఆయ: రహస్య స్థానములు, మర్మావయవములు, జీవస్థానములు, రేశ్యమని కిట్టెల్, పు. 161, త. ఆయం: రహస్యము. తెలుగు సందలి 'అయము' ఆయుశ్శబ్దభవమని సూ. ని.

130. **ఆయవారము :** ఇంటింటికి తిరుగుచు ధాన్యమునుగాని బియ్యమునుగాని యాచించుట, అట్లు యాచించుట వలన వచ్చిన బియ్యము, మొ. (ద్వి. హరిశ్చ. ఉ. 495 పం., భాగ. 7-410, వై. భా. 7-197) ఆయివారము, ఆయువారము అనునవి కేవలకోశస్థములు. 'యాయవరము' యొక్క అసాధురూపము 'ఆయవారము' అని బ్రౌణ్యము, పు. 69. < సం. యాయావర-, నిరంతర సంచారము, నిర్ణీత నివాస స్థానము లేకుండుట, సంచార భిక్షువు.

క. యాయవార.

ఆయితము : చూ. ఆయిత్తము (కు. సం. 12-3, ఉద్యో. 1-49).

131. **ఆయిత్తము :** రూ. ఆయితము. సిద్ధము, ఆయిత్తపడు, సిద్ధపడు (సారంగ. 1-77), < సం. ఆయత్త-, సిద్ధము, సన్నాహము, పా. ఆయత్త-: జాగరూకము, సిద్ధముగా నుండుట, ప్రా. ఆయత్త- : అధీనము, వశము.

క. ఆయత, ఆయత్త : సిద్ధముగా నుండుట, రేశ్యమని కిట్టెల్, 161.

త. ఆయత్తం : సన్నాహము, తు. ఆయిత, ఆయిత, ఆయత్త.

132. **ఆయుగము :** కత్తిపిడి (కు.సం. 9-25), < ప్రా. ఆయొగ్గ: పరికరములు, సరంజామా, ఆఓగ, ఆఒగ్గో : సాధనము, అమాగ. ఆఓగ: సాధనము, అర్జన విధానము, వృత్తి, వాణిజ్యము, పా. ఆయోగ: బంధించుట, కట్టుట, అలంకరణము, సం. ఆయోగం : సాధనము, పరికరము, ఆయుధము, అలంకరణము.

133. **ఆముదము :** ఖడ్గాది యుద్ధ సాధనము (వేంకటేశాంధ్ర. 20), < సం. ఆయుధం: యుద్ధసాధనము, సాధనము, అమాగ ప్రా. ఆఉహం, ఆఉహో: ఆయుధము, ప్రా. ఆజుహం : శస్త్రము, పా. ఆవుధం: యుద్ధపరికరము.

త. ఆయుతం, తు. ఆయుద.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

134. **ఆరగించు** : ఆహారించు, తిను (ఉద్యో. 3-229, ఆర. 1-54), త్రాగు (హరి. పూ. 5-237), < ప్రా. ఆహారగ : భుజించువాడు, ఆహార: భోజనము, భక్షణము, ఆహార. స.క్రి. : భుజించు, తిను, సం. ఆహార-.

క. అర- ఆహారము, కువి. హారోమి: తిండి.

ఆరగింత : భుక్తి, భోజనము (ఆం. భా. 2-260) చూ. ఆరగించు.

ఆరగింపు : దేవతాదులకు జేయు నివేదనము (పరమ. 4-199, ద్వి. పరమ. 6. పు. 455, పంక్తి 10) చూ. ఆరగించు.

135. **ఆరంజోతి** : అరుంధతీ నక్షత్రము (నీలా. 3-85), అరంజోతి యనియు వ్యవహారము- < సం. అరుంధతీ : వసిష్ఠుని భార్య, సప్తర్షి మండలమున వసిష్ఠ నక్షత్రము సమీపమున మినుకు మినుకుమను నక్షత్రము. వివాహ వేళ వధూవరులచే అరుంధతీ నక్షత్ర దర్శనము చేయించుట సంప్రదాయము. అరుంధతీ- శబ్దము ఉత్తర భాగమున ఏతన్నామక నక్షత్ర స్వభావముననుసరించి 'జ్యోతి' శబ్దముచేరి 'ఆరంజోతి' యగుట జన ప్రవాద మూలకమగు శబ్ద వ్యుత్పత్తి.

త. అరుంతతి: అరుంధతి.

136. **ఆరణాలు** : ఆరణ్యకము, ఆరణ్యమందు పఠింపదగిన వేద భాగము. (శివరా. 3-4), < ప్రా. ఆరణ్ణగం, ఆరణ్ణయం (ఆరణ్యభవము, శాస్త్ర విశేషము, ఉపనిషద్విశేషము, ఆరణ్ణ :ఆరణ్యసంభవము, అమాగ. ఆరణియ: అరణ్యవాసి. ఆరణ్ణగ, ఆరణ్ణయ :అరణ్యసంబంధి. పా. ఆరఞ్ఞక: నిర్జనసీమకు లేక అరణ్యసీమకు చెందిన. సం. ఆరణ్యకం: బ్రాహ్మణములకు సంబంధించిన తాత్త్విక రచనలశాఖ.

క. ఆరణ :ఆరణ్యకము, త. ఆరణం: వేదభాగము, మ. ఆరణం: వేదము.

137. **ఆరతి**: రూ. హారతి. నీరాజనము (పండితా.పర్వత., క్రీడా. పు. 48, విజయ. 3-105, వసు. 1-153, ఉ.రా. 8-308, దశా. 5-78,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఆరతికప్పురం', ద.హిం.శా. 10, పు. 271 పంక్తులు 42, 48, (క్రీ.శ. 1312), < ప్రా. ఆరత్తియం, సం. ఆరాత్రికం
క. ఆరతి, ఆర్తి, త. ఆరతి, ఆరత్తి, ఆలత్తి, తు. ఆరతి.

138. **ఆరబము**: ప్రారంభము, ఉపక్రమము (వి.పు. 3-279), తొలకరిపైరు (కాశ. 3-8), < ప్రా. ఆరభ :ఆరంభము, శాసనప్రా. ఆరభ, పా. ఆరబ్భ: మొదలు, అరంభ :ప్రయత్నము, శౌ. ఆరంభది, సం. ఆరంభ: ఉపక్రమము, మొదలు.

క. ఆరంబ :ఉద్యమించుట, ఉపక్రమించుట, ప్రారంభము, ప్రయత్నము, ఆరంబు :కృషి, త. ఆరంపరం: ప్రారంభము.

139. **ఆరము** :రూ. ఆరెము.[1] ఆరామము, ఉద్యానవనము (కు. సం. 4-87, 5-82), < ప్రా. ఆరామ-ఉపవనము, అప. ఆరావ, అమాగ. పా. ఆరామ, సం. ఆరామః: ఉద్యానము, ఉపవనము.

క. ఆరవె (శబ్దమణిదర్పణ), త. ఆరామం.

140. **ఆరితి** : ఆర్తి, పీడ, బాధ (కువల. 4-74), < సం. ఆర్తిః :పీడ, మనో వ్యథ, ఆపద, ప్రా. అట్టి :ఆర్తి, పా. అట్ట: వ్యథితము
క. ఆర్తి : పాపము, బెలుపు, బాధ, జబ్బు, త. ఆర్త్తి, తు. ఆరతి, ఆర్తి: దుఃఖము, నొప్పి.

141. **ఆరె[1]**: కోడికాలి వెనుక పక్కనుండు వాడియైన గోరు (దశకు. 9-30), ఆయుధ విశేషము (ఉ. హరి. 6-66), చెప్పులు కుట్టెడు సూది (ఉ. హరిశ్చ. 4-156) ఆరెగోల :బరిగోల (ఉ. హరి. 4-22), < ప్రా. ఆరా :లోహశలాక, సం. ఆరా: చెప్పులు కుట్టెడువాని ఆరె లేక కత్తి, పా. ఆరా: ఆరె, ఆమాగ. ఆరగ.

క. ఆరె, త.ఆర్, మ.ఆర, పర్జి. ఆర, ఆరి:బంపము, ఒరయాన్, ఆరా, ఆరా = పెద్ద బంపము, ఆరీ, ఆరీ = చిన్న బంపము, బ్రాహుఁతీ. ఆర్ర = బంపము.

142. **ఆరె[2]**: రూ. ఆరెము. మరాఠీవాఁడు (పండితా. పర్వత.పు. 387, ద్వా. 1-42, ఆం.భా. 2-103), < ప్రా. ఆరియ : ఆర్యుడు, ఉత్తముడు, పూజ్యుడు, సం. ఆర్య.
క. ఆరె : మరాఠీ, ఆరెయ : మరాఠీవాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

143. **ఆరెకుఁడు:** గ్రామరక్షకుడు, తలారి (ఆది. 4-262, కేయూ. 3-244, దశకు. 4-18, 8-6, మార్క. 2-167, సకలనీతి 4-188), <ప్రా. ఆరక్ఖ, ఆరక్ఖగ, ఆరక్ఖి, ఆరక్ఖిగ, అరక్ఖియ: రక్షకుడు, రక్షకోద్యోగి, కొత్వాలు, నగరరక్షకుడు. పా. ఆరక్ఖ: గస్తు, రక్షణ, ఆరక్ఖిక: తలవరి, గస్తు తిరుగువాడు. అమాగ. ఆరక్ఖి : రక్షకుడు, ఆరక్ఖగ, ఆరక్ఖియ: నగర రక్షకుడు. అరక్ఖ-: నగరి కావలివాడు. సం. ఆరక్ష : కావలివాడు, కొత్వాలు, ఆరక్షక, ఆరక్షిక-

ఆరెము[1]: చూ. ఆరము. ఆరామము, ఉద్యానవనము (షోడ. 4, శ.ర., సూ. ని.)

ఆరెము[2]: చూ. ఆరె[2]. మరాఠీభాష (యయా. 1-42).

ఆరోగణము: చూ. ఆరోగిణము. భోజనము (బసవ. పు. 5- పంక్తి, 623, ద్వి. పరమ. 3, పు. 198)

144. **ఆరోగిణము:** రూ. ఆరోగణము. భోజనము (పండితా. పర్వత. చెన్న. 4-360, ఆ. సం. మా. 28, సాం.ని.మాన. 22), <ప్రా.ఆహార = ఓగిణ్ణం, ఓగిణ్ణ : మ్రింగుట, దే. ప్రా. ఆరొగ్గిఅ : భుక్తము, సం. ఆహారావగీర్ణం: ఆహారమును మ్రింగుట.

క. ఆరోగణ, ఆరోగణె: భుజించుట, భోజనము, ఆరోగిసు; ఆరగించు. దేశ్యమని కిట్టెల్, పు. 165, ఆంధ్రబసవపురాణమునకు కర్ణాటికరణమగు కన్నడ బసవపురాణమున నివి ప్రయుక్తము, తు. ఆరోగణె: భోజనము, మరాఠీ. ఆరోగణ: భోజనము (కులకర్ణి, పు. 74). ఆరోహణ శబ్దభవ మను ఆంధ్ర నిఘంటుకారుల నిర్ణయ మగ్రాహ్యము.

145. **ఆలకించు :** రూ. ఆలించు, విను, (విక్ర. 1–128, హంస. 2–36), < ప్రా. ఆలక్ఖ. స.క్రి. తెలిసికొను, ఆలక్ఖియ : జ్ఞాతము, పరిచితము, సం. ఆలక్షి: చూచు, ఆలక్షి-: చూచుట, తెలిసికొనుట, ఆలక్ష్య: కన్పించు, తోచు. 'పరికించు' లోవలె ఇంచుప్రత్యయ మనుసంధానితము.

క. అలయిసు, ఆలిసు, తు. అలయిసుని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

146. **ఆలతి** : రూ. ఆళతి. రాగాలాపము (కు.సం. 4–112),<ప్రా. ఆలత్తి: భాషితము, ఆలత్త, సంభాషితము. పా. ఆలపతి, సం. ఆలప్: మాటాడు, ఆలాపిత, ఆలపిత, ఆలప్తి: రాగాలాపము.

క. ఆళతి, త. ఆళత్తి.

147. **ఆలపట్టము** : వస్త్రముతో జేయబడిన గుండ్రని విసనకఱ్ఱ (నిర్వ. 8-62, శ్రీ. 2–38, పండితా. పర్వత. పు. 351, తాళ్ల. 4, 138), గుండ్రని విసనకఱ్ఱ వలెనుండి రాజాదులకు ఎండతగులకుండబట్టెడు నొక సాధనము (విజయ. 1–43, అచ్చ.రా. 5–35, ఆం. భా. 2–168), <ప్రా. ఆలావట్ట, అమాగ. ఆలపట్టం, సం. ఆలావర్తః : గుడ్డతోజేసిన విసనకఱ్ఱ.

క. ఆలవట్ట, త. ఆలవట్టం, మ. ఆలవట్టం.

ఆళతి : చూ. ఆలతి. రాగాలాపము (వరాహ. 4–130)

148. **ఆవ** : సర్షపము (కర్ణ. 3–288, పండితా. పురా. 432), సర్షప బీజములు, ఆవాలు (మార్క. 3–202, నై. 7–119), ఆవాల పిండి కలిపి చేసిన ద్రవ ద్రవ్య విశేషము (కు.సం. 9–67, నై. 6–127),<ప్రా. సరిసవ, సస్సవ, సాసవ, అప. సరిసవ, అమాగ. సరసవ, సరిసవ, సాసవ, పా. సాసవ, సం. సర్షపః.

క. సాసవి, సాసవె, సాసిమె, త. వెయవి, అయమి, తు. దాసెమి, సంతెమి, సాసెమి, పర్జి. చెర్చున్, కువి. అవ, బ్రాహూయీ. సిరెహ్. పశ్చిమాంధ్ర సీమల ప్రచుర వ్యవహారమునగల 'సాసువులు'(= ఆవాలు) కర్ణాట భాషనుండి ప్రతిదేయము. తమిళము నందలి 'వెయవి', ఆస్ట్రో ఏషియాటిక్ మాతృకగా వెలసినదని ఆచార్య శ్రీ థామస్ బరోగారి నిర్ధారణము, T. Burrow, Dravidic Studies, IV, pp. 133, 134.

149. **ఆవజము** : వాద్యవిశేషము (ఆము. 4-35, రామా. 2-89), < ప్రా. ఆఒజ్జ: వాద్యము, ఆవజ్జయ: ఆతోద్యకుడు, ఆవజకాడు, అమాగ. ఆఒజ్జం, ఆవజ్జం: వాద్యము, ఆఉజ్జ: ఆతోద్యము, సం. ఆతోద్య- ఆవాద్య-ను సంస్కృత మూలముగా ప్రదర్శించుట యుక్తమని పిషెల్‌గారి సూచన. Pischel, Para, 130.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. ఆవుజ : వాద్యవిశేషము, ఆవుజిగ : ఆవజకాడు, ఆవుజగితి (శబ్దమణి దర్పణ, 244): ఆవజకత్తె.

150. **ఆవటము** : అనుకూలము, పీలయినది (నై. 7-103, ద్వా. 5-54, భాగ. 4-136, ప్రబంధ. 207), ఆవటించు: సంగ్రహించు, సేకరించు (హరి. పూ. 9-102,, పద్మ. ఉ. 2-9, కాశ. 1-35), పొందుపఱచు, సవరించు (పి. శకుం, 2-161), ఆవటిలు . పొందుపడు (రామా. 8-175), < ప్రా. అవట్ఠిఅ, అవట్ఠిఅ :పొందుపడినది, తగినది, అమాగ. ఆవుట్ఠ, సం. ఆవస్థ, ఆవస్థికా: పరిస్థితుల కనుగుణముగా పొందుపడినది, అనుకూలమయినది.

151. **ఆవము** : కాల్చుటకై పేర్చిన కుండలు ఇటికలు మొదలగువాని దొంతర (శ్రీ. 1-34, పండితా. వాద., ఉ. హరి. 3-48) 'ఇటకావము' (ద. హిం. శా. 10, పుట, 142, పంక్తి. 20, క్రీ. శ. 1225), < ప్రా. ఆవాగ, ఆవాయ: కుమ్మరవాని ఆవము, అమాగ. ఆవాల, ఆవాగ, ఆవాయ : కుమ్మరిబట్టి, పా. ఆవాప : కుమ్మరావము, సం. ఆవాపః- పాత్రలు మొదలగు వానిని దొంతులుగా పేర్చుట, ఆవాకః:- ఆవము, కొద్దిగాకాల్చుట.

క. ఆమ, ఆవి. ఆవిగె, ఆవుగె, దేశ్యమని కిట్టెల్, పు. 159, తు. ఆవె, మరాఠీ. ఆవ, ఆవా : ఆవము, **Eng.** *oven*; **Swedish.** *ugn*; **Danish.** *ovn*; **Dutch.** *oven*; **German.** *der ofen*; **OHGer.** *ovan*; **OEng.** *ofen*; **NHGer.** *ofen*; **cf. DED, 336.**

152. **ఆస [1]** : అపేక్ష, కోరిక (ఆది. 4-23, విరా. 1-148, కర్ణ. 1-31, కు. సం. 10-142, దశకు. 9-45, హరి. పూ. 8-152. నా. పంచ. 1-82), < ప్రా. ఆసా: కోరిక, అప. అమాగ. పా. ఆసా, మా. ఆశా, సం. ఆశా: అభిలాష, ఆకాంక్ష.

క. ఆసె, త. అచ్చై, ఆచ్చై, మ. ఆచ, తు. ఆసె. కుఇ. ఆస, ఒరయాన్. ఆసే.

153. **ఆస[2]** : దిక్కు (ఆం. భా. 1-71), < ప్రా. ఆసా: దిశ, అప. అమాగ. ఆసా, సం. ఆశా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

154. **ఆసత్తి** : ఆపేక్ష, ఆసక్తి < ప్రా. ఆసత్తి: తల్లీనత, అప. అమాగ. ఆసత్తి, సం. ఆసక్తిః-అపేక్ష, తత్పరత్వము.

త. ఆచత్తి: అభిలాష, మమత.

155. **ఆస్త** : కోరిక, అభిలాష (శుక. 3-265), < సం. ఆస్థా : ఆశ, నమ్మకము, తోడు, < ప్రా. అట్ఠా, అత్థా : నమ్మకము, లక్ష్యము, శ్రద్ధ, తత్పరత.

త. అస్తై: అధికవాంఛ, మ. ఆస్థ: ఉబలాటము, కోరిక.

156. **ఆస్తి** : సొత్తు, సర్వస్వము (సమీర. 6–218, ఆం.భా. 3-3)<సం. అస్తి: ఉన్నది, పా. ప్రా. అత్థి.

క. త. మ. తు. కువి. ఆస్తి: సర్వస్వము.

ఆహకము : చూ. ఆహి. ఆయకము, తాకట్టు, కుదువ (ద్వి. హరిశ్చ. ఉ. పం. 631) ఆహికమని యుండుట యుక్తము.

157. **ఆహి** : రూ. ఆహకము. తాకట్టు, కుదువ. < ప్రా. ఆహి- కుదువ, అమాగ. ఆహియ: కుదువయుంచిన, సం. ఆధి: (కట్టు, ఆయకము, బాడుగ), ఆహియ: కుదువయుంచిన, ఆధితా : తాకట్టు స్వభావము.

-ఇ-

ఇగము : చూ. ఇవము (ఆం. భా. 1-80)

158. **ఇంగలము** : రూ. ఇంగిలము. నిప్పు, అగ్ని (శాంతి. 3-317, భా. రా. యు. 1001, ఉ. హరి. 4-120, క్రీడా. పు. 91, పద్మ. ఉ. 3-14, నా. పంచ. 1-538), < ప్రా. ఇంగాల, ఇంగార, అమాగ. ఇంగాల, పా. ఇంఘాళ, మా. అంగాల, శాకారీ. అంగాలో, శౌ. అంగాల, సం. అంగారః. అంగారం, అంగారక: బొగ్గు, అంగారము.

క. ఇంగళ.

ఇంగిలము : చూ. ఇంగలము (అచ్చ. 5-147), (శ. ర. పా.)

159. **ఇంగిలికము**[1] : రూ. ఇంగిలీకము[1]. ఖనిజమగు రాగద్రవ్య విశేషము (కాశీ. 1-124, భీమ. 2-29, వరాహ. 10-148) ప్రా. హింగుల,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రా. హింగులక, హింగులి, హింగులికా, అమాగ. హింగులఅ, సం. హింగుల, హింగులి.

క. ఇంగలిక, ఇంగలీక, ఇంగులి, ఇంగులిక, ఇంగుళిక త. ఇంగులికం, తు. ఇంగలీక, ఇంగిలీక.

160. **ఇంగిలికము²** : మత్స్య విశేషము (ద్వా. 1-221), <సం. శృంగి, శృంగీ :ఒక దినుసు చేప, ప్రా. సింగు: ఇంగిలాయి.

ఇంగిలీకము¹ : చూ. ఇంగిలికము¹ (మను. 1-5).

ఇంగిలీకము² : చూ. ఇంగిలీకి (ఆం. భా. 2-83)

161. **ఇంగిలీకి** : రూ. ఇంగిలీకము-² మర్కట విశేషము (పండితా. పర్వత. పు. 343), < సం. శృంఖలకః : కాలికి కొయ్యగొలుసులు వేయబడిన ఒంటెపిల్ల, లేక ఒంటె, మృగము.

162. **ఇంగువ** : రూ. ఇంగువు. రామఠము, ఒకానొక చెట్టుజిగురు (అను. 3-189, హర. 2-120), < ప్రా. హింగు: ఇంగువ, అమాగ. ప్రా. హింగు, సం. హింగు, హింగుక.

క. ఇంగు, త. ఇంకు, తు. ఇంగు, ఒరయాన్. హీంగ్.

ఇంగువు : చూ. ఇంగువ. '....యింగువు....' (ద. హిం. శా. 10, పు. 271, పంక్తులు 40, 41, క్రీ. శ. 1312).

163. **ఇచ్ఛ** : కోరిక (ఆది. 2-26, సభా. 1-152, విరా. 2-85), చిత్తము, మనస్సు (శాంతి. 4-392), ప్రియము (ఉ. హరి. 4-15), < ప్రా. ఇచ్ఛా: అభిలాష, అప. అమాగ. ఇచ్ఛా, ప్రా. ఇచ్ఛ, సం. ఇచ్ఛా. క. ఇచ్ఛె, త. ఇచ్చం, ఇచ్చి, ఇచ్చై, తు. ఇచ్ఛె.

ఇటిక : చూ. ఇట్టిక (జై.భా. 8-177, ఆం. భా. 2-29).

ఇటుక : చూ. ఇట్టిక (ఆం. భా. 2-29).

164. **ఇట్టి** : రూ. ఈటియ, ఈటె. ఆయుధవిశేషము (కు. సం. 12-3) < ప్రా. ప్రా. ఇట్ఠి-, సం. ఋష్టిః: ఈటె, కత్తి, బల్లెము.

క. ఇట్టి, ఈటి, త. ఇట్టి, ఈట్టి, మ. ఇట్టి, ఈట్టి, తు. ఇట్టి, ఈటె, కొడగు. ఇట్టి, ఈటి, కువి. ఈతె. 'యష్టి' శబ్దభవమని సూ. ని., దేశ్యమని శ. ర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

165. **ఇట్టిక** : రూ. ఇటిక, ఇటుక, ఇట్టుక. గోడ మున్నగునవి కట్టుటకుపయోగించు మట్టిబాయి (కు. సం. 4-67, అశ్వ. 4-180, విక్ర. 5-127), < ప్రా. ఇట్టగా. ఇట్టా : ఇట్టిక, ఇట్టాలం : ఇట్టికతుండు, అమాగ. జైమహా. ఇట్టగా, ఇట్టయా, ఇట్టా, ఇట్టాల, పా. ఇట్టకా, ఇత్థకా :కాల్చిన యిట్టిక, సం. ఇష్టకా, ఇష్టికా: హోమవేదికను నిర్మించుటలో వాడునది, ఇట్టిక.

క. ఇట్టగె, ఇట్టంగి, ఇట్టి, ఈటంగి, త. ఇట్టికై, మ. ఇట్టిక, తు. ఇట్టిగె, కుఇ. ఇట, కువి. ఇట్టికె, పర్జి. ఈట్, ఒరయాన్. ఇట్టా.

ఇట్టుక: చూ. ఇట్టిక (రం.రా.యు.పు. 281, పంక్తి 3, చి.ని., సూ.ని., పండితా. పర్వత.)

166. **ఇతము** : రూ. ఇతవు. అభీష్టము, కోరిక (కళా. 3-61), < సం. హితం, అమాగ. హిత-, హియ- :క్షేమము, లాభము, పా. హిత: ప్రయోజనకారి, లాభకారి, చెలికాడు, శ్రేయోభిలాషి, ప్రా. హిఅ: మంగళము, కల్యాణము, ఉపకారము.

త. ఇతం, ఇతవు, మ. ఇతం, ఇతవు.

ఇతవు : చూ. ఇతము. హితము, ప్రీతి (తాళ్ల. 4-157, చంద్రికా. 4-128), హితులు (ఉద్యో. 4-240, అను. 5-206), హితురాలు (అహ. 1-111)

ఇత్తడి : చూ. ఇత్తళి (సుమతి.శ. 14, హర. 2-93).

167. **ఇత్తళి** : రూ. ఇత్తడి. ఆరకూటము, ఒకానొక లోహము (ఆము. 6-6), <ప్రా. పిత్తలం: ధాతువిశేషము, సం. పిత్తలి :ఇత్తడి, పీతలోహ: పచ్చనిలోహము, ఇత్తడి.

క. ఇత్తాళె, హిత్తాళె, త. ఇత్తళి, పిత్తళై, మ. పిచ్చళ, కువి. పిత్తడ, ఒరయాన్. పితలీ, పిత్లీ, దేశ్యమని ఆచార్య శ్రీ బరోగారి నిర్ణయము, **BSOAS, XI, pp.** 345, 385 తెలుగునందలి 'ఇత్తడి(ళి)'కన్నడము నుండి ఎరవు తేబడినదేమోయని నా యనుమానము, చూ. ఆంధ్రభాష-హకారాదిపదములు, 'ఆంధ్రప్రదేశ్' పత్రిక, 1964, ఏప్రియల్, మే నెల సంచికలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

168. **ఇంతి** : ఆడుది, స్త్రీ (ఆది. 8-114, 8-128), ఇల్లాలు (కు. సం. 7-104), చెలికత్తె (ఆము. 5-112), < ప్రా. ఇత్థి, ఇత్థి-ఆ, ఇత్థీ, థీ: స్త్రీ, అప. అమాగ. పా. ఇత్థి, అప. ఇత్థియ, అమాగ. ఇత్థియా, ఇత్థీ, అశోకశాసన ప్రా. ఇథీ, ఇస్త్రి, పా. చండాలిక, ఇత్థికె: స్త్రీ, జైశౌ. ఇత్థీ, పా. ఇత్థీ, థీ, కులిత్థీ :కులస్త్రీ, - సత్కులీన, శాబరీ. ఇశ్చిఆ: స్త్రీ, శౌ. ఇత్థీ, సం. స్త్రీ :ఆడుది.

క. ఇతి, ఇత్తి: స్త్రీవాచక ప్రత్యయము.

169. **ఇందుప్పు** : సైంధవలవణము (ఆం.భా. 2-249), < ప్రా. సింధవం: సింధుదేశ లవణము, అమాగ. సింధవం, పా. సింధవం: రాతియుప్పు, సం. సింధు (లవణము), రాతియుప్పు.

త. ఇంతుప్పు :రాతియుప్పు, మ. ఇంతుప్పు: పైది.

తె. ఇందు + ఉప్పు (ఉప్పుదేశ్యము).

ఇవక : చూ. ఇవము, శైత్యము (ఆం. భా. 1-80), < సం. హిమక హిమికా, 'మిహికా' జన్యమని సూ.ని.

170. **ఇవము** : రూ. ఇగము, ఇవక, ఈము. శైత్యము (ద్వి. పరమ. పు. 57), మంచు (నీలా. 3-45), చల్లనిది (ఆం.భా. 1-80), ఇవతళించు: చల్లనగు (కవిక. 3-222), ఇవతాళించు : పైది (నై. 3-34, ప్రబోధ. 3-46), ఇవముగొను: శీతబాధనొందు (కాశీ. 6-44, పాండు. 4-5), తడియు (కళా. 4-80), ఇవము సూడు (సూర్యుడు) (అచ్చ. రా. కిష్కిం. 39), < ప్రా. హిమం. అమాగ. పా. హిమ- :మంచు, సం. హిమః.

క. హివ, త. ఇమం, మ. ఇమం.

ఈ

ఈటియ : చూ. ఇట్టి. కుంతము అనెడి ఆయుధ విశేషము (విజయ. 3-15).

ఈటె : చూ. ఇట్టి (కు. సం. 11-122, 12-3, హరి. ఉ. 1-83,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్మ. ఉ. 1-95), ఈఁటెకాఁడు(కు.సం. 11-39)కోశస్థమగు సవిందుక రూపము నిర్ధారకముగాదు, వ్యుత్పత్తి పరముగను సవిందుకత నిర్హేతుకము.

ఈఁదము : చూ. ఈళము. సింహళద్వీపము (హంస. 1-112).

ఈఁదాము : చూ. ఈళము. పైడి (రా.వి. 1-4).

ఈఁము : చూ. ఇవము (ఆం.భా. 1-80).

171. **ఈఁరస**: రూ. ఈరసము. కోపము (భా. రా. యు. 1974), < సం. ఈర్ష్యా: ఓర్వలేమి, అసహనము, ఈర్ష్యా.

ఈఁరసము : చూ. ఈరస, కోపము(కర్ణ. 2-52, భా.రా.కిష్కిం. 446) ద్వేషము (శాంతి. 3-25, నృ. 4-26), అసహనము (శాంతి. 3-70), మాత్సర్యము (ఉ. రా. 3-101), ఈరసపడు :అసహనపడు (కాశీ. 4-152)

172. **ఈఁళము** : రూ. ఈఁదము, ఈఁడాము, ఈఁళాము (అహ. 1-30), <ప్రా. సింఘల, సింహల, సీహల: దేశవిశేషము, అమాగ. సీహల: సింహళము, సీహలీ: సింహళదేశపు దాసీకన్య, పా. సీహళ: సింహళము, సీహళదీప, సీహళ భాసా: సింహళభాష, సీహళక : సింహళదేశసంబంధి, సం. సింహలః, సింహలాః: సింహళద్వీపము.

క. సింగళ, సింహల, సింహళ, సింహ్వల, త. ఈఁబం, చింకలం: సింహళము, ఈఁబనాటు, ఈఁబమంటలం, మ. ఈఁబం (పాలీ 'సీహళ' శబ్దభవమని గుండర్టు, పు. 121), త. 'ఈఁబముం కొంట' = ఈఁబము (సింహళము)ను జయించిన (కుళోంద్రంశాసనము, Eq. Ind. V, p. 43, 995 A.D.).

ఈఁళాము : చూ. ఈళము (శుక. 1-133)

173. **ఈఁసు** : ద్వేషము, పగ (సభా. 1-113, కు.సం. 2-77), అసూయ (అర. 1-383, పారి. 1-133), కోపము (భీష్మ. 1-33, అర. 7-149, నై. 5-68), మాత్సర్యము, చలము (రం.రా.యు.పు. 314, భాగ. 3-707, మను. 4-23), నింద (శివరా. 3-129), < ప్రా. ఈసా, ఇస్సా :ఈర్ష్య, ద్వేషము, అసూయ, ఈస. స.క్రి.: ఈర్ష్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడు, ఈసిఅ: అసూయపడినది, అమాగ. ఈసా : ఈర్ష్య, ద్వేషము, అశోక శాసనప్రా. ఇసా, పా. ఇస్సా: కోపము, ద్రోహబుద్ధి, అసూయ, సం. ఈర్షా, ఈర్ష్యా.

ఉ

174. **ఉక్కట** : మదము (రా. వి. 4-55), < సం. ఉత్కటః-మదించినది, బలముగలది, తీవ్రము, ఉగ్రము. చూ. ఉక్కడము.

175. **ఉక్కడము** : గొప్ప, ప్రబలము (సారంగ. 1-82), < ప్రా. ఉక్కడ: తీవ్రము, పంచడము, ప్రఖరము, విశాలము, ప్రబలము, అమాగ. ఉక్కడ: ప్రకృష్టము, ఉన్నతము, గాఢము, సం. ఉత్కటః - అధికమైనది.

క. ఉగ్గట, ఉగ్గడ: అధికము.

176. **ఉక్కలుఁడు** : ధురంధరుఁడు, నాయకుఁడు- (అర. 5-425, హరి. పూ. 4-82), < ప్రా. ఉక్కల, ఉక్కడ-: ప్రబలము, ధర్మరహితము, అమాగ. ఉక్కల- : అతిశయించుచున్నది, పా. ఉక్కల : భారవాహకుడు.

177. **ఉక్కస** : రూ. ఉక్కిస. శ్వాసబాధ (వే. పంచ. 4-348), < ప్రా. ఉక్కాస : దగ్గు, పా. ఉక్కాస : దగ్గు, సం. ఉత్కాసతే. క్రి. (దగ్గు) ఉత్కాసనం: దగ్గుటలోని శ్లేష్మమును వెడలగ్రక్కుట.

178. **ఉక్కివము** : కపటము, మోసము, కపట కృత్యము (సభా. 2-130, శాంతి. 2-359), < ప్రా. ఉక్ఖేవ- : ఉత్పాటనము, ఉన్మూలనము, ఉక్ఖేవగ, ఉక్ఖేవయ : ఉత్క్షేపకుడు, ఉక్ఖేవణం : ఎగజిమ్ముట, ఉక్ఖివ: స. క్రి. ఉత్క్షేపించు, అమాగ. ఉక్ఖేవ-, పా. ఉక్ఖేప- : సం. ఉత్‌క్షేప- పైకెగజిమ్మునది, ఉత్క్షేపకః : ఉత్తరువులుపంపువాడు, వస్త్రములను దొంగిలించువాడు.

క. ఉక్కివ, ఉక్కెవ: మోసము, వంచన. దేశ్యమని కిట్టెల్.

ఉక్కివుఁడు : ఖలుడు, దుష్టుడు (ఉద్యో. 1-174), మూర్ఖుడు, బుద్ధిహీనుడు (ఉద్యో. 4-20), కపటి, మోసగాడు (హరి. పూ. 7-157, సమీర. 4-22). చూ. ఉక్కివము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉక్కిస : చూ. ఉక్కస, దగ్గు (ఆది. 3-191, విక్ర. 2-155, ఆం.భా. 2-126) శ్వాసబాధ (భాగ. 6-61).

ఉక్కిండు: మూర్ఖుడు (నిర్వ. 3-11, హరి. పూ. 1-72) చూ. ఉక్కివుడు.

179. **ఉక్కెర**: బెల్లమును పిండియును గలిపి చేసిన భక్ష్యవిశేషము (కాశీ. 7-185, సుద. 2-125, రాజవా. 1-27), < ప్రా. ఉక్కేర : పస దనము, ఉపహారము, అమాగ. ఉక్కేర: రాశి, శౌ. ఉక్కర, ఉక్కేర, సం. ఉత్కరికా : పాలు నేయి బెల్లపు పాకమును జేర్చి చేసెడు నొక తీయని భక్ష్యము.

త. ఉక్కారి, ఉక్కారై: తీయని అప్పచ్చి, ఉక్కాళి : మధురపదార్థము. తెలుగున శకట రేఫ ఘటితమను లాక్షణికుల మతము (చూ. అప్ప. 2-167) అసమ్మతము. ఉపకారికా శబ్దభవమని వైకృతదీపిక, పు. 18, ఉత్కాలికా శబ్దభవమని ఆంధ్రపద పారిజాతము, 59.

180. **ఉగము** : ఆయువు, ఊపిరి (రాఘవ. 1-25), < సం. యుగ-: కాలము, కృతాది, పా. యుగ- : కాలము, వయస్సు, యుగము, పురు షాంతరము.

క. ఉగ, జుగ, త. ఉకం : యుగము, ఉకాన్తం = యుగాంతము.

ఉగాది: చంద్రమాన సంవత్సరాది, చైత్ర మాసమునందలి మొదటి దినము (ద్వి. పరమ. పు. 197) సం. యుగాదిః.

క. ఉగాది : సంవత్సరాది పండుగు, తు. ఉగాది : పైది, చూ. ఉగము.

181. **ఉగ్గడన**: ప్రకటనము, పైకిజెప్పుట (అర. 7-269), < ప్రా. ఉగ్ఘా డణం: ఉగ్గడించుట, వెలికిజెప్పుట, ప్రకటించుట, బహిర్గత మొనర్చుట, ఉగ్ఘాడణా : పైది, అమాగ. ఉగ్ఘాడణం, ఉగ్ఘాడణా : ప్రకటనము, సం. ఉద్-ఘాటన : ప్రకటన మొనర్చుట, బహిర్గతమొనర్చుట.

182. **ఉగ్గడించు** ప్రకటించు, తెలుపు (విరా. 1-130, ఉద్యో. 4-374), స్తుతించు, ప్రశంసించు (ఉద్యో. 2-212, నై. 8-85), మంత్రాదులను పఠించు, ఉచ్చరించు (పై. 4-126, చంద్రి. 6-73) నాట్యమునందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లయను సూచించు శబ్దములను పలుకు (ప్రబంధ.706), <ప్రా. ఉగ్గాడ. స. క్రి. ప్రకటితముసేయు, బహిర్గతముసేయు, సం. ఉద్ఘాటయతి : ప్రకటించు, వెలువర్చు, చూ. ఉగ్గడన.

క. ఉగ్గడిసు :నాట్యమునందు లయను సూచించు శబ్దములను మాటిమాటికి ఉచ్చరించు, ఉగ్గడ, ఉగ్గడణె: మాటిమాటికి ఉచ్చరించుట, తు. ఉగ్గని: గొణుగు, దేశ్యమని **DED**, 489.

183. **ఉగ్గడుపు** : అధికము, ఎక్కువ (ద్రో. 5-195, హరి. పూ. 6-32, 8-103, నృ. 5-125, ఉ. హరి. 4-243), < ప్రా. ఉగ్గాఢ : అతిగాఢము, ప్రబలము, అమాగ. ఉగ్గాఢ : మిక్కిలి, మిక్కుటమయినది, సం. ఉద్గాఢ- : అధికము, మిక్కుటమయినది, ఉద్గాఢం : అతిశయము, ఎక్కువ.

క. ఉగ్గట, ఉగ్గడ. ఉత్కటశబ్దభవమని కిట్టెల్. పు. 213, సూ. ని.

184. **ఉగ్గము** : చేతబట్టుకొనిపోవుటకు అనుకూలమగునట్లు కుండ మొదలగువాని మూతికి గట్టెడు త్రాడు (రుక్మా. 3-70, అష్టమహిషీ. పు. 40, పరమ. 5-28), <ప్రా. ఉగ్గహ, ఉగ్గాహ, స. క్రి. పైకెత్తిపట్టుకొను, అమాగ. ఉగ్గాహియ : పైకెత్తబడినది, పట్టుకొనబడినది, పా. ఉగ్గాత: పట్టుకొనబడిన, స్వీకృతమయిన, ఉగ్గీవ: వ్రేలాడునట్లుగా గంప (బుట్ట) మూతికి కట్టిన బంధము.

క. ఉగ్గ, త. ఉఱ్ఱం, తు. ఉగ్గి ఒగ్గి, ఒరయాన్. ఉగీ. దేశ్యమని కిట్టెల్, 213, **DED.** 488 **Campbell**, 85.

ఉగ్గళించు: పెద్దదిగా చేయు, గొప్పచేయు, అధికముచేయు (గ్రంథ. 59, అప్ప. 4-149) చూ. ఉగ్గడుపు.

185. **ఉంకువ** : రూ. ఉంకువము. కన్యార్థము మామకుగాని కన్యకుగాని యిచ్చు ద్రవ్యము, కన్యాశుల్కము, ఓలి (ఆది. 8-144, ఆరణ్య. 3-132, కు. సం. 7-138, నిర్వ. 1-69, ఆను, 1-104, దశకు. 6-51, విక్ర. 8-104, భాగ. 10. పూ.), < ప్రా. సుంక, సుంగ : శుల్కము, మూల్యము, కన్యాశుల్కము, పా. సుంక: సుంకము, పన్ను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లాభము, కన్యాశుల్కము, సుంకెర = సుంకరి, సం. శుల్క- : వెల, కొనుగోలుధర, సుంకము, కన్యాశుల్కము, రోవల.

క. సుంక, త. ఉల్కు, చుల్కం: కన్యాశుల్కము. చూ. సుంకము, దేశ్యమని శ.ర.

ఉంకువము : చూ. ఉంకువ. కానుక, బహుమతి (ధనాభి. 2-4).

186. **ఉంగరము :** చేతివ్రేలికి పెట్టుకొనెడి నగ, ఊర్మిక (నిర్వ. 1-83, పండితా. దీక్షా. 133, భీమ. 1-117, హర. 7-12, తాళ్ల. 4-123), <ప్రా. అంగుర, అంగురీ, అంగులిఅ, అంగులీఅఅ, సం. అంగులీయ, అంగులీయక, అంగులీక.

క. ఉంగుర, ఉంగర, ఉంగ్ర, తు. ఉంగిల, కుఇ. ఉంగులా.

187. **ఉంగుటము :** బొటనవ్రేలు (కు.సం. 3-143, నిర్వ. 1-26, 4-92, వరాహ. 9-74), < ప్రా. అంగుట్ఠ - బొటనవ్రేలు, పా. అంగుట్ఠ, సం. అంగుష్ఠ:

క. అంగుట, ఉంగుట, ఉంగుట్ట, తు. ఉంగుట, చూ. అంగుటము.

188. **ఉచ్చి :** బ్రహ్మరంధ్రము, నడితల, సోడు (ఆం.భా. 2-146), <ప్రా. ఉచ్చఅ, ఉచ్చా : మీదిభాగము, ఉత్తమము, శ్రేష్ఠము, పా. ఉచ్చ-, సం. ఉచ్చైః, ఉచ్చా.

క. ఉచ్చి : నడితల, త. ఉచ్చి : తల, నడితల, సోడు, మ. ఉచ్చి : పైది. దేశ్యమని, DED, 496.

ఉజ్జగించు : స.క్రి. విడుచు, త్యజించు (కర్ణ. 1-234, శల్య. 1-320) పోగొట్టు (పాండు. 2-29), త్రోసివేయు, నిరసించు (విజయ. 1-133) చూ. ఉజ్జనము.

ఉజ్జగింపు : విడుపు, విసర్జనము (ఆం.భా. 2-173) చూ. ఉజ్జనము.

ఉజ్జగిలు : అ.క్రి. తొలగు, పోవు (మను. 5-57-) చూ. ఉజ్జనము.

ఉజ్జగిల్లు : అ.క్రి. తొలగు, పోవు (శివరా. 3-62) చూ. ఉజ్జనము.

ఉజ్జనసేయు : స.క్రి. విడుచు. (నృ. 3-67, కాశీ. 4-81) చూ. ఉజ్జనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

189. **ఉజ్ఝనము** : త్యజించుట, విడుచుట (విక్ర. 3-112, ఆం. భా. 2-173), < ప్రా. ఉజ్ఝణం: పరిత్యాగము, ఉజ్ఝణయా, ఉజ్ఝణా : పైవి, అమాగ. ఉజ్ఝణం: త్యజించుట, సం. ఉజ్ఝనం: పరిత్యాగము, విడుపు.

ఉజ్ఝని : చూ. ఉజ్జేని. ఉజ్జయినీ నగరము (విక్ర. 2-48, నై. 5-83, సకలనీతి. 1-136).

190. **ఉజ్జేని** : చూ. ఉజ్జని. ఉజ్జయినీ నగరము (దశకు. 3-59, ద్వా. 1-163, పైవి. 9-118), < ప్రా. ఉజ్జఅణీ, ఉజ్జఇణీ, ఉజ్జణీ: ప్రాచీనమాళవదేశపు రాజధాని, అప. ఉజ్జేణీ, శాసన ప్రా. ఉజేని, శౌ. ఉజ్జఇణీ, సం. ఉజ్జయనీ, ఉజ్జయినీ.

క. ఉజ్జెణి, త. ఉచ్చయిని, ఉచ్చిని, ఉంచయిని, ఉంచేనై.

ఉడుక : చూ. పలుడుక. వాద్యవిశేషము (చంద్రికా. 2-47)

191. **ఉడ్డ** : నాలుగు (సాం. ని. 29), నాలుగు వస్తువుల ప్రోగు, రాశి (ప్రబంధ. 788), < ప్రా. ఉడ్ఢ : నాలుగవ (సమస్త పదములలో ప్రయుక్తము), అడ్ఢ, ఉడ్ఢ, అడ్ఢుడ: మూడున్నర సం. చతుర్థ-.

క. ఉడ్డి, ఒడ్డి: నాలుగు, ఆటలో నాలుగు, తు. ఉడ్డి. దేశ్యమని, **DED**, 515.

ఉతక : చూ. ఉదుక (వేమన, 1204).

192. **ఉత్తరిగము** : పయిబట్ట (పురుషోత్తమ కవీయము, పు. 12), < ప్రా. ఉత్తరిజ్జ, ఉత్తరియ, ఉత్తరీఅ, అమాగ. ఉత్తరియ, పా. ఉత్తరిక, ఉత్తరీయ, సం. ఉత్తరీయం, ఉత్తరీయకం.

క. ఉత్తరి, ఉత్తరిగె, త. ఉత్తరికం, తు. ఉత్తరిగె.

193. **ఉత్తరిగె** : ఒకవిధమయిన హారము, బన్నసరము (ప్రబంధ. 605, ఆం.భా. 2-149) చూ. ఉత్తరిగము.

194. **ఉత్తరువు** : అనుజ్ఞ, ఆజ్ఞ, సెలవు (శుక. 3-587, రా. వి. 5-13), < ప్రా. ఉత్తర- : జవాబు, సమాధానము, అమాగ. ఉత్తరం, పా. ఉత్తరియ: జవాబు.

క. ఉత్తరువు, త. ఉత్తరం, ఉత్తరవు, మ. ఉత్తరవు, ఆజ్ఞ, సెలవు. కువి. ఉత్రామి: జాబు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

195. **ఉత్తుఁడు** : అర్హుడు, తగినవాడు (శాంతి. 3-224, అను. 2-105, విక్ర. 1-94. భో. 4-334), < సం. యుక్త-: నేర్పుగల, అర్హతగల, తగిన, సుస్థాపిత, పా. యుత్తో : సమర్థుడు, అర్హుడు, యుత్తక: అర్హము, యుత్తి : సరిపడినది, తగినది, ప్రా. జుత్త- : ఉచితము, యోగ్యము, సంగతము.

196. **ఉదుక** : చూ. ఉతక. ఉత్తరాసి చిరిగెడి కొయ్య, కవాటమూలాల వాలము (ఆం. భా. 2-22), < ప్రా. ఉదూఖల, ఉడూఖల, ఉడూహల, ఉఊఖల, ఉఊహల, ఉక్ఖల, ఒక్ఖల, అమాగ. ఉదుహల, పా. ఉదుక్ఖల, సం. ఉదూఖలం. దేశ్యమని బ్లాక్ సూచన, Jules Block, BSOAS, V. 742;

క. ఉణక్కె, ఒక్కల్: దంపు, ఉరకుకల్లు, వరకల్: రోకలి, త. ఉలక్కై: రోకలి, మ. ఉలక్క : పైది. ఆర్యభాషలలోని ఉదూఖల శబ్దజన్య పరంపర అనార్యమను టర్నరు దొరగారి యూహ సుసంగతము. ఆర్య భాషలనుండి మరల ప్రతిదేయమీ 'ఉదుక'.

197. **ఉదుబటుఁడు** : వ్యక్తినామము, ఉద్భటుఁడు (బసవ. పు. 517), < సం. ఉద్భట-.

198. **ఉద్దడ** : ఆయుధపు విసరులలో నొకటి (ప్రబంధ. 78, మల్లుపు. 3-69) < ప్రా. ఉద్ధడ : పైకెత్తబడినది, పెకలింపబడినది, సం. ఉద్ధృత- : ఉద్ధరింపబడినది.

199. **ఉద్దము** : చెప్పు, పాదరక్ష (ద్వా. 1-83, సాం. ని. 44, ఆం. భా. 2-298), < ప్రా. ఉద్దాయః, ఉద్దాహ- : వహించునది, పైకెత్తునది, సం. ఉద్వాహః - మోచుట, పైకెత్తుట, ఉద్వాహి: మోచునది.
ఉద్దర : చూ. ఉద్దరువు (ఆం. భా. 2-229)

200. **ఉద్దరువు** : చూ. ఉద్దర. నెలలోనగునది తాకట్టుగానుంచి తీసికొనెడి యప్పు, అధి (పి. శకుం. 1-78), < ప్రా. ఉద్ధార :అరువిచ్చుట, అప్పిచ్చుట, పా. ఉద్ధార: అప్పు, సుంకము, శిస్తు, సం. ఉద్ధారః : వడ్డిలేని అప్పు, అప్పును చెల్లించుట.

క. ఉదరి, ఉదారు, ఉద్దరి, ఉద్రి, ల. ఉత్తారం, మ. ఉత్తారం, తు. ఉదారు. ఉద్దరి, కుఇ. ఉథర, మళియాగోండి. ఉధర్. దేశ్యమని కాంబెల్, పు. 91.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

201. **ఉద్దవడి** : రూ. ఉద్దవిడి : అత్యంతము, మిక్కిలి (కు. సం. 3-275), అతి వేగమున, వడిగా (భో. 7-17), <ప్రా. ఉద్ధా, ఉద్ధాఅ, ఉద్ధాఇ = వేగముగా పరుగెత్తు, ఉద్ధావణ, ఉద్ధావణా : ప్రబలప్రవృత్తి, శీఘ్ర కార్య సిద్ధి, దూరగమనము, సం. ఉద్ధావ, ఉద్ధావతి. పరుగెత్తిపోవు(ట) (Turner, 2019)

ఉద్దవిడి : చూ. ఉద్దవడి. శీఘ్రముగా, వెంటనే (విరా. 3-120), అత్యంతము (నై. 2-45).

202. **ఉద్దిము** : యత్నము (నై. 8-17), < ప్రా. ఉద్దఅ, ఉద్దయ- : పూనిక, ఉద్దము, ఉజ్జమః ప్రయత్నము, సం. ఉద్యత- : ఉద్యమము, సన్నాహము. క. ఉద్దమె, ఉద్దిమె, ఉద్దుమె, ఉద్యమి: వృత్తి, వ్యాపారము, తు. ఉదిమె, ఉద్దిమె : వాణిజ్యము.

203. **ఉద్దెసించు** : ఉద్దేశించు (పండితా. దీక్షా. పు. 140, బసవ. పు. 165), < ప్రా. ఉద్దేసి : స. క్రి. సంకల్పించు, భావించు, ఉద్దేస- : నామ నిర్దేశపూర్వక వస్తు నిరూపణము, లక్ష్యము, ఉపదేశము, అమాగ. ఉద్దేస-: సామాన్యకథనము, ఉపదేశము, పా. ఉద్దేశ- : నిరూపించుట, నిరూపణము, సం. ఉద్దేశః.

204. **ఉన్ని** : గొఱ్ఱె మొదలగువాని బొచ్చు (పురుషోత్తమకవీయము, పు. 13) < ప్రా. ఉణ్ణ, ఉణ్ణా, ఉన్నం, ఉన్నా, ఊన, ఉన్ని, ఉణ్ణిఆ : ఉన్నితో తయారుచేసిన, అమాగ. ఉణ్ణా, పా. ఉణ్ణ, ఉణ్ణా, సం. ఉర్ణా, ఊర్ణం, ఊర్ణా. క. ఉణ్ణె.

205. **ఉపతాయి** : మల్లబంధ విశేషము (విరా. 2-15, హర. 7-82), < సం. ఉపస్థాయి : దగ్గఱనిలుచువాడు-, ఉపస్థాతి, ఉపస్థితి : సమీపించుట, పా. ఉపట్ఠాతి, ప్రా. ఉవట్ఠాఇ.

206. **ఉపమ** : ఉపాయము (సకలనీతి. 4-198, విపు. 7-8, హంస. 1-145), ఉపమరి: ఉపాయశాలి (ప్రబోధ. 1-24), <సం. ఉపాయ-: సాధనము, పన్నుగడ, ప్రా. ఉఆఅ, ఉవాయ, పా. ఉపాయ.

త. ఉవమం, మ. ఒపాయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

207. **ఉపాద్దేలయ్య :** ఉపాధ్యాయుడు (బసవ. పు. 494) సం. ఉపాధ్యాయ. క. ఉపాధెయరు, ఉపాద్రు : బోధకుడు, మతబోధకుడు.
ఉపాద్దేలయ్య అను ముద్రణము సరికాదు (ఆంధ్ర వ్యా. సంహితాసర్వ. పు. 160).

208. **ఉపారము :** కానుక (ఆం. భా. 2-193), < సం. ఉపహారః : నైవేద్యము, ప్రా. ఉవహార : ఉపహారము.

209. **ఉపాసము :** ఉపవాసము, పస్తు (ఉ. హరి. 2-166, భీమ. 2-100, రుక్మా. 4-74), < సం. ఉపవాసః : పస్తు, అప. ఉపవాస, అమాగ. పోసహ, పా. ఉపవాస, ప్రా. ఉవవాస.
క. ఉపోస, త. ఉపవాచం.

ఉప్పతిలు : చూ. ఉప్పతిల్లు. కలుగు, పుట్టు, సంభవించు (ఉ. రా. 1-285), అతిశయించు, ఉప్పొంగు (ఆం. భా. 3-94).

210. **ఉప్పతిల్లు :** రూ. ఉప్పతిలు. సంభవించు, తటస్థించు (విరా. 5-30), అతిశయించు (ఇందు. 5-67), నిండు (దశా. 9-150), < ప్రా. ఉప్పత్తి: పుట్టుక, దృశ్యము, అస్తిత్వము, అప. ఉఅత్తి, పా. ఉప్పత్తి, సం. ఉత్పత్తిః.
త. ఉట్పత్తి, మ. ఉల్పత్తి.

211. **ఉప్పయనము :** బసచేయుట, మజలీచేయుట, ప్రయాణమాపుట (కు. సం. 3-313), < ప్రా. ఉప్పయణం : పైకెగురుట, సం. ఉత్పతన- (లేక < ప్రా. ఉప్పాయణం) : ఉత్పాదనము, ఉపార్జనము.
క. ఉప్పయణ.

212. **ఉప్పరము :** ఊర్ధ్వభాగము (మను. 4-37), ఆకాశము (శుక. 3-605), ఉప్పరగుడి : ఎత్తయిన పతాక (పండితా.మహి.పు. 295), ఉప్పరం బెగయు : పైకెగయు (కు.సం. 6-99, ఉ.హరి. 5-220), ఉప్పరవీది (విరా. 3-176), < ప్రా. ఉప్పరి: ఊర్ధ్వభాగము, అప. ఉప్పరి, పా. ఉపరి, సం. ఉపరి : మీద, పైభాగము, ఉప్పర- మీఁది.
క. ఉప్పర, ఉప్పర, తు. ఉబ్బర : ఎత్తయిన, పర్జి. ఉపొర్.
అన్యదేశ్య శబ్ద భవమని ఆంధ్ర వాచస్పత్యము, పు. 430.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

213. **ఉప్పరిగ** : రూ. ఉప్పరిగె. మేడ, మేడమీదికట్టడము (దశా. 1-84), < సం. ఉపకారికా, ఉపరిగ : మీదతిరుగుట, పా. ఉపఆరిఅ, ఉపగారియా, ఉప్పరి : మీద, ఉపరి.
క. ఉప్పరిగె, త. ఉప్పరిగై, మ. ఉప్పరిక, తు. ఉప్పరిగె
ఉప్పరించు : పైకెత్తు (ఉ.హరి. 6-108) చూ. ఉప్పరము.

214. **ఉప్పరించు** : ఉత్పాటనముచేయు (విరా. 2-15), < ప్రా. ఉప్పాల, స.క్రి. : పెకలించు, పెఱుకు, పైకెత్తు, సం. ఉత్పాలః : ఎగురుట, దూకుట.

215. **ఉప్పెన** : సముద్రము యొక్క పొంగు (కాశి. 4-111), < ప్రా. ఉప్ఫేణయఇ, సం. ఉత్ఫేనయతి : ఉబుకు, ఉల్బణ శబ్ద సంబంధి యని సూ.ని.
ఉబ్బ : చూ. ఉమ్మ. వేడి, తాపము (వే.పంచ. 1-688).

216. **ఉబ్బసము** : వగరుపురోగము (వేమన. 2-101, రాధికా. 4-56, ఆం. భా. 2-126), < సం. ఊర్ధ్వశ్వాసః : శ్వాసరోగము.
క. ఉబ్బస, ఉబ్బుస, ఉబ్బుసు, ఉరబస, త. ఉప్పచం, ఉప్పుచం, మ. ఉమ్మిట్టం, తు. ఉబ్బస, ఉబ్బేస.
దేశ్యమని కాంబెల్, 97, ఉచ్ఛ్వాస శబ్ద సంబంధి యని సూ. ని.
ఉమెత : చూ. ఉమ్మెత్త (చెన్నబ. 2-35)

217. **ఉమ్మ** : రూ. ఉబ్బ. ఉక్క, వేడి (హరి. పూ. 7-160), < ప్రా. ఉమ్హ, ఉమ్హా : వేడి, కన్నీరు, ఉవ్వా : వేడి. పా. ఉసుమా, ఉస్మా, మా. ఉశ్మ, సం. ఉష్మన్, ఊష్మన్, ఊష్మక, ఊష్మా
క. ఉబ్బె, ఉమ్మె, ఒమ్మె, తు. ఉబె, ఉబ్బె : ఆవిరి, ఒరయాన్. ఉమ్ హేఁ : గోర్వెచ్చ.
ఉమ్మగించు : ఉక్కపెట్టు (రెట్టమతశాస్త్రము, 2-15) చూ. ఉమ్మ.
ఉమ్మగిలు : వార్చిపెట్టిన అన్నము మొదలగునవి లోపలి ఆవిరిచే సరిగా నుడుకుట (మను. 6-40), చూ. ఉమ్మ.
ఉమ్మదమ్ము : ఉమ్మ, ఉక్క (శివరా. 1-90), చూ. ఉమ్మ.
ఉమ్మలము : దుఃఖము, సంతాపము (విరా. 2-80), చూ. ఉమ్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

218\. **ఉమ్మాదము** : చిత్తవిభ్రమము, పిచ్చి (ఆం.భా. 1-136), < ప్రా. ఉమ్మాద, ఉమ్మాయ, పా. ఉమ్మాద, శౌ. ఉమ్మాద-, సం. ఉన్మాదః.

క. ఉమాద, ఉమ్మాద.

ఉమ్మెత : చూ. ఉమ్మెత్త (క్రీడా. పు. 84, నీలా. 2-76).

219\. **ఉమ్మెత్త** : రూ. ఉమెత, ఉమ్మెత. దుత్తూరము (పండితా. పర్వత. పు. 355), < ప్రా. ఉమ్మత్త, ఉమ్మత్తయ - : దత్తూరము, అప. ఉమ్మత్తిఅ, పా. ఉమ్మత్త, సం. ఉన్మత్తః : దత్తూరము.

క. ఉమ్మత, ఉమ్మతి, ఉమ్మత్త, ఉమ్మెత్తి, త. ఊమత్తై, మ. ఉమ్మత్త, ఉమ్మత్తం, ఉమ్మత్తు, ఊమత్త.

220\. **ఉరవు**[1] : రొమ్ము, వక్షస్థలము (ఆం. భా. 2-137), < ప్రా. ఉరో, పా. ఉర, ఉరో, సం. ఉరస్.

క. ఉర, త. మ. ఉరం.

221\. **ఉరవు**[2] : అధికము, గొప్పది (సల. 1, పం. 14), < ప్రా. ఉరు, పా. ఉరు, సం. ఉరు-.

క. ఉరు.

222\. **ఉరవు** : వస్తువు, స్వరూపము (విక్ర. 2-6), విధము (విక్ర. 6-25, వరాహ. 10-62), < ప్రా. రూవ, రుఅ, రూఅ, అప. రూఅ, రూవ-, రూఅక్క, అమాగ. రూయ-, రూవ-, రూవగ, పా. రూప-, రూపక, శౌ. రూవ-, సం. రూప-.

క. రూపు, రూపు, త. ఉరు, ఉరుపు, ఉరుప్పు, ఉరువం, ఉరువు, ఉరూపం, మ. ఉరు, ఉరువం, ఉరువు, తు. రూపు.

223\. **ఉల్లడ** : రూ. ఉల్లెడ. పందిరి లోనగు వానిలోపల మీదగట్టెడు వితానము, మేలుకట్టు (చంద్ర. 5-20, ఆం.భా. 2-158), < ప్రా. ఉల్లథ, స.క్రి. : పైకెక్కు, ఆరోహించు.

క. ఉల్లడె : వితానము, మేలుకట్టు.

224\. **ఉల్లబము** : చాందినీ, వితానము (ఆం.భా. 2-158), < ప్రా. ఉల్లంబ-, సం. ఉల్లంబ్- : వ్రేలాడు, ఉల్లంబయతి, ఉల్లంబిత : వ్రేలాడుచున్న.

ఉల్లెడ : చూ. ఉల్లడ (మను. 5-71. ఆము. 6-130).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

225. ఉవిద : స్త్రీ (ఆది. 4-253, సభా. 1-212, కు.సం. 1-74), భార్య (నా. పంచ. 3-235), <సం. యువతి, యువతీ : బాలిక, తరుణి, అమాగ. జువఇ, జువతి, జై మహా. జువఈ, ప్రా. జువఇ, జువాణీ, మా. యువది, శౌ. జువది.

త. ఉవతి : యువతి, ఉవా : యువకుడు,

ఊ

226. ఊంకర : సంతోషాదులు కలుగునప్పుడు చేయు హుంకారము (బసవ. 5-481, ద్వా. 3-45), < ప్రా. హుంకార, సం. హుంకార.

త. ఉక్కారం, ఉంకారం.

227. ఊదర: తృణవిశేషము (ప్రబంధ. 200), ఊదర్లు : ధాన్యవిశేషము (కాళ. 3-151), < సం. ఉదారః : ధాన్యవిశేషము.

క. ఊదరె : వరి, గోధుమ మొ. చేలలో పెరిగెడు కలుపు మొక్క.

దేశ్యమని, DED, 637.

228. ఊసర: చవుటిది, చవుటినేల (ఆం. భా. 2-5). < ప్రా. ఊసర: చవుటినేల, ఊస : చవుటిమన్ను, అమాగ. పా. ఊస, ఊసర, సం. ఊష, ఊషర, ఊషా, ఊషీ.

క. ఊసరవు, త. ఊచరం, ఊటరం

229. ఊసర(వెల్లి) : మూడురంగులు గల తొండ (కాశీ. 5-261, మను. 4-79), < ప్రా. ఊసర: వదలు, త్యజించు, జారు, ఊసార: త్యజించుట, విసర్జించుట, పా. ఉస్సరతి : పరుగెత్తు, సం. ఉత్సార : పరుగెత్తుట, ఉత్సరతి : తొందరపడు, తప్పించుకొనిపోవు.

క. ఊసరవళ్లి, ఊసరుళ్లి, హూసరుళ్లి.

230. ఊసివాసము: ఈర్ష్య (వైకృతదీపిక, 21, పురుషోత్తమ కవీయము, 15), < ప్రా. ఉసాస, ఉస్సాస-: దీర్ఘనిశ్వాసము, ఊససనం, ఊసాస, ఊసాసిఅ, అమాగ. ఊసస, ఊసాస, జై మహా. ఊససియ, పా. ఉస్సాస, ఉసుయ్యా, ఉసూయా, ఉసుయ్యక : ఈర్ష్య, ద్వేషము, మా. ఊశశదు, శౌ. ఊససిద, సం. ఉత్శ్వాస- :వ్యర్థవాదము.

క. ఉస్వాస, త. ఉచువాచం, ఉచ్చువాచం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎ

231. ఎక -: ఏకార్థము. వృత్తియందే దీనికి ప్రయోగము, ఎకకంటి రథము: ఏక చక్ర రథము (కకు. 2-62), ఎకవారు చెప్పులు : ఒంటి వారు చెప్పులు (ద్వి. పరమ. పు. 485), < ప్రా. ఎక్క-, ఏక, ఏగ, అప. ఎక్క, అమాగ. ఇక్క-, ఏగ, ఒకటి, జైమహా. ఏగ, పా. ఏక, మా. శౌ. ఎక్క-, సం. ఏకః.
క. ఎక్క. యక్క, కుఇ. ఎకో : ఒకటి.

232. **ఎక్కటి** : అసహాయుడు (ఆది. 4-220), ప్రత్యేకమయినది (అశ్వ. 1-174), దిక్కులేనిది (భా. రా. అర. 2-108), కేవలుడు (భాగ. 10. పూ. 194), ఏకాకిత్వము (కాశీ. 5-163), ద్వంద్వయుద్ధము (విక్ర. 4-98), శూరుడు (సాం. ని. మాన. 31), < ప్రా. ఎక్కట్ఠ-, శౌ. ఎక్కట్థ, సం. ఏకస్థ, ప్రా. ఏకట-, సం. ఏకత, ఏకతస్.
క. ఎక్కటి, కుఇ. ఎకొరి, ఎకొరె.

233. **ఎక్కలి** : ఒకానొక గ్రామదేవత (శుక. 2-422), ఎక్కలమ్మ (పైది. 3-49), ఎక్కలిదేవి (పైది. 1-444, వైజ. 3-71), <సం. యక్షిణీ, పా. యక్ఖినీ, యక్ఖీ, ప్రా. జక్ఖిణీ.
ఎగ్గతము : చూ. ఏకతము, ఏకాంతమైనది, నిర్జనమైనది (ఆశ్వ.2-163).
ఎడ్డెన : చూ. అడ్డెన (నై. 6-108).
ఎల్లిదము : చూ. ఏలిదము. తేలికయైనది, సమర్థతలేనిది (ఆది. 6-295, కు.సం. 4-65), అవమానకరము (విరా. 5-317), తిరస్కారము (ఉ.హరి. 5-197), ఎల్లిదుఁడు : అసమర్థుడు, అల్పుడు (కు.సం. 4-62, నిర్వ. 8-7).

-ఏ-

234. **ఏకతము** : రూ. ఎగ్గతము. ఒంటరిగా (ఆది. 2-26, 6-142), రహస్యముగా నున్నది (శాంతి. 5-393), ఏకాంతప్రదేశము (హర. 4-63), < ప్రా. ఎక్కంత, ఏకంత, ఏగంత, పా. ఏకంత-, సం. ఏకాంత.

235. **ఏకాసి** : ఏకాదశి, ఒకతిథి (శ్రీరం.మా. 8-119), <సం. ఏకాదశీ.

236. **ఏరాలు** : తోడికోడలు (పండితా. మహి.పు. 288, పాండు. 3-62), ఏర + ఆలు (= ఆలు: భార్య), < ప్రా. ఏర-, ఇయర-: ఇతరము, అన్యము, సం. ఇతర-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

237. **ఏల :** విలాసముగా పాడుపాట (పండితా. పర్వత.పు. 365), < సం. హేలా.

238. **ఏలిదము :** రూ. ఎల్లిదము. లాఘవము, ఉపేక్ష (ఆది. 6-117), చులుకన (కు. సం. 10-149), < సం. హేలితవ్య. హేలన-: తిరస్కారము.

క. ఏళిద, త. ఏళితం, మ. ఏళితం. దేశ్యమని కిట్టెల్, 294.

ఐ

239. **ఐదువ :** రూ. అయిదువ. పతివత్ని, పుణ్యస్త్రీ (భా. రా. యు. 588, నై. 6-1, రుక్మా. 4-91), < సం. అవిధవా : విధవకానిది, ప్రా. అవిహవా.

క. అయర్, అయిరె, అయ్దువె, అయ్దె, అయ్య.

240. **ఐరేని :** వివాహవేదికయందు నిలుపు చిత్రితజలపూర్ణఘటము, బచ్చెన పనిచేసిన పెండ్లి కుండలు (విజయ. 3-95, నీలా. 3-79, 'అయిరేని రూకాను' ద.హిం.శా. 10, పు. 49, క్రీ.శ. 1137),< ప్రా. అయిరాణీ: ఇంద్రాణిని గూర్చి ముత్తైదవలుచేయు వ్రతము, మరాఠీ-ఆరావణ : పెండ్లిసామగ్రి, అహేర్: కానుక, బహుమతి, అహీరీ: కానుకగా ఈదగిన, సం. ఆహరణ-: నివేదన చేయుట, బలి అర్పించుట.

క. అయ్‌రణె, అయ్‌రానె, ఐరాణి: పెండ్లిలోవాడు ఒకపాత్ర, పెండ్లిలోవాడు చిత్రకలశము.

ఒ

241. **ఒగ్గము** ఏనుగు మున్నగు మృగములను బట్టుకొనుటకై త్రవ్వెడుగొయ్యి, అవపాతము (భాగ. 1-454), < ప్రా. ఒగ్గహ-, ఉగ్గహ- : పట్టు కొనుటకు యోగ్యమగునది, ఉవగ్గహ-: పట్టుకొనుట, సం. ఉపగ్రహ-: బంధించుట, పట్టుకొనుట. ? ఒగ్గు : వల, బోను మొ. వి ఒడ్డు.

242. **ఒగ్గాళము:** వెలికితీయుసట్టిది,వినిర్గమయో గ్యము('కిటికి యొగ్గాళంపు గండ కత్తెర వట్టి మిసిమింతులుగానుగాక మ్రింగువారు'క్రీడా, 142) : ఉగ్రము, భయంకరము- అను సూ. ని. అర్థము గుటికి ఆమడదూరము. < ప్రా. ఒగ్గాల, ఉగ్గాల : వెలికితీయుట, వాంతిచేసికొనుట, క్రక్కుట, అమాగ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉగ్గాలి, పా. ఉగ్గార, మరాఠీ. వెలికి క్రక్కబడునది, సం. ఉద్గారః : క్రక్కుట, త్రేన్చుట.

243. **ఒజ్జ** : రూ. ఒజ్ఝ, ఓజ, ఓజు, ఓఝ. ఋత్విక్కు, పురోహితుడు (ఆది. 2-131, కు.సం. 9-28), ఉపాధ్యాయునివంటిది, ఆదర్శప్రాయము (హరి. పూ. 1-3, కేయూ. 1-36), ఉపాధ్యాయుడు, గురువు (ఏరా. 1 - 242, పండితా. మహి. పు. 209, హర. 2-70), పంచాణము వారు (పల్నా. పు. 40, 43), ఒజ్జనము : ఒజ్జతనము (కళా. 7-83), ఒజ్జబంతి : ఒరవడి, మేలుబంతి (పాండు. 1-20), ఒజ్జటికము : ఒజ్జతనము (చం. రా. 3-64), ఒజ్జసాని : గురునిభార్య (ద్వి.హరిశ్చ. ఉ. 1030), < ప్రా. ఒజ్ఝఅ, ఒజ్ఝయ, ఉఅజ్ఝాఅ, ఉజ్ఝ, ఉజ్ఝాయ, ఉజ్ఝావ, ఉవజ్ఝయ, ఉవజ్ఝాఅ, ఉవజ్ఝాయ, అప. ఉజ్ఝా-, అమాగ. ఉవజ్ఝాయ, జైమహా. ఉజ్ఝాఅ, ఉవజ్ఝాయ, పా. ఉపజ్ఝ, ఉపజ్ఝాయ, శౌ. ఉవజ్ఝాఅ, సం. ఉపాధ్యాయః.

క. ఓజ, ఓవజ, వాజ : గురువు, త. ఉపాత్తి, ఉపాత్తియాయాన్, ఉపాత్తి, ఉపాత్తు, మ. ఓచ్చ, తు. ఉపాధ్యె, గోండి. ఓఝ : ఒకానొక జాతి, మరియా గోండి. ఓఝ : పచ్చపోసి జీవించు ఒకజాతి, ఒరయాన్. ఓఝ

ఒజ్ఝ : చూ. ఒజ్జ. పురోహితుడు (తాళ్ల. అధ్యా. 6,70, పాంచా. 4-25)

244. **ఒట్టియ** : రూ. ఒంటె. లొట్టిపిట్ట, ఉష్ట్రము (కు. సం. 8-160), < ప్రా. ఒట్థియ, ఉట్టియ : ఉష్ట్రసంబంధి, ఉట్ట : ఒంటె, అమాగ, ఉట్ట: ఒంటె, ఉట్టీ: ఒంటెలలో ఆడుది, ఉట్టియ = ఒంటె వెంట్రుకలతో తయారయిన కంబళి, ఉట్టియ : ఒంటె మెడ వంటి మూతి కలిగినకుండ, ఉంట్ట : ఒంటె, పా. ఒట్ఠ, సం. ఉష్ట్రః : ఒంటె, దున్న, ఔష్ట్ర: ఒంటెల జాతి, ఔష్ట్రిక, ఔష్ట్రిక : ఉష్ట్ర సంబంధి.

క. ఒట్టె, ఒంటె, ఒంటె, త.అత్తిరి, ఒట్టకం, ఒట్టకై, ఒట్టై, మ.ఒట్టకం, ఒట్ట, తు. ఒంటె, కొడగు. ఒంటె, కుఇ. ఊటా, ఊటొ.

245. **ఒడ్డీ** : ఉడ్డీనగతి గల పావురాయి, పారావత విశేషము (సారంగ. 1-117) ఒడ్డీఁడు (జై. 1-45), < ప్రా. ఉడ్డీ, ఉడ్డీణ : పైకెగరుట, సం. ఉడ్డీ - : పైకెగురు, ఉడ్డీన - : పైకెగురుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

246. **ఒడ్డె**[1] : ఓడ్రదేశస్థుడు, ఒడ్డెదేశము (భీమ. 1-138, పల్నా. పు. 34), ఒడ్డీఁడు : ఓడ్ర దేశపు రాజు (జై. 1-45, కళా. 8-73) '....ఒడ్డరాయ అభిమాన చూఱకాఱ....' (ద. హిం. శా. 10, పు. 213 క్రీ. శ. 1264), '....వొడ్డి రాజు....' (పైడి. 10, పు. 389, క్రీ.శ. 1530), < ప్రా. ఒడ్డ, ఉడ్డ : ఉత్కల దేశము, ఉడ్డియ, ఒడ్డియ : ఉత్కలదేశ సంబంధీ, అమాగ. ఉడ్డ : ఒరిస్సా, సం. ఉద్ర, ఔద్రిక, 'ఉదీచ్యా' శబ్ద వికృతి కానోపునని డా. నేలటూరి వేంకట రమణయ్య గారి యూహ (చూ. అధ్యక్షోపన్యాసము, శాతవాహన సంచిక).

క. ఒడ్డి : ఉత్కల దేశము, ఒడ్డియ : ఉత్కల దేశీయుడు, త. ఒట్టెయ, మ. ఒట్టర్ : ఓడ్ర దేశీయులు.

247. **ఒడ్డె**[2] : కాలువలు, బావులు మొ.వి త్రవ్వుట, ఇండ్లు కట్టుట మొదలగు పనులు చేయు ఒక శూద్రజాతి, < ప్రా. ఉడ్డ : బావులు త్రవ్వు నొక జాతి, ఉద్ద, ఒద్ద : చెమ్మ, పా. ఉద్ద, సం. ఉద్ర : నీరు, జలవరము, ఉద్రిన్ : నీటిలో తిరుగునట్టిది, ఔద్ర - : తడి, చెమ్మ, ఓద్ర. ఉడ్రు రౌడిక : శూద్రజాతి.

క. ఒడ్డ : చెఱువులు మొ.వి త్రవ్వు నొక జాతి, త. మ. ఒట్టర్ : జలాశయములు త్రవ్వు జాతి, కొడగు. ఒడ్డె.

248. **ఒప్పగించు** : వశపఱుచు (రం.రా.కిష్కి.పు. 209), అర్పించు (మను. 3-129), < ప్రా. ఒప్ప- : అర్పణసేయు, ఒప్పిఅ: సమర్పిత, సం. అర్పయ, అర్పిత.

ఒప్పనము : చూ. అప్పనము (కళా. 3-119), ఒప్పనముసేయు: వశముచేయు (కాశీ. 4-68), అర్పించు (హర. 6-94).

249. **ఒప్పరికించు** : ఉపేక్షించు (ఉద్యో. 2-10), < సం. అపపరీక్ష్-: సరిగా పరికింపకుండు. ఉపేక్షాశబ్దభవమని ఆంధ్రనిఘంటువులు. ఈ పక్షమున అర్థము సరిపడునేగాని రూపనిష్పాదనప్రక్రియ ధ్వనిపరిణామ సూత్రానుగుణముగ సరిపడదు. పరిశీలింపుడు: పా. ఉపేఖా, ఉపెక్ఖా-, ప్రా. ఉవిక్ఖ-, ఉవేక్ఖ-, ఓవేహా: నిరాదరము.

ఒరయారము : చూ. ఒయ్యారము (కళా. 3-17, విజయ. 1-63).

ఒయ్యరము : చూ. ఒయ్యారము (మృ. వి. 2-60).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

250. **ఒయ్యారము** : రూ. ఒయారము, ఒయ్యరము, ఓయారము, వయారము, వయ్యారము, మనోజ్ఞము (విరా. 1-107), సవిలాసము (హర. 7-49), విలాసము (కాశీ. 1-31), <సం. విహార- : విలాససంచారము వేడుకగా తిరుగుట (Kittel, p. 1367; Prof. M. B. Emeneau, Dravidian Borrowings from Indo-Aryan, p. 17), < ప్రా. ఉవయార- :పూజ, సేవ, ఆదరము, గౌరవము, సం. ఉపచార-: సమ్మానసము, ప్రవర్తన, అలంకారము, అలంకార సాధనము, పూజా సాధనము, షోడశోపచారములు.

క. ఒయ్యార, వయ్యార, వైయార, త. ఒయ్యారం, తు. ఒయ్యార.

ఓ

251. **ఓకర** : రూ. ఓకిలి. వమనము (వేం.పంచ. 5-6), < ప్రా. ఒగ్గరణం ఓగార :వమనము, డోకు, ఓక్కిఅ, ఉవ్వక, ఉగ్గారణ, పా. ఉగ్గార: వాంతియగుట, దే. ప్రా. ఓక్కిఅం, సం. ఉద్గారః.

క. ఓకరికె, ఓకాళ, ఓగడికె, వాకరికె, వాకళికె : వమనము, ఒక్కరిసు ఓకరించు, త. ఉక్కిరి : డోకుకొను, ఉక్కారం, ఉక్కారం : డోకు, ఒక్కాళ : డోకుకొనుట, ఒక్కాళి : డోకుకొను, ఉమ్మివేయు, మ. ఓక్కానం, ఓక్కాళి, తు. ఓంకడె, దేశ్యమని DED, 866,

ఓకలి : చూ. ఓకర (శివయోగసారము, చి. ని., సూ. ని.), ఓకలించు : డోకు (భా. రా.?యు. 2216), ఏవగించు (ఉ. హరి. 3-14, రుక్మా. 5-55), **ఓకిలింత** : డోకు (ద్వి. హరిశ్చ. ఉ. 1402), < ప్రా. ఒగ్గాల, ఉగ్గాల : వాంతి చేసికొనుట, అమాగ. ఉగ్గాల : తిన్న తిండి నోటిలోనికి వచ్చుట.

252. **ఓగితము** : అర్హము, పాత్రము (నృ. 2-90, భో. 5-288), <సం. యుక్తం. చూ. త. ఓక్కియం : యోగ్యము, అర్హము.

253. **ఓగిరము** : రూ. ఓయిరము, ఓరెము, ఓవిరము. అన్నము, ఆహారము (ఉద్యో. 3-181, నై. 6-135, కాశీ. 5-75, '....ఓగిరానకు ఇచ్చినది ....': ద. హిం. శా. 10, పు. 142, క్రీ. శ. 1225), <ప్రా. ఓగర, ఒగ్గర : వ్రీహి, బియ్యము, ఓగార-, ఓగిర- : మ్రింగుట, మరాఠీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓగరణే, స.క్రి. : వడ్డించుట, ఓయర- : రోజు బత్తెమునకిచ్చిన బియ్యము పాలు, సం. అవగార- : మ్రింగుట, అవగిర, ఉపగిర : మ్రింగు. క. ఓగర : అన్నము, ఓదన శబ్దభవమగునా యని కిట్టెల్ శంక, చూ.పు. 321. త. ఓరై : అన్నము. తెలుగునుడియని Tamil Lexicon, p. 628, దేశ్యమని DED, 867,

254. **ఓగు**[1] : దుష్టుడు (వేమన. 1-3, 2-2), ఓగులవాడు: నీచుడు (కు. సం. 4-16), < ప్రా. అవగయ : నష్టమగు, కీడుమూడు, సం. అపగత : నశించినది, పోయినది, లేక ప్రా. ఉవఘాఇ : ఉపఘాతకుడు.

255. **ఓగు**[2] : ఒట్టు, శపథము. "ఏము శ్రీపరాంతకదేవనింగాగ ఓరిం (ఒరిని) గొలిచితిమేని మా యాజ్ఞి వానికిచ్చిన వారము ఈమార్గ్గామము భీమేశ్వర మహాదేవర సన్నిధిని సత్యముసేసి యోగుంగొంటిమి" (ద. హిం. శా. 4, 1269, 1270, 1271), < ప్రా. ఉవగ : అనుసరించువాడు. సం. ఉపగ- : సమీపించుట, చేరుట, అనుసరించుట, లేక, సం. ఉపాకర- : యజ్ఞమునకు సన్నాహములు చేయు, ప్రా. ఉవాఇణఇ : అనుకొన్నపని అయినమీదట ఇష్టదైవమునకేదేని ప్రత్యేకకైంకర్యమును చేయుదునని మనసున శపథముచేయు.

ఓజ : చూ. ఒజ్జ. ఉపాధ్యాయుడు, గురువు (శ్రీ. 2-136), ఓజబంతి : ఒరవడిబంతి (నరస. 1-38).

256. **ఓజించు** : యోజించు, సంఘటించు (కావ్యా. చూ. 1-5), < సం. యోజిత-: సమకూరినది, సంఘటించినది.

ఓజు : చూ. ఒజ్జ. శిల్పి (బసవ. 3-511), శిల్పుల పేర్ల తుదిని వచ్చు బిరుదాంకము (పల్నా. పు. 102), అనమోజు, ఎలమోజు, కాపోజు, కేతోజు, గోపోజు, తిప్పోజు, దాడపోజు, దోరపోజు, నావోజు, పోతోజు; పోలోజు, మాచోజు, శాంతోజు, మొ. (ద. హిం. శా. 10. క్రీ.శ. 1100-1430).

ఓఝు : చూ. ఒజ్జ. పురోహితుల పేర్ల తుదిని వచ్చు బిరుదాంకము(రుక్మా. 5-189).

257. **ఓదము** : ఏనుగు మృగములను బట్టుకొనుటకై త్రవ్వెడు గొయ్యి (శాం. 4-181), < సం. అవపాతః, పా. ఓపాత, ప్రా. ఓవాయ. క. ఓద, వాద : గొయ్యి, ఏనుగులను బట్టెడు పల్లము, చూ. ఓవము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

258. **ఓదె** : కోతకోసి చేనియందక్కడక్కడ నుంచెడు జొన్న మున్నగువాని వెన్నుపోచల ప్రోవు, చిన్నపన (రామా. 8-166), < ప్రా. ఒద్ద : తడి, చెమ్మ, సగము తడియాఱిన గింజలు మున్నగునవి, ఒరియా. ఓద = తడి, ఓదాసం, ఔదక, ఔదికా : ఉదక సంబంధమయినది.

ఓదెకొంగ, ఓదెకొఱుకు : నీటివారల తిరుగుకొంగ, కోతకాలములో ఆహారమునకై ఓదెలదగ్గఱ తిరుగునది అని ప్రౌణ్యము.

క. ఒద్దె :తడి, చెమ్మ, చిత్తడి, త. ఓదం: చెమ్మ, ప్రవాహము, అల, కడలి, మ. ఓతం :తడి, చిత్తడి, తు. ఒద్దె: తడి, దేశ్యమని DED, 882.

259. **ఓమటి** : అన్నము, బాగుగా కలియబెట్టినది (ఆం.భా. 2-257), < ప్రా. ఓమఠిఅ : కలియబెట్టబడినది, సం. ఉపమథిత: చిలుకబడినది, కలియబెట్టబడినది.

260. **ఓమన -** : ఓమనగాయలు : ఓమనగుంటలాడుట కుపయోగించు గింజలు మొదలగునవి (పాండు. 2-25), ఓమనగుంటలు : బాలికాక్రీడావిశేషము (కళా. 6-202, యయా. 3-149), ఓమనపీట : ఓమనగుంటలాడుపీట, < ప్రా. ఓమాణం: క్షేత్రాదులను కొలుచు మానదండము మొదలగునవి, దీనితో కొలతవేయబడిన పొలము మొదలగునవి, ఉమ్మాణం : తులామానము, మానము, ఒకానొకకొలత, సం. ఉన్మాన-: త్రాసు మొదలైన వానినే పైకెత్తి తూచుట. తూచుటకు సాధనమైన త్రాసు, తూము, ద్రోణ పరిమాణము.

ఓయారము : చూ. ఒయ్యారము (విక్ర. 5-171).

ఓయిరము : చూ. ఓగిరము (కాశీ. 5-297).

261. **ఓర**[1] : మేర (నిర్వ. 3-15); అపాంగవీక్షణము (అను. 1-281), పెడగాతిరిగినది (నై. 3-89), పక్క, వైపు (వసు. 2-7), పక్కకు తొలగినది (వసు. 2-109), అంచు (విజయ. 2-200), < ప్రా. అవర : అన్యము, తరువాతిది, వెనుకటిది, సం. అపర, అవర : క్రింద, వెనుక, అతిసమీపము. పా. ఓర, ఓరక : క్రిందిది, వెనుకటిది, ఓరం : అంచు, పక్క. 'దీపకస్స ఓరతో నదీ మజ్ఝే ఏకో పిట్ఠి పాసాణోఅత్థి'- లంకయోర, ఏటినడుమ, నీటిమట్టమునకు పైగా నొక రాతిబండగలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓర = చెగువ, అంచు, ప్రక్క. -'పాళి- తెలుగు', పింగళి లక్ష్మీకాంతము గారు, భారతి, ప్రమోదూత, ఫాల్గునము, పుటలు, 397, 398.
క. ఓర, ఓరె, త. మ. ఓరం : అంచు, ఒడ్డు.

262. **ఓం²** : అహోరాత్రము, రేబవలు, ఓరంత ప్రొద్దు : అహోరాత్రము, ఎల్లప్పుడు (రం.రా.యు.పు. 493, కాశీ. 4-133), < ప్రా. హోరా : జ్యోతిశ్శాస్త్రోక్తలగ్నము, హోరాజ్ఞాపక శాస్త్రము, అమాగ. హోరా : అఱువది నిమేషముల కాలపరిమితి, సం. హోరా : అహోరాత్రములో ఇరువదినాల్గవ భాగము, రెండున్నర గడియలు.
త. ఓరై : కాలము, అఱువది నిమేషముల కాల పరిమితి.
ఓరెము : చూ. ఓగిరము (హర. 2-23, క్రీడా. 18).

263. **ఓల** : జలక్రీడ, జలవిహారము (కకు. 3-78), < ప్రా. ఒల్ల, ఉల్ల, స.క్రి. తడిసిపోవు, జల్లులాడు, ఓల్లణ : తడిసిపోవుట, ఒల్లిఅ : తడిసిన, సం. ఉద్ర : నీటిలో చరించు, ఔద్ర- : తడి, నెమ్ము.

264. **ఓలగంధము** : రాతిమీదతీసిన గంధము (కాశీ. 3-212), < ప్రా. ఉవలగంధ-, సం. ఉపలగంధ-.

265. **ఓలగము** : కొలువు కూటము (కు. సం. 7-157, భో. 2-55), సభ (హర. 3-37), సేవ, కొలువు (రామా. 2-76), ఓలగించు : సేవించు (జై. 1-44), ఓలగించు : సభదీర్చు (సారంగ. 1-79), 'వడ్డోలగంబై యుండగా' (ద. హిం. శా. 10, పు. 272, క్రీ. శ. 1313), < ప్రా. ఓలగ్గ : కొలుచుట, ఓలగ్గా : పూజ, సేవ, ఓలగ్గఇ - : అనుసరించు, ఓలగ్గి : సేవకుడు, అప. ఓలగి, జైమహా. ఓలగ్గ- : అనుసరించిన, పా. ఓలగ్గ- : ఆవరింపబడిన, సం. అవలగ్న- : తగులుకొనియుండు, అనుసరించియుండు.

క. ఓలగ, వాలగ : కొలువు, సభ, దర్బారు, త. మ. ఓలక్కం, తు. వోలగ : దర్బారు. దేశ్యమని శ.ర.

266. **ఓలము** : రూ. ఓలిమి. చాటు, మఱుగుపాటు, దాపటికము (విరా. 2-118, కేయూ. 3-56), రహస్యస్థానము (అను. 3-282), మఱుగైనది (భాగ. 10. పూ. 1033), లోతైనది (కవిక. 4-131); < ప్రా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉవలా, ఉవలంఉం: ఆశ్రయముకోరు, ఆశ్రయించు, సం. ఉపలాయ: ఆశ్రయము, రక్షణము (R. L. Turner, A Comparative Dictionary of the Indo-Aryan Languages, 1962; 2231); ప్రా. ఓలంబ-: ఆశ్రయము, ఆసరా, పా. ఓలంబ-: ఊత, రక్షణము, సం. అవలంబ-: ఊత, నిలుచుట.

267. **ఓలి**[1]: వరుస, క్రమము (ఆను. 5-172, నై. 2-121), < ప్రా. ఓఆలీ, ఓలి, ఓలీ: వరుస, పంక్తి, పా. అవలీ, : వరుస, సం. అలిః, ఆవలి, అవలీ: పంక్తి, శ్రేణి,
క. ఓణి, ఓళి, త. ఒలి, ఓళి, తు. ఓళి, మాల్తో. ఒలి.

268. **ఓలి**[2]: ఉంకువ, కన్యాశుల్కము (పల్నా. పుటలు. 42, 70, ఆం. భా. 2-179), < ప్రా. ఓలీ: కులాచారము, కులపరిపాటి, ఉల్ల: అప్పు, ఖర్చు, సం. ఓల్ల: కప్పము, జామీనుగా ఇచ్చెడిసొమ్ము, మరాఠీ. ఓల్: జామీను, తాకట్టు, కప్పము.
ఓలిమి: చూ. ఓలము (ఆం.భా. 1-76).

269. **ఓవము**: ఏనుగు మున్నగువానిని బట్టుకొనుటకై త్రవ్వినగోయి, అవపాతము (వరాహ 4-75), < ప్రా. ఓవం: ఏనుగు మున్నగువానిని బట్టుకొనుటకై త్రవ్విన గొయ్యి, ఓవాయ: గుంట, పల్లము, సం. అవపాతః. చూ. ఓదము.

270. **ఓవరి**: లోపలిగది, గర్భాగారము (రం. రా. బాల. పు. 83), ఇల్లు (దశకు. 7-100, హరి.పూ. 5-216), చంద్రశాల (హ.వి. 1-8), తీగెయోవరి: లతాగృహము (పి.శం. 3-40), అంతఃపురము (ప్రభా. 5-10), < ప్రా. ఓఅరయ, ఓఅరియా, ఓవరఅ: చిన్నగది, ఉగ్రాణపు గది, ఉయరియ, ఉవ్వరియ: చిన్నగది, శాసనప్రా. ఓవరక (నాసిక్ శాసనము), పా. ఓవరక, ప్రా. ఓహర: చిన్నయిల్లు, చిన్నగది, అమాగ. ఓహరం: ఉపగృహము, సం. అపవరకః : లోపలిగది.
క. ఓవరి: గర్భగృహము. అపవరక, ఉపగృహశబ్దభవమని కిట్టెల్, పు. 325, ఒరయాన్. ఒహోరీ: ఇంటిపెరడు, ఆశ్రయమిచ్చునట్టిది.
ఓవిరము: చూ. ఓగిరము (ద. హిం. శా. 10, పు. 173, క్రీ. శ. 1251).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓసరించు : తొలగు, అపసరిల్లు (ద్రో. 4-12), తొలగజేయు (బసవ. 3-పం. 1140), త్యజించు, విసర్జించు (ఉ.హరి. 1-57), విముఖతను చూపు (వసు. 1-122) చూ. ఓసరు.

ఓసరింత : ఓసరిల్లుట (ఉ.రా. 2-125), చూ. ఓసరు.

ఓసరిలు : తొలగు, అపసరిలు (ఆది. 4-13), తగ్గు (ఆం.భా. 3-96) చూ. ఓసరు.

ఓసరిల్లు : తొలగు (నై. 3-84, క్రీడా. 132) చూ. ఓసరు.

271. **ఓసరు :** తొలగు, అపసరిలు (ద్వి. సారంగ. 1-పు. 17), < ప్రా. ఓసరిఅ, వీడినది, ఓసర: వెనుకకుతొలగు, జారు, ఓసరణ: చలించినది, తొలగినది, అప. ఓసర: ఓసరించు, జై మహా. ఓసరఇ: అపసరించు, పా.అప. సరతి, ఓసరక, ఓసరతి, మా. ఉశలాది: జారిపోవు, ఉశలది: అపసరించు, శౌ. ఓసర, సం. అపసర-: తొలగు, వెనుకకొదుగు, తప్పుకొను, తొలగించు, అపసార: తప్పించుకొనుట.

క. ఓసర, ఓసరిసు.

272. **ఓహటము :** వెనుదీయుట, జంకుట, భయపడుట, ఓహటించు : జంకు (నిర్వ. 9-69, కర్ణ. 1-133), వెనుదీయు (ఉద్యో. 4-249), ఓడు (నై. 7-168), ఓహటిలు : రూపఱు (నై. 8-179), భయపడు (చంద్రా. 3-135), ఓహటిల్లు : స్రుక్కు, అలయు (సారంగ. 3-184), < ప్రా. ఓహట్ట - : నివారకము, నిషిద్ధము, వెనుదీయుట, తొలగిపోయినది, ఓహట్టో : పాఱదోలువాడు, ఓహట్టయ : పాఱదోలుట, ఓహట్టఇ : తగ్గు మొగమగు, అమాగ. ఓహట్టత : పక్కకు తొలగుట, దూరముగా నిల్చుండుట, సం. అపహట్ట - : చలించుట. అపహత - : చంపబడినది, పోగొట్టబడినది, అపహస్త - : గెంటుట, త్రోయుట, అవఘట్ట - : త్రోయుట.

273. **ఓహరిసాహరి :** అహమహమిక, సాహంకారము అని నిఘంటువులు (విరా. 3-164, భీష్మ. 2-173, ద్రో. 3-140. వరాహ. 6-114, ఆము. 4-93), < ప్రా. ఓహర సాహర, ఓహర - : అపహరించు, సాహర : సంహరించు, సం: 'అపహర సంహర'. యుద్ధ సమయమున ఉభయ బలములలోని సైనికులు 'అపహర సంహర' (= పట్టుదు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చంపుడు) అని చేయు నినాదములే 'ఓహర సాహర'గా పరిణతమయి, ఇట్టి నినాదములతో యుద్ధము సలుపుట 'ఓహరి సాహరిం బెనగుట' గా వర్ణితమయి యుండనోపు. ఆవేశపూరితములగు నినాదములతో యుద్ధము చేయుట యందు 'అహమహమిక' తప్పనిసరి. నిఘంటూక్త వివరణము సందర్భానుసారమే గాని, వ్యుత్పత్తి పరముగా వివేచితము కాలేదు. ఈ వివరణమునకు సహృదయులు ప్రమాణము.

ఔ

ఔఘళము : చూ. అవఘళము (పాండు. 1-117)

274. **ఔను** : నీటి కాలువ (మను. 3-28), < సం. ఔదక, ఔదికా : నీటిలో చరించునది, నీటికి చెందినది, ఔదకా : చుట్టును నీరుగల నగరము. లేక ఇది అన్యదేశ్యమా? అవుజు, ఔజు : కేశాకూళి < అరబ్బీ. హౌజ్ : జలాశయము, మడుగు, చెఱువు, ఔతుఖానా : స్నానద్రోణిక (సత్య. 2-57), < అరబ్బీ. హౌజ్ఖానా : నీటి తొట్టెలుగల భవనము.

క

కకపాల : చూ. కక్కుపాల. బైరాగులు చంకను ధరించెడు సంచి (హర 5-10, రుక్మా. 4-68), మంగలి పొది (ఆం. భా. 2-177).

275. **కక్కుపాల** : రూ. కకపాల. యోగులు మున్నగువారు చంకను దాల్చెడు సంచి (విక్ర. 2-96), < ప్రా. కక్ఖపాల-, సం. కక్షపాల-. (సూ.ని.) ఇది సంస్కృతనిఘంటువుల మృగ్యము.

276. **కక్కురము** : కఠినము, మోటైనది (ద్వి. భాగ. 4. శ. ర.), < ప్రా. కక్కుర, పా. కక్కురతా, కక్కురియ, సం. కర్కరః.
తు. కొక్కుర, కొక్కురె, కొక్కులె : కఠినము.

277. **కక్కసము** : రూ. క్రక్కస. క్రూరము, ఘోరము (వేం. పంచ. 3-11), కాఠిన్యము, తైక్ష్ణ్యము(ఆము. 4-35), దుష్కరత్వము (ఆము. 4-214), వాడియైనది (పాండు. 4-239), ఇఱుకైనది (ద్వి. పరమ. 1- పు. 44), కక్కసపెట్టు : బాధపెట్టు (రామా. 8-192), కక్కసించు : బాధించు (రామా: 6-172), కక్కసిల్లు : క్రిక్కిఱిసియుండు (ద్వి. సారంగ. 1, పు. 15), < ప్రా. కక్కస- : కాఠిన్యము, భయంకరమయినది,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమాగ. కక్కస- : ప్రఖరము, అనిష్టము, నిష్ఠురము, పా. కక్కస, సం. కర్కశ-.

క. కక్కస, కక్కసె, త. కక్కచం.

278. **కగ్గము :** ఖడ్గము (ఘటికా. 1-83), < ప్రా. ఖగ్గ- : ఖడ్గము, అప. అమాగ. పా. ఖగ్గ-, సం. ఖడ్గః.
క. కడుగ, కల్గ, మ. ఖఌగం. తు. కద్గ. దేశ్యమని కిట్టెల్.

279. **కంకటి :** రూ. కంగటి. మంచము (క్రీడా. పు. 19), <? ప్రా. ఖట్టా, సం. ఖట్టికా, ఖట్వా.

280. **కంకర :** గృహాదులకుపయోగించు లేప ద్రవ్య విశేషము, శిలావిశేషము (ఆం. భా. 21-7), < ప్రా. కక్కర, సం. కర్కర- : గులకరాయి. క. కంకర, కంకరె, లేక అన్యదేశ్యమగునా? చూ. మరాఠీ. కంకర్, హిం. కంకర్, బెంగాలీ. కాంకర్, Turner's Nepali Dictionary, P. 66.

కంగటి : చూ. కంకటి, మంచము (జై. 5-85).

281. **కంగేళి :** అశోకవృక్షము (యయా. 4-20), < ప్రా. కంకిల్లి, కంకేలి, కంకేల్లి : అశోకవృక్షము, సం. కంకేలి, కంకేల్ల, కంకేల్లి.
క. కెంకలి, కెంకేల్లి.
కంగేలి-యని శ.ర.

282. **కచోరము :** కచ్చూరము, ఒకానొకచెట్టు (వై. దీ. పు. 25), < ప్రా. కచ్చూర-, సం. కర్చూర, కర్చూరక.
క. కచూర, కచోర, త. మ. కచ్చోరం, కచ్చోలం, తు. కచూర, కచ్చూర.

283. **కచ్చ :** రూ. కచ్చె[1]. దట్టి, కాసె (విరా. 2-17), గోచి, గుహ్యాంబరము (హరి. పూ. 7-13), వెనుకదోపుకొనెడు దోవతి కొంగు (ద్వి. హరిశ్చ. ఉ. 1107), ఉపస్థేంద్రియము (ఆం. భా. 2-136) కచ్చించు: కచ్చ బిగించుకొను (హరి. పూ. 9-85), < ప్రా. కచ్చా : మొలగుడ్డ, అప. అమాగ. పా. కచ్ఛ, కచ్ఛా : మొలగుడ్డ, సం. కక్షా : దోవతికొంగు, మొలగుడ్డ, కక్షా, కక్ష్యః : ఒడ్డాణము, కాంచి, కచ్ఛా : దోవతికొంగు, మొలగుడ్డ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. కచ్చ, కచ్చె : కౌపీనము, దోవతికొంగు, కాంచి, త. కచ్చు, కచ్చై: మొలత్రాడు, కాంచి, మ. కచ్చ, తు. కచ్చె.

284. **కచ్చడము** : రూ. కచ్చరము. గోచి, కౌపీనము (పండితా. పర్వత.పు. 315, విక్ర. 2-92), వేశ్యలుధరించుచీర (బసవ. 3, పు. 60), < ప్రా. ఖచ్చుట్టి, ఖచ్చోటి : కౌపీనము, సంస్కృత 'కచ్ఛటికా' మూలమని సూ. ని., 'కషాపట' మూలమని కిట్టెల్, పు. 333, సం. కక్షపట్ట, కచ్ఛాటికా, కఛ్ఛాటి.

క. కచ్చట, కచ్చుట, మ. కచ్చవటం : గుడ్డల వ్యాపారము.

కచ్చరము : చూ. కచ్చడము (పార్వ. 6-97)

285. **కచ్చు**[1] : అంచు, దళము, తీగ (వసు. 4-133), < ప్రా. కచ్ఛా : శ్రేణి, పంక్తి, వరుస, సం. కక్షా : చుట్టుగోడ, ప్రహరి, కైవారము, చుట్టుకొలత, కక్ష్య.

286. **కచ్చు**[2] : రూ. కచ్చె[2]. గర్వము, బింకము (కాశీ. 1-122), కచ్చుం దనము : ఔద్ధత్యము (సమీర. 6-141), కచ్చించు : ప్రతిఘటించు, గవ్వలాట మున్నగు ఆటలలో కాయలను నడుపు. కచ్చుకొను : పంతము పట్టు (చంద్రా. 3-27), < ప్రా. కచ్ఛా : స్పర్థాస్థానము, సం. కక్షా : ప్రతిఘటత్వము, స్పర్థ, ప్రతివాదము.

కచ్చె[1] : చూ. కచ్చ. కచ్చభేదము, ఒకవిధమయినబట్టమడత (ఆం. భా. 2-153).

కచ్చె[2] : చూ. కచ్చు[2]. కలహము (పార్వ. 2-128), విరోధోక్తి (ఆం. భా. 1-116), కచ్చెపోతు : కలహశీలుడు.

కజాయము : చూ. కజ్జము[1] (పాండు. 4-276).

కజ్జ : చూ. కజ్జము[1] (కకు: 3-104).

297. **కజ్జము**[1] : రూ. కజాయము, కజ్జ, కజ్జాయము, కజ్జెము, కరిజ, కర్జము[1], ఖాద్యము, భక్ష్యము, భక్ష్యవిశేషము (ఉద్యో. 3-173, పండితా. పర్వత. 428, హర. 2-105), < ప్రా. ఖజ్జ-, ఖజ్జగ, ఖజ్జయ, పా. ఖజ్జ, ఖజ్జక, మా. ఖయ్య-, సం. ఖాద్యం.

క. కజ్జాయ, తు. కజ్జాయ, కువి. గజం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

288. **కజ్జము²** : రూ. కర్జము?, కాఱియము. కార్యము, పని (బసవ. పు. 250 పు. 338), < ప్రా. కజ్జ- : కర్తవ్యము, క్రియ, కజ్జియ : ప్రయోజనార్థి, కచ్చం : కర్తవ్యము, కార్యము, అప. అమాగ. శౌ. కజ్జం, పైశాచీ. కచ్చం, వ్యాపారము, వ్యవహారము, మా. కయ్య : కార్యము, సం. కార్యం. క. కజ్జ.

కజ్జాయము : చూ. కజ్జము¹ (రా. వి. 2-105, ఆం. భా. 2-254).

కజ్జురము : చూ. కజ్జూరము (ఆం. భా. 2-79).

289. **కజ్జూరము** : రూ. కజ్జురము, కర్జూరము, గజ్జురము. ఒకానొక ఫల వృక్షము. పేరీదు (యయా. 5-48), < ప్రా. ఖజ్జూర-, ఖజ్జూరీ, అమాగ. ఖజ్జూర, ఖజ్జూరీ, సం. ఖర్జూర-.

క. కజ్జూర, కర్జూర, తు. కజ్జూర, కర్జూర, గజిర్, కుఇ. కజూరి, కువి. కజురి.

కజ్జెము : చూ. కజ్జము¹ (పండితా. పర్వత. పు. 353).

290. **కంచము** : కంచుతో చేసిన పాత్రము, భోజన పాత్రము, పళ్ళెము (హర. 6-127, పి. శకుం. 2-165), < ప్రా. కంసం : కాంస్యము, ధాతు విశేషము, పళ్ళెము, పా. కంసం, సం. కాంస్య, కాస్యక, కాంసియ : కంచుతో జేసినది.

క. కంచ, త. కంచం.

291. **కంచర** : కంచులోనగు వాని పని (వై. దీ. 25), కంచరి: కంచరవాడు (ఆం. భా. 2-284), < ప్రా. కంసఆర- : కంచుపని చేసెడువాడు, పా. కంసకార, సం. కంసకార, కాంస్యకర, కాంస్యకార : కంచు, ఇత్తడి మొ. వాని పనిచేసెడువాడు.

క. కంచగార, తు. కంచిగార.

292. **కంచరము** : రథవిశేషము, గాడి, కొల్లాబండి (వై. దీ. 24), కంచర గాడిద : అశ్వతరము. సం. కచ్చర, ఖచ్చర : కంచరగాడిద, చూ. R. L. Turner, A Comparative Dictionary of the Indo-Aryan Languages, p. 130, < సం. చంకురః : బండి, అని వై. దీ., సూ. ని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రాహూఈ. ఖచర్, ఖచల్ : కంచర గాడిద.

కంచల : చూ. కంచెల (భాగ. 10, ఉ. 803).

293. **కంచి** : కాంచీపురము (ఆం.భా.భూ. 13, హర. 2-23, ద్వా. 3-72), కంచిపురము (నిర్వ. 1-33), < ప్రా. కంచి, కంచీ : ఒకానొక పట్టణము, సం. కాంచీ.

క. కంచి, త. కచ్చి, కంచి, తు. కంచి.

294. **కంచు** : లోహభేదము (పండితా. పర్వత. 309, శాంతి. 1-314), కంచుఘంట (సకలనీతి. 4-197),< ప్రా. కంస-, అమాగ. పా. శౌ. కంస-, సం. కంసం, కాంస్య-: ధాతువిశేషము.

క. కంచు, త. కంచం, తు. కంచి, కంచు, కువి. కంజు, ఒరయాన్. కాఁస, కస.

295. **కంచె** : వెలుగు, బీడు (ఆం. భా. 2-6), < ప్రా. కచ్ఛా : పంక్తి, పరుస, ఆవరణ, పా. కచ్ఛా: ఆవరణ, గవి, గోడ, సం. కక్షా.

296. **కంచెల** : రూ. కంచల. అవిక (కు. సం. 11-200, నై. 6-22), < ప్రా. కంచులిఆ, అమాగ. కంచుల, కంచుగ, కంచుయ, అప. కంచులియ, పా. కంచుక, సం. కంచులికా, కంచులీ, కంచూల.

కంజు : చూ. కముఁజు (వై. దీ. 24).

కటు : చూ. కట్ట. సంతాపార్థకము (దశకు. 6-99, విక్ర. 3-46).

కటకట : కటకు ఆమ్రేడితరూపము. సంతాపార్థకము (పండితా. పర్వత. 511, భాగ. 1-378), బాధ, కష్టము (ధర్మ. 2-120), కటకటపడు: కోపపడు (విరా. 4-97), సంతాపపడు (ద్రో. 2-335).

కటకటా : సంతాపార్థకము (పండితా. మహి. 51, మను. 3-91), చూ. కటకట.

కటా : చూ. కట్ట (నిర్వ. 5-113).

కటారము : చూ. కటారి (భాగ. 10. ఉ. 418).

297. **కటారి** : రూ. కటారము, కటారీ, కటారు. కత్తి, బాకు (కళా. 8-101), కటారికత్తియ : కటారికలది, ఆడువి (పైడి, 1-31), కట్టారికాఁడు : కత్తి కలవాడు (పైడి. 8-101), < ప్రా. కటార, కట్టారయ, కట్టారీ :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిన్నకత్తి, బాకు, ఆయుధము, దే. ప్రా. కట్టారీ : చురియ. సం. కట్టార, కట్టారక, కర్తారికా.

క. కటారి, కఠారి, త. కట్టారి, మ. కటార్, కట్టార, కట్టారి, తు. కటారి, కొలామీ. కటార్.

కటారీ : చూ. కటారి (రసిక. 3-81).

కటారు : చూ. కటారి (ఉ. రా. 7-416), కటారుకాడు : కత్తికలవాడు (కాళ. 2-140).

కటిక[1] : చూ. కట్టిక. మల్లసాధనవిశేషము (ఆం. భా. 2-207), కటికది: వేత్ర హస్త (ఉ. రా. 4-223), కటికవాఁడు[1] : వేత్రహస్తుడు (కళా. 7-69).

298. **కటిక**[2] : మాంసవిక్రేత, కసాయివాడు, కటికతనము : క్రూరత్వము (నై. 3-54), కటికవాఁడు[2] : మాంసవిక్రేత (ఆం. భా. 2-286), < ప్రా. ఖట్టిఅ, ఖట్టిక్క : కసాయివాడు, దేప్రా. ఖట్టిక : శౌనికుడు, సం. ఖట్టికః : కసాయివాడు, వేటకాడు, మాంసికుడు, ఖట్టికే : కట్టికది.

క. కటిక : కసాయివాడు, కటిగ : హంతకుడు.

297. **కట్ట** : రూ. కట, కటా, కట్టా. సంతాపార్థకము < ప్రా. కట్ఠం : దుఃఖము, పీడ, వ్యథ, కష్టదాయకము, పీడాకారకము, కట్ట : దుఃఖము, అప. కట్ఠ : కష్టము, అమాగ. పా. కట్ఠ- : చెడు, వ్యర్థము, పీడ, చిక్కు, సం. కష్ట- : కీడు, పీడ, శ్రమ.

క. కటకటి, కటకటె, కటకటా, అకట, తు. కట్ట : శ్రమ, చిక్కు, తొందఱ.

కట్టా : చూ. కట్ట (భీమ. 6-62, భాగ. 1-311).

300. **కట్టిక** : రూ. కటిక. వేత్రహస్త, వేత్రహస్తుడు (రం. రా. కిష్కిం.), < ప్రా. కట్ఠి అ : ప్రతీహారి, సం. కాష్ఠ (ష్ఠి) కః : కట్టెలమోపరి.

క. కట్టిగెకార, కట్టిగెయవ : వేత్రహస్తుడు, ద్వారపాలకుడు.

301. **కట్టియ** : రూ. కట్టె. పుడుక, చిదుగు (విరా. 1-78, శాంతి. 3-3), బాణము (శల్య. 1-377), కఱ్ఱ (మను. 4-24), < ప్రా. కట్ఠియా, కట్ఠ-: కొయ్య, కఱ్ఱ, అమాగ. పా. కట్ఠ-, సం. కాష్ఠం, కాష్ఠికా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. కట్టిగె, త. కట్టై, తు. కట్టగె, గోండీ. కాటియ, బ్రాహూఈ. కాట్.

కట్టె : చూ. కట్టియ (భీమ. 2-10, ద్వి. హరిశ్చ. ఉ. 1734).

కడప : చూ. కడిమి (హరి. పూ. 9-28, నై. 8-122).

కడమ : చూ. కడిమి (కు. సం. 6-104).

302. **కడవ** : కుంభము, కలశము (ద్రో. 4-239, శాంతి. 3-271), < ప్రా. ఘడో : కలశము, కుండ, పా. ఘట-, సం. ఘటః, మరాఠీ. గడవా.

క. గడపె : లోహమయమగు ఒక కుండ, త. కటువై.

కలశ శబ్ద భవమని కవిసంశయ విచ్ఛేదము.

కటాహ శబ్ద భవమని వైకృత దీపిక.

303. **కడవసము** : రూ. కడాసము, కళవసము, కళాసము. ధరించుటకుపయోగించు తోలు, మొ. వి. (ఆది. 7-227, పండితా. పర్వత. 350), < ప్రా. కడవాస-, సం. కటవాస- : గడ్డితో నేసిన వస్త్రము.

క. కడవస, కడాసు : కూర్చుండుటకుగాని, పరుండుటకుగాని వాడు తోలు.

కడాసము : చూ. కడవసము. ధార్య చర్మము (ఆం. భా. 2-177).

304. **కడితము** : గుడ్డమీద జిగురుతో గలిపిన మసిపూసి నల్ల పఱిచి అట్టలుగా జేసి వానితో నేర్పఱిచిన లెక్కల పుస్తకము (పాండు. 5-80), < సం. ఘట్టిత-: గట్టింపబడినది, చిత్రపటాదులకు రంగువేయుటకై అన్నపు గంజి మొదలగు వానిని రాచి గట్టింపబడినది, ప్రా. ఘట్టిఅ : గట్టింపబడినది.

క. కడత, కడిత : కడితము, త. కటితం, తు. కడత.

305. **కడిమి** : రూ. కడప, కడమ. నీపము, కదంబవృక్షము (అను. 2-9, పాండు. 4-21), < సం. కడంబ -, కడంబీ, కదంబ -, కలంబికా, కలంబీ, కలంబుకా, ప్రా. కయంబ, కలంబ, కలంబు, కలంబుఆ, పా. కలంబ, కలంబుకా.

క. కదంబ, కడవ, కడవల్, కడవల, కడవాల, కడవు, కడవాడ, కడహ, కరంబ, కళింబ, కలంబు, త. కటంబ, కదంబు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

306. **కడియము** : రూ. కడెము. వలయాకారముగానుండు హస్తభూషా విశేషము. పాదభూషా విశేషము (పండితా. పర్వత. 343, హర 5-16), < ప్రా. కడగ, కడియ : హస్తభూషా విశేషము, అమాగ. కడగ, పా. కటక, సం. కటక : గడ్డి కడియము, కల్లెపుటుంగరము, కంకణము.

క. కడగ, కడగు, కడె, కడెయ : ఉంగరము, కంకణము, త. కటకం, మ. కటకం, తు. కడగ, కొడగు. కడగ, కొలామీ. కడెయ.

కడెము : చూ. కడియము (ఉ. హరి. 4-157, దశా. 2-187).

307. **కడ్డి** : రూ. కడ్డీ. బంగారము మున్నగువాని కడ్డీ (ఆం. భా. 2-275), పలకపుల్ల, కడ్డివత్తి : అగరువత్తి (శుక. 2-39), < ప్రా. ఖడిఆ, ఖడీ : పలకపుల్ల, సం. ఖటికా : సుద్దముక్క.

క. కడ్డి : కట్టెముక్క, ఈనె, త. కట్టి, తు. కద్దీ : చిన్నకట్టె.

కణ్ఠి : చూ. కంఠి (ఆం. భా. 2-74).

308. **కంటలము** : రూ. కంట్లము. చిల్లర సరుకులుంచి యెద్దు మొదలగువాని మీద వేసెడు బుట్టలు మున్నగువాని జత (హరి. పూ. 6-21), < సం. కందాలా : పేము బుట్ట, కంఠాలః : యానపాత్ర, ఎద్దు మున్నగువాని మీద వేసెడు సరకుల మూట, చూ. ప్రా. కంఠమల్ల : వాహనము, యానపాత్ర, మరాఠీ. కంఠాళీ : నడుమ మూతిగల సంచి.

క. కంటలె, కంటాళ, కంటాళె, కంట్లె, త. కంటాళం.

309. **కంటసరము** : రూ. కంటసరి. మెడను ధరించెడి ఒకానొకనగ (చం. రా. 3-23), < ప్రా. కంఠసర-, సం. కంఠసరః.

కంటసరి : చూ. కంటసరము (విజయ. 1-76, యయా. 4-94).

310. **కంటియ** : రూ. కంటె. చక్రాకారమయిన కంఠాభరణము, < ప్రా. కంఠిఆ: ఒక కంఠభూషణము, అమాగ. కంఠియా, కంఠక, కంఠికా : కంఠాలంకారవిశేషము.

క. కంటి, కంటికె, కంటిగె, కంటె, తు. కంటి, బ్రాహూఈ. కండీ.

కంటె : చూ. కంటియ. కంఠాభరణము (పండితా. పర్వత. 312, ఆము. 6-6), మంగళసూత్రము (కువల. 4-49).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

311. **కండ** : ఖండము, తునియ (ద్రో. 3-158), పటికబెల్లము (జై. 8-204), కండచక్కెర : పటికబెల్లము (కృ. శకుం. 3-45), కండతుండములు : ముక్కముక్కలు (జై. 8-94), < ప్రా. ఖండ- : ముక్క, భాగము, చీనీపంచదార, అమాగ. ఖండ- : భాగము, అంశము, పంచదార, సం. ఖండః : ముక్క, భాగము, పులకండము.
క. కండ, కండా, మ. కండం, ఒల్లారి. కండెక్ : స్వల్పము, పర్జి. కండిక్, బ్రాహూఈ. కండ్ : పంచదార.

312. **కండవడము** : రూ. గండవడము. యవనిక, తెర (కు. సం. 4-59), < ప్రా. కండవడ, కండపండవా : యవనిక, సం. కాండపటః : తెర, పరదా.
క. కండపట, కండపడ (శబ్దమణిదర్పణ, 356, 380).

313. **కండ్రిక**: ముక్క, తునియ (అప్ప. 2-369), < ప్రా. ఖండ-: ముక్క, సం. ఖండః.

314. **కత** : వృత్తాంతము (ఆది. 7-262, ద్రో. 4-227, పండితా. మహి. 175), లోకోక్తి (ఉ. హరి. 4-102), చరిత్ర (మను. 3-128), కథ (నీలా. 1-23), < సం. కథా : భాషణము, భాష, చరిత్ర, చర్య, అప. ప్రా. కహా, అప. కెత్థు. పా. కథా.
క. కతె, త. కతై, మ. కత, తు. కతె, కుఇ. కత్తె, కువి. కత.

315. **కతము** : కారణము, హేతువు (ఆది. 6-140, పండితా. మహి. 15), < ప్రా. కత-, అప. కఅ, అమాగ. కయ, జైశౌ. శౌ. కద, పై. కత, మా. కిద? సం. కృత-: ఫలితము, లక్ష్యము, కృత్యము, పని.

316. **కత్తరి** : వర్ణసాంకర్యముగలది (ఏక్షా. ఆచా. 112), < సం. కర్తృ-: నేయువాడు, కర్తనః: నేత.

317. **కత్తి** : ఆయుధవిశేషము, ఖడ్గము, క్షురిక మొ. వి. (కు. సం. 11-170, నిర్వ. 5-17, శాంతి. 1-58), ముప్పదిరెండు విన్నాణములలో నొకటి (ఆం.భా. 2-209), కత్తిగొంటు: కత్తివలె తీక్ష్ణమైనది, క్రూరస్వభావము గలది (కు. సం. 8-135), < ప్రా. కత్తియా, సం. కర్త్రీ, కర్తృకా, కర్త్రికా: వేటకత్తి, ఛురియా, బాకు, కర్త : నఱకుట, కోయుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. కత్తి : చాకు, బాకు, ఖడ్గము, త. కత్తి, మ. కత్తి, తు. కత్తి, పర్జియాగోండి. కాతి : కోడికాలికి కట్టెడు చురియ, బ్రాహూఈ. కత్తర్: కత్తి.

కత్తిరించు : ఛేదించు, ఖండించు (నై. 7-93) చూ. కత్తెర.[1]

కత్తిరిలు : ఛిన్నమగు (శుక. 1-171) చూ. కత్తెర.[1]

318. **కత్తెర** : కత్తిరించుటకుపయోగించు సాధనము (శాంతి. 3-268), < ప్రా. కత్తరీ, అప. కత్తరియ, పా. కత్తరి, కత్తరీ, సం. కర్తరి, కర్తరికా, కర్తరీ.

క. కత్తరి, కత్రి :కత్తెర, కత్తరిసు: కత్తిరించు, త. కత్తరి, కత్తరికై, మ. కత్తిరి, తు. కత్తరి, కత్తెరి, పర్జి. కెతర్ని, కువి. కధెరి, ఒల్లారి. కత్ :నఱకు, బ్రాహూఈ. కత్తార్: కత్తి, కైఛి : కత్తెర.

319. **కత్తెర**[2] : కృత్తికానక్షత్రము (కాశీ. 1-138), కత్తెరవంగ : కత్తెరలో కాపుసకువచ్చు వంగ (ఆం. భా. 2-59), < ప్రా. కత్తియా : నక్షత్ర విశేషము, పా. కత్తికా, సం. కృత్తికా.

320. **కద** : వృత్తాంతము (భా. రా. యు. 172), < శౌ. కధా, కధేసు, అమాగ. జైమహా. ప్రా. కహా, పా. కథా. సం. కథా. చూ. కత.

కనుమరి : చూ. కమ్మరి (బసవ. 4-, పం. 66).

321. **కంతి** : రూ. కణితి. చొప్పి, బుడిపి, (ద్వి. హరిశ్చ. ఉ. 1503), గడ్డవలె బుట్టెడు రోగవిశేషము (చెన్నబ. 2-29, ఆం. భా. 2-74), < ప్రా. గంధి, గంఠి : ముడి, కసుపు, రోగవిశేషము, అమాగ. గంఠి, గంఠిఅ, గంఠిగ, సం. గ్రంథిః : కంతి.

క. గంతి, గంటి, గండె, మ. కెంటి, బ్రాహూఈ. గండ్.

322. **కందనము** : మల్లబంధ విశేషము, ముప్పదిరెండు విన్నాణములలోనొకటి (ప్రబంధ. 78), < ప్రా. ఖందణం : దూకుట, సం. స్కందనం.

323. **కందము**[1] : పద్యభేదము (కవిజనా. జాత్యధి. 61, ఛందో 3-3), < ప్రా. ఖంధ- : ఛందోవిశేషము, కంద-, సం. స్కందక- : ఛందో విశేషము.

క. కంద. సంస్కృతమని శ. ర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

324. **కందము**[2] : పశుపులమూపు, మూపురము (విరా. 5-69, కర్ణ. 1-140, హరి. పూ. 6-165), < ప్రా. ఖంద-, అమాగ. జైమహా. పా. ఖంధ-, సం. స్కంధః : మూపు.
క. కంద.

325. **కందరము** : మేఘము (పురుషోత్తమకవీయము, 19), < సం. కంధరః : మేఘము.

326. **కందిరికము** : వర్తకులు కూర్చుండుటకు వేసికొనుబొంత, కంథాస్తరణము (ఆం. భా. 2-267), < ఖంధార-, ఖంధావార- : విడిది, మజిలీ, సైనికులు విడియు చోటు, సం. స్కంధావారః : రాజధాని, రాచనగరు, రాచవిడిది.

327. **కందుఁడు** : కుమారస్వామి (సాం. ని. దేవ. 7.), కందన : ఒకానొక వ్యక్తి నామము (పద్మ. ఉ. 1-47), < ప్రా. కంద, ఖంద- : కార్తికేయుడు, అప. జైమహా. ఖంద, సం. స్కందః : దేవసేనాని.
త. కంటన్.

328. **కన్నడము** : కర్ణాటదేశము (ఆము. 1-14), కర్ణాటభాష (ఆం. భా. 1-110), కన్నడీఁడు : కర్ణాటకుడు (ఆం.భా.భూ. 63, ద్వా. 1-42), < ప్రా. కణ్ణాడ : ఒకానొకదేశనామము, అప. కణ్ణాల-: కర్ణాటదేశము, సం. కర్ణాట-, కర్ణాటక : ఒకజాతిజనులు.
క. కన్నడ, కన్నడవు, త.మ. కన్నటం, తు. కన్నడ.
ఇది దేశ్యమనియు, కర్ (= నలుపు, నల్లరేగడిగల) + నాడు > కర్ణాట గా మాఱినదనియు కిట్టెల్ మొదలగు వారి వాదము.

329. **కన్నము** : దొంగలు త్రవ్వెడు సొరంగము (బసవ. 5.340), కన్నపెట్టు : కన్నమువేయు (దశకు. 4-24), కన్నపోవు : కన్నము పెట్టఁబడినది యగు (పరమ. 5-15), కన్నమిడు : కన్నము వేసి దోచుకొను (ద్వా. 10-115), < ప్రా. కాణ- : పెక్కురంధ్రములు కలది, కణ్ణా: బిలము, కోణము, పా. కణ్ణ : కోణము, కొస, సం. కర్ణః : కొస, కర్ణ్-: కన్నము పొడుచు, తొలుచు, కర్ణిః : బ్రద్దలుచేయుట.
క. కన్న, త. మ. కన్నం, తు. కన్న, కువి. కన్నామి : రంధ్రము. దేశ్యమని **DED.** 1188.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

330. **కన్నయ్య** : కృష్ణుడు , < ప్రా. కణ్హ-, అప. కసణ, కాణ్హ-, అమాగ. జైమహా. పా. మా. కణ్హ, కసణ, జైమహా. కసిణ, సం. కృష్ణః. త. కిరుట్టినన్, మ. కణ్ణన్.

331. **కన్నాకు** : ముఖ్యుడు, నాయకుడు (నిర్వ. 5-128, భీష్మ. 1-76), < సం. కర్ణిక ః : కర్ణధారుడు, ప్రధానుడు.

332. **కన్నియ** : రూ. కన్నె, కన్య, కన్యక, వివాహముకాని బాలిక (ఆది 1-146), కూతురు (విరా. 2-139), కొత్తది (పాండు. 4-21), కన్నియతఱి : కన్యగానున్నపుడు (ఉద్యో. 4-29), కన్నియనాఁడు (శాంతి. 1-16), < ప్రా. కణ్ణా, కన్నా, కన్నగా : కన్య, అప. కణ్ణయ, అమాగ. కణ్ణా, పా. కఞ్ఞకా, ప్రా. కణ్ణఆ, కఞ్ఞకా, శౌ. కజ్జఆ, కంచా, కణ్ణఆ, సం. కన్య, కన్యక, కన్యకా, కన్యికా : బాలిక, కుమారి.

క. కన్నికె, కన్నె, త. కన్ని : కుమారి, కన్నిమై : కన్యాత్వము, మ. కన్ని, ఒరయాన్. కన్యాఁ : నూతన వధువు.

కన్నె : చూ. కన్నియ, కన్యక, వివాహముకాని బాలిక (కు. సం. 6-48, పండితా పర్వత. 346, ఉద్యో. 4-277), కూఁతురు (రం. రా. బా. పు. 33), క్రొత్తది (హ. న. 2-36), లేఁతది (ఘటికా. 2-146) కన్నె కూర్మి : ప్రథమానురాగము (నై. 1-84), కన్నెకయ్యము : ప్రథమ యుద్ధము (భీష్మ. 1-111), కన్నెఱికము : కన్యాత్వము (హరి. 7-91).

కన్య : చూ. కన్నియ. వివాహము కాని బాలిక (ఆం. భా. 2-106), మొదటిది (రాఘవ. 1-7).

కపురము : చూ. కప్పురము (పారి. 2-12, నీలా. 2-27).

333. **కప్పడము** : చినిగినబట్ట (ఆది. 7-227), వస్త్రము (పండితా. పర్వత. 350, పారి. 2-35), < ప్రా. కప్పడ- : వస్త్రము, జీర్ణవస్త్రము, అమాగ. కప్పడ- జైమహా. కప్పడిఁట : చినిగిన బట్టలు కట్టినవాడు, బైరాగి, పా. కప్పట : ముతికిగుడ్డ, చినిగినగుడ్డ, సం. కర్పట- : అతుకులువేసిన వస్త్రము, పేలికలైనది.

క. కపడ, కప్పడ, త. కప్పటం, తు. కప్పద, కప్పడి, కప్పడె : వస్త్రము, పేలికలయిన ముతికి గుడ్డ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

334. **కప్పడి :** బైరాగి (బసవ.పు. 37), < ప్రా. కప్పడిఅ: భిక్షకుడు, బికారి, జైమహా. కప్పడిఓ: బైరాగి, మరాఠీ, కాపడీ: భిక్షకుడు, సం. కార్పటికః : యాత్రికుడు. చూ. కప్పడము.

క. కప్పడిగ.

335. **కప్పము :** పన్ను (ఆది. 1-7, హరి.పూ. 1-16), కానుక (అను. 3-24), < ప్రా. కప్ప: గ్రహణయోగ్యము, ఉచితము, అర్హము, సంప్రదాయము, అమాగ. కప్పాయ : పన్ను, సుంకము, పా. కప్ప-, సం. కల్ప-: విధి, ధర్మము, అధికారము, సంప్రదాయము.

క. కప్ప: పన్ను, త.మ. కప్పం, తు. కప్ప: పన్ను, నివేదనము.

336. **కప్పురము :** రూ. కపురము, కప్రము. కర్పూరము (ఉద్యో. 3-152, కు.సం. 5-139, నై. 7-11, భీమ. 2-130 '....కప్పురము....' ద.హిం.శా. 10, పు. 271, క్రీ.శ.1312), < ప్రా. కపూర-, కప్పూర-: సుగంధద్రవ్యవిశేషము, పా. కప్పూర-, శౌ. కప్పూర, సం. కర్పూర-

క. కప్పుర, కప్పూర, కప్ర, తు. కపుర.

337. **కప్పెర :** కపాలము, పుఱ్ఱె (ఉ.హరి. 2-126), భిక్షాపాత్రము (హర. 5-55), కుంపటి (శుక. 2-178), < ప్రా. కప్పరు, ఖప్పర: కపాలము తల పుఱ్ఱె, పా. కప్పర-, సం. కర్పరః: పాత్ర, పుఱ్ఱె, ఖర్పర: భిక్షా పాత్ర, పుఱ్ఱె.

క. కప్పర, కప్పరె: గిన్నె, పాత్ర, బాణలి, త. కప్పరై, మ. కప్పర, కప్ర: భిక్షాపాత్ర, గోండి. కప్పార్: నుదురు.

కపరిము : చూ. కప్పురము (తాళ్ల. 4. 147, ఆము. 1-71).

338. **కబ్బము :** కావ్యము (పండితా. మహి. 111, కావ్యాచూ. 9-15, భీమ. 1-12), < పా. కబ్బం, కబ్యం, కవ్వల: కావ్యము, అప. అమాగ. జైమహా. ప్రా.మా.శౌ. కవ్వం, సం. కావ్య.

క. కబ్బ : కావ్యము, కబ్బిగ : కవి, త. కాప్పియం, మ. కావియం.

కమటము : చూ. కమ్మటము. అగసాలెవాని కుంపటి (వరాహ. 3-91, రా. వి. 4-42).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

339. **కమ్మసాలి** : రూ. కంసాలి, కంసాల. లోహకారుడు (సూరకవిచాటువు), < ప్రా. కమ్మసాలా : కర్మశాల, కర్మాగారము, కుంభకారుని కార్యస్థానము, కమ్మసాలిఅ : కర్మశాలలో పనిచేయువాడు, సం. కర్మశాలా: కర్మాగారము, కార్ ఖానా.

340. **కముఁజు** : రూ. కంజు, కయిదు, కైజు, కైదు, కౌఁజు. కపింజలపక్షి : (ద్వి. సం. 3,333), < ప్రా. కవింజల, కామింజుల, పా. కపింజల, సం. కపింజలః : కపింజలపక్షి.

క. కవిజు, కవింజు, కపుజు, కపుజుగ, గపుజల్. గపుజల్లకి, గపుజు, బ్రాహూఈ. కపింజర్.

341. **కంబము** : స్తంభము, రాడు (సభా. 1-11, 1-80, కు. సం. 9-3, శాంతి. 1-139), మల్లపరికర విశేషము (ఆం. భా. 2-207), < ప్రా. ఖంభ, అప. అమాగ. జై మహా. పా. శౌ. ఖంభ -, సం. స్కంభః.

క. కంబ, కంభ, త. కంపం, కంపు, మ. కంపం, తు. కంబ, కమ్మ, కొడగు. కంబు, ఒరయాన్. ఖంబా.

కంబడి : చూ. కంబళి (ఆము. 4-35, సారంగ. 1-116).

342. **కంబళి** : రూ. కంబడి. కంబళము, గొంగడి (కు.సం. 6-100), < ప్రా. కంబల - : ఉన్నిబట్ట, అమాగ. కంబల, కంబలగ, కంబలయ: ఉన్ని కంబళి, పా. కంబల, కంబలీయ, సం. కంబల - : ఉన్నిదుప్పటి, కంబలక, కంబలికా.

క. కంబల, కంబళి, త. కంపలి, కంపళం, మ. కంపళం, కంపిళి, తు. కంబాళి, కుఇ. కొంబొలా, ఒల్లారి : కంబల్, పర్జి. కంబ్రు, ఒరయాన్. కమ్డా, బ్రాహూఈ. కంబల్.

ఆష్ట్రోఏషియాటిక్ పద సంబంధి యని ప్రియదర్శి పండితుడు (J. Pryzuluski, MSL, xxii, p. 227: Turner, 88).
దేశ్యమని గుండర్టు, కిట్టెల్.

343. **కమ్మ** : కృషి జీవనముగల ఒక కులము (భీమ. 1-32, పల్నా. పు. 116, '.... కమ్మకులోద్భవుల్ ....' ద. హిం. శా. 6, నెం. 233, 234, 235, క్రీ.శ. 1158), < ప్రా. కమ్మ- : కృషి, వ్యాపారము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృషికి సంబంధించిన, అప. పా. కమ్మ-, సం. కర్మన్ : క్రియ, పరిశ్రమ, పనిచేయుట, కార్మ- : విశేష కృషిసల్పెడి-

344. **కమ్మటము** : రూ. కమటము. అగసాలెవాని కుంపటి (చంద్రా. 4-17), < ప్రా. కమ్మట్ఠాణం : కార్ ఖానా, సం. కర్మస్థాన- : కార్యస్థానము, వ్యవహార స్థానము.

కమ్మర : ఇనుప పని చేసి బ్రదికెడు జాతి (పల్నా. పు. 117). చూ. కమ్మరి.

కమ్మరము : ఇనుప పని చేయువాని వృత్తి (ఆం. భా. 284). చూ. కమ్మరి.

345. **కమ్మరి** : రూ. కనుమరి, కరుమరి. లోహకారుడు, కమ్మరవాడు (యయా. 2-68), కమ్మరీడు : కమ్మరి (నీలా. 3-10), < ప్రా. కమ్మార, కమ్మారగ, కమ్మారయ : శిల్పి, లోహకారుడు, అమాగ. కమ్మార, పా. కమ్మార : లోహకారుడు, సం. కర్మారః : లోహకారుడు. 'కర్మ కార' శబ్దభవముగా కొందఱు నిరూపించుట చింత్యము (E. C. VI, E. C. VIII); సం. కర్మకారః : వెట్టిగా పనిచేయువాడు, కర్మకర- : కూలివాడు, పా. కమ్మకార- : వెట్టివాడు, ప్రా. కమ్మగార- : నౌకరు, సేవకుడు.

క. కంబార, కమ్మర, కమ్మార, త. కమ్మాళ-, మ. కమ్మారన్, తు. కమ్మరె, కమ్మారె, కువి. కమ్మగత్తసి : కమ్మరి.

346. **కమ్మి** : బంిడికంటి కడకమ్మి (హరి. పూ. 5-172), బట్టయొక్క అంచు (భీమ. 1-115), లోహశలాక (కువల. 3-29), నాసికాలంకారవిశేషము (నీలా. 3-49), < ప్రా. కంబా, కంబి, కంబీ : కట్టు, లీలాయష్టి, సం. కంబి, కంబీ : వెదురుకొమ్మ, రెమ్మ లేక చిగురు.

క. కంబి, కమ్మి : తీగ, ఇనుపఊచ, త. కంపి, మ. కంపి : వీణతీగ, ఇనుపఊచ, వస్త్రపు కమ్మి, తు. కంబి : గుడ్డఅంచు, తీగ.

దేశ్యము DED, 1038.

కంసాల : చూ. కమసాలి. స్వర్ణకారజాతి (భో. 5-322).

కంసాలి : చూ. కమసాలి. స్వర్ణకారజాతి (చాటుపద్యరత్నాకరము, పు. 11).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

347. **కయి :** కవి (సాం. ని. మాన. 6), < ప్రా. కఇ : కవి, కఇరాయ : కవిరాజ, కఇంద : కవీంద్రుడు, అప. కవి, సుకఇ : సుకవి, అమాగ. కఇ : కవి, సం. కవిః.

కయిదు : చూ. కముఁజు, కైజుపిట్ట (చంద్రా. 2-103).

348. **కయ్యము :** యుద్ధము (సభా. 1-266, కు. సం. 7-36, విరా. 4-184, '....నోరమడి కయ్యమ్బు....'- ద. హిం. శా. 10, 340, క్రీ.శ. 878) <మా. కయ్య- : కార్యము. వ్యవహారము, సం. కార్య- : వివాదము, లేక <మా. Φ ఖయ్య-, ప్రా. ఖజ్జ-, సం. క్షయ్య- : క్షయింపశక్యమైనది, నశింప జేయ శక్యమైనది.

దేశ్యమని శ.ర., కలహశబ్ద భవమని పురుషోత్తమకవీయము.

349. **కరగసము :** క్రకచము (రం. రా. ఉ. పు. 52), < ప్రా. కరగస (సూ. ని.), కరకయ, పా. కకచ, మరాఠీ. కరకచ-, కరకస-, సం. క్రకచః, క్రకచం.

క. కరగస, తు. కరగసు, గర్గాసు.

దేశ్యమని T. Burrow, TPS, 1945, 96; DED, 1061.

350. **కరడు :** పక్షివిశేషము (ప్రబంధ. 230, ఆం. భా. 2-98), < ప్రా. కరడ, కరడా : కాకి, సం. కరట, కరటక, కరటు : కాకి.

351. **కరణము :** కరణికుడు, గ్రామపు లెక్కలు వ్రాయువాడు (హంస. 3-78, '....వీరల శ్రీకరణంబు....' ద. హిం. శా. 10, పు. 333, రేనాటిచోడుల శాసనము, '....కరణము అన్ని పెద్ది....' పైది. పు. 213, క్రీ.శ. 1264), < ప్రా. కరణం : అధికారి, సం. కరణః : గ్రామపు లెక్కలు వ్రాయువాడు. ఇట లింగ విపర్యాసము ఐనా, ప్రకృతి పరమయిన పరిణామమేమియు లేనందున దీనిని తత్సమముగా పరిగణించుట యుక్తమని నాతలంపు.

352. **కరణి :** రీతి, విధము (ఆర. 2-116, శల్య. 1-232, కు. సం. 3-29), < దే. ప్రా. కరణి : సాదృశ్యము, సమానత, అనుకరణము, అనుకరించుట "శ.ర. లోనిది దేశ్యముగా పరిగణితమైనది కాని; యిది ప్రాకృతసమము" అని నిడుదవోలు వేంకటరావుగారు (శ. ర. అను. పు. 66).

కరణికము : కరణము యొక్కపని, గణకవృత్తి. (ఘటికా. 1-22) చూ. కరణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరణికుడు : కరణము (ద్వి. పరమ. పు. 458) చూ. కరణము.

353. **కరదివ్వె** : కరదీపిక, దివ్వటి (ద్వి. హరిశ్చ. పూ. పం. 1856), < ప్రా. కరదీవిఆ, సం. కరదీపికా.

354. **కరవటము** : రూ. కరాటము. బరణి, శీర్ణకరండము, ఒకవిధమైనబరణి (సూ. ని., నృ. 3-80, ఆము. 2-23), < సం. కరపుటః : మూతగలపెట్టె, కరోటం : వస్త్రకోశము, బట్టలపెట్టె, కరోటి : పుఱ్ఱె, కరోటికా : భిక్షాపాత్ర, అమాగ. కరోడియా : తాంబూలకరండము, భిక్షాపాత్రము. 'కరండ' శబ్ద సంబంధి కానోపునని సూ. ని. సూచన, 'కరండశబ్దమునకు కరాటము' అని అప్ప. 1-99, కరండశబ్దభవమనియే కిట్టెల్, 373.

355. **కరిసాన** : బాణములు, మణులు మున్నగునవి సానబట్టెడు చక్రాకారమైన సాన (నిర్వ. 6-43), గంధము తీసికొనెడు చిన్న సాన (క్రీడా 226), < సం. ఖరణశాణః (సూ.ని.)
క. కరసాణె.

కరాటము : చూ. కరవటము (చంద్రా. 1-45, ప్రబంధ. 78).

కరిజ : చూ. కజ్జము[1]. భక్ష్యవిశేషము (ప్రబంధ. 112) కరిజకాయ (హంస. 1-105.)

356. **కరిసనము**: రూ. కర్సనము. కృషి, సేద్యము (అర. 4-293, కేయూ. 3-310, హరి.పూ. 7-130), < ప్రా. కరిసణం : సేద్యము, కరిసగ, కరిసయ : కర్షకుడు, అమాగ. కరిసణం : వ్యవసాయము, పా. కసనం : దున్నుట,సం. కర్షణం : దున్నుట,దున్నిననేల,కర్ష-:కృష్,కర్షి-దున్నుట.

357. **కరిసించు** : ఎదిరించు, ఢీకొను (బస్వ. 1-102), < ప్రా. కరిసఇ : లాగు, ఈడ్చు, సం. కర్షతి : లాగు.
ఘర్ష్ - నుండి సూ. ని.
ప్రా. ఘరిస : ఘర్షణము, అమాగ. ఘరిస : రాపిడి.

358. **కరిసె** : పలములో నాల్గవవంతు (ఆం. భా. 2-269) < ప్రా. కరిసో: మాన విశేషము, పలములో నాల్గవవంతు, సం. కర్షః : వెండిబంగారుల తూనిక, కాలుపలము, ఎనుబది రతులు.
క. కరిజు, త. కరిచై.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

359. **కరుమము** : కర్మము, పని. కరుమపుసాకిరి : కర్మసాక్షి, సూర్యుడు (ప్రబంధ. 788) < సం. కర్మ-, పా. ప్రా. కమ్మ.-
క. కమ్మ, త. కరుమం, మ. కరుమం, తు. కర్మ, కుఇ. కామ, కువి. కమ్మ.

కరుమలి : చూ. కమ్మరి. కరుమలవాడు, కరుమంటి(ఆం.భా. 2-284).

360. **కరువ** : కొండ (ఆం.భా. 2-27), < సం. గ్రావన్ :పర్వతము, ప్రా. గావ: శిల, కొండ.

361. **కరుసు** : నిష్ఠురోక్తి, పరుషవచనము (ఆం. భా. 1-117), < ప్రా. ఘురిసో : ఘర్షించుట, విసవించుట, సం. ఘృష్-,ఘర్షతి : ఒత్తిపెట్టు, ఘర్ష: రాపిడి.

కర్జము1 : చూ. కజ్జము.1 భక్ష్యవిశేషము (దశా. 8-355).

కర్జము2 : చూ. కజ్జము2. కార్యము, పని (ఆది. 3-38, కు. సం. 5-75, ఉద్యో. 4-242), కర్తవ్యము, చేయదగినది (ఆది. 6-247, విక్ర. 5-133). 'కర్జంబుకార్యము' (ఆం. భా. భూ. ప. 22), 'కార్య శబ్దమునకుఁగర్జమయ్యె' (సర్వ. ల. సా. సం. 1-31).

కర్జూరము : చూ. కజ్జూరము. 'సురపొన్నల్ కలిగొట్లు చిందుగలు కర్జూరంబు లబ్బెందలున్' (యయా. 5-48). సంయుక్తరేఫ ఘటిత మగుట నిర్ధారకముగాదు. విశేషించి 'కజ్జూరము' నొద్దను, 'కర్జూరము' నొద్దను, ఇదే పద్యము సూ. ని. లో పాఠభేదములతో ప్రదర్శితమగుట చిత్రము. 'కర్జూరంబు' అని ముద్రితపాఠము, 'కజ్జూరంబు'లని శ. ర. పాఠము.

కర్నెనము : చూ. కరెనసము (శాంతి. 3-280, అను. 2-297).

కశవసము : చూ. కడవసము. తోలు, చర్మము (కువల. 2-35).

కశాసము : చూ. కడవసము (నై. 6-115, అచ్చ. రా. అర. 53).

కశ్యము : చూ. కళ్లియము (విరా. 1-95, కర్ణ. 1-140).

362. **కళ్లము** : ధాన్యము నూర్చెడి చోటు (వరాహ. 4-148, ఆము. 4-13), < ప్రా. ఖల- : కళ్లము , అమాగ. ఖల, పా. ఖల: నూర్పిడికి సిద్ధముగా

VN-24

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నున్న ధాన్యము, కళ్లము, సం. ఖల- : కళ్లము (ఋగ్వే.) దేశ్యమని
T. Burrow, TPS, 1946, p. 9., BSOAS, XI, 133.
క. కణ, కళ: కళ్లము, యుద్ధరంగము, త.మ. కళం, తు. కల: చదరము, కువి. కలొమి, కుఇ. కఇ.

363. **కళ్ళియము :** రూ. కళ్యము, కళ్ళెము. ఖలీనము (కవిక. 2-72), < ప్రా. ఖలిణ, ఖలీణ, అమాగ. ఖలిణం, సం. ఖలిన-, ఖలీన-.
క. కడియాణ, కడివాణ, తు. కడివాణ, కడ్డయన.
కళ్ళెము : చూ. కళ్ళియము (ఉ.రా. 2-331, దశా. 2-66).

364. **కవణ(కాఁడు) :** మల్లగమనవేది, మల్లయుద్ధపునడక తెలిసినవాడు(మల్లుపు. 1-13, ఆం.భా. 2-208), < ప్రా. గమణం: గతి, గమనము, సం. గమన-.

365. **కవణము :** గుఱ్ఱము మొదలగువానికి బెట్టు ఉలవలు లోనుగాగల భక్ష్యము, దాణ, ఆహారము (ఉద్యో. 1-93, నృ. 2-127, జై. 1-16), < ప్రా. కవల-, కబల-, అప. కవల-, అమాగ. కవల-, పా. కబల-, మా. కవం-, శౌ. కవల-, సం. కబళ-, కవల.
క. కవణ, కవల, కవళ, త. కవళం, మ. కవళం, కవిళె, తు. కబళె, కవలె, గవల.

366. **కవము :** క్రమము, వరుస, పద్ధతి (కావ్యచూ. 9 వ ఆశ్వాసము, తాళపత్రప్రతి) 'కవమునఁ దత్సమమున ద-ద్భవమును సహజాంధ్ర దేశభవమును దేశో-ద్భవమును....' 'భువిలోఁ దత్సమమును దద్భవమును....' అని ముద్రితప్రతి పాఠము, 'మత్వమునకు వత్వప్రాప్తి (కవి సం. పు. 70), < ప్రా. కమ, స. క్రి.: యుక్తమగు, కమో : పరంపర, అనుక్రమః, అమాగ. కమ-: మర్యాద, నియతి, సం. క్రమ-.
క. కవ (శబ్దమణిదర్పణ), కిట్టెల్. 388.

367. **కవిరి :** పోకచెక్కలుకాపగా అడుగునకు దిగినపదార్థము, కవిరియుండ, వీడియములో సేవించుటకు చేసిన తావియుండ, ఖాదిరఘటిక (చి.ని.), < ప్రా. ఖఇర, ఖయర, ఖాయిర: ఖదిరవృక్షసంబంధి, అప. ఖయర, సం. ఖాదిరః : ఖదిరవృక్ష సంబంధి, ఖదిరః : ఖదిరవృక్షము, **Acacia Catechu.**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

368. **కవిల** : కపిల వర్ణముగలది (ఆది. 4-254), < ప్రా. కవిల : వర్ణ విశేషము, అమాగ. కవిల, పా. కపిల, సం. కపిల.

క. కవలె, కపిలె : గోధుమరంగు ఆవు, కపిల్, కపిల, కవిలు : గోధుమ రంగు, తు. కబులె : గోధుమరంగు.

369. **కవిలియ** : రూ. కవిలె. పుట్టించిన సీలపటపు వర్గు లెక్క పుస్తకము, కడితము, తాటాకుల లెక్క పుస్తకము (శ. ర.), ధనాగమ వ్యయాదుల లెక్కలు నానాడు వ్రాసి చేర్చిన పత్రములు కట్ట (చి. ని.), (పండితా. దీక్షా. 235, ధో. 3-55), < ప్రా. కవిలిఅ : కపిల వర్ణము కలదిగా చేయబడిన, గోధుమరంగుపూత పూయబడిన, సం. కపిలిత.

కవిలె : చూ. కవిలియ (ఘటికా. 1-22, ఉ.రా. 3-316).

370. **కవుడు** : రూ. కౌడు. ప్రమాదము, తప్పు (పి.శకుం. 1-76), కపటము (ఆం. భా. 1-138), < ప్రా. కవడం : మాయ, కపటము, పా. కపట - : మోసము, సం. కపట -.

క. కబట, కవడ, కవడి, త. కపటు : మోసము, కవటి : మోసగాడు, మ. కపటు : మోసము, జిత్తు, తు. కబట : వంచన, కబటె : మోసగత్తె.

371. **కవ్వడి** : అర్జునుడు (ఆది. 6-81, భీష్మ. 1-108), < ప్రా. కవడి, కవడ్డి : శివుడు, యక్షవిశేషము. అప. కవడ్డియ : కపర్దికా, దే. ప్రా. కవ్వాడో : కుడిచేయి, సం. కపర్దిన్ : జడ ముడి గలవాడు.

కవ + వడి : రెండు చేతులయందును వడి గలవాడు అని విడిచి దేశ్యమని కొందఱ వివరణము. సవ్యసాచి శబ్దభవమని కొందఱు.

372. **కస**[1] : గుఱ్ఱము మొదలగువానిని గొట్టెడు చబుకు, కొరడా (కు. సం. 2-25), < ప్రా. కస, కసా : చర్మయష్టి, చబుకు, కసిల, కసిలఅ : కొరడా, అమాగ. కసా : చబుకు, పా. కసా : చబుకు, సం. కశః, కశా : చబుకు.

373. **కస**[2] : రంజకద్రవ్యములు మున్నగువాని సారము. < ప్రా. కసాఇ, కసాయ : రసవిశేషము, పా. కసాయ, కసావ : వగరయిన కషాయ రసము, సం. కషాయ- : ఓషధులువేసి కాచిన నీరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

374. **కసలు** : విషాదము, ఖేదము, దుఃఖము (భీష్మ. 1-223), నిష్ఠురత్వము, పారుష్యము (రం.రా.అయో.పు. 97), < పై. కసట, కసిట : దుఃఖము, పీడ, వ్యథ, పా. కసట-: చెడు, మిథ్య, అసత్యము,సం. కష్ట-

375. **కసవు** : రూ. కస్వు. పెంట (పండితా. పర్వత. 465, భీమ. 3-62, ద్వా. 7-92), గడ్డి, తృణము (కాశీ. 7-206), < ప్రా. ఘాస : గడ్డి, కసవు, పా. ఘాస : గడ్డి, పచ్చిక, లింటి, సం. ఘాస-.
క. కస, కసవు : చెత్త, తు. కస.
కసింద : చూ. కసివెంద (ఆము. 6-13).

376. **కసివెంద** : రూ. కసింద. కాసమర్దము (ఆం. భా. 2-63), < ప్రా. కాసమద్దగ, సం. కాసమర్ద-.

377. **కసీసము** : నల్లనిది (కాశీ. 6-161, ఆము. 4-10), నల్లబట్ట (ఆం.భా. 2-155), < సం. కాశీసం, కాసీసం : ఉపధాతుభేదము.

378. **కసుమాలము** : రోత కలిగించునది (కాశీ. 7 - 206), క్రూరము (నా. పంచ. 3-323), మలినపదార్థము (కాళ. 3-97), పాపిష్ఠము (బ్రహ్మో. 2-79), < సం. కశ్మలం : మలినము, నింద్యము, పాపము, ప్రా. కమ్మలం : పాపము.
క. కసుమాళ, త. కచుమాలం, మ. కసుమాలం.

379. **కస్తురి** : ఒకవిధమైన పరిమళద్రవ్యము, మృగమదము (కు. సం. 8-97, నై. 7-11), కస్తూరీ మృగము (పి. శకుం. 1-98), ఒకానొక చెట్టు (బసవ. 2-21), కస్తూరిమెకంబు : కస్తూరీ మృగము (యయా. 1-28), < సం. కస్తురికా, కస్తూరికా, కస్తూరీ : కస్తురి, మృగమదము, ప్రా. కత్థురియా, కత్థూరిఆ, కత్థూరీ, పా. కత్థూరికా.
క. కత్తురి, కత్తూరి, కస్తురి.

కస్వు : చూ. కసవు. గడ్డి, తృణము (బసవ. పు. 171).

380. **కాకి** : కాకము, వాయసము (కు. సం. 4-75, ద్రో. 1-258), < సం. కాకః, కాకీ, పా. కాక, ప్రా. కాఇ, కాయ.
క. కాకి, కాగి, కాగె, త. కాక్కాయ్, కాక్కై, మ. కాకన్, కాక్క, తు. కక్కె, కొడగు. కాకె, కుఇ. కాక, బ్రాహూఈ. ఖాఖో. దేశ్యమని కిట్టెల్ మొదలగువారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

557. **గారవము** : రూ. గారము, గారాబము, గారాబు, గారాము, ప్రేమ, వాత్సల్యము (ఆది. 6-236, కు. సం. 9-18, నిర్వ. 2-27), ముద్దు, లాలనము (ఆది. 4-48, హర. 5-37), గౌరవము, ఆదరము (ఆది. 8-215, విరా. 1-188), గొప్పతనము (సభా. 1-26, దశా. 1-94), < ప్రా. గారవం, గఉరవం : అభిమానము, అభిలాష, ఆదరము, అమాగ. గారవ, గోరవ : గొప్పతనము, గర్వము, గురుతరము, భారము, గారవియ : అత్యంతపూజ్యతగల, జైమహా. గారవ, పా. గారవ- : పూజ్యభావము, గౌరవము. సం. గౌరవ- : గురుభావము, గురుసంబంధమయినది, మన్నన, బహూకారము.

గారాబము : చూ. గారవము, గొప్పతనము (రామా. 3-81), వాత్సల్యము (దశా. 8-80), ప్రియము (చిత్రభా. 5-5).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారాబు : చూ. గారవము. ప్రియము (ద్రో. 2-140, భీష్మ. 3-62).

గారాము : చూ. గారవము. ఆదరము (ఉద్యో. 1-340), గౌరవము (హ. 175), గొప్పతనము (అను. 1-50, ఉ. హరి. 5-155), ప్రియమయినది (స్త్రీ. 2-127, దశకు. 2-89), కామోద్రేకము (వసు. 3-83).

558. **గారె**: భక్ష్యవిశేషము, మినుప పప్పు రుబ్బి చేసెడు వడ (రామా. 2-115, ఉ. రా. 6-122), < ప్రా. ఘారియా : భోజనవిశేషము, మరాఠీ. ఘారగా, ఘారీ, గుజరాతీ. ఘారీ, సం. ఘారికా, ఘారీ.

క. గారిగె, తు. గారిగె.

ఇది దేశ్యమనియు, సంస్కృతీకరింపబడినదనియు కొందరు, చూ. **K.P. Kulakarni, Marathi Etymological Dictionary, p. 253.**

559. **గాలము** : రూ. గాలాము, చేపలనుబట్టుటకు ఉక్కు కమ్మితో వంకరగా జేసిన సాధనము (ఆది. 2-60, ఉద్యో. 2-52, భా.రా.యు. 2643), గాలగాడు : గాలము వేసి చేపలనుపట్టువాడు (అను. 5-256), గాలపు వేట (ద్వా. 4-268), గాలపువేటకాడు (కేయూ. 4-103),< ప్రా. గల. గలఅ, గాల- : గాలము, పా. గళో, సం. గలః : మ్రింగునది, గొంతు, గలక : గళము, గాలం.

క. గాణ, గాళ : గాలము, తు. గాళ.

కన్నడ వ్యాకర్తల పరిగణనము ప్రకారమిది ఆ భాషలోని ఇరువదియొక తత్సమములలో నొకటి. ఇది దేశ్యమని కిట్టెల్, 540, **DED 1254.**

గాలాము : చూ. గాలము (క్రీడా. 56, పాండు. 2-137), గాలాపుం ద్రాడు (కుం.సం. 10-70), గాలాపున్వేట (కువల. 2-108).

560. **గాలించు** : శోధించు, వెదకు (భా.రా.సు. 127), < ప్రా. గాలియ- : వడబోయబడినది, అప. గాలియ, అమాగ. గాలణ- : వడబోత, సం. గాలిత-

క. గాళిసు : వడబోయు.

గాలింపు : శోధనము, వడబోత (ఆం.భా. 2-252), చూ. గాలించు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

561. **గాసటబీసట** : సలక్షణముగాని చదువు (స్వ. 1-9), గాథాస ప్తశతి బేతాళ పంచవింశతి అను దానికివి వికృతియని శ్రీ నిడుదవోలు వేంకట రావుగారి తలంపు, చూ. భారతి, సంపుటి, 26, సంచిక 1, పు. 13, ఇంకను విచార్యము.

562. **గాసము** : ఆహారము, తిండి, బత్తెము (భాగ. 8-447, రా.వి. 5-5, శివధ. 3-85), < ప్రా. గాస- : ఆహారము, కబళము, పోషణము, అప. గరాస, అమాగ. గాస- : కబళము, ఘాస- : భోజనము, దుగ్గాస- : కాటకము, సం. గ్రాసః : ఆహారము, తిండి, కబళము.

క. గరాస : మ్రింగుట, నోటికడి, తిండి, పోషణము.

563. **గాసి** : వ్యర్థము, పనికిమాలినది (భీష్మ. 2-161), నశించినది (శల్య. 2-59, శాంతి. 2-255), నలిగినది (ఉ. రా. 4-93), వ్యథ, పీడ (శకు. 1-125), గాసించు: క్లేశపఱుచు (ఉ.హరి. 5-301), గాసిఁబడు : దుఃఖపడు (అశ్వ. 4-228), గాసిఁబెట్టు (శాంతి. 3-153), గాసిలు : కష్టపడు (విరా. 4-230), < ప్రా. ఘాస, స. క్రి. : పీడించు, ఘాస, వి. ఘర్షణము, ఒరపిడి, పీడ, సం. ఘర్ష- : ఒరయునది, ఒరయిక, రాపిడి.

క. గాసి, ఘాసి : కష్టము, బాధ, నొప్పి, త. కాచి : కష్టము, చిక్కు, తు. గాసి.

గి-

గిడ్డు : చూ. గిద్దు. ఒకరకము డేగ (పి.శకు. 1-110, యయా. 1-40).

564. **గిద్దు** : రూ. గిడ్డు. శ్యేనవిశేషము (కాళ. 3-46, సాంబో. 3-23), < ప్రా. గిద్ధ-: డేగ, అమాగ. జైమహా.మా.శౌ. గిద్ధ, అమాగ. గిద్ధి, గిద్ధియ, పా. గిజ్ఝ, గుజరాతి, మరాఠీ. గీధ్, సం.గృధ్ర-.
క. గిడగ, గిడుగ.

గిరిసెము : చూ. దిరిసెము. దిరిసెనము, శిరీషము (ఆం. భా. 2-49).

గివము : చూ. గీము (కవిసంశయ విచ్ఛేదము)
ఇది నిఘంటువులకెక్కలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గి-

565. **గిక :** బృంహితము, ఏనుగు ఘీంకారము (భాగ. 6-407, ఆం. భా. 2-194), < సం. ఘీంకారః.

తెలుగున, ధ్వన్యనుకరణ మన్నను తకరారు లేదు.

566. **గిజు :** రూ. గీదు. పీకులాట, గీజు పోరు : విరామము లేకుండ జగడ మాడు (శుక. 2-256), మిక్కిలి మారాము చేయు (శుక. 3-244), < ప్రా. గిజ్ఝ, అ. క్రి. : తగులుకొను, ఆసక్తమగు, గిజ్ఝ : గ్రహణ యోగ్యము, అమాగ. జైమహా. గిజ్ఝ-: కోరు, ఇచ్ఛగించు, సం. గృధ్య-: అత్యాశగా కోరుట, గృధ్యా : పైయర్థము.

567. **గిదియ :** వృత్తభేదము, ఎత్తు గీతి. (కవిజనా. జాత్యధి. 20, ఛందో. 3-16,.... 'గిది....' ద.హిం.శా. 10, పు. 36, క్రి.శ. 1125), <శౌ. గీదిఆ : ఛందోభేదము, పా. గీత, గీతక, గీతిక : చిన్నపాట, పాటపాడుట, ప్రా. గీఇఆ, గీఇ : ఛందోవిశేషము, ఆర్యావృత్తభేదము, సం. గీతికా.

గీదు : చూ. గీజు. గీదు పోరు : మిక్కిలి మారాముచేయు (విప్ర. 3-15).

568. **గీము :** రూ. గివము. ఇల్లు, నివాసము, ఉనికి (భా. రా. అయో. 252, చంద్ర. 2-6), గీమువేల్పు : ఇలువేల్పు (అచ్చ. రా. బాల. 102), < ప్రా. గిహం, గేహం : ఇల్లు, నివాసము, అమాగ. గిహం, గేహం, ఇల్లు, గేహి : ఇంటివాడు, ఛండాలికా. ఘుర, జైమహా. గేహ-, పా. గహ-, గిహ-: ఇల్లు, గిహిన్ : యజమాని, గృహస్థు, పై. కిహం, నాగరఅప. ఘర-, శాబరీ. ఘలి-, సం. గృహః, గేహం : గృహశబ్ద వికృతియని మోనియర్ విల్లియమ్స్, 363.

క. గీబు : ఇల్లు, నివాసము, దేశ్యమని కిట్టెల్, 565 మ. కిరియం : ఇల్లు. (కేరళోత్పత్తి, గుండర్టు. 249).

గు-

569. **గుగ్గిలము :** గుగ్గులు వృక్షపు బంక (ఆను. 4-12), గుగ్గిలపుఁజెట్టు (హంస. 4-11) '.........గుగ్గిలం....' (ద. హిం. శా. 10, పు. 174,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రీ.శ. 1251), < ప్రా. గుగ్గుల, గుగ్గులు : సుగంధద్రవ్యవిశేషము, పా. గుగ్గుల-, సం. గగ్గుల-, గుగ్గులు, గుల్గులు : సుగంధ ధూప విశేషము. క. గుగ్గిళ, గుగ్గులు, గుగ్గుళ, త. కుంకిలియం, కుంకులు, మ. కుంకులియం, కుఙ్జిలియం, కుర్కిలం, కురుక్కిలం, తు. గుగ్గళ, బ్రాహూఈ. గుల్ గుల్.

570. **గుజగుజ** : గుసగుస ధ్వనితోగూడిన రహస్యపుమాట (సూ.ని., బసవ. 1-5, పం. 51), గుజగుజలాడు, అ. క్రి. : గుసగుసలాడు (విరా. 2-146), గుజగుజలు వోవు: రహస్యముగా మాటలాడు (విరా.2-201), < ప్రా. గుజ్ఝ - గుజ్ఝఅ : గోపనీయము, రహస్యము, అమాగ. జై మహా. గుజ్ఝ : గుహ్యము, రహస్యము, ఏకాంతము, సం. గుహ్య- : రహస్యమయినది, వంచన. రహస్యవిషయము, cf. DED, 1365.

571. **గుజరాతి** : ఘూర్జరదేశము (రం.రా.బాల. పు. 73), ఘూర్జరదేశభాష (యయా. 1-47), నాట్యభేదము (ఉ. రా. 4-175), < ప్రా. గుజ్జరత్తా :గుజరాతుదేశము, సం. గుర్జరత్రా (పాఇఅసద్దమహణ్ణవో, 372) చూ. గుజ్జరి.

గుజరీ : చూ. గుజ్జరి. ఘూర్జరదేశము (శుక. 1-133).

572. **గుజ్జరి** : రూ. గుజరీ. ఘూర్జరదేశము (మను. 4-28), రంగులలో నొకటి (కవిక. 3-195), రాగభేదము (పండితా. పర్వత. 454, హంస. 5-124), < ప్రా. గుజ్జర- :ఒకానొకదేశనామము, సం. గూర్జర-, ఘూర్జర-.

క. గుజ్జరి, గుజ్జార (శబ్దమణిదర్పణ, 380), తు. గుజ్జరె : గుజరాతు దేశీయుడు.

573. **గుజ్జు**: పొట్టివాడు, వామనుడు(అను. 5-104), 'కుబ్జుండు గుజ్జుండు....' (కావ్యా. చూ. 9-15), కుబ్జుఁడు గుజ్జు (కూ. తి., సర్వ. ల. సా. సంగ్రహ. ప్రథమా. 30), గుజ్జువేల్పు: విఘ్నేశ్వరుడు(భీమ. 3-184), < ప్రా. కుజ్జ-, ఖుజ్జ-: వామనుడు, అమాగ. జైమహా. శౌ. ఖుజ్జ-, పా. కుజ్జ-, ఖుజ్జ-, సం. కుబ్జ-, Lat. Cubare, AV. Kaofa, Gr. Kupos, Lith. Kupa, Slaw. Kupu, అస్సామీ. కుంజా, ఒ. కుజ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుజా, బెంగాలి. కుజా, కుంజా, నేపాలి. కుజో : కుంటి, మరాఠీ. ఖుజా, ఖుజ్జా.

క. గుజ్జు: పొట్టితనము, గుజ్జు: వామనుడు, మ. కొచ్చు, తు. గుజి, గుజు, కుబుజ: పొట్టివాడు, గూనివాడు, కుబుజె: పొట్టిది, పర్జి. కూజల్ : పొట్టి వాడు.

దేశ్యమని BSOAS, XII, 374; DED, 1537.

గుదారము : చూ. గూడారము, పటకుటీరము (చంద్రా. 1-76, వాల్మీకి. 3-96), గుదారమువలెనుండు చెవిభాగము (ఆం.భా. 3-54).

గుదారు : చూ. గూడారము. డేరా (శుక. 1-100, కృష్ణ. 2-146).

574. **గుణింతము**: హల్లులతో అచ్చులను హల్లులనుజేర్చుట (హంస.3-141), అంకెలను హెచ్చవేయుట, < సం. గుణిత- : హెచ్చవేయబడినది. హెచ్చింపబడినది.

575. **గుండ** : పొడి (వరాహ. 1-15), < ప్రా. గుండణం : ధూళి, లేపము, పూత, గుండిఅ : ధూళి లిప్తము, సం. గుండక- : పొడి, గుండ, పర్జి. గుండ, కుఇ. కువి. గుండ : పొడి.

576. **గుండము** : రూ. గొండము. నిప్పుల గుంట (కు.సం. 2-65, రం.రా. యు. పు. 290), సద్యాదుల లోతుభాగము (విక్ర. 5-170, కృ. శకుం. 3-58), < ప్రా. కుండ- : జలాశయ విశేషము, సం. కుండ- : నీరుగాని, నిప్పుగాని నిలువయుంచెడు గుండ్రని గొయ్యి.

దేశ్యమని కొందఱు F. B. J. Kuiper, BSOAS, IX, ff. 691.

577. **గుండిగ** : వెడల్పు నోరుగల లోహపాత్రము (వై. దీ. 43), < ప్రా. కుండిగా, కుండియా, కుండీ : ఒక పాత్ర, సం. కుండికా : జలపాత్ర. క. గుండిగె : కమండలు, జలపాత్ర, త. కుంటికై.

గుండియ : రూ. గుండె. గుండెకాయ (వే. పంచ. 4-86), < ప్రా. కుండియా, కుండిగా, కుండీ : పాత్రవిశేషము, కమండలువు, సం. కుండికా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. గుండిగె, గుండికాయ, త. కుంటి, మ. కుంటిక్కాయి, తు. గుండిగె, గుండె.

దేశ్యమని DED, 1412.

గుండె : చూ. గుండియ. ధైర్యము (ఆర. 6-197), గుండెకాయ (ఉ. రా. 1-149, ఇందు. 1-152).

578. **గుత్త** : భూమ్యాదులను తగు ఫల మిచ్చుటకు ఒప్పికొని అనుభవమున నుంచికొనుట (పి. శకు. 4-175, నిరం. 2-48, కువల. 4-176), గుత్తకు దీసికొనబడినది (బహు. 5-81, శుక. 2-145), గుత్తగొను, స. క్రి. : గుత్తగా పుచ్చుకొను (కళా. 3-73), < ప్రా. కుత్త, కుత్తక : ఇజారా, కౌలు, సం. కుత్తా, ఒక రకమయిన ఇజారా.

క. గుత్తం, గుత్తిగె, గుత్తె : గుత్త, త. కుత్తకై, మ. కుత్తక, తు. గుత్తిగె : కల్లుపెంట, కువి. కొత్తు : బాడుగ.

దేశ్యమని కిట్టెల్, 553, J. Duncan M. Derrett, BSOAS, 21, 61-81; గుప్తశబ్ద భవమని వై. దీ. 55.

579. **గుత్తము** : రహస్యము, గూఢము (భా. రా. అర. 1-140, పల్నా. వు. 71), < ప్రా. గుత్త- : ప్రచ్ఛన్నము, గుప్తము, రక్షితము, పా. గుత్త- : రక్షితము, గుత్తి : రక్షణము, గుత్తిక : రక్షకుడు, సం. గుప్త-.

క. గుత్త- : దాచబడినది, రహస్యము, అదృశ్యము, తు. గుత్త, గుపిత : గుప్తము, రహస్యము.

580. **గుద్ద** : అపానము, ముడ్డి (వేంకటేశాంధ్రము, 42, సాం. ని. పు. 45), గూడ : క్రిందికి దిగిన గుదము, < సం. గుద-.

క. గొద్దె, గూడె, మ. కొతమ్, తు. కూది : అపానము, స్త్రీ గోప్యాంగము, గూడె : క్రిందికి దిగిన గుదము.

vide : M. B. Emeneau and T. Burrow, Dravidian Borrowings from Indo-Aryan, 117.

581. **గుద్దలి** : కుద్దాలము, వేళ్ళు మొదలగునవి పెల్లగించెడు సాధనము (పండితా. మహిమ. 51, హరి. ఉ. 2-16, నృ. 4-25), గుద్దలించు :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుద్దలితో త్రవ్వు (దశకు. 3-53), పెల్లగించు (హర. 7-128), పెదకు (కాశీ. 2-41), గుద్దలి గొను, అ. క్రి. : హానిచేయదలచు (శల్య. 2-328, పండిలా. దీక్షా. 43), గుద్దలిపెట్టి త్రవ్వు (వైజ. 2-136), < ప్రా. కుద్దాల- పా. కుద్దాల-, సం. కుద్దాలః, అస్సామీ. కోదల్, ఒరియా. కోదాళ, గుజరాతి. కోదాళో, నేపాలి. కోదాలి, కోదాలో, మరాఠీ. కుదళ్, కుదాళ్, కుద్ళా.

క. గుద్దలి, గుద్లి, త. కుంతాళం, కుంతాళి, తు. గుద్దలి, గుద్దొలి, పర్జి. ఒల్లారి. కొటక్ : గుద్దలి.

దేశ్యమని గుండర్టు, కిటెల్, BSOAS, XI, 1943, p. 134; BSOAS, XII, 374; DED, 1432.

582. **గునపము** : రూ. గునుపము. గడ్డపార, ఖనిత్రము (హరి. ఉ. 2-16, కళా. 6-8), సం. కుణపః : ఈటె, బల్లెము.

క. కొణపి.

ఖనిత్ర శబ్ద భవమని పురుషోత్తమ కవీయము, 158.

దేశ్యమని శ. ర.

583. **గునుకు** : తృణ విశేషము (ఆము. 6-13), < ప్రా. గుణక్క- : వనస్పతి విశేషము, సం. గుణక.

గునుపము : చూ. గునపము. ముద్గరము, గద (ఆం. భా. 2-216).

584. **గుమ్మ** : పాలు పిండునపుడు వచ్చెడు ధార (హరిశ్చ. 4-199, రంగా. 1-62), < ప్రా. ఘుమ్మ. అ. క్రి. : తిరుగు, తిరిగివచ్చు, ఘూర్ణిత మగు, ఘుమ్మణం : చక్రాకారభ్రమణము, ఘుమ్మియ : ఘూర్ణితము, శౌ. ఘుమ్మ-, సం. ఘూర్ణ-.

585. **గుమ్మడి** : కూశ్మాండము (శాంతి. 5-120), గుమ్మడికాయ (ప్రభా. 4-52), < ప్రా. కుమండ, కుంభండ, కుహండియ, కూహండ, కోహండ, కోహండీ, అమాగ. కుహండ, కూహండ, కోహండ, శౌ. కుంహండిఆ, కోహండ, సం. కూశ్మాండః. ఇది అనార్య భాషాపదమై యుండునని టర్నర్‌గారి తలంపు, vide : R. L. Turner, Nepali Dictionary, 99.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. కుంబళ, త. కుంపళం, మ. కుంపళం, తు. కుంబడ, కుంబుడ, కొడగు. కుంబళ, కొండ. గుమెండ్, కువి. కుమ్డ, మాల్తో, కుమ్డె. cf. **DED**, 1455.

586. **గుమ్మడు** : ఉరింకరించుకొనువాడు (ఆం. భా. 3-10), < ప్రా. గుమ్మ, అ. క్రి. : మోహమునందు, గుమ్మనిల : మోహయుక్తము, ముగ్ధము, గుమ్మిల : మోహప్రాప్తము, మత్తెక్కి ఘూర్ణిల్లుట.

587. **గుమ్ము** : త్రిప్పుట మొదలగువాని యందనుకరణము '.... కవ్వపుఁగొండ వార్ధిలోఁదేలి చిగుమ్ముగుమ్మనఁగఁద్రిప్పఁగఁజొచ్చెరి....'(హర.6-74), < ప్రా. ఘుమ్మ : ఘూర్ణితమగు.

588. **గుయ్యారము** : కారాగృహము (ఆం. భా. 2-226), < సం. గుహ్యాగారమ్ (సూ. ని.).

589. **గురస్తు** : గృహస్థుడు, గేస్తు (పక. 2-473, 3-23), < సం. గృహస్థః, ప్రా. గిహత్థ-, నేపాలి. గిరస్త, గిరెస్తి, మరాఠీ. గిరస్త్, గిరస్తు, గిరస్థ్.

క. గిరస్త, తు. గిరస్తె, గెరెస్తె.

590. **గుర్వు** : అధికము (నిర్వ. 3-25), పూర్ణము (బసవ. 4, పం. 2), < ప్రా. గురవ, గురు, గురుఅ : గొప్పది, పెద్దది, ఉత్కృష్టము, ఉత్తమము, సం. గురు-.

591. **గుల్ల** : చింతపండు మొ. వానిమీద నాచ్ఛాదికముగా నుండి కోశమువలె బోలుగా నుండు పదార్థము (భా.రా.యు. 680), శంఖము (ద్వా. 1-40), జలజంతువిశేషము (ఆము. 2-53), < ప్రా. ఖుల్ల, ఖుల్లగ, ఖుల్లయ : క్షుద్రజీవి విశేషము, అమాగ. ఖుల్ల : గుల్ల, గవ్వ, ఖుల్లయ : గవ్వ, జైమహా. ఖుడ్డ, సం. క్షుల్లక : చిన్నగవ్వ, క్షుద్రక.

క. గుల్లి, గుల్లె : సన్ననిగవ్వ, తు. గుల్లె : నీటిబుడగ, కుఇ. గొల, గొలి : గవ్వ, పర్జి. గుల్లి : గవ్వ, గుల : నత్త

దేశ్యమని **DED**, 1495.

గుళిగ : చూ. గుళియ (పండితా. పర్వత. 514).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

592. **గుళియ** : రూ. గుళిగ. ఘుటిక, ఉండ (వైది. 317), < ప్రా. గులిఆ : ఉండ, పా. గుళికా : చిన్నయుండ, గోలీ, సం. గుటికా, గులికా : బంతి, ఉండ, మాత్ర.

క. గుటికె, గుణకె, గుణికె, గులికె, గుళిగె, మ. గుళిక, తు. గులిగె, కుఇ. గులి : గుండు, తుపాకిగుండు, బ్రాహూఈ. ఘోలి : బంతి, గుళిగ.

593. **గువ్వ** : పిచ్చుక, పిట్ట (ఆం. భా. 2-96), < ప్రా. ఘూఅ. ఘూకము: పక్షివిశేషము, అమాగ. ఘూయ : పైయర్థము, సం. ఘూక-.

క. గూవ.

వ్యుత్పత్తి యింకను విచార్యము.

గూ-

594. **గూటము** : డేరామేకు (వాల్మీకి. 3-96), వడ్లవాని యొక్క కొయ్యమట్టు (వై. దీ. 45), < సం. కూట- : నాగటి కఱ్ఱు, ఇనుపగుదియ.

క. కూట, గుంట, గూంట : మేకు, తు. గూట, గూటె : మేకు, కొడగు. గూట, కుఇ. కూటి.

595. **గూడారము** : రూ. గుడారము, గుడారు, గూడారు. పటకుటీరము, వస్త్రము చేత నేర్పఱిచిన గుడిసె (కు. సం. 11-29, పండితా. పర్వత. 350), < ప్రా. కూడాఆర, కుడాగార: శిఖరాకారమగు ఇల్లు, పర్వతాగ్రమున కట్టినవి, సం. కూటాగార- : మేడమీది గది, మిద్దెపై కట్టినగది. దీనిని పటముతో నిర్మించెడువారు కాబోలు! లేక < సం. గూఢాగార-: దుర్గమునందలి బలిష్ఠమయిన బురుజు, దుర్గము నందలి నేల మాళిగ, చూ. మరాఠీ. గుఢార్-: పటకుటీరము, అంబారీ.

క. గుడార, గుండార, గూడార: ముదుక గుడ్డతో కట్టిన డేరా, త.మ. కూటారం, తు. గుడార.

గుణాలయ శబ్దభవమని వై.దీ., 43.

గూడారు : చూ. గూడారము (ఆం.భా. 2-159).

596. **గూంటి** : పంది (వై.దీ. 44), < సం. ఘృష్టిః (సూ. ని.), < సం. ఘోణీ (వై.దీ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

597. **గూబ** : గ్రుడ్లగూబ (ఉ.హరి. 2-24, కాశీ. 2-80), < ప్రా. ఘూఅ-, ఘూకము, సం. ఘూక,

క. గూగి, గూగె, గూబె, త. కూకై, మ. కూమన్ : గూబ, తు. గూగె, గూమె, కొడుగు. గూమి.

చూ. గువ్వ, cf. DED, 1552.

గె-

గెబ్బ : చూ. గబ్బ. గర్వము (ఆం.భా. 1-133).

గే-

598. **గేదఁగి** : మొగలిచెట్టు (ఆవి. 4-20, చారు. ప. 11, పారి. 2-38), పచ్చపూ మొగలి (అచ్చ.రా.అర. 88), మొగలిపువ్వు (ఉ.హరి. 1-151, వరాహ. 8-16), < సం. కేతకః, కేతకీ, ప్రా. కేఅగీ : కేతకి.

క. కేదగె, కేదిగె, గేదగి, త. కైతై, మ. కైతా, తు. కేదయి, కేదాయి, క్యాదగె.

నిసర్గముగా నిది ద్రావిడ భాషాపదమనియు, సంస్కృతమున ప్రతిదేయ మనియు బరోగారి తీర్పు, TPS, 1946, p. 16. ఆ పక్షమున నిది తెలుగున రెండవ తరపు ఎరవు పదము.

599. **గేలి** : పరిహాసము (శల్య. 2-100), గేలించు, స.క్రి. : అపహసించు (ద్వి. పరమ. పు. 15), గేలికొట్టు, స.క్రి. : పరిహసించు (పాంచా. 2-52), గేలిగొను, స. క్రి. : పరిహాసము చేయు (శల్యా. 2-215, హరి. ఉ. 7-53), గేలియొనర్చు (భో. 4-14), < ప్రా. కేలి, కేలీ : పరిహాసము, సం. కేలి- : వినోదము, పరిహాసము.

క. గేలి : పరిహాసము, త. కేలి. కేళి : తమాషా, పరిహాసము, మ. కేళి : ఆట, తు. గేలి : నింద, పరిహాసము, వేళాకోళము.

దేశ్యమని కిట్టెల్, 565, గర్హా- భవమని చటర్జీ.

600. **గేస్తు** : గృహస్థుడు (దశా. 2-62, అచ్చ. రా. బాల, 47), భర్త (యయా. 2-105, నీలం. 2-119), యజ్వ, సోమయాజి (అచ్చ. రా. బాల. 215, నీలా. 1-12), గేస్తురాలు : కులస్త్రీ (కువల. 5-30),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గృహిణి (శుక. 2-100), < సం. గృహస్థ-, గేహస్థ-, అమాగ. గిహత్థ, ప్రా. ఘరత్థ-, గిహత్థ, శాసనప్రా. ఘరస్త (గిర్నార్), మరాఠీ. గిరస్తు : ఇంటివాడు.

క. గిరస్త, గేస్త, గెరత్తె, గెరస్తె.

గొ-

601. **గొచ్చెము :** గుత్తి, సమూహము (ఆం. భా. చ. సంపుటి 1. పు. 458) < ప్రా. గొచ్ఛ-, గుచ్ఛ-, సం. గుచ్ఛ-.

602. **గొజ్జఁగ :** చూ. గొజ్జఁగి, గొజ్జెఁగ. కుబ్జకము, సేమంతికా విశేషము, పెద్ద చేమంతి (పారి. 2-10. మను. 3-84), < ప్రా. కుజ్జ-, కుజ్జగ, కుజ్జయ, కొజ్జ, కొజ్జగ, కొజ్జయ : శతపత్రిక, దీని పూవు, అమాగ. కుజ్జ, కొజ్జ, సం. కుబ్జ, కుబ్జక, కుబ్జికా.

క. గుజ్జగె, గుజ్జిగె, గుజ్జుగె, గొజ్జగె, గొజ్జుగె.

గొజ్జఁగి : చూ. గొజ్జఁగ (భీమ. 1-118, విజయ 3-111, రాధికా. 1-87).

గొజ్జెఁగ : చూ. గొజ్జఁగ (భీమ. 5-115, పరమ. 3-189, శివలీ. 1-114).

603. **గొటి :** ఘోటజటి, రేగుచెట్టు (వై. దీ. 45), < సం. ఘోటక- : రేగులో ఒక తెగ.

604. **గొడగ :** ఏడికోల లేని నాగలి (వై. దీ. 45), < ప్రా. కూడగ- : నాగటి దుంప, సం. కూటక- : నాగటి కఱ్ఱు, ఫాలము.

గొడగరి : చూ. గోదరి. చర్మకారుడు (విజ్ఞా. ఆచా. 58, బసవ. పు. 493).

గొడారి : చూ. గోదరి (బసవ. పు. 4, పం. 100).

605. **గొడ్డలి :** చెట్లు మున్నగు వానిని నఱకెడి సాధనము (విరా. 1-78, ఉద్యో. 2-61), పరశువు (దశా. 6-119), < ప్రా. కుధార- : గొడ్డలి, పా. కుఠారీ : గొడ్డలి, సం. కుఠారః, కుఠారికా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. కొడలి, కొడ్లి, త. మ. కోటాలి, తు. కుదరి, కొడరి, పర్జి. కొటల్, ఒల్లారి. కొటల్, బ్రాహూఈ. కోడాల్ : గుద్దలి.
దేశ్యమని కిట్టెల్.

606. **గొంటు**[1] : కఠినుడు, క్రూరుడు (పండితా. పురా. 116), దుష్టము (హరి. ఉ. 4-233), వంచకుడు (భాగ. 10. పూ. 1149), దిట్ట (రా.వి. 3-3), గొంటరి : కఠినుడు (హ. న. 4-41), దుష్టము (విప్ర. 5-31), దిట్ట (శశాం. 2-116), < ప్రా. కుంత- కొంత- : మూర్ఖుడు, బుద్ధిహీనుడు, అలసుడు, మందుడు, సం. కుంత- : సోమరి, మూఢుడు.

607. **గొంటు**[2] : మొద్దువక్క (వైజ. 3-72, బసవ. 5-9), సం. ఘోంటా : పోకచెట్టు. దేశ్యమని DED, 1826.

గొండము : చూ. గుండము. నిప్పులగుంట (ఆం. భా. 2-241).

608. **గొద** : ఆకటి, క్షుత్తు (ఆం. భా. 2-260), గొదగొను. అ. క్రి. : ఆకలి గొను (ఉద్యో. 2-139, హరి. పూ. 9-139), < ప్రా. ఖుధా : ఆకలి, అప. చుహా-, అమాగ. ఖుధా, ఖుహా, జైమహా. చుహా, ఖుహా, పా. ఖుద : ఆకలి, సం. క్షుధా.
దేశ్యమని శ. ర.

609. **గొనము**[1] : సౌశీల్యాదిగుణము. (ఆది. 4-128), '..........గుణములు గొనములు....' (ఆం. భా. ఘా. ప. 22), గొనముల ప్రోక : గుణరాశి (దశకు. 1-40, కేయూ. 3-203, అర. 7-184), < ప్రా. గుణ-, అప. అమాగ. గుణ-, సం. గుణ-.
మ. కొణం : సద్గుణము.

610. **గొనము**[2] : వింటినారి (సాం. ని. 44), < ప్రా. గుణ- : త్రాడు, సం. గుణ-. చూ. గొయనము.

611. **గొనయము** : చూ. గనయము. వింటినారి, మౌర్వి (ఆది. 7-178, కు. సం. 2-25, భీష్మ. 3-12), ధనురగ్రము, వింటికొప్పు (ఆం. భా. 3-51), < ప్రా. గుణ-, గుణయ : త్రాడు, సం. గుణక, గుణ- : వింటినారి.
క. గొణెయ : వింటినారి నడిమి భాగము.
దేశ్యమని కిట్టెల్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

612. **గొంతి** : పాండురాజు పెద్దభార్య (ఆది. 5-21, 5-23, 5-61), < ప్రా. కొంతీ, కుంతీ : పాండవమాత, అప. కొంతి : కుంతి, సం. కుంతీ. క. కొంతి.

613. **గొబ** : గుహ (హరి. ఉ. 5-161), గొంది, మూల (ఉ.హరి. 5-36), < సం. గుహా, దే. ప్రా. గుంఫ- : దాగుకొనుట, మరాఠీ. గుఫా.

614. **గొరక** : అనుపబాణము (మను. 2-61), చిన్నబాణె, అల్పకుంతము (సారంగ. 1-96), < ప్రా. ఖుర- : చురకత్తి, సం. క్షురక-.

615. **గొరక** : మృగవిశేషము (వై. టీ. 45), < సం. ఖురాకః : ఒక జంతువు.

గొరగ : చూ. గొరవ. భిక్షుకుడు (కు. సం. 7-38, 7-43), శివ భక్తుడు (బసవ. 3, పం. 645), మైలారు అను క్షుద్రదేవతను గొలిచెడి యొకానొక మతము వాడు, ఆ మతమువి (కాశీ. 7-230, క్రీడా. 143) "........గొరగల్గాకొరులిన్దు విడిసి బృన్దంబు గొని యుణ్డువారు........" (యుద్ధమల్లుని బెజవాడ శాసనము, క్రీ. శ. 898).

గొరపము : చూ. కొరపము. అర్ధచంద్రాకారబాణము (రం. రా. ఉ. పు. 52), గుబ్బమును తోముటకుపయోగించు పనిముట్టు (ఆము. 4-35, శుక. 3-408).

616. **గొరవ** : శివభక్తుడు (ఆం. భా. భూ. 86), < ప్రా. గురవ, గురు, గురుల : అధ్యాపకుడు, ధర్మోపదేశకుడు, పూజ్యుడు, అప. గరుల, గురువ, అమాగ. గురుయ, అవంతీ. గరుల, జైమహా. గురుయ, గురూ; శౌ. గరుల, సం. గురు-, ప్రా. గోరవ : మహత్వము, గురుత్వము, ఆదరము, సమ్మానము, శౌ. గోరవ- : పైయర్థము, సం. గొరవ-, లేక సం. ఘోర- : పూజార్హము, శివుడు.

క. గొరవ : శైవ భిక్షుకజాతి (గురు శబ్దభవమని R. Narasimhachar, E. C. III, p. 3, fn; Grammar of the oldest Kannada Inscriptions P. 320), త. కొరవన్ : పూజ్యుడు, కొరవర్ : పెద్దలు, మ. కురు : గురువు, కోరన్ : శివుడు, కొడగు. గుర్ు : పురోహితుడు, కువి. గూరు, గూరెసి : మతబోధకుడు. దేశ్యమని కిట్టెల్ భావన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

617. **గొల్ల**: గొల్లజాతివాడు, గోపుడు (విరా. 1-279, హరి. పూ. 5-246) గొల్లఁడు : గొల్లవాడు (పండితా. మహిమ. 34), గొల్లత : గోపిక (హరి. పూ. 5-233), గొల్లతనము (విరా. 1-281), గొల్లలు : ధనపాలురు (రం.రా.అయో), ద్వారపాలకులు (పరమ. 3-64, దశా. 2-97), '....గొల్లమందడు....' (ద.హిం.శా. 10, పు. 235, క్రీ. శ. 1277), <ప్రా. గోఅల : గోపకుడు, గోవాల, గోవాలియ: గోపాలకుడు, గోవాలి, గోవాలిణీ : గోపిక, అమాగ. గోవాల, పా. గోపాలక, సం. గోపాల-, గోపాలక-.

క. గొల్ల : గొల్లవాడు, గొల్లతి, గొల్లితి, గొల్లిత్తి : గోపిక, గవళి, గవళిగ: గొల్లజాతి, గోవళ : గోపాలుడు, తు. గొల్లె, కొడగు. గొల్ల, కువి. గొల్లెసి, బ్రాహూఈ. గోవాల్ : గోపాలకుడు.

గోపుడు, ద్వారపాలుడు - అను రెండర్థములుకల ఈ పదమును సూ. ని. రెండు ప్రత్యేకారోపములుగా ప్రదర్శించుట ప్రామాదికము. గొల్లజాతివారే కోశరక్షకులుగా, ద్వారపాలకులుగా నియమింపబడుటకు చరిత్రయును, సాహిత్యమును సాక్ష్యము. వ్యుత్పత్తి పరముగా అభిన్నములుగావున ఏకారోపము క్రింద ప్రదర్శితమగుట శాస్త్ర సమ్మతము.

గో-

618. **గోటాపన**: పక్షియాక (నీలా. 3-26), < సం. గరుత్పర్ణ - (వై.దీ. 46).

619. **గోడ**: భిత్తి, కుడ్యము (సభా. 1-11, కు. సం. 8-55, హరి. పూ. 6-126), < ప్రా. కుడ్డ-, పా. కుడ్డ-, మరాఠీ. కుడ్, కూడ్, సం. కుడ్యం.

క. గోడె, తు. గోడె, కుఇ. కుడు, పర్జి. కుడి, కుడ్డి.
సంస్కృత 'కుడ్య' శబ్దమునకు ద్రావిడ భాషలలోని 'కూడు' మూలమని గుండర్టు, కిట్టెల్ మొదలగువారు.

620. **గోడిగ** : ఆడు గుఱ్ఱము (విరా. 1-95, విక్ర. 1-76, జై. 5-96), < ప్రా. ఘోడగ, ఘోడయ, ఘోడీ : గుఱ్ఱము, అప. ఘోడా, అమాగ. ఘోడ, ఘోడగ, ఘోడయ, పా. ఘోటక, సం. ఘోటికా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. గొట్టిగె, మోటిగె, తు. గోద : గుట్టము, గోండి. కోడా, కువి. గోడ, కుఇ. గోడ, ఒల్లారి. గోడ.

మోటక శబ్ద మూలమాతృక ద్రావిడ భాషీయమని గుండర్టు, కాల్డ్వెల్లు, కిట్టెల్ మొదలగు వారు.

గోణము : చూ. గోవణము. కౌపీనము, రెండువైపులను త్రాళ్ళుగల కౌపీనము (వరాహ. 3-109).

గోణాము : చూ. గోవణము (కాశ. 1-30).

621. **గోతము** : రూ. గోతాము. అల్పగోణీ విశేషము. ఒక విధమయిన చిన్న గోనె (హంస. 4-84, చెన్న. 2-204, ఆం. భా. 2-266), మల్లసాధన విశేషము (మను. 4-8), < ప్రా. గోత్త- : గోవులకు సంబంధించిన, సం. గోత్ర- : గోవులు విడియుతావు, గో సంబంధి.

గోవు (ఎద్దు) ల మీద వేసికొని పోవు గోనె కావున గోతము.

గోతాము : చూ. గోతము (ఆం. భా. 2-207, ప్రబంధ. 82).

622. **గోదరి** : గొడగరి, గొడారి. ముచ్చెవాడు. చర్మకారుడు (ఆం. భా. 2-283), < సం. గోదకార.

623. **గోదుమ** : సస్యవిశేషము, గోదుమలు : ధాన్యవిశేషము (కావ్యా. చూ. 9-92, ద్వా, 1-171), సం. గోధుమః, గోధూమః, అమాగ. గోధూమ-, గోహూపు-, ప్రా. గోహూమ-, పా. గోధూమ.

క. గోది,గోదివె,గోదుమె,గోదువె, త. కోతుమై, కోతుంపై, మ. కోతంపు, తు. గోది. కొలామీ. గోద్మ, నాయికీ. గొద్మ, కుఇ. గొహామొ, కువి. గొహాంగ, పర్జి. గొంగ్, ఒరయాన్. గొహాం, బ్రాహూఈ. ఖోలుం.

624. **గోనె** : ధాన్యము మున్నగునవి నించెడు జనపనారసంచి (హరి. పూ. 6-22, నా.పంచ. 5-13), కప్పురపు గోనెలు (కళా. 7-25),'....గోనె 1 కి....' (ద. హిం. శా. 10, పు. 121, క్రీ. శ. 13 శ.), < ప్రా. గోణియ, గోణీ : గోసంబంధి, సం. గోణికా : ఒకతరహా పట్టుగుడ్డ, గోణః : ఎద్దు, గోణీ: ఆవు, సంచి, మరాఠీ. గోణ: గోనెసంచి.

క. గోణి. కర్ణాట భాషలోని 21 తత్సమములలో నొకటి. 'గలీబు' అను నర్థముకల 'గవసణి' శబ్దము యొక్క వికృతియని కిట్టెలు నభిప్రాయము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త. కోణి, కోణికై : జనపనారసంచి, మ. కోణి : పైంపద్ధము, తు. గోణి పై.., కువి. గోని: మూట, ప్రాహూతః. గూనీ.

625. **గోమేదికము** : పసుపువన్నెగల రత్నవిశేషము (యయా. 4-16), <సం. గోమేదకం.

626. **గోరటు** : రూ. గోరింట. ఒక జాతి చెట్టు (పండితా.వాద. 627, కేయూ. 4-26, చారు. ప. 13, పారి. 4-16), గోరంటాకు నూరిపెట్టుటచే గలిగిన యెఱుపు (మను. 6-8, శుక. 2-426), < ప్రా. కోరంట, కోరంటగ, కోరింట, కోరింటయ, కోరెంట, సం. కురంటకః.

క. గొరటె, గోరటె, గోరంట, గోరంటి, గోరంటె, త. కురంటం, కురంటకం, కోరంటం, తు. గొరటె, గొరంటె, గోరటె, గోరంటె.

627. **గోరము** : ఘోరకృత్యము, దారుణకార్యము (భా. రా. యు. 2-611), బాధ (శుక. 2-112), ఆపద, ఇడుమ (అచ్చ. రా. అర. 47), భయంకరమైనది (నృ. 4-39), గోరతనము : దౌష్ట్యము (కాశీ. 4-91), < ప్రా. ఘోర-: భయంకరము, భయానకము, వికటము, నిష్ఠురము, అమాగ. పా. ఘోర-, సం. ఘోర-.

క. గోర : ఘోరము.

గోరింటు : చూ. గోరట (పండితా. పర్వత. 356).

628. **గోరోజనము** : గోరోచనము, ఆవుల కడుపులో నుండి యెత్తెడు నొక వస్తువు (ఆం. భా. 2-163), < సం. గోరోచన-, ప్రా. గోరోయణ-.
క. గోరోజ, గోరోజన, తు. గోరోజన, గోరోజిన.

629. **గోల**[1] : ముగ్ధ, ముగ్ధుడు (మను. 3-64), తెలివిమాలినవాడు (వేణు. 33), ఆడుది (అచ్చ. రా. అయో. 77), గోలతనము : ముగ్ధత్వము (విజయ. 2-28, రసిక. 5-172, శశాం. 3-70). చూ. గొల్ల.

630. **గోల**[2] : కలకలము (సూ. ని.), < ప్రా. ఘోల : ధ్వనించుట, మ్రోగుట, సం. ఘూర్ణ-.

631. **గోలెము** : బాన, కాగు (అప్ప. 1-99), ప్రా. గోలియా : పెద్దపాత్ర, సం. గోలక- : గోళాకారపు నీటిపాత్ర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

632. **గోళి** : ఒకానొక ఆకుకూర, పెద్ద పావలి కూర అని వై. దీ. 47 (హంస. 4-133, ఆం. భా. 2-74), < సం. ఘోలీ.
క. గోలి, గోళె.

633. **గోవ**[1] : పురుషగవయము, గురుపోతు, అడవియెద్దు (ఆం. భా. 2-85), < ప్రా. గవయ : గవాకృతిగల యొక అరణ్యజంతువిశేషము, సం. గవయః : ఒక రకము ఎద్దు.

634. **గోవ**[2] : యౌవనము, మనోజ్ఞము (దశకు. 6-33), గోవాళ్లు : యువకుడు, యువకులు (మను. 4-83, కాళ. 3-11), విటుడు, విటులు (ప్రబంధ. 78, ఆం. భా. 2-116), < ప్రా. గోహ- : ప్రియుడు, ఉపపతి, జారుడు, మరాఠీ. ఘోవ : భర్త, ప్రియుడు, సం. గోధః (కులకర్ణి, పు. 260), లేక < ప్రా. గోవీ : కన్య, కుమారి, బాలిక, సం. గోపః : రక్షకుడు, మండలాధికారి, ప్రభువు.

635. **గోవణము** : రూ. గోణము, గోణాము. కౌపీనము, గోప్యాంగముల రక్షించునది (కాశీ. 2-55, 4-61), < ప్రా. గోవణం : రక్షణము, కప్పుట, దాచుట, సం. గోపనం : దాచుట, కప్పిపుచ్చుట. లేక సం. కౌపీనం.
క. కోవణ, త. కోమణం, కోవణం, మ. కోణం, కోణకం, కోవణం, తు. కోమణ, కోవణ.

636.. **గోసఁగి** : మాదిగవాడు (ద్వి. హరిశ్చ. ఉ. పం. 1571, ఆము. 6-64, ఆం. భా. 2-289), < ప్రా. ఘోసగ- : చాటింపువేయువాడు, ప్రకటించువాడు. పా. ఘోసక, సం. ఘోషకః.
క. గోసిగ (**E. C. VIII, SB,** 15; c. 690, **A. D; GOKI,** p. 302) గోహింసక శబ్దభవమని ఆంధ్ర లాక్షణికులు.

637. **గోసన** : రూ. గోసనము, గోల, ఘోషము (పి. శకుం. 3-82), చాటించుట (ఆం. భా. 1-114), గోసనపుచ్చు : స్తుతించు (దశకు. 1-7), చాటించు, ప్రకటించు(పైది. 1-9, 1-26), <ప్రా. ఘోసణం, ఘోసణా : ఉచ్చైర్నాదము, ప్రకటనము, చాటించుట, అమాగ. ఘోసణం : ప్రకటన, పా. ఘోసనా : కీర్తి, పొగడిక, స్తుతి, సం. ఘోషణ- : ప్రకటనము, వెల్లడిసేయుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. గోసణె, గోసనె.

గోసనము : చూ. గోసన. చాటింపు (కు. సం. 11-58).

638. **గోసాయి** : చైతన్య మతము నవలంబించిన సన్న్యాసి (కలిదిండి భావ నారాయణకవి కృతమగు విష్ణుపురాణము, 1-16, శ. ర. అను. 71), < ప్రా. ^Θ^గోసామి, సం. గోస్వామిన్ : సన్న్యాసి, భిక్షుకుడు, మరాఠీ. గోసావీ.

క. గోసాయి, గోసావి, మ. గోసాయి, తు. గోసాయి. ప్రాకృతములలో నీరూపము మృగ్యమగుటవలనను, ప్రాచీనాంధ్ర కావ్యములలో ప్రయుక్తము కాకుండుట వలనను, మరాఠీ భాషనుండి తెలుగున సంసర్గ వశమున జేరిన అన్యదేశ్యముగా దీనిని పరిగణించుట యుక్తము.

639. **గోసు** : దూఱు, నింద (హరి. పూ. 5-237), చాటింపు, గోసన (ఆం.భా. 1-114), గోసడఁచు : నిందించు(నిర్వ.2-93), గోసెక్క(గ) జేయు : తప్పుగానెంచు (విరా. 2-98) గోసెక్కించు : స్తుతించు, పొగడు (హరి. ఉ. 10-234), < ప్రా. ఘోస- : ధ్వని, పా. ఘోస- గట్టిగా అఱచు, శబ్దించు, శబ్దము, మా. ఘోస- : అఱపు, శబ్దము, సం. ఘోష- : చాటుట, పలువురతో జెప్పుట.

640. **గౌఁడు** : కల్లుగీత పనివారును, కొన్నితావుల కాపువారును పెట్టుకొను పట్టపు పేరు. 'ఆదికాలపు గౌండ్రనందఱుఁగొనియాడి' (హంస. 2-90), గౌడు గీతములు : కల్లు దింపెడువారి పాటలు (కు. సం. 6-45), < ప్రా. గామఉడ, గామఊడ : గ్రామాధికారి, గ్రామముఖ్యుడు, సం. గ్రామకూట-, గ్రామకూటక- : గ్రామముఖ్యుడు, మరాఠీ. గావడా : గ్రామములోని అధికారి.

క. గవుడ, గాముండ, గావుండ, గౌడ, 'విడియగాముండరుం....' (E. C. VII, SK. 154; c. 685, A. D., also Ind. Anti. XIX, p. 143); త. కవుంటన్, కులము పట్టపు పేరు, కవ్‌టా: గ్రామాధికారి, కవుంటికర్: ముచ్చి పనివారు, మ. గవుంటన్ : పట్టపు పేరు, తు. గవుడె, గౌడె, గౌండె : గ్రామ ముఖ్యుడు, కృషీవలజాతీయుడు. గౌడి, గౌండి: పరిచారిక, కొడగు. గౌడ : కృషీవలుడు, గక్‌డి : పరిచారిక, గ్రామవృద్ధ (> గామ ఉడ్ఢ > గమ ఉండ > గముండ) శబ్దభవమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కానగునని డా. నరసింహయ్యగారి సూచన, GOKI, p. 289. కౌంటికః (కసాయివాడు, పశువులను పట్టువాడు) శబ్దభవము కానగునా యని డా. గాయ్‌గారి ఊహ, HGKI, p. !71. గోండ శబ్దభవమని వై. దీ. 41, పురుషోత్తమ కవీయము, 39. రాష్ట్రకూట > రట్టఊడ > రట్టోడి > రట్టడి > రట్టడ్లు > రడ్లు > రడ్డి > రెడ్డి, చిత్రకూట > చిత్తఊడ > చిత్తోడ > చితోడ్ - (రాజపుత్ర స్థానమందలి ఒక పట్టణ నామము) సాదృశ్యమున గ్రామకూటయే 'గౌడ' గా పరిణత మయ్యెనని భావించుట శ్రేయము, శాస్త్రీయము.

641. **గౌర** : వర్తకుడు, బేహారి (శుక. 1-90, హంస. 1-112), < ప్రా. గఉడ : గౌడదేశ నివాసి, సం. గౌడ -: గౌడదేశము, ఒరిస్సా బంగాళా రాష్ట్రములలోని కొంత భూభాగమునకు గల పేరు, గుడము తయారగు దేశము, ఆ దేశము నందుండు వాడు.

642. **గ్రద్ద** : గృధ్రము (పండితా. పర్వత. 472, ఉ.రా. 6-235), < సం. గృధ్ర-, ప్రా. గద్ధ, గిద్ధ.
చూ. **గద్ధ**.

643. **గ్రస్తు** : గృహస్థు (పురుషోత్తమ కవీయము, 46), < సం. గృహస్థః.
గ్రాము : గ్రహము (కు. సం. 10-17), < సం. గ్రహ-. అమాగ. పా. ప్రా. గహ.

చ-

644. **చక్క** : క్రి. విశ్రా. ఋజువుగా, తిన్నగా (ఆది. 7-202, శల్య. 2-8, పండితా. మహి. 64), విశ. సుందరము (నై. 5-114), ఋజువు, తిన్ననిది (కాశీ. 2-121), ప్రా. సక్కఅ : సంస్కారయుక్తము, అమాగ. జైమహా. సక్కయ. శౌ. సక్కద : సంస్కారయుక్తము, సంస్కృత భాష, సం. సంస్కృత-
క. సక్కద : సంస్కృతభాష.
'చంగ' శబ్దభవమని వై. దీ. 47.

645. **చక్కరవతి** : సార్వభౌముడు (వేంకటేశాంధ్రము, 26), < సం. చక్రవర్తి-, అప. చక్కి : చక్రవర్తి, అమాగ. చక్కవత్తి, చక్కి :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్రవర్తి, జైమహా. చక్కవట్టి : పైయర్థము, ప్రా. చక్కవఇ, చక్కవట్టి, చక్కవత్తి : పై యర్థము, శౌ. చక్కవట్టి.

646. **చక్కి**[1] : వాద్యవిశేషము : (కాశీ. 1-56, ఆము. 4-35), < ప్రా. చక్కి : చక్రాకారవస్తువు, సం. చక్రి-.

647. **చక్కి**[2] : చూ. చక్కియ. పార్శ్వము, వైపు (విక్ర. 8-19), ప్రదేశము, చోటు (నై. 5-16), సమీపము (హరి. 3-51), మార్గము (నీలా. 1-32).

648. **చక్కియ** : రూ. చక్కి.[2] పార్శ్వము (అర. 1-300, హర. 2-20), < ప్రా. చక్కయ : సీమ, గుంపు, సమూహము, అప. చక్క- : గుండ్రనిది, విస్తరించినది. సం. చక్రికా.

649. **చక్కిలము** : మెలిపెట్టి చేసెడు గుండ్రని భక్ష్యవిశేషము (భీమ. 6-58, కాశీ. 7-184, హర. 2-91), < ప్రా. సక్కులి : ఒక మధుర పదార్థము, అమాగ. సక్కులి, సంకులి, పా. సక్ఖలి, సం. శష్కులీ, శక్కులి, శస్కులీ.

క. చక్కలి, చక్కులి, చక్కుళి, చక్లి, త. అక్కులి, అంఃకులి, చంఃకులి, చక్కులి తు. చక్కులి.

650. **చక్కు**[1] : ఆఱు, ఐదునొకటి (అచ్చ.రా.బాల. 127, ఆం.నా.సం. 50, ఆం.భా. 2-306), < ప్రా. ఛక్క. ఛగ్గ : ఆఱు, అమాగ. చక్క: ఆఱు, దుచక్క: ఈరాఱు, పండ్రెండు, సం. షట్క-.

క. చ, చట్టి : ఆఱు, కుఇ. సోట, కువి. సో, చెంచు. ఛె.

651. **చక్కు**[2] : ఖండము, ముక్క (ఉద్యో. 2-11, వరాహ. 4-136), < ప్రా. సక్క, సం. శల్క-.

క. చక్కె, చెక్కె, సక్కె, సెక్కె : కొయ్యముక్క, రాతిముక్క, త. చక్కై cf. **DED**, 2266.

652. **చక్కెర** : పంచదార (సుద. 2-125), చక్కెరబొమ్మ : మనోజ్ఞురాలు తాళ్ళ. 4,33), కండచక్కెర : పటికబెల్లము (భీమ. 1-61), చీని చక్కెర (దశా. 7-265), < ప్రా. సక్కర, సక్కరా : పంచదార, అమాగ. సక్కరా : పైయర్థము, పా. సక్ఖరా : కంకరరాయి, పటిక బెల్లము, సం. శర్కరా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. సక్కరె, సక్రె, సక్కె, త. అక్కారం, మ. చక్కర, తు. చక్కరె, సక్కరె, పర్జి. చక్కర్, ఒరయాన్. సక్కర్ : తీపి.

సంస్కృతమున మాన్‌ఖ్మేర్ భాషనుంచి ప్రతిదేయమని ప్రియదర్శి పండితుని మతము, **J. Przyluski, MSL, xxii, p. 208.**

చచ్చన : చూ. తచ్చన. పరిహాసము (ద్వి.పరమ. 311).

653. **చట్ట :** కవచము (భా.రా.యు.), చర్మము (ప్రబంధ. 153), < సం. శాట-, శాటిక, అప. చట్ట : చాప, అమాగ. సాడ, సాడగ, సాడఅ : ఉత్తరీయము, పా. సాట : గుడ్డ, వస్త్రము, సాటక : మీదిగుడ్డ, చొక్కా, ప్రా. సాడ, సాడగ, సాడిఆ, మరాఠీ. ఛాటీ : కావిరంగు గుడ్డ.

క. చట్టె : రవిక, పాశ్చాత్యులదుస్తులు, త. చట్టై : రవిక, చొక్కా, పాము, కుబుసము, మ. చట్ట : చొక్కా, రవిక, కవచము.

654. **చట్టము :** న్యాయశాస్త్రము, శాసనము (వై.దీ. 48), < ప్రా. సత్థ- : హితోపదేశకగ్రంథము, తత్త్వగ్రంథము, సత్థణ్ణు : శాస్త్రజ్ఞుడు, పండితుడు, అమాగ. సత్థ- : ధర్మశాస్త్రము, సం. శాస్త్రమ్ : ఆజ్ఞ, విధి, సూత్రము, ఆదేశము, హితబోధ, బోధన విధానము.

క. చట్ట : ఉత్తరువు, విధి, నిబంధన, త.మ. చట్టం : పైయర్థము.

655. **చట్టు :** శిష్యుడు, విద్యార్థి (కాశీ. 6-74, 7-180), చట్టుదనము : ఛాత్ర భావము (యయా. 3-113), < ప్రా. ఛత్త- : విద్యార్థి, అభ్యాసి, అప. చట్ట- : శిష్యుడు, దే.ప్రా. చట్ట- : విద్యార్థి, చట్టసాలా : పాఠశాల, బడి. పా. ఛత్త- : విద్యార్థి, సం. ఛాత్త్రః : విద్యార్థి, పండితుడు.

656. **చట్టువము :** గరిటె, దారుహస్తకము (విరా. 1-211, కాశీ. 7-141), < దేప్రా. చటుఅ, చట్టు, చట్టుఅ, చట్టుల : గరిటె, అప. చట్టుయ, సం. చటుక- : కొయ్యపాత్ర.

క. సట్టుగ : గరిటె, త్రెడ్డు, త. చట్టుకం, చట్టువం : పై., మ. చట్టుకం : పై., తు. సట్టి, సట్టుగ : పై., కొడగు. చట్టువ : కొయ్య గరిటె. cf. **DED, 1905.**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

657. **చడికి :** రూ. చలికి. మల్లబంధవిశేషము. < ప్రా. ఛడ్డ, స.క్రి. : త్రోయు, పడద్రోయు, ఛడ్డి, ఛడ్డియ : వెళ్ళగక్కుట, విసర్జించుట, అప. ఛడ్డ-, అమాగ. ఛడ్డ-, ఛడ్డసి : పై., జైమహా. ఛడ్డిజ్జఇ, జైశౌ. ఛడ్డిద, ఛడ్డీ : వాంతి, పా. ఛడ్డేతి : త్రోయు, సం. ఛర్దికా : వమనము, వెళ్ళగక్కుట, నిశ్శ్వాసము. ఛడికి శబ్దభవము కానగునని సూ.ని.

658. **చండి :** పార్వతి, దుర్గ (ఆం.భా. 1-40), మూర్ఖపు పట్టుగలస్వభావము (శల్య. 1-31), చండితనము : మొండితనము (విరా. 5-186), < ప్రా. చండీ : పార్వతి, సం. చండీ.

నామము తుది దీర్ఘమునకు హ్రస్వము వచ్చుట వైకృతత్వమునకు ముఖ్య లక్షణము కాకపోయినను, ఇచట దంత్యత ప్రధానముగాగొని వైకృతముగా ప్రదర్శితము.

659. **చదర :** సమచతురశ్రమై కూర్చుండుట కుపయోగించెడు చిన్నచాప < సం. చతుర-, ప్రా. చఉర-.

క. చదర, చమర : చతురశ్రము.

660. **చదరంగము:** ఒక విధమగు ఆట (కువల. 4-10, చంద్ర. వి. 2-61), < సం. చతురంగం : రథ గజ తురగ పదాతులను చతురంగబలము, ప్రా. చఉరంగ-.

క. చదరంగ, చదురంగ : ఒకవిధమగు ఆట.

661. **చదరము**[1] : సమానమైనది (ఉ. హరి. 3-128), చదునైనది (భాగ. 5-155), చతురశ్రము, చౌకము < సం. చతురశ్రం, ప్రా. చఉరంస : చతుష్కోణము.

క. చదర : చౌకము, త. మ. చతురం : పై.

చదరము[2] : చూ. చదురు.[1] సులువు (ద్వి.హరిశ్చ.పూ.పం. 1600).

662. **చదలము :** దండువిడియుచోటు (జై. 2-106, ఆం. భా. 2-194), దండు (ఉ. రా. 7-77), < ప్రా. సద్దలం, సం. శాద్వలం : పచ్చికబీడు.

663. **చదలు :** ఆకాశము (ఆది. 8-10), స్వర్గము (చంద్ర. 1-141), < ప్రా. సద్దాల : శబ్దించునది, సం. శబ్దాల- : నాదవంతము శబ్దము ఆకాశతత్త్వము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

664. **చదికె** : కటాసనము, చదర (ఆం. భా. 2-165), < సం. చతురికా : సమచతురశ్రమై అతిథులు కూర్చుండుట కేర్పఱిచిన అంగణము, ప్రా. చఉరియా, చవురీ : వివాహమండపము.

665. **చదుకము** : నాలుగు మార్గములు కలియుదారి, చతుష్పథము (సభా. 1-147, 1-150), < శౌ. చదుక్కం : చతుష్పథము, అప. చఉక్క-, ప్రా. చఉక్కం: పై. ముంగిలి, పా. చతుక్క : చతుష్పథము, సం. చతుష్క-: నాలుగింటి సముదాయము, చవికె.

క. చవుక, చౌక, త. చతుక్కం.

666. **చదుర** : చాతుర్యముకలస్త్రీ (కళా. 1-77), చదురాలు : పై. (కు. సం. 9-88, ద్వా. 8-166), చూ. చదురు.

667. **చదురు**[1] : రూ. చదరము. చాతుర్యము, నేర్పు (నిర్వ. 1-7, ఉద్యో. 1-306) నిపుణము, చతురము (అను. 3-278, దశకు. 5-14), చతురోక్తి (సకలనీతి. 2-186, భాగ. 10. పూ. 1072), చదురుఁడు: చతురుడు, నేర్పరి (పండితా. పురా. 113, హరి. ఉ. 9-29, భో. 4-122), చదురుదనము : చతురత్వము (దశకు. 6-89), < శౌ. చదుర-: నేర్పు, అమాగ. చఉర- : నైపుణ్యము, నేర్పు, పా. చతుర-, ప్రా. చఉర-, సం. చతుర-.

క. చదుర, చదురు, చదురె, చెదురు :నేర్పు, చదురతన : చతురత్వము, తు. చదుర.

668. **చదురు**[2] : ఆస్థానము, కొలువు (విక్ర. 2-44), గద్దె, సింహాసనము (రసిక. 1-68, పార్వ. 5-113), వివాహోద్యుత్సవములందు జరిగించు ఆటకచ్చేరి, < సం. చతుర-: నాలుగు మూలలు గలది.

తు. సదరు: గద్దె, సింహాసనము, చాప, కంబళి.

'సదః' శబ్దభవము కానోపునని సూ. ని. సూచన.

669. **చను** : రూ. చన్ను. స్తనము (సభా. 1-145, కు.సం. 7-13), చనుఁగప్పు : పయ్యెద (మను. 3-31, కళా. 5-114), చనుఁగవ : స్తనద్వయము (ఆది. 3-38, కు. సం. 8-9), చనుఁబాలు : మానుషీ స్తన్యము (దశా. 9-182), చనుమొన : చూచుకము (పండితా. మహి. 137),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

< ప్రా. థణ- : చన్ను, అప. సిహిణ, అమాగ. థణ : చన్ను, పొదుగు, పా. థన- : స్తనము, పొదుగు, థనముఖ : చనుముక్కు, థనక: బాలికాకుచము, శౌ. థణ-, సం. స్తన-.

670. **చంపకము** : రూ. సంపంగి, సంపెంగ. చంపక వృక్షము (కు. సం. 4-49), సంపెంగపూవు (యయా. 2-88, 4-26), < సం. చంపకః, అమాగ. చంపగ, ప్రా. చంపగ, చంపయ, బౌసం. చణ్పక, మరాఠీ. చాంఫా.

క. చంపక, సంపగె, సంపిగె, సంపెగె, త. చణ్బకమ్, చెణ్బకమ్, మ. చంపకమ్, తు. సంపగె, సంపిగె, సంపయి, కొడగు. సంపిగె.

సంస్కృతము నందలి 'చంపక' శబ్దము ద్రావిడ భాషల నుండి ప్రతిదేయమని Kittel, No. 97, Gundert, p. 518, Burrow, TPS, 1946, 17; BSOAS, 16, 366; DED, 1915.

అరబ్బీ పదమో, పహ్లవీ పదమో కానగునని కులకర్ణి, 275.

671. **చందమామ** : చంద్రుడు. 'చంద్రముండను పేరు చందమామ' (కావ్యా. చూ. 9-15), 'చంద్రమశ్శబ్దమునకును జందమామ' (సర్వలక్షణ సార సంగ్రహము, 1-30), చందమామ (నై. 8-171, క్రీడా. 57, పారి. 2-96), శ్లేషవాచకము (శుక. 1-226, ఆం. భా. 3-15), చందమామ పులుఁగు : చకోరము (సరస. 2-86), < ప్రా. చందమ-, చందిమ-, చందిమా : చంద్రుడు, అప. అమాగ. పా. చందిమా : చంద్రుడు, సం. చంద్రమస్.

క. చంద, చందప్ప, చందమామ, చందు.

'చందు + మామ = చందమామ' అను రీతిలో జన ప్రవాదమును దీని నిష్పాదనమున జతపడి యుండుటయు సంభావ్యమే.

672. **చందము**[1] : రూ. చందు.[2] అందము, మనోజ్ఞము (విరా. 2-52), రీతి (శాం. 1-332), రూపము (శాం. 4-387), ప్రకారము (హరి. పూ. 1-46), మర్యాద (ఇందు. 3-72), < ప్రా. ఛంద- : అభిలాష, అభిప్రాయము, అధీనత, సం. ఛంద- : మనోహరము, మూర్తి, రూపు, సంతోషము, అభిలాష.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. చంద : మనోహరము, యుక్తము, అందము, రూపము, ఆకృతి, రీతి, త. చంతమ్ : అందము, ఆకృతి, ప్రవర్తన, మ. చంతమ్ : పై., తు. చంద.

cf. DED. 1921.

673. **చందము**[2] : ఛందస్సు (కవిజనా. అవతారిక, 5, కళా. 1-8), < ప్రా. ఛంద-, అమాగ. ఛంద-, సం. ఛందస్.

క. చంద.

674. **చందిరిక** : వెన్నెల (వై. ది. 47), సం. చంద్రికా : వెన్నెల, ప్రా. చంఇఅ : చంద్రప్రభ.

క. చంఇరిక.

675. **చందు**[1] : చంద్రుడు (ఉ.రా. 6-77, ఆం.భా. 1-77), మాసము, నెల (సాం. ని. దేవ. 20), చందునయ : చంద్రుని తండ్రి, సముద్రుడు (సాం. ని. దేవ. 17). చందురా : చంద్రకాంతమణి (ఉ. రా. 4-172), < ప్రా. చందో : చంద్రుడు, అమాగ. పా. చంద-, ఛందాలిక. య్చందు : చంద్రుడు, చంద్రః.

క. చందు.

676. **చందు**[2] : చూ. చందము[1]. హితము, పథ్యము (నిర్వ. 4-65), అందము, ఒప్పు (శశాం. 1-46).
ప్రా. సుందేరం, సం. సౌందర్యమ్- మూలములై యుండునని సూ. ని. యూహ.

677. **చందురము** : చూ. చెందిరము. సిందూరము, చందురకావి : సిందూర వర్ణము (పండితా. పర్వత. 308, మను. 6-5), రక్తవస్త్రము (ప్రబంధ. 272)

678. **చందురుడు** : చంద్రుడు (కు. సం. 5-147, నిర్వ. 5-117, ఉద్యో. 2-107, అర. 7-343, కేయూ. 4-159), < సం. చంద్రః (సంస్కృతభవమని చెంకయ్య వ్యాకరణము, పు. 14), అప. చంద్రు, అమాగ. పా. చంద-, మరాఠీ. చంద్ర, చాంద, బంగాళీ. చందర.
క. చందిర, కొడగు. చణ్ణరో, ఒరయాన్. చందో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చందువ : చూ. చందువా. మేలుకట్టు (రుక్మాం. 4-35, శశాం. 3-104).

679. చందువా : రూ. చందువ. మేలుకట్టు, వితానము (అని. 1-57), < ప్రా. చందఅ : చంద్రుడు, చంద్రసంబంధి, చందాఅవ, చందాయయ : వితానము, ఆచ్ఛాదన విశేషము, మరాఠీ. చాందవా : వితానము, నేపాలి.

చందువా : వై., సం. చంద్రాతపః : మేలుకట్టు, వితానము.

'చంద్రోదయ' శబ్ద సంబంధియని సూ.ని.

చంద్రము : చూ. చెందిరము. సిందూరము (ఉ. హరి. 3-86, ఆము. 1-39), చంద్రకావి : సిందూరవర్ణము (రామా. 1-169), సిందూర వర్ణముగల వస్త్రము (రాజ. చ. 2-164).

చన్ను : చూ. చను- కుచము, స్తనము (ఆది. 3-27, ఆం. భా. భూ. 121, పండితా. పర్వత. 407), చన్నుగవ : కుచద్వయము (కు. సం. 4-115), చన్నుఁబాలు : మానుషీ స్తన్యము (కర్ణ. 2-47).

680. చప్పరము : రూ. చప్రము. కాయమానవిశేషము, పందిరి (కు. సం 6-97, అశ్వ. 3-149), గుడారము, పటగృహము (సౌ. 1-147), నృత్యాది వినోదములకై యెత్తుగాగట్టిన మంచె (హర. 5-6, విజయ. 1-15), దేవతావిగ్రహములనుంచి ఊరేగించుటకై యేర్పఱచిన కప్పుగల కట్టడము, చప్పర మంచము : పందిరిమంచము (వసు. 4-78) < ప్రా. ఛప్పర, అశోక ప్రా. చతాలి (కాల్సి), చత్పారో (గిర్నార్), మరాఠీ. ఛప్పర్ : పందిరి, బంగాళి. ఛాపర్ : చప్పర మంచము, నేపాలి. ఛప్పర్ : పైకప్పు. సం. ఛత్వరః : ఇల్లు, లతా మంటపము.

క. చప్పర : పందిరి, మంచము మీది మేలు కట్టు, త. చప్పరం : వై., మ. చప్పరం, చప్రం : వితానము, పందిరి, తు. చప్పర, తొద. సొపొర్శ్మ : పందిరి.

చప్రము : చూ. చప్పరము. పందిరి (ఉ. హరిశ్చ. 4-64).

చమట : చూ. చెమ్మట. స్వేదము (నవనా. పు. 145).

681. చరిది : వ్రక్కు రోగము (ఆం. భా. 2-127), < సం. ఛర్దిః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

682. **చలము** : అభినివేశము, పట్టుదల (ఆది. 8-282, కు. సం. 11-122, నై. 4-75), మాత్సర్యము (సారంగ. 3-66), చలపకారము : మాత్సర్యము (కాశీ. 7-37), చలమరి : మాత్సర్య శీలుడు (వసు. 3-112), చలముకొను : పట్టుపట్టు (మహా. 54), < ప్రా. ఛల- : కపటము, వ్యాజము, అసత్యము, అమాగ. ఛల- : పై., పా. ఛల-, సం. ఛలం : మోసము, యుక్తి, అసత్యము, వ్యాజము, శాఠ్యము.

క. చల : పట్టుదల, ఆత్మ విశ్వాసము, చలగార : పట్టుదలగలవాడు.

చలాడము : చూ. చల్లడము. సగము తొడవరకు తొడిగికొనెడు లాగు, అర్ధోరుకము (చంద్రా. 2-38).

చలికి : చూ. చదికి. మల్లబంధ విశేషము (విరా. 2-15).

683. **చల్లడము** : రూ. చలాడము, చల్లాడము. అర్ధోరుకము (కు. సం. 11-200, సౌ. 1-177, పండితా. పర్వత. 436), < ప్రా. చల్లణగ : జఘనాంశుకము, కటివస్త్రము, చండాతకం : లంగా, సం. చలనక : లంగా, చండాతక : పై.

క. చలణ, చల్లణ, చల్ణ, చొల్లణ, చొల్ణ, చణ్ణ, త. మ. కల్లటమ్, తు. చల్లణ, చల్లన, చల్లాన.

చల్లాడము : చూ. చల్లడము (బిల్హ. 3-34, ఆం.భా. 2-158).

చవిక : చూ. చవికె (చంద్ర. 5-160).

684. **చవికె** : రూ. చవిక. నలుచదరముగా కట్టబడిన మండపము, చతుష్కము (హర. 4-78, కళా. 1-5), < ప్రా. చఉక్కియా : అంగణము, చౌకము, శౌ. చదుక్కిఆ: పై.

చవితి : చూ. చవుతి. చతుర్థి, నాల్గవతిథి (అను. 3-161), చవితి చందురుఁడు : చతుర్థినాటి చంద్రుడు (పాండు. 3-11).

685. **చవిరె** : రూ. చవిరె. చవికె (ఆం.భా. 2-14), < ప్రా. చఉరయ-: రచ్చచావడి, చఉరియా, చఉరీ : వివాహమంటపము, సం. చతురికా.

చవిరె : చూ. చవిర (హంస. 2-75).

686. **చవు** : రూ. చౌ-. నాలుగు. చవుకట్టులు : ముత్యములు మొదలగునవి నాలుగు చేర్చి కట్టిన పోగులు (రా.వి. 2-39), చవుదంతి : ఐరావతము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ఆము. 4-154), చవువీధి: శృంగాటకము (చంద్ర. 1-64), చవుసీరి: ఎనుబదినాలుగు (సారంగ. 2-74), < ప్రా. చఉ.: నాల్గు, అమాగ. చఉ, సం. చతుః.

687. **చవుకము :** రూ. చౌకము. నలుచదరమగు మండపము (బసవ. 3, పం. 680), సమమైన నాలుగు మూలలు గలది (వైజ. 1-87), 'చవుకము....' (ద.హి.శా. 10, పు. 322, క్రీ.శ. 1429), < ప్రా. చఉక్కం, చఉగ, అప. చఉక్కం, అమాగ. జైమహా. చఉక్క, పా. చతుక్క-. శౌ. చదుక్కం, సం. చతుష్క-.

క. చవుక, చౌక, త. చతుక్కం, చవుక్కం.

688. **చవుతి :** రూ. చవితి. నాల్గవతిథి (హరి.పూ. 2-134, శివరా. 4-25), < ప్రా. చఉత్థ, చఉత్థి, చఉత్థీ, చోత్థీ: చతుర్థి, అప. చోత్థీ: పై., అమాగ చఉత్థీ: పై., జైమహా. చఉత్థీ, చొత్థీ, పా. చతుత్థీ, మా.శౌ. చదుత్థీ, సం. చతుర్థీ.

క. చవుతి, చౌతి, తు. చౌతి.

చా—

689. **చాగము :** ఈవి, దానము (విరా. 1-67, దశకు. 1-70, ద్వా. 5-36), చాగకాఁడు : కుబేరుడు (అచ్చ. రా. యు. 496), < ప్రా. చాగ- : త్యాగము, దానము, అప. చాఅ, అమాగ. చాఅ, చాగ, చాయ, చిఆఅ, జైమహా. చాఅ, చాయ, పా. చాగ- : ఈవి, దానము, వదలుట, విసర్జించుట, సం. త్యాగః.

క. చాగ. చూ. తేగము.

690. **చాగి :** త్యాగశీలుడు, దానపరుడు (భా.రా.కి. 592, ద్వా. 1-72), < ప్రా. చాగి : వదాన్యుడు, దాత, అమాగ. చాగి, జైమహా. చాఇ : త్యాగి, పా. చాగిన్ : విసర్జించుట, దానమిచ్చుట, సం. త్యాగి-.

క. చాగి : దాత.

691. **చాడి :** కేశపాశము, కొప్పు (అ.మ.క. 1-49), < ప్రా. చడ- : జుట్టు, జుట్టుముడి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

692. **చాన(పి)** : కలయంపి (ఆం. భా. 2-23, సహదేవవి. 1-12), < ప్రా. ఛగణం, ఛాణం, ఛాణీ : గోమయము, ఆవుపేడ, సం. ఛాగణ-, ఛగణ- : ఎండిన ఆవుపేడ, ఏరుపిడుక.
త. మ. చాణకమ్, చాణమ్, చాణి : ఆవుపేడ, కొడగు. చాణ : పైయర్థము. చాన + పి, క.త.మ.తు.తె. - పీ : మలము.

693. **చామ[1]** : యువతి (మా. 185), స్త్రీ, ఆడుది (కేయూ. 1-36, నృ. 2-75), భార్య (ద్వి. నల. 1, పం. 136), < ప్రా. సామా : స్త్రీ, సుందరి, తరుణి, అమాగ. సామా : నల్లనిదేహచ్ఛాయగల ఆడుది, పా. సామ : అందమయినది, సం. శ్యామా : సౌందర్యవతి. దేశ్యమని కాంబెల్, 228.

694. **చామ[2]** : సస్యవిశేషము, ఒకానొక పైరు (ఆం.భా. 2-235), చామలు: ధాన్య విశేషము (జై. 4-95, హంస. 4-127), < ప్రా. సామయ, సామాగ, సామాయ : ధాన్య విశేషము, అమాగ. సామగం, సామా, సామాయ : చామగడ్డి, పా. సామాక, నేపాలీ. సామా : వరిపైరులో నొకానొక కలుపు మొక్క, మరాఠీ. సావా. బంగాళి. సామా, సం. శ్యామకః, శ్యామాకః.
క. సామె. సావె. త. ఇయాకమ్, చామై, మ. చామ, తు. సామె, సావె, పర్జి. చామ.

695. **చామన** : నల్లనిది, కృష్ణము (ప్రబంధ. 149), పసరు చాయ (సాం. ని. స్థా. 60), చామనచాయ : నలుపు, కృష్ణవర్ణము (మను. 6-102), శ్యామ వర్ణము (ఆం. భా. 1-108), < ప్రా. సామల : శ్యామలము, కృష్ణవర్ణము, సామలయ : నల్లని రంగు గలది, సామలిల : నల్లనగుట, అప. సామల, అమాగ. సామల : నలుపు, పా. సామ : నలుపు, నేపాలీ. సాంవలో, సాంవులో, మరాఠీ. సావళా,సాంవళా,సం. శ్యామలమ్ : నలుపు, నల్లనిది.క. చామ, సామ, సామె, సావె : నలుపు,నల్లనిది,ముదురునలుపు, ఆకుపచ్చ,త. చామళమ్,చియామళమ్,యామళమ్ : ఆకుపచ్చ,ముదురాకు పచ్చ.

చామంతి : చూ. చేమంతి (రాధామాధవము, 4-154).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

696. **చాయ** : రంగు, వర్ణము (ఆవి. 7-98, విరా. 4-86), కాంతి (కు.సం. 6-146), నీడ (భా.రా.యు. 2378, దశా. 1-270), మార్గము (కాశీ. 1-21), ఋజుభావము (నా. పంచ. 1-294), అన్యాపదేశము (పారి. 1-88), పోలిక (వసు. 3-113), విధము (కృష్ణ. 3-43), స్థలము (ఉ. రా. 4-166), సమీపము (దశా. 3-8), సూర్యుని భార్య, ఛాయా దేవి (పారి. 1-24), వేళ (దశా. 2-179), చాయపట్టి : ఛాయపుత్రుడు, శని (నై. 3-72), చాయవాఱు : పొడసూపు (శివరా. 3-71), < ప్రా. ఛాయా, ఛాహా, ఛాహియా, ఛాహీ : నీడ, ప్రతిబింబము, కాంతి, అమాగ. ఛాయా, జై.మహా. ఛాయా, మా.శౌ. ఛాఆ, సం. ఛాయా.

క. చాయ : రంగు, నీడ, త. చాయ, చాయమ్, మ. చాయమ్ : రంగు, తు. చాయ, చాయె : నీడ,వర్ణము,రంగు,ఒరయాన్. ఛయా,ఛయ్ : నీడ.

697. **చారు** : మిరియములు లోనగు సంభారములు చేర్చి కాచిన చింతపంటి రసము (హర. 2-31), సల్లచారు (పైవి. 2-121), తియ్యచారు(ఉ.రా. 5-289), < ప్రా. సార-, అమాగ. పా. సార-, సం. సార-.

క. చాఱు, సాఱు, త. చాఱు, చేఱు, మ. చాఱు, తు. చాఱు, సాఱు. దేశ్యమని బరో, Dravidian Studies, VI, p. 144, DED, 2050. 'చాఱు' సాధువని దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు, సాహిత్య సమీక్ష, పు. 19, 'చారు' సాధువని రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారు, భారతి, 1956, జూలై. పు. 34, దేశ్యమన్నచో శకటరేఫ ఘటితము సాధువు. తద్భవ మయినచో సాధురేఫ ఘటితము సాధువు. శకటరేఫ ఘటిత మనుటకు నిర్ధారక ప్రయోగములు మృగ్యము.

698. **చాళియము** : రూ.చాళె,చాళెము. జాళె,జాళెము,గతిలాఘవము,మల్లబంధ విశేషము (పండితా. మహి. 179), < ప్రా. చాలియ : కదలించునది, సం. చాలిత- : చలింపజేయబడినది, జల్లింపబడినది, జాడింపబడినది.

క. చాళియ : గతిలాఘవము.

చాళె : చూ. చాళియము (ఉ. హరి. 4-256).

చాళెము : చూ. చాళియము (పండితా. పర్వత. 435).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చి-

699. **చికినము** : చాయవక్క, వన్నెగల పోకచెక్క (వై. దీ. 50), < ప్రా. చిక్కణ-, చిక్కిణ- : స్నిగ్ధము, నిబిడము, దుర్భేద్యము, సం. చిక్కణం : పోక, పోకకాయ, చిక్కణీ : పోకచెట్టు, పోకకాయ.

700. **చిక్క**: చిక్కనిది, సాంద్రము (సారంగ. 3-195), చిక్కని : కఠినము, గట్టిది (ఆది. 3-38), చిక్కని మేను : దృఢమైన శరీరము (విరా. 1-156). చూ. చిక్కన.

701. **చిక్కన** : స్థైర్యము (ఆది. 6-203), స్నిగ్ధము (ఆం. భా. 2-252), < ప్రా. చిక్కణ- : స్నిగ్ధము, బిడము, సాంద్రము, దుర్భేద్యము,సం. చిక్కణ- : చిక్కనైనది, తళుకైనది, మసృణము.
క. చికణ, చికిణ : గట్టిది, దృఢమైనది.

702. **చిక్కము** : ఉట్టి (పండితా. దీక్షా. 221, హరి. పూ. 5-252, భాగ. 10, పూ. 495), వలవలె త్రాళ్ళతో నల్లి పశువులమూతికిదగిలించెడు బంధన సాధనము (శుక. 2-545), తోలుతోగాని దారముతోగాని యల్లిన కన్నుల సంచి (అ. మ. క. 1-పు. 49), ఒక రకమయిన వల (ఆం. భా. 2-293), < ప్రా. సిక్కగ, సిక్కయ, సిక్కిఆ : ఉట్టి, అమాగ. సిక్కఅ, సిక్కగ, సిక్కయ : ఉట్టి, పా. సిక్కా : దారము, త్రాసుయొక్కదారము, ముత్తాసిక్కా : ముత్యాలసరము, నేపాలీ. సికో, బంగాళీ. సిక్, సికా, ఒరియా. సికా, మరాఠీ. సికేఁ, సం. శిక్యమ్ : ఉట్టి, కావడి ఉట్టి.
క. చిక్క, త. చిక్కమ్, తు. సిక్క.

703. **చిగురు** : వృక్షవిశేషము, మునగవలె చేవలేనిదై, చింతాకు వంటి ఆకులు గల బొండుమాను (మను. 1-50, వసు. 3-173), < సం. శిగ్రు, శిగ్రుక : వృక్షవిశేషము, ప్రా. సిగ్గో, పా. సిగ్గు-.
క. చిగురు.

704. **చిట్టు**[1] : కల్పితము (పురుషోత్తమ కవీయము. 50), < ప్రా. సిట్ఠ-: రచితము, నిర్మితము. సం. సృష్ట-: పై.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

705. **చిట్టి²** : ఆశ్చర్యము, అద్భుతము (నిర్వ. 7-99, పండితా. పర్వత. 398, అర. 5-223, ఉ. హరి. 6-5), < ప్రా. చిత్త : చిత్రము, విస్మయము, అమాగ. చిత్తం : పై., సం. చిత్ర-.
'చిట్టలు' అని సూ. ని. ఆరోపము.

706. **చిట్టి³** : పనసలోని వాక్యముల క్రమము జ్ఞప్తికి వచ్చుటకై చేర్పబడిన యందలి పదముల వరుస (సూ. ని.), < ప్రా. సిట్ఠ : కథితము, ఉక్తము, ఉపదిష్టము, సం. శిష్ట- : ఉపదిష్టము.

707. **చిట్టకము** : రూ. చీటకము, చీటము. లీల, క్రీడ (ఉ. హరి. 2-184), పరిహాసము (పి. శకు. 2-77), కపటము, బూటకము (ఆము. 2-59), శృంగార చేష్ట (యయా. 5-147), చిట్టకపుఁదనము : పరిహాసము (రామా. 4- 167), < సం. చేష్టక- : ఉద్యమించుట, ప్రయత్నించుట, ప్రా. చిట్ఠ-, చిట్ఠా, చిట్ఠణం : చేష్ట, ప్రయత్నము, అమాగ. చిట్ఠా : హస్త విన్యాసము, చెట్ఠా, లేక సం. సృష్టక- ?

708. **చిత్త** : చిత్రా నక్షత్రము. ఒక కార్తె పేరు (ఆను. 2-378), చిత్త జల్లు : చిత్తకార్తెలో కురియు డబ్బాటు వాన (భా. రా. యు. 1052), < ప్రా. చిత్తా : నక్షత్ర విశేషము, అప. అమాగ. చిత్తా : పై., పా. చిత్త : చైత్ర మాసము, చిత్రా : ఒకానొక నక్షత్రము.
క. చిత్తె : పదునాల్గవ నక్షత్రము, మ. చిత్తిర : పై.

709. **చిత్తరము** : రూ. చిత్తరువు². ఆశ్చర్యకరము (ఇందు. 5-20, దశా. 9-232, కాశిం. 1-85), < సం. చిత్రం : ఆశ్చర్యకరమైనది, ప్రా. అమాగ. చిత్తం : విస్మయము, ఆశ్చర్యము.
క. చిత్తర :అద్భుతము, ఆశ్చర్యము, తు. చిత్తిర, చిత్ర: కుతూహలము, అరుదు, ఆశ్చర్యము.

చిత్తరు : చూ. చిత్తరువు¹ (చంద్ర. 3-124).

710. **చిత్తరువు¹** : రూ. చిత్తరు, చిత్తర్వు. చిత్రిత ప్రతిమ, పటాదులయందు వ్రాసిన రూపము (కు. సం. 5-3, ఉ. హరి. 1-60), చిత్రములు వ్రాయుటకుపయోగించు పటము మొ. (భా.రా.అర. 2-33), చిత్తరించు, స. క్రి. : చిత్తరువు వ్రాయు (పండితా. దీక్షా. 60), < సం. చిత్ర-:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్తరువు, ఆలేఖ్యము, అమాగ. చిత్తం : చిత్రము, బొమ్మ, ప్రా. చిత్తం: పటము, చిత్తరువు, చిత్తఅర-, చిత్తగర- : చిత్రకారుడు, మరాఠీ. చితరణే, చితారణే : చిత్తరువులుగీయు, చితారీ : చిత్రకారుడు. లేక ప్రా. చిత్తాఆర, సం. చిత్రకార- : చిత్రింపబడినఆకృతి, చిత్రము.

క. చిత్తర, చిత్తార : చిత్రము, తు. చిత్తిర, చిత్ర : చిత్రము.

చిత్తరువు² : చూ. చిత్తరము. ఆశ్చర్యకరము (సారంగ. 1-78).

చిత్తర్వు : చూ. చిత్తరువు¹ (విజయ. 3-201).

711. **చిత్తిని** : చిత్రిణి, స్త్రీజాతులలో నొకటి (ద్వా. 1-216), < ప్రా. చిత్తిణీ, సం. చిత్రిణీ : ఆలంకారిక మతముననుసరించి చేసెడు స్త్రీజాతి భేదము.

క. చిత్తిని : నేర్పరియగు ఆడుది.

చిదమిద : చూ. సదమదము. నలగినది (చిత్రభా. 6-68).

712. **చిదుర** : అత్యల్పము (ఉద్యో. 2-161), సూక్ష్మఖండము (శాంతి. 4-443) సం. ఛిదుర- : ఖండించుట, వేఱుచేయుట, నరించుట, రూపలుట. cf. DED, 2083.

713. **చిదురుప** : రూ. చిదుర్ప, చిద్రుప. చిన్నముక్క (ద్రో. 5-221) చూ. చిదుర.

చిదుర్ప : చూ. చిదురుప (భో. 5-22).

చిద్రుప : చూ. చిదురుప (ఉ. హరి. 4-109).

714. **చింత** : తింత్రిణీవృక్షము (పండితా. పర్వత. 294, ద్వా. 3-157), చింతపండు (ద్వా. 3-156, ఆము. 2-98), చింతాకు (కాశ. శ. 3), '....చింత్తమానును....' (ద.హిం.శా. 10, పు. 122, క్రీ.శ. 1185), < ప్రా. చించా, పా. చించా, సం. చించా.

త. ఇంతమ్, చింతమ్, కొలామీ. సింతా, నాయికీ. శిత్త, గోండీ. సిత్తా, ఒరయాన్. చితీ.

సంస్కృతపదము ద్రావిడ భాషామూలకమని Kittel, 98; Kula Karni, 278; T. Burrow, BSOAS, 379; DED, 2086.

715. **చిందము** : శంఖము (విరా. 4-149, ఉద్యో. 1-222), < ప్రా. చింధం : గుర్తు, సంకేతము, సం. చిహ్న-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

716. **చిందియ :** రూ. చిందె. జెట్లుమొదలుగువారు పెట్టుకొనెడు నొకవిధమైన కుళ్ళాయి (పండితా. మహి. 279), < ప్రా. చింధియ : చిహ్నితము, చిహ్నయుక్తము, చింధం : లాంఛనము, ధ్వజము, పతాకము, సం. చిహ్నిత.

చిందె : చూ. చిందియ (ఉ.హరి. 4-213).

717. **చిన్నియ :** రూ. చిన్నె. విలాసచేష్ట (మల్లభూ.శృం. 2, నీలా. 2-92), < ప్రా. చిణ్హియ : గుఱుతిడఁబడినది, వాతముద్ర మున్నగునవి వేయబడినది, చిణ్హం : గుర్తు, లాంఛనము, అప. అమాగ. మా. శౌ. చిణ్హ-, సం. చిహ్నమ్ : గుర్తు, లాంఛనము, ముద్ర, పతాకము, చిహ్నిత- : గుర్తిడబడినది.

క. చిన్న, చిన్నె, మ. చిన్నమ్, ఒరయాన్. చిన్హా.

చిన్నె : చూ. చిన్నియ. గుఱుతు, లక్షణము (భా.రా.కి. 196), విలాసభావము (ఉ.రా. 1-319, అని. 2-132), అందము (దశా. 7-149), కళంకము, లాంఛనము (చంద్రి. 6-39), నఖ దంత క్షతాది చిహ్నములు (శుక. 4-24).

718. **చిప్ప :** నత్త మున్నగు కొన్ని జంతువులపై పెంకు, శంబూకము (రం. రా. యు. పు. 307, భాగ. 8-55) ముక్క, తునుక (రం. రా. యు. 359. వే. పంచ. 3-80), ముత్యపుజిప్ప, శుక్తి (కేయూ. 4-32, ఆము. 2-3, రత్న. 43), మద్యము మున్నగునది త్రాగుటకుపయోగించు పాత్రము (నృ. 3-93), బ్రహ్మాండము కొబ్బెరకాయ మున్నగువాని అర్థభాగము (కాశీ. 1-112), చిప్పయాకారముగానుండు శరీరములోని యెముక (భాగ. 8-55), తాబేటి వెన్నుపెంకు (మను. 4-31, ప్రభా. 2-64), చేపమీది పొలుసు, శల్కము (పాండు. 3-167), < ప్రా. సిప్పి : శుక్తి, అప. సిప్పి : ముత్యముపుట్టుతావు, అమాగ. సిప్ప, సిప్పి, పా. సిప్పీ : ముత్యపుచిప్ప, సిప్పికా, సిప్పిపుట : పై., ఒరియా. సిప : గుల్ల, బీహారీ. సీపీ, హిందీ. సీప్, సీపీ, పంజాబీ. సిప్పీ, సింధీ. సిప, గుజరాతీ. సీప్, మరాఠీ. సీప్, సీంప్, నేపాలీ. సిపి : పై., సం. శిల్ప- లేక శ్రిపే. (ద్వివచన) చెక్కిళ్లు, పెదవులు, శింబ- : పైపెంక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. చిప్పు, చింపి, చింపె, సిప్పు, సింపి, సింపు, సింపె : ముత్యపు జిప్ప, చిప్ప, త. మ. ఇప్పి, చిప్పి, తు. చిప్పి, లిప్పి, సిప్పి, సీపి : ముత్యము, ముత్యపుజిప్ప, కొబ్బెర చిప్ప, మఱియాగోండీ. సిపి.
తద్భవమని గోదవర్మ, 200, **Tamil Lexicon**, 297.
దేశ్యమని **Kittel**, 611; **Burrow, BSOAS, XII**, 395; **DED** 2089.

719. **చిప్పె** : కుట్టుపనిచేయు వాడు, దర్జీవాడు (ఆం. భా. 2-282), చిప్పెవారు (హంస. 3-28) '....చిల్పి....' (ద.హిం.శా. 10, పు. 209, క్రీ. శ. 1261), < ప్రా. సిప్పి, సిప్పిఅ, సిప్పీ : శిల్పి, కళాకారుడు, అమాగ. సిప్ప : కళ, చేతిపని, సిప్పి, సిప్పియ. కళాకారుడు, చిత్రకారుడు, జైమహా. సిప్ప : శిల్పము, సిప్పి : శిల్పి, పా. సిప్ప : శిల్పము, సిప్పిక : శిల్పి, కళాకారుడు, శౌ. సిప్పి : శిల్పి, సం. శిల్పిన్.
క. చిప్పిగ, చింపిగ : దర్జీ, శిల్పి, కళాకారుడు, తు. చిప్పియన్ : పై., మ. చిప్పమ్ : అందమైన దృశ్యము, తు. చిప్పిగె : దర్జీ.
దేశ్యమని పూర్వాంధ్ర నిఘంటువులు, కాంబెల్, 232, శ. ర. ఆంధ్రవాచస్పత్యము, 1186.

720. **చిల్ల**[1] : బాణాగ్రమున చెవివలె వంకరగా నుండు ములికి (శాంతి. 2-421), < ప్రా. చిల్ల, సల్ల, సిల్ల : అస్త్రవిశేషము, పా. చిల్లక : మేకు, గూటము.

721. **చిల్ల**[2] : సిహ్లము, ధూప ద్రవ్య విశేషము, చిల్లమడ్డి : అందుగు బంకతో జేసెడు ధూపద్రవ్యము (సూ. ని.), < ప్రా. సిల్హగం : గంధ ద్రవ్య విశేషము, సం. సిహ్ల, సిహ్లక, సిల్హక.

722. **చిల్ల**[3] : సిద్ధకము, వృక్షవిశేషము (ఆం. భా. 2-66), < ప్రా. సిల్లయ, సం. సిద్ధక.

723. **చిల్లి** : తూటు, రంధ్రము (వైజ. 3-123, ఆం. భా. 1-145), చిల్లులు పుచ్చు, స. క్రి. : తూటులు పడజేయు, చిల్లులు పడజేయు (ఆము. 2-13), చిల్లులు వోపు, అ. క్రి. : తూటులు పడు (నై. 4-24, కాశీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4-270), < ప్రా. ఛిల్ల- : రంధ్రము, అమాగ. జైమహా. శౌ. ఛిల్ల-: పై., సం. ఛిద్ర- : రంధ్రము, కన్నము.
క. జిల్లి : మట్టి పాత్రలోని తూటు, త. ఇల్లి, చిల్లి, మ. చిల్లిక్కుత్తు : చిన్నరంధ్రము.
దేశ్యమని DED, 2123.

చీ-

చీటకము : చూ. చిట్టకము. రీతి, విధము (కాశీ. 5-81).

చీటము : చూ. చిట్టకము. శృంగారచేష్ట (హర. 5-39) క్రీడ (పైది. 7-72).

చు-

724. **చుక్క**[1] : పుల్లప్రబ్బ, ఆమ్లవేతనము (ఆం. భా. 2-68), < సం. చుక్రః.

725. **చుక్క**[2] : నక్షత్రము (కు. సం. 12-104, విరా. 2-319, ద్వా. 3-171), శుక్రుడు, నవగ్రహములలో నొకటి (క్రీడా. 51), నక్షత్రము వలె నుండెడి బొట్టు, అట్టి గుఱుతు (సుదంతా. 1-71), < ప్రా. సుక్క- : గ్రహవిశేషము, అమాగ. సుక్క, పా. సుక్క : గ్రహము, నక్షత్రము, సం. శుక్రః : కాంతి, స్వచ్ఛత, శుక్రగ్రహము.

క. చుక్కి : శుక్రగ్రహము, శుక్రాచార్యుడు, చుక్కె : చిన్నగుర్తు, త. చుక్కై : నక్షత్రము, కుఇ. సుక, కువి. హుకు, గోండీ సుక్కుం : చుక్క, కొలామీ. సుక్క : నక్షత్రము, నాయికీ. చుక్క, కొండ. సుక, పర్జి. సుక్క: నక్షత్రము, గ్రహము.

726. **చుప్పనాక** : రూ. చుప్పనాతి. రావణుని చెల్లెలు, శూర్పణఖ (భా. రా. అర. 1-133). < సం. శూర్పణఖా, ప్రా. సుప్పణహ, సుప్పణహా, సుప్పణహీ : శూర్పములవంటి నఖములు గలది, రావణసోదరి.

చుప్పనాతి : చూ. చుప్పనాక (భా. రా. అర. 1-161), 'నాతివచ్చెఁ జుప్పనాతి వలెను' (విక్ర. 7-158) 'చుప్పనాక'పై 'నాతి' చేరి 'చుప్పనాతి'గా పరిణమించియుండనగు. 'చాప్పనాతి' అనియు గ్రామ్యము.
364.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

727. **చుయ్యంకి** : వాద్యవిశేషము (ఆము. 4-35, హంస. ౪-29), < సం. తూర్యక-, ప్రా. తూరిఅ : వాదకుడు.

చుర(కత్తి) : చూ. చురియ (హర. 2-115)

728. **చురియ** : రూ. చుర (కత్తి), చూర (కత్తి), చూరి, సురియ, సురె. చిన్నకత్తి, బాకు (కు.సం. 11-39), < ప్రా. ఛురిఆ, ఛురిగా, ఛురీ : బాకు, ఛుర- : మంగలి కత్తి, పశునఖము, అప, ఛురిఅ, ఛురియ, అమాగ. ఛుర, ఛురియా, పా. ఛురికా : కత్తి, బాకు, సం. క్షురికా, ఛురికా.

క. చూరి, సురగి, సురిగి, సురిగె, త. చురికై, చూరి, చూరికత్తి : చాకు, మ. చురిక, చురియ, తు. చూరి : చిన్నకత్తి cf. M. B. Emeneau, 'Proto Dr. *c- : Toda t-', BSOAS, 1953.

729. **చుల్ల** : రూ. చుల్లి. మగగుఱ్ఱి (వేంకటేశాంధ్రము, 40), < ప్రా. ఛుల్ల : చిన్నది, దేప్రా. చుల్ల- అల్పము, శిశువు, సం. క్షుద్ర, క్షుల్ల. క. తుణ్ణి, తుణ్ణె, త. చుణ్ణి, చుళ్, చుళ్లి, మ. చుణ్ణి, చుళ్ల : చిన్నది.

చుల్లి : చూ. చుల్ల (సాం. ని. 19).

చూ-

చూర(కత్తి) : చూ. చురియ. చిన్నకత్తి (ద్వి. భార. 1-16 పు).

730. **చూరణ** : మల్లవిద్యావిశేషము, ఒకవిధమైన నలుకు (ప్రబంధ. 78, మల్లుపు. 3-69), < సం. చూర్ణ-.

చూరి : చూ. చురియ. ఒకవిధమగు చిన్నకత్తి (నవ. 4, పు. 139), కత్తిమొన (ఆం. భా. 2-214).

731. **చూరు** : వక్కలు, బెల్లము మున్నగు వాని పొడి (అప్ప. 2-429), < ప్రా. చూర. స.క్రి. : ముక్కలు ముక్కలుగా చేయు, చూరిఅ : చూర్ణము, అప. చూర. : పొడి, నేపాలీ. బంగాళీ. గుజరాతీ. మరాఠీ. చూర్ : ముక్కలు, సం. చూర్ణ-.

క. చూర, చూరు : భాగము, ముక్క, చూరిసు : ఖండ ఖండములుచేయు, త. తూళి : పొడి, దుమ్ము, తు. చూరు : ముక్క, తునుక, ఒరయాన్. చుర్రా : ఒక రకమయిన చక్కెర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చె-

732. **చెక్కెము** : ఎముకలయందుండు నేయి (చంద్రా. 2-105), < ప్రా. చక్కియ : తైలము, సం. చక్ర- : నూనె గానుగ, చక్రిక, చక్రియ : చక్రమునకు సంబంధించినది.

క. చెక్కు : చెఱకు గానుగ, నూనె గానుగ, త. చెక్కు : నూనె గానుగ, చెక్కాన్ : గానుగవాడు, మ. చెక్కన్ : తైలికుడు.

733. **చెత్త** : అవకరము, చీపురుతో తుడిచిన పెంట (ఆం. భా. 2-22), నిస్సార పదార్థము, ఎండిన ఆకులు, మొ. (రా.వి. 5-8), చెత్త గొడుగు : ఆకులు గడ్డి మున్నగు వానితో జేసిన గొడుగు (హర. 7-12), < ప్రా. చత్త-: త్యక్తము, అప. చత్త-, అమాగ. చత్త-, చిత్తయ-: వదలబడినది, పా. చత్త : విసర్జించుట, చత్తతా : త్యక్తత, సం. త్యక్త-.

క. సత్తె, సదె, త. చెత్తై, మ. చెత్త : గడ్డి, పూరిగడ్డి, పుల్లలప్రోవు, తు. సెదె : పెంట.

దేశ్యమని ఆంధ్ర నిఘంటువులు, **DED**, 2279.

చూ. కోట సుందరరామశర్మ, భారతి, డిసెంబరు, 1951.

734. **చెందిరము** : రూ. చందురము, చంద్రము, చెంద్రము. గంగసిందూరము (భా. రా. యు. 471, భీమ. 5-114), రస సిందూరము (ఆం. భా. 2-280), < ప్రా. సిందూరం : రక్త వర్ణము, చూర్ణ విశేషము, అమాగ. సిందూరం, సం. సిందూరమ్.

735. **చెందిరిక**[1] : రూ. చెంద్రిక[1]. కుసుంభవర్ణము (వసు. 5-81, చంద్రి. 6-36), < సం. సిందూరక-.

736. **చెందిరిక**[2] : రూ. చెంద్రిక.[2] కమ్మ మొదలగువాని పైవలయము, దుద్దు (మను. 5-58), <సం. చంద్రక-: చంద్రునివలె గుండ్రముగా నుండు ఉంగరము, వలయము మొ.

737. **చెందు(ప్పు)** : ఇందుప్పు. సైంధవ లవణము (కాశీ. 3-12), < ప్రా. సేంధవ, సింధవ- : సింధుదేశ లవణము, సం. సైంధవ- : రాతియుప్పు, సింధుదేశ సంబంధి, చూ. ఇందుప్పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెంద్రము : చూ. చెందిరము. గంగసెందూరము (భీమ. 5-110, ఆము. 5-67).

చెంద్రిక[1] : చూ. చెందిరిక.[1] కుసుంభవర్ణము (మను. 5-68), కుసుంభ వృక్షము (పారి. 2-12), కుసుంభపుష్పము (విజయ. 3-131), చెంద్రికవన్నె : కుసుంభ వస్త్రము (వసు. 6-74).

చెంద్రిక[2] : చూ. చెందిరిక[2]. ఆటియాకుజాబు మొదలగువాని మీది వలయము (విజయ. 3-131), స్త్రీల నాసాభూషా విశేషము.

చెమట : చూ. చెమ్మట. స్వేదము (భీష్మ. 1-119, పండితా. పర్వత. 340, విక్ర. 1-95), చెమటకోక : చెమటచే తడిసిన కోక (ద్వా. 1-235).

738. **చెమరు[1] :** చెమట, స్వేదము (పండితా. పర్వత. 315, హరి. పూ. 5-178), కరగు (ప్రబంధ. 19), చెమరించు : చెమటగలదియగు (నై. 5-154), చెమర్చు: స్విన్నమగు, చెమ్మగిల్లు (కల్యా. 1-50, పండితా. పర్వత. 362, హర. 1-121).

చెమరు < చెమ్ + అరు, చెమ్మ్ + అరు, చూ. చెమ్మ.

739. **చెమరు[2] :** ఒక జాతి కాకి, మాలకాకి, నల్లని కాకి (పి.శకు. 1-132), చెమరుఁ గాకి : పై.(మను. 4-57), చెమరుఁబోతు : పై. (ద్వా. 1-238, తపతీ. 5-15), 'శెంబారకాకి' యని రాయలసీమవ్యవహారము, < ప్రా. చమ్మఅర, చమ్మయర: చర్మకారుడు,గొడారి, సం. చర్మకారః: చెప్పులు చేయువాడు.

చర్మకారులశరీరచ్ఛాయను బోలిన వర్ణముగల కాకియని అన్వయము.

740. **చెముడు :** రూ. జెముడు. సింహుండము (ఆం.భా. 2-56), < సం. సింహుండ-

741. **చెమ్మ :** ఊట (రం.రా.బాల.పు. 77), తడియైనది (ఆము. 1-61), చెమ్మగించు : తడిచేయు (వే.పంచ. 3-103), చెమ్మగిల్లు : చెమటపోయు (మను. 1-50), < ప్రా. తిమ్మ, అ.క్రి. : ఆర్ద్రమగు, సం. తిమ్. స్తిమ్ : ఆర్ద్రమగు, తేమ, తేమన-: తడి, ఆర్ద్రము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూ. Bh. Krishnamurti, TVB, cemaru, 466, and DED, 2093.

742. **చెమ్మట** : రూ. చమట, చెమట. స్వేదము (ఉ.రా. 7-125, కృ.శకు. 3-35, మృది. 3-44). చూ. చెమ్మ.

చెంప : చూ. చెరవము (సారంగ. 2-249, అప్ప. 5-72).

743. **చెరవము** : రూ. చెరవ. వెడల్పుమూతిగల తామ్రపాత్రము (ఆం.భా. 2-245), < ప్రా. సరావ-: పాత్రవిశేషము, అమాగ. సరగ, సరావ : మట్టిపాత్ర, సం. శరావ, శరావక : పళ్లెరము, పాత్ర, సరక : నీళ్లు త్రాగెడు పాత్ర.

క. చరవిగె, చరివిగె, చర్విగె, చవరిగె : జలపాత్ర, త. చరాకై : లోహ పాత్ర, చరువమ్ : వెడల్పుమూతిగలపాత్ర, కుఇ. సారె: పెద్దమట్టికుండ.

744. **చెలగము** : చెదలు, సాలెపురుగు (వై.దీ. 52), < సం. శలకః : సాలె పురుగు (వై.దీ., సూ.ని.)

745. **చెలంతు** : ఉత్సాహము (కృ. శకు. 2-20), < సం. చలంతి, చలతి, లేక చలతా?

746. **చెలియించు** : చలించు, కదలు. 'చెలియించునట్లు దోఁచియు శరీరంబు, జెలియింపదాత్మయ చెలియించుగాని' (పండితా. వాద. 576), < ప్రా. చల-, సం. చల్-.

చెలి + ఇంచు = చలించు.

చే-

747. **చేడియ** : రూ. చేడె. స్త్రీ, ఆడువి (కు.సం. 4-43, విరా. 2-27), భార్య (కేయూ. 4-87, హరి. పూ. 2-40), వేల్పుఁజేడియ : దేవతాస్త్రీ (నై. 3-37), < ప్రా. చేడిఆ. చేడీ : దాసి, పరిచారిక, చేడ, చేడగ, చేడయ- : పరిచారకుడు, అమాగ. చేడిఆ, చేడియా : దాసి, చేడ, చేడగ, చేడయ- : భృత్యుడు, అవివాహితుడు, బాలుడు, చండాలిక. ష్చేడ, దేపా. చేడీ : కుమారి, బాలిక, పా. చేట, చేటక- : బానిస, పరిచారకుడు, దుష్టుడు, మా. చేడ-: పరిచారకుడు, మరాఠీ. చేడ, చేడనా, చేడూఁ : బాలిక, సం. చేటికా, చేటీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త. ఏటన్ : బానిస, Burrow, Dr. Studies, VI, p. 134.

చేడె : చూ. చేడియ. స్త్రీ (భీమ. 1-4, రాధికా. 1-20). దేశ్యమని కాంబెల్, 242.

748. **?చేతరాసి** : ఒక కూరాకు చెట్టు, శకుల : చేతరాసి ఝురసి, (కవిసం. పు. 72), < సం. ఝురసి- (వై. వి. 52).

749. **చేమ** : శాకభేదము (భీమ 2-56), చేమమడి : చేమకూర వేసిన మడి (ఆము. 2-53), < సం. కేముకః : శాకభేదము, కేచుక : పై.

క. కెసవు, కేసవె, కేసు, త. చేమ్పు, చేమ్బై, మ. చేమ్పు, చేమ్పు, తు. చేపు.

750. **చేమంతి** : రూ. చామంతి, సేవంతి, పుష్ప విశేషము (విక్ర. 1-139, భీమ. 5-123), పుష్ప వృక్ష విశేషము (ఆం. భా. 2-27), < సం. సేమంతీ.

క. సేవంతిగె, మ. చేమంతి.

చొ-

చొక : చూ. చొక్కము (ఆం. భా. 3-14).

చొకము : చూ. చొక్కము (కువల. 5-35).

చొకా : చూ. చొక్కము (ప్రబంధ. 673).

చొక్క : చూ. చొక్కము (చంద్రా. 2-69).

751. **చొక్కము** : రూ. చొక, చొకము, చొకా, చొక్క. మనోజ్ఞము (స్వ. 4-116, విక్ర. 4-160), అనుకూలము (నా. పంచ. 3-80), నిర్దోషము (రా. మా. 4-69), స్వచ్ఛము (దశా. 1-14), < ప్రా. చోక్ఖ- : స్వచ్ఛము, అప. అమాగ. చుక్ఖ, చొక్ఖ, దేప్రా. చోక్ఖ, పా. చోక్ఖ, సం. చోక్షః, చౌక్షః.

క. చొక్క, త. చొక్కమ్, మ. చొక్కమ్, తు. చొక్క cf. Kittel, p. 623; DED, 2320.

752. **చొళ్ళియము** : రూ. చొళ్ళెము. జడతో చుట్టిన చుట్ట (హరిశ్చ. 2-8), < ప్రా. చోల్లయ : సంచి, గోనె, చోలఅం : కవచము, వర్మము, చూలా : కేశశిఖ, సం. చూలక- : జుట్టు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. చౌళ్ళెయ.

చౌళ్ళెము : చూ. చౌళ్ళియము (ఉ. హరి. 1-158).

చౌ-

చౌ : చూ. చవు-. చౌదంతి (దశా. 2-229), చౌపద : పద్య విశేషము (కవిజనా. జాతి. 32).

చౌకము : చూ. చవుకము. నాల్గింటి సమూహము (బసవ. 5-98), అశ్వగతి విశేషము (భా. రా. బాల. 30), నలుచదరపు గడి (క్రీడా. 134). నాలుగు (ఆం. భా. 2-306), చతురస్రము (దశా. 6-47).

జ-

753. **జక్కవ** : రూ. జక్కువ. చక్రవాక పక్షి (కు. సం. 8-12, నిర్వ. 5-14, పద్మ. ఉ. 3-13), జక్కవదోయి (ఉద్యో. 2-109), < ప్రా. చక్కలఅ, చక్కవాఈ, చక్కవాగ, చక్కవాయ, అప. చక్కా, అమాగ. చక్కవాక, చక్కవాగ, చక్కవాయ, చక్కాగ, పా. చక్కవాక, సం. చక్రవాకః.

క. జక్కవక్కి, తు. జక్కపక్కి.

754. **జక్కి** : తిరుగలి (కాశీ. 2-74), గుఱ్ఱము, వాహము (నీలా. 2-97, ఆం. భా. 2-196), < ప్రా. చక్కి, చక్కియ : చక్రములు కలది, సం. చక్రిన్ రెండర్థములు కలిగిన ఈ యారోపమును జక్కి[1], జక్కి[2]- అని రెండుగా సూ. ని. ప్రదర్శించుట చింత్యము. పూర్వోదాహృత మయిన వ్యుత్పత్తి పరముగా రెండును అభిన్నము.

755. **జక్కిణి** : రూ. జక్కిణీ. నాట్య భేదము (రామా. 2-131, సమీర. 3-217), ఒక విధమయిన పాట (వి. పు. 7-277), జాతి విశేషము, యక్షిణి, జక్కిణిగొను : నాట్యముచేయు (కువల. 2-92, శ.ర.), < ప్రా. జక్ఖిణీ : యక్షస్త్రీ, ఒకానొక దేవజాతి, పా. యక్ఖిణీ, సం. యక్షిణీ : యక్షస్త్రీ, కుబేరుని భార్య.

జక్కిణీ : చూ. జక్కిణి. నాట్యభేదము (దశా. 7-1-287, రాధికా. 2-15).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

756. **జక్కిని** : మృతసువాసిని (ఆం. నా. సం. మాస. 4), కుబేరుని భార్య (శ.ర.) క. జకణి, జక్కణి, జక్కిణి : లోకాంతరము పొంది దేవత్వము వహించిన ముత్తైదువ, తు. జక్కిణి : మృతసువాసిని. చూ. జక్కిణి.

757. **జక్కులు** : యక్షులు (ఆం. భా. భూ. 22, అప్ప. 1-94), ఒకానొక జాతి, జక్కుదంట : యక్షులలో దిట్ట, కుబేరుడు (అచ్చ. భా. 2-96), జక్కుల పురంధ్రి (క్రీడా. పు. 46), జక్కులబోనంబులు : మిథ్యా భోజనములు (ఆము. 4-26), జక్కులతేడు : కుబేరుడు (ఆం. భా. 1-51), జక్కులీడు : జక్కులజాతివాడు (చంద్ర. 5-31), < ప్రా. జక్ఖ- : ఒకానొకదేవజాతి, కుబేరుడు, అమాగ. జక్ఖ-, జైమహా. జక్ఖ-, పా. యక్ఖ- : మానవస్థాయికిని గంధర్వ స్థాయికిని నడుమగల ఒకానొక దేవజాతి, మా. యశ్క, సం. యక్షః.

క. జక్క, త. ఇయక్కన్ : యక్షుడు, ఇయక్కమ్ : యక్షలోకము, ఇయక్కి : యక్షిణి.

మాగధీ ప్రాకృత రూపము 'యశ్క' అని యుండగా 'తనరు మాగధి జక్కులు తద్భవములు....' : అప్పకవ్యాదులు చేసిన రాద్ధాంతము చింత్యము.

జక్కువ : చూ. జక్కవ. చక్రవాక పక్షి (విక్ర. 3-39, పారి. 1-56) అని. 3-99).

758. **జగడము** : తగవు, వాదు (కే. 2-13, విక్ర. 2-87), యుద్ధము (నా. పంచ. 125, దశా. 6-121), జగడించు అ. క్రి. : కలహించు (జై. 8-209), < ప్రా. ఝగడ- వివాదము, కలహము, అప. జగడ- : కలహించు, దేప్రా. ఝగడ, సం. ఝకట-.

క. జగళ : పోట్లాట, యుద్ధము, తు. జగళ : పోరు, వివాదము. దేశ్యమని కిట్టెల్, 630, 'సంగర్త' శబ్దభవమని కులకర్ణి, 323, సంగరశబ్దభవమని కవి సంశయ విచ్ఛేదము, 3-6, ఝకటశబ్ద భవమని వైకృత దీపిక, 53, 'ఝకట' సంస్కృతనిఘంటువుల మృగ్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

759. **జగ్గు** : గమన వేగాదులయందనుకరణము (ప్రబంధ. 788), వేగము, శీఘ్రత (శుక. 3-71), < ప్రా. జగ్గ- , స. క్రి. : సావధానమగు, సం. జాగృ-.

760. **జంగ** : కాలి పిక్క (కవిరా. 1-67), < ప్రా. జంఘా : జానువు క్రింది భాగము, సం. జంఘ, జంఘా.

761. **జజ్జర**: రూ. జాజర. వంచన, కపటము (ద్వి. హరిశ్చ. ఉ. పం. 670), జజ్జరలు : దంభోక్తులు (పైడి. పూ. పం. 285), < ప్రా. జజ్జర- : జీర్ణము, సచ్ఛిద్రము, సం. జర్జర- : శిథిలమయినది, జీర్ణించినది.

762. **జజ్జు** : శిథిలము (ప్రబంధ. 16), చూ. జజ్జర.
క. జజ్జు.
జంజాడి : చూ. జముదాడి (శ.ర.)

763. **జట్టి** : అమ్మకపు సరకు (ద్వి. హరిశ్చ. ఉ. పం. 240), బేరము (పైడి. పం. 1487, కకు. 1-131), అమ్మకము (భో. 3-209), విలువ (హరిశ్చ. 4-115), సదృశము (కకు. 2-109), జట్టికాఁడు : వర్తకుడు (ఆను. 5-75, హరి. పూ. 5-142), మాలిమికాఁడు (పండితా. దీక్షా. పు. 157), కొనువాఁడు (వసు. 1-109), జట్టికొను: కొను (శాంతి. 4-50), జట్టియాడు : బేరమాడు (హర. 1-20), జట్టియిచ్చు : అమ్ము (హరి. ఉ. 9-46), జట్టియిడు : విక్రయించు (శాంతి. 5-494), < ప్రా. సట్ట : వినిమయము, మాఱు బేరము, సం. సార్థః : బిడారు వర్తకుల గుంపు, ధనవంతుడు.

764. **జట్టు** : సమూహము, గుంపు (విజ్ఞా. ప్రా. 40), < ప్రా. సట్ఠ-, సం. సార్థ- : సమూహము, సజాతిప్రాణి సమూహము, రాశి.

765. **జడ**[1] : రూ. జెడ. వేణి (కు. సం. 6-82, శాంతి. 6-17), అంటుకొని పోయిన ఋష్యాదుల జుట్టు (పండితా. పర్వత. 316, భా. రా. యు. 1637, పారి. 1-44), జడదారి : ఋషి (వసు. 2-78), < ప్రా. జడా, అప. జడా, పా. జటా, సం. జటా : అల్లుకొన్న జుట్టు.
క. జడె, త. చడై, మ. చట, చెట, జట, తు. జడె, కొడగు. జడె.
సంస్కృత జటా శబ్దము ద్రావిడ భాషలనుండి ప్రతిదేయమని కొందఱు
చూ. **Loan Words in Sanskrit, TPS**, 1946; **DED**, 1897.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

766. **జడ**² : సింహము మొదలగువాని మెడమీది జూలు, కేసరము (అచ్చ. రా.యు. 425), జడలమెకము : సింహము (పైడి.బాల.47) < ప్రా. సడా, సఢా : సింహాదుల కేసరము, శిఖ, సం. సటా, శటా.

767. **జడప** : చినిగిన బట్ట (విజ్ఞా. ఆచా. 111), మాసిన ముదుక వస్త్రము (మార్క. 1-224), < ప్రా. సాడఅ, సాడగ, సాడిఆ, సాడియా, సాడీ : వస్త్రము, అమాగ. సాడ, సాడగ, సాడయ : ఉత్తరీయము, సం. శాటః, శాటకః.

దేశ్యమని శ. ర., శాటక శబ్ద సంబంధియని వైకృత దీపిక.

768. **జడిసు** : మందము, అలసము (హరి. పూ. 7-116), అలసత, మాంద్యము(హరి.ఉ. 3-180), లోపము (మను. 3-47), సంశయము (పాండు. 5-167), జడనుపడు, అ. క్రి. : మాంద్యము నొందు (భాగ. 2-225), < ప్రా. జడ, జడిమ, జడ్డ, సం. జడతా, జడత్వ, జాడ్య.

769. **జడి** : విడువక కురియు వాన, ముసురు (హరి. ఉ. 4-237), నిరంతరము, అవిచ్ఛిన్నము (హర. 2-25), వానధార (రాఘవ. 2-5), కోలాహలము, అంతు (వసు. 2-152), జడివాన : నిరంతర వృష్టి (ఇందు. 3-77), < దేప్రా. ఝడీ : నిరంతర వృష్టి, గుజరాతీ. మరాఠీ. ఝడీ, బంగాళీ. ఝడ్ : తుఫాను.

క. జడి : నిరంతరవృష్టి, తు. జడిపిని, జడిపుని : ఎడతెగక కురియు.

770. **జడితి** : శీఘ్రముగా (ఆంధ్రపదపారిజాతము, 250), < ప్రా. ఝడత్తి, ఝడిత్తి : శీఘ్రము, అప. ఝడత్తి : వెంటనే, సం. ఝటితి.

క. జడితి, మ. చడితి (గుండర్టు, 342), ఝటితి (గోదవర్మ, 170), తు. జదీలి, ఝడితి.

771. **జడ్డ** : హల్లుతో కూడిన హల్లు (ఆం. భా. భూ. 124, కావ్యా. చూ. 9-130), సంకటము (వి. పు. 5-102), < ప్రా. జడ్డ : జడత, సం. జాడ్య- .

క. జడ్డ : సమీపత, ఏకత. cf DED, 1909.

772. **జడ్డిగము** : బీజావాపమునకుపయోగించు యంత్రవిశేషము (ప్రభా. 4-124), < ప్రా. సాఢిగా, సాహిఅ, సం. సాధికా : ఉపకరణము.
క. సడ్డె : జడ్డిగము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

773. **జడ్డు :** అలసత, మాంద్యము (ద్విపదరెళ్చ. ఉ. 1504 పం.), తగులము (భాగ. 2-61), తెలివిలేనిది (భాగ. 1, పూ. 257), జడ్డుపడు : అలసతనొందు (పండితా. దీక్షా. పు. 61), పారవశ్యమునొందు (భాగ. 1-260), < ప్రా. జడ్డ : జడత, అశక్తత, పా. జళ : మాంద్యము, సం. జాడ్య-.

క. జడ్డు : రోగము, అలసత, మాంద్యము. శ్రద్ధా శబ్ద భవమని వై.దీ. 53.

జంట : చూ. జమట. జోడు, యుగళము (ఆది. 2-34), సాహాయ్యము (కర్ణ. 2-85), వెంట, వెంబడి (ఉ. హరి. 2-140), జతయైనది (ఇందు. 1-17), ద్విగుణితము (నీలా. 3-35), స్త్రీపురుషుల జత (ఆం. భా. 2-100).

జతన : చూ. జతనము. యత్నము (చంద్రా. 1-16).

774. **జతనము :** రూ. జతన, జతనా, జతను. ప్రయత్నము (శాంతి 1-78, అరణ్య. 5-5), పదిలము (భా. రా. యు. 1830), నిరపాయము (పైది. కిష్కిం. 54), జాగ్రత్త (పారి. 5-86), సన్నద్ధము (చెన్న. 2-207), శ్రేష్ఠము (అహ. 3-77), < సం. యతనం, యత్న-, ప్రా. జయణ, జయణా, పా. యతన-.

క. జతణ, జతన : శ్రద్ధ, తు. జత్న, ఒరయాన్. జతన్.

జతనా : చూ. జతనము. సిద్ధముగానుండుదని ఎచ్చరించునపుడు ఉపయోగించు పదము (కువల. 2-47).

జతను : చూ జతనము. జతను పడు : పదిలముగానుండు (హరి. పూ. 4-5), జతనుపఱుచు : భద్రపఱుచు (హరి. ఉ. 1-81), సిద్ధపఱుచు (శశాం. 3-5).

775. **జతి :** గీతభేదము (పండితా. పర్వ. పు. 356), నాట్యయోగ్యశబ్దసంతతి (బహుళ. 5-74), గానయోగ్యశబ్దసంతతి (చెన్న. 2-237), < సం. యతి-, ప్రా. జఇ : ఛందశ్శాస్త్రమునందలి ప్రసిద్ధ విశ్రామస్థానము.

క. తు. జతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

776. **జతిగెలు** : కాడికిగట్టుటకై ఎద్దుల మెడకు తగిలించెడు పట్టెడలు, కాడి పలుపులు (శ. ర., సూ. ని.), < ప్రా. జుత్తియ, జోత్త, జోత్తయ : కాడి పలుపు, అమాగ. జుత్త, జోత్త, సం. యోక్త్రి-, యోక్త్రక-. 'జత + తీగెలు' అను శ.ర. విబుపును, సూ. ని. ఆమోదమును చింత్యము.

777. **జద్దు** : పారవశ్యము (శివరా. 1-64), < సం. జగ్ధ- : అలసట నొందిన, భక్షితము, పా. జద్ధ.

778. **జనము** : రూ. జనుము. నార తీయుట కుపయోగించు ఒకవిధమైన పైరు (విష్ణు. పూ. 3. శ.ర.), జనపమోకు (చెన్న. 2-204), జన్పనార మల్లభూ. వై. 8), < ప్రా. సణ- : ధాన్యవిశేషము, తృణవిశేషము, అమాగ. సణ-, పా. సణ. సం. శణ-.

క. సణబు, సణంబు, త. శణంబు, శణల్, మ. శణ, కుఇ. సౌని, కువి. జలంగ

జనుము : చూ. జనము (వై. దీ. 53).

779. **జంత**[1] : దుష్టురాలు, సాహసికురాలు (రామా. 5-138), లంజె (సుద. 3-114, ఉ. హరిశ్చ. 4-51), స్త్రీ (సారంగ. 3-101), గయ్యాళి (ఆం. భా. 2-117), < ప్రా. జంత, స.క్రి. : వశమొనర్చు, జంత : వశీకరణము, రక్ష, సం. యంత్ర- : ఒత్తిడి, బలప్రయోగము.

780. **జంత**[2] : కలుపు పోవునట్లు దున్ను పని ముట్టు (సూ. ని.), < ప్రా. జంత- : పనిముట్టు, సాధనము, సం. యంత్ర.

781. **జంతిక** : భక్ష్య విశేషము (చంద్రా. 4-209, ఆం. భా. 2-225) జంతిక చుట్లు : జంతికవలె చుట్టిన చుట్టు, భక్ష్య విశేషము (చెన్న. 4-358), < ప్రా. జంతిఅ : యంత్ర సంబంధమయినది, సం. యంత్రక-, యంత్రికా.

యంత్రపాతిత శబ్ద భవమను వై.దీ. వ్రాత చింత్యము.

782. **జంత్రము** : యంత్రము (నిర్వ. 9-17, హర. 1-22), అద్భుత కర్మము (నృ. 4-123), వీణ మొదలగు గాన సాధనము (మను. 2-43), కీలుబొమ్మ (కవిక. 2-197), జంత్రగాడు : గాన సాధనములను వాయించువాడు (వరాహ. 9-26), యంత్రము నడుపువాడు (భాగ. 10.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూ. 1759), జంత్ర బొమ్మ : కీలుబొమ్మ, మాయలాడి (ద్వి. హరిశ్చ. ఉ. పం. 1199), < సం. యంత్ర-. ప్రా. జంత, పా. యంత.
క. జంత్ర, త. ఇయంతిరం, ఎంతిరం, ఏంతిరం, మ. ఏంత్రం, తు. జంత్ర, కువి. జెధ : తిరుగలి, కొండెకోర్ గదబ. జంతక్కండు : తిరుగలి, గోండీ. జంతర్ : సంగీత సాధన విశేషము.

783. **జందియము** : రూ. జందెము, జంద్యము, జందెము. యజ్ఞోపవీతము (హర. 2-43, ద్వి. హరిశ్చ. ఉ. 935), < ప్రా. జంజియ, జంజో : యజ్ఞ సంబంధమయినది, సం. యజ్ఞియ, యజ్ఞీయ (వరరుచి, 3-44).
క. జన్నవిర, జన్నివార, జెనివార, తు. జనివార, ఒరయాన్ : జనఇ. యజ్ఞోపవీత శబ్ద భవమని పూర్వ నిఘంటువులు. ఈ పక్షమున ప్రాకృతము నందలి 'జణ్ణోవవీఅం, జణ్ణోవఈయం, జణ్ణోవవీయం' అను రూపములు తెలుగునకు మూలము కాజాలవు.
జందెము : చూ. జందియము (దశకు. 3-7, పాండు. 3-10).
జంద్యము : చూ. జందియము (నవ. 3-150).

784. **జన్నము** : దేవతా ప్రీతికై చేసెడు యాగము (సభా. 2-116, శాంతి. 5-496, నృ. 2-102), జన్నపుఁగాపరి : యాగరక్షకుడు, శ్రీరాముడు (అచ్చ.రా.యు. 32), జన్నపుఁదిండి : వేల్పు (నీలా. 1-77), జన్నపు బాఁపఁడు: సోమయాజి (ఉ.హరిశ్చ. 1-9), జన్నపుటిట్టి (భీమ. 2-12), జన్నసాల (పండితా. దీక్షా. 134), < ప్రా. జణ్ణో, జన్నో, అమాగ. జణ్ణ-, పా. యఞ్ఞ-, సం. యజ్ఞ-.
క. జన్న, త. ఎఞ్ఞ, తు. జన్నె.

785. **జన్ని** : సన్నిపాత రోగము (వేఱు. 37, ఆం. భా. 2-125), జన్నిగొను : సన్నిపాత రోగ పీడితుండగు (పండితా. పర్వత. 371), < ప్రా. సణ్ణిఅ : శైత్యమును పొందుట, ఆర్ద్రిమగుట, చూ. సం. సన్నిపాతః.
క. జన్ని, సన్ని, త. శన్ని, మ. సన్ని, తు. జన్ని.

786. **జన్నిదము** : యజ్ఞసూత్రము (అను. 3-199, కు. సం. 7-3, హర. 4-41), < ప్రా. జణ్ణోవీదమ్, సం. యజ్ఞోపవీతమ్.
క. జనివార, జన్నవిర, జన్నవార, జెనివార, తు. జనివార.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

787. **జన్నియ** : రూ. జన్నె. దేవతా కార్యనియమము (పండితా. మహిమ. 299), దేవతాదులనుద్దేశించి యథేచ్ఛముగా విడిచిన ఆవు లేక యెద్దు (కవిక. 1-25), జన్నియవట్టు : మీదుకట్టు (విజయ. 1-97), జన్నియ విడుచు : ఆబోతునుగా విడుచు (విరా. 4-218), < ప్రా. జణ్ణియ : యజ్ఞ సంబంధి, సం. యజ్ఞియ-.

క. జన్నిగె.

జన్నె : చూ. జన్నియ. దేవతాదులనుద్దేశించి యథేచ్ఛముగా విడిచిన ఆవు లేక యెద్దు (రుక్మా. 2-105, పాండు. 4-192), దేవతాకార్య నియమము (ఆం.భా. 2-174), జన్నెగట్టు : మీదుకట్టు (య. 2-90), జన్నె విడుచు : యథేచ్ఛముగా అనుభవింపనిచ్చు (శుక. 2-206), జన్నెయావు (అప్ప. 5-53).

788. **జమట** : రూ. జంట, దంట. యుగళము, జత, జమటపాఁత : దేగనుచేత నుంచుకొనునపుడు దానిగోళ్లు గ్రుచ్చుకొనకుండ వేసి కొనెడు మడతగుడ్డ. చూ. జమలి.

789. **జమలి** : రూ. జమళి, జమిడి, జమిలి, జవళి. జంటయయినది, ఇమ్మడి యైనది (పి.శకుం. 2-114), < ప్రా. జమళం : జోడు, యుగళము, తుల్యము, అప. జవలా : సమీపము, అమాగ. జమలం : యుగ్మము, పా. యమల-: జత, సం. యమలమ్.

క. జమళ, జవళ, జవళి, మ. జవిళి, జెవిళి : గుడ్డ, కుఇ. జుఏలి : కాడి, గోండీ. యేమాల్ : కవలలు.

790. **జమలిక** : రూ. జమళిక, జమళిగ, జమిడిక, జమిలిక. చర్మవాద్య విశేషము. < ప్రా. జమలియ : జంటయయినది, సం. యమలికా.

జమళి : చూ. జమలి (ద్వి.పరమ.పు. 221).

జమళిక : చూ. జమలిక.

జమళిగ : చూ. జమలిక (శుక. 2-414).

జమిడి : చూ. జమలి (సాం.ని.మాన. 29).

జమిడిక : చూ. జమలిక (హంస. 3-29).

జమిలి : చూ. జమలి (విక్ర. 2-97).

జమిలిక : చూ. జమలిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

791. జముఁడు : యముడు (ఆది. 6-195), < ప్రా. జమో, పా. యమ-, సం. యమ-.
క. జమ, జవ, త. ఇయమన్, ఎమన్, ఏమన్.
జముదళము : చూ. జముదాడి (కవిరా. 2-81).

792. **జముదాడి** : రూ. జంజాడి, జముదళము, జముదాళి, జమ్ముదాడి. నిడుపైన పిడిగల కటారి(రామా. 2-24), ఆయుధ భేదము(కృష్ణ. 3-18), < ప్రా. జమధాడీ, సం. యమధాటీ.
జముదాళి : చూ. జముదాడి (రా. వి. 3-67).

793. **జమున** : యమునానది (నీలా. 1-81), జమునయ్య : సూర్యుడు (ఆం. భా. 1-81), < ప్రా. జఉణా, జఉణ, జముణా, అప. జఉణా, జముణ, జవుణ, అమాగ. జముణా, శౌ. జముణా, సం. యమునా.
క. జగునె, జమునె, త. ఎమునై.

794. **జంపాల** : ఉయ్యాల (చిత్రభా. 5-104), < ప్రా. జంపాణం : వాహన విశేషము.

795. **జంపు** : వ్యర్థ ప్రసంగము (విజయ. 2-189), శాసనము (చం. రా. 24), జంపుమాటలు (విజయ. 1-102), < ప్రా. జంప : కథనము, జంపణం : జల్పనము, జంపయ : భాషకుడు, అప. జంప, సం. జల్ప-.

796. **జంపె** : తాళభేదము (కాశీ. 4-296) జంపెరేకు : ఒక ఛందము (ల. సా. సం. 2-141), < ప్రా. ఝంపా : ఒక ఛందము, సం. ఝంపా.
క. జంపె, త. చంపై, మ. చంప, తు. జంపెతాళ, బ్రాహూఈ. జుప్పింగ్.

797. **జమ్మి** : శమీవృక్షము (విరా. 4-84), జమ్మిపత్తిరి (పండితా.పర్వత. 355), జమ్మియాకు (పైది. 280), < ప్రా. ఛమీ, సమి, సమీ : వృక్షవిశేషము, అమాగ. సమీ, సం. శమీ.
క. జంబి. త. శంబె.

798. **జమ్ము** : వృక్షవిశేషము (సా. పంచ. 3-84), < ప్రా. జంబు, జంబుఅ, జంబూ, సం. జంబూః.
జమ్ముదాడి : చూ. జముదాడి. బాకు (మల్లుపు. 2-71).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

799. జర : కత్తిపిడి (శ. ర. బ్రౌ.), < సం. త్సరుః, అమాగ. ధరు, పా. ధరు-

800. జలకము : ఉదకము (యయా. 4-97), స్నానము (4-86), < ప్రా. జల, సం. జల.
ఉదకము రూప సామ్యముచే జల శబ్దము జలకమయినది.
క. జలక, జళక : జల సంబంధమయినది.

801. జలగ : రూ. జల్గ, జెలగ. జలూక (శాంతి. 3-393, హర. 2-51), < ప్రా. జలూగా, జలూయా : జలకీటకము, అప. జలూఅ, పా. జలూకా, జలూపికా, సం. జలూక, జలౌకా, జలాయుకా
క. జలికె, జలుకె, జలూకె, జలోకె, త. శెలూగమ్, పర్జి. చలియ, చల్వ, గోండీ. జవుత, జవులె, బ్రాహూఈ. జరాఘ్, జిరాఘ్.
జల్గ : చూ. జలగ (పండితా. దీక్షా. 164).

802. జల్లెడ : జల్లించెడు సాధనము (పండితా. పర్వత. 343), < ప్రా. చాలణీ, చాలణీయం, అమాగ. చాలణీ, పా. చాలనీ, సం. చాలనీ.
క. జల్లడి, జల్లడె, త. చల్లెదై, మ. చల్లడ, కుఇ. సలెరి, కువి. హాని.

803. జవ- : నగలు, బల్లలు మున్నగువానికి చుట్టు నేర్పఱిచెడి అంచు, జవకట్టు : జతపఱుచు (అ. మ. క. 90,9), జవదాటు : మేరమీఱు, ఉల్లంఘించు (పారి. 1-94), < ప్రా. జఉ- : లాక్ష, లక్క, సం. జతు-.
నగలలో రవ్వలను పొదుగు నిమిత్తము జవకట్టుగా 'జతువు'ను ఉపయోగించుట సుప్రసిద్ధము. అంచు నేర్పఱచుటలో ఉపయుక్తమయిన 'జఉ-', అంచు, మేర అను నర్థములలో అర్థపరిణామమునందుట సహేతుకము.
'జవుర' (లక్క పనిచేయు ఒక జాతి).
చూ. Census of India for 1901, p. 157.

804. జవనిక : తెరచీర (కు. సం. 9-46, పండితా. పర్వత. 437), < ప్రా. జవణిఆ, జవణీ, జవనియా, సం. యవనికా, జవనికా.
క. జవనికె, త. ఎఱిని : తెర.
సంస్కృతమునందలి 'జవనికా' అత్యర్వాచీనము, ప్రాకృతముల నుండి ప్రతిదేయముగా సంభావ్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

805. **జవలు** : యవధాన్యము (శ. ర., బ్రౌ.), < ప్రా. జవ, పా. యవ, సం. యవః.
క. జవె, త. ఇయవాని, ఇయవై, తు. జవెగోధి, కుఇ. జొబొ, ఒరయాన్. జవా. బ్రాహూఈ. జోవాక్.
ముండా. జఓ.
జోబుడ్లు అని రాయల సీమ వ్యవహారము.
జవళి : చూ. జమలి. జత, జోడు (తాళ్ల. 6, 106), అంగడి (పాండు. 1-2).

806. **జవ్వనము**: యౌవనము (ఆది. 3-27, 3-95, శాంతి. 1-248, కు. సం. 3-53), జవ్వని : జవరాలు (కు. సం. 6-95), < ప్రా. జోవ్వణమ్, జోవ్వనమ్, అప. అమాగ. జైమహా. శౌ. జొవ్వణ, పా. యొబ్బన-, సం. యౌవన-.
క. జవ్వన, త. ఎవ్వనమ్, తు. జవన, జవ్వన.
'యవ్వనంబునఁగడుఁగ్రొవ్వి దురభిమానులై....' (పద్మ. ఉ. 2-39),
'పువ్వువిల్కానిఁ బ్రోచునాపుష్పగంధి
యవ్వనముతోన నిలఁగల యవ్వనంబు
కలిమిఁ బొంద వసంత మిట్లేఁగు దెంచె' (భోజరా. 3-159),
'యవ్వనలక్ష్మికిన్ ఘటుఁడనై తి....' (పైది. 7-108),
'యవ్వని కోమలాంగి మటి యవ్వనితామణి....' (ప్రాసలో - తాళ్లపాక పెదతిరుమలయ్య, శృంగారవృత్త పద్య శతకము, 37).
'యవ్వన సర్వసుందరశుభాకృతికిన్ దగు....' (ప్రాసలో - ఉ. హరిశ్చ. 2-491) - ఇత్యాది ప్రయోగములిట గమనార్హము.

జా-

జా : చూ. జే. 'జయ' అనుదాని యర్థమును దెలుపును. 'జాపరమేశ్వరా' లోకాతీతమైన కృత్యమొనర్చునపుడు పలుకుమాట (భీమ. 6-58).
జాజర : చూ. జజ్జర. వంచన (ల. వి. 4-49), జాజరకాఁడు : దొంగ, వంచకుడు (పి. శకుం. 3-215).
జాజి : చూ. జాది. ఒకానొక పూదీగ (అను. 4-6, చారు. 5, నై. 6-51), జాజిపువ్వు (రం.రా.బాల. 83, 12).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

807. **జాజి(కాయ)**: జాతిఫలము (ప్రబంధ.640), <సం. జాతి, ప్రా. జాఇ.
క. జాజి, జాది, జాఇ, తు. జాజికాయి.
జాజు : చూ. జాచు. ఎఱుపు, కావిరంగు (యయా. 5-47), గైరికావి ధాతువు (ఆం.భా. 2-32), ఎఱ్ఱనిది (ఘటికా. 2-66), జాజువాఱు : ఎఱ్ఱనగు (మను. 2-27), జాజుసేయు : ఎఱుపురంగు వేయు (భాను. 4-47).

808. **జాటి** : పశువులను గొట్టెడి చేఱుకోల (జై. 4-77), < ప్రా. జట్ఠి : కఱ్ఱ, కోల, సం. యష్టి.
క. చాటి, త. చాట్టి, చాట్టై, మ. చాట్ట.
దేశ్యమని DED, 2016.

809. **జాడించు** : రూ. జాళించు. విదుల్చు, దులుపు (భా.రా.అర. 2-118), కొట్టు (చంద్రా. 3-65, మై. 3-52), పోగొట్టుకొను (ప్రభు. 73), చివాట్లుపెట్టు (పైది. 86), < ప్రా. ఝాడణం : ఊడ్చుట, తుడుచుట, సం. ఝాటన-.
క. జాడిసు : త్రోయు, మ. చాటుక : త్రోయు.

810. **జాణ** : నేర్పరి (శాంతి. 6-301), విటుడు (ఆము. 2-21), రసికుడు (నీలా. 2-31), జాణతనము : నేర్పు (విక్ర. 3-111) జాణెత : ప్రౌఢురాలు (ఉ.హరి. 5-197), < ప్రా. జాణ : బోధ, జ్ఞానము, అప. జాణ, మా. యాణ, శౌ. జాణ, పా. జానో : జ్ఞానము, సం. జ్ఞాన-.
క. జాణ, జాణె, తు. జాణ, జాణి, జాణె, శాణె.
చణ శబ్దభవమని వై. దీ., సూ. ని.
చాణ శబ్దభవమని ఆంధ్రపదపారిజాతము.

811. **జాతర** : రూ. జాత్ర. దైవతయాత్ర, ప్రయాణము (మౌ. 24, విజ్ఞా. వ్య. 10, పండితా. మహి. 183), క్షుద్రదేవతోత్సవము (పి. శకుం. 3-129), <సం. యాత్రా, అప. జత్త, జత్థ. పా. యాత్రా, ప్రా. జత్తా.
క. జాత్రె, త. ఇయాత్తిరై, మ. చాత్తిర, తు. జాత్రె, మఱియాగోండీ. జత్ర, ఒరయాన్. జాత్రా.
జాత్ర : చూ. జాతర '....బెజవాడజాత్రకువచ్చి....' (బెజవాడశాసనము, పండితా. పర్వత. 413).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

812. **జాది** : రూ. జాజి. ఒకానొకపూదీగ (కు. సం. 4-83, కావ్యా చూ. 9-15), < శౌ. జాది, పా. జాతి, ప్రా. జాఇ, సం. జాతి-.
క. జాజి, జాది, తు. జాజి.

813. **జాదు**[1] : రూ. జాజు. కావిరంగు (మను. 2-27), గైరికాదిధాతువు (ఆం. భా. 2-32), < సం. ధాతు-, ప్రా. ధాఉ, అమాగ. ధాఉ.
క. జాదు : ఎఱుపు.

814. **జాదు**[2] : పుట్టుట, కలుగుట, జాదుకొను : ఉద్భవించు, కలుగు (అను. 4-380) దట్టమగు (నై. 3-48), < శౌ. జాద- : ఉదయించిన, ప్రా. జాఇ : కులము, జాయ- : ఉత్పన్నము, సం. జాత-.

815. **జాను** : స్పష్టము (అను. 1-155), జానుదెనుగు : స్పష్టముగాదెలిసెడి తెనుగు (కు. సం. 1-35), జానువడు : స్పష్టమగు (అర. 2-214), < ప్రా. జాణ- : ఎఱుఁగు, తెలియు, ఎఱుక, జ్ఞానము, సం. జ్ఞాన-.

816. **జాపతి** : జాతి పత్రము (ఆం. భా. 2-161), < ప్రా. జాయపత్తీ, మరాఠీ. జాయపత్రీ, సం. జాతిపత్త్రీ.

817. **జాపిరము** : జాగు, ఆలస్యము (భాగ. 10, పూ. 468), < ప్రా. జప్ప : ఆలస్యము, సం. యాప్య-.
జప్ప + ఇరము, బికిరము, వేగిరములవంటిది.

818. **జాము**: ఏడున్నర గడియల కాలము (ఆది. 6-185, శాంతి. 3-500), < ప్రా. జామ-, పా. యామ-, సం. యామ-.
క. జామ, జావ, జావు, త. మ. చామమ్, తు. జామ, జావ, కువి. జాము : గడియారము.

819. **జాలరి** : చేపలుపట్టువాడు (ఆది. 3-32, శాంతి. 3-192), జాలరిది (ఆది. 3-40), < ప్రా. జాలఆర- : వలతోపనిచేయువాడు, జాల : చేపలు పట్టువల, సం. జాలకార-.
కువి. జాలెర : చేపలు పట్టు జాతి.

820. **జాలియు** : రూ. జాలె, జాలెము. యజ్ఞముచేయునపుడు సోమిదమ్మ తలపై నుంచుకొను వల (కు. సం. 2-221, కాశీ. 7-57), జాలెసంచి (ద్వి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమ. 499), < [ప్రా. జాలియా : కంచుకము, వృంతము, పా. జాలికా, సం. జాలికా- : మేలిముసుగు, యోధులకవచము.

జాలె : చూ. జాలియ. వలవంటి నాణెములుంచు సంచి (జై. 8-54).

జాలెము : చూ. జాలియ. వలవంటి నాణెముల సంచి (కాశీ. 7-250).

జాళించు : చూ. జాడించు. ఆడించు (రామ. 8-145), జళిపించు (ఘటికా. 2-97).

జాళె : చూ. చాళియము. మండలభ్రమణము (రం. రా. యు. 385).

జాళెము : చూ. చాళియము. గుండ్రముగా దిరుగుట (జై. 5-74), అశ్వగతివిశేషము, రేచితము (ఆం.భా. 2-198).

821. **జావ** : నూకలులోనగు వానితో పలుచగా కాచిన యాహార పదార్థము (ఆం.భా. 2-250), < [ప్రా. సావ- జారిపోవునట్టిది, గంజి, పా. సావ- : గంజి, సం. [స్రావః (సూ.ని.) పా. అవా, యాగు : బియ్యపు గంజి. పర్జి. చావ, గోండీ. జావా, ఒరయాన్. జాగూ. యవాగూ శబ్ద సంబంధియని వై.దీ., పురుషోత్తమకవీయము. యావ- 'యవ' సంబంధి యయినను కానోపు. చూ. DED, 4387.

జి-

822. **జిత్తు** : మోసము (షోడశ. 2-150, దశా. 9-355), యుక్తి (ఆం.భా. 1-113), జిత్తులకత్తె : మాయలాడి (రాధామాధవసంవాదము, 36), < [ప్రా. జుత్తి : సాధనము, హేతువు, అమాగ. జిత్తి : యుక్తి, సాధనము, [ప్రా. యుత్తి : తగినది, సం. యుక్తి-.

క. జుకుతి, జుగుతి, జుత్తి, మ. జుక్తి, తు. జుకుతి.

జిలకఱ : చూ. జీలకఱ్ఱ. జీరకము (హంస. 4-128).

జిలకఱ్ఱ : చూ. జీలకఱ్ఱ (హంస. 2-229).

జిల్కఱ : చూ. జీలకఱ్ఱ (రం.రా.బాల.పు. 76).

జీ-

823. **జీతము** : వేతనము (సభా. 1-37), సేవలకు జీవనార్థమిచ్చెడు సొమ్ము, భూమి మొదలయినది (విరా. 3-119), జీతగాడు : కొలువుకాడు (కళా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4-132), < సం. జీవిత- : జీవిక, పా. జీవిత, ప్రా. జీఅఇ : జీవనము, జీవిఅ : పైది.

క. జీత : సంబళము, కువి. జీతామి : వేతనము.

జీలకఱ : చూ. జీలకఱ్ఱ (ఇందు. 6-47).

824\. **జీలకఱ్ఱ** : రూ. జింకఱ, జంకఱ్ఱ, జిల్కఱ, జీంకఱ. జీరకము (అను. 3-189, అప్ప. 2-432), < సం. జీరక, పా. జీరక. ప్రా. జీరయ. క. జీరగె, జీరిగె, త. శీరకమ్, తు. జీరదరి, జీరిగె, కువి. జిల్లకఱ్ఱ : మిరియాలు. జీలకఱ్ఱ - లోని ' - కఱ్ఱ' దేశ్యము.

825\. **జీవాళము** : సారము, నిగ్గు (అ. మ. క. పు. 231), < సం. జీవల- : జీవ యుక్తము.

క. జీవాళ, త. చీవాళమ్.

చూ. డి.వి. హొళ్ళ, తద్భవ సంస్కృతకోశ, కుందాపుర, పు. 15.

జు-

826\. **జుంజము** : కాష్ఠదీపిక (కువల. 1-95), < ప్రా. జుంజ- : స. క్రి. జోడించు, జుంజణం : జోడించుట, సం. యుజ్, యుంజాన- : కలుపుట, చేర్చుట.

827\. **జుట్టు** : నెమలి, కోడి మొ. వాని సిగ (దశకు. 8-31), శిఖ, సిగ (అం. భా. 2-146), కేశములు (కువల. 4-202), < సం. జూట-, ప్రా. చూళా, ప్రా. చూడా, చూళా, జూడ.

క. జుట్ట, జుట్టు, జుట్లు, త. చూటు, మ. చూటుక : తలపైధరించు, చుట్టు : కోడిజుట్టు, తు. జుట్టు, పర్జి. చూట : కొప్పు, ఒల్లారి. సుటె, కొండే కోర్‌గదబ. చూటె : జడ, ఒరయాన్. చుట్టి : వెంట్రుకలు, బ్రాహూఈ. ఘోటీ.

చూడా శబ్ద భవమని సూ. ని.

దేశ్యమని కిట్టెల్, 283; **BSOAS**, 12, 379; **DED**, 2184.

828\. **జుమ్మఁడు** : విటుడు, జుమ్మికాడు (విక్ర. 7-124), < ప్రా. జుమ్మం: ఉభయము, యుగలము, సమరాశి, అమాగ. జుమ్మ : జంట, మిథునము, సం. యుగ్మ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జూ-

జూజము : చూ. జూదము. ద్యూతము (బహు. 5-206), మోసము (క్షేత్రయ).

829. **జూజి :** దూతిక (శ. ర., బ్రౌ.), < శౌ. దూదీ, అమాగ. దూఈ, ప్రా. దూఇ, దూఈ : సందేశహారిణి, దుచ్చమ్ : దూతకర్మ, సం. దూతీ. క. దూటి, దూదు, త. తూతు.

830. **జూదము :** రూ. జూజము. ద్యూతము (ఆది. 7-270, సభా. 2-123) 'ద్యూతంబు జూదంబు....' (ఆం.భా.భూ. 22), 'శౌరసేని జూదంబు....' (అప్ప. 1-94), < శౌ. జూద- : జూదము, జూదిఆరో (మృచ్ఛకటిక, 6వ అంకము), ఢక్కి. జూద-, జూదిఅల : ద్యూతకారుడు, పా. జూత-, జూతసాలా, ప్రా. జూఅ, జూవ, జూఅకార, జూఅర, జూఅరియ, జూఆరీ : జూదరి, సం. ద్యూత.
క. జూజ, జూజు, జూదు, జూజుగార, జూదుంగార, త. చూతాట్టమ్, చూతు, చూతుక్కారన్ : జూదరి, మ. చూత, తు. జూజి, జూజు, కొడగు. జూజి, పర్జి. జువ : జూదము.

జె-

831. **జెట్టి :** రూ. జెట్టిగ. మల్లుడు, సాముచేసినవాడు (ఎరా. 1-81), శూరుడు, యోధుడు(ద్రో. 4-173), శ్రేష్ఠుడు (భాగ. 10, ఉ. 692), < ప్రా. జేట్ఠ, జిట్ఠ : శ్రేష్ఠత, ప్రధానత, అన్న, అతిశయము, ఆధిక్యము, అమాగ. జై మహా. పా. శౌ. జెట్ఠ : శ్రేష్ఠము, అత్యున్నతము, అగ్రజుడు, సం. జ్యేష్ఠ-.
క. జట్టి, జెట్టి : మల్లుడు, జట్టిగ, జెట్టిగ, త. చెట్టి : సాముచేసినవాడు, మ. చేట్టన్ : అన్న, తు. జెట్టి : మల్లుడు.
జెట్టిగ : చూ. జెట్టి. శ్రేష్ఠుడు (కు. సం. 11-147).
జెడ : చూ. జడ. 'జెడలల్లి జవ్వాజి శిరసుపై నంటి' (తాళ్ల. శృం. సం. 28).
జె౦దెము : చూ. జందెము (తాళ్ల. 4-146).
జెముడు : చూ. చెముడు (ఆం.భా. 2-56).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

832. **జెల** : భూమిలోపలినుండి పైకుబికి పడు సంతత జలధార, బుగ్గ (శ. ర., ప్రౌ.), < ప్రా. జలమ్, సం. జలమ్.
జెలగ : చూ. జలగ (ద్వా. 9-74).

833. **జెల్లెము** : ఒక విధమయిన యాట (హంస. 3-146), < ప్రా. జిల్లో: త్రాటిమీద గరిడీపసులు చేయువాడు, నటజాతి.

834. **జెష్ట** : దరిద్రదేవత (దశా. 10-92, ధర్మ. 2-196), < సం. జ్యేష్ఠా: దరిద్రదేవత, ప్రా. జిట్ఠా, జేట్ఠా.

జే-

835. **జే** : చూ. జా. జయము (నై. 7-125), జేజే: జయజయ (నై. 1-4, భీమ. 3-130), < ప్రా. జే : అవధారణ సూచకావ్యయము, సం. జయ-.

836. **జేగంట** : జయాదులు ప్రకటింప వాయించు గంట, '....జేగంటలవారు...' (ద. హిం. శా. 10, పు. 226, పం. 71, క్రీ.శ. 1269, భా.రా.యు. 274, యయా. 2-105), < సం. జయఘంటా, మరాఠీ. ఝెంగట. క. జాగటె, జేగటె, జేగటె, త. చేకంటి, మ. చేంటిలె, తు. జాకటె, జాగంటె, జాంగటె.

జొ-

837. **జొన్న** : ధాన్యవిశేషము (కు.సం. 11-41, ఉ. హరి. 1-75), సస్యవిశేషము (సకలనీతి. 1-349, అప్ప. 5-26), < ప్రా. జొణ్ణలిఆ, జోణ్ణాలిఆ : ధాన్యవిశేషము, అమాగ. జైమహా. శౌ. జుణ్ణ, సం. యవనాల-, యావనాల-, జొన్నాళ, జూర్ణః (వై.దీ., సూ.ని.).
క. జోళం, జోళ, త. చోళమ్, మ. చోరాని, చోళమ్, తు. జోళ, కుఇ. జోఎలి, కువి. జొనంగ, జోన, కొండేకోర్‌గదబ. జొనేల్, ఒల్లారి. జొనెల్, గోండీ. జవోరీ.

838. **జొరము** : జ్వరము (రా.వ్యా. 175), < సం. జ్వర-, ప్రా. జరో, జరి : జ్వరపీడితుడు, జరియ : పై.
క. జర, మ. జొరమ్.
జొహారు : చూ. జోహారు. సతి విశేషము (ఆము. 6-8).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జో-

839. జో : పిల్లలు నిద్రబుచ్చునపుడు అనెడు పదము, జోకొట్టు : పిల్లలు నిద్రపోవుటకుగాను జోజో అని వీపున చేతితో మెల్లగా తట్టు (భాగ. 10, పూ. 193), మంచి మాటలచే వంచించు (పైది. 10. పూ. 193), < ప్రా. సో, అ.క్రి. : నిద్రించు, సం. స్వప్-, మరాఠీ. జోజో : బిడ్డలను నిద్రబుచ్చునపుడు పాడు పదము, సం. స్వాపీహియే ఝోఇ ఝోఇ, జోజోగా మాఱినదని కులకర్ణి. చూ. మరాఠీ వ్యుత్పత్తి పదకోశము, పు. 321.

క. తు. జోజో.

840. జోత : జతయైనది (హర. 4-28), మొత్తము (భాగ. 6-276), తోడు (చంద్రా. 3-132), జత (అని. 5-69), సదృశము (వైజ. 1-28), < ప్రా. జోగ : సంబంధము, సమ్మేళనము, సం. యోగ-.

841. జోగము : చిత్తైకాగ్ర్యము, యోగము (అప్ప. రా. బాల. 160), < ప్రా. జోగ : చిత్తనిరోధము, మనఃప్రణిధానము, పా. యోగ-, సం. యోగ-.

క. జోగ, మ. చోకమ్, తు. జోగ.

842. జోగి : యోగి (పండితా. పర్వత. 344, హర. 2-98, విక్ర. 4-62), భిక్షుకుడు (శ.ర.), జోగెత (హర. 2-94), జోగురాలు (ప్రబోధ. 3-49), జోగుల యిలువేల్పు : భైరవుడు (కాశ. 4-154), < ప్రా. జోగి, అప. జోఇ, పా. యోగిన్, సం. యోగి.

క. తు. జోగి, మ. చోకి, కుఱు. ఓగి : సాధువు, బ్రాహూఈ. జోగి : పాములవాడు.

843. జోగిణి : ఒకానొక స్త్రీదేవత (ఉ. హరి. 3-120), సన్న్యాసిని (పండితా. పర్వత. 344), సోదెకత్తె (షోడ. 8, శ.ర.) < ప్రా. జోగిణీ, సం. యోగినీ.

844. జోగు : భిక్షము (కువల. 4-183), చూ. జోగము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

845. **జోటీ** : రూ. జోటిక. భార్య (భా.రా.బాల. 235), స్త్రీ (నిర్వ. 9-91), చూ. జోడు. యోషిత్ శబ్ద భవమని వై.దీ.
జోటీక : చూ. జోటి. స్త్రీ (సుద. 1-1239).
జోదఁగి : చూ. జోణఁగి (కవిరా. 2-91).

846. **జోడన** : అశ్వగతిభేదము, ధౌరితకము (ఉ.రా. 1-68, కుషం. 2-58), జోడగించు : జోడనకలిగించు (సారంగ. 1-83), < ప్రా. జడడ, స.క్రి. : త్వరితముచేయు, జవణ : వేగముగా పరుగెత్తువాడు, జవణో : శీఘ్రగతి.

847. **జోడు** : జత, యుగము (పండితా. పర్వత. 308, విరా. 3-131), సమానము (ఉ. హరి. 1-34, రామా. 6-228), సహచరము (దశా. 2-179), మిథునము (ఆం. నా. సం. మాస. 42), జోడించు : జతచేయు (హరి. పూ. 7-86), కూర్చు (కుచేల. 1-8), వెంటనంటు (కకు. 4-98), జోడుగూడు, అ.క్రి. : కవగూడు (కే. 3-7), < ప్రా. జోడ : యుగళము, జోడియ : యోజితము, అప. జోడ, అమాగ. జోడియ, సం. యోట్ : బంధనే, మరాఠీ. జోడనేఁ : చేర్చు, కలుపు, గుజరాతి. సింధీ. పంజాబీ. హిందీ. జోడ, జోడక, జోడా.
క. జోడు : జత, సమత, కలయిక, త. చోటి, చోటు, మ. జోటి : జత, జంట, జోట : చెప్పులజత, తు. జోడు, కొడగు. జోడి, కుఇ. జోడె, గోండీ. జోరా, ఒరయాన్. జోడా, బ్రాహూఈ. జోడా.

848. **జోణఁగి** : రూ. జోదఁగి. సన్నముగానుండి మిక్కిలి వేగముగా పరుగెత్తెడి వేటకుక్క (ఆం. భా. 2-280), < ప్రా. జోణ, జవణ : యవనదేశ సంబంధి, సం. యవనక-?
చూ. సోనంగి.

849. **జోతి** : దీపము (వసు. 3-125, అహ. 1-30), ప్రకాశము (దశాం. 1-38), వన్నె, రంగు (ఆం.సం.స్థా. 17), 'జోతి....' (ద. హిం. శా. 10, పు. 240, క్రీ.శ. 1279), సం. జ్యోతిః, పా. జోతి, ప్రా. జోఇ. క. జోతి, త.మ. చోతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

850. **జోదు :** యోధుడు (ఆది. 6-86, నిర్వ. 3-19, విరా. 3-167), '....యోధులు జోదులు....' (కావ్యా. చూ. 9-15), జోదు పిండు (భీష్మ. 1-275), < సం. యోధః, పా. యోధ-, ప్రా. జోహో : వీరుడు, జుద్ధ- : యుద్ధము, జైమహా. జుజ్ఝ- : యుద్ధము.

క. జోద : మావటీడు, జోదక : యోధుడు, కువి. జుఝోమి : యుద్ధము.

851. **జోలి :** విషయము, వృత్తాంతము (ఉ. రా. 2-236), సంబంధము (అచ్చ.రా.యు. 397), కార్యము (సాం.ని.మాన. 28), గాథ (ఆం.భా. 1-112), < ప్రా. జమల, జవల- : తుల్యము, సమానము, సహవర్తి, అప. జవలా : సమీపము, అమాగ. జమలం : యుగ్మము, పా. యమల-, సం. యమలమ్.

క. జోలి, జోళి : కార్యము, పని, త. చోలి : కార్యము, కష్టము, మ. చోలి : పని, జోలి : ఇబ్బంది.

852. **జోలియ :** రూ. జోలె. ఉయ్యాల (కు.సం. 10-13), ప్రా. ఝోలిఆ, ఝొల్లిఆ : సంచి, దేపా. ఝులికా.

క. జోరె, జోళి, జోళిగె, త. చోళి, తు. జోలి, జోలిగె, జోళి, జోళిగె.

జోలె : చూ. జోలియ. భిక్షార్థము చౌకపు గుడ్డ నాలుగంచులు చేర్చి ముడి వేసిన సంచి (హర. 5-40, కాళ. 4-54), ఉయ్యాల (సాం.ని.స్థా. 64), జోలెకాడు : బిచ్చగాడు (సీతావి. 4-137).

853. **జోస్యము :** రూ. దోస్యము. భవిష్యత్కథనము (అను. 4-104), జ్యోతిశ్శాస్త్రము (దశకు. 2-116) జోస్యుఁడు : జ్యోతిషకుడు (అను. 4-121, మార్క. 8-91, జై. 8-48), < ప్రా. జోఇస : శాస్త్ర విశేషము, జోఇసిఅ : జ్యోతిషకుఁడు, దైవజ్ఞుడు, పా. జోతిసా : జ్యోతి శ్శాస్త్రము, మా. జోయిశ, సం. జ్యోతిషమ్. జ్యోతిషకః.

క. జోఇస, జోస్య : జోస్యము, జోయిసిగ : జోస్యుడు, మ. జోతిస్సమ్, తు. జోయిస : దైవజ్ఞుఁడు, జోతిస : జ్యోతిషము.

854. **జోహారు :** రూ. జొహారు, జోహారుపు. నమస్కారము (ఆర. 4-359, భీమ. 2-50), < ప్రా. జోహార : ప్రణామము, బెంగాలీ. మరాఠీ. జోహార్, సం. జయకార-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. జోహర, జోహార, కవి. జొహార : ప్రార్థన.
జోహారువు : చూ. జోహారు (నై. 7-55).

టం-

855. టక్కరి : రూ. తక్కరి. మాయాని (అర. 6-297), <ప్రా. టక్కర-అమాగ. తక్కర, జైమహా. తక్కర, దేప్రా. టక్కర : మోసము, సం. తక్క, స్థగః : వంచన, దుర్నీతి, మరాఠీ. ఠక : మోసము.
క. టక్కరి : దొంగ, టక్క, టక్కు : మోసము, తు. టక్కు, ఒరయాన్. తకోన్ : వంచకుడు, బ్రాహూఈ. టగ్ : వంచకుఁడు, టగ్గి : మోసము.
856. టక్కు : రూ. తక్కు. వంచన, మాయ (శుక. 2-437. సారంగ. 3-205), అసత్యము (ఆం. భా. 1-119), టక్కుఁబెట్టు : మాయకందగు (వేం. పంచ. 1-246), <సం. తక్క. స్థగః : మోసము. పా. ఠగ- : ధూర్తుడు, మరాఠీ. ఠక : మోసము, నేపాలీ. ఠగ్.
క. తు. టక్కు, త. తక్కు : మోసము.

టా-

టాపు : చూ. తావు. చోటు (బసవ. పు. 5, పం. 395).
857. టికము : వెన్నెముక క్రింది చోటు (శ. ర.), < దేప్రా. టిక్కం : పురుష చిహ్నము. టిక్క-. త్రికశబ్ద భవమని సూ. ని., చూ. తికము.

టీ-

టీవి : చూ. తీవి. విలాసము (ప్రాసలో. అచ్చ. రా. సుం. 13).

టే-

టేఁకు : చూ. తేఁకు. క్రకచపత్రము (శుక. 2-546).

టొ-

టొప్పి : టోపి (ఉ. హరి. 4-166).

టో-

858. టోపి : రూ. టొప్పి. కుళ్లాయి, పట్టులోనగువానితో నేర్పఱిచిన కిరీటము (రా. వి. 4-77), < ప్రా. టోపిఆ : టోపి, మరాఠీ. టోపీ,సం.స్తుప్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. టొప్పి. టొప్పిగె, టోపి, టోపు, తొప్పిగె, తోపి, తు. మ. తొప్పి, తు. టొప్పి, తొప్పి, కుటి. తోపి, బ్రాహూఈ. టోప్, టోపీ.

ఠ-

859. ఠవఠవ : భ్రమము, అలయిక (మను. 1-73), దుఃఖము (కాశీ. 3-103), చింత (వాల్మీ. 2-109), అసత్యము (ఆం. భా. 1-119), < ప్రా. ఠవ, స. క్రి. నిలుపు, ఆపు, సం. స్థాప-.

'ఠవఠవ లేక అరుగుదుము' అనుచోట 'ఆగకుండ నరుగుదు' మని అర్థము చెప్పుట ఉచితము.

860. ఠవణి : ఒక స్వరస్థాయి (బసవ. పు. 3, పం. 938), నాట్య విశేషము (పండితా. పర్వత. 378), < ప్రా. ఠవణం : స్థాపనము. ఠవణా : స్థాపనము, ఠవణీ : న్యాసము, న్యాసముంచిన వస్తువు, సం. స్థాపన-.

861. **ఠవణించు** : స. క్రి. కలిగించు (కాశీ. 2-49), ప్రవర్తిల్లఁజేయు (భాగ. 3-189), రచించు (పాండు. 1-18), ఎదుర్కొను (సుద. 5-148), < ప్రా. ఠవణ-, ఠావణ- : స్థాపనము, ధారణము, సం. స్థాపన-.

ఠవణిల్లు : ప్రవర్తిల్లు (కాశీ. 5-96), తగు (భాగ. 3-855), ఒప్పు (కృ. శకుం. పీఠిక. 13), చూ. ఠవణించు.

862. ఠవర: నేర్పరి, జాణ (భాగ. 7-228, తపతీ. 2-78), ఠవరతనము : నైపుణ్యము (పి. శకుం. 1-43), < ప్రా. ఠవిర, థవిర- : శక్తిమంత మైన, విశాలమయిన, సం. స్థవిర- . వృద్ధుడు, బలశాలి.

ఠా-

863. ఠాణ : రూ. ఠాణము. పోరుసపుడు మల్లులు నిలుచుటకేర్పఱిచిన చోటు (భాగ. 10. పూ. 1345), < ప్రా. ఠాణం, ఠాణో, అప. అమాగ. జైమహా. శౌ. ఠాణ-, సం. స్థానమ్.

ఠాణము : రూ. ఠాణ. నివాసస్థానము (పార్వ. 2-82), కావలి స్థానము (ఉ. హరిశ్చ. 1-66).

864. ఠాయము : స్వరస్థాయి (సమీర. 6-200), < ప్రా. ఠాయి- : నివాసము, ఆశ్రయము, స్థితి, స్వరూపప్రాప్తి, అప. ఠాయ-, సం. స్థాయ- : ఆశ్రయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

865. **ఠాయి** : స్వరస్థాయి. (ఉ.రా. 6-135, విప్ర. 1-6), < ప్రా. ఠాఇ, ఠాయ, జైమహా. ఠాఇ-, సం. స్థాయిన్ : స్థితి, స్థానము, ఆశ్రయము.

866. **ఠావు** : రూ. టావు. స్థానము, ఠావు (విరా. 4-50), నివాసస్థానము (భోజరా. 1-148), ఠావుకొను : నెలకొను (సమీర. 4-34), < ప్రా. ఠావ, స.క్రి. : స్థాపించుట, అప. ఠావ-, అమాగ. ఠావ-, జైమహా. ఠావ-, నాగరఅప. ఠవ్వ, ఠావ-, మరాఠీ. ఠాఉ : స్థలము, ఠావు.
క. టావు, త. తావు, తు. టావు, ఠావు.

ఠీ-

867. **ఠీవి** : రూ. టీవి. మహత్వము (భీమ. 4-175), పద్ధతి (చిత్రభా. 6-16), సొగసు (దశా. 8-33), వైభవము (అచ్చ. రా. యు. 581), < ప్రా. ఠివిఅ : ఉన్నతము, ఉచ్చము.

ఠే-

868. **ఠేవ** : రీతి, విధము (కాశీ. 1-13), ఒప్పిదము (కాశీ. 7-185), అశ్వశిక్షాభేదము (పి. శకుం. 1-112), స్థానము (చిత్రభా. 6-142), < ప్రా. ఠిఇ : స్థితి, వ్యవస్థ, క్రమము, సం. స్థితి.

869. **ఠేవణి** : అభినయవిశేషము (పండితా. పర్వత. 378), < ప్రా. ఠవణా, ఠావణ, ఠావణా : స్థాపనము.

870. **ఠేవము** : తడి, ఆర్ద్రిత్వము (శ్రీ. 2-50), < ప్రా. ఠిమ్, ఠీమ్ : తడి, సం. స్తిమ్, స్తీమ్, స్తీమతి : తడియగు.

డ

871. **డక్క** : వాద్యవిశేషము, ఢక్క (విజయ. 1-86), < ప్రా. ఢక్కా : వాద్య విశేషము, డక్క : ఒకానొక సంగీత సాధనము, చూపై. ఠక్కా, సం. ఢక్కా.
క. డక్కె, త. ఇటక్కై, టక్కై, మ. ఇడక్క, తు. డక్క, డక్కె, కుఇ. డాక.

872. **డక్కి** : చర్మవాద్యవిశేషము (ద్వా. 11-26), < ప్రా. ఢక్కి, సం. ఢక్కికా.
డక్కి : చూ. డక్కి (ప్రబంధ. 98).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

873. **డమరుగము :** చర్మవాద్యవిశేషము, బుడుబుక్కలవాడు వాయించునది (ఆం.భా. 1-127), <ప్రా. డమరుగ, డమరుఅ : కాపాలికాది యోగులు వాయించు వాద్య విశేషము, చూపై. టమరుక, సం. డమరకః. క. డమరుగ, డవరుగ, త. డమరుకమ్, తు. డమరు, డమరుక, డమరుగ. ప్రియదర్శి (Przyluski) పండితుని మతము మేరకు మౌలికముగా నీపదము 'సౌరకాయ' అను నర్థముకల ఆష్ట్రో ఏషియాటిక్ భాషాపదము చూ. JA, 1926, p. 34.

874. **డంబు :** గర్వము (ఉ.హరి. 4-39), కపటము (ద్వి. హరిశ్చ. ఉ. 611), ప్రతిష్ఠ (ద్వి.భాగ. 6), <ప్రా. డంభో, అమాగ. డంభ-, పా. దుబ్బ, దూభ, సం. దంభః, డంబరః.
క. డంబ, డంబపు, డంబు, డంభ, త. ఇటంపమ్, మ. డంభ, తు. డంబ.

డా

875. **డాలు :** కేతనము (రా.వి. 1-79), కేడెము (శుక. 2-426), <సం. ఢాలమ్ : ఒడ్డనము.
క. తు. డాలు, కువి. తాలు.

డి-

డిగియ : చూ. దిగ్గియ. నడబావి (హంస. 4-210).
డిగ్గియ : చూ. దిగ్గియ (కాంతి. 3-332).
డిల్ల : చూ. డీలు. అధైర్యము (అమ. క. 2, 97), డిల్లదనము : వైవర్ణ్యము (కావ్యా. చూ. 2-59), డిల్లచెడు : ధృతిచెడు (వేం. పంచ. 3-346), డిల్లపడు : భయపడు (హరి. పూ. 6-9), డిల్లపాటు : అధైర్యము (భా. రా. యు. 1048).
డిల్లము : చూ. డీలు. నిస్సత్త్వము (ద్రో. 5-254), విహ్వలమైనది (భా. రా. యు. 48), వ్యాకులత (భోజరా. 2-196), సత్వహీనత (పద్మ. 3-143).

డీ-

876. **డీలు :** రూ. డిల్ల, డిల్లము, తీలు, దిల్లము. దీలు. దుర్బలము (ఆము. 4-105), డీలుపడు : బలహీనమగు (నై. 2-50), కుంఠితమగు (శుక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2-62), పీఠికమగు (ద్వి. పరమ. 1-22), చచ్చు (ఆం. భా. 2-225), డీలించు : నిస్సారముగాజేయు (నిర్వ. 4-95), < ప్రా. ఢిలా, ఢిల్ల : శిథిలము, దేప్రా. ఢేల్ల, ప్రా. సఢిల, సిఢిల. పా. సఠిల సిథిల, సం. శిథిల-. క. డీలి : ఆలస్యము, దుర్బలము, తు. డీల, డీలు. చూ. సడలు.

డౌ-

877. **డౌక్కరము** : మల్లబంధ విశేషము (ఉ. హరి. 3-68), < సం. దౌఃకరమ్ (సూ. ని.)
క. డౌక్కర, డౌక్కళ : ప్రహారము.

డో-

878. **డోలి** : ఉయ్యాలవంటి అందలము (సూ. ని.), < ప్రా. డోలీ, పా. దోలా, సం. డోలికా, దోలికా, దేప్రా. డోలా.
క. డోలి, దోలి, మ. డోలి, తు. డోలి, ఒల్లారి. డోలి.

879. **డోలు** : చర్మవాద్య విశేషము (ఆము. 4-35), < సం. ఢోలః, ప్రా. ఢోల్ల-.
క. డోలు, డోళు.

త-

తక్కలి : చూ. తక్కిలి (చికి.).

880. **తక్కిడి** : వంచకుడు (విప్ర. 4-28), తక్కిడి కాఁడు : మోసకాడు (అచ్చ. రా. సుం. 47), చూ. తక్కు.

881. **తక్కిలి** : రూ. తక్కలి, తక్కెడ. ఒక జాతి నెల్లిచెట్టు (హంస. 4-11), < ప్రా. తక్కలి, తక్కలీ, అమాగ. తక్కలి, పా. తక్కారి, సం. తర్కారి.
క. తక్కిలె, త. మ. తక్కాళి.

తక్కు : చూ. టక్కు. వంచన (ద్వి. హరిశ్చ. పూ. 1186), వంచించు (ఆము. 5-68, కాళ. 4-31), తక్కులఁబెట్టు : మోసపుచ్చు (వి. పు. 1-144).

తక్కెడ : చూ. తక్కిలి (ఆం. భా. 2-50).

తగరము : చూ. తపరము (కు. సం. 7-33).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

882. **తచ్చన** : రూ. చచ్చన. కపట వచనము (రం. రా. అర. 151, 16), పరిహాస వచనము (కాశీ. 4-30), కృత్రిమము (వసు. 4-23), తచ్చనగొండి, : కపట శీలుడు (చెన్న. 2-24), తచ్చనపాటు : వేళాకోళపు వేటు (నై. 3-95), తచ్చన సేయు : పరిహసించు (పాండు. 1-199), < పై. తచ్చనమ్, ప్రా. తజ్జణమ్ : భర్త్సనము, తిరస్కారము, సం. తర్జన-.

883. **తట్టు** : పార్శ్వము, పక్క (హంస. 1-183), ఏటియొడ్డు (ఆం. భా. 1-155), < సం. తటః, జైమహా. ప్రా. తడ : తీరము.
క. త. తట్టు.
తగడము : చూ. తణగము (ద్వి. హరిశ్చ. ఉ. 1956).
తడిగ : చూ. తలియ. భోజనపాత్రము (శ్రీరం. మా. 6-77).
తడిబము : చూ. తలివము. శయ్య (ఆం. భా. 2-164).
తడిమము : చూ. తలివము. శయ్య (ఆం. భా. 2-164).

884. **తణగము** : రూ. తడగము, తణగాము. ఎద్దుమీద నుంచి నీళ్ళు తెచ్చెడి తోలుసంచి (హంస. 5-97), < ప్రా. తణగ- : తృణసంబంధమయినది, అమాగ. తణగ, సం. తృణక-.
తణగాము : చూ. తణగము (హంస. 4-84).

885. **తతి** : యుక్తసమయము (కాశీ. 4-13), తతిగొను : సమయము కనిపట్టు (రం.రా.అయో. 107, 22), < సం. తత్.
క. తతి, తతువు, త. తడి.

886. **తదియ** : రూ. తద్దె.[2] మూడవ తిథి (అను. 3-161, హరి. పూ. 2-134, అర. 5-207), < ప్రా. తదియా, తఇఆ, తఇఅ, తఈఅ. తిజ్జఅ, అమాగ. తఇయా, తతిఆ, తతియా, అశోకప్రా. తతియ, జైమహా. తఇయ, పా. తతియ, మా. తదిఅ, శౌ. తదిఅ, సం. తృతీయా.
క. తదిగె.

887. **తద్దె[1]** : సత్యము. 'అలిసేయుచుఁబల్కునది తద్దెకాఁగ' (బసవ. 3), 'తథ్యకాఁగ' అని ముద్రించుట సరికాదని వజ్ఝలవారు (ఆం. వ్యా. సం. సర్వ. 160), <సం. తథ్య-, అమాగ. ప్రా. తచ్చం : తథ్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తద్దె[2]: చూ. తదియ. పండుగదినమగు తదియ. అట్లతద్దె, ఉట్లతద్దె, ఉండ్రాలతద్దె, కోమట్లతద్దె, పెద్దతద్దె, 'బ్రాహ్మణతద్దె' అని వ్యవహారము.

888. **తని**: అల్పము, కొంచెము (కు. సం. 9-126), తనివెచ్చ: గోరువెచ్చ (జై. 6-85), < ప్రా. తణు: అల్పము, లఘువు, సూక్ష్మము, సం. తనుః,

889. **తంతి**: వీణలోనగు వానికి వేసెడు ఉక్కుతీగ (ఆం.భా. 1-26) < ప్రా. తంతీ. అమాగ. తంతీ, పా. తంతి, సం. తంత్రీ.
క. తు. తంతి.

890. **తంతు**: ఉత్సవవిశేషము (ఆం. భా. 1-143), ఉభయార్థసాధకమయిన ఉపాయము (శ. ర.), < ప్రా. తంతమ్, తంతు: విద్యావిశేషము, సం. తంత్రమ్.
క. తంతు: తంత్రమ్.

891. **తందర**: కునికిపాటు (కువల. 2-80), అలసట (హరిభక్తవిలాసము), < సం. తంద్రా.
క. తంద్ర, తంద్రి, తంద్రె.

892. **తపసి**: రూ. తబిసి. తాపసుఁడు (ఆది. 4-233, హరి. పూ. 5-92), బైరాగి (ద.హిం.శా. 10, 1248), <సం. తపస్వీ, పా. తపస్సి, ప్రా. తపస్సిన్, అమాగ. జైమహా. శౌ. తవస్సి, మా. శాకరీ. తవశ్శి.
క. తపసి, తవసి, త. మ. తవచి.

893. **తబము**: తపస్సు (యయా. 2-51), < సం. తపస్-, ప్రా. తవ: తపశ్చర్య, అప. తవు: తపము, అమాగ. తవ.
క. తవ, త. తపమ్, మ. తవమ్.
'కడిఁది దబముఁగావించు జాబాలి' యను (యయా. 2-51), ప్రయోగమాధారముగా 'దబము' అను నారోపము నెత్తి వ్రాసిన ఆంధ్రపదపారిజాతము వ్రాఁత చింత్యము.

తబిసి: చూ. తపసి. ముని (హర. 7-55, తపతీ. 4-44), సన్న్యాసి (ఆం. భా. 2-176).

తమకము: చూ. తమగము: కోట వెలిమండపము (ఆం.భా. 3-55).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

894. **తమగము** : రూ. తమకము. రాజాదులు కూర్చుండుట కేర్పఱుపబడిన ఉన్నత స్థలము (హరి. పూ. 9-59), కోట వెలిమండపము (రామా. 6-128), < ప్రా. తమంగ- : ఇంటివసారా, సం. తమంగః.
క. తవగ, తవంగ : వేదిక, అరఁగు, త. తముక్కమ్ : వేసవి విడిది, రాజప్రాసాదము, మ. తముక్కమ్ : ఏనుగులు పోరాడు తావు.
cf. DED, 2509.

తమలము : చూ. తమ్ములము (రా. వ్యా. 184), తమలపాకు (శ్రీనా. చాటువు).

895. **తమిళము** : అరవబాస < ప్రా. దమిల, దమిలా, దవిడ, దవిడీ, దవిళ, దామిలీ, అమాగ. దమిళా, తవిళ, దామిల, దామిలీ, పా. దమిలీ, శౌ. దమిళ, దవిడ, సం. ద్రావిడ-
క. తమిఱు : తమిళభాష, త.మ. తమిழ்.

తములము : చూ. తమ్ములము (దశకు. 3-80), తములపాకు (ఉ. హరి. 4-28).

తమ్మలము : చూ. తమ్ములము, (సర్వ. ల. సా. సం. 130).

896. **తమ్ములము** : రూ. తమలము, తములము, తమ్మలము. నమలిన నాగవల్లీ దళాదికము, తమ్మ (కు. సం. 7-), పోకచెక్కలు మొదలగునవి గల నాగవల్లీ దళములు, వీటిక (ఉద్యో. 1-257, విజ్ఞా. 2-105), తమలపు తీగ, తమ్ములము చేయు (నై. 6-67), < ప్రా. తంబోలం, తంబోలి, తంబోలీ, అమాగ. తంబూల, తంబోల, తంబోలయ, తంబోలీ, జైమహా. జైశౌ. తంబోల, పా. తంబూల, శౌ. తంబోల, సం. తాంబూలమ్.
క. తంబుల : తమ్ములము, తంబులి, తంబులిగ : తాంబూలకుడు, త. తంపళమ్, మ. తామ్బూలమ్, తంపలమ్, తు. తాంబూలు, కువి. తాంపలఆకు.

ప్రియదర్శి పండితుని మతము ప్రకారమిది ఆస్ట్రో ఏషియాటిక్ భాషల నిసర్గము, చూ. **Przyluski, BSOAS, XXIV, 3. p. 255.**

897. **తమ్మె** : చెవియొక్క అడుగు భాగము (రం. రా. యు. 412,6), పసులమెడను తగిలించెడు పలుపు యొక్క ముందు భాగము (శ. ర., బ్రౌ.),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

< ప్రా. తమ్మియ - అగ్రభాగము, కొన, సం. తర్మన్ : యూపస్తంభము యొక్క మీదికొన, Lat. terminus.

898. **తరకటించు :** అ. క్రి. తర్కించు (ఇందు. 5-46), తరకటింపు : తర్కము (ఆం.భా. 1-103), < సం. తర్కః, తర్క్-, ప్రా. తక్క- : తర్కించు.

899. **తరఁగ :** అల (కు. సం. 3-26, ఉ.హరి. 5-68), < ప్రా. తరంగో : వీచి, అమాగ. తరంగము, శౌ. తరగ (రెడ్డిరాణి పత్రిక, సంపుటము 1, సంచిక 8, 1924), సం. తరంగః.

క. తరంగు.

900. **తరవరి :** రూ. తరవలి. పట్టాకత్తి (ఉ. హరి. 6-50, భా. రా. యు. 1193), < సం. తరవారిః, తలవారిః : యపియను నొకానొక ఆయుధము.

క. తరవార్, తరవారి.

చూ. 'నన్నికవిద్వయము - అన్యదేశ్యాభాసములు', సాహితి, డిసెంబరు, 1962.

901. **తరుణియ :** యౌవనవతియైన స్త్రీ (ఆది. 8-175, కు. సం. 68), < సం. తరుణీ, ⊙తరుణికా, ప్రా. ⊙తరుణిఆ, ⊙తరుణియా.

902. **తరువడ :** ఛందోభేదము (కు. సం.), < సం. ధ్రువాపద. చూ. తరువోజ.

903. **తరువోజ :** రూ. తర్వోజ. తెలుగున ఒక ఛందోభేదము (కావ్యా. చూ. పు. 117), < సం. ధ్రువాపద-, ధ్రువాపద్య, ప్రా. ధు-అ, ధువ-: ఛందోవిశేషము, మరాఠీ. ధ్రుపద, ధృపద, ధృవపద : గీతికాభేదము. ధ్రువాపద, ధ్రువపద, దరుపద, తరవద, తరువోజ, తర్వోజ - రూప నిష్పాదనక్రమ మిట్లని శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు, Lives of Telugu Poets, p. 27.

తర్వోజ : చూ. తరువోజ (కవిజనా. జాతి. 10, కావ్యా. చూ. 8-50).

904. **తల :** చోటు (నిర్వ. 6-147, ఉద్యో. 3-38), < ప్రా. థలమ్, అమాగ. పా.శౌ. థల, పా. తల, సం. స్థలమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. తల, తళ, త. తలమ్, తు. తల, తళ, బ్రాహూఈ. తల్ : పల్లపునేల.

తలవరి : చూ. తలవారి (పండితా. పర్వత. 463, శాంతి. 1-322).

905. **తలవారి** : రూ. తలవరి, తలారి. నగర రక్షకుడు. (వైజ. 4-78), < ప్రా. తలవర, తలార, తలారక్ష, తలేర, అమాగ. తలవర, తలార, సం. స్థలవారః (కిట్టెల్), దళవరః (వై.దీ.)

క. తలారి, తళవర, తళవార, తళార : గస్తు తిరుగువాడు.

దేశ్యమని కొందఱు. చూ. K. Amrita Rao, Dravidian Element in Prakrit, Ind. Anti. 1917.

తలారి : చూ. తలవారి (కాశీ. 2-38).

తలిగ : చూ. తలియ. కంచము (ఆం. భా. 2-44).

906. **తలియ** : రూ. తడిగ, తలిగ, తళిగ, తళియ, తళె. భోజన పాత్రము (భోజ. రా.), < ప్రా. థల్లిఅ, థల్లియా, థాలిఅ, థాలియా, థాలీ : పాకపాత్రము, అమాగ. తలియా : పాత్ర విశేషము, థాల, థాలల, థాలగ, థాలీ : కంచము, పా. థల్లిఅ, థాలక, థాలికా, థాలీ, సం. స్థాలికా, స్థాలీ.

క. తణిగె, తళిగె, త. తళికై, మ. తళిక, కొడగు. తళిల, కుఇ. తాడ.

907. **తలివము** : రూ. తడిబము, తడిమము, దడిమము. పటుపు,శయ్య (యయా. 2-86), < ప్రా. తలిమమ్ : శయ్య, నివాస భవనము, శయ్యా గృహము, అమాగ. తలిమమ్ : తల్పము, సం. తలిమమ్.

తళిగ : చూ. తలియ (ఆర. 1-214).

తళియ : చూ. తలియ. వంట (కు. సం. 10-190), భోజన పాత్రము (శాంతి. 1-64), భగవన్నివేదనార్హమైన యన్నము (వైజ. 2-128).

908. **తవనిది** : తపోరాశి (బసవ. పు. 4, పం. 369), తపస్వి (పండితా. దీక్షా. 3), < సం. తపోనిధిః.

క. తవనిధి - కన్నడ బసవ పురాణ ప్రయుక్తము. 'తవనిధి' యని సూ. ని. ఆరోపము.

909. **తవరము** : రూ. తగరము. తగరము < ప్రా. తమరం, సం. తమరమ్. తు. తవర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

910. **తాటించు** : ఒకదానితో నొకటి తాకించు (పండితా. దీక్ష. 55, భా.రా.యు. 1436), చిందులు త్రొక్కు (భీమ. 4-132), అప్పళించు (వరాహ. 12-32), పొడుచు (మను. 4-1159), తాటింపు : తాడనము (పి. శకుం. 1-39), < ప్రా. తాడ, స. క్రి. : తాడనము చేయు, పీడించు, ప్రేరేచు, సం. తాడయ్-.

911. **తాణెము** : ఆక్రమించుకొన్న దుర్గాదులను సేనలుంచి రక్షించుట (నీతి. శ. 29), తాణెముసేయు : సేనచే దుర్గాదులను రక్షించు (వరాహ. 5-6), తాణెముండు : దుర్గాదులకు రక్షకముగా నుండు (కువల. 3-96), < ప్రా. ధాణయం : గస్తుతిరుగుట, ధాణయో : గస్తుతిరుగువాడు, అమాగ. ధాణయం, సం. స్థానకమ్, స్థానికమ్.

912. **తాత** : బ్రహ్మదేవుడు (ఉ. రా. 3-119), తాతపేల్పు : బ్రహ్మదేవుడు (నై. 4-129), < సం. ధాతా.
తు. తాతె : బ్రహ్మ.

913. **తానకము** : తావలము, స్థానము (కు. సం. 5-105), జెట్టిపోరులందు జెట్లు నిలుచుండుటయందలి భేదము (విరా. 2-14), వినయాభినయము (ద్వి. హరిశ్చ. పూ. 1186), పడికట్టురాయి (తారక. 1 ఆ.), < ప్రా. ధాణగం, ధాణయం : ఆలవాలము, ప్రదేశము, శరీరచేష్టా విశేషము. సం. స్థానకమ్.

914. **తానము**[1] : తన్నకారముతో పాడెడి పాట (యయా. 4-158), < ప్రా. తాణ- : సంగీత ప్రసిద్ధ స్వరవిశేషము, అమాగ. తాణ- : పాటపాడుట లోని ఒక బాణీ, సం. తానః : స్వరము
అచ్చతెలుగు కావ్యమున ప్రయుక్తమైనను దీనిని తత్సమ మనుట యుక్తము.

915. **తానము**[2] : స్థానము (రా. వి. 2-16), తానదివియలు : స్థానదీపికలు (కు. సం. 12-41, 12-95, 12-225), 'తానపతులును' (యుద్ధమల్లుని బెజవాడశాసనము, క్రీ. శ. 898), < ప్రా. ధాణం : స్థితి, చోటు, ఆశ్రయము, అప. ఠాణ, అమాగ. ఠాణ, ధాణ- : నివాసము, ప్రకారము, పా. ఠాణం, సం. స్థానమ్.
క. టాణ, ఠాణ, తు. ఠాణ, ఠాన, కుఇ. టాణ : నేల.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

916. **తానము**[3] : స్నానము (కాశీ. 2-49, పాండు. 2-146) < సం. స్నాన, స్త్నాన, అప. ణ్హాణ-, అమాగ. ణ్హాణ-, న్హాన-, సిణాణం, జైమహా. జైశౌ. ణ్హాణ-, పా. నహాన-, న్హాన-, ప్రా. ణ్హాణ-, సణాణ-, సిణాణ-, సినాన-, శౌ. ణ్హాణ-, మరాఠీ. నహాణ్, న్హాన్.

క. తాన, త. తానమ్, నానమ్, తు. తాన.

'.........రుద్ర ధారంబువులఁ గృతస్త్నాను లై పరుస.........'

-పండితా. పర్వత. 298.

'.........విభూతి మంగళ-స్త్నాన మొనర్చి ధౌత పరిధానము గట్టి.........'

-హర.

'.........స్త్నాన మహిమంబు భక్తి తాత్పర్య గరిమ'

-కాశీ.

మొదలగు ప్రయోగములిట గమనార్హము.

917. **తాప** : మణి, రత్నము, పొదిగినది (వరాహ. 3-65). చూ. తాపు.

918. **తాపు** : చెక్కు, ఖచించు, పొదుగు (వీథి. 39, రసిక. 1-84), తాపించు : పొదుగు (భా. రా. అర. 2-158), < ప్రా. ధాప, ధప్పియ : ఉంచబడినది, న్యస్తము, అప. ధప్పి, సం. స్థాప-.

క. తాపిసు : స్థాపించు.

919. '**తామర** : పద్మము (అర. 3-373, పండితా. మహి. 103, ద్రో. 5-63), < ప్రా. తామరసం, సం. తామరసమ్.

క. తామరె, తావరె, త. తామరై, మ. తామర, తు. తామరె, కువి. తంబెరి, పర్జి. తామర్.

దేశ్యమని **Kittel**, 100, **TPS**, 9, 1946.

సంస్కృతమునందలి 'తామరస' శబ్దము మ్లేచ్ఛపదమని కుమారిల భట్టు శాబరభాష్య, 1, 3, 5.

920. **తావరము** : రూ. తావలము. స్థిరము (విప్ర. 2-33), < ప్రా. ధావర-, అప. అమాగ. పా. ధావర-, సం. స్థావర-.

తావలము : చూ. తావరము. ఉనికిపట్టు (కర్ణ. 1-49), ఆధారము (శాంతి. 2-169), తార్కాణము (రామా. 5-139), అవకాశము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(కళా. 6-11), స్థలము (ఆం.భా. 2-13), స్థిరము (వసు. 1-121). త.మ. తావళమ్.

921. **తావు :** స్థానము (ఆర. 3-122, ప్రభా. 1-94), కళాస్థానము (పారి. 4-15), < ప్రా. ఠాఉ, అప. ఠాఉ, ఠాఉ, పా. ఠాను, శౌ. తావ : స్థలము (రెడ్డిరాణి పత్రిక, సంపుటము 1, సంచిక 8, పు. 236, 1924), సం. స్థాప-.
క.త. తావు.

తి-

922. **తికము :** రెండు పిఱుదులును వెన్నెముకయుగలియు చోటు, వెన్నెముక అధోభాగము (ఆం. భా. 2-139), < ప్రా. తికం, తిఅం, తియం, అమాగ. తిగం : మూడుదారులు కలియుచోటు, తిఅగం : మూడ, జైమహా. తియం, పా. తికం : మూడు, సం. త్రికమ్.
క. తిక, తిగ : మేఖల, జఘనము, గుదము. చూ. టికము.

923. **తిక్క :** ఉన్మాదము (ఉ. రా. 3-308), తిక్కగొను, తిక్కపట్టు (వేమన. 1-71), < ప్రా. తిక్ఖ : పరుషము, క్రోధము, అప. అమాగ. జైమహా.పా.మా.శౌ. తిక్ఖ, సం. తీక్ష్ణ-.
క. తిక్క.

924. **తిక్కటి :** ఆయుధ విశేషము (రామా. 8-16), < ప్రా. తికట్ఠి, సం. త్రికాష్ఠి-.

925. **తిక్కడి :** నూలు వడికెడి చిప్పకదురు (శ. ర., బ్రౌ.), < ప్రా. తిక్కడ.
క. తికడి, తిక్కడి, తిగడి.

926. **తిగ :** రూ. తివ. మూడు (ఉ. హరి. 3-121), < ప్రా. తిగ, తిఅ, అప. తిగ, అమాగ. తిఅ, తిక, తియ, తీఅ, పా. తిక, సం. త్రిక-.
క. తిగ.

927. **తిత్తి :** సంచి (పండితా. పర్వత. 343, విరా. 2-353), సం. ధృతిః నీళ్ళు మొదలగునవి పోయు తోలు తిత్తి. కొలిమితిత్తి, ప్రా. తిత్తిఇ, తిత్తిఅ.
క. తిత్తి, తివి : తోలుసంచి, సంచి, త. మ. తు. తిత్తి, తు. సిది, సిదె, కువి. తిత్తు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

928. **తిన్న :** మనోజ్ఞము (విరా. 2-67), ఫలించునది (పై. 2-287), తిన్నం దనము : మనోజ్ఞత (విరా. 2-292), మెలకువ (సౌ. 1-16), తిన్నన : మనోజ్ఞమయినది (వసు. 2-56), < ప్రా. తిణ్హ- : చొక్కము, శుద్ధము, చతురత, తిణ్ణ- : సామర్థ్యము, అమాగ. పా. తిణ్హ- : పదిరిక, మెల కువ, సం. తీక్ష్ణ- : చురుకయినది.

929. **తిమ్మనము :** పాలు బెల్లము పిండియు మొదలగునవి గలిపి ఉడికించిన యించుక పలుచని పదార్థము (కాశీ. 7-155), < ప్రా. తీమణం : ఖాద్య విశేషము, సం. తేమనమ్.

క. తేవన.

930. **తిరము :** స్థిరము, నిశ్చలము (ఆది. 5-145, కు. సం. 1-34), ధ్రువము (నృ. 2-129), నాటుకొనినది (ఉ. హరి. 1-3), ఉనికిపట్టు (గంగా. 3-253), < ప్రా. థిర- : నిశ్చలము, నిష్కంపము, సంపన్నము, అప. అమాగ. పా. థిర-, సం. స్థిర.

క. తిర : స్థిరము, తిరె : భూమి, త. మ. తిరమ్, తు. తిర.

931. **తిరసకరించు :** స. క్రి. : నిరాకరించు, పరిత్యజించు (ప్రబంధ. 215), < సం. తిరస్కర-. 'తిరసకరింపుదురు కంటఁదిమిరము గప్పన్' అని పాఠము. "తిరస్కరింపుదురు" అని చదివినను ఛందో భంగము లేదు. ఈ పక్షమున ఈ యారోప మనావశ్యకమనుట స్పష్టము.

932. **తిరు- :** శ్రీ ప్రపదము, శుభకరము, పవిత్రము. తిరుజాస (హర. 1-14), తిరుపాటలు (బసవ. 312), తిరుమాళిగ (వరాహ. 10-16), < ప్రా. సిరీ, సం. శ్రీ.

క. తిర, తిరి, తిరు, సిరి : పవిత్రము, త. తిరు : శ్రీ దేవి, పవిత్రత, మ. చిరి, చిరు, తిరి, తిరు : లక్ష్మి, అదృష్టము, శుభకరము, తు. తిరు : పవిత్రము.

దక్షిణదేశ భాషలనుండి తెలుగున ప్రతిదేయమనుట యుక్తము.

తివ : చూ. తిగ (అచ్చ. రా. సుం. 57).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

933. **తివుడ** : తాళ విశేషము (ధనాభి. 2-42), < ప్రా. తిఉడ, తివుడ-, సం. త్రిపుట- : ఏడక్షరముల కాలముకల ఒక తాళము.

తీ-

934. **తీ-** : వృత్తియందు మాత్రముపయుక్తము, మూడు. తీపంచ : నాలుగు (పండితా. పురా. 369, నిరం. 3-20), < ప్రా. తి, తిణ్ణి, తీ, అమాగ. తి, అశోకప్రా. తీ-, నాగరఅప. తిణ్ణి, పా. తీణి, సం. త్రి-, త్రీణి. చూ. తిగ.

తీతువ : చూ. తీతువు (హంస. 3-12).

935. **తీతువు** : చూ. తీతువ. తిత్తిరి పక్షి (మను. 4-58), < ప్రా. తిత్తిర, తిత్తిరి, అమాగ. తిత్తిర, పా. తిత్తిర, సం. తిత్తిరః, తిత్తిరిః. పర్జి. తీత, ఒల్లారి. కొండెకోర్‌గదబ. తీతె, ఒరయాన్. తితిర్, తేతారి, తేతారీ.

936. **తీరతము** : పుణ్యక్షేత్ర తీర్థాదికముల యొద్ద జరుగు ఉత్సవము (ఆం. భా. వి. 597), < సం. తీర్థ-, అప. అమాగ. జైమహా. జైశౌ. ప్రా. శౌ. తిత్థ-, అశోక ప్రా. తిథ-.

తీలు : చూ. సీలు. క్షీణమైనది (ద్వి. తి. సా. 16,2), తీలుపడు : నిస్సత్వమగు (వేం. పంచ. 1-581).

937. **తీవరము** : త్వర, తొందర (కళా. 3-223), చిరాకు (నిరం. 2-25), వేగము (విజయ. 3-71), తీవరకత్తె : వేగిరపాటుకల స్త్రీ (ఇందు. 6-6), తీవరపెట్టు : తొందరపెట్టు (ముకుంద. 3-381), తీవరించు : త్వరపెట్టు (ఉ. రా. 2-136), < సం. తీవ్రమ్ : అతిశయము, హెచ్చయినది, అమాగ. తివ్వ, ప్రా. తివ్వ : ప్రబలము, గాఢము, ప్రకృష్టము, పా. తిప్ప, తిబ్బ.

క. తీవర : ప్రబలము, రౌద్రము, వాడియైనది, తిబ్బం.

తు-

938. **తుట్టె** : క్షుద్రము, తుట్టెపురుగు : తుచ్ఛసర్పము (రామా. 8-40), < ప్రా. తుట్ట- : త్రుటితము, ఖండితము, ఛిన్నము, సం. త్రుటిత-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

939. **తుట్ర** : మంచువంటి తూరవాన (ఆం.భా. 1-75), < ప్రా. తుట్టిర-: బ్రద్దలగుట, విఱుగుట, సం. త్రుటిత్ర.

940. **తుత్తము** : మైలుతుత్తము (చికి.), < సం. తుత్థమ్, తుత్థకమ్.
క. తుత్త, తుత్తు, తుత్తె, మ. తుత్తమ్.

941. **తుమ్మి** : ఒక కూరాకు దినుసు (ఆము. 4-134), < ప్రా. తుంబీ, పా. తుంబ, సం. తుంబీ.

942. **తురుత్తు** : శీఘ్రము (ఆంధ్రరత్నాకరము), < సం. త్వరిత-, తురత్, ప్రా. తురఇ, తురిత, అప. తుర : త్వర, తురిఅ, అమాగ. తురిఅ, తురియ, అవంతి. తురిఅ, జైమహా. తురియ, మా. తురిద, శౌ. తురిద, మరాఠీ. తురుత్.
క. తురిత, తురుత, తుర్త, తుర్తు : వేగముగా, తొందర, తు. తురుకము, తు. తుర్త, తుర్తు, ఒరయాన్. తుర్తా.
శకటరేఫ ఘటితముగా కొందఱు ప్రదర్శించుట చింత్యము.

943. **తుస** : రూ. తుస్సు. ఊముక, ధాన్యత్వక్కు (చాటుపద్య మణిమంజరి), < ప్రా. తుస : తుచ్ఛధాన్యము, సం-. తుషమ్ : ఊక.
క. తుస : తుషము.

944. **తుస్సు** : చూ. తుస. నీచము, తుస్సువోవు (శాంతి. 4-399).

తె-

945. **తెగడ** : ఒకానొక యోషధి, మందుదినుసు (ఆం.భా. 2-57), < ప్రా. తిపుడ-, సం. త్రిపుటా, త్రిపుటీ : తెగడచెట్టు, త్రివృతా- : తెగడచెట్టు.
క. తిగడె, తిగుడు, తిగుడె, తెగడె : నాగదంతి చెట్టు.
త్రిపుటా శబ్దభవమని ఆం. భా. 2-57, కిట్టెల్, 714.
త్రిఘటా శబ్దభవమని ఆంధ్ర పద పారిజాతము, పురుషోత్తమ కవీయము.
త్రివృతా శబ్దభవమని సూ.ని., కిట్టెల్.

946. **తెడ్డు** : రూ. త్రెడ్డు. కొయ్యగరిటె (భీమ. 2-97, విక్ర. 1-51), < ప్రా. తడ్డూ, తడ్డ : తెడ్డు, సం. తర్దూః.
క. తండు, కొలామీ. తెడ్ : గరిటె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దర్వీ శబ్ద భవమని అడిదము సూరకవి, కవిసంశయ విచ్ఛేదము, 3,65.
దంతూ శబ్ద భవమని వైకృత దీపిక, 59
cf. DED, 2809.
తెనుఁగు : చూ. తెలుఁగు (ఆది. 1-16, పండితా. మహిమ. 194.)

947. **తెమ్న :** కుష్ఠరోగము (ఆం.భా. 3-55), < ప్రా. తిణ్హా- : శ్వేతకుష్ఠు, సం. తీక్ష్ణ.

948. **తెమ్మ :** తడి, ఆర్ద్రిత (విక్రి. 2-52), < ప్రా. తిమ్మ- : ఆర్ద్రి మొనర్చు, సం. స్తిమ్, స్తిమ, తేమ-.
క. తేవ, తేవు.
చూ. చెమ్మ.

949. **తెలిక :** చూ. తెలికి. నువ్వులు ఆడి ఆ నూనెయు తెలిక పిండియు అమ్ముకొని జీవించు జాతి (క్రీడా. 102), తెలిక పిండి : గానుగపిండి (పద్మ. 6-118), తెలిక వాఁడు: గాండ్లవాడు (ఆం. భా. 2-235), < ప్రా. తెల్లిగ, తెల్లిఅ, తిల్లగ : గాండ్లవాడు, తిల్ల, తెల్ల : తైలము, అమాగ. తిల్ల, తేం, తెల్ల : తైలము, జైమహా. తెల్ల, మా. తెల్ల, శౌ. తెల్ల, సం. తైలికః : తెలికవాడు.
క. తెల్లిగ : తైలికుడు, తెల్లగిత్తి : గానులది, కువి. తెలికపిండి, తెల్కురసి : గానులవాడు.
తెలికి : చూ. తెలిక. తిలఘాతకుడు (ద. హిం. శా. 4,668; 4,796).

950. **తెలుఁగు :** చూ. తెనుఁగు. ఆంధ్రభాష (నిర్వ. 1-6), తెలుఁగు దేశము (భీమ. 1-62), తెలుఁగులు : ఆంధ్రులు (ద్వా. 1-42), < ప్రా. తేలంగ, తిలంగ : దేశవిశేషము, తెలుగువారు, అమాగ. తేలంగ. సం. త్రిలింగః, తేలంగ, తేలింగ, తైలింగ.
క. తెలగు, తెలుగు, తెలుంగు : తెలుగు భాష, తెలగిత్తి, తెలిగిత్తి, తెలుంగుతి : తెలుగు దేశపు స్త్రీ, తెలగ, తెలుగ, తెలుంగ : తెలుగువాడు, త. తెలింగ, మ. తెలుంగు, తు. తెలుగు, తెలుంగు.
'త త్త్రిలింగ పదము తద్భవంబగుటచేఁ దెలుఁగు దేశమనఁగఁ దేట పడియె' (9-6) అని కావ్యాలంకార చూడామణి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే-

951. **తేగము** : దానము, ఈవి (ఆం. భా. 2-152), < సం. త్యాగః, అప. చాఅ, అమాగ. చాఅ, చాగ, చాయ, జైమహా. చాఅ, చాయ, పా. చాగ. త్యాగ శబ్ద భవమని రాఐపాటి వ్యాకరణము, 65.
చూ. చాగము.

952. **తేఁకు** : రూ. టేఁకు. శాక వృక్షము (శ. ర.), < ప్రా. సాక, సాగ, పా. సాక, మరాఠీ. సాగ, సాయ, సం. శాకః.
క. తేకు, త. మ. తేక్కు, తు. తెక్కి, తేకు, గోండీ. తేకా మర. cf. **DED**, 2842.

953. **తేజు** : ప్రకాశము (అచ్చ. రా. బాల. 36), శౌర్యము (పైది. 101), ప్రభావము (పైది. 196), తేజులకొటారు : కాంతుల గని (పైది. 136), 'తేజనఁగ వన్నె పేరగు' (ఆం. రత్నా.), < సం. తేజః, అమాగ. తేఅ, తేఉ. తేయ : కాంతి, ప్రా. తేఅ : ఉన్నతము, ప్రతాపము.
క. తేజస్సు.

954. **తేది** : దినము (వ. చా. ప్ర. 112), < సం. తిథిః, అమాగ. తిహి, ప్రా. తిహి.
క. తితి, తేది, త. తెయ్‌తి, మ. తియ్యది, తీయ్‌ది, తేతి, తు. తేది. దేశ్యమని కాంబెల్.

955. **తేరసి** : పదుమూడవు తిథి, త్రయోదశి (ఆసు. 5-202), త్రయోదశ గణము (పండితా. మహిమ. 86), < ప్రా. తేరస, తేర : పదుమూఁడు, తేరసము : పదుమూఁడవు, తేరసీ : త్రయోదశి, అప. తేరహ, అమాగ. తేరస : పదుమూఁడు, తేరసీ : త్రయోదశి, అశోకప్రా. తిదస, తేదస, తేరస, త్రేదస, జైమహా. తేరస, పా. తేరస, తేళస, సం. త్రయోదశ-.
క. తేరస : పదుమూఁడు, తేరసర్ : ప్రసిద్ధులగు పదుమూఁడుగురు శివ భక్తులు, తేరసి : త్రయోదశి, కుఇ. తేరొ : పదుమూఁడు, తేరొతరి : పదుమూఁడవు, కువి. తేరొ : పదుమూఁడు.

956. **తేఁసులు** : ప్రసిద్ధులగు పదుమువ్వురు వీరశైవ భక్తులు (బసవ. 440 పు).
చూ. తేరసి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

957. **తేవము** : తేమ, చెమ్మ (స్త్రీ. 2-5), < సం. తేమమ్. చూ. ఆం. వ్యా. సం. పు. 40, విస్తర. 2, 21, 2 విషయము.

తొ-

958. **తొక్క** : చర్మము (ఆం. పదా. నర. 70), చెట్టులోనగువాని తోలు, పట్ట (శ. ర.), < సం. త్వక్, పా. తచమ్, ప్రా. తయా.

క. తొక్కు, తొగల్, త. తుగల్, తొక్కు, తోల్, మ. తుకల్, తొక్కు, తు. తుగలు, కురుఖ్. చొక్కా.

cf. DED, 2937.

959. **తొగరి** : కందిచెట్టు, అడవి కంది తీగ (సూ. ని.), < ప్రా. తువర, తుఅర: ధాన్య విశేషము, తువరీ, సం. తుబరికా, తువరీ.

క. తువరి, తువరు, తొగరి, తొవరి, త. తువరై, మ. తొగరి, నాయికీ. తొగరి, కొలామీ. తొగర్.

960. **తొచ్చెము** : హీనము (పాండు. 2-153), తుచ్ఛవచనము (రామా. 5-199), < ప్రా. తుచ్ఛ-, చుచ్ఛ-, ఛుచ్ఛ-: క్షుద్రము, అల్పము, హీనము, అమాగ. తుచ్ఛ, సం. తుచ్ఛమ్.

క.తు. తుచ్ఛ.

961. **తొట్టు** : తుంటరి, దుష్టము, తొట్టరి : దుష్టుడు (పండితా. దీక్షా. 43), < ప్రా. దుట్ఠ-, పైప్రా. తుట్ఠ-, సం. దుష్టః.

క. దుట్ట : దుష్టము, పాపయుక్తము, త. తొట్టమ్.

962. **తొండము** : గజహస్తము (ద్రో. 1-317), మోటగూన తోక < ప్రా. తుండం, తొండం, అప. తుండ, తొండ-, అమాగ. సొండా, పా. తుండ-, సొండా, సొండీ, మా. తుండ-, శౌ. తొండ-, సం. శుండ-, శుండ-.

క. చుండు, సొండలు, తొండలు, త.మ. చంటు, త. తొంఠై, తొంటలమ్, తు. దొండ, గోండీ. తొడ్డీ : మొగము, పర్జి. చొండ్ : ముఖము, ముక్కు, చొండ : గజహస్తము, జొండం, జొండొం, బ్రాహూఈ. సుంట్.

cf. DED, 2713, also BSOAS, 12, 395.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

963. **తొంద** : రూ. తొందు. బొజ్జకలవాడు (ఆం.భా. 2-120), < ప్రా. తుందిల, తుందిల్ల : లంబోదరుడు, తుందం : బొజ్జ, సం. తుందమ్, తుందీ. తు. తొందె : పెద్ద.

తొందు : చూ. తొంద (ఆం.భా. 2-120).

964. **తొర** : వేగిరపాటు (రా.వి. 1-80, ఉ.రా. 5-97), ఆపద (హరిశ్చ. 4-108), < ప్రా. తుఅర : వేగిరపడు, తువర : తొందరపాటు, అప. తరు : వేగముగా, అమాగ. తురిఅ, తురియ : తొందరపాటుగా, మా. తువల, శౌ. తువర, సం. త్వర-.

క. తొరిత, తొరె.

965. **తొలసి** : రూ. తొళసి. తులసిచెట్టు, హరిప్రియ (జై. 7-197), < ప్రా. తులసీ : లతా విశేషము, అమాగ. తులసీ, దేప్రా. తురసీ, తురసలతా, తులసీ, పా. తులసి, సం. తులసీ.

క. తొళచి, తొళచె, తొళంచె, తొళసి, త. తుళపు. తుడాయ్, తు. తులచి, తులసి, తుళసి,

ద్రావిడ పదము కానోపునని బరోగారు, **Dr. Studies, p.** 133.

మూల భాషా పదమేదో యెఱుగరాదని రైస్ డేవిడ్స్, పాళి నిఘంటువు, 139.

తొళసి : చూ. తొలసి (తాళ్ల. 4-170),

తో-

966. **తోరము**[1] : స్థూలము (కు. సం. 8-67, అను. 2-418), బలయుక్తము (ద్రో. 5-174), దీర్ఘము (కర్ణ. 3-38), అధికము (హరి. పూ. 3-7), చక్కనిది (యయా. 4-14), దట్టము (ఉ.రా. 3-344), తోరహత్తించు: సమృద్ధముగానిచ్చు (పాండు. 2-28), < ప్రా. థోరం : గొప్పది, పెద్దది, థుల్ల, థూల, అమాగ. జైమహా. థుల్ల, పా. థుల్ల, థూల, దేప్రా. థోర-, శౌ. థూల, సం. స్థూల-, స్థూర- : దట్టము, సాంద్రము, బరువైనది, పెద్దది, బలము గలది.

క. తూళ, త. తూలమ్, తు. తోర : సాంద్రత, లావు, గొప్పది, పెద్దది.

స్థూర శబ్ద సంబంధియని వూల్నర్, Woolner, 29.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థూల శబ్ద భవమని హేమచంద్రుడు.
స్థవిర శబ్ద భవమని కులకర్ణి, మరాఠీ వ్యుత్పత్తి పదకోశము, 397
దేశ్యమని కాంబెల్, 287.

967. **తోరము²** : వ్రత సూత్రము (మను. 3-88), < ప్రా. దోరీ, దోరో : రజ్జు భేదము, సం. దోరః.
కొండేకోర్‌గదబ. త్వారు : త్రాడు, దారము.

968. **తోసము** : సంతోషము (సర్వ. ల. సా. సం. 1-32), సాంబ. మాన. 23), < ప్రా. తోసో : ఆనందము, సంతోషము, అమాగ. తోస-, అశోకప్రా. తోస-, పా. తోసనం, తోసిత, నే. మరాఠీ. తోష్-, సం. తోషమ్.

969. **త్రికటి** : బల్లలు, పలకలు మొ.వి ఉంచుటకు అనువగు మూడు కొయ్యలతో చేసిన చట్టము (క్రీడా. 40), < సం. త్రికాష్ఠీ.
క. తికటి, తిక్కటి, తిగటి : త్రికోణము, తాపీవాని పనిముట్టు, త్రాళ్ళు పేనుటలో వాడు ముక్కొయ్య సాధనము.

970. **త్రెడ్డు** : కొయ్యగరిటె (భీమ. 2-115), పడవ నడుపువాని సాధన విశేషము (శివరా. 1-6), < సం. తర్దు, తర్దూ.

971. **త్రేది** : మూడు వేదములు తెలిసినవాడు, బ్రాహ్మణులలో ఒక పట్టపు పేరు (బసవ. 512 పు.) త్రేదుల : 'త్రేదులవారిల్లు తెనపున(గలసి-నాదిత్వ కూచి యిల్లప్పుడ పొలిసె....' (పైది. పు. 511), < సం. త్రివేదిన్ : మూడు వేదములు నెఱిగినవాడు.

ద-

972. **దక్కినము** : దక్షిణదిశ (ఆం. భా. 1-71, అప్సరా. అర. 108, సాంబ. దేవ. 12), దక్కిన (దిక్కు) దక్షిణ దిక్కు (భా. రా. ఆర. 1-76), < ప్రా. దక్ఖిణం, దక్ఖిణా, దాహిణం, అమాగ. దక్ఖిణం, దాహిణం, ఆవంతి, దక్ఖిణ-, జైమహా. దక్ఖిణ-, దాహిణ-, పా. దక్ఖిణ-, మా. దఖ్‌ఖిణ (మృచ్ఛ.), శాబరీ. దశ్కిణే, శౌ. దక్ఖిణ-, సం. దక్షిణ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. దక్షిణ, త. తక్కణం, రక్కిణం, మ. తక్కిణం, రు. దచ్చణె, ఒరయాన్. దఖిన్, దఖ్నే.

973. **దగ** : దప్పి (ద్రో. 5-267), తాపము (శై. 7-16౧), ఆయాసము (పాండు. 4-224), < ప్రా. దాహో, దాహో : తాపము, భస్మీకరణము, రోగ విశేషము, దగం : నీరు, జలము, సం. దాహః.
క. దగె : వేడి, మ. దాహమ్.

974. **దచ్చవుక** : రెండు నాలుగులు, ఎనిమిది (ఉ. హరి. 3-121), < సం. ద్విచతుష్క, ద్వాచతుష్క-.

975. **దట్టి** : రూ. దట్టీ. కాసెకోక (ఆము. 6-81, మను. 4-103), < సం. ధటీ, ధట్టీ: గోచి, వస్త్రఖండము, మరాఠీ. ధటీ, ధట్టీ.
క. దట్టి : మొలత్రాడు, దట్టి, త. తట్టి, తు. దట్టి.
దేశ్యమని కిట్టెల్, ధృత శబ్ద భవమని సునీతి కుమార చాటర్జీ.

976. **దట్టుఁడు** : ధీరుడు (అర. 5-223), < ప్రా. ధట్ఠో : ప్రగల్భుడు, నిర్దయుడు, దిట్టడు, సం. ధృష్టః.

977. **దడ** : కొయ్యత్రాసు (ఉ. హరి. 5-50), < ప్రా. ధడా : సం. ధటమ్, ధటా : త్రాసు.

978. **దడము** : సమూహము (కు. సం. 11-5, ఉద్యో. 1-220), సేన (భా. రా. బాల. 693), < ప్రా. దలం : సైన్యము, సమూహము, భాగము, పా. దలం, సం. దలమ్ : సైన్యము.
క. దల, దళ : సేన, మ. దళం : సేన, దళవాయి, సేనాని, తు. దళ : సేన, దళవాయి : సేనాపతి, ఒరయాన్. దల్.
దడిమము : చూ. తలిమము (కళా. 7-65).

979. **దడిగ** : ఖేటకము, డాలు (శ్రీ. 2-3), < సం. ధటకా.

980. **దడియము** : రెండుపీసెలు (ఆం.భా. 2-269) < ప్రా. ధడయం, ధడియం, సం. ధటకమ్, ధటికమ్ : ఒక తూనిక, పదితులములు, నలువది రెండు గురిగింజల యెత్తు.
క. దడె : పదిసేర్లయెత్తు, త. తడై, మ. తటయ, తు. దడె : ఏడు పౌనుల యెత్తు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

981. **డడ్డెము** : ఒక విధమైన మూఁకుడు (ఆం.భా. 2-248), < ప్రా. ధడయ, సం. ధటక : త్రాసు.

982. **దణి** : ప్రభువు, స్వామి (సాంబ. దేవ. 2), సేనాపతి (ఆం.భా. 2-184), < ప్రా. ధణి, ధణిఅ : స్వామి, ధణి : ధనికుడు, అమాగ. ధణియ : సంపన్నుడు, పా. ధనియ : అప్పిచ్చువాడు, మరాఠీ. ధణీ : ప్రభువు, యజమాని, సం. ధనీ, ధనికః.

క. దణి : యజమాని, దణితన : స్వామిత్వము.
ధ్వని శబ్ద భవమని పురుషోత్తమ కవీయము, 70.
దంట : చూ. జంట. జంటయైనది (ప్రభా. 2-72), జంట (ఆం. భా. 2-100).

983. **దంటు** : జొన్నలోనగువాని కాడ (మను. 4-37), < ప్రా. దండో : కట్టి, యష్టి, సం. దండ-.
క. తండు, దండ : కట్టి, త. తంటమ్ : కాడ, కొమ్మ, తంటు : కట్టి, కొమ్మ, దుడ్డుగట్టి, మ. తంటు : కొయ్య, కట్టి, తు. దంటె, కొడగు. తండు.

984. **దండియ** : రూ. దండె. కిన్నెర (హరి. ఉ. 3-33, నృ. 1-81), < ప్రా. దండిఆ, దండఅ, అమాగ. దండిఆ : బెత్తము, పా. దండకో, సం. దండికా.
క. దండగ, దండిగె : త్రాసుకొయ్య, పల్లకీ బొంగు, వీణ కట్టి, వీణ, మ. తెండం : అడ్డుగొయ్య, తు. దండిగె, కుఇ. దండ : బొంగు, దండి : కొయ్య, కాడ, ఒరయాన్. దండి, బ్రాహూఈ. దండ.

985. **దండియము** : రూ. దండెము. వస్త్రములు ఎండవేయుట మొదలగు వానికై అడ్డముగా కట్టెడు కట్టి, మొ. (పాండు. 4-237), < ప్రా. దండయ, దండిఅ, సం. దండికమ్.

986. **దండు** : సేన (కు. సం. 3-107, నిర్వ. 5-58), దండయాత్ర (ఉద్యో. 4-135), సమూహము (హర. 7-80), < ప్రా. దండో : సేన, అమాగ. దండ- : సేన, సం. దండః : సైన్యము.
క. దండు : సేన, త. తంటు, మ. తండు : పై.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దండుగ : చూ. దండుగు. అపరాధ పరిహారమునకుగాను అపరాధివలన వసూలుచేయు ధనము (సకల నీతి. 4-241, శుక. 2-218), రాజు ధనవంతుని బలాత్కారము చేసి పుచ్చుకొనెడు ధనము (ద్వి. విష్ణు. పూ. 3, శ. ర.).

987. **దండుగు** : రూ. దండుగ, దండువ, దండువు. అపరాధము చేసినందుకై ఆ యపరాధికి అధికారి శిక్షకు మాఱుగా విధించు ధనము (కు. సం. 10-163, విజ్ఞా. 2-129), < ప్రా. దండ, దండిఅ : శిక్ష, సం. దండః : శిక్ష, జరిమానా.

క. దండ, త. తంటమ్, మ. తెంటం, తు. దండ, బ్రాహూఈ. దండ. cf. DED, 2479.

దండువ : చూ. దండుగు (దశకు. 6-101).

దండువు : చూ. దండుగు (విజ్ఞా. 2-11, పి. శకుం. 4-175).

దండె : చూ. దండియ. వీణ (నృ. 1-81, తాళ్ళ. 4-109, ఆము. 6-96), ఆయుధ విశేషము (కాశీ. 7-95), పల్లకీ బొంగు (ద్వి.హరిశ్చ. ఉ. 2229), తంబుర (ఆము. 4-35), పడుగు నేలరాచు కొనకుండ మగ్గపు గుంత కెదుట అడ్డముగా పాతిన కొయ్య (హంస. 2-11).

దండెము : చూ. దండియము. వస్త్రాదులు ఎండవేయుట మొదలగువానికై అడ్డముగా గట్టెడు కఱ్ఱ, మొ. (హంస. 1-151), గరిడి సాధనములలో నొకటి (శశాం. 2-16).

988. **దత్తు** : స్వీకారము (రాధికా. 1-18), < ప్రా. దత్త-, సం. దత్తమ్. మ. దత్తు : దత్తత, తు. దత్త, దత్తె. దత్తపుత్రుడు.

989. **దద్దడము** : సోపానవీథి (పరమ. 1-82, చం. రా. 2-26), < ప్రా. దద్దర : మెట్లవరస.

990. **దద్దు** : కణితి (నవ. 3-107, పం. 19), చీమ మున్నగునవి కుట్టుట చేతను, పైత్యముచేతను, బెత్తము మొదలగువానితో కొట్టుట మున్నగువాని చేతను కలిగెడు బుడిపి (ఉ.రా. 5-20), < ప్రా. దద్దు, దద్ధు, రోగ విశేషము, పా. దద్దు, దద్ధు, సం. దద్రూః, ధర్దూః.

క. తద్దు, దద్దు, దర్దు, త. తత్తు, తు. దద్దు, కుఇ. దదు, దదో, పర్జి. దాప్, కువి. తదూ, ఒరయాన్. దద్దూ, కురుఖ్. దద్దూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

991. **దద్దుపు** : దద్దు (ఆం. భా. 2-131), < సం. దద్రూః, దర్దూః, ప్రా. దద్దుల-. చూ. దద్దు.

992. **దనము** : విత్తము (వేంక. 75, సాంబ. మాస, 48), < ప్రా. ధణం : విత్తము, అమాగ. ధణం, పా. ధనం, సం. ధనమ్.
క. దన, దనవు : గోధనము, గోవు, మ. తనమ్ : సంపద, తు. దన : ధనము, కుఇ. దొనా : ఆస్తి, సంపద,

993. **దంతె**[1] : జాంబవతీ వృక్షము (ఆం. భా. 2-68), < ప్రా. దంతియా, దంతీ : వృక్షవిశేషము, అమాగ. దంతియా, సం. దంతికా, దంతీ : నేపాళవృక్షము.
క. దంతి.

994. **దంతె**[2] : మిద్దెటింటికి అడ్డముగా వేసెడు పట్టె (దశా. 4-49), అచ్చుకట్టు దంతె (ఆం. భా. 2-233), < ప్రా. దంతయ : దంతములుకల, అమాగ. దంతాల : ఎండినగడ్డి, కసవు మొ. వి ప్రోవుచేయుట కుపకరించు కొయ్య పనిముట్టు, సం. దంతక, దంతిన్.
క. జంతె : మిద్దెపింటికి అడ్డముగా దూలముమీద వేసెడు పట్టె.
తండక శబ్దభవమని వై.దీ.

995. **దండడి** : సాంద్రత (విరా. 2-60), అధికముగా (పై ౬-107), సమ్మర్దము (హరి పూ. 7-170), దంతడించు : రాయిడిపడు (ఆర. 7-28), దండడిపెట్టు, సమ్మర్దముకలిగించు (విరా. 4-184), సంకుల రణము (ఆం. భా. 2-222), < ప్రా. ధంధోలియ : ఘూర్ణితమగు, అలజడినొందు, మరాఠీ. ధాందల్ : కలత, అలజడి, సంక్షోభము.
క. దందలె, దాందలె : అలజడి, రాయిడి.

996. **దందన** : మాయ, జాలయ, దందనసేయు : మోసగించు (చంద్ర. వి. 1-60), < సం. దంధన- : శాశ్వతము కానిది (పురుషోత్తమ కవీయము, 69).

997. **దబ్బ** : దర్భ (ఆం. భా. 2-297), < ప్రా. దబ్బణం-, సం. దర్భతి, దర్భయతి, దృభ్- (ధాతుపా. 34, 16) కుట్టు, కలిపికుట్టు, బొత్తిగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దట్టు, దృబ్ధ : కలిపి కుట్టిన, దృబ్ధి : రచించుట, దొ_త్తిగా కుట్టుట, మరాఠీ. దాభణ్-.

క. దబ్బణ, దబ్బళ, త. తప్పణమ్, తు. దబ్బణ.

998. **దమ్మ౦డు** : రూ. దమ్మ౦డు. ధార్మికుడు, కపటములేనివాడు (హరిశ్చ. 4-101, విప్ర. 3-9), < ప్రా. ధమ్మిల : ఆచారపరుడు, అప. అమాగ. ధమ్మిల : ధార్మికుడు, సం. ధార్మికః.

999. **దమ్మము**[1] : నాలుగు రాసులనాణెము (ఆం. భా. 2-274), < ప్రా. దమ్మ-: ఒకానొక బంగారు నాణెము, నే. మరాఠీ. దామ్, సం. ద్రమ్మః.
క. దమడి, దమ్మిడి, కువి. దమ్మిని : ఒక నాణెము.

1000. **దమ్మము**[2] : ధర్మము, పుణ్యము, దమ్మరాజులు : ధార్మికో_త్తములు (కువల. 2-114), దమ్మకవిల : ధర్మార్థము విడిచిన కపిల గోవు (బసవ. 7 ఆ), < ప్రా. ధమ్మ-, అప. అమాగ. జైమహా. పా. మా. ధమ్మ- : పుణ్యము, సదాచారము, శుభకర్మ, సం. ధర్మ-.
క. తు. దమ్మ, కుఇ. దొర్మా : దానము, ధార్మికత.
దమ్ము౦డు : చూ. దమ్మ౦డు. అజ్ఞుడు, తెలివిలేనివాడు (ఆం. భా. 3-12).

1001. **దయ్యము** : విధి (నిర్వ. 10-57, ఉద్యో. 3-67), దేవుడు (భీష్మ. 3-286, హరి. పూ. 7-123), పిశాచము (నై. 2-122, భోజరా. 5-233), దేవత (యయా. 1-12), < ప్రా. దఇవ- : దైవము, భాగ్యము, అదృష్టము, ప్రారబ్ధము, దఇవ్వ, దెవ్వ, అప. దఇవ, దేవ- : పిశాచము, అమాగ. దివ్వ, నాగరఅప. దెవ్వ, దెఇవ్వ, పా. దేవ, దేవతా, మా. శౌ. దెవ్వ, సం. దేవః, దైవమ్.
క. దైయ, దైయ : రాక్షసుడు, దెవ్వ, దెవ్వ : పై., త. తెయ్వమ్ : దేవత్వము, మ. తెయ్యం, దెయివం, తు. దెయ్య, దైయ, దెవ్వ : పిశాచము, దైవ, దెయివ, బ్రాహూఈ. దేవ్ : రాక్షసుడు, భూతము. జొరాష్ట్రీయను మత సంప్రదాయమున 'అహుర' (< అసుర) అనగా దేవత, 'దేవ' అనగా పిశాచము అని వ్యవహారము. గీర్వాణ వాణీ వ్యవహారము దీనికి విపరీతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1002. **దర** : వెల, మూల్యము (ఆం.భా. 2-267), < సం. ధర, ధారణ.
క.తు. దర : వెల, కువి. ధర.

1003. **దరమము** : ధనుస్సు (ప్రబంధ. 160), < సం. ధర్మః.

1004. **దరిసించు** : చూచు (విక్ర. 5-168, భాగ. 10- ఉ. 1155), < ప్రా. దరిసేఇ, సం. దర్శ-.

1005. **దరిసెనము** : రూ. దరుసెనము, దర్సెనము. రాజాదులను జూడబోవు నపుడు తీసికొనిపోయి యిచ్చెడు కానుక (వీర. 1-196, నార. 1-124), చూచుట (కుచేల. 2-76), < ప్రా. దరిసణం, దరిసణ, దిరిసణం : దర్శనము, దరిసణీయ : కానుక, దరిసియ : ప్రదర్శితము, అమాగ. దరిసణం, అవంతి. దరిసేటి (దర్శయతి), జైమహా. దరిసేఇ (దర్శయతి), నాగరఅప. దరస-, పా. దస్సన, మా. దంశ, శౌ. దంస, అశోక ప్రా. దశణ- (గిర్నార్), దసన (కాల్సి, ధౌలి), ద్రశన (షాబాజ్‌గఢీ).
క. దరిసణ, దరిసన, దరుసన.

1006. **దరుమము** : న్యాయము, 'ఈ ధరమానకు ....' (ద.హిం.శా. 10, 319, క్రీ.శ. 1410), దరుమయ్య (పండితా. మహిమ. 93), < ప్రా. ధరమ- పై. ధరమ-, అప. అమాగ. అశోకప్రా. పా. ధమ్మ-, సం. ధర్మ-.
త. మ. తరుమమ్.

1007. **దరువు** : గీతి విశేషము, ధ్రువ (వరాహ. 9-145), దరువులు పెట్టు : గీతికలు పాడు (ద్వి. పరమ. పు. 566), <సం. ధ్రువా : గీతి విశేషము.
క. దరువు : ప్రదర్శనారంభమునందలి ఒక పాట, త. తరు : ధ్రువ.
దరుసెనము : చూ. దరిసెనము (తాళ్ల. 5, 51).
దర్సెనము : చూ. దరిసెనము : కానుక (కాశీ. 4-99, ద్వా. 9-45, పి. శకుం. 4-175).

1008. **దళము**[1] : ఆధిక్యము (విజ్ఞా. 2-55, 2-68, భా. రా. యు. 1579), దట్టము, దళసరియైనది (భా. రా. యు. 652, నై. 7-63), చిక్కనిది (ఆము. 4-151), సమృద్ధము (ఆము. 5-142), < ప్రా. దఢ-, సం. దృఢ-.
క. దళ, త. తళమ్, తు. దళ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1009. **దళవాయి** : సేనా నాయకుడు (జై. 8-16, వరాహ. 6-80), < ప్రా. దలవఈ : సేనాపతి, సం. దలపతి, దలవాహి.
క. మ. తు. దళవాయి, కొడగు. దళబాయ్, తు. దళవాద : సేన.
దళవాహి శబ్ద భవమని ఆంధ్ర పద పారిజాతము, 359.

1010. **దవనము** : వాసనగల మూలికా విశేషము (కు. సం. 6-13), దవన పున్నమ (పండితా. పురా. 360), < ప్రా. దమణక, దమణగ, దమణయ, దవణయ, అమాగ. దమణగ, సం. దమన-, దమనక, దామన.
క. జవన, దవన, త. తవనక, తు. దవనక.

1011. **దవళము** : గీతి విశేషము, స్త్రీలు పాడెడు ఒక విధమగు పాట (యయా. 4-101), < ప్రా. ధవల- : ఛందో విశేషము, మరాఠీ. ధవళ, ధవళ, ధవళేఀ : పాట, సం. ధవల : ఒకానొక రాగము, ధవలితమ్ : విజయము, అదృష్టము.
కం. దవళ : శుభము.

1012. **దవసము** : కొల్చు, ధాన్యము (రెట్ట. 3-38, ఆం. భా. 2-236), < ప్రా. జవసం : గడ్డి, తృణము, గోదుమలు మొదలగు ధాన్యము, సం. యవసమ్.
క. దవస, తవస : ధాన్యము, గింజలు, త. తవచమ్, తు. దవస : మహసూలు, ధాన్యము వగైరా.
దవు : చూ. దవ్వు (కు. సం. 2-86, ఉ. హరి. 1-63).

1013. **దవుడ** : రూ. దౌడ (సకల నీతి. 3-5), < ప్రా. దాఢా : పెద్ద పల్లు, అమాగ. దాఢా, చూపై. తాతా, పా. దాలా, శౌ. దాఢా, సం. దంష్ట్రా, దాఢా, దాఢికా.
క. దవడు, దవడె, దవిడి, దవుడె, దావడె, దాడె : కోర, దవడయెముక, త. తవడై, తాడై, మ. తాట, తావట, తు. దవడె, దవుడె, దాడె.

1014. **దవ్వు** : రూ. దవు, దౌ. దూరము (ఆది. 4-68), దూరస్థము (ఆది. 7-25), దూరప్రదేశము (విరా. 3-36), దవ్వు దవ్వుల (కు. సం. 5-2), < ప్రా. ధావ : పరుగెత్తు, ధావణం : పరుగెత్తుట, దవీఅ : దవ్వు, సం. దవీయస్ : బహుదూరము, దవయతి : దూరమగు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1015. **దాక**[1] : మూతి వెడల్పుగల చిన్నకుండ (బ్రౌ), < సం. ధాకః : ఆధారము.

1016. **దాక**[2] : ఒకానొకతీగ, ద్రాక్ష (ఆం. భా. 2-57), దాకతీవ (రసిక. 4-35), < ప్రా. దక్ఖా, అమాగ. దాఖ, మరాఠీ. దరాఖ్, ద్రాఖ్, ద్రాక, సం. ద్రాక్షా.
కుఇ. ద్రక, కువి. ద్రక్ష.

1017. **దాడి** : దండయాత్ర (విరా. 3-126, భా.రా.బాల. 146), ఔద్ధత్యము (చం. రా. 5-26), దాడికాఁడు : దండెత్తువాడు (కేయూ. 4-27), వేగులవాడు (నృ. 2-60), దాడివోపు : దండెత్తు (ఉద్యో. 2-111), < ప్రా. ధాడీ : సైన్యము, ఆక్రమణ, దండయాత్ర, సం. ధాటీ.
క. దాటి, తు. దాది : అపాయము.
దాడినిమ్మ : చూ. దాడిమ్మ (యయా. 4-7), దాడిమ + నిమ్మ.
దాడింబ : చూ. దాడిమ్మ (ఆం.భా. 2-50).

1018. **దాడిమ్మ** : రూ. దాడినిమ్మ, దాడింబ, దానిమ్మ, దాలిమి. ఒకానొక ఫల వృక్షము (సాంబ. స్థా. 57), < దాడిమ-, దాడిమీ, దాలిమ-, అప. దాళింబ, అమాగ. దాడిమ-, దాలిమ-, పా. దాలిమ-, శౌ. దాడిమ-, సం. దాడిమః, దాడింబ.
క. డాడిమ, డాలిమ, డాళిమ, డాళింబ, దాడిమ, దాడిమి, దాడింబ, దాడింబె, దాలిమ, దాళింబ, దాళింబర, తు. దాలింబ, దాలించి, దాళింబ, కువి. దాలింబ.

1019. **దాఁటు** : సమూహము (విక్ర. 1-73), దాఁటుకట్టు : గుంపుగూడు (నా. పంచ. 2-194), దాఁటువడు . గుంపుకట్టు (హరి.పూ. 6-8), < సం. దండః.

1020. **దాతు** : గైరికాది ధాతువు, దాతుబొట్టు : గైరికాది ధాతు విశేషముచే జేయబడిన తిలకము (ద్వా. 8-9), < సం. ధాతు-, ప్రా. ధాఉ : లోహము.
తు. దాతు : ధాతువు.

1021. **దాది** : రూ. దాదిలి. పాలిచ్చి పెంచుస్త్రీ, పెంచినతల్లి (ఆది. 4-235), చేటిక (అర. 2-114), < ప్రా. ధత్తీ, ధాఈ, ధావీ : ఉపమాత, అమాగ. ధాఇయా, దాఇ, అంకధాఇయా : పాలిచ్చి పెంచు స్త్రీ, అయిదుగురు దాదులలో నొకతె, పా. ధాతి, శౌ. ధాఈ, సం. ధాత్రీ, మరాఠీ. ధాయా,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నే. దాఇ, దావి, దాపి : వృద్ధ దాసిస్త్రీ, బంగాళీ. దాపి : అవ్వ, గుజరాతీ, మరాఠీ. దాదీ : వృద్ధస్త్రీ.

క. దాది, దాయి, త. తాతి, మ. తాచ్చి, తాయి : దాది, గోండీ. దఇ : తల్లి, బ్రాహూయీ దాతీ : దాది.

దాదిలి : చూ. దాది (కకు. 3-14).

దానిమ్మ : చూ. దాడిమ్మ (సాంబ.స్థా. 57), చూ. దానినిమ్మ.

1022. **దామెన :** పెక్కుతలుగులుగల యొక్క నిడివి త్రాడు (ఏరా. 1-275), దామెన త్రాడు (హరి.ఉ. 4-253), దామెనకొయ్య : దామెనకట్టు స్తంభము (పైపి. 5-206), దామెనవేట : అచ్చటచ్చట దామెనలు గూర్చి చేయు వేట (ద్వి. 8-22), < ప్రా. దామణ, దామణీ, దావణ-. : పెక్కు పలుపులుగల పెద్దత్రాడు, అమాగ. దామణీ : ఆవు వెనుక కాళ్లను కట్టు త్రాడు, దామిణీ : త్రాడు, సం. దామన్, దామనీ : కాలి త్రాడు, దామెన.
క. దాణి, దావణి, దావణి, దావు. త. తాంపు.

1023. **దాయ :** జ్ఞాతి (ఆను. 3-199), శత్రువు (కు.సం. 11-92, ద్రో. 4-312), < ప్రా. దాయాద-: పైతృకమునకు భాగస్వామి, సం. దాయాదః.

క. దాయాది, దాయిగ, మ. తాయాతి.
దేశ్యమని శ.ర.

1024. **దార :** క్రమము (ఉ. హరి. 3-124), ధారాపూర్వకముగా నీబడిన దానము (ద్వి. హరిశ్చ. ఉ. 429), నీటిజాలు (పారి. 4-16), కవిత్వాదుల అవిచ్ఛిన్నగతి (సమీర. 1-15),

దారవోయు : అర్పించు (కాశీ. 7-186), దానముచేయు (భాగ. 10. పూ. 113), < ప్రా. ధారా : జలధార, ప్రవాహము, అశ్వగతి విశేషము, వర్షము, కత్తిఅంచు, పా. ధారా, సం. ధారా.
క. తు. దారె, త. తారై, మ. ధార.

1025. **దారణ :** ధాన్యాదుల వెల (కేయూ. 2-10), < ప్రా. ధారణ-. సం. ధారణ. మరాఠీ. ధారణ : వెల.

క. దారణ, దారణె, దార్లె : బజారువెల, త. తారణై, తు. దారణె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1026. **దారబందము** : ద్వారబంధము (ఉ. హరి. 1-53), < సం. ద్వార బంధ-.

1027. **దారము**[1] : నూలిత్రాడు (ఆం. భా. 2-295), < ప్రా. ధారా, దవరయ, సం. ధారా, దవరక, దోరక- : త్రాడు.

క. తు. దార, త. తార్, తారమ్.

దారము[2] : చూ. దువారము, దారబందము (ఉ. హరి. 1-53, ఆం. భా. 2-21)

1028. **దారి** : ధరించువాడు, జడదారి : ఋషి (వసు. 2-78), విసదారి : పాము (అచ్చ. రా. బాల. 31), < ప్రా. ధారి, మా. ధాలి, సం. ధారీ.

1029. **దాలి** : పాలు కాచుటలోనగువానికి జేర్చిన పిడుకలప్రోగు (వేం. పంచ. 4-455, మను. 4-60), దాలిగుంట (శుక. 2-408), < ప్రా. ధాలి, ధాలిఆ, ధాలీ : పాక పాత్రము, అమాగ. ధాలీ : కంచము, పా. ధాలీ, సం. స్థాలీ : మట్టిపెనము.

క. తాళి, తాళె : పిడుకలప్రోగు.

దాలిమి : చూ. దానిమ్మ (కు. సం. 3-74).

1030. **దాసము** : సేవ, ఆరాధన, దాసమయ్యె : సేవకుడు (ఆము. 4-43), < ప్రా. దాసో : నౌకరు, కింకరుడు, సం. దాస్యమ్.

1031. **దాసరి** : వైష్ణవ మతావలంబియగు నొక జాతి శూద్రుడు (ఆము. 4-7, రాధికా. 4-91), దాసరిబుట్ట : తిరిపెమెత్తుకొనెడు బుట్ట (వైజ. 3-94), < ప్రా. దాసఆర, దాసఆరి, సం. దాస్యకారి-, దాసేరః : చేపలవాడు.

క. దాసరి, తు. త. తాచన్, తాచరి, దాసయ్యె.

సం. దాసర శబ్దభవము కానోపునని డా. నరసింహయ్య, Grammar of the Oldest Kannada Incriptions, p. 307.

ది-

దిగ : చూ. దుగ. జూదమాడుటకుపయోగించు పాచికలమీది ముద్రా విశేషము (ద్వా. 10-88).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1032. **దిగ్గియ** : రూ. దిగియ, దిగ్గియ. నడబావి (ఆము. 5-122), < ప్రా. దిగ్ఘిఆ, దీహియా : మెట్లనూయి, అమాగ. దీహియా : లోతయిన బావి, సం. దీర్ఘికా.

1033. **దిచ్చరి** : వ్యభిచారిణి (వేం. పంచ. 1-596), మాయలాడి (ద్వి. పరమ. 337) దిచ్చరించు : మైకివ్యాపించు (క్రీడా. 95), < సం. దిక్చారిణీ (సూ. ని.)

దిట : చూ. దిట్ట. ధైర్యము (కాశీ. 5-267), దార్ఢ్యము (భాగ. 3-698), దిటదేఱు : సమర్థమగు (సమం. 4-4).

దిటము : చూ. దిట్ట. అతిశయము (దశా. 3-377), శక్తి (శుక. 2-334), ధైర్యము (ఉ. రా. 1-111), ధ్రువము (ఉ. హరిశ్చ. 4-56), స్పష్టము (సారంగ. 2-230).

1034. **దిట్ట** : రూ. దిట, దిటము, దిట్టము, చతురుడు (భా. రా. అర. 1-144), ధీరవ్యక్తి (ఉ. హరి. 1-56), ధైర్యము (కాశీ. 4-60), సమర్థుడు (పారి. 1-49), ఉద్ధతుడు (శుక. 3-18), శ్రేష్ఠుడు (వేమన. 3-120), < ప్రా. ధిట్ఠ- : ప్రగల్భుడు, సుస్థిరుడు, ధైర్యశాలి, అప. అమాగ. ధిట్ఠ-, సం. ధృష్టః.

క. దిట, దిట్ట, దిట్టు, మ. తిట్టం, తు. దిట, దిట్ట.

1035. **దిట్టఁడు** : ధీరుడు (నృ. 5-3), సమర్థుడు (ఉ. రా. 5-11), ఉద్ధతుడు (వేం. మా. 4-160). చూ. దిట్ట.

దిట్టము : చూ. దిట్ట. దృఢము (భోగినీ దండకము), ధైర్యము (చంద్రా. 6-148), నిశ్చయము (ఆం. భా. 1-103).

1036. **దినసరులు** : దినచర్య (ఇందు. 2-209), ప్రతిదిన కార్యక్రమము వ్రాయు పుస్తకము (రఘునా. 11 పు.), < సం. దినచర్యా (సూ.ని.).

1037. **దినారి** : పైడి (నా. పంచ. 1-50), < ప్రా. దీణార- : బంగారు నాణెము, అమాగ. దీనార- : బంగారు నాణెము, సం. దీనారః.

1038. **దిబ్బెము** : దీపము, దిబ్బెమెత్తు : దీపమెత్తి ప్రమాణము చేయు (పాండు. 1-63), < పా. దిబ్బ : దివ్యము, ప్రా. దివ్వ : దేవతా సంబంధి, మనోహరము, ప్రధానము, సం. దివ్య-.

క. దిబ్బ, దెబ్బ : దేవతాసంబంధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1039. దిరిసము : చూ. గిరిసెము, దిరిసెనము, దిరిసెము, శిరీషము (చారు. ప. 5), < ప్రా. సిరిస, సిరీస, పా. సిరీస, సం. శిరీషః.

క. సిరసల, సిరిస, సిర్సల.

ఇది ద్రావిడ పదమనియు, సంస్కృతమున ప్రతిదేయమనియు ఆచార్య బరోగారి వాదము. Dr. Studies, 6, p. 139; BSOAS, 12,395, p. 140.

దిరిసెనము : చూ. దిరిసము. శిరీషము (చంద్ర. 5-86, హంస. 4-11).

దిరిసెము : చూ. దిరిసము (భా.రా.యు. 1675, ద్వా. 9-8).

దిల్లము : చూ. డీలు. పిరికితనము, నిస్సత్త్వము, దిల్లపడు : శోకాదులచే దేహము బలహీనమగు (భా.రా.అర. 2-256).

దివటి : చూ. దీవటి (ఆం.భా. 2-165).

దివియ : చూ. దీవియ (నిర్వ. 6-39, ద్రో. 5-142), దివియ కంబము : దీపస్తంభము (భీమ. 3-62), దివియలవాడు : దీపము పట్టు కొన్నవాడు (ద్రో. 5-267.)

దివె : చూ. దీవియ (హర్ష. 2-93, ఆం. భా. 2-164), దివెకంబము (శుక. 4-22), దివెగూడు : దీపపుగూడు (బసవ. 5-129), దివెదారి కొమ్మ : వాసరుల దీపస్తంభము (ఆము. 6-6).

దివెల : చూ. దివ్వెల. దీపాళ్యమావాస్య, దివెల పండుగ (చెన్న. 3-164), దివెల పండువ (పైడి. 3-151).

దివ్వి : చూ. దీవియ (అను. 4-119).

దివ్వటి : చూ. దీవటి (ఉ.రా. 6-44, అచ్చ. రా. సుం. 11).

దివ్వటీ : చూ. దీవటి (కృష్ణ. 4-116, కువల. 2-85), దివ్వటీడు : దీపము పట్టుకొనువాడు (బసవ. 2, పం. 466).

దివ్వియ : చూ. దీవియ (ఆం. భా. 2-164), దివ్వయకంబము (విక్ర. 6-40),

దివ్వె : చూ. దీవియ (ఆము. 2-17), దివ్వెకోల (ద్వి. హరిశ్చ. ఉ. 1667).

దివ్వెటీ : చూ. దీవటి (దశా. 7-251).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1040. **దివ్వెల** : రూ. దివెల, దేవల. దీపావళ్యమావాస్య (పండితా. పురా. 361, చెన్న. 3-163), దివ్వెల యమావాస (చెన్న. 3-144), దివ్వెల పండుగ (ద్వా. 8-47), < ప్రా. దీవాలీ, దీవావలీ : దీపపంక్తి, ఒక ఉత్సవము, సం. దీపాలీ, దీపావళి.

క. దివాళి, దీవళిగె, తు. దీవల, దీవళి, ఒల్లారి. దియాలి.

1041. **దిసంతు** : అపవాదము, నింద (అం. భా. 1-115), దిసంతడుచు : నిందించు (నీతిసీ. 82, పరమ. 3-271), దిసంతులడుచు (విజయ. 2-16), దిసంతులు కొట్టి : దూఱు (మను. 3-109), < ప్రా. దీసంత : అవలోకించు, అమాగ. దీసంతి, మా. దీశంతీ, శౌ. దీసంత- : దృశ్యమానము.

దిస (మొల): చూ. దిస్స(మొల).వస్త్రవిహీనమైన మొల(భీమ. 3-210), దిసమొల వేల్పు : కాలభైరవుడు (కవిరా. 2-82).

1042. **దిసించు** : గోచరమగు (సారంగ. 2-38), < ప్రా. దిస్స- : కనబడు, సం. దృశ్.

1043. **దిస్స (మొల)**: రూ. దిస(మొల). నగ్నుడు (కాశీ. 2-38), వస్త్రవిహీనమైన మొల (ఘటికా. 1-128), దిస్సమొలయ్యవారు : కాలభైరవుడు (సుద. 3-167), దిస్సమొలవాడు : బట్టలేని మొల కలవాడు (పాండు. 1-213), < ప్రా. దిస్స, దిస్సా : చూ. ది, దిస్స : చూడయోగ్యమయినది, అమాగ. దిస్స, దిస్సా : కనిపించెడి, సం. దృశ్య-, దిశా.

దీ-

1044. **దీపురము** : ప్రకాశించునది (హంస. 5-93), < సం. దీప్ర- : దీపించునది, ప్రా. దిప్ప : తేజస్వి.

1045. **దీమము** : రూ. దీము. పశుపక్ష్యాదులను వశము చేసికొనుటకై యేర్పఱచిన పశుపక్ష్యాదికము (శాంతి. 3-229), ఎఱయుంచిన బోను (ద్వా. 8-22), < ప్రా. దీవఅ : దీపింపజేయునది, సం. దీపకః : ఈ పక్షి మృగాదులను పట్టుటకై వేటకాడు పెంచిన పక్షి మృగము లోనగునది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీమసము : చూ. దీవసము. ఉపాయము (విరా. 2-91), ధైర్యము (హరి. ఉ. 3-97), పూనిక (విక్ర. 2-182), కార్యోద్యోగము (ఉ.రా. 1-201).

దీము : చూ. దీమము. పశుపక్షులను బట్టుటకై వేటకానిచే బెంపబడిన పశుపక్షులు (కు.సం. 6-17), మత్స్యగ్రహణసాధన విశేషము (హంస. 4-184).

దీలు : చూ. డీలు. బలహీనమగు (యయా. 5-115), ఊదిపడు (కువల. 2-146), దీలపోవు : దుర్బలమగు (ఆది. 8-205), దీలుపడు, కృశించు (భీమ. 4-109), దీలుపాటు : దౌర్బల్యము (నై. 7-52).

1046. **దీవటి :** రూ. దివటి, దివ్వటి, దివ్వటీ, దివ్వెటి, దీవటీ. కరదీపిక (దశా. 7, 2-173), < ప్రా. దీవట్టి, దీవత్థి, సం. దీపవర్తి- : దీపపు వత్తి.

క. దీవటి, దీవటిగె : కాగడా, దీవటిగ : దీవటి పట్టుకొనువాఁడు, తు. జీటిగె, దీటిగె, దీవటి, కువి. దివిడి.

దీపయష్టి - శబ్ద భవమని వై. దీ. 64, పురుషోత్తమ కవీయము, 72, సూ. ని., దీపవర్తి శబ్దభవమని కులకర్ణి, 411, చటర్జీ,టర్నర్, 312.

1047. **దీవన :** రూ. దీవెన. ఆశీర్వచనము (ఆర. 3-123, విరా. 1-144), దీవనఁ బ్రాలు : ఆశీర్వచనాక్షతలు (పారి. 2-36), < ప్రా. దీవణం : ప్రకాశనము, దీవణా : ప్రకాశము, అమాగ. దీవణం, దీవణా, సం. దీపన- : ఉద్దీపకము, ప్రకాశింపజేయుట, దీపనకారి.

1048. **దీవసము :** రూ. దీమసము. ఆలోచనము (విరా. 3-137), ఉపాయము (దశకు. 6-127, 8-58) < ప్రా. ధీవస-, సం. ధీవశః.

క. దీవస : ధైర్యము.

1049. **దీవి :** నీటినడిమి దిబ్బ, ద్వీపము (భీష్మ. 1-20, నృ. 2-75, నై. 5-79), దీవిపుట్టువు : ద్వైపాయనుడు (అచ్చ. భా. 8-36) < ప్రా. దీవో : దీవి, అమాగ. దీవ-, పా. దీప, సం. ద్వీపః.

క. దీప, దీవి, మ. తీవు, దీప, దీవు, తు. దీవి, దీవు, కువి. తీమ, గోండీ. దిపు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1050. **దీవియ** : రూ. దివియ, దివె, దివ్వ, దివ్వియ, దివ్వె, దీవె. దీపము, కరదీపిక (కు. సం. 12-195, భీష్మ. 2-342, కేయూ. 3-217), < ప్రా. దీవిఅ, దీఅ, దీవ, దీవఅ, దీవగ, దీవీ : దీపము, అప. దీవఅ, దీవియ, అమాగ. దీవ, దీవగ, దీవిఅ, దీవియా, పా. దీపక, దీపికా, శౌ. దీవ, సం. దీపికా.

క. దీప, దీవిగె, మ. దీవ-, తు. దీవిగె, కువి. కొండ, దీవా.

దీవె : చూ. దీవియ (ఆం.భా. 2-164), దీవెలవాడు (మను. 5-44),

దీవెన : చూ. దీవన. ఆశీర్వాదము (అచ్చ. రా. యు. 406), దీవెన కోల : నమస్కార విశేషము (హంస. 4-213).

దు

1051. **దుగ** : రూ. దిగ, దుగా. రెండు (కళా. 3-131, ఇందు. 5-116), < ప్రా. దుగం, యుగళము, రెండు, అమాగ. దుఅ, దుగ, దుయ, దుయఅ, దుయగ, దేపా. దువఅ, నాగరఅప. దుఇ, పా. దుక, శౌ. దువే. సం. ద్వికః, ద్వకః.

క. దుగ, దుగె.

దుగలము : రూ. దుగులము. వరహాలో పదాఱవ పాలు (ఆం. భా. 2-273).

దుగా : చూ. దుగ. రెండు (చమ. 1-102, నిరం. 2-22).

1052. **దుగినుఁడు** : బ్రహ్మ (వేంకటేశాంధ్రము, సాంబ. దేవ. 5), < ప్రా. దుహిణో, సం. ద్రుహిణః.

1053. **దుగుణము** : రెండురెట్లుగలది, రెండింతలు, రెండు (ఉ. హరి. 1-122), < ప్రా. దుగుణ, దుఉణ, దిగుణ, దిఉణ, అప. దుగుణ-, దుగుణియ- : ద్విగుణితము, దూణ : ద్విగుణము, అమాగ. దుగుణ, విఉణ. పా. దిగుణ, మా. దిఉణ, శౌ. దిఉణ, సం. ద్విగుణమ్.

క. దుగుణ, దుగుణి, కువి. దీగూన.

1054. **దుగులము** : రూ. దుగలము. నాలుగణాలు. వరహాలో పదాఱవపాలు (బ్రౌ), < ప్రా. శౌ. దుగుల-, సం. ద్వికలా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1055. దుగ్గ : పార్వతి, శక్తి (యయా. 2-3), 'అంగడి దుగ్గి సెట్టి' (ద.హిం. శా. 10, పు. 346, క్రీ.శ. 1060), < ప్రా. దుగ్గా : పార్వతి, శివపత్ని, అమాగ. దుగ్గా, చూపై. తుక్కా, సం. దుర్గా.

క. దుగ్గె.

1056. **దుండగము** : దుర్మార్గత (వరాహ. 10-15), తప్పు (ద్వి. హరిశ్చ. పూ. 1190), దుష్టకృత్యము (వరాహ. 6-75), కీడు (జై. 1-92), ధూర్తకృత్యము (వి. పు. 7-140), < సం. దుండుకః : దుష్ట చిత్తుడు.

దుండికము . చూ. దుండుగ (ఆం. భా. 2-49).

దుండిలము : చూ. దుండుగ (చికి.).

1057. **దుండుగ** : రూ. దుండికము, దుండిలము. మండూకపర్ణి యను చెట్టు (ఆంధ్ర పద పారిజాతము), శ్యోనాకము అను చెట్టు (సూ. ని.), (ఆము. 6-13), < దుండుకః.

క. దుండిగు.

దేశ్యమని కిట్టెల్, 794, DED, 2715.

దుపటము : చూ. దుప్పటము (ల. వి. 5-36).

1058. **దుప్పటము** : రూ. దుపటము, దుప్పటి, దుప్పటీ, దువ్వటము. వస్త్రము (హర. 2-43), ఉత్తరీయము (వరాహ. 4-46), తుడుచుకొను బట్ట (వైజ. 4-124), కపచము (సాంబ. మాన. 45), < ప్రా. దుప్పట-, దుప్పటి, పా. దుపట్ట, సం. ద్విపట-, ద్విపటీ.

క. దుపట, దుపటి, దుప్పట, దుప్పటి, దుప్పట్ట, త. తుప్పట్టా, తు. దుప్పటి, దుప్పటె.

దుప్పటి : చూ. దుప్పటము. వెలగలసన్నపాటి వెడల్పువస్త్రము (వరాహ. 6-114), కప్పుకొను ముసుకబట్ట (ఆము. 4-35) పక్కపయి పఱచు బట్ట (శుక. 4-22).

దుప్పటీ : చూ. దుప్పటము. వెలగల సన్నపాటి వెడల్పు వస్త్రము (ఉ.రా. 6-20), ఉత్తరీయము (కువల. 2-4).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1059. **దుమగతికేతు** : అరిష్ట సూచకమగు నక్షత్ర విశేషము (ఆం. భా. 1-98) సం. ధూమకేతుః, అమాగ. ప్రా. ధూమకేఉ.

దుమారము : చూ. దుమ్మారము. దుమ్ము (మను. 5-38), పెంధూళి, (వసు. 1-112).

1060. **దుమ్మారము** : రూ. దుమారము, దుమ్ము (సునంతా. 2-126), < ప్రా. దుమ్మారయ, దుమ్మారుయ : దుష్టపవనము, సం. దుర్మారుత-. దుమారము దేశ్యమని **DED**, 2736.

1061. **దుమ్ము** : ధూళి, పరాగము (భీష్మ. 2-211), < ప్రా. ధుమ్మ-, ధూమ- : ధూమము, అమాగ. ధుమ్మ, ధూమ : పొగ, పా. ధూమ-, సం. ధూమ-.

క. దంబు : ధూళి, త. తంపు. కువి. దుమ్మ, దూంబ్రు, కోలామీ. దుబ్బ. దేశ్యమని **DED**, 2736.

1062. **దురము** : వేగము (పై. చీ. 56), దురదుర : గమనాదుల శైఘ్ర్యానుకరణము (భాగ. 10. పూ. 1142, పాండు. 4-165), < సం. త్వరా.

1063. **దువారము** : రూ. దారము, దోరము. వాకిలి ద్వారము (రసిక. 6-189), < ప్రా. దువారం, దుఆరం, దారం, దోరం, వారం, అప. దుఆరం, వారం, అమాగ. దువారం : ద్వారము, దువార : కిటికి, జైమహా. దువారం, పా. దారం, ద్వారం, మా. దాలం, దుఆలం, దువాలం, శౌ. దువారం, సం. ద్వారమ్.

క. దర, దార, దోర, తు. దోర, కుఇ. దార, కువి. దార, దువేరి, పర్జి. దువార్, గోండి, దుఅర్.

1064. **దువాళము** : రూ. దువాళి, దువ్వాళి. వేగమున అంతసేరయు సమముగా పాఱెడి అశ్వధార, ప్లుతము (నిరం. 2-19), < ప్రా. ధువాల, ధువఆల : స్థిరగతి, సం. ధ్రువకాల-.

దువాళి : చూ. దువాళము. అశ్వధారా విశేషము (వరాహ. 5-90, జై. 5-196), దువాళించు : ఏకధాటిని పరుగెత్తించు (వరాహ. 5-118), ప్రసరింపజేయు (కాళ. 2-6), అశ్వాదులు ప్లుతగతితో నడుచు (అ. మ. క. 51 పు.), దువాళిసేయు : పరుగెత్తు (క్రీడా. 48).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దువ్వటము : చూ. దుప్పటము (బసవ. 5-119).
దువ్వాళి : చూ. దువాళము. పరుగు (ప్రభు. 5, 143).

1065. **దుస్ససేనుఁడు** : దుర్యోధనుని తమ్ముడు (ఆర. 1-139, ద్రో. 3-24), < ప్రా. దుస్సాసణ, దూసాసణ, దుస్సాసన, మా. దుశ్శాశణ, సం. దుశ్శాసనః.
త. తుచ్చాతనన్.

దూ-

1066. **దూఃకలి** : బాధ, దుఃఖము (భీమ. 2-124), < ప్రా. దుక్ఖం : పీడ, క్లేశము, అప. అమాగ. జైమహా. జైశౌ. పా.మా.శౌ.దుక్ఖం,సం.దుఃఖమ్.
క. దుక్క, కుఇ. దుకు : బాధ, పీడ.

1067. **దూచి** : బాలక్రీడా విశేషము (హంస. 3-146), < ప్రా. దూస : గుడ్డ, సం. దూష్య : డేరా.

1068. **దూది** : విత్తుదీసిన ప్రత్తి (భీష్మ. 2-163, మార్క. 1-46), దూది తిట్ట : దూది ప్రోవు (ద్రో. 1-293), < సం. తూది-, తూదక, ప్రత్తిచెట్టు. పా. ప్రా. తూలం, తూలిఅ.
క. దూది, ఒరయాన్. తూతి.

1069. **దూపము** : సుగంధ ద్రవ్యము (యయా. 4-153), కలదూపము (భీమ. 2-45), దూపించు : దూపమువేయు (నవనా. 74 పు.), < సం. ధూపః, అమాగ. ప్రా. ధూవ-, పా. ధూప-,
క. తు. కువి. దూప.

1070. **దూబ** : అధమవ్యక్తి (ఉ.దా. 3-325), లజ్జితవ్యక్తి (సూరకవి చాటువు), అవలక్షణము (ఆం. భా. 3-45), < ప్రా. దూభ : దుఃఖితమగు, దుబ్భి : అశుభము, అసుందరము,

1071. **దూలము** : ఇంటి గోడలపై అడ్డుగా వేయు పెద్ద కట్టె (సభా. 1-11, పద్మపు. ఉ. 2-229, నా. పంచ. 1-89), తనాబి (దశా. 4-49), 'దూలము' (ద.హిం.శా. 10, పు. 321, క్రీ. శ. 1414), < ప్రా. థూలం, సం. స్థూలమ్.
క. దూల, త. తూలమ్, మ. తులాం, తూన, తు. దూల.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1072. **దూళి :** రేణువు (ఆను. 4-50, మార్క. 6-107), < ప్రా. ధూలి, ధూలి : రజము, అమాగ. ధూలి, ధూలియా, ధూలి, సం. ధూలిః.
క. దూళ, దూళి, దూళు, మ. తూళి, తూళ్లి, తు. దూళి, దూళు, కుఇ. దూలి.

1073. **దూసరి :** అపవాదము, దూసరికాఁడు : అపవాదమువేయువాడు (వేమ. 3-206), < ప్రా. దుస్సర-, దూసర : కుత్సిత కంఠము, సం. దుస్స్వరః.

1074. **దూసలు :** ధాన్యవిశేషము, నాసిరకము వడ్లు (ప్రబంధ. 112), < ప్రా. దూసల, దూసగ, సం. దూషక, దూష్య.

దె-

1075. **దెత్తి :** భూతము, రాక్షసి, దెత్తులు : దైత్యులు (వేంకటేశాంధ్రము, 24), < సం. దైత్య-, ప్రా. దఇచ్చ- : దానవుడు, అసుర. గోండీ. దఇతుర్ : పిశాచము.

1076. **దెప్పము :** బాణాదులకెదుట నిలిపిన కృత్రిమ లక్ష్యము (భోజరా. 7-70, షోడ. 8-45), < ప్రా. దెప్ప-, దిప్ప- : ప్రకాశించునది, తేజస్వి, అప. దిప్ప : దీపకము, సం. దీప-.

1077. **దెస[1] :** కష్టదశ (విరా. 1-182), స్థితి, అవస్థ (వైవి. 2-130, కాశీ. 2-104), విధము, రీతి (దశా. 1-154), దెసపడు : దురవస్థ నొందు (వేం.పంచ. 3-375), < ప్రా. దసా : స్థితి, అవస్థ. అమాగ. దసా, అశోకప్రా. దస-, సం. దశా.
క. దసె, దెసె, తు. దెసె : స్థితి, అదృష్టము.

1078. **దెస[2] :** శరణము (ఆది. 2-26), దిక్కు (ఆది. 7-172), చోటు (కు. సం. 10-157), పక్షము (భీష్మ. 3-31), < ప్రా. దిసా, దిసి, దిసీ, అప. దిహ, అమాగ. దిసా, దిసి, జైమహా. దిసా, జైశౌ. దిసి, పా. దిసా, మా. దిశా, శౌ. దిసా, సం. దిశా.
క. దసె, దెసె, త. తిచై.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దే-

1079. **దేకి** : దేవకి, కృష్ణుని తల్లి (ఆం. వాచ.) < సం. దేవకీ, అమాగ. ప్రా. దేవఈ.

1080. **దేనము** : ధ్యానము (వేమ. 1-88), < సం. ధ్యానమ్ : పరమాత్మను గూర్చిన చింతనము, అప. ఝాణా, పా. ఝానం, ఝానిక, ప్రా. ఝాణం : చింత, విచారము, శౌ. ఝాణం.

క. తు. జాన.

దేబె : చూ. ద్రాబ. మూర్ఖుడు (వేణు. 51), వికృతము (ద్వి. శ. సా. 69).

1081. **దేవర** : దేవుడు. '........సోమనాథ దేవరకు........' (ద. హిం. శా. 10, క్రీ. శ. 1003), 'త్రిపురుషదేవరకు' (పైది. క్రీ. శ. 1043), ప్రభువు (ఉద్యో. 2-3), శ్రేష్ఠుడు (కాశీ. 1-42), < ప్రా. దెవ్వో, దేవ-, సం. దేవః.

క. దేవర, త. తేవర్.

దేవల : దివ్వెల. దీపావళిపండుగ (హంస. 5-14).

దేవళము : చూ. దేవుళము. కోవెల (ఉ.రా. 7-21, జాహ్నవి. 1-62).

1082. **దేవసము** : దేవభాగము (పరమ. పు. 197), < ప్రా. దేవస్సం, సం. దేవస్వమ్ : దేవతల కర్పించిన సొమ్ము, దేవ ధనము.

1083. **దేవిలి** : పూజారి, అర్చకుడు (ద. హిం. శా. 1384), < దేఉలిఅ : దేవస్థాన పాలకుడు, అమాగ. దేఉలిఅ : అర్చకుడు, జైమహా. దేఉలియా, సం. దేవలకః, దేవకులిక-.

క. దేగులిగ, దేవడి, దేవడిగ, దేవుడిగ, దేవుఁగ, మ. తేవడియాల్ : దేవ దాసి, తు. దేవడికె, దేవడిగె.

1084. **దేవుళము** : రూ. దేవళము. గుడి. 'దేవుళము' (ద. హిం. శా. 10, పు. 381, క్రీ. శ. 1521), < ప్రా. దేఉలం : దేవమందిరము, దేఉలిఆ : చిన్నగుడి, అప. దేవల, అమాగ. దేఉలం, దేబఉలం. జైమహా. దేఉల, దేవఉల-, ఢక్కి. దేఉలు, మా. దేఉలం, శౌ. దేఉలం, దేవఉలం, సం. దేవకులమ్ : అల్ప ముఖముగల గుడి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. దేగల, దేగుల : దేవళము, దేగులిగ : అర్చకుడు, తు. దేం.
దేవాలయ శబ్దభవమని వై. దీ. 66, సూ. ని.
దేవెరి : చూ. దేవేరి (అచ్చ. రా. యు. 64).

1085. **దేవేరి** : రూ. దేవెరి. రాజు భార్య (హర. 7-113, వరాహ. 11-54), < ప్రా. దేవీ : దేవతా స్త్రీ, దుర్గాదేవి, రాణి, సం. దేవీ.
దేవి + అర్ (అర్ < తాయిఅర్, రెడ్డియార్.........లలోని ఉత్తర భాగము)

1086. **దేసము** : ద్వేషము, పగ (సాంబ. మాన. 31), < ప్రా. దేసం : శత్రుత్వము, వఇస్సం : అప్రీతికరము, దేసి : ద్వేషించువాడు, అప. దేస-, వేస-, అమాగ. దేస, వేస, పా. దేస్స, దేస్సియ : ద్వేష్యము, దేస్సిన్ : ద్వేషి, సం. ద్వేషమ్.
మ. దేష్యం : కోపము.

1087. **దేసి** : మనోహరము (కు.సం. 6-52), స్పష్టము (పైది. 6-79). < ప్రా. దేసిఅ : దేశసంబంధి, దేసో : జనపదము, దేసీ : భాషావిశేషము, అమాగ. దేశీ : జనపదసంబంధి, పా. దేస- : దేశము, సం. దేశీ.
క. దేసి, కొడగు. దేజ.
దేశీయుల కర్థమగునది స్పష్టము, దేశీయులకానందముగూర్చునది దేసి.

1088. **దేసిక** : సంగీత భేదములలో నొకటి (హరి. 3-62), < సం. దేశిక-, పా. దేసక. ప్రా. దేసీఅ : దేశోత్పన్నమగునది.

దో-

1089. **దోణ** : వ్యక్తినామము. 'దోణయభట్ల' (ద. హిం. శా. 10, పు. 203), 'దోణశమ్మ త్రివేది....' (**Ep. Ind. V, p. 121, 799-843 A,D.**), < ప్రా. దోణ, ధనుర్విద్యావేత్తయగు ద్రోణుడు, సం. ద్రోణః.

1090. **దొండ** : ఒక దినుసు తీగ (శివరా. 4-19, కాశీ. 3-69, నీలా. 2-22), < సం. తుండీ, ప్రా. తుండీర-.
క. తొండె, దొండె.

1091. **దొన** : అమ్ములపొది (కు. సం. 3-47, విరా. 1-172, కేయూ. 4-33) ఈండ్రవాడు కత్తులుంచుకొనెడు పొది (సురా. 58), < ప్రా. తోణ-, తూణ-, అమాగ. తూణ-, తోణ-, సం. తూణమ్.
క. దొణె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1092. **దొన** : కొండమీది నీటిపల్లము (విరా. 3-82, నా. పంచ. 1-386), చెఱువు (కవిరా. 5-180), < ప్రా. దోణ-, సం. ద్రోణః : మడుగు. క. దొణె, ధొణె, త. చునై, చునైపు : దొననీరు దేశ్యమని DED, 2239.

1093. **దొని** : ధ్వని (రా.వ్యా. 175), < సం. ధ్వని-, అప. ఝుణి, అమాగ. ధణి, ప్రా. ఝుణి, ధణి, శౌ. ధుణి.

క. దని, తు. దణి, ధని.

దొంద : రూ. దొందు. స్థూలకాయుడు (ఆం.భా. 2-120).

1094. **దొందము** : ద్వంద్వరోగము, వాతపిత్త శ్లేష్మములలో నే రెండిటి వలననైనను గలిగిన రోగము (ఆం. భా. 2-125), యుగళము (ఆం.ప.పా. 380), < సం. ద్వంద్వమ్ : ఒకానొక రోగము, ప్రా. దంద : ప్రతిభటత్వము, కలహము, వివాదము.

1095. **దొందు**[1] : రూ. దొంద. స్థూలకాయుడు (ఆం. భా. 2-120) దొందు మేను : స్థూలకాయము (ప్రబంధ. 788), < ప్రా. తుంద : పొట్ట, తుందిల, తుందిల్ల : స్థూలకాయుడు, తొంద- : బానకడుపు, సం. తుందీ, తుంద-, తుందిల.

క. తొంది : బానకడుపు, త. ఉంతి, తొంది : బొద్దు, మ. తొంది. సంస్కృతమునందలి తుందీ శబ్దము ద్రావిడ భాషలనుండి ప్రతిదేయమని బరోగారి యూహము, Dr. Studies, VI, p. 143.

1096. **దొందు**[2] : జత, దొందడి. దొందు + దడి > దొందడి: సమ్మర్దము (ద్రో. 4-129, త్వర (భాగ. 9-26), దొందడించు : కలియు (హరి. పూ. 9-139), < ప్రా. దొంద-, జత, శీతోష్ణాదిక ద్వంద్వములు, అమాగ. దందం, సం. ద్వంద్వమ్.

తు. దొందు : జంట, జత, చెలి.

1097. **దొన్నియ** : రూ. దొన్నె. వ్రతచషకము (ఘటికా. 2-15), < ప్రా. దోణిఆ, దోణీ : పెద్దనీటికుండ, పా. దోణీ, సం. ద్రోణికా, ద్రోణీ.

క. దొన్నె : నీటిదొప్ప, త. తొన్నై, మ. దొన్న, తు. దొన్నె, పర్జి. దోన : ఊయల, కుఇ. డొణొ, కువి. దున్నొ.

దేశ్యమని కిట్టెల్, 811, DED, 2913 దమనక శబ్ద భవమని చటర్జీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దొన్నె : చూ. దొన్నియ. నీళ్ళు మొదలగునవి త్రాగుట కుపయోగించు దొప్ప (ఆం. భా. 2-244),

1098. **దొంబరి** : రూ. దొమ్మర, దొమ్మరి. గడకట్టి, ఆడి జీవించువాడు (వరాహ. 11-29), < ప్రా. డోంబ, డుంబ : మ్లేచ్ఛజాతి విశేషము, డోమ- : చండాలుడు, డోవ : ఒక అనార్యజాతి, సం. డోంబః : తక్కువ జాతివాడు, డోమః : హీన జాతివాడు, డమ, డుంబ, డోంబ : ఒక సంకీర్ణ జాతి.

క. దొంబ, దొంబర, దొంబరగత్తె : దొమ్మరిది, దొంబరాట : దొమ్మరి పని, త. తొంపమ్ : గడకట్టిచేయు నాట్యము, మ. డోంబర్ : దొమ్మరులు, తు. దొంబె, దొమ్మరె : దొమ్మరవాడు, కుఇ. దొంబ : ఒక జాతి, దొంబలి, డొమల : దొమ్మరిది, బ్రాహూఈ. డోమ్. డోంబన్.

ఆస్ట్రో ఏషియాటిక్ భాషాపద మిదియని ప్రియదర్శి పండితుడు. చూ. Przyluski, JA, 1926, p. 35.

దొమ్మర : చూ. దొంబర. గడకట్టి, ఆడి జీవనము చేయు జాతి (హంస.).

దొమ్మరి : చూ. దొంబర. దొమ్మరవాడు (ప్రబంధ. 788), దొమ్మరి కొమ్మ (చెన్న. 2-303), దొమ్మరీడు (పైడి. 2-203).

దొయి : చూ. దోయి. జంట (అచ్చ. రా. సుం. 173).

1099. **దొర** : నాయకుడు (భీష్మ. 1-246), ప్రభువు (శల్య. 1-98), గొప్పవాడు (విరా. 3-122), సమానుడు (కర్ణ. 3-29), శ్రేష్ఠుడు (దశా. 2-287), < ప్రా. ధోరేయ, పా. ధోరేయ్య, సం. ధుర్య, ధౌరేయ-. క. దొరె, త. తురై, మ. తుర, తు. కొడగు. దొరె, పర్జి. దొర.

1100. **దొసఁగు** : పీడ (ఉద్యో. 4-55), కీడు (ద్వి. హరిశ్చ. ఉ. 446), ఆపద (భాగ. 8-316), విఘ్నము (చం. రా. 2-61), పాపము (ఆం. భా. 1-98), < ప్రా. దోస-, సం. దోష-. చూ. దోసము.

దో-

1101. **దోదసి** : పక్షములోవచ్చు పండ్రెండవ తిథి, ద్వాదశి (రా.వ్యా. 175), < ప్రా. దోదసి, దువాలస, అప. దోవాలస- : పండ్రెండు, అమాగ. దువాలస, అశోకప్రా. దువాదస (ధౌలీ), దువాళస, జైమహా. దువాలస. సం. ద్వాదశీ. చూ. బారసి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1102. **దోని** : చూ. దోనె. నీరు పాఱుటకు ఏర్పఱచిన చిన్నకాలువ (పారి. 2-39), నీరు నిలుచుట కేర్పఱచిన పల్లము (రసిక. 2-71), అఱిణి (హంస. 1-192), దోనిఇల్లు : అఱిణెవలెనుండు ఇల్లు (పారి. 4-38), < ప్రా. దోణీ : పడవ, నీటితొట్టె, పా. దోణీ, సం. ద్రోణీ.

క. దోణి : నీరుపాఱుటకై తొలిచిన కొయ్య, త. తోణి, మ. తోణి : తొట్టె, పడవ, తు. దోణి.

దోనె : చూ. దోని. కాష్ఠాంబువాహిని (ఆం. భా. 1-157), సాలెవాడు చాపుచుట్టెడు మ్రాను (హంస. 2-11).

1103. **దోమ** : మశకము (భా. రా. అర. 2-100, భీమ. 4-33), < ప్రా. దోముహా : రెండుముఖములుకలది, సం. ద్విముఖా : జలగ, ద్విముఖమ్ : ఒకానొక కృమిరోగము.

క. దోమె, కోలామీ. డోమె.

1104. **దోయి** : చూ. దొయి. జత, తోడు (కు.సం. 7-43, ద్రో. 2-271, శాం. 4-40), తోడు (ద్వా. 4-102), సామ్యము (విజయ. 3-14), దోయికట్టు : రెండు భాగములగు (హరి.పూ. 7-92), < ప్రా. దోఇ, దో, దఉ : జత, రెండు, అప. దుఇ, దుఉ, అమాగ. దుదో : రెండు, రెండుసార్లు, అశోకప్రా. దువి (షాబాజ్), దువే (కాల్సి), దో (నాసిక్), జై మహా. దో, పా.మా.దువే, శౌ. దువే, సం. ద్వయా.

క. దు, దో, మ. దోయం, కుఇ. దుఇ, చెంచు. దుయి, బ్రాహూఈ. దు, దో.

1105. **దోరణము**: మంగళార్థము ద్వారములు మొదలగువానికి కట్టు మామిడాకులు లోనగువాని దండ (యయా. 4-154, దశా. 1-262), బహిర్ద్వారము (ఆం.భా. 2-21), < ప్రా. తోరణం: బహిర్ద్వారము, తోరణము, సం. తోరణమ్.

క. తోరణవు, తు. చోరణ, తోరణ.

కన్నడ భాషయందలి ఇరువది యొక తత్సమములలో నిది యొకటి.

దోరము : చూ. దువారము. ద్వారము (శ.ర.).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1106. **దోరము :** వేగులకు కట్టెడు త్రాడు (మను. 4-28, ఇందు. 2-69), < ప్రా. దోరో, దోరీ, దవరియా : దారము, అమాగ. దోర-, సం. దవరకః, దోరకః.

క. దోర, దోరె, మ. తోర, తు. దోరె : త్రాడు.

1107. **దోవతి :** మగవారికట్టుబట్ట (ఉ.హం. 2-7, హర. 7-12), < ప్రా. ధోవరి : ఉదుకు, వస్త్రమొనర్చు, ధోత : ఉదికెను, సం. ధావతి, ధౌత.

క. దోతర, దోవతి, దోవత్తి, పర్జి. ధోతి, ఒరయాన్. ధోతి.

1108. **దోసము :** దోషము, పాపము (సభా. 1-195, కు. సం. 1-29), అపరాధము (శాంతి. 3-254), కీడు (చిత్రభా. 4-20), కొఱఁత (దశా. 2-353), దోసకారి : దుష్టుడు (వై. 7-139), < ప్రా. దోస-, అప. దోస-, అమాగ. దోస- : అపగుణము, కొఱఁత, నేరము, పా. దోస- : తప్పు, దుస్థితి, కొఱఁత, సం. దోషః.

క. దోస, త. తోచమ్, తోటమ్, తోమ్, మ. తోటం, తోట్చం, తు. దోస, కుఇ. దొసొ, ఒరయాన్. దోఖ్, దోస్, బ్రాహూఈ. డో.

1109. **దోసి :** దోసకారి, పాపాత్ముడు (భాగ. 6-182), < ప్రా. దోసి, సం. దోషిన్.

1110. **దోసియ :** చూ. దోసె. అట్టు, భక్ష్యవిశేషము (కాశీ. 7-182), < ప్రా. ధోసఅ, సం. ధోసక, దోశా.

క. దోసె, త. తోచై, మ. దోశ, తు. కొడగు. దోసె.

cf. Turner, dhoṣe, p. 269; DED. 2920; P. K. Gode, Indian Linguistics, 16, pp. 226-231.

దోసె : చూ. దోసియ (భీమ. 1-61, అప్ప. 5-122, పార్వ. 1-3).

దోస్త్రము : చూ. జోస్యము. ప్రసంగము (శుక. 2-438).

1111. **దోహరి :** చండాలుడు (పండితా. దీక్షా. 23, కాశీ. 7-240), < ప్రా. ధువాఅర- : పాటకుడు, సం. ధ్రువాకారి : బృందగానము సేయువాడు, బంగాళీ. దోహర్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దౌడ : చూ. దవుడ. చెక్కిలి, చెంప (మా. 25, భా. రా. అర. 1-14), చెక్కిలి లోపలి భాగము (హరి. ఉ. 8-225).

1112. **దౌరు** : కాంతిగల హారము (రా. వి. 2-47), < ప్రా. దవరో. దవరియా: రజ్జువు, చిన్నత్రాడు.

1113. **ద్రాబ** : రూ. దేబె. అసారోక్తి (కపిసర్వ., ఆం. భా. 1-117), మూర్ఖుడు (నా. పంచ. 3-21), చేతగానివాడు (ఆము. 4-24) < సం. ద్రాపః.

1114. **ద్రోణము** : భుజములకు బలము వచ్చుటకై త్రిప్పెడు కెట్టివాని ఉపకరణ విశేషము (మను. 4-111), చాపకర్షణ బలసాధనము (ఆం.భా. 2-212), తాటిచెట్టు మొ. చీల్చుటకై అక్కడక్కడ కొట్టిన చీలలను బిగగొట్టు సాధన విశేషము (శ.ర.), < సం. ద్రూణః : ఖడ్గము, బాణము, విల్లు, తేలు, హింసించునది.

ద్రోపది : చూ. ద్రోవది (ఆం.భా. 2-105, ఆం.ప.పా. 387, లక్ష్మినా. 481, ఆం. వాచ. 1530).

1115. **ద్రోవది** : రూ. ద్రోపది. ద్రుపదపుత్రి, పాండవపత్ని (ఆది. 3-15, 8-115, విరాట. 4-211), < సం. ద్రౌపదీ : ద్రుపదునికూతురు, అప. దోవఇ, అమాగ. దోవఈ, దోవతీ, ప్రా. దోవఈ, మా. దోవదీ : (మృచ్ఛ.) ప్రాకృతమున 'ద్రౌవది' యను రూపమున్నట్లు సూ. ని. సూచించుట చింత్యము.

న-

1116. **నగ** : భూషణము (నృసింహశతకము. 71, కలు. శ. 36), బంగారు వెండి మొదలగువాని పరిమితి విశేషము (నె.శా. 765), పొగాకు దూది మొదలగువాని కట్టలుమూట, ఎద్దుమీది బరువు, నగలు : గుళ్ళు మండపములు మొదలగు కట్టడములకై తీర్చిన రాళ్ళు (బ్రౌ.) < ప్రా. ణగ, ణయ, నగ : పర్వతము, వృక్షము, నగ- : కొండ, చెట్టు.

క. నగ : భూషణము, త. నకై, మ. నక్. తు. కొడగు. నగ.

1117. **నగరు** : రూ. నవరు. అంతఃపురము (సభా. 2-108), సభాగృహము (విరా. 5-315), దేవాలయము (హర. 2-22), నగరివారు : ప్రభువు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(వేం. పంచ. 4-511), < ప్రా. ణగరం : పురము, ణగరీ, సం. నగర- : పట్టణము, నగరము.

త. నకర్ : ఇల్లు, విడిది, గుడి, రాచనగరు, మ. నకర్ : పట్టణము, తు. నగరు.

cf. DED, 2943.

1118. **నంగ** : చిట్టలసము కలిగియు బయటికి ఏమియు తెలియని దానివలె నుండునది. నంగనాచి (మను. 3-28, చంద్రా. 4-234), < ప్రా. ణగ్గ- : వస్త్రరహిత, సం. నగ్నా : రజస్వలకాని పడుచు, పది పన్నెండు సంవత్సరముల వయసు కలది.

క. నంగనాచి : చతురురాలు, మ. నగ్న : పెండ్లికాని బాపన పడుచు.

నట్టు : చూ. నట్టువుడు, నర్తకుడు (ప్రభా. 1-107), నటుడు (ఆం. భా. 2-188), నాట్యము (భాగ. 9-608), నాట్యోపాధ్యాయత్వము (నిరం. 1-45), నట్టరవులు : నాట్యశాలలు (కు. సం. 7-123).

నట్టువ : చూ. నట్టువుడు. నటుడు (కాశి. 4-181), నాట్యము (యయా. 4-13), నాట్యోపాధ్యాయుడు (ప్రబంధ. 48), నట్టువకాడు : ఆటకాడు (హంస. 5-134), నట్టువపక్కి : నెమలి (అచ్చ. రా. యు. 588), నట్టువొజ్జ (విరా. 1-242).

నట్టువము : చూ. నట్టువుడు. నాట్యము (పాంచా. 1-79).

1119. **నట్టువుడు** : రూ. నట్టు, నట్టువ, నట్టువము. నర్తకుడు (ఉ. హరి. 4-256, నాట్యము నేర్పువాడు (యయా. 4-12) 'నట్టువుండాదిగా' (ద. హిం. శా. 10, పు. 43, క్రీ.శ. 1135), 'నట్టువుల దాదవోజు' (పైడి. పు. 49, క్రీ.శ. 1188), < ప్రా. ణట్టం : నాట్యము, ణట్టుల : నాట్యముచేయువాడు, ణట్టగ, ణట్టార, ణట్టియా : నర్తకి, ణట్ట : నట జాతి, అప. ణట్టం : నృత్యము, అమాగ. ణట్టగ, ణట్టయ : నర్తకుడు, ణట్టియా : నటి, నర్తకి, పా. నచ్చ : నృత్యము, సం. నాట్య-, నర్త-.

క. నటువ, నట్టువ : నటుడు, నర్తకుడు, నట్టువొజ్జ, త. నట్టువమ్, మ. నట్టం. నట్టువన్ : నట్టువుడు, బ్రాహూఈ. నాట్.

1120. **నత్తు** : స్త్రీలనాసాలంకారవిశేషము (ముకుంద. 2-19), < ప్రా. ణత్థా : నాసారజ్జువు, అమాగ. నత్థా : పశువుల ముకుద్రాడు, పా. నత్థు : ముక్కు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సం. నస్తకః : ముక్కుద్రాడు, నస్తా : ముక్కు-ప్రోగు, వృషభాదులకు కుట్టిన ముక్కురంధ్రము.
క. నత్తు, నొత్తు, త. నత్తు, మ. నాత్త, తు. నత్తు, బ్రాహూఈ. నత్.

1121. నప్ప : రూ. నవ్వ. బాలుడు (ఆం. భా. 2-119), సం. నప్తృ, నప్తార్ : కొడుకు, మనుమడు, మనుమరాలు, నప్త్రీ, అమాగ. నత్త, నత్తు, నత్తుల, నత్తుఈ, జైమహా. నత్తుయ, పా. నత్తా, ప్రా. ణత్త, ణత్తిల, ణత్తు : దౌహిత్రుడు, పౌత్త్రుడు, ణత్తిఆ : పౌత్రి, దౌహిత్రి, మా. ణత్తికే.

1122. నరకండు : క్రూరుడు (అ.మ.క. 129), మోటువాడు (సురా. 59, పక. 2-348), < సం. నారక, ప్రా. ణారగ ,ణారయ.

1123. నరము : నాడి (శల్య. 1-80, ద్వా. 10-70), < ప్రా. ణ్హారుం : నరము, అమాగ. ణ్హారుం, ణ్హారుణీ, జైమహా. ణ్హారు, పా. నహారు-, సం. స్నాయు-.
క. నర, నరవు, త. నరంపు, మ. ఞరంపు, తు. నర, నరంబు, కుఇ. డ్రాంబు, కువి. నరొమి, కోలామీ. నరం, పర్జి. నెరుబ్, కురుఖ్. నరీ. చేళ్యమని కిట్టెల్, 843, cf. DED, 2364.
'నాలమ్' శబ్దభవ మని సూ. ని.

1124. నరసింగండు : వ్యక్తినామము (కళా. 1), < ప్రా. నరసింఘ, నరసింహ, నరసీహ : ఉత్తమపురుషుడు, సం. నరసింహ- : మహావీరుడు, విష్ణుని దశావతారములలో నాలుగవది.

1125. నరసింగము : మల్లవిద్యా విశేషము (ఆం. భా. 2-209), < ప్రా. నరసింఘ-: నరశ్రేష్ఠుడు, సం. నరసింహ-.
నవరు : చూ. నగరు. రాజగృహము (శాంతి. 2-308).
నవల : చూ. నవలా. ఆడుది (విక్ర. 5-73).

1126. నవలా : రూ. నవల. ఆడుది (మను. 2-25, అచ్చ. బాల. 107), < ప్రా. ణవలయా : ఒకానొకవ్రతము, ఈ వ్రతముచేసెడు స్త్రీ, సం. నవలతా.
నవ్వ : చూ. నప్ప. బాలకుడు (ఆం. భా. 2-119).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1127. **నసెము** : ముక్కులో వేయు రసాదులు మొదలయినవి, నసెముచేయు : రోగనివృత్తికై ముక్కురంధ్రములలో రసాదులనుంచు (చింతామణి), < ప్రా. ణస్సా : నాసిక, సం. నాస్యమ్ : నాసారంధ్రము ద్వారమున స్వీకృతమగునది.

క. నసి, నసె, నెసె : నాసాసంబంధి, మ. నచ్చియం, నస్సియం, తు. నాసు : నస్యము, కుఇ. నాసు, నాసొ : నస్యము, ముక్కుపొడి.

నా-

1128. **నాగ** : పూజ్యము, నాగబెత్తము : యోగవేత్రము (వేం. పంచ. 4-101), నాగగన్నెరు : పెద్దగన్నేరు (భల్లా. 3 ఆ.), < ప్రా. ణాగ-, ణాయ-, సం. నాగః.

నాగప : చూ. నాగమ, నాగపసాని (శ. ర.)

నాగప్ప : చూ. నాగమ, నాగప్పసాని : నాగవల్లినడపెడు ముత్తైదవ (ఆం.భా. 2-108).

1129. **నాగమ** : చూ. నాగప, నాగప్ప, నాప, నాగమసాని : నాకబలిచిరంటి (వేం.పంచ. 4-370), చూ. నాగవల్లి.

1130. **నాగవలి** : చూ. నాగవల్లి, నాగవ్రేలిమి. పెండ్లిలో కడపటి దినమున జరుగు శుభకార్యము (ఇందు. 6-66, కృష్ణ. 4-127), < సం. నాకబలిః, లేక నాగవలీ, నాగవల్లే.

క. నాగవలి : పెండ్లినాటి ఒక శుభకార్యము, తు. నాగోలె : బ్రాహ్మణ వివాహములలో చివరిరోజు శుభకార్యము.

నాగవల్లి శబ్ద భవము కిట్టెల్, 852.

నాగవల్లి : చూ. నాగవలి (యయా. 4-114).

1131. **నాగవాసము**[1] : గొండ్లెము మొదలగువానిని తగిలించుటకు ద్వారబంధము మొ. వానికి రెండుకొసలు వంచి బిగించిన యినుపకమ్మి (చంద్ర. 1-91), < ప్రా. లగ్గవాసం, సం. లగ్నపాశ-, లేక లగ్నపార్శ్వ-, లేక లగ్నవంశ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1132. **నాగవాసము**² : వేశ్యాసమూహము (మను. 2-73), ఆటమేళము (4-34), < ప్రా. ణగ్గవాసం, సం. నగ్నవాస-?

నాగవ్రేలిమి : చూ. నాగవలి (ముకుంద. 3-296).

1133. **నాగసరము** : పాములవాడూదెడి బుఱ్ఱ (క్రీడా. 224), పాములకు ఆనందము కలిగించు స్వరవిశేషము (పైది. 219, ఆం. భా. 1-129), సన్నాయి (ప్రబంధ. 93, యయా. 4-158), < ప్రా. ణాగసర-, సం. నాగస్వరః.

1134. **నాగిని** : లోకాంతరగతయై దేవతాత్వము పొందిన ముత్తైదువ (వై.దీ. 67), < ప్రా. ణాగిణీ : దేవలోకపుస్త్రీ, ణాగ- : దేవలోకము, సం. నాకినీ : దేవతాస్త్రీ.

క. నాగిని : సుందరి.

1135. **నాగు** : రూ. నాగుపు. పాము (హరి. పూ. 1-95), < ప్రా. ణాగో : సర్పము, ణాగీ : స్త్రీసర్పము, సం. నాగః.

నాగువు : చూ. నాగు (నై. 7-154, భీమ. 5-70).

1136. **నాఁగలి** : రూ. నాఁగెలు, నాఁగేలు. హలము, దున్నెడుసాధనము (హరి. ఉ. 1-101, ఉ. హరి. 6-68), < ప్రా. ణంగలం, ణంగరం, లంగలం, అమాగ. సంగల, దేప్రా. ణంగల, ణంగర, పా. నంగల-, శౌ. లాంగలం, సం. లాంగలం.

క. నేగల్, నేగల, నేగలి, నేగలు, నేగిల్, నేగిల, త. ఇలాంకలి, ఞాఞ్చల్, నాఞ్చల్, మ. ఞేఞ్ఞాల్, ఞేఞ్ఞల్, తు. నాయెరు, కొడగు. నెంగె, తొద. నేఖెల్, కుఇ. నాంగెలి : కొయ్యమడక, కొండదొర. నాంగెల్, పర్జి. నాఁగిల్, ఒల్లారీ. నాంగల్, గొండీ. నాంగేల్, కొలామీ. నజెలి, నాంగెలి, కొండేకోర్ గదబ. నాంగల్, మరియాగోండీ. నాగల్, బ్రాహూఈ. లంగార్.

మూలపదము ఆస్ట్రోఏషియాటిక్ భాషలలోనిదని ప్రియదర్శిపండితుని నిరూపణము, Przyluski, Non-Aryan Loans in Indo-Aryan, Pre-Aryan and Pre-Dravidian.

1137. **నాఁగు** : ధాన్యమునకు వడ్డిగా నిచ్చు ధాన్యము (పాంచా. 1-39), < ప్రా. లంఘ : స. క్రి. దాటు, అతిక్రమించు, సం. లంఘ్- : వినియోగించికొను, లాగు అని రాయలసీమ వ్యవహారము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాఁగెలు : చూ. నాఁగలి (చంద్రా. 4-119, అచలా. 2-5).
నాఁగేలు : చూ. నాఁగలి (అను. 5-58).

1138. **నాడె** : నడుమ నూలుకండెనుంచి నేసెడు సాలెవారి సాధన విశేషము (హంస. 2-11), < ప్రా. నాడి, నాడిఆ, నాడె : నాళము, శరీరమందలి బోలు నరము, సం. నాడి, నాడికా, నాడీ, నాలక, నాలి, నాలికా, నాలీ.
నాడెము[1] : చూ. నాణెము[1]. మేలైనది (నీలా. 1-30, రసిక. 6-171)
నాడెము[2] : చూ. నాణెము[2]. శుద్ధదీనారము, నాడెకాడు : కోమటి (సాంబ. మాన. 2).
ఇది సబిందుకమను శ.ర. నిరూపణము చింత్యము.

1139. **నాణెము**[1] : రూ. నాడెము[1]. శ్రేష్ఠము (హర. 1-141), మంజులత (శుక. 1-111), < ప్రా. ణాణయం, ణాణం : జ్ఞానము, బోధ, చైతన్యము, బుద్ధి, ణాణి : జ్ఞాని, సం. జ్ఞానమ్ (ఆం. వ్యా. సం. సర్వ. 165).
క. నాణ్య : మంచితనము, మేలిమి, సుగుణము, సత్యము, త. నాణయ, నాణియ : ఋజువర్తనము, గౌరవము, మ. నాణియం, నాణ్యం : సత్ప్రవర్తన, తు. నాణ్య.
దేశ్యమని కిట్టెల్, 855.

1140. **నాణెము**[2] : రూ. నాడెము[2]. శుద్ధదీనారము (శుక. 1-421, ఆం. భా. 2-273), ద్రవ్యము (హంస. 5-216), < ణాణకం, ణాణగం : నాణెము, సం. నాణకమ్ : ముద్రింపబడిన వెండి, రాగి మొదలయినది.
క. నాణియ, నాణ్య : నాణెము, ద్రవ్యము, త. నాణయమ్, మ. నాణయం, నాణియం, నాణ్యం, తు. నాణ్య : ద్రవ్యము.

1141. **నాతము** : ఇత్తెము (రా. వి. 2-34), < ప్రా. ణత్థ- : న్యస్తము, స్థాపితము, సం. న్యస్తమ్ : అప్పగింపబడినది, ఉంచబడినది.

1142. **నాతి** : రూ. నాతుక. ఆడుది (ఆది. 3-159, అర. 3-216), < ప్రా. ణత్తీ, ణత్తిఆ, ణత్తుఈ : మనుమరాలు. అమాగ. నత్తఈ, నత్తుఆ : దౌహిత్రి, సం. నప్త్రీ : దౌహిత్రి, పౌత్త్రి.
క. నాతి, నాచి, త. నయ్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాతి < నాయతి < నాయకి - అని కిట్టెల్ రూప నిష్పాదనము, 855.

నాతుక : చూ. నారి (భోజరా. 5-287).

1143. **నాదు** : ధ్వని, చప్పుడు (ఆము. 1-82, దశా. 7-134), గానరూపమగు ధ్వని (పా. రా. 4-144), < ప్రా. ణాద, ణాయ-, పా. నాద, సం. నాదః.

1144. **నాన** : సంకోచము (ఆది. 3-137), అవమానము (ఉద్యో. 4-240), లజ్జ (విజయ. 2-27), నానగండ : సిగ్గుమాలినవాడు (పారి. 5-20) < ప్రా. ణాణం : జ్ఞానము, చైతన్యము, అమాగ. నాణం : ఎఱుక, జ్ఞానము, జైశౌ. ణాణం, ణాణీ, సం. జ్ఞానమ్.

క. నాణ్ : సిగ్గు, త. నాణ్ : వినయము, లజ్జ, మ. నాణం : సిగ్గు, సంకోచము, తు. నాణ, నాణు : నగ్నత్వము, కొడగు. ఞాణ : సిగ్గు cf. DED, 3014.

నాప : చూ. నాగమ, నాపసాని : నాగపసాని, నాగవల్లి నడపెడు ముత్తైదువ (కళా. 7-83).

1145. **నాయంకరము** : దానవిక్రయాద్యధికారములతోడి యనుభవము (ద. హిం. శా. 4, 800) ఆధిపత్యము (పాండు. 1-145).

1146. **నాయంకుఁడు** : స్వల్పసేనకు అధిపతి (కర్ణ. 1-185), ఉద్యోగి (హరి. ఉ. 2-107), అధిపతి (చంద్రా. 2-38), నాయంకురాలు : శ్రేష్ఠురాలు (ద్వి. సిం. భాగ. పు. 9), 'మల్లినాయంకులు' (ద. హిం. శా. 10, పు. 231, క్రీ. శ. 1274), 'చానయనాయంకుఁలు' (పైది. పు. 242, క్రీ.శ. 1280) 'నాయంకము' : నాయకత్వము (పైది. పు. 227, క్రీ. శ. 1296) < సం. నాయక-.

1147. **నాయఁడు** : రూ. నాయిండు, నాయుండు, నీఁడు, నేఁడు. ప్రభువు (ప్రబంధ. 216, రాధికా. 2-91, నీలా. 3-46), శ్రేష్ఠుడు (రా. వి. 3-37, నీలా. 2-54), వెలమలులోనగువారి పట్టపుపేరు. 'చెనబొమ్మ నాయండు' (ఎనమదల వీరేశ్వరస్వామిదేవాలయశాసనము, క్రీ. శ. 1531), < ప్రా. ణాయగ : నేత, అప. ణాఅగు. ణాఅక, అమాగ. నాయగ, సం. నాయకః, నాయః : అధినేత, ముఖ్యుడు, ప్రభువు, సేనాపతి, భర్త.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త. నాయన్, నాయర్, నాయిఱ్ : భూస్వామి, తు. నాయరె, కొడగు. నాయమ్మె : నాయకుడు, నాయర్చి : నాయకురాలు.

నాయిఱ్ = సూర్యుని పూజించువాడు కావున 'నాయిఱ్' అయ్యెనని ఫ్లీట్ దొరగారి ప్రతిపాదనము. Fleet, Dynasties of Kannada Districts, Ind. Anti, XIX, p. 144.

1148. **నాయము** : రూ. నేయము[1]. ధర్మము, పాడి (నై. 4-59), < ప్రా. ణాయ-: న్యాయము, అమాగ. ణాయ : ధర్మము, పా. ఞాయ : అర్థము, సం. న్యాయః.

క. నాయ, నేయ : సరియైనది, మ. ఞాయం, తు. నాయ.

"ఇది తత్సమ పదముగా నుండ నొకానొక గ్రంథమునందుఁదద్భవమని వ్రాయఁబడియున్నది" అని వై. దీ. వ్యాఖ్య. తత్సమమని యెఱిగి యెఱిగి యిట్లు వైకృతములలో దీనిని జేర్చిన వై. దీ. మతము విపరీతము. 'పద్ధతి, రీతి' అను నర్థములు కల సంస్కృతనాయశబ్దము దీనికంటె భిన్నము.

నాయిండు : చూ. నాయఁడు. 'కొమ్మినాఇండు' (ద.హిం.శా. 10, పు. 216, క్రీ. శ. 1269).

నాయుండు : చూ. నాయఁడు. 'కొండపనాయుండు', 'గుండపనాయుండు' (పైది. పు. 125, క్రీ. శ. 120౮).

1149. **నారసము** : బాణము (భీష్మ. 2-50, హరి. ఉ. 3-147), చోర సాధన విశేషము (దశకు. 9-72), ఇనుపబాణము (విక్ర. 4-98). < ప్రా. నారాఅం, నారాచం : లోహమయబాణము, సంహననవిశేషము, అమాగ. జైమహా. నారాయం, పా. నారాచ- : ఇనుపబాణము, మా. నాలాయ-, సం. నారాచః : ఇనుపబాణము, బాణము.

మ. నారాయం : రెండు మొనలుగల బరువైన లోహాయుధము.

1150. **నారి** : వింటి యల్లెత్రాడు (నై. 5-26), సరము. నారిపుండు < ప్రా. నాడీ, నాలీ, పా. నాళీ. నాలి, సం. నాడీ, నాలీ.

క. నారి : త్రాడు, అల్లెత్రాడు, త. నార్, నారి.

నారికడము : చూ. నారికెడము. కొబ్బెరచెట్టు (వసు. 3-149).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1151. **నారికెడము** : చూ. నారికడము, నాల్కడము కొబ్బెరచెట్టు (ఆము. 1-54, ప్రబంధ. 253), < సం. నారికేర, నారికేల, నారికేలీ, పా. నాళికేర, ప్రా. ణారిఏర, ణారిఏల, శౌ. ణారిఏల.

క. నాడికేర, నారికేర, నారికేల, నారికేలి, నారియళి, నాళికేర.

1152. **నాలి** : కుత్సితము (మను. 3-5), అసత్యము (పైది. 3-28), కపటము (పారి. 4-16), అల్పకృత్యము (పాండు. 3-65), తేలికగా (ప్రబోధ. 3-38), నాలిబూతము : కుత్సితవ్యక్తి (ఆం. సం. మాన. 11), < ప్రా. ణాలి : ప్రస్తము, పడిపోయినది, ణాలిఅ : అజ్ఞానము, మూర్ఖత, మూఢత.

నాల్కడము : చూ. నారికెడము. కొబ్బెరకాయ (హరి. 5-46).

1153. **నాసిలు** : అ. క్రి. నవయు, కృశించు, క్షీణించు, (జై. 5-108, పి. శకుం. 2-37), < ప్రా. ణాస: స. క్రి. నాశముచేయు, ణాసో : ధ్వంసము, అమాగ. నాస- : నాశము, నాసి : నశించువ్యక్తి, జైమహా. నస్సఇ, నాసంతి, పా. నాసో : నాశనము, మా. ణశ్యదు, శౌ. ణస్సది. సం. నాశ-.

క. నాస, నాసి : నాశనముచేయుస్రీ.

నాస్ + ఇలు

ని-

1154. **నిక్కవుడు** : నిక్కపుడు : నిష్కాపట్యము (ఆం. భా. 1-138), < ప్రా. నిక్కవడం : కపటరహితము, వంచనలేమి, సం. నిష్కపటః.

1155. **నిగరము** : రూ. నిగారము. కాంతివిశేషము (ప్రబంధ. 40), శ్రేష్ఠము (వేం. పంచ. 4-241), గొప్పది (రా. వి. 3-124), < ప్రా. ణికర, ణిగర- : రాశి, మొత్తము, సారము, నికరః : సారము, శ్రేష్ఠము.

క. నిగర : అత్యున్నతము, శ్రేష్ఠము, మనోహరము, సుందరము.

నిగారము : చూ. నిగరము. శ్రేష్ఠము (నీలా. 1-57), మెఱుగు (మృ. వి. 2-60).

1156. **నిగితము** : రూ. నిగితి. సంగీతములోని ఒక స్వరస్థాయి, శాయములలో నొకటి (బసవ. 3-939), < సం. నిక్త- : శుద్ధము చేయబడినది.

నిగితి : చూ. నిగితము (పైది).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1157. **నిచ్చ** : ఎల్లప్పుడు (ఆది. 5-75, కు. సం. 3-5), ప్రతిదినము (పండితా. మహి. 306), నిచ్చనిచ్చలు (హరి. పూ. 5-200), నిచ్చ నిచ్చవడ్డి (విజ్ఞా. 3-66), < ప్రా. ణిచ్చ-, నిచ్చ-: శాశ్వతము, నిరంతరము, సర్వదా, అప. ణిచ్చు : నిత్యము, అమాగ. నిచ్చ : నిరంతము, స్థిరము. పా. నిచ్చ, సం. నిత్య-.

క. నిచ్చ, నిచ్చలుం, మ. నిచ్చం, తు. నిచ్చ.

చూ: నిత్తెము.

1058. **నిచ్చమల్లె** : ఒకజాతి పూలమొక్క (ఆం.భా. 2-51), < ప్రా. నిచ్చమల్లిఆ, సం. నిత్యమల్లికా.

చూ. నిత్తెమల్లె.

1159. **నిచ్చయము** : నిశ్చయము, స్థిరనిర్ణయము (భా. రా. యు. 739), < ప్రా. ణిచ్చయ-, ణిచ్ఛయ-, అప. ణిచ్చఅ, ణిచ్ఛఇ, ణిచ్ఛఉ, అమాగ. నిచ్ఛయ-: దృఢవిచారము, తత్తనిర్ణయము, విశ్వాసము, జైమహా. నిచ్ఛియ : నిచ్ఛితము, పా. నిచ్ఛయ-: స్థిర నిర్ణయము, మా. ణిశ్చఅ, శౌ. ణిచ్చిద, ణిచ్ఛిద- : నిశ్చితము, సం. నిశ్చయః.

క. నిచయ, నిచ్చయ, మ. నిచ్చయం, నిచ్ఛయం, తు. నిచ్చయ.

1160. **నిచ్చలము**[1] : నిరంతరము, ఎడతెగనిది (రాఘవ. 2-5), స్థిరమైనది (సీమం. 1-26), ధైర్యము (నీలా. 1-42), స్థైర్యము (అచ్చ. రా. బాల. 28), < ప్రా. ణిచ్చల-: స్థిరము, దృఢము, అచంచలము, అప. ణిచ్చల : నిశ్చలము, అమాగ. జైమహా. నిచ్చల-, పా. నిచ్చల-: చలనములేనిది, మా. ణిశ్చల (మృచ్ఛ.), శౌ. ణిచ్చల-, సం. నిశ్చలం.

క. నిచ్చల, నిచ్చళ, మ. నిచ్చలం, తు. నిచ్చల.

1161. **నిచ్చలము**[2] : నిష్కపటము (వరాహ. 10-83), యథార్థము (ప్రభా. 2-25), నిర్మలము, నిర్దోషము (ఉ. రా. 1-58, శశాం. 2-18), < ప్రా. ణిచ్చల-, సం. నిశ్ఛల: ఛలరహితము.

క. నిచ్చళవు.

1162. **నిచ్చెన** : అటుక మొదలగునవి యెక్కుటకు ఉపయుక్తమగు మెట్లుకల సాధన విశేషము, నిశ్శ్రేణి (శాంతి. 6-227, పండితా. పర్వత. 300,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్మ. ఉ. 3-58), < ప్రా. నిసేణి, నీసాణిఆ, నీసాణీ, అప. ణీసాణిఆ, ణీసాణీ, అమాగ. నిస్సేణీ, సేణీ, పా. నిస్సేణి, సం. నిశ్శ్రయణికా, నిశ్శ్రయణీ, నిశ్శ్రేణిః.
క. నిచ్చణికె, నిచ్చణిగె, త. ఏణి, మ. ఏణి, చేణి, తు. ఏళించి, యెణ్చి, యేణి, లెంచి, నిత్తణిగె.

1163. **నిజము** : సత్యము (ఆర. 1-362), అసందిగ్ధము (ఉద్యో. 4-171), సత్యవచనము (హరి. ఉ. 3-239), < సం. నిజ-: స్వకీయము, నిత్యము, సహజము.
క. తు. నిజ.

1164. **నిజవణి** : రూ. నిజావళి. సంగీతములోని ఒక స్వరస్థాయి (బసవ. 71), < సం. నిజవాణి-.
నిజావళి : చూ. నిజవణి (అ. మ. క. 109).

1165. **నిత్తెమల్లె** : మల్లికావిశేషము (భల్లా. 1. ఆ.), < సం. నిత్యమల్లికా. చూ. నిచ్చమల్లె.

1166. **నిత్తెము**: శాశ్వతము, నిరంతరము (తాళ్ల. 9-142, దశా. 10-55), 'నిత్తె....' (ద. హిం. శా. 10, పు. 77, క్రీ. శ. 1166), < సం. నిత్యమ్ : ఎడతెగనిది, ప్రా. ణిరియ, ణిచ్చ : నిరంతరము.
నిదుర : చూ. నిద్దుర. నిద్ర (విరా. 1-135, ఆశ్ర. 1-57), నిదురవోవు (ఆర. 4-250), నిదురించు (భాగ. 10, పూ. 250).

1167. **నిద్దము** : రూ. నిద్దా. 'స్నిగ్ధంబు నిద్దంబు....' (ఆం. భా. భూ. 22), స్నిగ్ధము (నృ. 2-50, ఆము. 5-33), సాంద్రము (కాశీ. 1-39), అధికము (2-11), మనోజ్ఞము (విక్ర. 7-102), స్నేహయుక్తము (పాండు. 1-7), < ప్రా. ణిద్ధ-, సిణిద్ధ- : స్నిగ్ధము, స్నేహయుక్తము, అప. సణిద్ధ-, అమాగ. నిద్ధ : సుసుపు, నిద్ధయా : స్నిగ్ధత, సిణిద్ధ-, జైమహా. ణిద్ధ, నిద్ధ, సిణిద్ధ, పా. సినిద్ధ : ఆర్ద్రిము, మసృణము, ప్రేమపూరితము, శౌ. సిణిద్ధ-, సిణిద్ధ-, సం. స్నిగ్ధము.
నిద్దా : చూ. నిద్దము. ప్రశస్తము (ఘటికా. 2-87), అధికము (పెద్దన చాటువు), ప్రేమగలది (రా. వి. 2-20), సాంద్రము (దశా. 1-211).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1168. **నిద్దుర** : రూ. నిదుర. నిద్ర (భా. రా. అర. 2-9, సకలనీతి. 1-68), నిద్దురవోవు (భా. రా. బాల. 499), నిద్దిరించు (తాళ్ళ. 9-208), < సం. నిద్రా. అప. ణిద్ద, ణిద్ధా, ణింద, అమాగ. నిద్దా, దేపా. నిజ్జా, పా. నిద్దా. ప్రా. ణిద్దా, శౌ. ణిద్దా.

క. నిద్దె, తు. నిదె.

1169. **నిబద్ధి** : రూ. నిబ్బద్ధి. సత్యము. (ప్రబోధ. 2-53, సానందో. 5, 88) నిబద్ధించు : నిజపఱుచు (రాధామాధవ సంవాదము, 1-25), < ప్రా. నిబద్ధ- : సంబద్ధము, సం. నిబద్ధ- : రచితము, కట్టబడినది.

నిబ్బద్ధి : రూ. నిబద్ధి (వేంక. మాస. 64, సాంబ. మాస. 51.)

1170. **నిబ్బరము** : అధికము (పండితా. పర్వత. 484, హరి. ఉ. 7-81) యథార్థము (బసవ. 213), నిశితము (హరి.పూ. 4-170), సాహసము (భాగ. 1-173), పారవశ్యము, (వి.పు. 2-300), ఆధిక్యము (పాండు. 5-226), ఋజుత (సారంగ. 1-126), ధైర్యము (శుక. 3-585), తదేకాగ్రత (హంస. 1-186), < ప్రా. ణిబ్భరం : పూర్ణము, వ్యాపకము, సం. నిర్భరమ్ : తీవ్రమైనది, గాఢమైనది, పూర్ణమైనది, అతిమాత్రమైనది. నిబ్బర.

1171. **నిమితము** : నియమనము, నిమితకాఁడు : యోధుడు (రామా. 8-185), మోతకాడు (ఆము. 2-95), ఉద్యోగి (ఆం. భా. 2-25), < సం. నియమితః, ప్రా. ణిఅమియ.

క. నేమిత : నియమితము, నిర్ణీతము.

1172. **నిముసము** : అల్పకాలము (నృ. 2-140, మను. 2-17), < ప్రా. నిమిస-, నిముస-, నిమేస- : నేత్రసంకోచము, అక్షిమీలనము, అమాగ. నిమిసమ్ : తెప్పపాటు, పా. నిమిస-, సం. నిమిష-.

క. నిమిస, నిముస, నివిస.

1173. **నిమ్మ** : జంబీరము (కు. సం. 7-96, రం. రా. యు. 312), < ప్రా. ణింబ, లింబ, పా. నింబ, సం. నింబూః, నింబూకమ్.

క. నింబి, నింబె, లింబె, తు. నింబె, లింబి, లింబె, కుఇ. లెంబు, కువి. లిమ్మ, పర్జి. లిమ్మ, కోలామీ. నింబ, కొండేకోర్గదబ. నింబె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1174. **నిమ్మళము** : నిష్కళంకత (ఆం. భా. 2-191), స్వస్థము, మందము, అల్పధ్వని కలది, స్వాస్థ్యము, నిమ్మళమగు : అతిశయించు (చం. రా. 4-85), నిమ్మళించు : స్వస్థతను పొందు (ఉ. రా. 2-295), < ప్రా. ణిమ్మల : విశుద్ధము, అమాగ. పా. నిమ్మల- : శుద్ధము, శుభ్రము, సం. నిర్మల-.

క. నిమ్మళ, ఒరయాన్. నిమన్.

1175. **నిమ్ము** : కొమ్ముమొదలగు వాని ధ్వని విశేషము (కాశ. 3-36), < ప్రా. ణిమ్మ : స.క్రి. నిర్మించు, రచించు, సం. నిర్ + మా.

1176. **నియ్యోగి** : రాజోద్యోగులలో ఒకరు, బ్రాహ్మణ నియోగములో ఒకరు (ఉ.రా. 6-190), < సం. నియోగీ.

1177. **నిరప్పణ** : నిరభ్యంతరము, అడ్డులేనిది (వేం. పంచ. 2-370), < ప్రా. ణిరప్పణ-, సం. నిరర్పణమ్.

1178. **నిరాహారి** : మౌని (యయా. 2-43, నీలా. 1-20), < ప్రా. ణిరా హారి : ఆహారము స్వీకరింపనివాడు, సం. నిరాభారి : అన్నిభారముల నుండి స్వతంత్రుడు.

నిరభ్యవహారి-శబ్ద భవమని వైయాకరణ పారిజాతము, 101.

1179. **నిరుతి** : నిర్బుతి (కు. సం. 12-46), <సం. నిర్బుతి : దక్షిణపశ్చిమ దిక్పాలకుడు.

క. నిరుతి.

నివరి : చూ. నీవరి. సస్యవిశేషము (హరి. పూ. 6-22)

1180. **నివళము** : ఒకానొక స్వరస్థాయి (బసవ. 3-938),< ప్రా. ణివ్వల-: వేఱుపడుట, స్పష్టత.

నివాళి : చూ. నివ్వాళి. నీరాజనము (ద్వా. 5-183, జై. 2-99), దీపము (కాశీ. 1-48), నివాళించు : ఆరతియిచ్చు (హరి. పూ. 7-151), నీరాజితముచేయు (కాశీ. 7-151, ద్వా. 4-107), దిగదుడుచు (ల. వి. 3-106), నివాళిసేయు : ఆరతియిచ్చు (నై. 2-14), ప్రసరించు (విక్ర. 8-101).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1181. **నివ్వటిల్లు** : అతిశయించు (పిరా. 5-236), ప్రసరించు (ఉద్యో. 2-110), విజృంభించు (కర్ణ. 2-305, భా.రా. బాల. 2-66), కలుగు, పుట్టు (ఉ. హరి. 6-148), సిద్ధించు (నై. 2-86), ప్రకాశించు (విక్ర. 4-81), నిండారు (ఆం. భా. 3-101), < ప్రా. ణివ్వట్ట- : నిష్పన్నము, రచితము, ణివ్వట్టగ- : కర్త, ణివ్వట్టియ- : నిర్వర్తితము, సం. నిర్వర్త-.

నివ్వరి : చూ. నీవరి · నివ్వరిప్రాలు : నివ్వరిబియ్యము (ఉక. 1-157) నివ్వరులు : నీవారధాన్యము (దశా. 7-159).

1182. **నివ్వాళి** : రూ. నివాళి. ఆరతి (ద్వా. 5-183), నివ్వాళిపళ్ళెము (రామలిం. 86).

1183. **నిసి** : రాత్రి (పండితా. మహా. 218, విక్ర. 2-105), < ప్రా. ణిసి. ణిసా : రాత్రి, అప. ణిస, ణిసి, అమాగ. నిసా, నిసీహ, పా. నిసా, సం. నిశా, నిశీథ-.

క. నిసి.

1184. **నిస్సానము** : చర్మవాద్యవిశేషము (యయా. 4-151), < సం. నిస్సహణ.

నీ-

నీఁడు : చూ. నాయఁడు. కమ్మవారి బిరుదుపేరు. 'సూరపనీండు' (ద.హిం.శా. 10, పు. 262, క్రీ. శ. 1299).

1185. **నీతము** : నియమము (విక్ర. 3-28, శశాం. 3-69), < సం. నియతమ్, పా. నియత-.

క. నేతి : నియతి.

నీమము : చూ. నేమము (బసవ. పు. 297, భీమ. 3-204).

1186. **నీలి** : నీలిమ (కు.సం. 8-99), నల్లనిది (హర. 7-119), నీలవస్త్రము (ఆం. భా. 2-154), < ప్రా. నీలి : వనస్పతి విశేషము, నీలో : నీలిరంగు, అమాగ. నీల, నీలి : నీలిరంగు. పా. నీలి : నీలిచెట్టు, నీలిరంగు, నీల : నీలము, సం. నీలమ్.

క. నీలి, మ. నీలం, తు. నీలి, కుఇ. నీలి, ఒరయాన్. లీల్, బ్రాహూఈ. నీల్, నీలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1187. **నీవరి** : రూ. నివరి, నివ్వరి : తృణధాన్యవిశేషము (వై. దీ. 69), < ప్రా. ణీవార-: వ్రీహి విశేషము, అమాగ. నీవార-: అడవిబియ్యము, పా. నీవార- : ముడివడ్లు-, సం. నీవారః.

త. నకరై, నవరై, మ. నకర, నవర, నవిర, నవిరి : రెండుమూడు నెలలలో పండు వరిపంట, తు. నవర : ధాన్యవిశేషము.

నె-

నెట్టము : చూ. నెట్టియము. నెమలి యీకలతో పేనిన దారముల పాగ (ఆం.భా. 3-34).

1188. **నెట్టికసీల** : బ్రహ్మచారి, బ్రహ్మచారిణి (కై. 6-190, ఆము. 6-111, పాండు. 4-179), < సం. నైష్ఠికశీలః, ప్రా. ణిట్ఠియ : నిష్ఠాపరుడు, నెట్ఠిఅసీల అని సూ.ని.

1189. **నెట్టియము** : రూ. నెట్టము, నెట్టెము. గుండ్రపాగ (భీమ. 5-8), < సం. నాట్య-: నటుల ఉడుపు.

నెట్టెము : చూ. నెట్టియము (హరి.పూ. 6-179).

1190. **నెత్తము** : కన్నులవంటి గుఱుతులు కలది, పాచికలాట (ఉద్యో. 3-367), పందెము (ఉ.హరి. 3-120). నెత్తకమ్మ : పాచికలపందెము (కళా. 6-120), నెత్తమాట : పాచికలాట (శ్రీ. 2-136), < ప్రా. ణేత్త, ణిత్త : కన్ను, అప. ణేత్త : నేత్రము, అమాగ : నిత్త, నేత్త : కన్ను, పా. నేత్తం : ప్రాపు, సం. నేత్ర-.

క. నెత్త, తెత్త : కన్ను, కన్నుగలది, పాచిక, పాచికలాట, నెత్తిగ : జూదరి. నృత్త శబ్దభవమను వ్రాతలు అగ్రాహ్యములు, చూ. ఆంధ్రపద పారిజాతము, 432, పురుషోత్తమకవీయము, 79.

1191. **నెపము** : రూ. నెవము. కారణము (ఆది. 8-112), వ్యాజము (సభా. 2-222, విరా. 3-119), విధము (కు.సం. 2-94), తప్పు (అర. 5-318), < ప్రా. ణిభ, ణివ్వ, ణిహ, ణెమ్మ : సదృశము, వ్యాజము, పా. నిభ-: సదృశము, నిభా : కనుపట్టుట, సం. నిభః : సదృశము, సమానము, నిభమ్ : మిష.

క. నెప, నెవ, నెవన, నెవను : వ్యాజము, త. నిపమ్, తు. నెవన, కొడగు. నెవన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1192. **నెమ్మి**[1] : తినాసవృక్షము (పి. శకుం. 2-14), సం. నేమిః.

1193. **నెమ్మి**[2] : రూ. నెమ్ము. బండిచక్రము చుట్టునుండు కమ్మి (వి. పు. 3-158), < ప్రా. ణేమి, ణేమీ : చక్రధార, అమాగ. ణేమి : చక్ర పరిధి, పా. నేమి : చక్రపుటంచు, సం. నేమిః.
క. నెమ్మి, బ్రాహూఈ. నేమ : పక్క.
నెమ్ము : చూ. నెమ్మి (ఆం.భా. 2-202).

1194. **నెయ్యము** : చూ. నెయ్యమి, నేయము[2]. వలపు (ఆది. 3-26, ఉద్యో. 3-110), ఆసక్తి (ఆది. 6-192), మైత్రి (ఉద్యో. 1-304), ప్రియము, అనుకూలము (ఉద్యో. 4-234), సంతోషము (విక్ర. 4-98), మనో హరత (భాగ. 8-266), చుట్టరికము (కువల. 3-65), నెయ్యుఁడు : మిత్రుడు (ఆది. 8-222, సభా. 1-77), ప్రేమాస్పదుడు (భా. రా. కిష్కిం. 74), < ప్రా. ణేహ-, సణేహ-, సిణేహ-, అప. ణేహ, అమాగ. నేహ, జైమహా. ణేహ, సిణేహ, పా. సినేహ, మా. ణేహ-, సం. స్నేహ.
క. నేహ, నేస్త, త. నేయ-, మ. నేశం. cf. **DED**, 2997.
నెవము : చూ. నెపము. నేరము (ఆది. 1-125), మిష (ద్రో. 5-307, హరి. పూ. 1-83).

నే-

నేండు : చూ. నాయఁడు. 'మారినేండు' (ద. హిం. శా. 10, పు. 192, క్రీ. శ. 1260), 'అమరినేండు' (పైది. పు. 246, క్రీ. శ. 1283), 'కేతినేండు' (పైది. పు. 259, క్రీ. శ. 1294), 'నేని' - 'నేండు' యొక్క ద్వితీయాదివిభక్త్యంగము. 'పోతినేని' (పైది. పు. 237, క్రీ.శ. 1277), 'కాపినేని' (పైది. పు. 109, క్రీ. శ. 1198), అక్కినేని, అమిలినేని, ఇమ్మానేని, ఉమ్మనేని, ఎర్నేని, కామినేని, గంగినేని, చిట్టినేని, తమ్మినేని, దేవినేని, నన్నపనేని, పిన్నమనేని, బొల్నేని, మిక్కిలినేని, లింగమనేని, వంకినేని, సాతినేని - మొదలగు కమ్మవారి గృహనామ ములలోని ఉత్తర భాగము 'నేండు' పదసంబంధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1195. **నేమము** : రూ. నీమము. నియమము (సభా. 1-49), వ్రతము (హర. 2-28), నేమగాఁడు : నియమవంతుడు (ఘటికా. 2-176), నేమించు : నియమించు (ఉ. రా. 7-407), < ప్రా. ణిఅమ : వ్రతము, ప్రాయోపవేశము, నిశ్చయము, అప. ణియమ, అమాగ. నేమ : కార్యము, విధి, పా. నియమ, సం. నియమః.

క. నేమ, త. నేమ, మ. నెయమం, నేమం, తు. నెయమ, నేమ, నేమక.

నేయము[1] : చూ. నాయము (రా. వ్యా. 65, 173).

నేయము[2] : చూ. నెయ్యము. మైత్రి (రం. రా. యు. 302).

1196. **నేవళము** : రూ. నేహరము. మణులు గ్రుచ్చిన హారము (పండితా. పర్వత. 341, హరి. ఉ. 4-160), < ప్రా. ణేఉర, ణేపుర, ణిఉర : స్త్రీల కాలి నగ, అప. అమాగ. జైమహా. శౌ. ణేఉర, నేఉర, మా. ణేఉల-, సం. నూపుర.

క. నేవణ, నేవళ, లేవళ, లేవాళ : కంఠభూషణము, తు. నేవళ : వెండి, లేక బంగారుతో చేసిన కాంచి. దేశ్యమని కిట్టెల్, 911.

నేహరము : చూ. నేవళము (ద్వి. హరిశ్చ. ఉ. 623).

నొ-

1197. **నొగ** : యుగ్యము, బండికాడి కట్టు కఱ్ఱ (విరా. 3-169, భా.రా.అర. 1-235, ఉ. హరి. 5-254), < సం. యుగ-, ప్రా. జుగ-.
క. నగ, నొగ : యుగంధరము, త. నుకమ్, నొక : బరువు, శక్తి, తలుపుపట్టె, మ. నుకం, తు. నుగ, నొగ, కొడగు. నొక.
cf. DED, 3061.

ప-

పక్క : చూ. పక్కము. పార్శ్వము, పార్శ్వస్థలము (యయా. 2-10), దిక్కు, వైపు.

1198. **పక్కము** : రూ. పక్క, ప్రక్క. పార్శ్వము (ఆది. 6-15), సహాయుడు (నిర్వ. 9-29, శాంతి. 1-371, అశ్వ. 4-230), మిత్రుడు (ఆం. భా. 2-186), < ప్రా. పక్ఖ- : పార్శ్వము, మానార్థము, తెక్క,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగము, అమాగ. పక్ఖ- : పక్క, సమీపము, పక్షము, పా. పక్ఖ-, మా. పఃక, పఖ్క, సం. పక్ష-.
క. పక్క, త.మ. పక్కమ్, తు. పక్క, పక్కె, కొడగు. పక్క : దగ్గఅ, ఒల్లారి. కొండేకోర్గదబ. పకి, ఒరయాన్. పక్ఖ్, పక్ఖె, బ్రాహూఈ. పాకోడ : ఒంటె జీనుక్రింది కొయ్యచట్రము.
పక్కెర : చూ. పక్కెర. గుఱ్ఱము మొదలగు వానికి తొడిగెడు కవచము (కు. సం. 11-162, 12-3).

1199. **పక్కళము** : చలించునది, స్థిరముకానిది (ప్రబంధ. 788), < ప్రా. పక్ఖల- : అ. క్రి. చలించు, స్ఖలితమగు, సం. ప్రస్ఖల- : తడబడు, తొట్రుపడు.

1200. **పక్కి** : పక్షి, పిట్ట (దశా. 10-34, సారంగ. 1-122), పక్కిదొర : పక్షిరాజు (అచ్చ. భా. 231), పక్కిరా : గరుత్మంతుడు (నిరం. 1-2), < ప్రా. పక్ఖి : పిట్ట, అమాగ. పక్ఖి, పా. పక్ఖిన్, మా. పఖ్కి, శౌ. పక్షి, సం. పక్షిన్.
క. పక్కి, హక్కి, త. పక్కి, పట్చి, మ. తు. కొడగు. పక్కి, మ. పచ్చి, ఇరుళ. పాఖి, కురుంబ. హకిబు.

1201. **పక్కియ** : పార్శ్వము, పార్శ్వస్థలము (ఆర. 1-306, హర. 6-77), తెగ, పక్షము (కర్ణ. 1-60), < ప్రా. పక్ఖిఅ : పక్షపాతి, అర్ధమాస సంబంధి, చతుర్దశి, అమాగ. పక్ఖిణయం, పా. పక్ఖిక : పక్షసంబంధి, సం. పాక్షిక-, పక్షక- : పార్శ్వము.
చూ. పక్కము.

1202. **పక్కు** : పరిపాకము (హర. 7-134), ఎండినవట్టు, వరుగు (వి. పు. 6-28), వృద్ధుడు (ఆం. భా. 2-119), ఎండుమెదుకు (పైది. 2-257), < ప్రా. పక్క : పక్వమయిన, అమాగ. పక్క, సం. పక్వ- : పరిణతము, పూర్ణముగా ఎదిగినది, వండబడినది.

1203. **పక్కె**[1] : వేతసవృక్షము (ద్వా. 5-322, మను. 4-37), < సం. స్పృక్కా.
క. పక్కె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1204. **పక్కె²** : మత్స్యవిశేషము (ప్రబంధ. 196), < ప్రా. పక్ఖిఅ-, సం. పక్షక : రెక్కలు గలది.

1205. **పక్కెర** : రూ. పక్కర. ఏనుగు, గుఱ్ఱము మొ. వానికి తొడుగు కవచము (ఆర. 1-378, ద్రో. 1-353), < ప్రా. పక్ఖరం : అశ్వ కవచము, పక్ఖరా, అప. పక్ఖర- : తురగసన్నాహము, సం. ప్రఖర- : ఏనుగు గుఱ్ఱము మొ. వానికి తొడుగు ఇనుప కవచము.

క. పక్కరె, పక్కరకె, పక్కరక్కె, పక్కరికె, పక్కరిక్కె : కవచము. పక్షరక్షా శబ్దభవమని కిట్టెల్, 917.

1206. **పగటు** : ప్రాకట్యము (రం. రా. సుం. 241), ప్రకటించు (కళా. 8-177), తిరస్కరించు (వాల్మీకి. 1-41), సౌందర్యము (వసు. 3-70), < ప్రా. పగడ, పయడ- : ప్రకాశముసేయు, అమాగ. పాగడ : ప్రకటనము, పా. పకట, పాకట : బయలుసేయుట, తెలియుట, సం. ప్రకట.

cf. Bh. Krishnamurti, TVB. p. 422.

1207. **పగడ** : పాచికల ఆటయందుపయోగించు ఒకటి యను సంఖ్య (ఆం. భా. 2-305), పగడపంటిదొర : ఏకదంతుడు (వేంక. దేవ. 6), పగడసాల : ఇష్టజనద్యూతము (ఆం. భా. 2-305), పాచికలయాట (శశాం. 4-166), జూదపుపలక (చంద్ర. 2-64), < ప్రా. పగడ- : ప్రకటనము, వ్యక్తము.

క. పగడె : పాచికమీదిగుర్తు, త. పకడై, మ. పకట, పకిట, తు. పగడె, కొడగు. పగడె : చదరంగపుటాట.

పగడము : చూ. పవడము. నవరత్నములలో నొకటియగు విద్రుమము (నృ. 1-31, భీమ. 1-118, హర. 4-19).

1208. **పగిది**: రూ. పవిది. రీతి, విధము, ప్రకారము(శల్య. 2-233, పండితా. పర్వత. 326, ద్వా. 5-48), < ప్రా. పకిది, పఇఇ, పఇది, పగఇ : ప్రకారము, సాధారణము, స్వభావము, అమాగ. పగఇ, పగడి, పగతి : స్వభావము, జైశౌ. పయిడి, శౌ. పకిది, సం. ప్రకృతి : పగిది, రీతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1209. **పగ్గము** : గుఱ్ఱము లోనగువాని కళ్ళెము మున్నగు వానికి దగిల్చి లాగి పట్టెడు పెద్దత్రాడు (కు.సం. 2-25, విరా. 3-180, ఆర. 5-92), రజ్జువు (ప్రబోధ. 1-32), కవ్వపుత్రాడు (మను. 5-50), సాలెవారు పడుగునీడ్చి కట్టెడు త్రాడు (హంస. 2-10) < ప్రా. పగ్గహో: కళ్ళెము, పశువుల ముకుత్రాడు, అమాగ.పగ్గహ- : త్రాడు, సులక, పా. పగ్గహ-, పగ్గాహ- : పట్టుకొనుట, సం. ప్రగ్రహ-, ప్రగ్రాహ- : పగ్గము, కళ్ళెము.

క. పగ్గ, హగ్గ, ఒరయాన్. పఘా.

1210. **పగ్గె** : సామర్థ్యము, శక్తి (కువల. 5-59, ప్రబంధ. 17), దంభోక్తి (శుక. 3-23), పగ్గించు : డంబములు పలుకు (ఉ.హరి. 6-108), < సం. ప్రజ్ఞా, ప్రా. పజ్జా, పణ్ణా : సామర్థ్యము, దక్షత, పణ్ణ- : నిపుణుడు, పా. పఞ్ఞ : జ్ఞానము, ప్రతిభ.

1211. **పంకి** : బురద, బంకమన్ను. జవాదిపంకి (యయా. 5-12), పంకించు: నూనె మొ.వి జుట్టునకు పట్టించు (జై. 6-85), రద్దు, చరుము (పాండు. 2-40), పంకెన : తడి, పదను (హంస. 2-146), < ప్రా. పంక-, సం. పంక-.

1212. **పంకించు** : చలించు, భయపడు (జై. 3-40, పద్మ. 2-75), హెచ్చు తగ్గులు కాకుండజేయు (ఘటికా. 2-34), < ప్రా. పంఖ- : రెక్క, పక్షము, సం. పక్ష.

1213. **పంగము** : భాగధేయము, పన్ను, దేవబ్రాహ్మణ వృత్తులమీద దొరతనమువారు తీసెడు చతుర్థాంశమైన కప్పము (ఆం. భా. 2-192), < ప్రా. పంగ- : స. క్రి. గ్రహించు, స్వీకరించు, సం. ప్రగ్రహ.

పంగిడి : చూ. పంగెన. ఓదము (కకు. 4-89, ఆం. భా. 2-195).

1214. **పంగెన** : రూ. పంగిడి. ఏనుగులను బట్టునపుడు అవి పడుటకై త్రవ్విన గొయ్యి, ఒక విధమగు ఓదము (ఆం. భా. 2-195), < ప్రా. పంగణం : ముంగిలి, సం. ప్రాంగణమ్.

1215. **పచరించు** : రూ. పచారించు. సరకులను అమర్చు (ఆది. 8-73, కు. సం. 8-44), ప్రసరింపజేయు (హరి. పూ. 7-189), చాచు (కు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సం. 5-119), సవరించు, సిద్ధపఱచు (వీరా. 2-306), కనబఱచు (హరి. ఉ. 2-69), పడునట్లుచేయు (ఉ. హరి. 4-271), ప్రవర్తించు (పారి. 1-42), ప్రచరింపు : ప్రసరణము (కవిరా. 2-135), < ప్రా. పసరోపసారో : ప్రసారము, పసర, పసార- : ప్రసరించు, వ్యాపించు, విస్తరించు, సం. ప్రసార-.

క. పసరిసు.

పచారించు : చూ. పచరించు. ప్రకటించు (ఉ. హరి. 6-65), ప్రసరింప **జేయు** (మను. 5-101), చేయు (రామా. 6-144), కలిగించు (చంద్రా. 4-78).

1216. **పచ్ఛడము** : ఉత్తరీయము (పండితా. పర్వత. 343, రుక్మాం. 1-12), పఱచుకొనుట కుపయోగించెడి దుప్పటి (నృ. 3-89), వస్త్రము (ఉ హరి. 2-178), అంతరీయము, కట్టుబట్ట (భీమ. 1-115), సాలువు (హర. 2-93), < ప్రా. పచ్ఛద-, పచ్ఛయం : వస్త్రవిశేషము, దుప్పటి, సం. ప్రచ్ఛదః.

క. అచ్చడ, పచ్చడ, పచ్చవడ, హచ్చడ : ముదుక దుప్పటి, త. పచ్చటమ్, పచ్చవటమ్, మ. పచ్చవటం, తు. పచ్చడె, కుఇ. పసుడి.

1217. **పచ్చి** : పిట్ట, పక్షి (కాంబెల్, 341), < సం. పక్షి-, ప్రా. పంఛి.

1218. **పజ** : ప్రజలు, జనము (అచ్చ.రా.బాల. 28), పజదొర : ప్రజాపతి (సాంబ.దేవ. 5), నల్లపజ : కోకిలల గుంపు, కిరాతుల గుంపు (చంద్రి. 4-85), < ప్రా. పజా. పయా-, అమాగ. పయా, అశోకప్రా. పజా (కాల్సి, ధౌలీ), పా. పజా, సం. ప్రజా.

1219. **పజ్జ**[1] : వెనుక (ఆది. 7-271, విరా. 2-128), వెంబడించుట (విరా. 2-85, దశకు. 3-131), ఒద్ద (విక్ర. 2-72), చోటు (రా.వి. 2-69), ప్రాంతము (బిల్హ. 1-56), < ప్రా. పచ్చా : తరువాత, వెనుక, శేషము, అమాగ. జైమహా. పచ్చా, పా. పచ్ఛా, మా. పశ్చా, పశ్చాదో, శౌ. పశ్చాదో, సం. పశ్చా, పశ్చాత్.

1220. **పజ్జ**[2] : త్రోవ, మార్గము (కేయూ. 3-321, నై. 5-170, కాశీ. 2-140), < ప్రా. పజ్జా : మార్గము, సం. పద్యా : పథము, దారి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1221. **పంచ** : పర్వతాదుల పార్శ్వప్రదేశము (ఉ.హరి. 4-270), పంచాది, వసార (భాగ. 8-471, ద్వి. హరిశ్చ. ఉ. 1249), మందిర నికటము (పద్మ. 3-33), < ప్రా. పస్స, పాస- : పార్శ్వము, సం. పార్శ్వ.

1222. **పంచదార** : చక్కెర (నై. 2-82 యయా. 4-40), < సం. పంచసారః.

1223. **పంచాణము** : శిల్పము, శిల్పకారజాతి, పంచాణమువాడు (పరమ. 5-15, వైజ. 4-73), < ప్రా. పంచాణణ- : సింహము, సం. పంచానన-, పంచాననుని అంశావతారమగు విశ్వకర్మ సంతతికిజెందిన వారగుట 'పంచాణము' వారను పేరు సార్థకమని కొందఱు.

1224. **పంచారము** : అతిశయించినది (పాండు. 1-115), పంచారించు : విస్తరిల్లు (క్రీడా. 90), అతిశయించు (కాశీ. 6-125), సంచరించు (వరాహ. 5-95), <? ప్రా. పసార-, సం. ప్రసార-, ? ప్రచార-.

1225. **పంజరము** : గవుసెన (కాంతి. 6-223, ఆము. 6-107), పక్షులు మొ. వాని నుంచెడు గూడు (సకలనీతి. 3-39, అచ్చ. రా. అయో. 90), < ప్రా. పంజరం, పా. పంజరం, సం. పంజరమ్.

క. పంజర, హంజర, మ. పంజరం, తు. పాంజర, బ్రాహూఈ. పింజిర.

పంజళము : చూ. పంజళి. కాయములలో నొకటి (బసవ. పు. 937), గీతవిశేషము.

1226. **పంజళి** : రూ. పంజళము : నృత్యము (ద్వి. పరమ. పు. 522), < ప్రా. పంజలి- : హస్తన్యాసవిశేషము, సం. ప్రాంజలి.

పటిక : చూ. పటికము. ఒగరుగా, కఠినముగా, తెల్లగా నుండు నొక పదార్థము (దశా. 9-100, రసిక. 4-154, హంస. 2-227).

1227. **పటికము** : రూ. పటిక. స్ఫటికము (కు. సం. 6-47, స్వా. 1-6, నై. 8-16), < ప్రా. ఫడిగ, ఫడిఅ, ఫలిహ : స్ఫటికమణి, ఫాలిఅ, ఫాలిగ, ఫాలిహ : రత్నవిశేషము, అమాగ. జైమహా. ఫలిహ, పా. ఫలిక. శౌ. ఫటిహ, ఫడిహ, ఫలిహ, సం. స్ఫటిక-.

క. పటిక, పళిక, పళికు, పళుకు, త. పటిక్కారమ్, పటుకు, మ. పటిక్కారం, పటుకు, తు. పటికార, కువి. పటిక్క.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూ. పలుఁగు.

పటు : చూ. పట్టు (బసవ. పు. 890).

1228. **పట్టి** : భూపరిమాణవిశేషము. '....అప్పనంగారికి చేను రెండు పట్టి.... కామయ దేవభట్లకు చేను పట్టి....' (నెల్లూరిశాసనము, 3, 1265), < ప్రా. పట్టియ : పట్టామీదనీబడిన గ్రామాధికము, సం. పట్టక- : దానశాసనాదులు వ్రాయు రాగిలోనగు వానిరేకు, పట్టికా : పలక.

1229. **పట్టియ** : రూ. పట్టె. మంచములోనగువాని పట్టె (ఉ. రా. 6-160), రాజ్యాభిషేకకాలమందు నొసటగట్టెడు పట్టము (అచ్చ. రా. యు. 588), < ప్రా. పట్టియా, అమాగ. పట్టియా : ధనుర్యష్టి, కొయ్యపలక, పా. పట్ట- : పలక, సం. పట్టికా.

క. పట్టిగె, తు. పట్టె : నవారు.

1230. **పట్టియము** : రూ. పట్టెము. పెద్ద కత్తి (రామా. 2-22), < ప్రా. పట్టియం, సం. పట్టిక.

పట్టిస : చూ. పట్టిసము, ఆయుధ విశేషము (నిరం. 3-12).

1231. **పట్టిసము** : రూ. పట్టిస. మల్లబంధ విశేషము (విరా. 2-15), ఆయుధ విశేషము (హరిశ్చ. 2-6), < ప్రా. పట్టిసో : ప్రహరణ విశేషము, ఒకానొక ఆయుధము, సం. పట్టిశః : ముమ్మొనల ఆయుధము.

1232. **పట్టు** : ఒక జాతి పురుగులవలన కలుగు దారము. ఒక జాతి పురుగుల వలన గలుగు నొకరకపు మంచి దారముతో నేసిన బట్ట (కు.సం. 3-12, 10-21), పట్టు పచ్చడంబు (భీమ. 1-116), వెలిపట్టు (ద్వా. 3-188), < ప్రా. పట్ట-, పా. పట్ట, సం. పట్టః.

క. త. మ. పట్టు, తు. కువి. పట్టె.

పట్టె : చూ. పట్టియ. మంచము నవారు (పండితా. పర్వత. 328), మంచము లోనగువాని పట్టె (దశకు. 2-89), మిద్దెటిండ్లకు మీద అడ్డముగా పఱచెడు మ్రానులోనగునది (ఉ. హరి. 1-53), పట్టెవలె దీర్చినరేఖ (కాశీ. 7-233).

పట్టెము : చూ. పట్టియము. ఖడ్గము (కళా. 3-120), కోల (వాల్మీకి. 3-155).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1233. **పడగ**[1] : ధ్వజము, టెక్కెము (కు. సం. 7-120, భీష్మ. 2-404, ఉ. హరి. 1-165), < ప్రా. పడాగా, పడాయా, అమాగ. జై మహా. పడాగా, పా. పటాకా, పతాకా, పై. పతాకా, శౌ. పడాఆ, సం. పతాక, పతాకా, పటాకా. త. పటంకు, మ పటజ్జు.

1234. **పడగ**[2] : రూ. పడిగె, పాగడ. భోగము, ఫణము (విరా. 5-259, ఉ. హరి. 2-144), పాముపడగవలెనుండు కర్ణభూషావిశేషము (వేం. పంచ.4-417), సిడియాడునపుడు కూర్చుండుటకై యేర్పఱిచిన గంప మొ.వి (కళా. 8-24). పడగ పానుపు : శేషశయ్య (రామా. 5-121), < ప్రా. ఫడ, ఫడా, ఫణ, పా. ఫణ, సం. స్ఫట-, ఫట-.

క. పెడె, హెడె, త. మ. పటమ్.

cf. 224, phaNa, BSOAS, XII, 386.

1235. **పడత** : నాగేటి గొడగ, లాంగలపృష్ఠము (ఆం. భా. 2-232), < ప్రా. ఫడం, ఫడా : సర్పఫణము, సం. స్ఫట, ఫటా.

1236. **పడము** : అందలము క్రింద బఱచెడి రత్నకంబళము (కళా. 6-144), వస్త్రము (ఆం. భా. 2-153), < పా. పడో : వస్త్రము, అమాగ. పడం, పడియా, సం. పటః.

క. పడ, **పడు.**

పడవలు : చూ. పడవాలు. 'శ్రీకులోత్తుంగ చోడయరాజుల పడవలు' (దా. శా. 105), పడవలము : సేనాముఖము.

1237. **పడవాలు** : రూ. పడవలు, పడాలు. సేనాధిపతి (కు. సం. 11-65, కర్ణ. 1-61, ఉ. హరి. 4-212, ద్వా. 7-33), 'చోడయరాజుల పడ వాలు గొంకయ' (ద.హిం.శా. 10, పు. 84, క్రీ. శ. 1170), < ప్రా. భడవాల-, సం. భటపాల-.

దేశ్యముగను నిరూపింపనగునేమో!

క. త. మ. పడె : యుద్ధము, తె. పడవ : యుద్ధము.

1238. **పడసాల** : పటము పఱచెడిసాల, చావడి (శుక. 2-145), < ప్రా. పడసాలా, సం. పటశాలా, మరాఠీ. పడసాళ : సత్రము, విడిదియిల్లు.

క. పడసాలె, పడుసాలె, త. పట్టచ్చాలై, తు. పడసాలె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడాలు : చూ. పడవాలు (నై. 7-3), 'అంసల దేవని పడాలు.........' (ద. హిం. శా. 10, పు. 138, క్రీ.శ. 1226).

పడిగ : పడిగము. తమ్మ యుమిసెడు పాత్రము (ఆం. భా. 2-168.)

1239. **పడిగము** : రూ. పడిగ. తమ్మపడిగ (పండితా. పర్వత. 427), పళ్లెము (బసవ. 135, హర. 2-123), < ప్రా. పడిగహ-, పడిగ్గహ- : పాత్రము, అమాగ. పడిగ్గహం : పళ్లెరము, కాయ్యపాత్ర, సం. ప్రతిగ్రహ-, పతద్గ్రిహ.

క. పడిగ, త. పటిక్క, పటియక, పటిక్కమ్, మ. పటిక్కం తు. పడ్డయ, పడ్య : కలాచి.

పడిగె : చూ. పడగ² (ఆం.భా. 1-148).

1240. **పడిదము** : రూ. పడిదెము. ద్రవరూపమగు భక్ష్యము (పండితా. దీక్షా. 42), < సం. ఫాణితః : చెఱకురసముతో చేసిన కండచక్కెర, ప్రా. ఫాణిఅం : బెల్లము, తడిబెల్లము, బెల్లపు పానీయము.

1241. **పడిదియ** : కుదువ, తాకట్టు (విజ్ఞా. 2-61), < సం. పణిక : తాకట్టుంచినది, ప్రా. పణిఅం.

పడిదెము : చూ. పడిదము. ద్రవరూపమగు వ్యంజనవిశేషము, ద్రవ రూపమగు భక్ష్యము (కాశీ. 7-185, కవిరా. 5-163).

1242. **పడిసెము** : రొంప (దశా. 10-4, పార్వ. 2-99), < ప్రా. పడిసాయ-, సం. ప్రతిశ్యాయ.

1243. **పడిహారి**:రూ. పణహారి. సేవకుడు (పండితా. పర్వత. 463, బసవ. పు. 458), ద్వారపాలకుడు (చే. శా. 1139), < ప్రా. పడిహార -: ద్వారపాలకుడు, అప. పాడిహేర, అమాగ. పడిహార : ద్వారపాలకుడు, పడిహారియా : పరిచారిక, జైమహా. పాడిహేర, పడిహారి, సం. ప్రతీహారః, ప్రతీహారీ. క. పడియార, పడిహార.

1244. **పడు** : రాలు (ఆది. 6-113), కూలు (పైది. 6-299), మృతినొందు (సభా. 2-307), అస్తమించు (అర. 2-167), శయనించు (కాశీ. 1-139), < ప్రా. పడ-, పడఇ- : అ.క్రి. పతితమగు, పడణ- : పాతము, అప. పడు : పతితము, సం. పత్-.

క. పడు, త. పటు, మ. పటుక, పర్జి. కొలామీ. పడ్.

cf. Bh. Krishnamurti, TVB, p. 424.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పణిహారి : చూ. పడిహారి. ద్వారపాలకుడు (కు. సం. 10-158, విక్ర. 2-140), సేవకుడు (ఉద్యో. 2-121, నృ. 1-80).

పండేరము : చూ. పణ్యారము. భక్ష్యవిశేషము (సారంగ. 1-23).

పణ్ణెరము : చూ. పణ్యారము (అహల్యా. 3-43)

1245. **పణ్యారము** : రూ. పండేరము, పణ్ణెరము, పందేరము. పానకము, భక్ష్యవిశేషము (భీమ. 2-67, ఆము. 1-73, వైజ. 2-131), < ప్రా. ఫాణియ : బెల్లపురసము, సం. ఫాణీ : పటికబెల్లము, ఫాణిత- : పై. మ. పణియారం, తు. పణియార.

1246. **పతకము** : కంఠాభరణవిశేషము, హారము నడుమ నుండెడు రత్నాదులు పొదిగిన బిళ్ల (ఉ. రా. 1-136, అచ్చ. రా. బాల. 87), < సం. పదకమ్.

క. పదక, త. పతక్కమ్, మ. పదక్కం, తు. పదక.

1247. **పతిమ** : ప్రతిమ, బొమ్మ (తాళ్ల. 4, 121, యయా. 5-5, దశా. 6-34), < సం. ప్రతిమా, అప. పడిమ, అమాగ. పడిమా, చూపై. పటిమా, జై మహా. పడిమా, ఢక్కీ. పడిమా, పా. పటిమా, ప్రా. పటిమా, పడిమా.

క. పతిమె.

1248. **పత్త** : భగము, ఆడుగుటి (సాంబ. మాన. 19), < ప్రా. పత్త : పాత్ర, సం. పాత్ర-.

1249. **పత్తిరి** : దేవపూజ కుపయోగించెడి దళముల సమూహము (పండితా. పురా. 386, 389, కాశీ. 2-49), < సం. పత్త్రిమ్, అప. అమాగ. పా. ప్రా. పత్తం.

క. పత్త, పత్తి, మ. పత్తి.

1250. **పత్తెచ్చము** : యథాస్థితము (మృ. వి. 2-38), < సం. ప్రత్యక్ష-, అమాగ. పా. ప్రా. శౌ. పచ్చక్ఖం.

1251. **పదకము** : పద్ధతి (నిర్వ. 4-31), < సం. పథకమ్.

క. పదక : సూచిక,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1252. **పదచారి** : నాట్యభేదము (ఉ. రా. 6-139), < సం. పదచారి.

1253. **పద్దియము** : రూ. పద్దెము. ఛందోబద్ధమగు పదసముదాయము (నీలా. 2-91), < ప్రా. పద్దం : శ్లోకము, వృత్తము, కావ్యము, పజ్జం, అమాగ. పజ్జం, సం. పద్యమ్.

1254. **పద్దు** : పంతము, ప్రతిజ్ఞ (భాగ. 2-177, కృష్ణ. 4-3), తిరస్కారము (ద్వి. శ. సా. 106), ప్రసిద్ధి (ఇందు. 1-41, సమీర. 6-220), < ప్రా. ఫద్ధ, ఫద్ధా, సం. స్పర్ధా.

పద్దెము : చూ. పద్దియము (యయా. 1-12).

పనవు : చూ. పలవు. స్మరించు (ఆర. 1-120), పేర్కొని యేడ్చు (కు. సం. 5-53), ఏడ్చు (ద్రో. 2-168), ఘోషించు (కువల. 4-196).

1255. **పనస**[1] : వేదప్రశ్నాంశము, ఏబది పదములుగల వేదభాగము (వరాహ. 4-92), < ప్రా. పణ్ణాస, పన్నాస : ఏబది, అప. అమాగ. జైమహా. దేప్రా. పా. పణ్ణాస, అమాగ. పన్నాస, జైమహా. పణువీస : ఇరువదైదు, సం. పంచాశ, పంచాశా, పంచాశత్ : ఏబది.

క. పన్నస : ఏబది.

1256. **పనస**[2] : కంటకి ఫలము (కు. సం. 7-96, శ్రీ. 1-47), < ప్రా. పణసో, అమాగ. పణస, పా. పనస, శౌ. ఫణస, సం. పణస-.

క. పనస, పలస, త. పలవు, మ. పిలావు, కుది. పన్స, ఒల్లారి. పనిస్.
శ.ర. దృష్టిలో వైకృతము, సూరి దృష్టిలో తత్సమము.
బరోగారి మతమున నిది శుద్ధ ద్రావిడ పిండము.

1257. **పందియము** : రూ. పందెము. కలహము (హంస. 3-216), < సం. పణితమ్, ప్రా. పణియం. పా. పణితక.

క. పంత, పంద్య, త.మ. పణయం, మ. పందయం.

పందెము : చూ. పందియము. పణము. (శల్య. 2-115), జగడము (నై. 5-76).

పందేరము : చూ. పణ్యారము (విప్ర. 5-8).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1258. **పన్నము :** వేదమునందలి అష్టములోని భాగము (రా. వి. 2-85), < ప్రా. పణ్హ-, పస్న-, పసిణ- : ప్రశ్న, అమాగ. పణ్హ- : ప్రశ్న, శంక, పసిణ, పస్స, చూపై. పై. పసన, పా. పఞ్హ, సం. ప్రశ్నః : వేద మంత్రోచ్చారణము, గ్రంథ భాగము, పరిచ్ఛేదము.

1259. **పన్నిదము :** పణము (ఆది. 2-32), ద్యూతాదులందు ధనాదికమును ఒడ్డుట (కు.సం. 7-122), పట్టుదల (కృ. శకుం. 2-227), < ప్రా. పణిదం- : పణితము, పా. పణితక, సం. పణిత-.

చూ. పందియము.

1260. **పన్నె :** అంకవన్నె వెనుకటి యినుపముల్లు (చంద్రా. 3-66, వాల్మీకి. 1-106), < ప్రా. ఫణయ, పణగ : దువ్వెన, అమాగ. ఫణగం, ఫలిహ : దువ్వెన, పా. ఫణక : దువ్వెన, సం. ఫణ : సర్పభోగము, ఫణ, ఫణక, ఫణా : పాము పడగ వలెనుండు కొయ్యముక్క.

తు. పణ్ణయ : దువ్వెన, కువి. పునియ : పై.

దువ్వెన యను నర్థమున పన్ని, పన్నె, పన్య, పైన - రూపములు కళింగ సీమ వ్యవహారములు.

1261. **పబువు :** ప్రభువు, ఏలిక (వేంక. మాన. 34, సాంబ. మాన. 2), < ప్రా. పభు, పహు : యజమాని, ఏలిక, రాజు, అర్హుడు, పరమేశ్వరుడు, అమాగ. పభు, పహు, పా. పభు, సం. ప్రభు.

క. పబు, హబు, మ. పరవో, పరో, తు. పర్బు.

నాయకుడు, ముఖ్యుడు అను నర్థముల 'పెబ్బె' తెలంగాణము వాడుక.

1262. **పబ్బము :** భోజనము (శివరా. 4-81, నా.పంచ. 5-56), ఉత్సవము (శుక. 2-520), < పా. పబ్బ-, అమాగ. జైశౌ. ప్రా. శౌ. పవ్వం, సం. పర్వన్ : ఉత్సవము.

క. పబ్బ, పర్బ, హబ్బ, త.మ. పరువమ్, తు. పబ్బ, పర్బ, కొండేకోర్ గదబ. ప్రరూబ్, ఒరయాన్. పర్బె.

1263. **పంబ :** చర్మవాద్యము (హంస. 3-29), ఫంబకాడు : పంబ వాయించు వాడు (రామలిం. 23), < ప్రా. పణవ- : డోలు, వాద్యవిశేషము, అమాగ. పణవ: సంగీతసాధనము, పా. పణవ : చిన్నడోలు, సం.పణవ.

cf. T. Burrow, TPS, 1946, p. 10.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1264. **పయఁట:** రూ. పయింట, పయ్యఁట, పైఁట. పయ్యెద, కాంతో త్తరీయము (మను. 6-8, కళా. 1-38), < ప్రా. పఇట్ఠా : ఆశ్రయము, ఆధారము, పఇట్ఠిఅ : ప్రతిష్ఠితము, పా. పతిట్ఠా, సం. ప్రతిష్ఠా : ప్రాపు. 'పైఁట పదము ప్రతిష్ఠాన పదభవమే' యని వేటూరి, చూ. మీఁగడ తఱకలు, 10.

1265. **పయనము** : రూ. పయినము, పైనము. బయలుదేఱుట, గమనము (ఆది. 7-37, కు. సం. 11-25, ఉద్యో. 3-131, ఉ. హరి. 1-119), మార్గనివాసము, విడిది (విక్ర. 4-201), పయనమగు : బయలుదేఱు (హరి. ఉ. 8-244), < ప్రా. పయాణం, అమాగ. పయాణం, సం. ప్రయాణ-.

క. పయణ, తు. పయణ, పైన.

పయింట : చూ. పయఁట (దశా. 6-43).

పయినము : చూ. పయనము. ప్రయాణము (రం. రా. ఉ. 150), మార్గము, రెండుబసలకు మధ్యనడచెడు స్థలము (ద్వి. భా. విరా. 15).

పయ్యఁట : చూ. పయఁట (విజయ. 2-134, దశా. 3-75).

1266. **పరదేసి** : వైదేశికుడు (నా. పంచ. 5-54), < సం. పరదేశిన్-, ప్రా. పరఏస- : భిన్నదేశము, అన్యదేశము.

1267. **పరపతి** : రూ. పరపత్తెము. అప్పీయవచ్చుననెడి విశ్వాసము (రుక్మాం. 4-110), < సం. పరభృతిః.

పరపత్తెము : చూ. పరపతి. ఇతరుల యొద్ద చేబదులుగా ద్రవ్యము పుచ్చుకొనుట.

1568. **పరపంజు** : క్రమ్ముకొను, ఆవరించు (వే. పంచ. 1-469), సం. ప్రపంచ- : విస్తరించుట, వ్యాపించుట, ప్రా. పవంచ- : విస్తారము.

పరస : చూ. పరుస. ఉత్సవమునకు వచ్చు జనసమూహము (బసవ), ఒకజాతి బిచ్చగాడు (హంస. 3-29).

పరాచకము : చూ. పరియాచకము. ఎక్కసక్కెము (శుకచ. 1-77).

పరామరిక : చూ. పరామరిస. వివేచనము (విక్ర. 3-63), పరిశీలనము (మను. 3-129).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1269. **పరామరిస** : రూ. పరామరిక. పరామర్శ (వి.పు. 7-16), పరామరిసించు : ఆలోచించు (ఉ.రా. 7-17, సీతావి. 2-166), మంచి చెడ్డలను వివేచించు (వైజ. 4-89), చక్కగజూచు (ప్రబంధ. 743), వెదకు (విప్ర. 5-6), నలుదిక్కులు పరీక్షించు (కువల. 2-114), < ప్రా. పరామరిసో : వివేచన, విచారము, యుక్తి, ఉపపత్తి, న్యాయశాస్త్రోక్త వ్యాప్తి విశేష రూపమునందలి విజ్ఞానము, పరామరిస- : స. క్రి. పరీక్షించు, శౌ. పరామరిస, సం. పరామర్శ-, పరామృశ్.

క. పరామరిసు, పరాంబరిసు, పరామృరిసు : దయతో పోషించు, ఓదార్చు, పరీక్షించు, త. పరామరి : పరీక్షించు, జాగ్రత్తగా చూచు, పోషించు, మ. పరామరిశక్క.

పరి : చూ. పారి. పర్యాయము (విరా. 3-118).

1270. **పరికించు** : పాటించు, లెక్కసేయు (ఆది. 3-131), పరిశీలించు (మైది. 7-12, విరా. 1-286), ఆలోచించు (శాంతి. 1-251), వెదకు, అన్వేషించు (భా. రా. బాల. 404), పరీక్షించి చూచు (కాశీ. 4-154), దర్శించు (ప్రబోధ. 4-27), తెలియు (పారి. 1-87), < ప్రా. పరిక్ఖ-: పరీక్షించు, పరిక్ఖా : పరీక్షా, పరిక్ఖణం : పరీక్షణము, అమాగ. పరిక్ఖణం, పరిక్ఖా, జై మహా. పరిక్ఖ-, పా. పరిక్ఖా, సం. పరీక్ష్, పరీక్షా.

క. పరికె : పరీక్ష, పరికిసు : పరికించు.

1271. **పరిఖె** : కందకము, అగడ్త (పి. శకుం. 1-75), < సం. పరిఖా, ప్రా. పరిహా, దేప్రా. పరక్కం : అల్పప్రవాహము.

1272. **పరిఢవము** : ఆధిక్యము (విజయ. 3-179), పరిఢవించు : చేయు (భీమ. 2-73), వచించు (కాశీ. 1-13), ధరించు (మైది. 3-12), వర్తించు (భాగ. 6-490), అతిశయించు (పై. 6-369), వ్యాపింపజేయు (పాండు. 1-117), పరిఢవిల్లు : ఒప్పు (నై. 1-9), వ్యాపించు (భాగ. 6-218), < సం. ప్రథిమ- : విస్తారము, ఆధిక్యము.

1273. **పరిధి** : సూర్యచంద్రుల పరివేషము (ఆం.భా. 1-82), < సం. పరిధిః, అమాగ. ప్రా. పరిహి : పరిధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1274. **పరియంకము** : శయ్య (విక్ర. 6-21, భాగ. 10 ఉ. 987), <సం. పర్యంకః : శయ్య, పల్లకి, అమాగ. పలిఅంక, పలియంక, ప్రా. పలి అంక, పల్లంక.
క. పరియంక.

1275. **పరియాచకము** : రూ. పరాచకము. ఎగతాళి (విష్ణు. పూ. 2 ఆ.), పరి హాస యుక్తము (ద్వా. 9-57), పరియాచకము చేయు : పరిహసించు (కాశీ. 4-81), < ప్రా. పరిహాసో, పరిహాసణా, సం. పరిహాసః.
క. పర్యాస : ఎగతాళి, ఎక్కసక్కెము, నవ్వు, విదూషకుడు.

1276. **పరివట్టము** : విష్ణుప్రసాదముగా గ్రహించి తలను జుట్టుకొను వస్త్రము (శ. ర., సూ. ని.), < ప్రా. పరివట్ట, పరిఅట్ట : ఆవృత్తిసేయుట, చుట్టుట, సం. పరిపట్ట-.

క. పరివట్ట : ఉత్సవాదులలో కొన్ని దేవాలయములందు వ్యక్తుల తలమీద నుంచు వస్త్రఖండము, మ. పరివట్టం : రాజుల ఉడుపు.
పరివేష్టన - శబ్ద సంబంధియని సూ. ని., ఫరిపట్ట శబ్ద సంబంధియని గోదవర్మ. 178.

1277. **పరిసెనము** : పల్లటీ, మొగ్గ (నవ. 2-65, మను. 4-27), < ప్రా. ఫరిసణం, సం. స్పర్శన-.

1278. **పరుఁజు** : ఖడ్గాది ముష్టి సంగ్రాహ్యతలము, పిడి (రం. రా. అయో. 106, కావ్యా. 6-70), పరుఁజించు : కత్తిని పరుజున బట్టుకొను (ఆము. 6-77), < సం. పరంజ : చురకత్తె అలుగు.
క. పరచు, పరజి, పరజు, పరుజు : కత్తియంచు, కత్తి, త. పరించు, మ. పరిజ్ఞా.

1279. **పరువడి** : పర్యాయము (ఆది. 6-127), విధము, రీతి (ఘటికా. 2-145), < ప్రా. పరివాడి, పరివాడీ : పద్ధతి, రీతి, పంక్తి, పరంపర, సం. పరిపాటీ.
క. పరిబాటి, పరిపాటి : రీతి, క్రమము.

1280. **పరువతము** : కొండ (తాళ్ళ. 5, 19), < సం. పర్వత-, ప్రా. పవ్వయ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1281. **పరువము** : రూ. పరువు, పరిపాకము, పక్వస్థితి (ఉద్యో. 2-112), ప్రాయము (హరి. ఉ. 5-218), యుక్తసమయము (పి. శం. 2-138), < సం. పర్వ-, పర్వ్, పర్వతి : నించు, పూర్ణమగు.

పరువు : చూ. పరువము. పరిపాకము (పి. శకుం. 4-91).

1282. **పరుస**[1] : రూ. పరస. యాత్రార్థము వచ్చుజనసమూహము (పండితా. పర్వత. 465, రుక్మాం. 2-101), < ప్రా. పరిసా : సభ, పరిషత్తు, అమాగ. పా. పరిసా : సభ, సమావేశము, గుంపు, సం. పరిషద్.

క. పరసె, పరిసె, త. పరదై, మ. పరిష, తు. పరశె, పరసె.

1283. **పరుస**[2] : రూ. పరుసు, బరుసు. కఠినము (ఉద్యో. 4-260), క్రూరము (భీష్మ. 1-84), తీక్ష్ణము (హరి. పూ. 7-82), పరుసదనము : కఠినత్వము (ఉద్యో. 1-376), పరుసన : పరుసదనము (కేయూ. 4-203, భా. రా. యు. 2107), పరుసము : నిష్ఠురోక్తి (ఆది. 7-57), < ప్రా. పరుస- : కఠోరము, ఫరుస- : కర్కశము, కఠినము, నిష్ఠుర వాక్యము, అప. ఫరస, ఫరుస, అమాగ. పరుస-, ఫరుస-, పా. ఫరుస-, సం. పరుష-. మూలపదము ద్రావిడమని బరోగారు

1284. **పరుసము** : స్పర్శమణి (ద్వి. హరిశ్చ. ఉ. 2780, రుక్మాం. 2-75), < ప్రా. ఫరస, ఫరిస, ఫరిసగ : స్పర్శవేది, అమాగ. ఫరిస, ఫరిసగ, సం. స్పర్శ-.

క. పరుస : పరుస వేది.

1285. **పరుస వేది** : రూ. పర్సవేది. స్పర్శవేధి (కు. సం. 7-146, హరి. ఉ. 5-238), < సం. స్పర్శవేధీ.

క. పరుస వేది.

పర్సవేది : చూ. పరుసవేది (బసవ. పు. 365).

పరుసు : చూ. పరుస[2]. నిష్ఠురోక్తి (ఆం. భా. 1-118).

1286. **పలక** : రూ. పలుక. చిత్రఫలకము (కు. సం. 5-118), కేడెము, డాలు (భీష్మ. 2-56), జూదమాడు బల్ల (దశకు. 5-69), దూలము క్రిందనుంచెడి పలక (ఉ. రా. 2-292), వ్రాయుటకుపయుక్తమగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిన్నబల్ల (యయా. 1-92), పళ్లెరము (కువల. 5-17), తలుపులోనగు వానికుపయోగించుటకై కోయబడిన మ్రాని చెక్క (శంక. 2-412), సాలెవారు నేత సరితట్టెడి సాధన విశేషము (హంస. 2-11), < సం. ఫలక-, అమాగ. ఫలగ : బల్ల, అద్దము, డాలు, పా. ఫలక : పై., ప్రా. ఫలఅ, ఫలగ, ఫలహ, ఫలహగ.

క. పలగె,హాలగె,త. పలకై, మ. పలక, తు. పలక, బ్రాహూఈ.పల్క.

1287. **పలచము** : కప్పము, పన్ను (నిర్వ. 1-33, భీమ. 1-62), < ప్రా. పలసు : సేవ, భక్తి, పూజ.

1288. **పలము** : ప్రయోజనము (కళా. 6-161), పండు (ఉ.రా. 6-61), < ప్రా. ఫలమ్ : లాభము, మేలు, పండు, ప్రయోజనము, అమాగ. ఫలం : పండు, పా. ఫలం : పండు, శుభము, సం. ఫలమ్.

సంస్కృత శబ్దము ద్రావిడ భాషామూలకమని పరిశీలకుల మతము.

పలవరము : పలవరింత, పలవరించు (ఉ.హరి. 5-282), పలవరింపు : ప్రలాపము (ఆం. భా. 1-116) చూ. పలవు.

1289. **పలవు** : రూ. పనవు. దుఃఖించు (జై. 6-76), పలవించు : మొఱపెట్టు (ఉద్యో. 2-129), విలపించు (శాంతి. 3-366), అనులాపముచేయు (విక్ర. 3-109), దుఃఖించు (వరాహ. 4-34), < ప్రా. పలవ : స.క్రి. ప్రలాపించు, పలావ : అనర్థక భాషణము, అమాగ. పలావ : ప్రలాపము, సం. ప్రలాప- .

పలుక : చూ. పలక. జూదమాడు బల్ల (విరా. 5-244), డాలు (మార్క. 6-95, హరి. ఉ. 3-151).

1290. **పలుగు** : ఫాలము, నాగటికఱ్ఱు (రా. వి. 3-60), < ప్రా. ఫలగ, ఫాల- : ఇనుపకఱ్ఱు, అమాగ. ఫలగ, పా. ఫాల, సం. ఫల, ఫాలః- .

పలుఁగు : చూ. పటిక. స్ఫటికము (సభా. 1-12, ఉ. హరి. 2-172), స్ఫటిక భేదము (ఆం. భా. 2-278), పలుఁగు (ఱాయి) : పాలఱాయి (రామా. 5-41).

1291. **పలుపు** : పసులు గుఱ్ఱములు మొదలగు వాని మెడగట్టెడు త్రాడు, తలుగు (కు. సం. 4-81, విరా. 5-53), <సం. పలాపః : బంధించునది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1292. **పల్ల** : ఎఱుపు మించిన తెలుపురంగు కలది (కు. సం. 4-89, అను. 5-25), < ప్రా. పాడల, పాడలి, సం. పాటల.

1293. **పల్లకి** : రూ. పల్లకీ, పాలకి, పాల్కి. మనుష్యులు మోసెడి యాన విశేషము (జై. 3-61), < ప్రా. పలిఅంక, పల్లంక, అమాగ. పల్లంక, పల్లంగ, పలిఅంక, పలియంక, పలియంకా, ఫలగ, ఫలయ, పా. పల్లంక, మా. పలియంక, సం. పర్యంక, పర్యంకికా, పల్యంక, పల్యంకికా. క. పలంగి, పలంగు, పల్లకి, పాలకి, పాలక్కి, పాలికి, మ. పల్లక్కు, పల్లాక్కు, తు. పళంకు, పళంగు, పల్లకి, పల్లెంకి, పాలకి.

పల్లకీ : చూ. పల్లకి (జై. 8-85, దశా. 7-190).

పల్లట : చూ. పల్లటము. పల్లటపెట్టు : బాధపెట్టు (వేం. పంచ. 4-177), పల్లటించు : పరితపించు (సారంగ. 3-103), పల్లటిలు : తగ్గు, క్షీణించు (విరా. 2-247), చెదరు (భీష్మ. 1-270), వ్యత్యస్తమగు (అను. 1-238), వివర్ణమగు (శల్య. 2-83), చలించు (దశకు. 2-9).

1294. **పల్లటము** : రూ. పల్లట, పల్లటి, పల్లటీ. కష్టము (వేం. పంచ. 4-189), చాంచల్యము (ప్రభులిం. 69), < ప్రా. పలట్ట, పల్లట్ట- : పర్యస్తము, క్షిప్తము, అమాగ. పల్లట్ట, పల్లత్థ, శౌ. పల్లట్ట, పల్లత్థ, సం. పర్యస్త- : తలక్రిందు సేయబడినది, త్రోయబడినది, తొలగబుచ్చబడినది.

పల్లటి : చూ. పల్లటము. నాట్యభేదము (ఉ. రా. 6-139), మల్లవిద్యా విశేషము (మల్లు. 3-69), పల్లటులుగొట్టునది - పావురము (ద్వి. శ. సా. 1-19).

పల్లటీ : చూ. పల్లటము. ఉడ్డీనము, పావురముల గతి విశేషము (ప్రబంధ. 802), పారావత విశేషము (సారంగ. 1-177), ప్లుతగతి భేదము (ఆం. భా. 2-198), పల్లటీల్గొను : ఎగురు (భాను. 4-88), పల్లటీల్దాటు (కళా. 8-41).

1295. **పల్లనము** : రూ. పల్లము, పల్లాయనము. అందాలె (విక్ర. 5-132), గుఱ్ఱపు జీను (సకలనీతి. 2-17, పి. శకుం. 1-111, కళా. 4-201), < ప్రా. పల్లాణం : జీను, అమాగ. పడయాణ-, జైమహా. పల్లాణ-. క. పల్లణ, హల్లణ : గుఱ్ఱపుజీను, తు. పల్లన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృత 'ప్రత్యాదాస' శబ్దమని పిషెల్ పండితుడు.
పల్లము[1] : చూ. పల్లనము. పల్యాణము (విక్ర. 6-79, సానందో. 5-91).

1296. **పల్లము**[2] : రూ. పల్లు. నిమ్నస్థలము, గుంట (విరా. 3-27, కాశీ. 3-101, హర. 2-23), < ప్రా. పల్లం, అమాగ. పల్లం : మడుగు, చిన్న తటాకము, సం. పల్య-.
పల్లాయనము : చూ. పల్లనము. జీను, పల్లము, పల్లాయనంబువారు : రౌతులు, భృత్యులు (ఉద్యో. 1-94).

1297. **పల్లిక** : రూ. పళ్లిక. వెదురుబద్దలు మున్నగువానితో అల్లిన వెడల్పయిన తట్ట (ఆం. భా. 2-240), < సం. పల్యక, పల్యపల్లీ : ధాన్యముగాదె, సంచి, అమాగ. పల్ల : కుండ, ప్రా. పల్ల : ధాన్యపాత్రము.

1298. **పల్లియ** : రూ. పల్లె. చిన్నయూరు (ఆది. 3-102, ఉద్యో. 2-91, శాంతి. 3-284), < ప్రా. పల్లి, పల్లీ : చిన్నగ్రామము, అమాగ. పల్లీ : దొంగలుండు చోటు, సం. పల్లి, పల్లికా, పల్లీ.
క. పళ్లి, హళ్లి, త. పళ్లి, మ. పళ్లి : పాక, తు. హళ్లి, కువి. పల్హా, పర్జి. పల్లి, ఒరయాన్. పల్లీ.
సంస్కృత శబ్దము మూల ద్రావిడ భాషా సంబంధి యని కొందఱు.
cf. T. Burrow, TPS, 1946, p. 10
పల్లు : చూ. పల్లము[2] (ఆం.భా. 1-158).
పల్లె : చూ. పల్లియ (పండితా. పర్వత. 368, సకలనీతి. 1-287).
పళ్యము : చూ. పళ్లియము. భోజన పాత్రము (కాశీ. 5-307).
పళ్లిక : చూ. పల్లిక. ఒకరకమగు తట్ట (శుక. 2-424).

1299. **పళ్లియము** : రూ. పళ్యము, పళ్లియరము, పళ్లెము, పళ్లెరము, పాళియ. భోజన పాత్రము (ఆర. 1-214), < ప్రా. పాలియా : కుండ, కాగ, పల్లం : గుండ్రని పాత్ర, కంచము, సం. పల్యమ్, పాలికా.
త.మ. పళ్లియమ్, తు. పల్లయి : మట్టికంచము.
పళ్లెము : చూ. పళ్లియము. భోజన పాత్రము (నై. 6-108). తాంబూలము మున్నగునవి ఉంచుకొను పాత్రవిశేషము (శుక. 2-230).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పళ్లెరము : చూ. పళ్లియము. భోజన పాత్రము (శాంతి. 3-493, ఆర. 5-306, కేయూ. 2-15), తాంబూలాదులుంచుకొను పాత్ర విశేషము (పారి. 3-38), పళ్లెరము పెట్టు : భోజన పాత్రములలో పదార్థము లన్నియు సిద్ధముచేసియుంచు (వరాహ. 4-132).

1300. **పవళము** : రూ. పగడము. ప్రవాళము (కు. సం. 6-82, విరా. 1-28, భా. రా. యు. 2383, భీమ. 5-101), < ప్రా. పవాలం, పవాలో, అమాగ. పవాల-, పా. పవాల, పవాళ-, సం. ప్రబాల, ప్రవాడ, ప్రవాల-.
క. పవళ, హవళ, త. పవళ, మ. పవఌ, తు. పకల, పకళ, పవల, పవళ, కువి. పగ్నెలు.

1301. **పవడించు** : రూ. పవళించు, పవ్వడించు, పవ్వళించు. నిద్రించు (ఉద్యో. 1-65), శయనించు (నృ. 4-175), < ప్రా. పవడ- : క్రిందబడు, పవడణం : అధఃపాతము, పవడణా, పవాడ-, దేపా. పవడ్డ- : నిద్రించు, సం. ప్రపాతః : క్రిందబడుట, కునికిపాటు.
క. పవడిసు, పవళిసు : పరుండు, విశ్రాంతి తీసికొను.
పవళించు : చూ. పవడించు. నిద్రించు (రం. రా. అయో. 89), శయనించు (హర. 7-120), పవళింత : శయనము (రా.వి. 2-70).

1302. **పవాడము** : బిరుదము (విప్ర. 2-48, ఆం.భా. 2-193), < ప్రా. పవడ్డ- : ప్రవర్థితము, పవడ్డణం : ప్రవృద్ధి, పవడ్డణో : ప్రసిద్ధుడు, సం. ప్రవర్ధక, ప్రవృద్ధ-.
పవిది : చూ. పగిది. విధము (కు. సం. 3-56).
పవ్వడించు : చూ. పవడించు. నిద్రించు (కు. సం. 8-108, కాశీ. 2-98).
పవ్వళించు : చూ. పవడించు. శయనించు (హర. 2-115), ఉండు (పైది. 7-140), నిద్రించు (విక్ర. 4-50), పవ్వళింపు : పండుకొనుట (ఆం. భా. 1-141).

1303. **పసదనము**[1] : పారితోషికము (అశ్వ. 4-139, కేయూ. 4-169, హరి. పూ. 9-120), అన్నము (సాంబ. మాన. 22), < సం. ప్రసా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దనమ్ : సంతోషపెట్టునది, ఉల్లాసమును కలిగించునది, ప్రసన్నముగా జేయుట, అనుగ్రహము కలిగించుట, అన్నము, ప్రా. పసాయణం : ప్రసన్న మొనర్చుట.

క. పసాయ : కానుక.

1304. **పసదనము**[2] : అలంకారము (కు.సం. 9-13, 9-24, దశకు. 3-77), <సం. ప్రసాధనమ్ : అలంకరణము, అలంకారము, భూషణము, ప్రా. పసాహణం : అలంకారము, భూషణము.

క. పసదన : భూషణములు.

1305. **పసరము** : రూ. పైరము. పశువు, గొడ్డు, గోమహిష్యాది (విరా. 1-180, శాంతి. 3-284, ఉద్యో. 3-91), < ప్రా. అమాగ. పసర- : చారలు గల జింక, సం. ప్రశర-. లేక ప్రా. పసు-, సం. పశు-, పశురూప-.

1306. **పసరు** : పసరించు. చలించు (శాంతి. 4-174), సాఁగు (బసవ.), వ్యాపించు (అచ్చ. రా. కిష్కిం. 69). < ప్రా. పసరో, పసారో : వ్యాపించు, విస్తరించు, అమాగ. పసర- : విస్తరించుట, ఢక్కీ. పసలు : ప్రసరము (మృచ్ఛ.), మా. పశల-, శౌ. పసరది (శకు.), సం. ప్రసర-, ప్రసార-.

క. పసరిసు : ప్రసరించు, పసర, హసర : ముందుకుబోపుట, వ్యాపించుట, వ్యాప్తి.

1307. **ప్రసాదము** : అన్నము, వంటకము (భోజరా. 3-4), < ప్రా. పసాద, పసాయ- : కృప, ప్రణయము, ప్రసన్నత, అశోకప్రా. పసాద- (కాల్సి), సం. ప్రసాదః : గురుజనాదులచే భుక్త పరిశిష్టమైన అన్నము మున్నగునది, దేవనైవేద్యము.

క. పసాద, హసాద : కానుక.

1308. **పసి** : గోగణము (విరా. 1-104, 4-40, హరి. ఉ. 8-267), పశువులు(ద్రో. 4-80), ధేనువు (రం.రా.బాల. 79, హరి.ఉ. 8-245) '....పసుల....' (ద. హిం. శా. 10, పు. 348, క్రీ. శ. 1097), < ప్రా. పసు : జంతువు, అప. అమాగ. పా. పసు-, సం. పశుః.

క, పసు, హస, హసివు,హసు,హసువు, మ. పై, కొడగు. పయ్యు,పైవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పా-

పాకెన : చూ. పాకెన్న. పెండ్లిలో ముడపునాటి బువ్వము (యయా. 4-115).

1309. పాకెన్న : రూ. పాకెన. వడుగు పెండ్లిండ్ల లోపల మూడపు దినము (ఇందు. 6-65, పాంచాలీ. 4-31), < ప్రా. పక్కన్న- : నేతిలో వేయించిన తీయని తినుబండారము. సం. పక్వాన్న-.
క. పకాన : అన్నము, రొట్టె.
పాకాన్నమ్ – శబ్ద భవమని సూ. ని.
పాగ[1] : చూ. పావ. పాదరక్ష (పండితా. పర్వత. 333, షోడ. 2-35)

1310. పాగ[2] : తలకట్టు, తలపాగా (పద్మ. ఉ. 1-93, నై. 7-93), < ప్రా. పగ్గహ- : ఉపకరణము, పసుల మెడత్రాడు, ముకుత్రాడు, గ్రహణము, సం. ప్రగ్రహ-.
పాగడ : చూ. పడగ[2] (వరాహ. 6-71).
పాగడము[1] : చూ. పాదగము. పౌరుషసూచకముగా కాలిని ధరించు భూషణము (వేం. పంచ. 4-416), స్త్రీపాద భూషా విశేషము (ఆము. 1-56).
పాగడము[2] : చూ. పావడ. వస్త్ర వేష్టనము (హర. 5-5).
పాగా : చూ. పావ (నై. 8-103, హర. 7-137).

1311. పాగు : గుడపాకము, శర్కరాపాక భేదము (ఆం. ప. పా. 487, చంద్రా. 2-74, ఆం. భా. 2-251), < ప్రా. పోగో : వచనక్రియ, అమాగ. పాగో : వండుట, పా. పాక- : వండినది, వండుట, పాకః : వండుట, కాల్చుట, వేయించుట.
త. పాకు : లేహ్యము.

1312. పాఁగెము : సంబంధము (పండితా. పర్వత. 398), సామ్యము (యయా. 2-107), < ప్రా. పంగ- : సం. క్రి. గ్రహించు.

1313. పాచిక : రూ. పాసిక. జూదమాడెడి అడ్డసారె (హరి. ఉ. 3-228, భోజరా. 7-120), < ప్రా. పాసక, పాసగ, అమాగ. పాసక, పా. పాసక : సారె, సం. పాశః, పాశకః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. పాచికె, పాసంగి, హాసంగి, త. పాచ్చి, పాచ్చికై, మ. పాచ్చిక, పాశి.

1314. **పాచితము** : పాపమును పోగొట్టుటకై చేయు కర్మ విశేషము (ఆను. 6-69, పాండు. 5-47), < ప్రా. పచ్ఛిత్తం : ప్రాయశ్చిత్తము, పచ్ఛిత్తి : దోషి, పాయచ్ఛిత్తం : పాపనాశనకర్మ, అప. పచ్ఛిత్తం, అమాగ. పాయచ్ఛిత్త, పచ్ఛిత్త-, సం. ప్రాయశ్చిత్తమ్.
మ. ప్రచ్ఛిత్తం, ప్రాచ్ఛిత్తం.

1315. **పాట** : అగలుసొంటి (వై. దీ. 76), < సం. పాతా, ప్రా. పాఢా.
క. పాడవళిబల్లి, త. పాదై, మ. పాట.
పాటకము : చూ. పోటకము. స్ఫోటకము (ఆం. భా. 2-131).

1316. **పాటకుఁడు** : గాయకుడు (యయా. 5-155), < సం. పాఠకః.

1317. **పాదగము** : రూ. పాగడము[1], పావడ[1], స్త్రీపాద భూషా విశేషము (ఆం. భా. 2-150), < ప్రా. పాఅ అడగ-, సం. పాదకటక.
క. పాడగ, త. మ. పాటకమ్, తు. పాదగ, పాడుగ.
పాటక శబ్ద భవమని సూ. ని., వై. దీ., 76.
పాదాంగద శబ్ద భవమని మఱి కొందఱు.

1318. **పాడి** : న్యాయము (ఆది. 3-217), ధర్మము (శల్య. 2-325), ఆచారము (ఉద్యో. 3-9), < ప్రా. పాడీ, సం. పాటీ.
క. పాళి : క్రమము.

1319. **పాడ్యమి** : పక్షములో మొదటి తిథి (ఆను. 3-161, విజ్ఞా. 1-45, అర. 5-207, హరి. పూ. 2-134), < ప్రా. పడవా, పడివయా, పాడివయా, పఢమా : పాడ్యమి, అప. పఢమిల్ల, అమాగ. పడివయా, పా. పఠమా : మొదటిది, సం. ప్రతిపద్, ప్రతిపదా, ప్రథమా.
క. పడ్డమి, పాడియ, పాడివ, పాడ్య, పాడ్యమి, త. పాట్టియమి, తు. పాడ్య.

1320. **పాణని** : మాలజాతి (శివరా. 3-58), < ప్రా. పాణ- : చండాలుడు, పాణఉడీ : చండాలకుటీరము.
మ. త. పాణన్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1321. **పాణి** : ముత్తెపు నీరు (విరా. 5-386, నై. 6-55), < ప్రా. పాణీ : నీరు, సం. పానీయమ్.

1322. **పాండీఁడు** : పాండ్యదేశపు రాజు (ఆము. 2-88), < ప్రా. పండ- : పాండ్య దేశసంబంధి, పండీ, సం. పాండ్యః.

క. పాండ్య, త. పెంటి, పాంటియ, తు. పాండి : పాండ్యదేశము.

1323. **పాతర** : నర్తకి (యయా. 4-13), పాతరలు : బాలక్రీడావిశేషము (హంస. 3-146), పాతరకత్తె : నర్తకి, నటి (నిరం. 2-9), పాతరలాడు : నాట్యముచేయు (భాగ. 10, పూ. 1381) సంతోషాదులచే గంతులువేయు (ప్రబంధ. 724), < సం. పాత్రమ్ : నటుడు.

క. పాతర : ప్రదర్శనము, నాట్యము, పాతర గిత్తి : నర్తకి, నటి, పాతరి : నర్తకి.

1324. **పాతిక** : రూ. పాతికె. ఒకటిలో నాల్గవ భాగము (శాంతి. 5-492, ఆము. 6-66), పణములో నాల్గవవంతు (ద్వా. 4-241, ఆం. భా. 2-272), <సం. పాదికా : నాల్గవవంతు, పా. పాద- : నాల్గవ భాగము, ఒకనాణెము.

పాతికె : చూ. పాతిక (హంస. 3-159).

1325. **పాదరసము** : వైద్యోపయుక్తమగు ఖనిజపదార్థము, రసము (కు. సం. 8-118), సం. పారదః-, పారతః, ప్రా. పారఅ, పారయ.

క. పాదరస, పారజ, మ. ఇరదం : రసము, తు. పాదరస.

1326. **పాదవట్టియ** : మంచము కోళ్లకు క్రింది భాగమున అందెవలె చేయబడు నగిషీపని (చంద్రా. 6-132), < ప్రా. పాదవట్టిఆ, సం. పాదపట్టికా : కాలియందె.

1327. **పాదిరి** : కలిగొట్టు చెట్టు (యయా. 5-56, కువల. 3-127), < ప్రా. పాడలా, పాడలీ, అమాగ. పాడల, పా. పాటలీ, సం. పాటలః, పాటలా, పాటలీ.

క. పాదరి, హాదరి, త.మ. పాతిరి. తు. పాదరి.

cf. T. Burrow, BSOAS, XII, 384; DED. 3356.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1328. **పానవట్టము** : లింగ పీఠము (నై. 8-105, భీమ. 3-194), < ప్రా. పాణవట్ట, సం. పానపాత్రమ్, పానవృత్తమ్.
క. పాణిపట్ట, పాణివట్టలు, పాణిబట్టలు.

1329. **పాపట** : వృకధూమకము, ఒకానొకచెట్టు (వేం. పంచ. 4-522), < సం. పర్పటః.
క. పాపటె, పాపడి, త. పావట్టై, మ. పావట్ట, తు. పావటె.

1330. **పాయము** : వయసు (పద్మ. ఉ. 1-150, యయా. 1-47), యౌవనము (శివరా. 2-101, అచ్చ. రా. అర. 98), < ప్రా. పాయ-, సం. ప్రాయః : వయస్సు.
క. హరయ, హరెయ.

1331. **పాయవట్టము** : కాలియందె (నై. 6-44, శివరా. 2-26), < ప్రా. పాయ వట్ట-, సం. పాదపట్ట-: పాదపట్టిక.
క. పాయవట్ట : బిరుదందె, కాలియందె.

1332. **పార** : త్రవ్వెడు సాధనము (తాళ్ల. 5, 119), < ప్రా. పహర, పహార- : ప్రహారము, దెబ్బ, త్రవ్వట, సం. ప్రహారః : ఆఘాతము, దెబ్బ.
క. పారె, హారె, త. పారై, మ. పార, తు. పారెంగి, కువి. పార.

1333. **పారి**[1] : రూ. పరి. తడవ, పర్యాయము (హరి. ఉ. 10-289), < ప్రా. పరియాయ, పజ్జాయ, సం. పర్యాయ-.

1334. **పారి**[2] : ప్రహరి కాచువాడు. 'పారికాపు' (విక్ర. 2-15), ప్రా. పహరి : గంటలుకొట్టి గస్తుతిరుగువాడు, సం. ప్రహరిన్.

1335. **పారిజము** : పారిజాతము (ఆం. భా. 2-43), < ప్రా. పారిజాయ, పారియ, పారియాయ, సం. పారిజాత-.

పారుతము : చూ. పారువము (కువల. 4-195).

పారువ : చూ. పారువము (విప్ర. 3-90).

1336. **పారువము** : రూ. పారుతము, పారువ, పారువా, పార్వము, పావురము, పావురాయి. పారావతము (నై. 8-8), < ప్రా. పారాయ, పారావయ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పారేవయ : కపోతపక్షి, అమాగ. పారేవయ, పా. పారాపత, పారేపత, శౌ. పారావద, సం. పారావత-. క. పారివ

పారువా : చూ. పారువము (ఇందు. 1-17, శుక. 1-439).

పార్వము : చూ. పారువము (కవిక. 1-8, సారంగ. 1-117).

పాలకి : చూ. పల్లకి (నై. 7-145).

1337. **పాలసుఁడు**[1] : రాక్షసుడు, పాలసులు : రాక్షసులు (పురుషోత్తమ కవీయము, 88), < ప్రా. పలాస- : రాక్షసుడు, పిశాచము, సం. పలాశః.

1338. **పాలసుఁడు**[2] : పాపాత్ముడు (శివతత్త్వ. 302), మూఢుడు (నిర్వ. 10-77), దుర్జనుడు (అచ్చ. రా. బాల. 159), < ప్రా. బాలిస- : అవివేకి, అమాయకుడు, అమాగ. బాలిస-, సం. బాలిశః.

1339. **పాలియము** : రూ. పాలెము, పాళియము, పాళెము. దండువిడియుచోటు (పార్వ. 2-177), < ప్రా. పాలయ- : రక్షకుడు, కర్త, పాలియ- : రక్షితము, సం. పాలకమ్ : రక్షణ, ప్రాపు, పోషణ, పాలకః : ప్రభువు, రక్షకుడు.

క. పాల్య, పాళయ, పాళె, పాళెయ, పాళెవు, పాళే, పాళ్య, త. పాళైయమ్, మ. పాళయం : డేరా, శిబిరము, సేనానివేశము, సేన, తు. పాళ్యె : సేన, సేన విడియుచోటు.

పాలెము : చూ. పాలియము (భీమ. 1-38, ద్వా. 10-12).

1340. **పాళము**[1] : హద్దు, మేర, అవధి (పాండు. 4-211, హరిశ్చ. 5-51), < ప్రా. పాలీ, సం. పాలి, పాలీ : మేర, హద్దు.

1341. **పాళము**[2] : బంగారము మొదలగువాని ముద్ద (పాండు. 4-211), < ప్రా. ఫాలం : లోహపు కడ్డీ, సం. ఫాలమ్ : నాగటి కఱ్ఱు, మోపు. క. పాళ, త. మ. పాళమ్.

పాళి : చూ. పాళె. జూదమాడెడు పలక (చమ. 1-98).

పాళియ : చూ. పళ్లియము. పాత్రము, పళ్లెము (కు. సం. 8-112).

పాళియము ; చూ. పాలియము. సేనానివేశము (కాళ. 3-52).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1342. **పాళె** : రూ. పాళి. జూదమాడెడు పలక (ఆం. భా. 2-305), < ప్రా. పాలి, పాలీ : వరుస, సం. పాలీ.

పాళెము : చూ. పాలియము. రాజగృహము (హర. 5-9), వాడ (క్రీడా. 98), వాసస్థానము (భాగ. 10. పూ. 962), పురము (పారి. 2-71), దండు (కావ్య. సం. 3-12), సేనానివేశము (ఆం. భా. 2-194), దేశము (హంస. 1-52).

1343. **పావ** : రూ. పాగ[1], పాగా, పావా. కొయ్యపాదుక (నృ. 1-84, భీమ. 2-127), < ప్రా. పాఉఆ : కొయ్య పాదుక, అమాగ. పాఉఆ, పాదుయా, పాయయా : పాదుక, పా. పాదుకా, సం. పాదుకా.

క. పావుగె, హావిగె, హావుగె, త. పావల్.

పావడ[1] : పాడగము. పాదభూషా విశేషము (రా.వి. 2-54).

పావడ[2] : చూ. పావడము.[1] వస్త్రము (భీమ. 5-110), ధౌతవస్త్రము (వరాహ. 9-139), గాగరా (పారి. 4-28), ఒక విధమగు సురటి (కృష్ణ. 1-61).

1344. **పావడము**[1] : రూ. పాగడము[2], పావడ[2]. వస్త్రము (విరా. 3-74), < ప్రా. పాఉడ- : స్త్రీలు కట్టుకొనెడు వస్త్రవిశేషము, అమాగ. పాఉడ- : వస్త్రము, పా. పావురణం, సం. ప్రావృత-: కప్పుకొనునది, వస్త్రము. క. పాగుడ, పావడ, పావుడ : గాగరా, త. పావడై. మ. పావట, పావాడ, తు. పావడె.

ప్రాభృత శబ్ద భవమని కిట్టెల్, 978.

1345. **పావడము**[2] : కానుక. ఉపద (భీమ. 1-37, హర. 6-15, విక్ర. 5-115), < ప్రా. పాహుడం : ఉపహారము, కానుక, సం. ప్రాభృత- : ఉపహారము, నివేదనము.

క. పాగుడ, పావడ, పావుడ : కానుక, త. పాకుటమ్ : కప్పము.

పావా : చూ. పావ (కాశ. 1-30).

1346. **పావి** : పాపాత్ముడు (పరమ. 2-176), < ప్రా. పావి : పాపి, పావం : పాప కృత్యము, పావో : పాపి, పావిట్ఠ- : అత్యంతపాపి, అమాగ. పావ-, పావగ- : పాపకృత్యము, పావా : పాపస్త్రీ, జై మహా. పావి, సం. పాపి-.

క. పాయి, మ. పావం, కుఇ. పావొ, కువి. పావొమి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1347. **పావు :** వరహాలో నాల్గపుభాగము, నాల్గవ భాగము (ఆం.భా. 2-273), <ప్రా. పాఉ, పాఅ, అమాగ. పాఅ, పాయ, పా. పాద- : నాల్గవ వంతు, సం. పాద.

క. పాగ, పాయ, పావ, పావు, తు. పావు, కువి. పావలా : రూపాయలో నాల్గవ వంతు, బ్రాహూఈ. పావలీ : నాల్గణాలు.

పావురము : చూ. పారువము (ఆము. 2-46).

పావురాయి : చూ. పారువము (హంస. 3-13).

పాసము : చూ. పాసెము (కవిసంశయవిచ్ఛేదము, 84).

పాసిక : చూ. పాచిక (పండితా.పురా. 125, సకలనీతి. 4-174).

1348. **పాసెము :** రూ. పాసము. క్షీరాన్నము (నై. 6-123, భీమ. 1-60), <ప్రా. పాఅసం, పాయసం, సం. పాయసమ్.

పి-

1349. **పిక్క :** ఒకానొకచెట్టు (కు. సం. 5-139), <సం. స్పృక్కా (సూ.ని.).

1350. **పిక్కు :** పెంపు, అతిశయము (ప్రబంధ. 40), పిక్కటము : బిగువు (కవిరా. 5-115), పిక్కటిలు : పూర్ణమగు (మహా. 27), వర్ధిల్లు (ఆము. 5-21), <ప్రా. పిక్క- : పూర్ణమయినది, అమాగ. శౌ. పిక్క- : పక్వము, సం. పక్వ-.

1351. **పిచ్చ :** రూ. పిచ్చి. అల్పము (పాండు. 4-147), ఉన్మాదము (ఆం.భా. 1-136), <సం. పిత్తమ్.

క. పెచ్చ : పిచ్చివాడు, పెచ్చు : పిచ్చి, త. పిచ్చు : పిచ్చి, పిచ్చన్ : పిచ్చివాడు, మ. పిచ్చ, పిచ్చు, పిచ్చి

cf. **DED**, 3407.

పిచ్చి : చూ. పిచ్చ. హీనము (రామా. 7-259), వెఱ్ఱి (హరభక్తి విలాసము, సూ. ని.).

1352. **పిచ్చు :** పిత్తకోశము (చి. కి.) <సం. పైత్యము (సూ. ని.)

త. పిచ్చు : చేదుకట్టు.

పించము[1] : చూ. పించియము. నెమలిపురి (హర. 5-37).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1353. **పించము**[2] : రూ. పీఁచము. మదించినది (భా. రా. యు. 559, విప్ర. 2-45), < ప్రా. పింజ- : కలతనొందు, సం. పింజమ్.

1354. **పించియము** : రూ. పించము[1]. పించెము(పాండు. 1-213), < ప్రా. పింఛం, పిచ్ఛం : మయూరపింఛము, పా. పిఁఛం, సం. పిచ్ఛ-, పిచ్ఛికా, పింఛ-, పింఛికా.

పించెము : చూ. పించియము (హర. 5-38, తాళ్ల. 4, 96).

1355. **పింజ** : అల్లిత్రాటికి కూర్చెడు బాణమూలము, పుంఖము (కర్ణ. 1-175), < సం. పింఛమ్ : పిచ్ఛము.

1356. **పింజియ** : పింజె. వస్త్రపుకుచ్చె (వాల్మీకి. 3-130), < ప్రా. పింజిఅ, సం. పింజికా : నూలిచుట్ట.

పింజె : చూ. పింజియ. మడతపెట్టి వెనుకకు దోపుకొను దోవలికొంగు (ఉ. హ. 6-361) వస్త్రపుకుచ్చె (వాల్మీకి. 3-81), పింజెపట్టు : కుచ్చెళ్ల పోయు (నీలం. 1-60), పింజెవిడిచికట్టు (క్రీడా. 43).

1357. **పిట్టు** : వాసెనమీద పక్వము చేసిన పిండి (బసవ. పు. 157, కాశీ. 7-185), పిట్టముదు : పిట్టురూపమైన నైవేద్యము (ద. హిం. శా. 4-1288), < ప్రా. పిట్ఠం : తండులాదిక చూర్ణము, అమాగ. పిట్ఠం : పిండి, పా. పిట్ఠ, సం. పిష్టమ్.

క. పిట్ట, పిట్టు, హిట్టు, త. పిట్టు, మ. పిట్ట, పిట్టు, తు. ఇట్టు.

1358. **పిండలి** : ముద్ద (విరా. 2-134), < ప్రా. పిండలఇయ : పిండీకృతము, పిండ- : కబళము, గ్రాసము, సం. పిండః.

'పిండ' శబ్దము ద్రావిడ భాషలకు నిసర్గమని బరోగారు, **TPS**, 1946, p. 23.

1359. **పిండు** : (ఆర. 3-13, కు. సం. 1-81, విరా. 2-335), < ప్రా. పిండో : రాసి, సమూహము, గుంపు, సం. పిండః.

క. పిండు, హిండు, త. పింటమ్, తు. పుండు : గుంపు, గణము.

1360. **పితర** : రూ. పితరుఁడు, పెతరుఁడు.తండ్రి (మార్క. 3-177), పితరదొర : పితృపతి(నీలా. 1-22),<సం. పితృ-,అమాగ. పితి : తండ్రి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పా. పితర్ : తండ్రి, పిఅర, పిఅ, పిఇఇ, పిఇఉ, శౌ. పిదా.
క. పిత, పితర.

పితరుఁడు : చూ. పితర. తండ్రి (విజ్ఞా. 2-66, రుక్మాం. 2-105), పితృదేవతలు (ఆర. 4-213), పితరులతేఁడు : పితృపతి (అచ్చ. రా. కిష్కిం. 104).

పితాళ్లు : పితృదేవతలు (పండితా. దీక్షా. 83). చూ. పితర.

1361. **పిత్తడి** : ఇత్తడి (ద్వి. పరమ. 323), < ప్రా. పిత్తలం : ధాతు విశేషము, అప. పిత్తల, సం. పిత్తలమ్, పీతలమ్, పీతలోహమ్.

క. పిత్తల, హిత్తళి, హిత్తళె, హిత్తాళి, హిత్తాళె, త. పిత్తళై, మ. పిత్తళ, పిచ్చళ, తు. పిత్తలె, కుఇ. పితలా, కువి. పిత్తడ, కొలామీ. పితొల్.

చూ. ఇత్తళి.

1362. **పిరము** : ప్రియము, ఇష్టము (చంద్రా. 2-66), పిరపడు : ఇష్టపడు, ప్రియపడు (ప్రబంధ. 194), పెచ్చుపెలగలది యని వ్యవహారము < సం. ప్రియమ్.

క. పిరియ.

1363. **పిల్లి** : మార్జాలము (ఆది. 4-23, కు. సం. 6-57, ఉద్యో. 2-25), < ప్రా. బిలాడ, బిలాల, బిడాల, బిడాలిఆ, బిడాలీ, బిరాల, బిరాలిఆ, బిరాలీ, అప. బిరాలఅ, బిరాలీ, అమాగ. బిరాలియా, జైమహా. బిరాల, పా. బిళార, బిళారికా, బిళాల, విళార, శౌ. బిడాల, సం. బిడాలః, బిడాలికా, బిడాలీ.

క. పిల్లి, బెక్కు, బెర్కు, త. మ. పిల్లి, వేరుకు, తు. పిల్లి : పులి, పర్జి. బిలి, నాయకీ. కొలామీ. పిల్లి, గోండీ. బిలయ్, బ్రాహూఈ. పిష్షీ.

cf. T. Burrow, BSOAS, XII, 387.

1364. **పిసాచి** : రూ. పిసాసము, పిసాసి. పిశాచము (నా. పంచ. 1-205), < ప్రా. పిసాజీ, పిసాయ-, అమాగ. పిసాయ, పా. పిసాచ- : పిశాచి, దయ్యము, సం. పిశాచీ.

క. పిచాచి, పేసీ, త. పిచాచమ్, మ. ప్యాచ, పే.

మూలధాతువు ద్రావిడ భాషలకు నిసర్గమని కాల్డ్వెల్, కిట్టెల్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1365. **పిసాళము** : రూ. పిసాళి. పరిహాసము (క్రీడా. 1-92), కపట ప్రవర్తనము, < ప్రా. పిసల్లో : పిశాచము, అమాగ. పిసల్ల, పిసల్లగ, మా. పిశల్లఅ, సం. పిశాచ.

పిసాళి : చూ. పిసాళము. పరిహాసయుక్తము (ప్రభా. 1-102), వంచకము (పాండు. 3-71), మూర్ఖము (తపతీ. 4-49), పిసాళించు : కపటముగా ప్రవర్తించు (ద్వి. హరిశ్చ. ఉ. 1909).

పిసాసము : చూ. పిసాచి (వేంక. 24).

పిసాసి : చూ. పిసాచి (సాంబ. దేవ. 19).

పీ-

పీఁచము : చూ. పించము². మదము (నిర్వ. 9-96, హరి.ఉ. 2-26), బలము (ఆం. భా. 2-221).

1366. **పీఁట** : కట్టు మున్నగు వానితో గూర్చుండుట కుపయోగపడునట్లు చేయబడిన పలక (క్రీడా. 46. మను. 4-42), 'పీఠశబ్దంబునకు బీట' (సర్వ. ల. సా. సం. 1-30, రా. వ్యా. 184), < ప్రా. పిట్ఠం : పీఠము, పీఢ-, పీఢగ- : ఆసనము, అప. పిట్ఠ, అమాగ. పిట్ఠ, పీఢ, పా. పీఠ-, సం. పీఠః, పృష్ఠ-.

పు-

1367. **పుంజీ** : సమృద్ధి (రా. వి. 3-14, కువల. 3-96), పుజికొను : గుబరుకొను (కవిక. 5-110), < ప్రా. పుంజిఅ : రాశీభూతము, అమాగ. పుంజ : రాశి, పా. పుంజ : గుంపు, రాశి, సం. పుంజ-.

1368. **పుటము** : అధికము, హెచ్చయినది (పాండు. 2-13), పుటముబ్బు : ఉద్గమించు (వసు. 2-40), పుటములెత్తు : మీదికెత్తు (వేం. పంచ. 1-62), < ప్రా. పుట- : స. క్రి. వికసించు, ప్రకటితమగు, సం. స్ఫుట-.

1369. **పుట్టము** : వస్త్రము (ఆది. 7-186), < ప్రా. పుట్ట- : వస్త్రము, సం. పుట్టికా : వస్త్రభేదము.

త. పుట్టమ్, మ. పుట్టవ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1370. **పుడమి** : భూలోకము (ఆది. 7-41, విక్ర. 2-238), రాజ్యము (సభా. 2-214), నేల, భూమి (అర. 3-396), 'పృథివి, పుడమి' (కావ్యా. చూ. 9-15), < ప్రా. పుఢవి, పుఢవీ, పుఢవే, పుహవ, పుహఈ, పుహవీ, అప. పుహఇ, పుహవి, అమాగ. పుహఈ, పుహవీ, అశోకప్రా. ఫఢవీ (నానా)., జైశౌ. పుఢవీ, పా. పఠవీ, పుథవీ, పృధువీ, పై. పుధువీ,ప్ృధుమీ, శౌ. పుఢవీ,పుహవీ, సం. పృథివీ,పృథ్వీ. క. పొడవి, త. పుటవి, తు. పొడవి, కుఇ. పుర్తి : భూమి, ప్రపంచము, ఒల్లారి. పుర్తి.

పుత్తడి[1] : చూ. పుత్తళి. బంగారము (నీలా. 1-61), పుత్తడిబొమ్మ : బంగారు బొమ్మ (పి. శకుం. 4-142).

1371. **పుత్తడి**[2] : దంతకాష్ఠాదులచే చేయబడిన బొమ్మ, పాంచాలిక (బసవ. పు. 133, నృ. 2-88) < ప్రా. పుత్తలియా, పుత్తలీ : సాలభంజిక, అమాగ. పుత్తలియ, సం. పుత్రకః : బొమ్మ, పుత్రీ, పుత్తలికా : బొమ్మ. క. పుత్తలికె, పుత్తళి, పుత్తెళిగె, పుల్లి, కుఇ. పుతుల.

1372. **పుత్తళి** : రూ. పుత్తడి.[1] బంగారము (కృష్ణ. 4-75), < ప్రా. పిత్తల- : ధాతు విశేషము, సం. పీతలోహమ్.

1373. **పునాసలు** : సూర్యుడు పునర్వసు నక్షత్రమునందుండునపుడు చల్లిన ధాన్యము (ఆము. 4-133), < ప్రా. పుణవ్వసు : నక్షత్రవిశేషము, అశోకప్రా. పునావసు, సం. పునర్వసు.

పునెము : చూ. పున్నియము. సుకృతము (శుక. 1-34).

1374. **పున్నమ** : శుక్లపక్ష మందలి కడపటి దినము, పంచపర్వములలో నొకటి (కు. సం. 3-18, ఆను. 3-161), < ప్రా. పుణ్ణిమా, అప. పుణ్ణివా, అమాగ. పుణ్ణిమా, పా. పుణ్ణమా, సం. పూర్ణిమా.

క. పుణ్ణమె, పుణ్ణివె, హుణ్ణమె, హుణ్ణవె, హుణ్ణిమె, హుణ్ణుమె, హుణ్ణువె, హొణ్ణువె, హుణ్మె, తు. పుణ్ణమె, కువి. పున్ని, ఒరయాన్. పునై : పున్నమ, పున్నమనాడు పుట్టిన బాలుని పేరు, పున్నా : పున్నమనాడు పుట్టిన బాలికకు పెట్టు పేరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1375. **పున్నియము** : రూ. పునెము, పున్నెము. సుకృతము (కాశీ. 2-45, శివరా. 3-130), < ప్రా. పుణ్ణం, పున్నం : శుభకర్మ, సుకృతము, పవిత్రము, అప. పుణ్ణం, అమాగ. పుణ్ణం, పున్నం, పా. పై. మా. పుఞ్ఞం, శౌ. పుణం, పుణ్ణం, సం. పుణ్యమ్.

మ. పుణ్ణియం, కువి. పునమి.

పున్నెము : చూ. పున్నియము (బసవ. పు. 35, కువల. 5-57).

1376. **పుప్పము** : పువ్వు (ఆం. సం. స్థా. 7), < ప్రా. పుప్ఫం, అప. అమాగ. జైమహా. పా. మా. శౌ. పుష్ఫం, సం. పుష్పమ్.

క. పువు, పువ్వు, పూ, త. మ. పూ, త. పూప్పు, తు. పూ.

పుష్పశబ్దము ద్రావిడ భాషా మూలధాతు జన్యమని పరిశీలకులయూహ.

cf. T. Burrow, TPS, 1946, p. 10, Block, BSOAS, V, 740.

1377. **పుబ్బ** : పూర్వఫల్గుని, పదునొకండవ నక్షత్రము (అను. 3-168, హరి. పూ. 2-138), అప. పుబ్బ, పువ్వ, అమాగ. పువ్వం, పా. పుబ్బ : పూర్వము, పుబ్బక, పై. పురవ-, ప్రా. పువ్వా, మా. పులప, సం. పూర్వా.

క. పుబ్బె, హుబ్బె, మ. పూరం, తు. హుబ్బె.

1378. **పురణించు** : రూ. పురాణించు. విజృంభించు (ద్రో. 5-370), వర్ధిల్లు, పెంపొందు (హరి. పూ. 6-171), < ప్రా. పురణం : పూరించుట, సం. పూరణమ్.

పురాణించు : చూ. పురణించు. వర్ధిల్లు, ప్రబలు (విరా. 1-286).

1379. **పులకరము** : గగుర్పాటు, రోమాంచము (ఆం.భా. 1-141), పులకరించు : గగురుపొడుచు (దశా. 2-264), < ప్రా. పులక, పులగ, పా. పులవ, సం. పులక.

క. పుళక, పుళకె, తు. పులక.

1380. **పులగము** : రూ. పుల్గము. పప్పుచేర్చి వండిన యన్నము (శాంతి. 1-324, బసవ. పు. 29, నా. పంచ. 2-93), < ప్రా. పులాగం, పులాయం, అమాగ. పులాగ, పా. పులక, సం. పులాకః : తుచ్ఛ ధాన్యము, అన్నపు మెదుకు.

క. పులక : అన్నపు ముద్ద.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూ-

1381. **పూజ** : రూ. పూజె. దేవతాదులకు చేసెడు అర్చన (సెలా. 1-37, అచ్చ. భా. 1-22), పూజరి : అర్చకుడు (ద. హిం. శా. 10, పు. 83, క్రీ.శ. 1170), పూజారి : అర్చకుడు (విక్ర. 6-124), < ప్రా. పుజ్జ, పుజ్జణం, పూఅ, పూఆ, అప. పుజ్జ, పూయ, అమాగ. పూఆ, పూయా, పా. పుజ్జ, పూజ, సం. పూజా.

క. పూజె, మ. పూజ, పూయ, తు. పూజె, పూజారి : పిశాచములను పూజించువాడు, మ. పూ, పూయ, తు. పూజె, పూజారి : పిశాచములను పూజించువాడు, కొడగు. పూజ్ : పూజించుట, కువి. పూజా, పూజరి.

పూజె : చూ. పూజ. ఘటాదులమీది చిత్రము (నై. 6-83, శివరా. 2-56).

1382. **పూస** : సచ్ఛిద్రమణి (పండితా. పర్వత. 496, వరాహ. 2-124), వ్రేలు మున్నగువాని కీలు (ఆము. 6-80), పూసద్రాడు : పసులకు మెడనుగట్టు కొలికిముడిగల త్రాడు (హరి. పూ. 5-219), < ప్రా. భూసా, పా. భూసా, సం. భూషా.

కువి. పూస, కోలామీ. పూస : కంఠాభరణము, నాయకీ. పూస.

పె-

1383. **పెక్కణము** : అభినయముతోడి నృత్యము (ఉ. హరి. 4-216), < ప్రా. పేక్ఖణం : నిరీక్షణము, పేక్ఖణగం, పేక్ఖణయం : ఆట, రూపకము, అప. అమాగ. పేక్ఖణం : ఆట, క్రీడ, పా. పేక్ఖణం : చూచుట, దృశ్యము, చూపు, మా. పేక్కణం, శౌ. పెక్ఖణం, సం. ప్రేక్షణకమ్.

క. పెక్కణ, పెగ్గణ : ప్రదర్శనము, ప్రదర్శనశాల.

1384. **పెక్కణి** : నాట్యవిశేషము (వాల్మీకి. 3-51), < ప్రా. పేక్ఖణీ, సం. ప్రేక్షణికా.

1385. **పెట్టె** : పేటిక (జై. 3-61), < సం. పేటక-, పేటక-, పేటికా, ప్రా. పేడ, పేడిఆ.

క. పెట్టి, పెట్టిగె, పెట్టియ, త. పెట్టి, పెట్టకమ్, మ. పెట్టి, పెట్టకం, తు. పెట్టిగె, కొడగు. పొట్టి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1386. **పెద** : పెద్ద. పెదపీఁక : పెద్దగా నిక్కియుండుట (ఉ. హరి. 4-44), < ప్రా. పిథ-, సం. పృథు.

1387. **పెంట** : రూ. పేఁట. నెలవు, స్థానము (కు. సం. 5-105, కాళ. 3-97), శాఖానగరము, పేట. ఉదా. కల్లుపెంట, గొల్లపెంట, మంగల పెంట. '....మద్దూరిపెంట....' (ద.హిం. శా. 10, పు. 362, క్రీ.శ. 1134), < సం. పింతా, ప్రవిష్ట-, పా. పవిట్ఠ, ప్రా. పఇట. పవిట్ఠ- : మార్గము, దారి, దేపా. పఇట్ఠ.

క. పేటె : వస్తువిక్రయశాల, సంతజరిగెడియూరు, అంగడివీథి, త. పెట్టై, మ. పేట్ట : మధురవాడ, శాఖానగరము, తు. పేంటె : బజారువాడ, ఒరయాన్ : పేక్, పేక్ : బజారు, సంత.

1388. **పెండియ** : రూ. పెండె. ఇంటివాసములు మున్నగువానికి అడ్డముగా వేసెడి కట్టదికొయ్య, వెదురుబద్ద మొ. (అచ్చ. రా. సుం. 9), < ప్రా. పేండయ : ఖండము, తునుక.

1389. **పెండియము**[1] : రూ. పెండెము.[1] పశువుల దొడ్డి లోనగువానికి కంప మున్నగు వానితో నేర్పఱిచిన తలుపు. < ప్రా. పేండ-, పిండ- : సమూహము, సంఘాతము, పిండయం, పెండయం, గడ్డిమోపు, సం. పిండకమ్.

1390. **పెండియము**[2] : రూ. పెండెము[2], పెండెరము, పెండేరము. శూరులు బిరుదుగా కాలియందు ధరించెడి అందె (భా. రా. యు. 1938), < ప్రా. పేండయం : వలయము.

పెండె : చూ. పెండియ (పండితా. దీక్ష. 43, రా. వి. 3-40).

పెండెము[1] : చూ. పెండియము[1] (చిత్రభా. 3-48, నీలా. 2-43).

పెండెము[2] : చూ. పెండియము[2] (ద్వి. హరిశ్చ. ఉ. 132, చిత్రభా. 3-47).

పెండెరము : చూ. పెండియము (ప్రభా 3-86).

పెండేరము : చూ. పెండియము[2] (ద్వి. సా. 2 ఆ).

పెతరుఁడు : చూ. పితర. పెతరులు : పితృదేవతలు (నా. పంచ. 5-9), పెతరులసామి : యముడు (ఆం. సం. దేవ. 19).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1391. **పెన్న** : ఒకానొకనది (సభా.1-71), < ? ప్రా. బిన్నా, వేణ్ణా : నదీ విశేషము, సం. పినాకినీ.
క. పెన్నె : నదీవిశేషము, త. పెణ్ణై, పెణ్ణాయ, మ. పెణ్ణాఱు (ఆఱు, ఏఱునకు జ్ఞాతిరూపము).

1392. **పెరిమ** : ప్రేమ, అనురాగము (హర. 7-189), < సం. ప్రేమా, అప. పెమ్మ, అమాగ. పిమ్మ, పెమ్మ, పేమ, జైమహా. పిమ్మ, పెమ్మ, పా. పేమం, ప్రా. పిమ్మం, పెమ్మం, పేమం, శౌ. పెమ్మా (విక్రమో.)

పే-

పేఁట : చూ. పెంట. నగరము (కవిజ. 3-17), పట్టణమునకంటియుండు చిన్నయూరు (బ్రహ్మో. 4-131), అంగడివీథి (ఆం. భా. 2-12, హంస. 1-112).

1393. **పేరణము**[1] : రూ. పేరణి. ఖాండోపరినృత్యము (విరా. 1-240), < ప్రా. పేరణం, క్రీడ, సం. పేరణీ : ఒకానొక సంగీతనృత్యము.

1394. **పేరణము**[2] : రూ. పేరణి. రవిక (సు. శ. 36), కవచము (ఆం. భా. 2-204), < ప్రా. పేరణం : మీదిది.
పేరణి : చూ పేరణము.[2] మీగాళ్ళదాక వ్రేలాడు చొక్కా (రా. వి. 2-57).
పేరము : చూ. పేరెము (అని. 4-46), పేరములు వాఱు : ధావనము **చేయు** (ప్రబంధ. 788).
పేరణి : చూ. పేరణము[1] (దశా. 7-271).

1395. **పేరెము** : రూ. పేరము. గుఱ్ఱపు పరుగుల వంటి యోధుల ధావనము (పి. శకుం. 3-225), శృంగారవీక్షా విశేషము (ప్రబంధ. 106), గుఱ్ఱము మున్నగువాని గతి భేదము, రేచితము (ఆం. భా. 2-198), పేరములు వాఱు : గంతులువైచు (వసు. 3-23), పేరెము పెట్టు : పరుగిడు (ద్వి. హరిశ్చ. ఉ. 1655), < ప్రా. పేరిఅ- : ప్రేరితము, సం. ప్రేరిత- : నియోగింపబడినది, పంపబడినది, పురికొల్పబడినది.
క. పేరి.
దేశ్యమని శ. ర., ప్రేంఖా శబ్ద భవమని సూ. ని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1396. **పేసెము** : రూ. బేసము. ఫలాదులలో అనుకుగా నుండు పదార్థము, గుంజు (హర. 5-46), < ప్రా. పేసిఅ, పేసి, పేసీ, పేసో : మాంస ఖండము, మాంసపిండము, సం. పేశి, పేశికా.
క. బేసవు.

పై-

1397. **పైఠాణము** : రూ. పైఠాణి. ప్రతిష్ఠానపురము (ద్వా. 1-165), ఒకానొక దేశవిశేషము (మను. 4-28), < ప్రా. పఇట్ఠాణం : నగర విశేషము, సం. ప్రతిష్ఠాన.
పైఠాణి : చూ. పైఠాణము. దేశవిశేషము (రా. వి. 5-35).
పైఁట : చూ. పయఁట (పాంచా. 5-20, ఆం. భా. 2-155).
పైనము : చూ. పయనము (నై. 3-37, శశాం. 2-134), పైనమగు : బయలుదేఱు (వి. పు. 5-83), దాడివెడలు (వీర. 2-92).
పైరము : చూ. పసరము. ధేనువు (కళా. 6-85).

1398. **పైసర** : రూ. పైసరము. మల్లవిద్యా సంబంధమగు విధములలో నొకటి (ప్రబంధ. 78, హంస.1-206), < ప్రా. పఇసర, పఇసార-: ప్రవేశించు, పఇసార- : దూరముగా తొలగించునది, సం. ప్రతిసార-.
పైసరము : చూ. పైసర (మల్లు. పు. 3-75), పైసరపుదండ : మల్ల విద్యా సంబంధమగు పది రెండు దండలలో నొకటి (ప్రబంధ. 78, హంస. 1-206).

పొ-

1399. **పొగడ** : రూ. పొవడ. వకుళము (కు. సం. 4-83, భీమ. 5-112), < ప్రా. బఉల, అమాగ. బఉల, బకుల, పా. బకుల, వకుల, సం. వకుల.
క. పగడె, పొగడె.
పొట : చూ. పొటము. తాటియాకు దొప్ప (ఆం. భా. 2-77).

1400. **పొటము** : నాసాపుటము (రం. రా. యు. 412, ఆము. 6-98), < సం. పుటమ్, ప్రా. పుడం.

1401. **పొట్టియ** : ఒకజాతి నల్లని తేలు (అచ్చ. రా. యు. 41), < ప్రా. పుట్టియ- : కుట్టునది, అంటుకొనునది, సం. స్పృష్టికా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1402. **పొట్ల** : రూ. పొట్ల. ఒకానొక కూరతీగ (ఆం. భా. 2-60), < ప్రా. పడోల, అమాగ. పడోల, పా. పటోల, సం. పటోల, పటోలికా.
క. పడల, పడవల, పొట్ల, త. పుటలంకాయ్, మ. పొటవలజ్ఞ.

1403. **పొట్లము**[1] : గుంపు (రాధికా. 2-103), సేన (అచ్చ.రా.కిష్కిం. 100), < సం. పటలమ్ : రాశి, సమూహము, ప్రా. పడలం : బృందము.

1404. **పొట్లము**[2] : పుప్వులు మున్నగునవి పత్రాదులలో నుంచి మూసికట్టిన పుటము (ఆము. 4-11, ఉ. రా. 3-70), అదిపట్టుటకుగాని, కాచుటకు గాని సాధనముగా పొట్లమువలె మడచిన బట్టమడుపు (కాశీ. 3-110), < ప్రా. పోట్టలం, అప. పోట్టలం, సం. పోటలమ్, పోట్టల-.
క. పొట్టణ, పొట్టళ, పొట్ట, త. పొట్టణమ్, పొట్టలమ్.

1405. **పొడ** : దేహాదులయందు పొడము మచ్చ (మను. 4-21), < ప్రా. ఫోడ- : కుఱుపు, గాయము, నఱకు, పుండు, అప. ఫుళ, పా. ఫోటక, సం. స్ఫోటకః.
క. పొడ.

పొతము : చూ. పొత్తము.[1] దండు (భా. రా. యు. 1269), గుంపు (విక్ర. 2-47).

1406. **పొత్తము**[1] : రూ. పొతము. మొత్తము (ఆంధ్రరత్నాకరము), < ప్రా. పోతం, సం. ప్రోతమ్.

1407. **పొత్తము**[2] : గ్రంథము, పుస్తకము (ఉ. హరి. 2-137), 'పుస్తంబు పొత్తంబు' (కావ్యా. చూ. 9-15), < ప్రా. పుత్థం, పుత్థయం, పొత్థం, పొత్థయం : పుస్తకము, పొత్థియా : గ్రంథము, అప. పొత్థా : పుస్తకము, పొత్థ-, అమాగ. పొత్థం, పొత్థగం, పొత్థయం, పుత్థయం, పుత్థియం, పా. పోత్థక, శౌ. పొత్థఅ, సం. పుస్తక-.
క. పొత్తిగె, పొస్తక, పొస్తగ, పొస్తుక, హొత్తగె, హొత్తిగె, మ. పొత్థకం, కువి. పుస్తకొమి, ఒరయాన్. పుథీ.

1408. **పొత్తరము** : నూతెడి గుండ్రాయి (శివరా. 2-56), < పా. పత్థర- : పాషాణము, అమాగ. పత్థర- : రాయి, పా. పత్థర- శౌ. పత్థర- (శాకుం.), సం. ప్రస్తర- : శిల.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1409. **పొత్తి** : రూ. పొత్తిక. శిశువులకయ్యేకును, గాయములు కట్టుటకును, తడియొత్తుటకును ఉపయోగించు మెత్తని గుడ్డముక్క (ద్వా. 3-204, కళా. 5-3), బట్టబద్దె (ఆం.భా. 2-157), < ప్రా. పొత్తిఅ, పొత్తీ : దోవతి, చీర, పొత్తిఅం : ప్రసూతివస్త్రము, పొత్త, పొత్తిగ- : వస్త్రము. పుత్తీ : వస్త్రఖండము, కటివస్త్రము, అమాగ. పుత్తియా, పుతీ, పొత్తిల, పొత్తియ, పొత్తియా, పొత్తీ, జైమహా. పుత్తి, శౌ. పుత్తి, సం. పుత్రికా.

పొత్తిక : చూ. పొత్తి. బొమ్మలకు కట్టెడు చిన్నవస్త్రము (విరా. 5-304, భాగ. 1-365), శిశువులకుపయోగించు వస్త్రఖండము (కృ. శకుం. 2-147).

పొన : చూ. పొన్న. పున్నాగము (సాంబ. స్థా. 57).

1410. **పొన్న** : రూ. పొన. పున్నాగము (ఆది. 4-20, కు. సం. 1-54, ద్వా. 3-165), '....పొన్న....' (ద.హిం.శా. 10, పు. 236, క్రీ. శ. 1277), < ప్రా. పుణ్ణాఅ, పుణ్ణాగ, పున్నాగ, అమాగ. పుణ్ణాగ, శౌ. పుణ్ణాఅ, సం. పున్నాగ.

క. పున్నికె, పొన్నె, హొన్నె, త. పిన్నై, పున్నై, తు. పొన్నె· cf. **TPS**, 1946, **p.** 10; **DED**, 3562.

1411. **పొల్ల** : రూ. పొల్లు. గింజపట్టని ధాన్యము, తప్ప (కు. సం. 11-46), < ప్రా. పోల్ల- : బోలు, శూన్యము, తేలికయయినది, అమాగ. పోల్ల-: శూన్యము, వట్టిది, సం. పులాక, పులావ : శుష్కధాన్యము.

క. పొల్లు, హొల్ల, త. పొల్లు : పొట్టు, మ. పొళ్ల : శూన్యము, తు. పొల్లు : గుజ్జులేనిది, వట్టిది, పిడికి, కుఇ. పొల్ల, పొల్లు, పర్జి. పొల్, నాయికీ. పొల్లే.

పొల్లు : చూ. పొల్ల. న్యూనము (భీష్మ. 2-161), వ్యర్థము (ద్రో. 3-199, నృ. 2-196), అసత్యము (శల్య. 2-56), నిరర్థక శబ్దము (పండితా. దీక్షా. 6), గింజలేని ధాన్యము (భాగ. 10, పూ 551), అచ్చులేని హల్లు (అప్ప. 2-36), నిస్సారము (దశా. 9-60).

పొళ్ల : చూ. పొట్ల. ఒకానొకతీగ (ఆం.భా. 2-60).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పో-

1412. **పోఁక :** క్రముక వృక్షము (కు. సం. 3-60), పోఁకపండు (కళా. 1-26, దశా. 1-116), '....పోంకలును....' (ద. హిం. శా. 10, పు. 216, క్రీ.శ. 1265), ప్రా. పూగ, పూగీ, పూఅ, అమాగ.పా. పూగ, సం. పూగ-.

కువి. పోకచెక్క.

1413. **పోచిళ్లు :** శకునము చూచుటకై ఇరుగు పొరుగిండ్ల మీద నీళ్లతోజల్లు అక్షతలు (రుక్మాం. 3-223), < సం. ప్రోక్ష్-.

1414. **పోటకము :** రూ. పాటకము. దేహమంతయు బొబ్బలు లేచెడి రోగ విశేషము (ఆం.భా. 2-130), < సం. స్ఫోటకః, పా. ఫోటక, ప్రా. ఫోడ, ఫోడఅ, ఫోడగ, శౌ. ఫోడఅ.

బ్రాహూఈ. పుటన్ : స్ఫోటకము.

1415. **పోడు :** తుప్పలు మున్నగునవి పెరిగియున్న యడవినేల (భోజరా. 6-242, యయా. 1-35), గుల్మాదులవలన నేర్పడుచిట్టడవి (పండితా. దీక్షా. 44, వరాహ. 4-24), < ప్రా. ఫోడి- : భూమిని త్రవ్వుట, నాగలిచే నేలను దున్నుట, బావి, చెఱువుమున్నగువానిని త్రవ్వుట, సం. స్ఫోట-.

1416. **పోడెము :** రూ. పోళెము. అశ్వాదుల ద్రుత గతి విశేషము (నిరం. 3-36), < ప్రా. ఫోడిఅ- : ఎగురునది, దూకునది, సం. స్ఫోటిత-.

1417. **పోలె :** భక్ష్యవిశేషము (బసవ.పు. 3-427), < ప్రా. పోలిఅ : ఖాద్య విశేషము, సం. పోలికా.

క. పోళిగె, మోళిగె, మ. పోళి, తు. పోళె.

పోళెము : చూ. పోడెము. వేగవంతము (పి.శకుం. 4-165).

1418. **పోసనము**[1] **:** పోషణము, ఆశ్రయము (భాగ. 10. పూ. 1331), < ప్రా. పోసణం : పుష్టి, రక్షణము, ఆశ్రయము, అమాగ. పోసణం, పా. పోసనం, సం. పోషణమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1419. **పోసనము**[2] : పై పూత, పై మెఱుగు (పాండు. 3-43), ప్రకాశము (యయా. 4-13), < ప్రా. ఫోసణా : స్పర్శక్రియ, ఫుసణం : స్పర్శనము, సం. స్పర్శనా.

1420. **పోహణ** : కూర్పు (వేమ. 1-161), నేర్పు (రాధికా. 3-114), పోహణించు : కూర్చు, గుంఫించు (కళా. 1-181), < ప్రా. పఉహణ, పవహణ : మోయునది, వహించునది, సం. ప్రవాహణ-: నిపుణముగా వహించుట.

క. పవణిసు, పోణిసు : కూర్చు, జతచేయు, పవణిగె : కూర్పు.

ప్ర-

ప్రక్క : చూ. పక్కము, పార్శ్వము (పాంచాలీ. 2-27).

ఇది 'పక్క' యను దాని కృతకప్రామాణిక రూపము (Hyper-form).

1421. **ప్రగ్గము** : త్రాడు (ఆము. 5-122), < సం. ప్రగ్రహః, అమాగ. పా. ప్రా. పగ్గహ- : త్రాడు.

1422. **ప్రతిన** : ప్రతిజ్ఞ, శపథము (కు. సం. 2-39, ద్రో. 2-316), ప్రతిజ్ఞా వాక్యము (విరా. 4-205), దృఢదీక్ష (కాశీ. 6-36), నిష్ఠ (వైజ. 2-26), సామ్యము (ముకుంద. 2-99), < సం. ప్రతిజ్ఞా, అప. పఇణ్ణా, అమాగ. పఇణ్ణా, పఇన్నా, పడియా, పతిణ్ణా, వడియా, జైమహా. పఇణ్ణా, పా. పటిఞ్ఞా, ప్రా. పఇణ్ణా, పఇన్నా, పదిణ్ణా, పడియా, వడియా, శౌ. పఇణ్ణా, పదిణ్ణా.

1423. **ప్రబ** : కాంతి, ప్రకాశము (కవిసం. 3), < సం. ప్రభా, అమాగ. ప్రా. పభా.

క. హబె : ప్రభ, తేజము.

1424. **ప్రబలు** : వర్తిల్లు (హరి. పూ. 6-78), సంతోషాదులచే అతిశయిల్లు (విక్ర. 1-46), వర్ధిల్లు (కాశీ. 5-7), < సం. ప్రబల-.

cf. Bh. Krishnamurti, TVB, p. 444.

1425. **ప్రబ్బము** : ఉత్సవము (పండితా. పురా. 115), < సం. పర్వన్, అమాగ. జైశౌ. ప్రా. శౌ. పవ్వం, పా. పబ్బం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1426. ప్రల్ల : అర్థము లేని మాట (పండితా. పురా. 101), < సం. ప్రలాపః, ప్రా. పలావ-.

ప్రా-

1427. ప్రా : ప్రాసము, పద్యపాదద్వితీయాక్షరము (కవిజనా. సంజ్ఞా. 62, ద్వా. 4-191), < సం. ప్రాస-.

1428. **ప్రాపు** : అండ, ఆశ్రయము (ఆది. 6-221, ఉద్యో. 2-87), దిక్కు, ఏడుగడ (హరి. ఉ. 1-145), నెలవు (వి.పు. 1-31), సమీపము (ఆం. భా. 3-21), < సం. ప్రాపః : సమీపించుట, పొందుట, ప్రా. పావ.

ప్రె-

1429. **ప్రెక్కణము** : అభినయముతోడి నృత్యము (విరా. 1-240), మల్ల రంగము (పైది. 2-14), < సం. ప్రేక్షణకమ్, అప. అమాగ. పా. ప్రా. పేక్ఖణం.

ప్రే-

1430. **ప్రేంకడము** : రూ. ప్రేంకణము[1]. ప్రియంగువు (రుక్మి. 3-35), < సం. ప్రియంగుః, పా. పియంగు, ప్రా. పిఅంగు.

ప్రేంకణము[1] : చూ. ప్రేంకడము (రామా. 1-190, ఉ. రా. 6-38).

1431. **ప్రేంకణము**[2] : ఒక విధమయిన నృత్యము (హర. 1-25, వేం. మా. 2-117), < సం. ప్రేంఖణమ్ : నృత్య విశేషము.

ప్రో-

1432. **ప్రోఢ** : రూ. ప్రోఢుఁడు : వివేకి (స్త్రీ. 1-79), సమర్థుడు (పైది. 2-76), చతురుడు (ఆం. భా. భూ. 5, నృ 3-37), అధికుడు (విక్ర. 2-93), ఆడుది (ల. వి. 3-40), ప్రౌఢత్వముగల స్త్రీ (ఆం. భా. 2-105), ప్రోఢతనము : ప్రౌఢత్వము (దశా. 1-95, నీలా. 1-92), < సం. ప్రోఢ- : ప్రగల్భము, నిపుణము, ఉద్ధతి గలది, వయస్సు నిండినది, ప్రౌఢ-, అమాగ. పోఢ : ప్రాత, ప్రా. పోఢ- : సమర్థుడు, నిపుణుడు, వివేకి, చతురుడు, పోఢా : ప్రౌఢ.

క. పవుడ, పవుడె, ప్రవుడ, ప్రపబడ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ-

1433. **బగనము** : భగ్నము (కవిజనా. సంజ్ఞా. 50), < సం. భగ్న-.
"ఇందు అగ్ని, భగ్న శబ్దములకు అగిని, బగనము నను తద్భవములు కనుపడుచున్నవి" కవిజనా. 1917 ప్రతి. అథస్సూచిక.
'నగియైనఁ దిట్టయైనను
బగనముగా కుండఁగమలభవుడో శివుఁడో' అని ఈ పద్యము.
చివరి పాదము "భగణముగాకుండ" అని పాఠాంతరము. ఆం. వి. గ్రం. తాళపత్రప్రతి.

1434. **బగితి** : పూజ్యులయందుగల అనురాగము (బసవ. 3-802 పం.), < సం. భక్తి, ప్రా. భత్తి.
క. బకుతి, తు. బగుతి.
బగిసి : చూ. బవిసి. స్త్రీల మర్యాద (హంస. 2-83).

1435. **బగుతుఁడు** : భక్తుడు (బసవ. పు. 51, 155), < సం. భక్తః.
క. బకుత, బగుత.
చూ. బత్తుఁడు.

1436. **బగ్గము** : చెడినది, పాడయినది, బగ్గముపాడు : మిక్కిలిచెడినది (రా.వి. 5-15), < ప్రా. భగ్గ- : పరాజితము, పలాయితము, అమాగ. భగ్గ-: ఖండితము, పా. భగ్గ- : పాడయినది, సం. భగ్నం.
దేశ్యమని శ.ర.

1437. **బంగరము** : రూ. బంగరు, బంగరువు, బంగారము, బంగారు, బంగారువు. సువర్ణము (నై. 8-159), < ప్రా. భింగార, భింగారక, భింగారగ : భాజనవిశేషము, జాడీ, సువర్ణమయ జలపాత్ర, పా. భింకార, భింగార : నీటిజాతి, కాంచనపాత్రము, సం. భృంగార, భృంగారక : బంగారుపాత్ర.

క. బంగర, వంగార, త. పంకారమ్, పంకారు, వంకారమ్, తు. బంగారు, కువి. బంగార, కొండ. బజరం, బజారం, కొలామీ. బంగార్.

బంగరు: చూ. బంగరము (ఆము. 2-8, అని. 1-42, రసిక. 6-110).
బంగరువు : చూ. బంగరము (వరాహ. 9-62).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బంగారము : చూ. బంగరము (హరి. పూ. 5-245, నై. 8-157).

బంగారు : చూ. బంగరము (రం. రా. బాల. 51, నై. 2-49), బంగారుతో చేసిన భూషణము (ఆము. 2-10), అపురూపము (సారంగ. 2-225).

బంగారువు : చూ. బంగరము (కవిక. 3-22).

1438. **బంగాళ** : ఎనిమిది పురుషరాగములలో నొకటి (ప్రబంధ. 95, హంస. 5-123), < ప్రా. బంగాలో, సం. వంగలా : ఒకానొకరాగము.

1439. **బంగాళము** : వంగదేశము (ద్వి. పరమ. 272, దశా. 10-113), < ప్రా. బంగాలో : వంగదేశము, సం. వంగః.

1440. **బంగి** : రూ. బంగు. గంజాయి, మత్తుకలిగించు పదార్థవిశేషము (సాంబ. మాన. 34), < ప్రా. భంగా, భంగీ : మత్తుకలిగించు వనస్పతి విశేషము, అమాగ. భంగీ, పా. భంగం, సం. భంగా, భంగీ.

క. తు. బంగి.

బంగు : చూ. బంగి (ఆం. భా. 2-304, పార్వ. 2-98).

1441. **బచ్చు** : కోశాధికారి (బసవ., కేయూ. 2-42), వర్తకుడు (బసవ. 83, ఆము. 4-269), కోమటి (హర. 2-46), 'బచ్చుసూర్యండు సుజనైక బాంధవుండు' (నెం. 57, శాస. ప. మంజరి, క్రీ.శ. 1218), 'బచ్చునారప సెట్టి' (ద. హిం. శా. 10, పు. 238, క్రీ. శ. 1278), < ప్రా. వఇస, వఇస్స, వేస్స, అమాగ. వేసియ, వేస్స, పా. వేస్స, సం. వైశ్య-.

1442. **బచ్చెన** : వంచన, కపటము (శాంతి. 4-51), పూత, లేపనము (భీమ. 4-127, సుద. 2-45), రంగు (వరాహ. 4-145), వంచకము (ప్రబంధ. 725), గుఱుతు (ఆం.భా. 1-80), బచ్చెనరూపు (తాళ్ల. 6,180), < ప్రా. పచ్ఛణ్ణ-: గుప్తము, రహస్యము, సం. ప్రచ్ఛన్న-.

క. బచ్చణి.

వర్చనా : వర్ణకృతి శబ్ద భవమని విద్వాన్ డి.వి. హొళ్ల, 28.

1443. **బజ్జి** : అనుకుగాజేసిన వ్యంజన విశేషము (జై. 3-50, ఘటికా. 2-16, హంస. 1-105), < ప్రా. భజ్జిఅ : వేయించినది, అమాగ. భజ్జ-: వేయించు, పా. భజ్జతి, సం. భర్జతి, భరుజా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క.మ.తు. బజ్జి.
భ్రజ్జ్-శబ్ద భవమని కిట్టెల్, 1066.

1444. **బటువు**[1] : గుండ్రని తలగడ (వరాహ. 4-145), గుండ్రనిది (ఆము. 1-59), గుండ్రని యుంగరము (చంద్రా. 1-45), < ప్రా. వట్ట, వట్టుల-: గోలాకారము, సం. వృత్త, వర్తుల.
క. బటు, బటువు, బటువల : వర్తులము, వలయము.

1445. **బటువు**[2] : పెద్దది, అధికము (ప్రబంధ. 207), < సం. పటుః.

1446. **బట్ట** : వస్త్రము (ఆము. 6-78), < ప్రా. వత్థం, అప.అమాగ. వత్థం, సం. వస్త్ర-.
క.తు. బట్టె.
పటశబ్ద భవమని సూ.ని., వై.దీ.

1447. **బట్టి** : రూ. బట్టె. మందులు వండుటకును ఓమము మొదలగువానినుండి ద్రవము తీయుటకునుపయోగించెడి ప్రొయ్యి, ఆవము (సూ.ని., శ.ర.) < ప్రా. భట్టం, భట్టీ, అమాగ. భట్ట-: పెనము, సం. భ్రాష్ట్రం, భ్రాష్ట్రీ.
క.తు. బట్టి, ఒరయాన్. భటా, భఠీ.

1448. **బట్టు** : స్తోత్రములు చేయు ఒక జాతివాడు (బసవ. 298, రం. రా. యు. 351, నై. 7-63), బట్టువాడు : బట్ట (శుక. 4-111), < ప్రా. భట్టో: స్తుతిపాఠకుడు, స్తుతిపాఠక జాతి, వేదవిదుడు, అమాగ. భట్ట- : పట్టపు పేరు, ఆభీరిక. భట్టో : పూజార్హుడు, సం. భట్టః.
క. బట, బట్ట, త. మ. పట్టన్ : అర్చకుడు.
బట్టె : చూ. బట్టి. ఒక విధమగు మూకుడు (ఆం. భా. 2-248).

1449. **బంటు**[1] : భృత్యుడు (కు. సం. 11-132), భక్తుడు (పారి. 1-49), శిష్యుడు (యయా. 3-130), < ప్రా. వంఠ- : భృత్యుడు, దాసుడు, సం. వంఠః : సేవకుడు.

1450. **బంటు**[2] : శూరుడు, పరాక్రమశాలి (భీష్మ. 1-99, భా. రా. సుం. 193), బంటుతనము : పరాక్రమము (ఉద్యో. 3-69), < సం. భటః, పా. భట-, అమాగ. ప్రాభడ-.
క. బట, బంట, బంటు, తు. బంటు, బంటె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1451. **బండ**: శైలూషాదులగు జాయాజీవులలో నొక జాతివాడు(విజ్ఞా. 2-116), < ప్రా. భండ- : నటజాతి, సిగ్గులేనివాడు, సం. భండ-.

క. బండ.

1452. **బండము**: వస్తువు, దినుసు (విజ్ఞా. 2-78), < ప్రా. భండం, భండగం: పాత్ర, అమాగ. భండం, సం. భాండమ్ : పాత్ర, పేటిక, పరికరము, సాధనము, వస్తువు, వాణిజ్య వస్తువు, పా. భండం : వాణిజ్యపు దినుసు, వస్తువు, సాధనము.

క. తు. బండ : పెట్టుబడి, ఆస్తి, దినుసులు.

బండరి : చూ. బండారి. కోశాధికారి (పండితా. పర్వత. 382).

బండరు : చూ. బండారము. కోశాగారము (పైది. 382).

బండరువు : చూ. బండారము. ధనగృహము (సభా. 1-47, పండితా. మహి. 269), కోశము (పైది. దీక్షా. 3, ఆము. 4-267).

1453. **బండారము** : రూ. బండరు, బండరువు, బండారు, బండారువు. కోశాగారము (శాంతి. 2-390) 'అనుపమగు బండారము' (ద. హిం. శా. 6, నెం. 181, క్రీ. శ. 1160), ధనము (బసవ. 124), < ప్రా. భండాఆర-, భండాగార-, భండార : బండారము, ఉగ్రాణము, సరకులకొట్టు, అప. భండార-, అమాగ. భండాగార, భండార- : ఉగ్రాణము, ఖజానా, పా. భండాగార-, సం. భాండాగారమ్.

క. బండార, మ. పంటారం, తు. బండార, ఒరయాన్. భండార్ : జమీందారుగారి ఉగ్రాణము.

1454. **బండారి** : రూ. బండరి. కోశాధ్యక్షుడు (బసవ. 48, మార్క. 1-43, ద్వా. 9-81), < ప్రా. భండాఆరి, భండాగారి, అమాగ. భండాగారి, పా. భండాగారిక, సం. భండాగారికః.

క. తు. బండారి, మ. పంటారి.

బండారు : చూ. బండారము. ధనము, బండారిల్లు : కోశాగారము (ఆము. 4-238).

బండారువు : చూ. బండారము. బొక్కసము (కు. సం. 10-32).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1455. **బంవాలము** : మూలధనము, సంచిమొదలు (ఆం. భా. 2-267), < ప్రా. భండవాల-, సం. భాండపాల-, మరాఠీ. భాండవల : పెట్టుబడి ధనము.

క. బండవల, బండవాల, బండవాలు, బండవాళ, బండవాళు : మూల ధనము.

1456. **బందు** : పరిహాసము (కాశీ. 7-70), < ప్రా. భండ- : పరిహసించు, వెక్కిరించు. సం. భండః : పరిహాసకుడు.

బణ్ణసరము : చూ. బన్నసరము (ద్వి. పరమ. 274).

1457. **బతము** : వ్రతము (కళా. 3-51), < ప్రా. వతం, వదం, వాయం : నియమము, అప. వయం, పా. వతం, వత్తం, సం. వ్రత-.

క. బత.

1458. **బత్తి** : భక్తి (పండితా. మహి. 166, తాళ్ల. 4, 60, దశా. 4-143), < ప్రా. భత్తి : సేవ, వినయము, ఆదరము, అప. అమాగ. జైమహా. పా. మా. శౌ. భత్తి, సం. భక్తి-.

1459. **బత్తుఁడు** : భక్తుడు (పండితా. పర్వత. 290, బసవ. 234, పాండు. 3-78), కమసాలివారి పట్టపుపేరు. 'తలాబత్తుని కొడుకు మాచాబత్తుడు' (ద. హిం. శా. 10, పు. 323, క్రీ. శ. 1436), 'అగసాలిబత్తుఁడు' (వైజ. 4-76), < ప్రా. భత్తో, అప. అమాగ. జైమహా. పా. మా. శౌ. భత్త-, సం. భక్తః.

1460. **బత్తెము** : ప్రతిదినము రాబడిగావచ్చు భత్యము (రుక్మా. 3-62), < ప్రా. భత్త-: భోజనము, అన్నము, అమాగ. పా. భత్తం : జీవితము, బహుమతి, పా. భతక : కూలివాడు, సం. భృతక- : రోజుకూలివాడు, భృత్యా : కూలివానికిచ్చు సొమ్ము, భక్త : అన్నము.

బదనిక : చూ. వదనిక. వేఱొక చెట్టు మీద మొలచునట్టి తీగె (ఆం. భా. 2-54).

1461. **బద్ధుఁడు** : బంధింపబడినవాడు (వి. పు. 7-138) < ప్రా. బద్ధ-, సం. బద్ధః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1462. **బద్దె** : బట్టకొన, అంచు (పండితా. పర్వత. 343), < ప్రా. వద్ధ- : చర్మరజ్జువు, వద్ధిఆ, సం. వర్ధ్రిమ్ : తోలు, వర్ధ్రి : తోలువారు, వర్ధ్రికా : పై., వార్ధ్రి, వార్ధ్రిమ్ : తోలుపట్ట.
క. బద్దికె, బద్దిగె, బద్దుగె.
బంధక శబ్ద భవమని కిట్టెల్, 1075.

1463. **బద్ర** : పండ్రెండు (ఉ. హరి. 3-122), < సం. భద్రా- : ద్వాదశి, పండ్రెండవ తిథి, శుభప్రదమయిన తిథి. పండ్రెండవతిథి పరముగా తొలుత ప్రయుక్తమయి అనంతరము పండ్రెండను సంఖ్యావాచక శబ్దముగా రూఢమయి యుండనోపు. ద్వాదశశబ్ద సంబంధిగా కొందఱు నిరూపించుట ధ్వని పరిణామ సూత్రములకు విపరీత రీతి.

1464. **బంతి** : అనేకులు భోజనము సేయుటకు ఏర్పడిన వరుస (ఆది. 2-18, బసవ. 556, ఆర. 5-306), వరుస, పంక్తి (పండితా. పర్వత. 359, మను. 5-50), బంతికూళ్లు (నై 8-98), < ప్రా. పంతి : శ్రేణి, పంక్తి, అప. అమాగ. జైమహా. పా. శౌ. పంతి, సం. పంక్తిః, పంక్తీ, పంక్తికా.
క. పంతి, పంతె, పన్ని, బంతి, హంతి, త. మ. పంతి, తు. పంతె, ఒరయాన్. పాంటి.

1465. **బందన** : జిగట, ప్రమానిబంక, బందనగొను : జిగటకలదియగు (మను. 3-28), < ప్రా. బంధణం, సం. బంధన-.
క. బందనె.

1466. **బందము** : పశువులకు రెండు కాళ్లు చేర్చి కట్టెడు త్రాడు (కేయూ. 1-29), చెట్టెక్కువాడు కాలికి తగిలించుకొనెడి త్రాడు (మను. 3-84, సురా. 58), బందము త్రాడు : పెరుగు మొ. చిలుకునపుడు కవ్వము త్రిప్పుటకుపయోగించు కవ్వపు త్రాడు (కృ. శకుం. 2-199), బందమువేయు : బద్ధునిజేయు (పండితా. వాద. 216), < ప్రా. బంధ-, సం. బంధ-. మ. పంతమ్ : కట్టుట, కొయ్యకు చివరిగుడ్డ పేలికలు కట్టి ఏర్పఱిచిన దివటీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1467. **బంది :** రూ. బందె. నిర్బంధము (శాంతి. 2-89), చెఱ (కాశీ. 6-221, సకలనీతి. 4-161), నిర్బంధింపబడినవాడు (హర. 4-48), < ప్రా. బంధీ, సం. బంధీ.

క. తు. బంది : చెఱ, నిర్బంధము, మ. పంత, కుఇ. బంద : తాకట్టు.

1468. **బందిగము :** చెఱసాల (వి.పు. 7-312), < ప్రా. బంధగ-, సం. బంధక-: చెఱ.

క. బందగ, బద్దిగ, కుఇ. బొంది : కైదు.

1469. **బందు**[1] : చుట్టుకొనుట, అల్లికొనుట (ఉ.రా. 9-24), ఆవరణము, ఆచ్ఛాదనము (విష్ణు. మా. వి. 4ఆ), పెట్టె మొ. వాని మూలల బిగించెడి యినుము మొదలగు వాని తగడు, < ప్రా. బంధో : బంధనము, సంయమనము, సం. బంధ-.

క. బందు : కట్టు, గొలుసు, సంకెల, చెఱ, తు. బందు : ఆపుట, నిషేధము, కుఇ. బొంది : కైదు, కొండేకోర్గదబ. బందు : చెఱుపు.

బందు[2] : చూ. బందుగు (శివరా. 2-10).

1470. **బందుగు :** రూ. బందు[2]. చుట్టము (నై. 3-13, సకలనీతి. 2-364, నీలా. 1-61), < ప్రా. బంధవో, బంధు, చూపై. పంధవ-, పా. బంధవ-, సం. బంధు, బాంధవ-.

క. బందు, మ. బెంధు, తు. బందు, బందె, బంధు.

బందె : చూ. బంది. చెఱలోబడిన పశువును విడిపించికొనుటకిచ్చెడి సొమ్ము (విజ్ఞా. 2-4), ఇబ్బంది (ద్వి.హరిశ్చ.ఉ. 450), పశువులచెఱ (మను. 3-129), చెఱలోబడిన పశువు (రా. వి. 3-142), బందెగొను : చెఱపెట్టు (కవిక. 4-92), బందెవట్టు : నిర్బంధపఱుచు (భా.రా.అయో. 233), కొల్లగొట్టు (వి.పు. 2-124).

1471. **బన్నము :** పరాభవము (ఆది. 3-147, భీష్మ. 2-397, అర. 5-364), నిందావాక్యము (కు.సం. 2-34), ఆపద, కీడు (ఆశ్వ. 1-114), అపజయము (దశా. 5-6), చెడుట (నీలా. 2-41), విఘ్నము (చంద్ర.వి. 3-68), < ప్రా. భంగ-: వినాశము, పలాయనము, పరాజితము, పా. భంగ-, సం. భంగః.

క. బన్న, తు. బంగ, బజ్జ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'భగ్నంబు బన్నంబు' కేతన (ఆం.భా.భూ. 22), 'భగ్నమునకు బన్నము' అప్పకవి (అప్ప. 1-99), 'భంగంబు బన్నంబు' కూచిమంచి తిమ్మన (సర్వ. ల. సా. సం. 1-30), భంగ శబ్ద సంబంధియని ఆం. వాచ. 1871, కాంబెల్, 408, భగ్న శబ్ద సంబంధియని వై. దీ. 84.

1472. **బన్నసరము** : రూ. బణ్ణసరము, బన్నసరి. పలువిధములగు మణులు గ్రుచ్చిన హారము (కు. సం. 3-19, పాండు. 4-231), హార విశేషము (పండితా. దీక్షా. 46, రం. రా. బాల. 75, కావ్యా. చూ. 5-72, జై. 3-11), < ప్రా. వణ్ణసర-, సం. వర్ణసర-.
క. బణ్ణసర : పగడములు. బంగారు గుండ్లను కలిపి కూర్చిన దండ, తు. బణ్ణసర : పగడాలదండ.
పఞ్చసరమ్ — భవమని సూ. ని., కాని కన్నడమునుండి ప్రతిదేయమనుట యుక్తముగా తోచెడిని.
బన్నసరి : చూ. బన్నసరము (ప్రబంధ. 273, చంద్రా. 4-159),

1473. **బమ**: భ్రాంతి (ప్రబంధ. 186), < ప్రా. భమ- : భ్రాంతి, మోహము, సం. భ్రమః.
క. బమ.

1474. **బమి** : భ్రమణము, బమిపుర్వు : తుమ్మెద (సాంబ. తిర్య. 79), < ప్రా. భమి-, సం. భ్రమిః.
బమ్మ : చూ. బొమ్మ². బ్రహ్మదేవుడు (కవిజ. 1-62), బమ్మకొలము (అచ్చ. రా. సుం. 60), బమ్మయమ్ము : బ్రహ్మాస్త్రము (పైది. 132), బ్రాహ్మణుడు.
బమ్మఁడు : చూ. బొమ్మ². బ్రాహ్మణుడు (వైజ. 4-33)

1475. **బమ్మచారి** : రూ. బమ్మాచారి, బొమ్మచారి. బ్రహ్మచారి, వటుడు (వైజ. 4-89), < సం. బ్రహ్మచారీ, అప. బంభచంఅ. బంభచేర, అమాగ. బంభచారి, బంభచేర, బంభయారి, జైమహా. బంభయారి, ప్రా. బంభచారి. బంభయారి.

1476. **బమ్మర** : రూ. బమ్మెర, బవిరి², బ్రమరి. భ్రాంతి, బమ్మరపడు : దిగ్భ్రమ చెందు (ద్వి.భా. 1-10), బమ్మరవోవు : దిగ్భ్రమ చెందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(రం. రా. యు. 328), బమ్మరించు : చాంచల్యమునొందు (విరా. 2-301), భ్రమించు (భోజరా. 5-94), బమ్మరిల్లు : దిగ్భ్రమ చెందు (ఆది. 7-44), భ్రమించు (విక్ర. 4-50), < ప్రా. భమ : భ్రమణము, భమణం : భ్రమణము, అమాగ. భమ, పా. భమర, సం. భ్రమ-, భ్రామర- : మూర్ఛారోగము.

బమ్మాచారి : చూ. బమ్మచారి (వైజ. 4-11, సాంబ. మాస. 7).

1477. **బమ్మెత** : మోహము, బమ్మెతకత్తె : మోహపెట్టునది (పండితా. పురా. 343), < సం. భ్రమత్వ-.

బమ్మెర : చూ. బమ్మర. భ్రాంతి (ఆం. భా. 1-103), బమ్మెరపోక : భయముచే దిగ్భ్రమ చెందుట (వేం. పంచ. 2-176), బమ్మెరపోవు : భయవిస్మయాదులచే మూఢమగు (ఉద్యో. 4-22).

1478. **బయుఁకలు** : రూ. బయ్యుఁకలు. వేవిళ్లు, గర్భిణీలక్షణములు (ద్వా. 3-31, శుక. 2-146), < ప్రా. భయక్ఖ, భేక్ఖ-, సం. భైక్షక : భిక్షాన్నము. క. బైక, త. పైక, మ. వియాక్క, వ్యాక్క : గర్భవతి యొక్క కోరికలు.

బయిసి : చూ. బవిసి. దయ (బసవ. పు. 359), గౌరవము (చంద్రా. 2-91), బయిసిమాలించు : గౌరవముచెఱుచు (వైజ. 2-84), బయిసిమాలు : సొంపుచెడు (కాశీ. 2-85), మర్యాదతప్పు (పరమ. 4-110), హద్దుమీఱు (శకాం. 2-96).

బయ్యుఁకలు : చూ. బయుఁకలు (ఆం. భా. 2-109).

1479. **బరకము** : ఒక విధమగు గోనె, పెక్కు గోనెలు కలిపికుట్టిన ఒక విధమగు ఆస్తరణము (ఆం. భా. 2-266), < సం. భారకః, ప్రా. భారగ, భారయ.

1480. **బరణి** : రూ. బరిణె. కాటుక మొదలగునవి యుంచు డబ్బి (రుక్మాం. 4-35, మను. 1-78), < ప్రా. భరణీ, అమాగ. భరణీ, సం. భరణీ. క. బరణి, త. పరణి, మ. పరణి, తు. బరణి, బరణె, కొడగు. బరణి. **cf. DED,** 3260.

1481. **బరతము** : రూ. బరితము. పక్షివిశేషము, బరతుపిట్ట (హంస. 3-12), < సం. బరత-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1482. **బరవసము :** ధైర్యము (ఉద్యో. 4-203), అభినివేశము (భా. రా. బాల. 405), ఉత్సాహము (భా.రా. కిష్కిం. 414), < సం. ? భార వశ-, భారవేశ-.

క. బరవస : దీక్ష, అభినివేశము.

బరిణె : చూ. బరణి (పి. శకుం. 1-96, ఉ. రా. 6-14).

బరితము : చూ. బరతము (యయా. 5-11).

1483. **బరిహి :** బర్హము కలది, నెమలి (కు. సం. 44), < ప్రా. బరహి, బరిహి : మయూరము, అప. బరిహిణ, అమాగ. బరహిణ, పా. బరిహిన్, శౌ. బరహి, బరహిన, సం. బర్హిన్.

1484. **బరువు :** శక్తి (శల్య. 1-134), సరుకు నింపిన సంచిలోనగునది (హరి. పూ. 6-62), అశక్యము (నై. 4-100), సహింపరానిది (భాగ. 10, పూ. 79), గాఢము (తాళ్ళ. 4,189), భారము (మను. 6-80), అధికము (శుక. 1-453), బరువుపడు : బరువెక్కు (కాశీ. 1-131), < ప్రా. భర-, భార-, అప. భరు, అమాగ. భర-, పా. భర-, సం. భర-, భార-.

క. బార, బారు, బ్రాహూఈ. బారేం.

బరుసు : చూ. పరుస[2].

బలంజె : చూ. బలిజ (ద. హిం. శా. 4,1325).

1485. **బలా :** రూ. బలే[2], బళా, బళి, బళీ. ప్రశంసార్థకము (మను. 4-98), ఆశ్చర్యార్థకము (కకు. 1-173, కువల. 4-66), బలారె : ప్రశంసార్థకము (పి. శకుం. 3-201) ఆశ్చర్యార్థకము (శశాం. 3-75), < ప్రా. భల్ల, భల్లయ : ఉత్తమము, శ్రేష్ఠము, అప. భల్ల, అమాగ. భద్ద, భల్ల : క్షేమము, సం. భద్ర-.

మ. బలె : మేలుమేలు, సెబాసు.

1486. **బలిజ :** రూ. బలంజె, బలజీ, బలిజె, బలింజ. ఒకానొకజాతి (హంస. 3-28), బలిజసెట్టి (పైది. 5-50), < ప్రా. వాణిజ్జా, వాణిజ్జం : వాణిజ్యము, వణి, వణియ-: బేహారి, వైశ్యుఁడు, వణిజ, వణిజ్జ : వ్యాపారము, అప. వణిజ్జ, అమాగ. వణి, వణిఅ, వణిజ, వణియ : బేహారి, పా. వణిజ్జా, వాణిజ, సం. వణిజ-, వాణిజ్య-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. బణంజిగె, బణజిగె, వణిజుడు, వణిగ్జాతి, మ వాణియన్, వణిజుడు, వానిభం : వాణిజ్యము, తు. బణజిగె, కువి. బ్లింజఎసి.

బలిజీ : చూ. బలిజి. శూద్రజాతి విశేషము, తజ్జాతికి చెందినవాడు (రామలిం. 23).

బలిజె : చూ. బలిజ (ప్రబంధ. 78), బలిజెవాండ్రు (ఆం. సం. మాన. 2), '....బలిజెవారు....' (ద. హిం. శా. 10, పు. 286, క్రీ.శ. 1319).

బలింజ : చూ. బలిజ. '....బలింజపెక్కండ్రు....' (పైది. పు. 386, క్రీ. శ. 1567).

1487. **బలే**[1] : నిశ్చయాదులను తెలుపు అవ్యయము. నిశ్చయార్థకము (భా. రా. అయో. 188, ఉద్యో. 2-97, ఉ. హరి. 4-46), < ప్రా. బలే : నిశ్చయ నిర్ధారణాద్యర్థకములను తెలుపు అవ్యయము.

బలే[2] : చూ. బలా. ఆశ్చర్యార్థకము (హరి.పూ. 5-230, కాశీ. 4-34).

1488. **బల్లియము** : రూ. బల్లెము. జెముడాకువంటి అలుగుగల బాణ విశేషము (పల్నా. 118). < ప్రా. భల్లయం, భల్లో, భల్లి, భల్లీ : బరిసె, అస్త్ర విశేషము, అప. భల్ల-, అమాగ. భల్ల, భల్లయం, పా. భల్లకో, సం. భల్ల-, భల్లీ-.

క. బల్యు, బల్లె, బల్లెయ, బల్లెవు, బల్లెహ, త. వల్లై, మ. వల్లయ.

బల్లెము : చూ. బల్లియము (ద్రో. 2-112, రా.వి. 2-53).

బళా : చూ. బలా. ప్రశంసార్థకము (దశా. 7-78), బళాబళ (పైది. 6-119), బళారె : ప్రశంసార్థకము (రామా. 6-55).

బళి : చూ. బలా. ప్రశంసార్థకము (ఇందు. 1-34), సంతోషమును దెలుపు అనుకరణము (విప్ర. 3-54), బళిబళి (కళా. 1-148), బళిర (దశా. 1-43), బళిరా (ఆము. 1-42), బళిరే (చంద్రి. 2-97).

బళీ : చూ. బలా. ప్రశంసార్థకము (ఉ. రా. 3-227), బళిబళి (వరాహ. 5-34), బళిరె (చంద్ర. 1-127).

1489. **బవని** : రూ. బవిని. జాతరలయందు ఒకజాతివారుచేయు నృత్యము, బవనీఁడు : జాతరలో సుద్దులు పాడుచు ఆడునట్టి ఒకజాతివాడు (క్రీడా. 130), < ప్రా. భమణం : భ్రమించుట, చుట్టు తిరుగుట, అప.భవణ-: భ్రమించుట, అమాగ. భమణం, సం. భ్రమణం : తిరుగుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. బవణి, బవణె, బవళి : చుట్టుతిరుగుట.

బవనిక : చూ. వదనిక (ఆం.భా. 2-54).

1490. **బవంతము :** మోసము, కపటము (శ్రీరం. మా. 2-63), మిష (ఆం.సం.మాన. 69), < సం. భ్రమత్, భ్రమంత-.

· చిన్నయిల్లు, పాక.

1491. **బవరము :** యుద్ధము (ఉద్యో. 1-238, భీష్మ. 1-148, భా.రా.సుం. 436), < ప్రా. పహార- : కొట్టుట, చంపుట, పా. పహార- : దెబ్బ, గాయము, సం. ప్రహారః : ఆఘాతము, చంపుట.

క. బవర : యుద్ధము, బవరిగ : యోధుడు.

1492. **బవరి :** రూ. బవిరి[1]. బ్రవి. ఇంటిచుట్టుగోడ (వేం. పంచ. 3-201), గుండ్రము (ప్రబంధ. 536, ద్వి.పరమ. 3-166), బవరిచుట్టు : గుండ్రముగ తిరుగు (పైది. 4-280), < ప్రా. భమర-, భవర- : చుట్టు తిరుగునది, భామర- : ప్రదక్షిణము, సం. భ్రామర-.

బవని : చూ. బవని. బవినీఁడు. ఇతరులను స్తోత్రములుచేసి జీవించు జాతులలో నొకతెగవాడు (కాశీ. 7-230, ఆం. భా. 2-287).

1493. **బవిర :** చూ. బవిరె. వర్తులాకారమైన కర్ణాభరణవిశేషము (ఉ. రా. 6-118, కళా. 7-66). చూ. బవరి.

బవిరి[1] : చూ. బవరి. గుండ్రము (విజయ. 2-164), వలయము (ఆం. సం. మాన. 36), అశ్వగతి విశేషము (ఆం. భా. 2-198), బవిరితిరుగు (భాగ. 8-396).

బవిరి[2] : చూ. బమ్మర. భ్రాంతి, భ్రమ (పైది. 1-10).

బవిరె : చూ. బవిర. కర్ణభూషణవిశేషము (చిత్రభా. 3-22).

1494. **బవిళి :** మూర్ఛ (ఆం. భా. 2-223), < ప్రా. భమలియా, భమలి : పిత్త ప్రకోపము వలనగలుగు రోగ విశేషము, సం. భ్రామరికా, భ్రామరీ, అపస్మారరోగము, మూర్ఛారోగము.

1495. **బవిసి :** రూ. బగిసి, బయిసి, బైసి. భాగ్యము (ఆం.భా. 1-99), < ప్రా. భవిస్స-, అప. భవిస, భవిస్స, సం. భవిష్య-.

తు. బవుస.

బవ్రి : చూ. బవరి. గుండ్రనిది (శశాం. 4-170).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1496. బస : సంకేతము (ఆం. భా. 1-103), వాసస్థానము, < ప్రా. వాస, సం. వాస-.

1497. **బసవఁడు** : వీరశైవ శాఖా ప్రవర్తకుడగు నొక భక్తుడు (పండితా. దీక్షా. 208), శివుని వాహనమగు ఎద్దు (హర. 3-32, వీర. 3-84), ఎద్దు (వేమ. 3-240), బసవెద్దు : గుడిలోని నంది (శుక. 2-479), < ప్రా. వసభ, వసహ, అప. రిసహ, వసహి, అమాగ. వసభ, వసహ, జైమహా. వసభ, వసహ, జైశౌ. వసహ, పా. వసభ, ఉసభ, శౌ. వుసహ, సం. వృషభ.

క. బసవ, త. మ. ఇటపమ్, మ. ఇటవం, తు. బసవ, బసవె.

1498. **బసివి** : పశుపతికి పరిచర్యచేయు నిమిత్తము సమర్పితమయిన దేవదాసి (శుక. 3-49), ఒకానొక తిట్టు (అహ. 3-44), స్వైరిణి (కృష్ణాభ్యుదయము. 3)

క. బసవి, బసివి, త. వచవి.

చూ. బసవఁడు.

1499. **బసుమము** : భస్మము, బూది (బసవ. పు. 511, ఉ. రా. 3-106, సానందో. 5-149), < ప్రా. భసమ, భసుమ, భస్స, అమాగ. భాసం, జైమహా. భాస, భాసమ, పా. భస్మ, శౌ. భస్స, సం. భస్మ-.
క. బసుమ, తు. బస్మ.

బా-

1500. **బాగములు** : రూ. బగాలు. పూగభాగములు, పోకచెక్కలు (కవిరా. 5-167), < ప్రా. భాగ- : అంశము, పాలు, పా. భాగ-, సం. భాగః.
క. బాగ, బాగె, త. పాక్కు.

బాగాలు : చూ. బాగములు (విక్ర. 8-96), బాగాలపెట్టె (రుక్మాం. 4-35).

1501. **బాగు** : విధము, రీతి (ఆది. 6-192), పరిశుద్ధము (విరా. 2-52), మేలు (హరి. పూ. 3-134), యుక్తము (కాశీ. 1-79), సౌందర్యము (భాగ. 8-266), సొగసైనది (సారంగ. 2-194), ఆరోగ్యము (పార్వ. 2-99), < ప్రా. భాగ- : ప్రకారము, భంగి, అవకాశము, సం. భాగ- : అదృష్టము, శుభము, పాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1502. **బాగెము** : సుకృతము, పుణ్యము (ప్రబంధ. 729, యయా. 1-120), < ప్రా. భగ్గం : అదృష్టము, దైవము, పా. భగ్గం : భాగ్యము, క్షేమము, ఆనందము, సం. భాగ్యమ్.

క. బగ్గ, బాగ, బాగు, త. పాక్కియమ్, కువి. బాగెమి, బ్రాహూఈ. బాగిఅ.

1503. **బాట** : బండిదారి (ఆశ్ర. 2-26), దిక్కు (ప్రబంధ. 45), < ప్రా. వట్టా, పా. వటుమ, సం. వర్త్మ.

క. బాటె.

1504. **బాడతి** : వేశ్యలకిచ్చెడు రొక్కము, బాడతికాఁడు : విటుడు, రోవెల చెల్లించువాడు (కు. సం. 8-136), < ప్రా. భాడయ, భాడియా, భాడీ, సం. భాటక, భాటికా, భాటీ.

1505. **బాడిగ** : రూ. బెడిగ, బేడిగె. అద్దె, జీతము (ద్వి. హరిశ్చ. ఉ. 1189, ఆం. భా. 2-303), < ప్రా. భాడగ, భాడయ, భాడియా, భాడీ, అమాగ. భాడయ, భాడీ : కిరాయి, అద్దె, సం. భాటక-, భాటీ : పడుపువృత్తి వలన ఆర్జించినది.

క. బాడగె, బాడిగె, త. పాటకై, మ. పాటక, తు. బాడాయి, బాడిగె, బ్రాహూఈ. బాడో : అద్దె, కిరాయి.

బాడిత : చూ. బాడిస (బసవ. పు. 282, భోజరా. 5-316).

1506. **బాడిదము** : రూ. బారిజము, బారిదము. దేవదారువు (శ. ర.), < సం. పారిభద్రః (సూ. ని.).

1507. **బాడిస**: రూ. బాడిత. వడ్రంగి కఱ్ఱలు చెక్కుసాధనము (విరా. 5-35), < సం. బాడాసు (సూ. ని.)

< ? సం. వర్ధ + ఈషా = చెక్కుటలో వాడెడి ఈషా దండము.

క. బాచి, బాజి, త. వాచ్చి, వాట్చి, మ. వాచ్చి, వాసి, తు. బాజి, కుఇ. బారాసి, కువి. పార్సి.

సంస్కృత 'ప్రశ్చ, ప్రశ్చన' శబ్ద సంబంధియగునా ?

బాఁడు : చూ. బాఁపన. బ్రాహ్మణుడు (క్రీడా. 159).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1508. **బాద** : వేదన, నొప్పి (తాళ్ల. 8-79, వేంక. 56) < సం. బాధా, అమాగ. బాహా, పా. బాధా, ప్రా. బాధా, బాహా.
త. వాతి, మ. వాత, తు. బాద.

1509. **బాదరించు** : సహోదరత్వము నెఱపు (ఉ.హరి. 5-20, కాశీ. 3-240), <సం. భ్రాతా, ప్రా. భాఉ, భాఉఅ, భాయర-.

1510. **బాన** : పెద్దకుండ (భోజరా. 6-133, తాళ్ల. 4-81, దశా. 3-183, అప్ప. 5-73), < ప్రా. భాణం, భాయణం, అమాగ. భాణం, భాయణం: కుండ, పాత్ర, పా. భాణక : జాడీ, భాజనం : పాత్ర, మా. భాఅణ, సం. భాజన-.
క. బాన, బాని, బానె, త. పానై. తు. బానె.
దేశ్యమని కిట్టెల్, 1103.
భాండ శబ్ద భవమని సూ.ని.

1511. **బానసము** : వంటసాల (ఆది. 7-115, కు.సం. 10-190, నిర్వ. 4-61), వంట (విరా. 1-218, ఉ.హరి. 1-139), బానసీఁడు : వంట వాడు (విరా. 1-177), < ప్రా. మహాణసం : పాకస్థానము. మహాణసి: వంటవాడు, అమాగ. మహాణసం, మహాణసిఅ, అశోకప్రా. మహనస (ధౌలి), మహానస (కాల్సి, గిర్నార్), సం. మహానస-.
క. బాణస : వంటసాల, బాణసి, బాణసిగ, పాళసిగ : వంటవాడు
నవీనోత్తరాహ భాషలు : నేపాలీ. భాన్సా, భాన్చా : వంటసాల, భాంచే, భాంచే, భాన్సే : వంటవాడు, మరాఠీ. భాణసా, భాణసి.

1512. **బానిసము** : దాస్యము (ఆం.భా. 2-288), బానిస : దాసి (విక్ర. 6-130), బానిసీఁడు : సేవకుడు (ఆం.భా. 2-288)? చూ. బానసము.

1513. **బాతి** : ప్రీతి, ఇష్టము (మా. 120), శ్రద్ధ, జాగరూకత (భా.రా. బాల. 337), రీతి (రం.రా.కిష్కిం), < ప్రా. భంతి : భక్తి, విధము, భ్రమ, అప. భంతి : ప్రీతి, ఇష్టము, సం. భక్తిః, భ్రాంతిః.
చూ. బ్రాంతి.

1514. **బాదు** : కొట్టు, తాడించు (వీర. 4-107, శేష. 3-199), బాదుకొను : తాడించు (పైఠి. 4-శ.ర.), < ప్రా. బాధ్, భాహ్ : విరోధించు, పీడించు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెఱుచు, బాధా, బాహా : పీడ, విరోధము, వినాశము, సం. బాధా. సబిందుకమను నిర్ధారక ప్రయోగములు మృగ్యము. వ్యుత్పత్తిపరముగా నిర్బిందుకమనుట ప్రత్యక్ష ప్రమాణ యుక్తము.
cf. Bh. Krishnamurti, TVB, p. 447.

1515. **బాపు** : రూ. బాపురు, బాపురె, బాపురే. సంతాపార్థకము (భా. రా. అయో. 207), ఆశ్చర్యార్థకము (పండితా. పురా. 164), ప్రశంసార్థకము (దశకు. 5-131), < ప్రా. బప్పో : సుభటుడు, తండ్రి, అప. బప్పికీ, దేప్రా. బప్పో : మేలు మేలు, బాప్ : గౌరవసూచకమగు పదము.
బాపురు : చూ. బాపు. ప్రశంసార్థకము (క్రీడా. 232).
బాపురె : చూ. బాపు. ప్రశంసార్థకము (ఉ. హరి. 5-27).
బాపురే : చూ. బాపు. ఆశ్చర్యార్థకము (చిత్రభా. 3-41), ప్రశంసార్థకము (దశా. 7, 1-301).

1516. **బాబా** : వాహనము (భీమ. 1-4, వరాహ. 5-118), అశ్వము (రామా. 1-124), < సం. బడబా.

1517. **బాము**[1] : జన్మము, పుట్టుక (ఆను. 4-47, హరి. ఉ. 5-182), < ప్రా. భవ- : జన్మము, ఉత్పత్తి, భావ- : జన్మము, అమాగ, భవ-, పా. భవ-, సం. భవః.
తు. బవ, బవణ, బవణె : పుట్టుక, ఉత్పత్తి, అస్తిత్వము.

1518. **బాము**[2] : శ్రమము, బాధ (భా. రా. సుం. 326, భాగ. 10. పూ. 194), < ప్రా. భామ- : వ్యాకులపఱుచుట, తప్పుత్రోవను పట్టించుట, సం. భ్రామః : చలనము, అస్థిరత్వము.
బాఁపడు : చూ. బాఁపన. బ్రాహ్మణుడు (క్రీడా. 62, వరాహ. 7-73).
బాఁపత : చూ. బాఁపన. బ్రాహ్మణస్త్రీ (అ. మ. క. 5-236).

1519. **బాఁపన** : రూ. బాఁడు, బాఁపడు. బ్రాహ్మణుడు (విక్ర. 6-63), బ్రాహ్మణ కులము (ద్వి. హరిశ్చ. ఉ. 1417), బాఁపనమ్మ (శుక. 3-148), బాఁపనయ్య (హరిశ్చ. 4-229), బాఁపనయది (అప్ప. 5-88), < ప్రా. బంభణ-, బంహణ-, బాంహణ, అప. బంభణ, బంహణ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమాగ. బంభణ, మాహణ, అశోకప్రా. బంభన (కాల్సి), బాభన (ధౌలి), బాంహణ (గిర్నార్), జైమహా. బంభణ, శౌబరీ. బంహణఅ, సం. బ్రాహ్మణః.

మ. పిరమ్మన్, పిరామ్మణర్, తు. బ్రాణ.

1520. **బార** : చూ. బారా. పంద్రెండు (ఇందు. 5-116, ప్రబంధ. 216), < ప్రా. బారస- (బారహ) : పంద్రెండు, అప. బారహ, అమాగ. బార, బారస, దువాలస, అశోకప్రా. బదయ (షాబాజ్‌గఢీ), జైమహా. జైశౌ. బారస, పా. ద్వాదస, సం. ద్వాదశ.

క. బార, కుఇ. కువి. బారో, పర్జి. బార, మరియగోండీ. బార, ఒరయాన్. బార్హై, బ్రాహూఈ. ద్వాఽద్జ.

1521. **బారంగి** : ఒకజాతి మందుచెట్టు, గంటుబారంగి (ఆం. భా. 2-54), < సం. భారంగీ, భార్గీ, భార్జ్గీ.

1522. **బారసి** : పక్షములో పంద్రెండవ తిథి, ద్వాదశి (శాంతి. 4-252, హరి. పూ. 2-134), < పా. బారసీ, అప. అమాగ. జైమహా. బారసి, బారసీ, సం. ద్వాదశీ.

క. బారసి (ద. హిం. శా. 9, పు. 47, క్రీ.శ. 992).

బారా : చూ. బార (నిరం. 2-22, కళా. 3-141), బారాది : అనేకములు (ఆము. 3-15), అధికము (మను. 4-37).

1523. **బారి**1 : ఏనుగు కాలగట్టెడు గొలుసు (రా. వి. 5-20), < సం. వారీ: ఏనుగు కాలి సంకెల.

1524. **బారి**2 : కపిలె యెద్దునకు నిర్బంధముగా నేర్పఱిచిన దారి (శ.ర.), < ప్రా. బారం : దారి, సం. ద్వారమ్.

క. బారి : కపిలె యెద్దులు నడచు ఏటవాలు దారి.

1525. **బారి**3 : నిడుపైనది (హరి. ఉ. 10.36), పెద్దది (ఆం. భా. 3-61), < ప్రా. భారిఅ : పెద్దది, గొప్పది, సం. భారిక.

బారిజము : చూ. బాడిదము (ఆం. భా. 2-43).

బారిదము : చూ. బాడిదము (రుక్మాం. 5-24).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1526. **బారు** : పొడుగైనది (ద్వా. 1-239, పంక్తి (ఉ. రా. 4-332, విజయ. 2-106), సమూహము (రా. వి. 5-13, కకు. 5-168), < ప్రా. వారో : సమూహము, పర్యాయము, పరిపాటి, పా. వార -: తడవ, వేళ, అవకాశము, సం. వారః.

క. బారి, బారె : వేళ, పర్యాయము.

బారువ : చూ. బారువు. ఇరువదొక్క తులల కొలఁది (ద్వా. 7-133), ఇరువది మణుగుల కొలది (భాను. 4-76).

1527. **బారువు** : రూ. బారువ, బార్వు. ఇరువదిమణుగులకొలది (అశ్వ. 3-157, విక్ర. 2-113, జై. 6-102), < ప్రా. భారో, పా. భార :- బండిబరువు, సం. భారః : పరిమాణ విశేషము, రెండువేల పలముల కొలది.

బార్వు : చూ. బారువు (పద్మ. 10-52).

1528. **బాలసము** : బాలిశగుణము, మౌర్ఖ్యము (కు. సం. 8-169), < ప్రా. బాలిస -, సం. బాలిశః.

1529. **బాలెంత** : బాలెంతరాలు, నవప్రసూత (ఆర. 7-353, తాళ్ల. 4,112), బాలెంతరాలు (హర. 2-93), < ? సం. బాలవతి, మరాఠీ. బాళంత.

క. బాణతి, బాణత్తి, బాణంతి.

1530. **బావ** : భర్తయన్న (ఉద్యో. 3-192), అక్కమగఁడు (నై. 6-139, భార్య అన్న (భాగ. 10. పూ. 162), బావమఱది (సకలనీతి. 2-31), < ప్రా. భవ్వో, భాఉ, సం. భావకః.

క. బావ : మగడు, తు. బావె, పర్జి. పావ : అన్న.

1531. **బావంచి** : కారుగచ్చ చెట్టు (అప్ప. 2-432), < సం. వాకుచీ, వాకుషీ, వాగుజీ : సోమవల్లిక.

1532. **బావి** : నడబావి, డిగ్గియ (ఆది. 4-94, ఆను. 2-384, బసవ.పు. 527), చెఱువు, తటాకము (జై. 2-8), < పా. వాపీ : చతుష్కోణ జలాశయ విశేషము, అప. వావి, అమాగ. వాపీ, వావీ, పా. వాపి, సం. వాపి, వాపికా, వాపీ.

క. బావి, త. ఆవి, వావి, మ. వాపి : బావి, ఆవి : చెఱువు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1533. **బాస** : మాట (ఆది. 7-228), శపథము (కు. సం. 6-16, కర్ణ. 3-195), వ్రతము (పండితా. పురా. 137, అర. 7-289), ఒడంబడిక (విరా. 3-109), నిమిత్తము (దశకు. 2-80), ఆంధ్రాదిభాష (ఆం. భా. భూ. 14, నృ. 1-27, కావ్యా. చూ. 9-6), ప్రమాణము (యయా. 3-37), < ప్రా. భాసా, అమాగ. పా. భాసా, సం. భాసా.

క. బాసె, త. పాచై, పాశై, తు. బాసె, కువి. భహ, ఒరయాన్. బాచా.

1534. **బాసట** : తోడు, సహాయము (విరా. 5-16, భీష్మ. 2-231), సహాయ్యము, తోడ్పాటు (విరా. 5-280, విక్ర. 8-35), < ప్రా. పాసట్ఠ, పాసత్థ : పార్శ్వస్థితము, నికటస్థితము, సం. పార్శ్వస్థ-.

1535. **బాసటము** : పాశితము, బంధనము, వాగుర (పి. శకుం. 3-160, పాండు. 5-128), < ప్రా. పాసత్థ- : పాశము నందున్నది, సం. పాశస్థ-.

1536. **బాసము** : బంగారము, మణులు మొ. ఉంచు జాలె, సంచి (ఆము. 6-77), < ప్రా. పాస- : బంధన రజ్జువు, బంధము, సం. పాశః.

1537. **బాసికము** : వివాహకాలమునందు, అర్ధ చంద్రాకారముగాగాని, మూఁడు పక్కలేర్పడునట్లుగాని వధూవరుల నొసటగట్టెడు ముత్యములు, పుష్పములు మొదలగు వానిచే చేయబడిన లలామకము (పండితా. పర్వత. 408, ఆము. 2-21, రా. వి. 5-79), ఎద్దులు మున్నగు వానికి నొసటగట్టు భూషణము (బసవ. 7, 152), < సం. పాశికా : నాగలిమీద నుండెడు చర్మ పట్టిక, పాశక : త్రాడు, ఉరి, వల, ప్రా. పాసయ, పాసియా, మరాఠా. బాసింగ.

క. బాసిగ, బాసింగ, త. పాచికై.

1538. **బాహత్తరి** : డెబ్బది రెండు, బాహత్తరినియోగము : రాజాస్థానమునందలి డెబ్బది రెండు రకములయిన నియోగముల వారు (పండితా. పర్వత. 382, 475), < ప్రా. బహత్తరి, బాహత్తరి : డెబ్బదిరెండు, సం. ద్విసప్తతి.

క. బాహత్తరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1539. **బాహిరము** : వెలియైనది, దూరమైనది (భా. రా. అయో. 78, ఉద్యో. 3-216), బహిరంగమైనది (విరా. 1-137), బాహిరపోవు : బయలుపడు (పైవి. 2-287), < ప్రా. బహిర-, బాహర-, బాహిరయ, అమాగ. బహిరిల్ల, జైమహా. వాహిరియ, పా. బాహిర-, సం. బాహిర్, బాహ్య.

బి-

1540. **బికారి** : అప్రయోజకుడు, అసమర్థుడు (భీమ. 5-21), అవిరక్త భిక్షుడు, దరిద్రుడు (ఆం.భా. 2-176, 3-14), ధూర్తుడు (హంస. 5-13), < ప్రా. భిక్ఖారి, భిక్ఖాయర-, భిక్షుకుడు, అప. భిఖారి, సం. భిక్షాకారిన్.

క. బికారి, త. పిక్కారి, తు. బికారి.

వికారీ శబ్ద భవమని సూ.ని.

1541. **బికాసి** : వైరాగ్యము కలుగని బిచ్చగాడు (ఆం. భా. 2-136), < ప్రా. భిక్ఖాసి, సం. భిక్షాశీ.

1542. **బికిరము** : రూ. బిక్కిరము. విజ్ఞత (వసు. 1-64), భిక్షము (మల్లభూ. వై. 15), < సం. వికిరః : చెదరిన తండులాదికము.

1543. **బిక్క** : బెదురు కలది (కేయూ. 2-112), నిస్సారము (శివలీ. 2.), హీనము (కకు. 1-108), < ప్రా. భిక్ఖా : బిచ్చమెత్తుట, భిక్ఖు : బిచ్చగాడు,అమాగ.పా. భిక్ఖా: బిచ్చమెత్తిన అన్నము,బిచ్చమెత్తుట, సం. భిక్షా.

1544. **బింగన్న** : ప్రమథ గణములలో నొకడు, భృంగిరిటుడు (వరాహ. 11-10), < ప్రా. భింగి, సం. భృంగిః.

1545. **బింగము** : అభ్రకము (సూ.ని.), < ప్రా. భింగ-, సం. భృంగ-.

1546. **బింగు(రాజు)** : కాకికంటె నల్లగాను, చిన్నదిగాను నుండు పక్షివిశేషము (బ్రౌ.), <ప్రా. భింగో : పక్షివిశేషము, భింగ- : నల్లనిది, సం. భృంగ-.

1547. **బిచ్చము** : భిక్ష, తిరిపము (హర. 5-16, 5-43), బిచ్చగాడు : తిరిపగాడు (చెన్న. 2-24), బిచ్చములెత్తు : యాచించు (శుక. 4-109), బిచ్చమెత్తు (మను. 5-13), < ప్రా. భిచ్చా, భిచ్చ-, అప.అమాగ.పా. భిక్ఖా, శాకారీ. భిశ్చది : భిక్షమెత్తు. సం. భిక్షా.

క. బిచ్చ, త. పిచ్చై, మ. పిచ్చ, తు. బిచ్చ, బిక్కె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1548. **బిటారము** : ఒకవిధమగు విలాసము (ద్వి. పరమ. 170, సమీర. 2-22,) బిటారించు : శోధించు (ద్వి. పరమ. 94), < ప్రా. విత్తార- : విస్తారము, విస్తృతి, సం. విస్తారః.
చూ. బిత్తరము.

బిడియము : రూ. బిడెము. సిగ్గు (ద్వి. శ. సా. 5) ప్రా. విడఅ, విడ్డ, విడ్డా, వీడయ, వీడియ : లజ్జ, అమాగ. విడ్డా, వీడిఅ, సం. వ్రీడా.
క. బిడయ, బిడియ, బిడె, త. విశిపు, మ. విళ, తు. బిడె, బీడె.
దేశ్యమని బరోగారు, **BSOAS, XII**, 394.

బిడెము : చూ. బిడియము (ఉ.రా. 6-62).

1549. **బిత్తరము** : కాంతివిశేషము (ద్వి.హరిశ్చ.ఉ. 2443), చంచలము (ప్రబోధ. 4-7), విలాసము, సౌందర్యము (భాగ. 6-373), నాట్యవిశేషము (నిరం. 2-9), సుందరము (విజయ. 1-81), విలాసముగలది (అని. 2-27), బిత్తరములాడు : వ్యాపించు (వి.పు. 3-10), బిత్తరించు: అతిశయించు (భీమ. 1-117), చలించు (పైడి. 3-19), ప్రసరించు (పైడి. 4-140), సరసమాడు (పి.శకుం. 2-61), తహతహపడు (నీలా. 2-118), < ప్రా. విత్థార- : ప్రపంచము, విస్తారము, ప్రసరించుట, సం. విస్తార-.

క. బిత్తర- : విలాసము, బిత్తరి, బిత్తారి : విలాసిని, మ. విత్థారం : విస్తృతి.

1550. **బిత్తరి**[1] : మనోహరము (వరాహ. 11-37), విలాసిని (ప్రభా. 4-48), చూ. బిత్తరము.

1551. **బిత్తరి**[2] : మల్లబంధ విశేషము (ప్రబంధ. 81, శశాం. 3-108), చూ. బిత్తరము.

1552. **బిద్దము**[1] : బద్దలైనది (దశకు. 3-47, కాశీ. 6-21), < ప్రా. విద్ధ- : భేదించు, సం. విద్ధ-.
క. బిద్ద.

1553. **బిద్దము**[2] : అన్యము, వేఱయినది (పి.శకుం. 4-124), < ప్రా. ఖిద్, భేద-, సం. భేద-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1554. **బిందము**[1] : గుంపు (కు. సం. 3-104, అచ్చ. రా. సు. 158), 'బృందంబు బిందంబు' (సర్వ.ల.సా.సం. 1-30), < ప్రా. బింద-, సం. బృంద-.

క. బింద.

1555. **బిందెము**[2] : ఉపద్రవము (కు. సం. 8-16), 'భేదంబు బిందంబు' (కావ్యా. చూ. 9-15), < ప్రా. భింద : స. క్రి. భేదించు, విఘటించు, భిందణం : ఖండనము, విచ్ఛేదము, అమాగ. భిన్, సం. భిద్-.

1556. **బిందియ** : చూ. బిందె. గొంతు సన్నముగా నుండెడు లోహపాత్ర విశేషము (యయా. 4-86, కువం. 5-90), < ప్రా. బిందుఇఅ : బిందుయుక్తము, సం. బిందుక-.

క. బిందిగె, మ. వింతె.

బిందె : చూ. బిందియ (పి. శకుం. 3-172).

బియము : చూ. బీయము. తండులములు. 'ఏను మానికలు బియము' (ద. హిం. శా. 10, పు. 143, క్రీ.శ. 1225).

బియ్యము : చూ. బీయము (ఉద్యో. 1-93, కేయూ. 2-12, రం. రా. ఉ. 174, సకలనీతి. 3-270), చాలుబియ్యము (భోజరా. 6-244).

1557. **బిరుదు** : శౌర్యము (భా. రా. కిష్కిం. 214, విరా. 3-60), ధీరుడు (ఉద్యో. 3-35), శూరుడు (భా. రా. యు. 326), సామర్థ్య చిహ్నము (కర్ణ. 3-176), శక్తి (స్త్రీ. 2-98), సమర్థుడు (ద్రో. 3-35), పౌరుష వాక్యము (పరమ. 5-167), 'బిరుదు గద్యలు' (ద. హిం. శా. 10, పు. 60, క్రీ.శ. 1153), < ప్రా. బిరుదం, సం. విరుద, బిరుద-.

క. బిరిదు, బిరుద, బిరుదు, మ. విరుత.

1558. **బిలువము** : మారేడు (సాంబ. స్థా. 57), < సం. బిల్వ-, అమాగ. బిల్ల-, పా. బిల్ల, బేలువ-, బేళువ-, బెల్ల, ప్రా. బిల్లో, బేల్ల.

క. బిల్ల, బెల్ల, తు. బెల్లపత్రె, పర్జి. పీల.

1559. **బిస్సాటి** : భిక్షాన్నమునకై తిరుగువాడు, బిచ్చగాడు (కాశీ. 2-38), < సం. భిస్సాటా, భిస్సటా : వండిన యన్నము, భిస్సా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీ-

1560. **భీతు** : భయము (భా.రా.యు. 323), < సం. భీతిః, అమాగ. భీఇ : భీతి, భీయ : భయపడిన, పా. భీత, ప్రా. భీహి : భయము, భీఅ, భీద : భయపడిన.
తు. బీతి.

1561. **భీద** : దరిద్రుడు (మను. 3-121), నిస్సారము (వి. పు. 8-366), భీదతనము : పిఱికితనము (ద్రో. 1-227), దారిద్ర్యము (దశా. 2-362), < ప్రా. భీద : భయపడిన, సం. భీత.

1562. **బీయము** : రూ. బియము, బియ్యము. వడ్లుదంచి చెరుగగా కలుగు పదార్థము, తండులములు (ద. హిం. శా. 4, 1133), < ప్రా. బీయం, బీఅం : విత్తు, గింజ, అమాగ. బీయం, పా. బీజం, సం. బీజమ్, వీజమ్.
క. బీయ : బియ్యము.
సంస్కృతమునందలి బీజ శబ్దమునకు మూలమగు ధాతువు ద్రావిడ భాషలకు నిసర్గమని వేత్తల మతము.

1563. **బీరము** : శౌర్యము, పరాక్రమము (ఆది. 6-205), గర్వోక్తి (సభా. 2-41, భా. రా. యు. 133), ధైర్యము (నిర్వ. 6-143), అహంకారము (కు. సం. 10-151), బిగువు (పాండు. 3-72), కఠినము (చంద్రా. 1-98) బీరగాడు : పరాక్రమవంతుడు (కు.సం. 7-33), < ప్రా. వీర-, పరాక్రమము, శౌర్యము, అమాగ. జైమహా. పా. వీరం, సం. వీర-, వీర్యమ్.
క. బీర : వీరుడు, మ. వీరయం, తు. బీర.

1564. **బీరిజము** : అండకోశము (ఆం.భా. 2-136), < ప్రా.వీరియం : వీర్యము శుక్రము, అమాగ. జైమహా. పా. వీరియం, సం. వీర్య-.

1565. **బీసట**: గాసటబీసట (నృ. 1-9). 'బీసట' - బేతాళ పంచవింశతికి భ్రష్టరూపమని నిడుదవోలు వారి యూహము (భారతి, 26, నెం. 1, పు. 13).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బు-

1566. **బుంగ** : చిన్న మూతిగల కుండ (వేం. పంచ. 4-341, హరిశ్చ. 4-213), < ప్రా. భింగ— : పాత్రవిశేషము, జావీ, సం. భృంగః : బంగారుగిండి.

1567. **బుంగ(పురువు)** : క్షుద్రజలజంతు విశేషము (హంస. 4-186), < ప్రా. భింగ- : కీటవిశేషము, సం. భృంగః.

బుజ : చూ. బుజము (చమ. 1-25).

1568. **బుజము** : రూ. బుజ. బాహువు (సార. 7-9, నీలా. 3-62), బుజము పుట్టువు (అచ్చరా. బాల. 123), < సం. భుజః. అమాగ. భుయ, భుయా, పా. భుజ-, ప్రా. భుయ-.

క.తు. బుజ, పర్జి. బొజొమ్, ఒల్లారీ. బుజ్జ.

బుజ్జగము : చూ. బుజ్జవము. ఉపలాలనము, బుజ్జగించు (భా.రా. కిష్కిం. 681, భీమ. 2-137), స్తుతించు (కృష్ణ. 1-11), బుజ్జగింత : ఉపలాలనము (ద్వి. హరిశ్చ. ఉ. 667), బుజ్జగింత : ఉపలాలనము (ద్వి. హరిశ్చ. ఉ. 667).

1569. **బుజ్జవము** : రూ. బుజ్జగము. ఉపలాలనము (కు. సం. 19, అను 1-46), < ప్రా. బుజ్ఝవియ, బుజ్ఝావిఅ : ప్రబోధితము, బుజ్ఝిఅ : విదితము,జ్ఞాతము,పా. బుజ్ఝిక : జ్ఞానముగల, బుజ్ఝతి : ప్రబోధమునొందు.

1570. **బుత్తి** : దేవతాదుల కొసంగెడి యాహారము (ప్రబోధ. 3-39), భోజనము (చం. రా. 2-78), ఇహలోక సౌఖ్యము (నీలా. 1-16), < ప్రా. భుత్తి : భోజనము, భోగము, దేయసీమలు, అమాగ. భుత్తి, అశోక ప్రా. భూత, భుక్తము (నాసిక్), పా. భుత్త : తినబడిన, సం. భుక్తి : భోగము, అనుభవించుట, భుజించుట.

క. బుత్తి : అన్నము, తు. బుత్తి : పాథేయము.

1571. **బుద్ది** : బుద్ధి, తెలివి (కు. సం. 6-21, బసవ. పు. 205, ఉ. హరి. 5-153), బుద్ధిచెప్పు (శుక. 2-554), బుద్దులు చెప్పు (ఉ. హరిశ్చ. 1-6), < ప్రా. బుద్ధి : మతి, మేధ, మనీష, ప్రజ్ఞ, పా. బుద్ధి, సం. బుద్ధిః.

క. బుద్ది, మ. పుత్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1572. **బుబ్బుదము :** నీరుబుగ్గ (ఆం. భా. 2-266), < సం. బుద్బుదః, అమాగ. ప్రా. బుబ్బుఅ, బుబ్బుయ, పా. బుబ్బుల, బుబ్బుళ, బుబ్బుళక. క. బుదబుద.

'బుబ్బుదమనంగఁదనరును బుద్బుదంబు
లడ్డువ యనంగ లట్వ చెలంగుచుండు' (ఆం.భా. 2-255), అను పద్య మును తప్పుగా విఱిచి 'భక్ష్యవిశేషము' అని సూ. ని. కారులు అర్థము వ్రాయుట ప్రమాదము.

1573. **బుడుత :** చిన్న (ద్వా. 7-30), స్తనపాయి (ప్రబంధ. 149), వామ నుడు (ఆం.భా. 2-123), బుడుతఁడు : పసిపాపడు (ఉ.రా. 6-139), < ప్రా. పోర, పోరగ, మా. పుత్థక, పుత్త, శౌ. పుడ, సం. పుత్రః. క.త.మ.తు. పోర : బాలుడు, అవివేకి.

1574. **బువి :** భూమి (సాంబ.స్థా. 62), < సం. భువి, పా. భువి, ప్రా. భూమి.
క. బువి, త. పువి.

బువ్వ : చూ. బువ్వము. అన్నము, ఓగిరము (దశా. 4-149, వేమ. 3-80).

1575. **బువ్వము :** రూ. బువ్వ. వివాహములో బంధువులందఱును కలసి భుజించుట, పెండ్లివారి సహభోజనము (రామా. 4-127), అన్నము (కాశ. 4-92), బువ్వంపు బంతి (పారి. 2-48), < ప్రా. భోఅ : అద్దె, పాలనకర్త, అన్నము, భోజనము, అమాగ. భోఅ : సంభోగసౌఖ్యము, పా. భోగ-: అనుభవము, సుఖించుట, సం. భోగ-: భుజించుట.
క. బువ్వ, బూప, త. పుకా, పుహా : భోజనము.

1576. **బుసి :** గాబ (ఆం. భా. 2-238), < ప్రా. బుసియా : ధాన్యపు పొల్లు, సం. బుసమ్ : పొల్లు.

బూ-

1577. **బూతము :** పిశాచము, దయ్యము (యయా. 2-81), పృథివ్యాది పంచ భూతములలో నొకటి (విజయ. 3-45), < సం. భూతః : పిశాచము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దయ్యము, అప. భూవ, అమాగ. భూత, భూయ, చూపై. పూత, జైమహా. భూవ, జైశౌ. భూదో.

క. బూత, మ. పూతం, తు. బూత.

1578. **బూతి** : బూది, బూడిద (యయా. 2-81), సం. భూతిః, అమాగ. ప్రా. భూఇ.

1579. **బూది**[1] : భస్మము (ఆది. 3-114, కు.సం. 7-38), గోమయ భస్మము (బసవ. పు. 37, హర. 5-10), <సం. భూతిః, అమాగ. ప్రా. భూఇ. క. బూద, బూది, బూదు, మ. పూత : బూడిదరంగు, పూది : బూడిద, తు. బూది : బూడిద, బూదు : బూడిదరంగు.

1580. **బూది**[2] : తృణవిశేషము (ప్రబంధ. 200), <సం. భూత, తృణవిశేషము, భూతిక-, భూతీక- : ఒకానొక మొక్క.

1581. **బూదె** : చతుర్దశతిథి (ఆం. భా. 1-88), మాఘమాసమున శివునకు ప్రీతికరమగు ఒక తిథి (కాంబెల్, 420), <సం. భూతా : కృష్ణపక్ష చతుర్దశి, భూత చతుర్దశీ : కార్తిక మాస కృష్ణపక్షచతుర్దశి.

1582. **బూమి** : సీమ, రాజ్యము (రం. రా. అయో. 88, ప్రబంధ. 174), ప్రపంచము (తాళ్ళ. 4, 95), < ప్రా. భూమి, భుమ్మి : పృథివి, క్షేత్రము, నేల, అంతస్తు, అమాగ. భూమి : భూమి, నేల, తావు, పా. భూమి : నేల, మట్టి, స్థలము, సీమ, వేదిక, సం. భూమి : నేల, దేశము, మండలము, స్థితి, భంగిమ.

క. బూమి, బూవి, తు. బూమి, కువి. భూమి.

1583. **బూమియ** : రూ. బూమె. మాయమాట (కు. సం. 8-139), మాఱువేషము (నై. 3-98, కాశీ. 6-61), < ప్రా. భూమిఆ : నాటకమున వేషాంతర గ్రహణము, నటీనటుల దుస్తులు, అమాగ. భూమియా, సం. భూమికా : మాఱువేషము, రచన.

బూమె : చూ. బూమియ. వంచకుడు (ద్వి. హరిశ్చ. ఉ. 1498), మాఱువేషము (భాగ. 10, పూ. 536), అబద్ధోక్తి, మాయమాట (తాళ్ళ. 4, 49), అబద్ధము (ఆం. భా. 1-118), మోసము (శివలీ. 2-10),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బూమెకత్తె (కాశీ. 5-316), బూమెకాఁడు : మాయావి (ధనా. 1-34), బూమెచేయు : వంచించు (రుక్మాం. 5-104).

1584. **బూర** : ఊఁదుసట్టి వాద్యవిశేషము (అచ్చ. రా. బాల. 3), < ప్రా. పూరో, సం. పూరః. చూ. బూరగ.

1585. **బూరగ** : రూ. బూరుగ, బూరుగు, బూరువు. కాహళిభేదము (ద్వి. నల. 2-551), < ప్రా. పూరగ-, పూరించువాఁడు, సం. పూరకః.

1586. **బూరియ** : రూ. బూరె. భక్ష్యవిశేషము (నై. 6-124, హర. 6-55), < ప్రా. పూరిఆ, సం. పూరికా : భక్ష్యవిశేషము.

బూరుగ : చూ. బూరుగు (ఆం. భా. 1-129).

బూరుగు : చూ. బూరగ (వేంక. 121).

బూరువు : చూ. బూరగ (ఆం. భా. 1-129).

బూరె : చూ. బూరియ (హరి. పూ. 7-152, బసవ. పు. 276, భోజరా. 7-226).

1587. **బూసము** : ధాన్యము (వేం. పంచ. 1-763), < ప్రా. బుసం : తుచ్ఛధాన్యము, పొల్లుధాన్యము, సం. బుసమ్.

బె-

1588. **బెజవాడ** : ఆంధ్ర దేశము నందలి ఒకానొక పట్టణము (నా. పంచ. 1-24), '....బెజవాడ గావించె....' (అద్దంకి శాసనము), < ప్రా. విజయవాడ-, సం. విజయవాటః.

క. బెజవాడ (బసవపురాణ).

1589. **బెజ్జము** : రంధ్రము (పారి. 2-37, దశా. 1-88), బెజ్జము గలయు : సంకీర్ణమగు (వరాహ. 7-31), బెజ్జములు పుచ్చు : రంధ్రములు చేయు (కాశీ. 5-105), < ప్రా. వేజ్ఝ- : బెజ్జము వేయదగిన, సం. వేధ్య- : రంధ్రము వేయదగిన, వేధ్యమ్ : లక్ష్యము, గురి, వేధః : రంధ్రము చేయుట, తొలివేయుట.

క. బెజ్జ, వెజ్జ, తు. వెజ్జ, వెఝ్ఝ, యెజ్జ, యెజ్జి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బెసిగ : చూ. బాడిగ. పన్ను (ఆం. భా. 2-192).

1590. **బెండ** : ఎద్దు నాలుక చెట్టు (చంద్ర. వి. 2-100, ఆం. భా. 2-64), < ప్రా. భేండా, భేండీ : వనస్పతి విశేషము, అమాగ. దేప్రా. భేండీ, సం. భేండా, భేండీ, భేండీతక.

క. బెండె, త. వెంబై, వెంటక్కాయ్, మ. వెంటక్క.

1591. **బెత్తము** : రూ. బెత్తు. వేత్రము (పండితా. పర్వత. 310), 'నాగ బెత్తము'(మను. 4-85), 'పసిఁడి బెత్తంబుల'(విజయ 3-102),<ప్రా. వేత్త-, విత్తి, వేత్తిఅ- : ద్వారపాలకుడు, అమాగ. విత్తం, వేత్తం. పా. వేత్త- : చువ్వ, లత, బెత్తము, శౌ. వేదసో : వేతసము, సం. వేత్రమ్, వేతః.

క. తు. కొడగు. బెత్త, కువి. బెతి, ఒరయాన్. బేదా.

వేత్ర శబ్దమునకు మూలము ద్రావిడ భాషలోని వెదిర్, వెదురు, బిదిర్ రూపముల మాతృకయని కిట్టెల్, 124.

హీబ్రూ భాషలో ఇల్లు, గుడిసె అను నర్థములు కల 'బేథ్' పదము ప్రాగార్య భారతము నుండి ఎరవు తెచ్చినదై యుండుననియు, వేత్రముతో నిర్మితము గావున 'బేథ్' అన్వర్థమనియు కొందఱు. చూ. **E.F. Orton, Links with Past Age,** 1935, p. 360.

బెత్తు[1] : చూ. బెత్తము (ఘటికా. 2-41, అచ్చ. రా. యు. 203).

1592. **బెత్తు**[2] : బెత్తిక, ఎండి లేచిన మట్టి మొ., పెల్ల (శశాం. 5-11), < ప్రా. భిత్తగ, భిత్తయ- : ఖండము, తునుక, ముక్క, భిత్తి : గోడ, పా. భిత్తి : గోడ, భిత్తిక : గోడలుగల, సం. భిత్తిక : ముక్కలగుట, గోడ, భిత్తికా.

1593. **బెలము** : రంధ్రము (ఆం. భా. 1-145), < ప్రా. బిలం : కన్నము. పా. బిలం : కలుగు, గుహ, సం. బిలమ్, బైల- : బిలసంబంధి.

సంస్కృతమునందలి బిల శబ్దము ద్రావిడ భాషల నుండి ఎరవు తెచ్చినదని ఆచార్య బరోగారి యాశయము.

బెహారము : చూ. బేహారము. క్రయవిక్రయ వ్యాపారము (విజ్ఞా. 2-80).

బెహారి : చూ. బేహారి. వణిజుడు (కళా. 6-99).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బే-

1594. **బేడలు** : పొట్టుతీసిన కాయధాన్యముల పప్పు (హర. 2-91), బద్దలను బోలిన వడియములు, వరుగులు మొ. వాని ముక్కలు (ఆము. 2-97), < ప్రా. బిదల- : సెనగలు మొ. వాని పప్పుబద్దలు, సం. ద్విదలా : ముక్క, బద్ద.

క. బేళె : పప్పుబద్ద, తు. బేళె, కొడగు. బేళె.

దేశ్యమని DED, 3639.

బేడిగె : చూ. బాడిగ. పన్ను, భాగధేయము (గుత్తికొండ శాసనము, క్రీ.శ. 1586)

బేరము : చూ. బేహారము. వాణిజ్యము (ప్రబోధ. 4-33), బేర సారము (వరాహ. 9-123).

1595. **బేరి**[1] : దుందుభి, వాద్యవిశేషము (శుక. 3-18), < ప్రా. భేరి, భేరీ, అమాగ. పా. భేరి, భేరీ, సం. భేరీ.

క. తు. బేరి, మ. పేరి.

బేరి[2] : చూ. బేహరి. వైశ్యుడు, బేరగాడు (శుక. 2-563).

1596. **బేల** : మూఢవ్యక్తి, అవివేకి (ఆది. 4-137, కు. సం. 2-34, ఉద్యో. 1-314), భీరువు (రం. రా. అయో. 103), బేలతనము (పారి. 1-127), బేలు : వివేకహీనుడు (కర్ణ. 1-222), < ప్రా. భేల-, అమాగ. భేల-, సం. భేల- : పిఱికి,అవివేకము, మూఢత, భీలు : పిఱికితనము.

బేసడము : చూ. వేసడము[2]. ఒకజాతిడేగ (ఇందు. 2-60)

బేసము : చూ. పేసెము. చిక్కని పండ్లరసము, గుజ్జు (భాగ. 8-447, పాండు. 1-118),

1597. **బేసి** : సరి సంఖ్యకానిది (ఉ. హరి. 3-120, ద్వా. 10-9, విజయ. 2-179), బేసికంటి (యయా. 1-85), < ప్రా. విసమ- : విషమ సంఖ్య, అమాగ. జైమహా. పా. విసమ, సం. విషమ.

క. బెస, బెసి : సరిసంఖ్య కానిది.

బేహరము : చూ. బేహారము. వాణిజ్యము (నా. పంచ. 5-13), బేహర మాడు (ద్వి. పరమ. 487).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బేహరి : చూ. బేహారి. వణిజుడు (భాగ. 10, ఉ. 1227).

1598. **బేహారము** : రూ. బెహారము, బేరము, బేహరము. క్రయవిక్రయ వ్యాపారము, వాణిజ్యము (హరి. పూ. 7-130), బేహారమాడు (శాంతి. 2-225, విజ్ఞా. 1-32, నా. పంచ. 5-13), < ప్రా. వవహార, వావార, అమాగ. వవహార-, వావార, ప్రా. వోహార-, సం. వ్యవహార-. క. బేర, బేహర, బేహార, బెవహార, తు. బేపార, బేరి, బ్యార, కుఇ. బేపారి, బేబరి, కువి. బేబర, బేరొమి.

1599. **బేహారి** : రూ. బెహారి, బేరి, బేహరి, బేహారికుఁడు. వణిజుడు (తాళ్ల. 5-178, పరమ. 4-196), < ప్రా. వవహారి, వావారి : వ్యాపారి, సం. వ్యవహారిన్.

క. బేరి : వర్తకుడు, మ. యావారి, కువి. బేరొమిగత్త : వ్యాపారి.

'.... బెవహార్ల ....' (ద. హిం. శా. 10, పు. 304, క్రీ. శ. 1358) అని శాసనప్రయోగము.

బేహారికుఁడు : చూ. బేహారి. కోమటి, వణిజుఁడు (ప్రభు. 1-18, 22).

బై-

1600. **బైరవాసము** : ఉత్తరీయ, పైబట్ట (శుక. 2-442, సాంబ. మాన. 34) < సం. బహిర్వస- : మీది దుస్తులు.

తు. బైరాసు : ఉత్తరీయము, తుండుగుడ్డ.

1601. **బైరవుఁడు** : శివగణాధిపులలో నొకఁడు (చాటుపు), < ప్రా. భఇరవ-, భేరవ-: శివుడు, శివుని అవతారము, అమాగ. జైమహా.పా.శౌ. భేరవ-, మా. భేలవ, సం. భైరవః.

క. బైరవ, మ. వైరవన్, తు. బైరవె.

1602. **బైరాగి** : విరక్తుడు, విరక్తుడయిన తీర్థవాసి (బ్రహ్మో. 2-170), < ప్రా. వఇరాగి : విరాగి, వఇరగ్గం, వఇరాగం : విరక్తి, అమాగ. వఇరగ్గం, పా. విరాగిన్, సం. వైరాగిన్.

క.తు. బైరాగి, మ. వఇరాగ్గియం.

బైసి : చూ. బవిసి. గౌరవము, ఆధిక్యము (హర. 4-29, జై. 7-8, నా.పంచ. 1-179), చక్కదనము (వరాహ. 2-45), పాతివ్రత్యము (వేం. పంచ. 3-285), భాగ్యము (ఆం. భా. 1-99).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1603. **బైసుక** : ప్రతిజ్ఞ (ఉ.హరి. 3-120), నియమము (పైపి. 3-124), స్థిరనివాసము (విక్ర. 8-89), < ?సం. వైశికా : వేశకసంబంధి.

బొ-

బొక్కణ : చూ. బొక్కణము. విభూతి పోసికొను సంచి (హర. 2-87).

1604. **బొక్కణము** : రూ. బొక్కణ, బొక్కనియ, బొక్కెన, బొంకణము. విభూతి పోసికొను సంచి (ద్వి. హరిశ్చ. పూ. 1482), < ప్రా. భక్ఖణం : తినుట, సం. భక్షణ-, బొక్కాణ.

క. బొక్కణ- : జేబు, తాంబూలపు తిత్తి, జోలె, దాణాసంచి, త. పొక్కణమ్ : జోలె, గోనెసంచి, మ. పొక్కణం : జోలె, తు. బొక్కణ సంచి.

బొక్కనియ : చూ. బొక్కణము. గుఱ్ఱములకు దాణాపెట్టు సంచి (నృ. 2-127).

బొక్కెన : చూ. బొక్కణము. దాణాసంచి (ఆం.భా. 2-200), చేద (పైది. 2-293)

బొంకణము : చూ. బొక్కణము (బసవ., శ.ర.)

బొంగరము : చూ. బొమ్మరము (పల్నా. 39, ప్రబంధ. 163, యయా. 4-13).

1605. **బొచ్చె** : కరోటి భేదము (ఆం. భా. 2-133), < ప్రా. భోచ్చా : భుజించు, అనుభవించు (హేమ. 2-15), సం. భుజ్-.

1606. **బొజుఁగు** : విటుడు, వేశ్యాపతి (పండితా.పురా. 335, కు.సం. 8-138, కేయూ. 2-42), ప్రభువు, అధిపతి (పల్నా. 40. అచ్చ.రా.కిష్కిం. 109), < సం. భుజంగః : విటుడు, జారుడు, అమాగ. ప్రా. భుఅంగ. క. బొజగ, బొజంగ, తు. బుజంగ.

1607. **బొండము** : రూ. బొండలము. ఒలవని కొబ్బెరకాయ (హర. 6-55), < ప్రా. బోండం : ఫలవిశేషము, ? సం. వృంత-.

1608. **బొంత** : కప్పుకొనుటకును పఱచుకొనుటకును దట్టముగా కుట్టినగంత (విక్ర. 4-62, ద్వా. 8-112), < సం. ప్రోథః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1609. **బొంది** : దేహము (కు.సం. 11-160) < ప్రా. బోంది : శరీరము, రూపము, ముఖము, పాలి. బోంది : దేహము, క. బొంది.
"మహతీవర తేబోంది న చ పఞ్ఞాతదూపికా....": నీ శరీరము పెద్దదేగాని, ప్రజ్ఞ తదనురూపముగాదు- (సుంసుమారజాతకగాథ, ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతముగారు, పాళి - తెలుగు, భారతి, ప్రమోదూత, ఫాల్గునము, 397.) బంధ్, బుంధ్ : బంధయతి-బంధ్ శబ్ద సంబంధి యని కొందఱు. చూ. Morris, Journal of the Pali Text Society, 1889, 207, దేశ్యమని శ.ర., కిట్టెల్, 1154.

1610. **బొందు** : పూవుటెత్తు (కళా. 4-82), దారము (శుక. 2-241), < ప్రా. బంధో : బంధనము, సం. బంధః.
మ. పంతు, పొంతు.

1611. **బొందె** : గెలవేసిన అరటి చెట్టు లోపలనుండు తెల్లని భాగము (అం.భా. 2-58), < ప్రా. బంధిఅ : బద్ధము, సంశ్లిష్టము, సం. బంధిత-.

1612. **బొబ్బర** : సస్యవిశేషము, అలసందె (భీమ. 3-57), < ప్రా. బబ్బరో
సం. బర్బరః, బబ్బుల-, బర్బుర-, బర్బూర-,
క. బబ్బులి, బొబ్బులి.

1613. **బొమ** : రూ. బొమ్మ[1]. కనుబొమ (కు.సం. 5-30, శల్య. 2-98, కాశీ. 3-84), బొమముడి (భా. రా. యు. 1526), < ప్రా. భమయా, భుమగ, భుమయా, భుమా, భూ, అప. భఉఁహ, అమాగ. భముహా, భముహీ, భుముఆ, పా. భముక-, భాముఖా, సం. భ్రువ, భ్రూ.
క. పుర్బు, పుబ్బు, పుబ్బు, త. పురువ, పురూప, మ. పురిగ, పురియ, ఒరయాన్. భాఁవ.

బొమ్మ[1] : చూ. బొమ. భ్రూపు. (భాగ. 10 ఉ. 265).

1614. **బొమ్మ**[2] : రూ. బమ్మ. బ్రహ్మ (కకు. 1-36, నీలా. 3-3), బొమ్మఁడు : బ్రాహ్మణుడు (పాండు. 3-80), బొమ్మరక్కసి (చెన్న. 4-202), బొమ్మరాకాసి (ద్వి. హరిశ్చ. ఉ. 516), < ప్రా. బంభ-, బంహ-, అప. అమాగ. జైమహా. బంభ-, సం. బ్రహ్మన్ : సృష్టికర్త.
క. బొమ్మ, త. పిరమన్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1615. **బొమ్మరము** : రూ. బొంగరము. బొంగరము (కు. సం. 6-158, విక్ర. 1-2, జై. 3-35), బొంగరములయాట (వి. పు. 7-202), బొమ్మరవోవు : భ్రమించు, తలక్రిందగు (భా. రా. బాల. 684), < ప్రా. భమ్మర- : పరిభ్రమించుట, పా. భమ్మరికా : బొంగరము, సం. భ్రమరక-.
క. బొంగర, బొమ్మర, త. మ. పంపరమ్. తు. బొగరి.

బొమ్మాచారి : చూ. బమ్మచారి (ఆం. భా. 2-176).

1616. **బొమ్మించు** : భ్రమింపజేయు (ముకుంద. 2-208), < ప్రా. భమ్మ-: భ్రమ, భ్రాంతి, సం. భ్రమ్-.

1617. **బొల్లు** : పలుకు (సర్వ. ల. సా. సం. 1-9), < ప్రా. బోల్లా : వార్త, బోల్లావియ : కథితము, బోల్లిఅ : ఉక్తము, ఉక్తి, బోల్ల- : చెప్పు, వచించు, అప. బోల్లణఅ : భాషణశీల, సం. ? వదాల, బ్రవీతి, బోల్లకః : గొప్పవక్త.
దేశ్యమని కొందఱు. cf. Bh. Krishnamurti, TVB, Item No. 926; Burrow, DS, VII, p. 335.

బో-

1618. **బోగము** : వేశ్యాజాతి (పల్నా. 70, వేంక. 36, సాంబ. మాన. 13), క్రయము (యయా. 4-75), సౌఖ్యము (హంస. 5-116), బోగముది (ఆం. భా. 2-110), < ప్రా. భోగం : విషయసేవ, కామచేష్ట, విషయి సుఖము, పా. భోగ, సం. భోగః.
క. బోగ, మ. పోకటం, తు. బోగ.

1619. **బోగి** : భోగముగల వ్యక్తి (యయా. 4-137), < ప్రా. భోగి, భోఇ : భోగాసక్తుడు, పా. సం. భోగిన్. క. తు. బోగి.

1620. **బోద** : పక్షి మొదలగువాని పిల్ల (కు. సం. 5-109, నిర్వ. 5-105, నృ. 2-67, సకల నీతి. 3-23), బోదడు : పిల్లవాడు (కేయూ. 3-223), < సం. పోతః, అమాగ. పోయిగ : పసిది, పా. పోతో, ప్రా. పోఅ- : బాలుడు.
కుఇ. బోద : శిశువు, కువి. పోత, పోద : బాలిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1621. **బోదన** : దుర్బోధనము (సారంగ. 2), తెలివి (కృ. శకుం. 2-144), < ప్రా. బోధణం, బోహణం : బోధ, శిక్ష, ఉపదేశము, అమాగ. బోధణం, పా. సం. బోధన-.
తు. బోద, మ. పోతం, బ్రాహూఈ. బోద్.

1622. **బోదించు** : బోధచేయు (ద్వి.శ.సా. 77), < ప్రా. బోధ-, సం. బోధ-.
చూ. బోదన.

1623. **బోనము** : రూ. బోనాము. అన్నము, ఆహారపదార్థము (భా. రా. అర. 1-126), భోజన పాత్రము (హర. 2-123), భోజనము (ఆము. 4-126), దేవతలకు నైవేద్యము పెట్టు అన్నము (హంస. 2-91), బోనకావిడి : భోజన పదార్థములుంచు గంపలుగల కావడి (భోజరా. 5-339), బోనపుట్టిక : అన్నముంచెడి గంప (పండితా. పర్వత. 321), బోనవెచ్చము : ఆహార పదార్థము నిమిత్తమైన వ్యయము (కువల. 4-61), < ప్రా. భోణం, భోఅణం, అమాగ. భోణం, భోయణం, పా. భోజన, మా. భోఅణం, (వేణీ), సం. భోజనమ్.
క. బోన, బోనగిత్త : బోనకత్తె, త. పోణమ్, పోనకమ్, పోనమ్, మ. పోనకం : అన్నసత్రము, తు. బోన, కుఇ. బోజి : విందు.
దేశ్యమని కొందఱు cf. Prof. M. M. Bhat, A. O. R., XII, Item No. 8.
బోనాము : చూ. బోనము (హర. 2-122).

1624. **బోయ** : మడులు మాన్యములంది గ్రామాధికారి పదవిని నిర్వహించిన బ్రాహ్మణుడు, కిరాత కైవర్త మృగయులకంటె భిన్నుడు. 'భోజక....' ఇనాందారు, శివస్కంధవర్మ పల్లవశాసనము Ep. Ind. Vol. I, 1892. 'కేతియబోయుణ్ణు' (ద.హిం.శా. 10. క్రీ.శ. 1090), < ప్రా. భోయగ, భోఇఅ : భోక్త, అమాగ. భోఇ, భోయగ : భుజించువాఁడు, భోఇఅ : గ్రామోద్యోగి, అశోకప్రా. భోఇగి (కణ్హేరి), పా. భోజ, భోజక, సం. భోజకః, భోగిః : గ్రామాధికారి.

1625. **బోశము** : వృక్షవిశేషము (హంస. 4-11), గంధరసము (పైఠి. 2-227), < సం. బోలః.
క. బోల, బోళ, బోళు 'వోల' శబ్దభవమని విద్వాన్ హోళ్ల, 33.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్ర-

1626. **బ్రమ** : మోహము (భీష్మ. 1-206), < సం. భ్రమః.

1627. **బ్రమయు** : కన్నుచెదరు (ఉద్యో. 2-280), దిగ్భ్రమచెందు (ఉ. హరి. 4-189), భ్రాంతిపడు (వరాహ. 9-107), మోహపడు (కళా. 1-52), మోసపోవు (చం. రా. 5-39), < సం. భ్రమ్.

1628. **బ్రమరి** : ప్రదక్షిణము (నిర్వ. 10-30), మూర్ఛ (ఆం.భా. 2-223), బ్రమరితిరుగు : చుట్టితిరుగు (భీష్మ. 3-97), బ్రమరివాఱు : చుట్టు తిరుగు (ద్రో. 5-205), < సం. భ్రాకురీ.

1629. **బ్రాంతి** : ఘనము, గొప్పది (కు. సం. 10-145, ఆర. 7-289), దుర్లభము (ద్రో. 5-9, హరి. పూ. 5-235), అపూర్వము (సౌ. 2-75), ప్రీతి (మా. 24), ప్రియము (ఆర. 7-194), ఆసక్తి (భోజరా. 6-35), అనుకూలము (ప్రబోధ. 5-42), < సం. భ్రాంతి.

భారతాది ప్రయోగములను నిర్ధారకములను ప్రదర్శించి, ఇది నిర్వింద్యక మని సూ. ని. కారులు సిద్ధాంతీకరించిరి.

1630. **బ్రామిక** : అపేక్ష, కోరిక (భాస్కరశ. 32), < సం. భ్రామికా : భ్రాంతిపెట్టునది.

మ-

మకిల : చూ. మయిల. మాలిన్యము, మకిలక్రోవి : నల్లని క్రోవి (మొ. రా.యు. 3-36).

1631. **మక్కరాయి** : మరకత శిల (ఇందు. 1-17), < సం. మరకతమ్.

1632. **మక్కళించు** : సమానము చేయు (ఉ. హరి. 5-50), పెంపొందించు (పైడి. 6-252), వ్యాపించు (నై. 6-108), అమర్చు (కాశీ. 3-118), ఉబికించు (మను. 1-59), < ప్రా. మక్ఖణం : అభ్యంగము, చమురు రాయుట, సం. మ్రక్షణమ్ : ప్రోగుచేయుట, రాశిగాజేర్చుట, తైలములతో శరీరమును మర్దనచేయుట, గూఢవర్తనము.

మంకెణము : చూ. మంకెన (హంస. 5-101).

1633. **మంకెన** : ఎడ్డులు మున్నగువానిమీదగాని పోవు జలతైలాది పాత్రములు కుదురుగా నుండుటకై క్రింద నమర్చెడు బెత్తపు బుట్ట (చంద్రా. 2-41,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుక. 1-100), మంకెనగిత్త : మంకెన మోసెడి యెద్దు (రా.వి. 2-61), < ప్రా. మంకిఅ : గంతులిడుచు నడచు, సం. మంకిత-.

క. మంకణి : ద్రవ పూరిత ఘటములుంచు కొయ్యచట్రము.

1634. **మచ్చరము** : రూ. మచ్చరికము. ద్వేషము (నిర్వ. 3-11, ఆర. 7-119), ఈర్ష్య, ఓర్వలేమి (భీమ. 1-13), పట్టుదల (వరాహ. 3-101), స్పర్థ (సుద. 5-60), మచ్చరించు : స్పర్థగొను (ఆటి. 5-225), ద్వేషించు (విరా. 3-34), పట్టిన పట్టువిడువకుండు (చంద్రా. 5-12), < ప్రా. మచ్ఛరో: మచ్ఛరం : ఈర్ష్య, ద్వేషము, అసహిష్ణుత, కోపము, అప. అమాగ. జైమహా. పా. శౌ. మచ్ఛర-.

క. మచ్చర, మ. మల్సరం, తు. మచ్చర.

1635. **మచ్చరి** : చలపాటి (భాగ. 6-273), ద్వేషి (సారంగ. 3-237), మచ్చరీడు : ఈర్ష్యాళువు (ప్రభా. 1-134), వైరి (సానందో. 5-173). చూ. మచ్చరము.

మచ్చరికము : చూ. మచ్చరము. చలము (పండితా. పర్వత. 270), స్పర్థ (విక్రమ. 5-26), మచ్చరికించు : ద్వేషించు (విక్ర. 4-216), స్పర్థవహించు (నై. 3-86), పట్టు పట్టు (కాశీ. 5-204).

1636. **మచ్చెము** : చేప (భా. రా. యు. 616), మత్స్యాకారమగు బరణి (కవిజ. 3-51), మచ్చెకంటి : మీననేత్ర (హరి. పూ. 2-6, నై. 3-66), < ప్రా. మచ్ఛో, అమాగ. పా.శౌ. మచ్ఛ-, మా. మళ్ఛ, మళ్ఛలీ (శాకున్త) సం. మత్స్యః.

క. మచ్చ, మచ్చె, తు. మచ్చమీను, గోండీ. మహ్ఛుమ్ : చేపగాలము, బ్రాహూఈ. మచ్ఛీ.

1637. **మజ్జనము** : స్నానము (కు. సం. 9-5, బసవ. 6.ఆ, నిర్వ. 7-3), < ప్రా. మజ్జణం, అమాగ. పా. మజ్జణం, సం. మార్జన-, మజ్జనమ్. క. మజ్జన. తత్సమ మని శ. ర.

1638. **మజ్జిగ** : చల్ల (శుక. 2-411, శశాం. 4-125), < సం. మార్జికా, ప్రా. మజ్జిఆ : పంచదార కలిపి పొగపిన పెరుగు, ? ప్రా. మజ్జగ : మద్యసంబంధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. మజ్జిగె, త. మచ్చికై, కు. మజికోలు : కవ్వము, ఒరయాన్. మహీ : మజ్జిగ. దేశ్యమనియు లేక మథిత శబ్దము కానోపు ననియు కిట్టెల్, 1187.

1639. **మంచము** : పర్యంకము, ఖట్వ (ఉ. హరి. 2-172, నై. 7-148), < ప్రా. మంచో, మంచీ : ఉచ్చాసనము, అప. మంచ, మాంచూ, అమాగ. ప్రా. మంచ-, సం. మంచః. కన్నడ వ్యాకర్తల పరిగణనము నందలి ఇరువది యొక తత్సమములలో నిది యొకటి.

1640. **మంచియ** : రూ. మంచె. జొన్నచేలు మున్నగునవి కాచుట కొఱకు కూర్చుండుటకై యెత్తుగా వేయు చప్పరము (శుక. 2-410), < ప్రా. మంచీ, పా. మంచ-, సం. మంచః : పొలములో కాచువాడు కూర్చుండుటకై యెత్తుగాగట్టిన చప్పరము వంటిది.
క. మంచికె,మంచిగె, మ. వచ్చ, ఒరయాన్. మంచీ, బ్రాహూఈ. మన్న.

మంచె : చూ. మంచియ (ద్వా. 1-171, అము. 4-163).

మంజరి : చూ. మంజిడి. ఎఱ్ఱని మన్ను (ద్వి.పరమ. 192), పసుపు, హరిద్ర (ప్రభం. 78).

1641. **మంజస** : రూ. మందస, మందసము. మంజూష, పెట్టె (ఆది. 5-31), < ప్రా. మంజుసా, మంజూసా, అప. మంజూస, అమాగ. మంజూసా, పా. మంజూసా, సం. మంజుషా, మంజూషకా, మంజూషా.

1642. **మంజకి** : రూ. మంజలి. చిత్రవర్ణ వస్త్రము (పండితా. పర్వత. 309, ఉ.హరి. 2-171), చిత్రవర్ణము గలది (నై. 7-155), నీలవర్ణ వస్త్రము (పాండు. 2-110), ఎఱుపు మించిన పసుపు వన్నె (కళా. 7-181), < ప్రా. మంజిట్ఠ- : ఎఱుపు, అమాగ. మంజిట్ఠా : ఎఱుపు ధాతువు, పా. మంజేట్ఠ-: లేత యెఱుపు, మంజేట్ఠీ : ఎఱుపు మించిన పసుపు వన్నె, సం. మాంజిష్ఠ-: మంజిష్ఠాలతనుండి తీయు నెఱ్ఱని రంగు.
క. మంజటిగె, మంజిట్టిగె, మ. మంజెట్టి.

1643. **మఠము** : విద్యార్థులు, సాధువులు మొ. వారి నివాసము. 'మటము' (యుద్ధమల్లుని బెజవాడ శాసనము), 'మటము' (ద. హిం. శా. 10, పు. 178, క్రీ.శ. 1253), <సం. మఠమ్, అమాగ. మఢం, మఢీ : సన్యాసుల ఆశ్రయస్థలము, పై. మఠ-, ప్రా. మఢ-, మఢీ : మఠము, మందిరము. క. మట, మడ, మ. మటం-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1644. **మట్టి** : రూ. మట్టియ, మట్టె. మన్ను, మృత్తిక (ద్వా. 2-30), < ప్రా. మట్టిఆ, మట్టీ, అప. మట్టీ, అమాగ. మట్టిఆ, మట్టియా, మట్టీ : మన్ను, నేల, ధూళి, జైమహా. మట్టియా, పా. మత్తిక, మత్తికా, శౌ. మట్టిఆ, సం. మృత్తికా.

క. మట్టి, మరియాగోండీ. మాటి, బ్రాహూఈ. మట్.

మట్టియ : చూ. మట్టి (భీమ. 1-40).

మట్టె : చూ. మట్టి (చంద్రి. 5-33), మట్టెవన్నె : మట్టిరంగు (పి. శకుం. 4-81).

1645. **మడియు** : చచ్చు (ద్రో. 2-81), ఖండితమగు (హరి. ఉ. 2-57), చెడు (ప్రబోధ. 1-62), < ప్రా. మడ- నిర్జీవము, అమాగ. మడ, జైమహా. మడయ, పై. మడ, మా. మడం, మళం (మృచ్ఛ.), సం. మృత-. దేశ్యమని కొందఱు.

1646. **మండెఁగ** : మెత్తని గోధుమపిండి నేయి మున్నగువానితోఁజేసిన యొక విధమగు పిండివంట, భక్ష్యవిశేషము (ద్వా. 2-172, జై. 8-204), < ప్రా. మండగ, మండఅ, అమాగ. మండగ, పా. మండక, సం. మండక, మండికా.

క. మండగె, మండిగె, త. మంటకమ్, మంటికై, తు. మండిగె.

1647. **మదహత్తి** : మదపుటేనుగు (పాంచా. 1-39), శ్రేష్ఠుడు, శ్రేష్ఠము (ఆం. భా. 3-15), < ప్రా. మదహత్థి, సం. మదహస్తి-.

1648. **మది** : బుద్ధి (ఆది. 3-29), మనస్సు (కేయూ. 4-192, విక్ర. 1-111), ఇచ్ఛ (కళా. 3-87), < ప్రా. మది, మఇ, మతి : బుద్ధి, మేధ, మనీష, అప. మది, అమాగ. మఇ, పా. మతి, శౌ. మది, సం. మతిః.

1649. **మదించు** : తలచు (రా. వి. 3 - 53), మదింపు : ఇంతయని వెల మొదలగు వానిని ఊహించుట, < సం. మతి : ఆలోచన, ఊహ.

క. మదిపు, త. మతిప్పు, మ. మతిప్పు, తు. మదిపు.

1650. **మదురువు** : మత్తు, మదము : (హరి. పూ. 4 - 155), మద్యము (నృ. 4-68), < సం. మదిరా, అమాగ. మఇరా, ప్రా. మఇరా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మద్దలియ : చూ. మద్దెల (ద.హిం.శా. 10, పు. 38, క్రీ.శ. 1132).
మద్దిలియ : చూ. మద్దెల. మద్దెలవాడు (ద. హిం. శా. 4-677),
మద్దిలియకారుడు : మద్దెల వాయించువాడు (పైది. 4-633).

1651. **మద్దెల** : రూ. మద్దలయ, మద్దిలియ. వాద్యవిశేషము, మృదంగము (రం.రా.కిష్కిం. 219, ఆము. 4-92), < ప్రా. మద్దల : మృదంగము, మద్దలిల : మార్దంగికుడు, అమాగ. శౌ. మద్దలా, సం. మర్దలః.
క. మదలె, మద్దలె, మద్దళె, మద్లె : మద్దెల, మద్దళిగ : మద్దెలకాడు, త. మత్తళమ్, మత్తళి, మ. మద్దళం, తు. మద్దలె, మద్దళె, మద్దాళి.
మనిసి : చూ. మానిసి (రాధికా. 2-7, ఆం.భా. 2-103).

1652. **మనిసిల** : ఔషధములలో నుపయోగించునట్టి శిలా భేదము, కొండమీది యొక బిసుసు గలమన్ను (చి. కి.), < ప్రా. మణసిలా, మణాసిలా, మణోసిలా, మణంసిలా : ఎఱుపురంగుగల ఒక ఉపధాతు విశేషము, సం. మనశ్శిలా. తు. మనిశిలె.

1653. **మంతనము** : రహస్యాలోచన (ఆది. 2-21), రహస్య ప్రదేశము (కాశీ. 2 - 44), రహస్య సంభాషణము (పైది. 7 - 185), రహస్య విషయము (విక్ర. 8-98), < ప్రా. మంతణం : గుప్తాలోచనము, పా. మంతనా, సం. మంత్రణః. క. మంతణ.

1654. **మంతరము** : ప్రసవోపాయము, మంతరసాని : సుముఖముగా ప్రసవింప నుపాయము చేసెడు చికిత్సకురాలు (పాండు. 4-21, ప్రబంధ. 776), 'మంతరకాటుక' : మంత్రాంజనము (బసవ. పు. 362), మంతిరించు : మంత్రించు, మంత్రమువలె రహస్యముగా బోధించు (క్షేత్రయ), < సం. మంత్రః, అమాగ. పా. ప్రా. మంత-.
క. మంతర.

1655. **మంతి** : ప్రసంగము, ప్రస్తావము (శివరా. 2-19), < ప్రా. మంతి : ఆలోచన, సలహా, సం. మంత్రిన్.

1656. **మంతిరి** : సచివుడు, అమాత్యుడు (భాగ. 10. ఉ. 871, ఉ. రా. 3-220), < సం. మంత్రిన్, అమాగ. ప్రా. మంతి : మంత్రి, పా. మంతర్ : ఋషి, బుద్ధిశాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1657. **మంతు**[1] : మంత్రి (మను. 5-54), మంత్రము (కళా. 2-48), రాజునకు జూదమున వినోదము చేయువాడు (ఆం. భా. 2-183), < ప్రా. మంతో : గుప్తభాషణము, మంతి : మంత్రి, సం. మంత్రిన్. క. మంతు : మంత్రి.

1658. **మంతు**[2] : ఘనత, గొప్పతనము (రాధికా. 1-67), మంతుకెక్కు : ఘనతకెక్కు (రం. రా. కిష్కిం. 228), ప్రశస్తినిగాంచు (ప్రబంధ. 561), < ప్రా. మహంత-, పా. మహంత్- : గొప్ప, పెద్ద, సం. మహంత : మఠాధికారి, మహత్- : గొప్పది, పెద్దది.

1659. **మందడి** : అశ్వము (పండితా. పర్వత. 358), అశ్వశాల (నవనా. 142), మందడీడు : గుఱ్ఱపువాడు (విరా. 1-95, ద్వా. 1-92), < ప్రా. మందురా : లాయము, సం. మందురా.

క. మందుర, మందురె, మ. మందుర.

మందిర శబ్దభవమని గుండర్టు, 788.

మందడి : చూ. మంజస. పెద్ద పెట్టె (భా.రా.బాల. 675, పైది. 700)

మందసము : చూ. మంజస (పండితా. దీక్షా. 129).

1660. **మన్నన** : నియమము (కు.సం. 9-122), గౌరవము (విరా. 1-133) అనుగ్రహము (వరాహ. 9-94), ఆదరము (రాఘవ. 1-73), మన్నించు : గౌరవించు (ఆది. 6-222), ఆదరించు (హర. 3-46), అనుగ్రహించు (పైది. 6-6), క్షమించు (దశా. 2-110), 'పుల్లరి మన్నన....' : పుల్లరికట్టడ (ద.హిం.శా. 10, పు. 228, క్రీ.శ. 1270) < ప్రా. మణ్ణణం : ఆదరము, జైశౌ. మణ్ణణ-, పా. మఞ్ఞనా, సం. మన్యతే, మానన-.

క. మన్ననె : గౌరవించుట, ఆదరించుట, సమ్మానించుట, మన్నణె : గౌరవము.

1661. **మన్నెము** : సమ్మానించి యిచ్చిన భూభాగము (బసవ. 3-548), పర్వత ప్రాంతదేశము (ఆము. 4-257), నివాసస్థానము (సుద. 2-92) దుర్గమ ప్రదేశము (ఆం. భా. 2-7), మన్నియ ద్రుచ్చు : కొండలయందుండు దొంగ (హరి. పూ. 5-142), మన్నెరాజులు (శాంతి. 3-36),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

< ప్రా. మానియం : గౌరవింపబడినది, మన్నింపబడినది, సం. మానితమ్.

1662. **మయినము** : రూ. మైనము. తేనెపట్టులోని తేనె తీసివేయగా మిగులు మెత్తని పదార్థము (ఆము. 5-153), < ప్రా. మయణో, మయణా, అమాగ. మయణం, చూ పై. మఠనం, సం. మదనః : మయినము.
క. మయణ, మేణ, మ. మెఴు, తు. మయణ, కువి. మేన, కొలామీ. నాయకీ. మేనం, ఒరయాన్. మఎన్, మైన్, బ్రాహూఈ. మోమ్.

1663. **మయిల** : రూ. మకిల, మైల. మురికి (పండితా. మహి. 188), ధూళి (బసవ. 3, 390), < ప్రా. మఇల- : అస్వచ్ఛము, మలినము, మాలిన్యము, మురికి, అప. మఇల, అమాగ. మఇల, సం. మలమ్.
క. మల్లు, మళ్లు, మళ్లె, మైలి, త. మైలై, మ. మయిలె, తు. మైలె, బ్రాహూఈ. మల్.
చూ. Turner, p. 519, Kulakarni, 602.
మ్రమిలశబ్ద భవమని కొందరు. చూ. Historical Grammar of Apabhramsa, p. 428.

1664. **మరకటము**: కోతి (సవీర. 2-6), < సం. మర్కటః, ప్రా. మక్కడ-.

1665. **మరాటి** : మహారాష్ట్ర దేశీయుడు, మహారాష్ట్రములోని భాష (కాంబెల్, 447), < ప్రా. మరహట్ఠ- : మరాఠీదేశము, మరహట్ఠీ : మరాఠీ భాష, ఆరెవాడు, అప. అమాగ. జైమహా. శౌ. మరహట్ఠ-, సం. మహారాష్ట్ర-, మహారాష్ట్రీ.
క. మరాట : ఆరెవాడు, మరాటి : మహారాష్ట్రసంబంధి, తు. మరాటిగె.

1666. **మరియాద** : నియమము (విరా. 1-122), సంప్రదాయము (రం. రా. యు. 301), న్యాయబుద్ధి (ఉ. హరి. 3-110), కట్టుబాటు (భాగ. 10, పూ. 979), '....మరియాద....' (ద.హిం.శా. 10, పు. 304, క్రీ.శ. 1358, పైడి. పు. 313, క్రీ.శ. 1391), < సం. మర్యాదా, అమాగ. మజ్జాయా, పా. మరియాదా, ప్రా. మజ్జాయా.
క. మరియాదె, త. మరియాదై, మ. మరియాద, తు. మరియాది, మరియాదె, కొడగు. మరిఆది, బ్రాహూఈ. మయార్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1667. **మరుఁడు** : మన్మథుడు (కు.సం. 1-9, శాంతి. 1-252), మరుపిచ్చి : మన్మథావేశము (వేం. పంచ. 4-510), < ప్రా. మారో : కామదేవుడు, సం. మారః.

సంస్కృత హరివంశమే మార శబ్దమునకు మొదటి యాకరము. ఇది 'మృ....' ధాతు జన్యము కాదనియు 'స్మర' శబ్ద వికృతిగా సంస్కృతము నందును ప్రయుక్తమయ్యెననియు వేత్తలమతము.

1668. **మరువము** : రూ. మర్వము. సువాసనగల ఒకజాతిమొక్క (బసవ. పు. 169, ద్వా. 1-216, చిత్రభా. 2-124), < ప్రా. మరుఅఅం, మరుఅగం, అమాగ. మరుయం, మరుయగం, పా. మరుంబ, మరువా, సం. మరువక-.

క. మరగ, మరుగ, మరువ.

మలిగ : చూ. మళిగ (ఆం. భా. 2-12).

1669. **మల్ల** : మంటికంచము (ఆం.భా. 2-248), < ప్రా. మల్ల, మల్లగ, మల్లయ : శరావము, చషకము, పానపాత్ర, అమాగ. మల్ల, మల్లగ, మల్లయ : మంటిపాత్ర, పా. మల్లక- : పాత్ర, కంచము, పంచపాత్ర, మాళచ- : భిక్షాపాత్రనుంచుపీట, సం. మల్లక-.

త. మల్లై, మ. మల్ల : మంటికంచము.

నూనె పోసికొనుటకు వాడు కొబ్బరి చిప్ప అని కాంబెల్, 450.

1670. **మల్లారము** : మట్టిగాజులగుది (ఆం.భా. 3-36), < సం. మాలాహార-.

క. మలార.

మలాహార శబ్ద భవమని కిట్టెల్, 1222.

1671. **మల్లియ** : రూ. మల్లె. మల్లెపూవులు (భీమ. 5-112, ఉ.రా. 4-167, విప్ర. 2-25), మల్లెతీగ (నీలా. 3-6), < ప్రా. మల్లి, మల్లిఆ, అమాగ. మల్లిఆ, మల్లియా, పా. మల్లికా, శౌ. మల్లిఆ, సం. మల్లికా.

క. మల్లిగె, త. మల్లికై, తు. మల్లిగె, కువి. మల్లె.

మల్లె : చూ. మల్లియ. మల్లీకుసుమము (పండితా. పర్వత. 488, తాళ్ల. 4,28, ఆము. 2-58), మల్లికాలత (నై. 8-161).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1672. **మళిగ** : రూ. మలిగ. అంగడి (చంద్ర. 1-72, యయా. 1-16), < ప్రా. మఢిగా, మఢీ : చిన్నమఠము, సం. మఠికా.
క. మళిగె : అంగడి, కొట్టు.

1673. **మసనము** : శ్మశానము (దశకు. 8-29, విజ్ఞా. 1-34, ఆర. 6-201, ద్వా. 5-191), < ప్రా. మసాణం, సీఅణం, సుసాణం, సోమాణం, అమాగ. మసాణం, సాణం, సుసాణం, జైమహా. సుసాణం, పా. సుసానం, మా. మశాణం (మృచ్ఛ), శౌ. మసాణం (కర్పూ.), సం. శ్మశానమ్.
క. మసణ, మసాణ : వల్లకాడు, మసణి : దుర్గాభేదము, త. మయానమ్, తు. మసణ, కువి. మహాణి, గోండీ. మిస్సానా : శవమును పాతిపెట్టు, ఒరయాన్. మస్డా.

1674. **మసి** : నలుపు, మాలిన్యము (ఉద్యో. 1-295), భస్మము (భా. రా. సుం. 488), నల్లనైనది (ద్వి. హరిశ్చ. ఉ. 2089), నల్లని చూర్ణము (పి. శకుం. 3-209), < ప్రా. మసి, అమాగ. పా. మసి, సం. మషీ.
క. మసి, త. మచి, మ. మఴి, తు. మజి : బొగ్గు, నల్లనిగుండ, సిరా, కుఇ. మాసి : ముఱికి, ఒరయాన్. మఖఁస్.
దేశ్యమని కిట్టెల్, బరో, **TPS**, 1946, 10.

మా-

1675. **మా** : మిక్కిలి (క్షేత్రయ), < ప్రా. మహ, మహా, పా. మహ-, మహా-, సం. మహత్, మహా-.
క. త. మా.

1676. **మాచిపత్రి** : ఒకానొకచెట్టు, దానియాకు (ఉ.రా. 3-201), < సం. మాచీపత్రమ్.

1677. **మాడుగు** : రూ. మాడుపు, మేడ, ఒకవిధమగు మేడ (ఆం. భా. 2-19), < ప్రా. మాడిఅం : గృహము, మాలో : ఇంటిమీదిగది, మడిఆ, పా. మాల, మాళ, దేప్రా. మాళె, సం. మాలికా.
క. మాడ, మాడి, మాడు, త. మాటమ్, మేల్మై, మ. మాడం, మాడు, తు. మాడ, కువి. మేడ, బ్రాహూఈ. మాడీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాడుపు : చూ. మాడుగ-హర్మ్యము (కు.సం. 7-114, 12-226), డాబా (ఆ.శ. 1-58, వీర. 3-156), సౌధము (ఆము. 1-52).

1678. **మాదిఁగ** : రూ. మాదిఁగి. చండాలుడు (భోజరా. 6-167, వేమ. 3-164), <సం. మాతంగ-, ప్రా. మాయంగ, మాతంగ : చండాలుడు, మాయంగీ : చండాలస్త్రీ

క. మాదిగ, మాదెగ, తు. మాదిగ (బ్రిగేల్, 137), మాదిగె (మేనర్, 531), ఒక్క సూ.ని. తప్ప తక్కిన నిఘంటువులు నిర్బిందుకముగనే ఉదాహరించినవి. వజ్ఝల వారు సైతము నిర్బిందుకరూపమునే స్వీకరించిరి.

మాదిఁగి : చూ. మాదిఁగ. 'లింగసన్నిహితుల యంగణంబులను- లింగుల కాక మాదింగులున్నారె' (పండితా. దీక్షా. 127).

1679. **మాదిరి** : రూ. మాద్రి. సదృశము, సాటి (విజయ. 1-68, రసిక. 2-97, రాధికా. 2-20), పద్ధతి (రా.వి. 5-13), ఔపమ్యము, పోలిక (ఆం.భా. 2-302), <సం. మాతృకా : మూలము, అసలు, అవంతీ. మాదా, ప్రా. మాఉఅ, మాఉక, మాదు, మా. మాదుక, శౌ. మాదు, మాదరమ్ (ద్వి. విభక్తిరూపము).

క. మాదరి, మాదిరి, మాద్రి, త. మాతిరి, మ. మాదిరి, తు. మాదరి, మాదిరి, మాద్రి.

చూ. **L. V. R. Aiyar, JOR, IX,** 70.

మాద్రి : చూ. మాదిరి. సాదృశ్యము, పోలిక (పాండు. 1-72), సమానము (కృ.శకుం.పీఠిక. 1-17).

1680. **మాని** : బ్రాహ్మణుడు, ఆర్యుడు. 'మానులకు' (ద. హిం. శా. 10, పు. 87, క్రీ.శ. 1171), 'మానికిన్' (పైడి. పు. 61, క్రీ.శ. 1153), <[1]ప్రా. మాహణ : బ్రాహ్మణుడు, మహణీ : బ్రాహ్మణి, అమాగ. మహాణ, మహాణీ, జైమహా. మహాణీ, సం. బ్రాహ్మణ-, బ్రాహ్మణీ. <[2]ప్రా. మహాణ, మహాయణ-: ఉత్తమలోకము, శ్రేష్ఠజనులు, సం. మహాజన-.

మాఖణ శబ్ద సంబంధి కానోపునని పిషెల్ పండితుని యుద్దేశము. మఖ, మాఖ, మాఖణ : యజ్ఞసంబంధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1681. **మానికము** : రత్నము, మణి (హరి. పూ. 3-176, ద్వా. 1-183), శ్రేష్ఠము (విక్ర. 2-257, నీలా. 1-15), కెంపు, పద్మరాగము (వసు. 1-2, దశా. 1-296), < ప్రా. మాణిక్కం : రత్నవిశేషము, అమాగ. మాణిక్కం, సం. మాణిక్యమ్.

క. మాణిక, మ. మాణిక్కం, తు. మాణిక.

1682. **మానికె** : పరిమాణ విశేషము (కేయూ. 2-10) 'మానికెలపడి' (ద. హిం. శా. 10, పు. 144, క్రీ. శ. 1225), < ప్రా. మాణీ, మాణిఆ, అమాగ. మాణీ, పా. మానికా : నాలుగు ద్రోణముల పరిమాణము కొలది, సం. మానికా.

1683. **మానిసి**^{1} : రూ. మనిసి, మాన్సి, మాసి. మనుష్యుడు (ఆది 6-265, ఉద్యో. 2-49, హరి. ఉ. 1-28), 'మానిసి' (పెద్ద తిప్పసముద్రము శాసనము, క్రీ. శ. 880), < ప్రా. మాణుస, మణుస, మణుస్స, మనుస్స, మాణుస్స : మనుష్యుడు, అప. మాణుస, అమాగ. మణుస్స, మనుస్స, మాణుస, అశోకప్రా. మనుస (గిర్, కాల్సీ, ధౌలీ), పా. మానుస- : మానవుడు, మ. మణుశ్శ (మృచ్ఛ), మణుశ్శక-, శౌ. మణుస్స, సం. మానుష-, మనుష్య-.

క. మనుస, మానస, మానిస, త. మనితన్, మనియన్, మనుచ్చన్, మనుటన్, మ. మనిచ్చన్ : బానిస, తు. మనుసె : మాదిగ, కొడగు. మనిసె, ఎరకల. మెనిసన్, చెంచు. మానూన్, మరియాగోండీ. మన్సె.

1684. **మానిసి**^{2} : స్త్రీ, మనుష్య స్త్రీ (విరా. 1-254, ఉ.హరి. 1-70), < ప్రా. మణుస్సీ, మాణుసీ, మాణుస్సీ : స్త్రీ, పా. మానుసీ, సం. మానుషీ.

మాన్సి : చూ. మానిసి^{1} (ప్రబంధ. 155).

1685. **మామ** : తల్లికి తోడబుట్టినవాడు (సభా. 2-174), భార్యతండ్రి (కు. సం. 1-126), భర్తతండ్రి (అర. 7-197), మామవావివాడు (దశా. 2-366), 'తమ మామ పెద్దయ్యకును' (ద. హిం. శా. 10, పు. 224, క్రీ. శ. 1268), < ప్రా. మామఅ, మామో : తల్లి సోదరుడు. పా మామకో, మామికో, సం. మామకః, మామ : జంతువులకథలలో సంబుద్ధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. మావ, త. మ. మామ, తు. మామె : తల్లి సోదరుడు, మామి : తండ్రి సోదరి, కొడగు. మావ, తొద. మామ్, కుయి. మామ, కువి. మామ, గోండీ. మామా, ఒరయాన్. మామున్ : తల్లిసోదరుడు, తండ్రి సోదరి మగడు, బ్రాహూఈ. మామా : తల్లి సోదరుడు.

1686. **మాయము** : నశించునది (కు. సం. 5-74), వంచకము (ద్రో. 4-324), అదృశ్యము (నై. 3-82), వంచనాసాధనము (హరి. ఉ. 201), కృత్రిమము (శుక. 2-525), < ప్రా. మాయా, సం. మాయా. దేశ్యమని శ. ర., తద్భవమని కాంబెల్, 455.

1687. **మారాము** : మర్మము (శుక. 2-30), సం. మర్మ-, పా. మమ్మ-, ప్రా. మమ్మ-.

1688. **మారి** : మృత్యుదేవత (విరా. 3-36, అచ్చ.రా.యు. 364), < ప్రా. మారి, మారీ : రోగవిశేషము, మృత్యుదాయక రోగము, మారణము, మృత్యువు, అమాగ. మారి, మారీ : రోగవిశేషము, సం. మారీ.

మారుపు : చూ. మారువము. మత్స్యవిశేషము (ద్వా. 1-240).

1689. **మారువము** : రూ. మారుపు, మావురము. ఎండిన తటాక గర్భములలో దొరకుచేప (ప్రబంధ. 195), < ప్రా. మారుఅ : మరుభూమి, నిర్జల ప్రాంతసంబంధి, సం. మరుః.

మారెడు : చూ. మారేడు (విజ్ఞా. 1-21).

1690. **మారేడు** : రూ. మారెడు. బిల్వవృక్షము (అను. 1-50), < ప్రా. మాలూర- : బిల్వవృక్షము, సం. మాలూర-.

1691. **మాలకరి** : దండలుగ్రుచ్చువాడు (ఉద్యో. 2-579), పుష్పదండలు అమ్మువాడు (ద్వా. 11-47), వనపాలకుడు (భోజరా. 5-192), < ప్రా. మాలాకారి, మాలాగారి : పుష్పవ్యవసాయి, పా. మాలకార- : దండలు గ్రుచ్చువాడు, పూలతోటవాడు, సం. మాలాకార. క. మాలెగార.

1692. **మాలె**[1] : వరుస, పంక్తి. మాలెగట్టు : వరుసగా నిలుచు, పంక్తిగా నేర్పడు (ద్వా. 8-27), మాలెగొలుపు (ఉదనోదయము), < ప్రా. మాలిఆ : పంక్తి, శ్రేణి, అమాగ. మాలిఆ, మాలియా, సం. మాలికా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాలె[2] : చూ. మాళిగ. హర్మ్యము (ఉ. హరి. 3-50), నేలమాలె : భూగృహము (కేయూ. 3-213, ద్వా. 1-228).

1693. **మాలె**[3] : పూలదండ (కాంబెల్, 457), < ప్రా. మాలిఅ, మాలా : పూలమాల, అమాగ. మల్ల, మాలియా, జైమహా. మాలా, పా. మాలా. మాల్య : పూలదండ, మా. శౌ. మాలా. సం. మాలికా.
క. తు. మాలె.

1694. **మాళిగ** : రూ. మాలె[2]. మిద్దెటిల్లు (ద్వి. పరమ. 468), మేడ (ప్రబంధ. 153), < ప్రా. మాడిఅ : ఇల్లు, మాలిఅ : సమూహము, సం. మాలికా.
క. మాళిగ : మిద్దెటిల్లు, మేడ, త. మాళికై, మా. మాళిగ, తు. మాల్య, మాళిగె : మేడ, పైయంతస్తు.

మావటి : చూ. మావఁతుఁడు.

మావటీ : చూ. మావఁతుఁడు (రామా. 7-38).

మావటీఁడు : చూ. మావఁతుఁడు (మార్క. 3-318).

1695. **మావఁతుఁడు** : రూ. మావటి, మావటీ, మావటీఁడు:అఘోరణుడు (భీష్మ. 1-267, శాంతి. 2-178, కేయూ. 1-29), < ప్రా. మహామత్త, మహామంత- : మావటీఁడు, శాసనప్రా. మహామత, పా. మేండ- : ఏనుగును నడుపువాడు, సం. మహామాత్ర.
క. మావటిగ, మావతిగ, మావంతిగ, మావుత, మావుత, మావుడ, త. మావుత్తన్, ఒరయాన్. మపలత్యన్. మహౌత్.

మావురము : చూ. మారువము (హంస. 4-187).

1696. **మాసము** : రెండున్నర చిన్నముల యెత్తు (కాంబెల్, 457), < ప్రా. మాస- : ధాన్యవిశేషము, అమాగ. మాస- : పప్పుధాన్యము, సం. మాషః.
క. మాసి: ఒకానొక తూనిక కొలది, అయిదుగింజలయెత్తు.

మాసి : చూ. మానిసి. వెనుకకుదిరుగనని యొట్టు పెట్టుకొని యుద్ధము సేయువాడు (ఆం. భా. 2-185)

మి-

1697. **మిటారము**: విలాసము (విజయ 1-121), యౌవనగర్వము, (ఇందు. 4-37), విలాసముగలది (కువల. 5-33), నిక్కుకలది (నీలా. 2-2 3)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనోజ్ఞమైనది (రసిక. 4-43), < ప్రా. మిట్ఠఆర- : మధురమయినది, సం. మృష్టకార-, మృష్టకర-. మిటారి : విలాసవతి (దశా. 1-164), శ్రేష్ఠురాలు (విజయ. 1-76), ఉన్నతిగలది (ఉ.రా. 6-106).

1698. **మిండఁడు** : విటుడు (దశకు. 5-59, ద్వా. 4-228), మిండటీకంబు (ఉ.హరి. 1-67), < ప్రా. మింఢ-, మేంఢ- : పురుషచిహ్నము, అమాగ. మింఢ, మేంఢ, జైమహా. మింఠ. పా. మేండ, సం. మేఢ్ర-. క. మిండ, తు. మిండ.

1699. **మిత్త** : స్నేహితుడు, శ్రేయోభిలాషి (అచ్చ.రా.యు.కాం.), < ప్రా. మిత్తో : సఖి, అమాగ. మిత్తం : మిత్రుడు, పా. మిత్తం, మిత్తో : మిత్రుడు, మిత్తగా : మైత్రి, సం. మిత్రమ్.

1700. **మిత్తి** : మృత్యుదేవత (ఆర. 1-74, పై. 5-335), మరణము (ఉద్యో. 2-82, హరి. పూ. 5-178), < సం. మృత్యుః, అమాగ. జైమహా. పా. మచ్చు, ప్రా. మచ్చు, మిచ్చు, శౌ. మిచ్చు.
క. మిత్తు, తు. మృర్తి.

1701. **మిత్తిక** : మన్ను, మృత్తిక (ఆం. భా. 2-5), < సం. మృత్తికా, పా. మత్తికా, ప్రా. మత్తిఆ, మట్టిఆ, మిత్తిఆ.

1702. **మిత్తురుఁడు** : స్నేహితుడు (అచ్చ.రా.యు. 219), < సం. మిత్రమ్.

1703. **మిథిల** : జనకుని రాజధాని (అచ్చ.రా.కిష్కిం. 51), < సం.మిథిలా: ఒకానొక నగరము, మిథిల : మిథిలా రాజ్యస్థాపకుడగు ఒక రాజు, అమాగ. ప్రా. మిహిలా. క. మితిళె.

1704. **మిరియము** : రూ. మిరెము, మిర్యము, ఒకవిధమగు సంబారు వస్తువు (ఉ. హరి. 1-75, నై. 6-180, హర. 2-120, అ. మ. క. 248), మిరియపుతీగె (ఉ. రా. 6-24) 'మిరెయాలు' (ద. హిం. శా. 10, పు. 374. క్రీ.శ. 1152) 'మిరియాలకు' (పైది.పు. 271, క్రీ.శ. 1312) < ప్రా. మిరిఅం, మరీచం, అమాగ. మిరియం, పా. మరిచ, సం. మరీచమ్, మిరికా.
క. మెణసు, మెళసు, వెళసు, త. అమిరమ్, అరిచమ్, అరిచు, మిరియమ్, మిరియల్, మ. మిళగు, ముళగు, తు. ముణచి, మెళసు, కువి. మిరుము:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిరియాలు, మిర్జి : మిరెపుకాయ, పర్జి. మీరి, ఒల్లారి. మిరియల్, ఒర యాన్. మార్చ్, మిరిచ్.

మిరెము : చూ. మిరియము (వేమ. 1-152).

మిర్యము : చూ. మిరియము (పల్నా. 106).

మీ-

1705. **మీస** : రూ. మీసము: పై పెదవిపై బుట్టు వెంట్రుకలవరుస (కు. సం. 10-101, భా.రా.యు. 867, నిర్వ. 4-39, ఆర. 6-315), < ప్రా. మస్సు, మంసు, అమాగ. మంసు, మంసూఇం, మంసూణి, జైశౌ. మస్సు, మంసుగ, మాసు, పా. మస్సు : గడ్డము, మరాఠీ. మిసీ, సం. శ్మశ్రుః.
క. మీసె, త. మీచై, పీచై, మ. మీస, తు. కొడగు. మీసె, కువి. మీసం, కొండ. మిస, కోలామీ. మీసల్ (బహువ.), ఒరయాన్. మిచీ, మిసీ, మెఛా.

మీసము : చూ. మీస (నై. 7-46, మను. 2-65).

1706. **మీసర** : మృగశీర్ష నక్షత్రము (ఆం. వాచ. 2049), < ప్రా. మిగసిర, మగసిర : నక్షత్ర విశేషము, సం. మృగశిరస్.
మ. మకయిరం.

ము-

1707. **ముగితి** : ముక్తి, మోక్షము (యయా. 2-44, వేంక., సాంబ. మాన. 7), < సం. ముక్తిః, ప్రా. ముత్తి : నిర్వాణము, మోక్షము.
క. ముకుతి, తు. ముకుతి, ముగుతి.

1708. **ముగుద** : ముద్దరాలు, ఆడుది (పండితా. పర్వత. 476, రాఘవ. 3-96, చంద్రా. 3-87), < సం. ముగ్ధా, ప్రా. ముద్ధా.
క. ముకుడు, ముగుద.

1709. **ముగుదుఁడు** : ముగ్ధుడు. 'ముగ్ధుండు ముగుదుండు' (ఆం.భా.భూ. 22), < సం. ముగ్ధః, ప్రా. ముద్ధో.

1710. **ముచ్చ** : చేష్టా విహీనత, ముచ్చముడుగు : మిక్కిలి చేష్టలు తప్పి యుండు (కు.సం. 5-70, హరి.ఉ. 8-81), < ప్రా. ముచ్ఛా :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోహము, అచేతనావస్థ, ముచ్ఛిఅ : మూర్ఛితము, అమాగ. ముచ్ఛా : సొమ్మ, పా. ముచ్ఛా, సం. మూర్ఛా.

క. ముచ్చె : మూర్ఛ, విస్మృతి.

1711. **ముంజి** : బ్రహ్మచారి ధరించెడి యొక విధమగు దర్భల మొలత్రాడు (ఉ.రా. 1-99), ముంజికాఁడు : బ్రహ్మచారి (ద్వి.హరిశ్చ.ఉ. 1438), < ప్రా. ముంజో, పా. ముంజ-, సం. ముంజీ

మ. ముఞ్జ, బ్రాహూఈ. ముంజ్-.

1712. **ముంఢ** : దాసి (కాశీ. 9-225), ధూర్తురాలు (ప్రబోధ. 3-3), విధవ (వేణు. 64), ముండమోపి : విశ్వస్త (పండితా. దీక్షా. 82), ముండరి : విటుడు (విజ్ఞా. 3-104), < ప్రా. ముండో: ఖండితము, సంన్యాసము, లేక ముంథ- : మూర్ధము, మస్తకము సం. ముండ : ముండితము, ముండిత శిరస్కుడు, ముండా : విధవ, లేక మూర్ధన్.

క. ముండ : బట్టతల, ముండితశిరము, త. ముండై : వితంతువు, తు. ముండ, ముండు, కొడగు. ముండె : వితంతువు.

1713. **ముత్తి** : మోక్షము (అచ్చ. రా. బాల. 11, నీలా. 1-118), < ప్రా. ముత్తి, అప.అమాగ.పా. ముత్తి, సం. ముక్తిః.

1714. **ముత్తియము** : చూ. ముత్తెము, ముత్యము, మౌక్తికము (పండితా. పర్వత. 31, విరా. 5-386, నై. 7-6), < ప్రా. ముత్తియం, ముత్తా, అమాగ. ముత్తా, ముత్తియం, జైమహా. మొత్తియం, పా. ముత్తకా, ముత్తా, శౌ. మొత్తియం, సం. ముక్తా, మౌక్తికమ్.

క. ముత్తు, ముత్తె, మోతి, త. ముత్తం, ముత్తు, మ. ముత్త, ముత్తు, తు. ముత్తు, కువి. ముతెమి, ఒరయాన్. ముతి.

దేశ్యము కానోపునని ఆచార్య బరో, cf. TPS, 1946, 10.

ముత్తెము : చూ. ముత్తియము (కు. సం. 4-99, 6-149, పండితా. మహి. 211).

ముత్యము : చూ. ముత్తియము (కు. సం. 6-108, నై. 6-38).

ముదు : చూ. ముద్దియ[1]. ముదుటుంగరము (సారంగ. 3-36).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1715. **ముద్ద** : అమాయకురాలు, ముద్దరాలు : ముగ్ధ (విరా. 1-103), స్త్రీ (కాశీ. 2-43), ముద్దతికము : ముగ్ధాత్వము (కేయూ. 3-223), < ప్రా. ముద్ధా, అప. ముద్ధ, అమాగ. ముద్దా, పా. ముద్ధా, సం. ముగ్ధా.

1716. **ముద్దియ**[1] : రూ. ముదు, ముద్దె. తామరపూవులోని దుద్దు, కర్ణిక (విజయ. 3-92), < ప్రా. ముద్దిఅ, ముద్దగ, ముద్దయ, ముద్దా, మోహరు, అంగ విన్యాస విశేషము, అంగుళీయకము, అప. ముద్ద : ముద్ర, అమాగ. ముద్దా, ముద్దియా : ఉంగరము, మొహరు, పా. ముద్దా, ముద్దికా : ముద్ర, సం. ముద్రా, ముద్రికా.

క. ముద్దిగె, త. మోతిరమ్, మ. ముద్దిర, మోతిరం, కొడగు. మొదిర, కుఇ. కువి. ముది.

1717. **ముద్దియ**[2] : స్త్రీ (విరా. 1-315, ఆర. 7-176, భోజరా. 5-354), ముగ్ధ (ఆం. భా. 2-105), < ప్రా. ముద్ధ : సుందరము, మోహజనకము, ముగ్ధా : ముగ్ధస్త్రీ, సం. ముగ్ధ, ముగ్ధా.

1718. **ముద్దు(డు** : రూ. మొద్ద(డు, మొద్దు. గోల, బేల (ఉ. హరి. 3-100), బుద్ధిహీనుడు (కాంబెల్, 466), < ప్రా. ముద్ధో : మూఢుడు, అవివేకి, అప., అమాగ. పా. ముద్ధ- : వివేకము లేమి.

ముద్దె : చూ. ముద్దియ[1]. పద్మ బీజకోశము, కర్ణిక (ఆం. భా. 1-224).

1719. **ములుగు** : బొక్కసము, భాండారము (భల్లా. 1, ఆ.), < ప్రా. మూలియం : మూలధనము, సం. మూలక, మౌలిక-.

1720. **ముల్లంగి** : ఒక జాతి దుంప (అను. 2-379), < ప్రా. మూలగ, మూలయ- : కందవిశేషము, శాకభేదము, అమాగ. మూలక, మూలగ, సం. మూలక-.

క. ముల్లంగి, మూలగె, మూలంగి, తు. ముల్లెంగి, మూలంగి, మూలెంగి.

1721. **ముల్లియ** : రూ. ముల్లె. మూట (బసవ. పు. 2-384), < ప్రా. ముల్లియ-, ముల్ల, మొల్లం : వెల, కిమ్మత్తు, అమాగ. ముల్లం : విలువ, ఖరీదు. జైశౌ. శౌ. ముల్లె, సం. మూల్యమ్, మూల్యక-

తు. మోళు : విలువ, కుఇ. ముల. మొల : కన్యాశుల్కము, పర్జి. మొల్ల : ఖరీదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముల్లె : మా. ముల్లియ. ముడుపు (చన్న. 1-115), ధనముమూట (వేం. మా. 3-60), ధనము (హంస. 1-210) ఆస్తియని కాంబెల్, 468.

1722. **ముసిఁడి** : ముష్టిపండు (ఉద్యో. 3-333), ముసిఁడిచెట్టు (వైజ. 3-121), < ప్రా. ముసంఢీ, మూసుంఢీ : వనస్పతి విశేషము, అమాగ. ముసంఢీ, సం. ముష్టి- (వై.దీ. 94, పురుషోత్తమ కవీయము. 111).

1723. **ముస్తె** : తుంగగడ్డ (మను. 2-7), < సం. ముస్తకం, ముస్తకా : ఒక దినుసు గడ్డి, అమాగ. మొత్థా : సువాసనగడ్డిలో ఒక రకము, ప్రా. ముత్థా, మెత్థా, మా. మోశ్చే.

క. ముస్త, ముస్తక, ముస్తి, ముస్తె, త. ముత్తక్కాచు, ముత్తై, మ. ముత్త, తు. ముస్తె.

మూ-

1724. **మూఁగ** : మూకవ్యక్తి (ఆర. 1-301, నా. పంచ. 363, సారంగ. 3-119), 'అపభ్రంశ భాషోక్తి వలన మూఁగ....' (అప్ప. 1-94), < ప్రా. మూగ- : మూక్క, అమాగ. మూఅఅ, మూయ, మూయగ, పా. మూగ, సం. మూకః.

క. మూగ : మూగవాడు, మూగి : మూకస్త్రీ, మూగు : మూకత్వము, మూంగ, త. మూంకై.

1725. **మూరితి** : ప్రతిమ, విగ్రహము, దేహము (తాళ్ల. 6, 93), < సం. మూర్తిః : స్వరూపము, దేహము, ప్రతిమ, అమాగ. ప్రా. ముత్తి : రూపము ప్రతిబింబము, దేహము.

క. మూరుతి : స్వరూపము, ఆకారము, తు. మోర్తి, మూర్తి, కుఇ. ముర్తి, పర్జి. ముంత్, ఒరయాన్. మురుత్.

1726. **మూహుతము** : శుభకాలము (నీలా. 3-78), < సం. ముహూర్తః, అమాగ. ప్రా. ముహుత్తం, ముహుత్తాగం.

తు. మోర్త : కాలము, వివాహాది శుభకార్యములకు నిర్ణయించిన కాలము, నలువదియెనిమిది నిమేషముల కాలము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1727. **మూప** : మూగతనము (వాసిష్ఠ 2-132), < ప్రా. మూఅ, సం. మూకః.

1728. **మూస** : బంగారులోనగు వానిని గరగెడి పాత్రవిశేషము (పల్నా. 43, హంస. 2-182), < ప్రా. మూసా, మూసక, మూసయ : బంగారు లోనగు ధాతువులను గరగెడి కరువు, అమాగ. మూసా : కరువు, మూసి యార- : మూసరి, కమసాలి.

క. ముసి, మూసి, మూసె, మోస, త. మూచై, మ. మూస, మోస, మూసికారి, మూసారి, తు. మూసె.

1729. **మూసిక** : నాసుక్రోవి (నీలా. 1-103), < సం. మూషికా (సూ.ని.).

మె-

మెకము : చూ. మెగము. చతుష్పాజ్జంతువు (ఆది. 6-179, శాంతి. 3-16), క్రూర జంతువు (విరా. 1-279), పులి (రాఘవ. 3-54).

1730. **మెగము** : రూ. మెకము. జింక (భా. రా. అర. 2-63), క్రూర జంతువు (వేం. పంచ. 4-238), < ప్రా. మిగ, మయో, హరిణము, పశువు, మిఅ, మిగీ, అమాగ. మఅ, మయ, మిగ, మియ, పా. మగ, మిగ : జింక, క్రూరజంతువు, మిగీ, సం. మృగః, మృగీ.

క. మిక, మిగ, మిగె, మురగ, మురగి, మురిగ, మురుగ, త. మిరుకయ్, మిరుకుయ్, మ. మెరువం, తు. మిగ, కొలామీ. మెకం, మేకం.

1731. **మెంచ** : మ్లేచ్ఛుడు (ఆం. భా. 2-290), < ప్రా. మేచ్ఛ, మిచ్ఛ, మిలిచ్ఛ, అప. అమాగ. జైమహా. శౌర. మెచ్ఛ, అమాగ. మిచ్ఛ, మిలక్ఖు, పా. మిలక్ఖ : విదేశీయుడు, అనార్యజాతి, జాతిభ్రష్ఠుడు, కొండ జాతివాడు, మిళాచ, సం. మ్లేచ్ఛ-.

క. మ్లెంఛ, తు. మ్లెంఛ : అనార్యజాతి, అపరిశుద్ధము, అనాగరికత, మ్లెంఛె : మ్లేచ్ఛుడు.

1732. **మెదడు** : మస్తిష్కము, తలయందుండు క్రొవ్వు (భీష్మ. 2-71, అను. 1-247, హరి. ఉ. 1-140, నా. పంచ. 1-97), < సం. మేదస్, ప్రా. మేఅ- : శరీరస్థిత ధాతు విశేషము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. మిదుడు, మిదుళు, మెదడు, మెదళు, మెదుళు, త. మితటు, పర్జి. మెదెక్,
కొలామీ. మితిక్, నాయికీ. మితిక్, గోండీ. మద్దుర్, మెదుర్, ఒరయాన్.
మెద్దో, మాల్తో. మెదో, బ్రాహూఈ. మజ్ ఘ్.

తె. మెదడు : - డ్ - : |
క. మెదళు : - ళ్ - : | ప్రా. ద్రా. ట్ - < సం. స్- (మేదస్.)
గోండీ. మెదుర్ : - ర్ - : |

మెదుక : మందుఁడు (పాండు. 1-74), సం. మృదుకః.
మెదుపు : మెత్తనది (పాండు. 4-16), చూ. మెదుక.
తు. మురుదు.

1733. **మెంతి** : సస్య విశేషము (హర. 2-120), మెంతాకు (హంస. 4-133), మెంతికూటువ (పైది. 1-105), < సం. మేంథికా, మేంథీ, మేంధికా.
క. మెంతె, త. వెంతియ, వెంత్తై, మ. వెందయం, తు. మెత్తె, మెంతి, మెంతె, మెంతియ.

1734. **మెయి** : భూమి (ఆది. 3-45, 4-118, శాంతి. 6-419), < ప్రా. మహీ : భూమి, సం. మహీ (సూ. ని.).

1735. **మెళవ** : కలిసి యుండుట (చంద్రా. 4-197), < ప్రా. మేలావ- : సంగమము, సం. మేల, వేలక.
ఏకాకిత్వము అని సూ. ని. యర్థ వివరణము.

మే-

1736. **మేగము** : మేఘము (వై.పారి. 118),< సం. మేఘః, అమాగ. మేఘ, మేహ, చూపై. మేఖ, పై. మేఖ, మేఘ, ప్రా. మేహ-.
క. మేగ, తు. మేగ, మేఘ.

1737. **మేఁక** : ఛాగము, అజము (నై. 6-114, ఆము. 4-34), < సం. మేషః : గొఱ్ఱె, ప్రా. మేసో.
క. మేక, మేకె, త. మేక్కై, మ. మేటం, కుఇ. మెంబి, పర్జి. మేవ, ఒల్లారి. మేగె, కోలామీ. నాయికీ. మేకె, కొండేకోర్ గదబ. మేగె, బ్రాహూఈ. మేల్హ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేడ : చూ. మాడువు. సౌధము (పండితా. మహి. 35), దేవళము (భీమ. 3-56).

1738. **మేడి** : మేడితోక (వేంక. 124, ఆం. భా. 2-232), < ప్రా. మేఢి, మేహి : పశుబంధన కాష్ఠము, ఆధార స్తంభము, అమాగ. మేఢి : పశువులను కట్టివేయుగుంజ, చిన్నగుంజ, సం. వేధిః : కళ్ళమునందు పశువులను కట్టుటకు పాతినరాయి.
క. మేటి, మేణి : మేడితోక, త.మ. మేతి.
సమీకమని ఆంధ్రనిఘంటువులు, దేశ్యమని కిట్టెల్, 1295.

1739. **మెడెము**[1] : యుద్ధము (బసవ. 6, 25), కూడిక (ఉ.రా. 3-86), < ప్రా. మేల- : సంగమం, సం. మేలః, మేలా : సభ, సమావేశము, పరిషత్తు.
బ్రాహూఈ. మేడ్, మేల్ : సభ, పరుస, సమాగమము.

1740. **మెడెము**[2] : గుదస్థానము (వి. పు. 8-371), < ప్రా. మేడ్ఢయ- సం. మేఢ్రక : పురుషుని గుహ్యావయము.

1741. **మేదావి** : బ్రహ్మచారులు మేధావిభూయాసమ్ అను మంత్రమును చెప్పుచు అగ్నికార్యాంతమందు ధరించు బొట్టు (హరి. ఉ. 10-233, రా. వి. 2-86), అగ్నికార్యభస్మము (పాండు. 4-125), < సం. మేధావి : బుద్ధిమంతుడు, ధారణశక్తికలవాడు.

1742. **మేదిరము** : మెదడు (మైరా. 3-145), < సం. మేదస్.

1743. **మేన-** : స్త్రీకి తోడబుట్టిన వాని యొక్కయు, పురుషునకు తోడబుట్టినదాని యొక్కయు, స్త్రీ పురుషులకు తండ్రి తోడబుట్టిన దాని యొక్కయు, తల్లి తోడబుట్టినవాని యొక్కయు దేహ సంబంధముకలవాడు, కలది. మేనయత్త (ఆది. 5-17), మేనమఱఁదలి (ఆది. 8-208), మేనమామ (సభా. 1-268), < ప్రా. మేహణిఅ- : తల్లి సోదరుని కొడుకు మేహుణిఆ : భార్యాసోదరి, తల్లి సోదరుని కూతురు, అమాగ. మేహుణం : అబ్రహ్మచర్యము, మిహుణం : జంట, భార్యాభర్తలు, జైమహా. మేహుణయ, జైశౌ. మేథుణ, పా. మేథున- : మిథునక్రియాసంబంధి, మైథునము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సం. మైథున- : జంట జతగూడుట, వివాహసంబంధి, మైథునసంబంధి, సంభోగానందము.

క. మైదున : భార్యసోదరుడు, సోదరిమగడు, తల్లిసోదరుని కొడుకు, తండ్రి సోదరికొడుకు, త. మిచ్చిణం, మేత్తుణం, గోండీ. మొఇదో, మొఇదోమా, మొఇదుహ్క్ : భర్త.

మరాఠీ. మేహుణ- : భార్యాభర్తలు, మేహుణా, మేహణా : బావమఱది. పూర్వపరిశీలకులు దీనిని మేను (= శరీరము)తో ముడిపెట్టుట చింత్యము.

1744. మేర : హద్దు, అవధి (కు.సం. 6-45), ప్రదేశము (విరా. 1-245), ఏర్పాటు (ఉద్యో. 3-296), పద్ధతి (నృ. 5-17), దూరము (కాశీ. 1-53), క్రమము (దశా. 2-51), ధర్మము, న్యాయము (విజయ. 2-187), 'మేరలు....' (ద.హిం.శా. 10, పు. 226, క్రీ.శ. 1269), < ప్రా. మేరా : సౌజన్యము, అమాగ. జైమహా. మేరా : సరిహద్దు, సీమ, మర్యాద, సం. మర్యా. 'మిరా' శబ్ద స్తోమహానిధి, శబ్దార్థచింతామణి కోశములలో లేదు. కాని సీమార్థకముగా మీర - శబ్దార్థ చింతామణిలో ఉట్టంకితము.

క. మేరె, త. మేలై, మ. మేర, తు. మేరె.

1745. మేరువు: ఎక్కుటకును బరువెక్కించుటకును పొడుగుగా కట్టవలె వేయించెడి యిసుక లోనగువాని దిబ్బ, సారువ (వసు. 6-64, యయా.4-81), వీణాగ్రము (చంద్రి. 2-95), < ప్రా. మేరు- : పర్వతవిశేషము, సం. మేరుః : సుమేరు పర్వతము.

క. మేరువె : సారువ.

మైనము : చూ. మయినము (నై. 6-141, హంస. 3-27).

మైల : చూ. మయిల. మాసిన చీర (ఆది. 3-135), అశౌచము (ఆను. 1-136), మడ్డి (ఆము. 6-80), మాలిన్యము (దశా. 8-220), చీకటి (హంస. 4-4), మైలపడు : కాంతిహీనమగు (అశ్వ. 1-38), మాలిన్యముపొందు (జై. 6-28), మైలసంత : మత్స్యమాంసాదులు అమ్మసంత (క్రీడా. 77).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొ-

1746. **మొకము** : రూ. మొగ, మొగము, మొవము, మోము. ముఖము (ఉ. హరి. 2-6, 4-216), మొకమెఱుక (విజయ. 2-199), మొకమోడు (దశకు. 3-12), <సం. ముఖమ్, అప. అమాగ. ముహం, నాగరఅప. ముఘుం, పా. ముఖం, పై. ముఖం, ప్రా. శౌ. ముహం.
క. ముక, మొక, మొగ, త. ముకమ్, మ. ముకం, తు. ముక, మొగ, కుఇ. ముహు, పర్జి. మొకొం, కొలామీ. మొకం, చెంచు. ము, ఒరయాన్. ముంహ.

1747. **మొకరి** : అసంబద్ధ వచనములాడు వ్యక్తి (రం. రా. సుం.) మ్రోయు నది, ధ్వనిచేయునది (హర. 7-137) మొకరితనము : వాచాలత, అసంబద్ధ వచనములాడుట (సమీర. 9-138), < సం. ముఖరమ్ : ధ్వని చేయునది, ప్రా. మోహరం : వాచాలత, మోహరో : వాచాలుడు, మోహరిఅ : మౌఖరికుడు.

1748. **మొక్కము** : వృక్షవిశేషము (ఆం. వాచ. 2100), < పా. మోక్ఖ- : వనస్పతివిశేషము, ముక్ఖ : ఒక చెట్టు, అప. ముక్ఖ-, అమాగ. మోక్ఖ- : ఒక దినుసు గడ్డి, సం. మోషః, మోషకః, ముష్క-.
క. మొక్క, మొక్కె.

1749. **మొక్కరము**[1] : నిరోధము, ఆటంకము (నా. పంచ. 1-224), గడియ మ్రాను (శుక. 2-136), < సం. ముఖరీ : కళ్లెములోని భాగము, ప్రా. మహరీ.

1750. **మొక్కరము**[2] : రూ. మొక్కలము. శౌర్యము (ప్రబంధ. 2-217), < పా. ముక్ఖరం, సం. ముష్కరమ్ : దుష్టత్వము.
మొక్కలము : చూ. మొక్కరము.[2] మోటుతనము (శల్య. 2-270), మూర్ఖత (మౌ. 112), అప్రతిహతము (శాంతి. 3-95), ఆధిక్యము (కేయూ. 3-110), ధైర్యము (ఉ. హరి. 5-87), ఉత్సాహము (కాశీ. 1-131), మొక్కలములు : ఉత్సాహవచనములు (ఆశ్వ. 2-5).
మొగ : చూ. మొకము. ద్వారము (రం. రా. ఉ. 9), అగ్రాణిముఖము (కాశీ. 1-133), మొదలు, ప్రారంభము (క్షే. 2-42), మొగజోడు :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొ ధాగ్రేసరుడు (ఉ. హరి. 4-200), మొగకట్టు : అభిముఖమగు (భీష్మ. 2-113), మొగదల : అగ్రభాగము (పద్మ. 9-183), మొగ మాడుపు : ద్వారమందలి మేడ (శా. ప. మ. 2-59).

మొగము : చూ. మొకము. వదనము (ఆది. 5-224, విక్ర. 3-80), ద్వారము (విరా. 2-253), సమ్ముఖము (ఉద్యో. 4-270), అగ్ర భాగము (భీష్మ. 1-116), ప్రధానుడు (ఆర. 7-42), నోరు (కకు. 2-90).

1751. **మొగపడము** : ముఖకవచము (కు. సం. 11-134), < సం. ముఖ పటమ్.

క. మొగవడ, మొకవాడ.

మొగసల : చూ. మొగసాల (భా. రా. అయో. 16).

1752. **మొగసాల** : రూ. మొగసల, మోసల. మోసాల, తలవాకిటి చావడి (భా. రా. కిష్కిం. 452, రం. రా. యు. 303). తలవాకిటి పంచ (హర. 2-39), < సం. ముఖశాలా.

క. మొగసాలె, తు. మొగసాలె.

1753. **మొట్టు** : తలమీద పిడికిటితో పొడుచు (చంద్రా. 3-34), మొట్లమారి : మొట్టికాయలు తిను స్వభావముగల వ్యక్తి (పైది. 4-127), < ప్రా. ముటి.- : పిడికిలి, అమాగ. పా. శౌ. ముట్ఠి-, సం. ముష్టిః .

చూ. **Bh. Krishnamurti, TVB, Item No.** 1050.

1754. **మొండి** : రూ. మొండు. చేతులు కాళ్ళు తెగిన వ్యక్తి, కాళ్ళు చేతులు లేని వ్యక్తి (భోజరా. 5-298), < ప్రా. మోండం, సం. ముండమ్.

1755. **మొండియము** : రూ. మొండెము. తల లేని దేహము, కబంధము (కకు. 4-81), < ప్రా. ముండిఅ- : ముండితము, సం. ముండితమ్.

క. మొండె, మొండెయ : తల తెగిన శరీరము.

మొండు : చూ. మొండి (రం. రా. బాల. 6).

మొండెము : చూ. మొండియము (హర. ఉ. 4-129).

మొద్దఁడు : చూ. ముద్దఁడు (సురా. 60).

మొద్దు : చూ. ముద్దఁడు. ముగ్ధ వ్యక్తి (చంద్ర. వి. 3-42).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొరకు : చూ. మోరకు. మూర్ఖుడు (వి. పు. 6-283), పరుషము (ద్వి. హరిశ్చ. ఉ. 2269), క్రూరుడు (రంగా. 2-36), మొరకు దనము (ఉ. రా. 4-291).

మొరకుఁడు : చూ. మోరకు. మూర్ఖుడు (విజ్ఞా. 2-56, ఉద్యో. 2-278).

మొర్కు : చూ. మోరకు. ఒకానొక యాటవిక జాతి (కు. సం. 6-35).

మొల్లమి : చూ. మొల్లము. ధనము (వి. పు. 7-103).

1756. **మొల్లము** : రూ. మొల్లమి. ధనము (సభా. 2-194, బసవ. పు. 316, నృ. 5-42), < ప్రా. మొల్లం. ముల్లం, ముల్లిఅం : విలువ, కిమ్మత్తు, అమాగ. ముల్లం, మొల్లం, జైమహా. మొల్లం, జైశౌ. ముల్లం, శౌ. ముల్లం, సం. మూల్యమ్, మౌల్యమ్.

తు. మోలు, కుఇ. ముల, ముల, పర్జి. మొల్ల.

మొవము : చూ. మొకము (దశా. 2-273).

మో-

1757. **మోట** : ఎడ్లనుకట్టి నీరు తోడెడు యంత్రవిశేషము (ఆం. భా. 2-293), < ప్రా. మోట్ట-,

క. మొట్టె : తోలుసంచి, మొట్టె : బంగీ, మూట.

మోము : చూ. మొకము. ముఖము (కు. సం. 5-30, విరా. 5-241, దశకు. 3-155) మోమునవ్రేలు : ఎల్లపుడు కనపడుచుండు (కర్ణ. 3-33).

1758. **మోర** : రూ. మోరము. పశ్వాదులదీర్ఘ ముఖము (భా. రా. యు. 518, సౌ. 1-176, హరి. పూ. 4-16), ముఖము (భీమ. 3-136), < ప్రా. మోహర- : ముఖసంబంధి, మరాఠీ. మోహర : ముఖము, సం. మౌఖర, మౌఖర్య.

క. మోరె, త. ముఱై, మోఱై, మ. ముకప, మోర్, తు. మోరె : ముఖము. దేశ్యమని కిట్టెల్, 1311.

1759. **మోరకము** : మూర్ఖత్వము (దశకు. 5-91, పద్మ. 10-67, నృ. 1-20), మోరకించు : మూర్ఖత నవలంబించు (వరాహ. 11-64), < సం. మూర్ఖ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1760. **మోరకు** : రూ. మొరకు, మొరకుడు, మొర్కు-, మోరకుడు. మూర్ఖుడు. < ప్రా. మురుక్ఖ-, ముక్ఖ-, అప. మురుక్ఖ-. ప్రాచ్యా. మురక్ఖ-, ముదిక్ఖ, మా.శౌ. ముక్ఖ, సం. మూర్ఖః.

క. ముక్క-, ముక్కి-, కుఇ. ముకు, కువి. ముర్కు-.

ఇది శకట రేఫ ఘటితమని సర్వలాక్షణికుల భావన. కాని నిర్ధారక ప్రయోగములు మృగ్యము. తద్భవములం దలఘురేఫములేదనుట శాస్త్రీయము. తిక్కనాదుల రచనలయందును రేఫ సాంకర్యముకలదు కావున, వారి ప్రయోగపక్కియును ఇట ప్రమాణము కానేరదు.

మోరకుడు : చూ. మోరకు (దశ. 5-91, పద్మ. 10-67).

మోరము : చూ. మోర (పార్వ. 2-168).

మోస : చూ. మోసము. ప్రమాదము (ఆను. 2-214, మార్క. 8-14), వంచన (నై. 7-192), దొంగతనము (కాశీ. 5-68), అడ్డు (నా.పంచ. 1-138), అసత్యము (ప్రబోధ. 1-21), మోసపుచ్చు (దశకు. 7-129), మోసపోవు (విరా. 5-372).

1761. **మోసము** : రూ. మోస. వంచన (కర్ణ. 3-3), అజ్ఞానము (శాంతి. 4-123), తప్పు, అపరాధము (కేయూ. 3-277), అసత్యము (ఉ.హరి. 4-40), పొరపాటు (భీమ. 3-8), అపాయము (భాగ. 7-251), అవమానము (కాశ. 3-163), < ప్రా. మోసం : వంచన, అసత్యభాషణము, అమాగ. మోస, మోసా : అసత్యము, పా. మోసం, సం. మోషః : దొంగ, దోపిడికాడు, దొంగతనము, దోపిడి, నాశనము.

క. మోస, మోసు, త. మోచమ్, మ. మోశమ్, తు. మోస.

మోసల : చూ. మొగసాల (భా.రా.బాల. 105, నిర్వ. 2-5).

మోసాల : చూ. మొగసాల (క్రీడా. పు. 52, కాశీ. 2-41).

1762. **మోహరము** : వ్యూహము, మొగ్గరము (నిర్వ. 3-13, విరా. 4-246), సేన (చిత్రభా. 7-66), సమూహము (శుక. 2-508), మోహరించు : ప్రతిఘటించు (నై. 4-23), < ప్రా. మోహరం, సం. మౌఖరి-.

క. మోహర : గుంపు, సేన.

మౌ-

1763. **మౌరి** : నాగసరమను వాద్యవిశేషము (ఆము. 4-35), < ప్రా. ముహరి-: శబ్దించునది, మ్రోయునది, సం. ముఖర-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర-

1764. **రక్కసి** : రూ. రక్కసియ, రక్కసుడు, రక్కెస, రాకాసి. రాక్షసుడు, రాక్షసి (నిర్వ. 5-21, ఉద్యో. 3-175, అను. 3-249), నైరృతుడు (ఆం. భా. 1-50), < ప్రా. రక్ఖసో, రక్ఖసీ, అప. రక్ఖసి. అమాగ. జైమహా. పా. శౌ. రక్ఖస-, రక్ఖసీ, మా. లశ్కశే, లహ్కశే, శాబరీ. లశ్క, శౌ. రంఖసి (రెడ్డిరాణి, సంపుటి 1, సంచిక. 8, 1924, పు. 236), సం. రక్షస్, రాక్షస, రాక్షసీ.

క. రక్కస, రక్కసి, రాకాసి, త. అరక్కన్, ఇరాక్కతన్, ఇరాక్కతి, ఇరాట్చచన్, ఇరాట్చచి, మ. అక్కరన్, తు. రక్కెసె, ఒరయాన్. రకస్.

రక్కసియ : చూ. రక్కసి. రాక్షసి (ఆము. 5-51).

రక్కసుఁడు : చూ. రక్కసి. రాక్షసుడు (ఆది. 1-132).

రక్కెస : చూ. రక్కసి. రాక్షసి (హరి. పూ. 5-151), గయ్యాళి, ధూర్త స్త్రీ (వేం. పంచ. 3-202), రక్కెసతాల్మి : దుస్సహమగు క్షమ (ఉద్యో. 3-118), రక్కెసమాటలు : అయుక్తవచనములు (పైది. 3-94), రక్కెస మేలంబులు : రాక్షసప్రవృత్తితో కూడిన పరిహాసములు (ఉ. హరి. 6-54).

1765. **రగడ** : ఛందో విశేషము (ల. సా. సం. 2-130), < సం. రఘటా. క. రగళె : ఛందో విశేషము, వ్యర్థవచనము. రఘటా శబ్దభవమని 'హొసగన్నడ నుడిగన్నడి', పు. 118, కిట్టెల్, 1326.

1766. **రంకు** : రూ. రాఁగ. జారత్వము (శాంతి. 2-341), రంకులగొండి : రంకుతనపు స్వభావము గలది (పండితా. పురా. 116), రంకువెలఁది (అచ్చ. రా. సుం. 3), రంకురాట్నము : జారిణి (వేణు. శ. 88), < ప్రా. రంఖోలిర : స్వైరవిహారముఁగల వ్యక్తి, అప. రంఖోలిర : విలసన శీలి, సం. రంఖ్, రంఖతి : చరించు, తిరుగు.

త. అరంకి : రంకులాడి, కువి. రంకు : జారత్వము. లంగ శబ్దభవమని పురుషోత్తమ కవీయము, 118.

1767. **రంకులరాటము** : చక్రాకారగమనముఁగల డోల < ప్రా. రంఖోల్ : గుండ్రముగా తిరుగు, కంపించు, రంఖోలియ: కంపితము, అప. రంఖోల-:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిభ్రమణము. రంఖోల + రాటము. తెలుగువారి ఉచ్చారణలో 'రంకుల రాట' మైనది. జారత్వము తోడి సంబంధము కలది యను దురర్థము వచ్చునని కాబోలు ఆధునికులు దీనిని 'రంగులరాటము' గా మార్చిరి. చూ. ఆచార్య శ్రీ కోట సుందరరామశర్మగారి వ్యాసము, కృష్ణాపత్రిక.

1768. **రంకె** : ఎద్దు మొదలగునవి చేయు ధ్వని (ద్రో. 4-171), ధ్వని (రామా. 8-242), కేక, అఱుపు (రుక్మి. 1-17), రంకెవైచు (ద్వా. 7-41), < ప్రా. రణక్కార : రణత్కారము, సం. రణతి, రణత్కార-, రంఘ్ : పలుకు. గుజరాతి. నేపాలి. రంకో : పెద్ద గంటను కొట్టిన చప్పుడు. చూ. **Turner** రంకో, 529.

క. రంకె, రెంకె, రొంకె : ఎద్దు రంకె.

దేశ్యమని కిట్టెల్, 1327.

రంగరించు : చూ. రంగలించు (చి. కి.).

1769. **రంగలించు** : రూ. రంగరించు. ద్రవ ద్రవ్యమునందు మఱియొక వస్తువును జేర్చి కలియగలుపు (చంద్రి. 4-38), < ప్రా. రంగిల్ల : రంగులుకలది, రంజనము కలది.

క. రంగళిసు.

1770. **రంగు** : విధము (పండితా. దీక్షా. 19), సొంపు (భాగ. 5-28), శుక్లాది వర్ణము (ఆము. 5-4), కాంతి (మను. 1-5), శోభ (ఉ. రా. 2-283), < ప్రా. రంగం : వర్ణము, పా. రంగ- : రంగు, సం. రంగః.

క. రంగు, మ. రంక, తు. రంగ, రంగు, బ్రాహూఈ. రంగ్.

1771. **రచ్చ**[1] : రాజమార్గము (కు.సం. 8-125), పెద్దమనుష్యులు కూర్చుండు చావడి (శాంతి. 4-117), స్థానము (చిత్రభా. 2-64), కొలువు, సభ (కళా. 3-243), సమ్మర్దము (వసు. 2-140), గోష్ఠి (హ. న. 2-31), కలకలము (పైది. 2-31), కలహము (అహ. 1-105), రచ్చసేయు : సభచేయు (ఆము. 4-111), గోష్ఠిసలుపు (శుక. 2-418), బాధించు (కువల. 4-188), రచ్చకొట్టము (అను. 2-61), రచ్చపట్టు (మను. 2-43), రచ్చయిల్లు (హర. 2-44), రచ్చరావి (తాళ్ళ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4-103), < ప్రా. రచ్ఛా : వీధి, మొగసాల, అప. అమాగ. పా. శౌ. రచ్ఛా, మా. లచ్ఛా, సం. రథ్యా.

క. రచ్చె : రగడ, కలకలము, ప్రకటించు, బయలుపఱుచు, త. ఇరచ్చై : రచ్చప్రమాను, రచ్ఛా : అంగణము, మరియాగోండీ. రఛ : ముంగిలి.

1772. **రచ్చ²** : కాపు, రక్షణము (ఘటికా. 1-128), < ప్రా. రచ్ఛా, రక్ఖా, సం. రక్షా.

1773. **రజి** : త్రాడు, రజ్జువు (వేం. పంచ 1-62), < ప్రా. రజ్జు, సం. రజ్జు.

రట్టగుడి : చూ. రడ్డి (1904 లో 348 సంఖ్య అముద్రిత శాసనము, క్రీ.శ. 650).

1774. **రట్టడము** : ధర్మశాల, సత్రము (ద. హిం.శా. 4, 1281), < ప్రా. రట్టఉడం, సం. రాష్ట్రకూటమ్.

రట్టడి¹ : చూ. రడ్డి. గ్రామాధికారి (శివ. సా. 200, అప్ప. 1-80), రట్టడికము : గ్రామాధికారము (ద. హిం. శా. 4, 1186), ఎఱియమ రట్టడికొడుకు (పైది. 10, పు. 67, క్రీ.శ. 1158).

రట్టడి² : చూ. రాటు. నింద్యము (రం. రా. కిష్కిం. 205), దుష్ట వ్యక్తి (ద్వి. హరిశ్చ. ఉ. 480) నింద (ప్రబోధ. 1-50), ఆగ్రహము (సానందో. 2-128), వ్యర్థము (శకాం. 3-73).

రట్టు : చూ. రాటు. నింద (శివరా. 3-71), అపకీర్తి (ద్వి.హరిశ్చ.పూ. 2439), అల్లరి (వరాహ. 4-19), మొఱ (పారి. 3-39), ఉపద్రవము, ఆపద (ఉ.రా. 2-309), సాహసము (హంస. 5-39).

రట్టోడి : చూ. రడ్డి.

1775. **రడ్డి** : రూ. రట్టగుడి, రట్టడి¹, రట్టోడి, రెడి, రెడ్డి. శూద్రులలో నొక తెగ, గ్రామాధికారి (పాండు. 3-75, క్రీ. శ. 1111 నుండి తెలుగు శాసనములలో నీ పదము బహువారములు ప్రయుక్తము), < ప్రా. రడ్డీ : ముఖ్యుడు, గ్రామాధికారి. రాష్ట్రకూట శబ్దమే రట్ఠఉడ, రట్ఠఊడ, రట్ఠోడ, రట్ఠోడి, రట్టాడ్డు, రట్టడ్డు, రాడ్డు, రడ్డు, రడ్డి, రెడ్డిగా మాఱినదని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొందలు. ప్రా. రట్ఠఉడ, రట్ఠఊడ: గ్రామాధికారి, సం. రాష్ట్రికూట- : రాష్ట్రాధికారి, ఇట్లే గ్రామకూట- : గ్రామాధికారి, తక్కినరూపములు ప్రాచీనార్వాచీనాంధ్ర శాసనముల యందును, సాహిత్యమునందును ప్రయుక్తము.

రట్టకుడి శబ్దము దేశ్యమనియు, దీని సంస్కృతీకరణ రూపము 'రాష్ట్రకూట' యనియు శ్రీ మల్లంపల్లి వారి తాత్పర్యము, చూ. రెడ్డి రాణి, సంపుటి 1, సంచిక 2, 1923, రట్ట, కుట్ట - యను రెండు తెగలవారి సమ్మేళనము 'రట్టకుడి' యనియు శ్రీ మల్లంపల్లివారి నిరూపణము.

క. రడ్డి, రెడ్డి : రాజు, పాలకుడు, ఒకతెగవారి పట్టపుపేరు, త. ఇరట్టి, ఇరెట్టి, మ. రట్టియర్ : తెలుగు శూద్రులలో ఒక తెగ, రెట్టియర్ రాట్-శబ్ద భవమని కిట్టెల్, సూ.ని., ద్రావిడ పదమని కులకర్ణి, cf. K. Amrita Rao, Dravidian Element in Prakrit, Ind. Anti. 1917.

1776. **రతనము** : రత్నము, మణి (రామా. 3-44, సారంగ. 3-61, దశా. 1-86), < సం. రత్నమ్, అప. రయణ, అమాగ. రత్తం, రయణం, ప్రా.పై. రయణం, మా. లదణం, లదనం, లిదణం, శౌ. రఅణం, రదణం. క. రతన, రతున, రన్న, త. అరతనమ్, ఇరణమ్, ఇరత్తినమ్.

1777. **రద్ది** : రూ. రద్దు. అల్లరి, గోల (భాగ. 2-177), గొప్పధ్వని (అని. 3-16), <సం. రఘ్-, రద్ధ-: లోబడినది, క్షతము, రద్ధిత-.

1778. **రంతు** : రతి, కామకేళి (నై. 7-151), క్రీడ, ఆట (భాగ. 6-328), కలకలము (ద్వా. 10-125), వాక్కలహము (ఆము. 6-41), మిడిసిపాటు (కళా. 3-185), రంతుకాఁడు : క్రీడాపరుడు (హరి.ఉ. 3-228), < సం. రంతవ్య, రంతి-: ఆనందము, శౌ. రందూణ-.

1779. **రంది** : ఏకచిత్తత, తత్పరత (పార్వ. 2-153), <సం. రంధి- : అణచివేయుట, లీనమయి యుండుట.

1780. **రంపము** : కట్టెలుకోయు సాధనము, క్రకచము (విరా. 5-35, హర. 7-69), < ప్రా. రంపం : కోయునది, రంప్-: కోయు, చీల్చు, సం. రఫ్-: చీల్చు, చెక్కు.
కువి. రంపొమి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1781. రంపు : కలకలము (రా.వి. 3-128), రాయిడి, ఒరపిడి (అహల్యా. 3-75), సం. రంభ-: శబ్దించుట, గర్జించుట.

క. రంబు : సద్దు, గర్జన, కొడగు. రంప : కలకలము.

రముక : చూ. రైక. (దశా. 8-124).

1782. రవ : రూ. రవ్వ. చిఱు, అల్పము (నై. 7-150), వజ్రము (హర. 5-44), ఖండము (విజయ. 1-85), అణుపు, రేణువు (5-89), సన్ననిది (చెన్న. 2-233), < ప్రా. రవ- : రేణువు, ధూళి, అప. రవ- : రేణువు, అణువు, సం. రజస్.

క. రవె, త. ఇరవై.

లవశబ్దభవమని సూ. ని.

1783. రవణ : రూ. రాణ. ఒప్పిదము (ఇందు. 4-40, భాను. 2-68), రవణించు : ఒప్పిదమగు (దశా. 7, 2, 78), రవణింపు (వైజ. 1-32), < ప్రా. రవణ- : క్రీడ, క్రీడితము, సురతము, అప. రవణ, రవణ్ణ-, పా. రమణ-, రమణక-, సం. రమణ-.

1784. రవణము : భూషణము (విరా. 3-131), కాంతి (విజయ. 1-85), సామ్యము (ఉ. రా. 4-163), < ప్రా. రవణం, రయణం: అలంకారము, అప. రవణు, సం. రచనమ్ : సృష్టి, కృతి, విన్యాసము.

1785. రవలి : రూ. రవళి, రవాళి. ధ్వని (భీమ. 1-104), < ప్రా. రవ- : శబ్దము, రవణం : ధ్వని, పా. రవ- : ధ్వని, అఱపు, రవణ- : గర్జన, సం. రవ-.

క. రవళి.

రవళి : చూ. రవలి. ధ్వని (వరాహ. 8-78, మను. 6-32), హుంకారము (రసిక. 2-77), రవళించు : ధ్వనించు (ద్వి. హరిశ్చ. పూ. 125).

రవాళి : చూ. రవలి. ధ్వని (నిరం. 4-82, చంద్రా. 2-81).

రవిక : చూ. రైక. కంచెల (నై. 6-131, విజయ. 2-92).

1786. రవణె : గంట (వాల్మీ. 3-36), < ప్రా. రవణిఆ : శబ్దించునది, రవణం : ధ్వనించుట, సం. రవణః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రవుతు : చూ. రావుతు(డు. సాది, రౌతు (ద్రో. 1-378, విక్ర. 6-78).

రవ్వ : చూ. రవ. వజ్రము (బసవ. 4-82).

1787. **రసవాళి** : ఒక జాతి చెఱకు (సమ. 1-113), ఒక జాతి యరటి (శుక. 2-37, చం.రా. 1-41), < సం. రసదాలికా : ఒక రకము చెఱకు.
క. రసదాలి, రసదాళి, రస్తాళె : ఒక దినుసు చెఱకు.

1788. **రసిక** : పుంటి చీము (కాంబెల్, 490), < సం. రసిక-: రసవంత మయిన, అమాగ. ప్రా. రసిఆ, రసియా.
క. రసిగె : పుంటిచీము.

రా-

రా : చూ. రాచ. రాకొమరుడు (నై. 2-22), రాచూలి (ద్రో. 2-322), రాతవిసి : రాజర్షి (యయా. 3-4), రాయంచ (కు.సం. 6-30).

రాకాసి : చూ. రక్కసి. రాక్షసుడు, రాక్షసి (కాశీ. 2-49, మొల్ల.బాల. 56).

1789. **రాగవు(డు** : రఘువంశోద్భవుడు (అచ్చ.రా.ఆర. 2), శ్రీరాముడు (పైడి. బాల. 192, కిష్కిం. 70), < సం. రాఘవః, ప్రా.శౌ. రాహవ-.

1790. **రాగి** : తామ్రము, పంచలోహములలోనొకటి (పండితా. పర్వత. 354, ఉ.హరి. 3-48), ఎఱుపు (సారంగ. 3-28), < సం. రక్తః (సూ.ని.) రాగః, ప్రా. రగ్గ-.

రా(గ : చూ. రంకు. ధూర్తురాలు (పి. శకుం. 3-190), ధూర్తుడు (పాండు. 4-154), ధూర్తము (సారంగ. 3-117), ఉద్ధతము (కావ్యా.సం. 1-90), జారిణి (సారంగ. 2-84), రా(గతనము (భీమ. 4-96).

1791. **రాచ** : రూ. రా. రాజసంబంధి. సమాసపూర్వావయవముగానే ఇది ప్రయుక్తము. రాచకొడుకులు (ఆది. 5-207), రాచకూతురు (ఉద్యో. 3-199), రాచగుణము (భా.రా.యు.), రాచకొలము (భీష్మ. 1-60), రాచపదవి (దశకు. 1-21), రాచపాడి (హరి.ఉ. 6-149), రాచబిడ్డ (భోజరా. 2-94), రాచమాట (విరా. 2-204), రాచలోగిలి (ద్వా. 1-223), రాచవారు (ఉద్యో. 3-46), రాచసిరి (హరి.ఉ. 2-83), < ప్రా. రాచ, రాయ, పై.చూపై. రాచా, రాచి, మా. లాయ, సం. రాజ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. అరసు, త. రచన్, ఇరాచన్, కొడగు. రాజొ, కుఇ. రాజ, కువి. రాజి : రాజ్యము.

1792. రాజు : నృపాలుడు (ఆర. 5-157, విక్ర. 3-67), 'రాజుగాఁడన్న కంబము రాయఁడు....' (యయా. 1-120), 'ఒడయఁడు దొర, రాయఁడు రాచేఁడు రాజెకిమీఁదన నరపాలసంజ్ఞలై పరఁగుచుండు....' (ఆం. భా. 2-182).

ఇది తత్సమమని బాలవ్యా. సంజ్ఞా. సూ. 10, శబ్దరత్నాకరకారుఁడు దీనిని తత్సమముగా ప్రదర్శించి, 'దీనిఁగొందఱు వైకృతముగా వాడి యున్నారు. అది చింత్యము' అని వివరించుటయు, 'రాజువైకృతంబని కొందఱందురు' అని త్రిలింగలక్షణశేషము (సంజ్ఞా. సూ. 6) న సూత్రీకరించుటయు పరస్పరవిరుద్ధములు. దీనిస్థితి వివాదగ్రస్తము. వైకృతమనిచో ఖగరాజు, మృగరాజు ఇత్యాదులగతికములగుట తప్పదు. మఱి తెలగనార్యుని ప్రయోగము ప్రమాణమా ? ప్రమాదమా ? రాజు శబ్దము వైకృతమనక తప్పదని కుమారదేవపండితీయము.

1793. రాటనము : రాట్నము. చెఱకుగానుగ (కు. సం. 11-167), నీరు తోడెడి యంత్రము (బసవ. పు. 238), గానుగ (మార్క. 2-68), < ప్రా. రహట్ట, అరహట్ట, అప. అమాగ. రహట్ట-, జైమహా. అరహట్ట-, పా. అరఘట్ట-, సం. అరఘట్ట-.

క. రట్ట, రట్ణ, రట్టె, రహాట, రాటణ, రాటళ, రాటవాణ, రాటవాళ, రాటాణ, రాటాళ, రాటె, త. ఇరాట్టినమ్, మ. రాట్టె, ఒరయాన్. రహ్టా.

1794. రాటము : మల్లబంధవిశేషము (ప్రబంధ. 790), < ప్రా. రట్ఠం, సం. రాష్ట్రిమ్ : పీడించుట.

1795. రాటు : రూ. రట్టడి[2], రట్టు. ఉపద్రవము, శ్రమము, రాట్పడు : శ్రమనొందు (కాశీ. 4-210), < ప్రా. రట్ఠిఆ, సం. రాష్ట్రి- : బాధ, ఆర్తి, రాజ్యోపద్రవము.

రాట్నము : చూ. రాటనము. జలయంత్రవిశేషము (ద్వా. 6-70), చెఱకుగానుగ (ఆము. 4-152), నూలువడుకు యంత్రము (శుక. 2-420), ప్రత్తిని దూదిచేయు యంత్రము (ఉ. హరిశ్చ. 4-24).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాణ : చూ. రవణ. ఆధిక్యము (భా. రా. బాల. 687), గానమాధుర్యము (ప్రభా. 3-114), అనురాగము (కళా. 6-212), కుతూహలము (రాఘవ. 2-19), ఆసక్తి (పరమ. 3-145).

1796. రాణి : భార్య (మను. 1-5), రాణివాసము : రాజుభార్య (భీమ. 3-95) భార్య (పాంచా. 5-10), అంతఃపురము (ఉ. రా. 3-186), రాణివాసి : అంతఃపురస్త్రీ (వేం. పంచ. 1-249), < ప్రా. రాణీ, రణ్ణీ, రాణిఆ, అప. రానీ, రాయణీ, అమాగ. రాణీ, పా. రఞ్ఞ, సం. రాజ్ఞీ.
క. రాణి, త. ఇరాణి, మ. తు. రాణి, కువి. రాని.

1797. రాణువ : సేన (సారంగ. 3-161), పరివారము (మల్లపు. 1-25), < ప్రా. రాణయ, రాణ్ణో, రాఇణో : రాజసంబంధి, రాణో : రాజు, సం. రాజన్.
క. రాణువె : సేన, ఆయుధబలము, త. ఇరాణువమ్, సేన, మ. రాణువం: సైన్యము.

1798. రాతిరి : రూ. రేతిరి. రేయి, నిశి (ఆది. 6-160, శాంతి. 3-307, కేయూ. 3-239), < సం. రాత్రిః, రాత్రీ, అమాగ. రత్త, రత్తి, రాతి. రాఈ, రాయం, పా. రత్తి, ప్రా. రత్తి, మా. లత్తి, శౌ. రత్తి (మృచ్ఛ), రాదీ. త. ఇరాత్తిరి.

1799. రాయఁడు : ప్రభువు, రాజు (మను. 5-47, నీలా. 2-58), < ప్రా. రాయ, రాఅ, అప. అమాగ. రాయ, జైమహా. రాయా, శౌ. రాఅ. సం. రాజ-.
క. రాయ, తు. అరయన్, అఱైయన్, ఇరాయన్, ఇరాయర్, మ. రాయర్, తు. రాయ, రాయె.

1800. రాయబారము : దూతకృత్యము (నై. 3-76, కాశీ. 6-217), రాయబారి : దూత (కు.సం. 10-123, నా.పంచ. 3-35), < ప్రా. రాయభార-, సం. రాజభారః.
తు. రాయభారి. కువి. రాయభేరి.

1801. రాయసము : రాచఠీవి (దశా. 1-98, ఇందు. 1-145), < ప్రా. రాయసం : రజోగుణప్రధానము, సం. రాజస-.
రావుతు : చూ. రావుతుఁడు (భీమ. 1-2).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1802. **రావుతుఁడు** : రూ. రవుతు, రావుతు, రాపుత్తు, రాహుతుఁడు, రాహుత్తుఁడు, రౌతు. సాది (నిర్వ. 1-42, భీష్మ. 1-267), < ప్రా. రాఉత్తో, రాయఉత్తో : రాజపుత్రుడు, క్షత్రియుడు, శూరుడు, అప. రాఅఉత్తు, పా. రాజపుత్తో, మా. లాఉత్త-, (శకున్త.). శౌ. రాఅఉత్తో, సం. రాజపుత్రః.

క. రావుత, రాౌత, రాహుత : అశ్వారోహకుడు, సేనాని, రావుతికె : అశ్వారోహకధర్మము, త. ఇరావుత్తమ్, మ. రావుత్తన్ : ఉత్తర దేశీయుడగు ముస్లిము, తు. రావుతె : సాహిణి.

రాజదూత శబ్ద భవమని కొందరు Woolner, Introduction to Prakrit, 178, TL. 325.

రావుత్తు : చూ. రావుతుఁడు (పాండు. 4-51).

1803. రాసి : పుంజము, కుప్ప (ఆది. 6-92, పండితా. మహి. 39), మొత్తము (ద్వి. హరిశ్చ. ఉ. 2524), మేషాదిరాశి (శ.ర.), < ప్రా. రాసి : కుప్ప, గుంపు, మేషాది ద్వాదశరాశి, అప. అమాగ. జైమహా. పా. రాసి, మా. లాశి (మృచ్ఛ.), శాకారి. లాశి : రాసి, శౌ. రాసి, సం. రాశిః : గుంపు, మొత్తము, మేషాదిరాశి.

క. రాసి : ప్రోవు, త. ఇరాచి : మొత్తము, గుంపు, ద్వాదశరాశి, కువి. రాసి : సేనలు.

"రశ్మి - రాశి - పరదేశి - పేశి" ఇత్యాది శవర్ణ పూర్వకేకారాంతములకు బహువచనంబు చేర్చునపుడు వాని శవర్ణంబు సవర్ణంబగు. ఉదా. రస్ములు - రాసులు - పరదేసులు - పేసులు" (బా. గు. ప్ర., తత్స. సూ. 45 టీక-) ఇవి తత్సమములు కావని వజ్ఝల వారి వాదము (ఆం. వ్యా. సం. సర్వ. 543).

రాహుతుఁడు : చూ. రావుతుఁడు (విక్ర. 4-53).

రాహుత్తుఁడు : చూ. రావుతుడు (శ్రీనా. చాటువు).

రి-

1804. రిక్క : నక్షత్రము (భా. రా. యు. 354, నై. 8-161), 'ఋషము నకు రిక్క....' కూచిమంచి తిమ్మన (సర్వ. ల. సా. సం. 1-35),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రిక్కలదొర : చంద్రుడు (రా. వి. 3-65), రిక్కరాయఁడు (వసు. 1-80), < ప్రా. రిక్ఖ, రిచ్ఛ, అప. రుక్ఖ-, అమాగ. జైమహా. శౌ. రిక్ఖ-, అమాగ. శౌ. రిచ్ఛ, పా. ఇక్క, రుక్ఖ- : ఎలుగుబంటి, నక్షత్రము, సం. ఋక్షమ్. బాహ్లా. రిఛ్ : ఎలుగుబంటి.

1805. **రింగులు** : వస్త్రపు కుచ్చెళ్లు (రామా. 2-110, ప్రబంధ. 802), < ప్రా. రింగిలం : తాబేలువలె చేతులను ముడుచుట, సం. రింగిత.

1806. **రిత్త**: రూ. రుత్త. శూన్యము(కు.సం. 5-155, ఆను. 1-136), అబద్ధోక్తి (ఉద్యో. 2-193), ఇతరమైనది (భా. రా. యు. 876), నిష్కారణము (విక్ర. 2-182), కల్ల (నై. 8-70), వ్యర్థత (పైది. 7-183), రిత్త మాటు (కు. సం. 4-28), రిత్తమాట (ద్రో. 4-260), రిత్తవోవు (విరా. 5-23), < ప్రా. రిత్త- : శూన్యము, అభావము, అమాగ. పా. రిత్త-, పా. రిత్తకో, సం. రిక్తః.

1807. **రింబ** : రూ. రిమ్మ. ఉన్మాదము (ఆం. భా. 1-136), సం. రిఫ్.
రిమ్మ : చూ. రింబ. తిక, ఉన్మాదము (శుక. 2-453), రిమ్మలుగొను : ఉన్మాదమునొందు (భాగ. 10, పూ. 904), రిమ్మవట్టు : చిమ్మెక్కు (జై. 5-76).

1808. **రివఖ** : ఉపశాఖ, రెమ్మ (భోజరా. 4-23), < సం. రేవటః : వెదురు.

రు-

1809. **రుంజ** : చర్మవాద్య విశేషము, డంగురము (పల్నా. 4, ఆం. భా. 1-128), రుంజకాఁడు : రుంజవాయించుచు కమసాలులను యాచించునొక జాతివాడు (రామలిం. 23), < ప్రా. రుంజియం : ధ్వని, గర్జన.

1810. **రుటము** : రూఢము (రా.వి. 3-106), దృఢము, బలాఢ్యము (చం. రా. 5-62), దార్ఢ్యము (సుదంతా. 4-60), తీక్ష్ణము (ఆం. భా. 1-84), < ప్రా. రుట్ఠ- : రోషయుక్తము, సం. రుష్టమ్ : కోపించుట, దూషించుట.

రుత్త : చూ. రిత్త. వట్టిది (ఆం. భా. 3-15).

రుదురక్క : చూ. రుసురాక (శుక. 3-91, అచ్చ. రా. ఆర. 53).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1811. **రుదురాక** : రూ. రుదురక్క. రుద్రాక్షపు పూస (ఆము. 4-46, అహ. 3-5, పార్వ. 4-21), < ప్రా. రుద్దక్ష, వృక్షవిశేషము, సం. రుద్రాక్షః. క. ఉరుత్తిరాక్కమ్, ఉరుత్తిరాట్చమ్.

1812. **రుదురాచ్చ** : రుద్రాక్షపు పూస (హంస. 5-99), < సం. రుద్రాక్షః.

1813. **రువాణము** : చక్కనిది, సుందరము (విజయ. 2-21. చంద్రా. 2-60), < ప్రా. రూవణం-, సం. రూపణమ్ : ఆలంకారిక రచన, మనోజ్ఞమగు వర్ణము.

1814. **రువారము** : సవిలాసము (విక్ర. 8-8). సుందరము (చంద్ర. 4-72), ఇంపు (ఇందు. 2-55), ఒయ్యారము (శుక. 2-97), < ప్రా. రూఆర- : శిల్పి, సం. రూపకారః : శిల్పి.

క. రూవార, రూవారి : శిల్పి.

1815. **రువ్వము** : రూ. రువ్వు. ఆవృత్తి, తడవ (హరి. ఉ. 10. 283, 284), < ప్రా. రూవం, రుఅం : ఆకృతి, సౌందర్యము, శుక్లాదివర్ణము, మూర్తి, స్వభావము, సంఖ్యావాచకము, సం. రూపమ్.

రువ్వు : చూ. రువ్వము. ఆవృత్తి (హరి. ఉ. 19-284), రువ్విచ్చు : వర్లెవేయు (కళా. 4-42, ద్వి. పరమ. 127).

1816. **రుసి** : ఋషి (భీమ. 2-12), < సం. ఋషిః, అప. ఇసి, అమాగ. జైమహా. ప్రా. శౌ. రిసి, పా. ప్రా. శౌ. ఇసి, మా. లిశి.

క. రిసి, రుసి, త. ఇరుటి, మ. ఇరిసి, తు. రుశి, రుషి.

రూ-

1817. **రూక** : ఒకానొక నాణెము (ఆది. 6-268, నిరం. 2-123), < సం. రుక్మ- (రా. వ్యా. 185, సూ. ని.).

1818. **రూఢి** : స్థైర్యము (ఆది. 1-69, 8-156, బసవ. పు. 441, 598, మార్క. 2-20), ప్రసిద్ధి (ఆశ్వ. 1-168, దశా. 1-119), నిశ్చయము (ద్వి. హరిశ్చ. ఉ. 2481), < ప్రా. రూఢి : ప్రసిద్ధి, పరంపరాగతము, సంప్రదాయము, సం. రూఢిః.

క. రూఢి, త. ఉరూటి, తు. రూఢి : సంప్రదాయము, వాడుక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1819. **రూపు** : ఆకారము (ఆది. 1-137, కు. సం. 5-118), స్థితి (ఆది. 4-30), విధము, రీతి (ఆది. 6-141), సత్యము (ఉద్యో. 4-209), శరీరము (ద్రో. 4-70), సౌందర్యము (హరి. ఉ. 3-96), కన్నెపిల్ల మెడలో గట్టిన బంగారు నాణెము (వసు. 2-55), < సం. రూపమ్, అప. రూఅ, అమాగ. రూయ, రూవ, పా. రూపం, ప్రా. రూఅం, రూవం, శౌ. రూవం (మృచ్ఛ.).

క. రూపు, రూవు, త. ఉరుప్పు, ఉరువమ్, ఉరువు, ఉరూపమ్, తు. రూపు. 'చిత్ర రూపుల భంగి' (ఉద్యో. 4-116), 'బహురూపులు' (బసవ. 515) మొదలగు కవి ప్రయోగములనుబట్టి సిద్ధ సమాస ఘటితమగు 'రూపు'ను తద్భవమనుట సరికాదనియు సంస్కృత సమ మనక తీరదనియు వజ్ఝలవారి వాదము. 'వెన్ను నిమాఱుటరూపై' (యయా. 3-5) వంటి ప్రయోగములు అచ్చతెలుగు రచనల ప్రసిద్ధము.

తద్భవమని కిట్టెల్, 1345.

రె-

రె : చూ. రే. (ఉ.రా. 6-135).

రెడి : చూ. రడ్డి. రెడిసాని : రెడ్డిభార్య (వేం. పంచ. 4-453).

రెడ్డి : చూ. రడ్డి. కాపులలో నొకతెగ, గ్రామాధికారి (కాశీ. 1-24, ఆము. 4-134), 'ఎఱపురెడ్డి....' (ద.హిం.శా. 10, పు. 142, క్రీ.శ. 1225), 'సిలపరెడ్డి....' (పైవి. పు. 169, క్రీ. శ. 1250). క్రీ. శ. పదుమూడవు శతాబ్దికి పూర్వము 'రెడ్డి' కనపట్టదు.

1820. **రెబ్బ** : సంహరించు, చంపు (బహు. 1-20, 1-55), < ప్రా. రేభో : దుష్టుడు, అధముడు, నీచుడు, క్రూరుడు, నిర్దయుడు, దరిద్రుడు.

రే-

1821. **రే** : రూ. రె. సంతాపాద్యర్థకముల కనుప్రయుక్తమగు అవ్యయము. ప్రశంసార్థకము (ఆను. 1-223), సంతాపార్థకము (దశకు. 3-48), < ప్రా. రే : పరిహాసాక్షేపాదులను సూచించు అవ్యయము, సం. రే.

1822. **రేక** : నిరంతరపంక్తి (హర. 6-45), సౌందర్యము (ఘటికా. 2-87), గీఱ, గీత (కకు. 3-35), నాట్యగతి భేదము (ప్రబంధ. 108), విధము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రీతి (పైడి. 788), విలాసము (శుక. 2-117), < సం. రేఖా : గీఱ, గీత, వరుస, అప. అమాగ. పా. ప్రా. రేహా : పంక్తి, శ్రేణి, గీత, గీఱ. క. రేకె, ర. ఏకై, ఇరేకై, తు. రేకె.

1823. **రేణము** : మిక్కిలి చిన్నదూడ పేడ (హరి.పూ. 5-142), < ప్రా. రేణి : బురద.

రేతిరి : చూ. రాతిరి. రాత్రి, నిసి (వేం.పంచ. 3-271, శేష. 3-256).

1824. **రేసు** : వాజ్యము, మిష (వేం.పంచ. 1-713), < ప్రా. రేసమ్మి, రేసిమ్మి : నిమిత్తము, కారణము.

రై-

1825. **రైక** : రూ. రయిక, రవిక. కంచుకము (ఉ.రా. 6-131, పార్వ. 3-53), < ప్రా. రయక, కూర్చబడినది, కూర్చుట, సం. రచ్, రచన-

రొ-

1826. **రొక్కము** : చేతిపెల (కు.సం. 8-143), ధనము (ఉ.హరిశ్చ. 1-72), వేశ్యాభృతి (సుమతి.శ., ఆం.భా. 2-303), < సం. రోకః : ధనము. క. రొక్క, త. రొక్కమ్, మ. రొక్కం : నగదుడబ్బు, తు. రొక్క, కువి. రొకొమి.

1827. **రొట్టియ** : ఒకానొక భక్ష్యము (ఆం.వాచ. 2185), < ప్రా. రొట్టయ, రొట్ట, రొట్టగ : తండులపిష్టము, రొట్టె, రుట్టియ : రొట్టె-, అమాగ. రొట్ట : పిండి, సం. రోటికా, రోటీ.

క.మ.తు. రొట్టి, కువి. రుటి, రొటె.

1828. **రొద** : ధ్వని (మను. 1-3, ఆము. 3-23), కలకలము (ఆము. 1-74, యయా. 3-55, విజయ. 2-179), చింత (రసిక. 3-152, రాధికా. 4-44), రొదవోవు : ధ్వనించు (వేం. పంచ. 1-95), < శౌ. రుదం, పా. రుతం, రుదం, ప్రా. రుఅం : ధ్వని, సం. రుతా.

క. రుత : పక్ష్యాదులధ్వని

దేశ్యమని **DED**, 557.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1829. **రొప్పు** : అధిక శ్వాసము, వగరుపు (ఆం. భా. 2-127), < ప్రా. రుప్పణ- : విసుగు, ఆయాసము, శ్రమ, పా. రుప్పణం : బాధ, అలయిక, రుప్పతి : అలసటనందు, సం. రోప-, రోపణ- : నొప్పిచే బాధపడుట, ఉపద్రవము.

1830. **రొమ్ము** : వక్షము (ఆది. 2-48, కు. సం. 11-52), < ప్రా. ఉరం, సం. ఉరః.

రో-

రో : చూ. రోయి. వేశ్యకిచ్చెడు శుల్కము (విజ్ఞా. 2-109), తాకట్టు (పైది. 3-92).

1831. **రోయి** : రూ. రో. జూదమునందొడ్డెడు పందెపు ధనము (ఆర. 2-221), వేశ్య కిచ్చెడు శుల్కము (కు. సం. 8-123), కుదువ, తాకట్టు (విజ్ఞా. 3-64), చేబదులు (పైది. 3-69), రోయి పెలఁది : వేశ్య (పాండు. 3-11), < సం. రా, రై : సంపద, డబ్బు, విలువ.

1832. **రోయిని** : ఒకానొక నక్షత్రము (ఆం. వాచ. 2189), < ప్రా. రోహిణీ, అమాగ. సం. రోహిణీ.

త. ఉరోని, ఉరోకణి, ఉరోకిణ : రోహిణీ నక్షత్రము.

1833. **రోసము** : కోపము (ద్రో. 1-177, దశకు. 4-103, హరి. ఉ. 8-217), రోసించు : రోషపడు (విక్ర. 4-109), < ప్రా. రోస- : క్రోధము, అమాగ. పా. రోస-, మా. లోశ-, సం. రోషః.

క. రోస, త. ఉరోచమ్, ఉరోటమ్, ఒరయాన్. రోస్.

రౌ-

రౌతు : చూ. రావుతుఁడు (పల్నా. 29, ఆము. 4-31).

ల-

లకుమ: చూ. లక్కుమ. వ్యక్తి నామవాచకము. లకుమయ : ఒక సేనాని పేరు (నిర్వ. 1-33).

1834. **లక్క** : జతువు, ఒకానొక చెట్టు బంక (ఆది. 6-157), లాక్షారసము (ఆము. 5-34), లక్కయిల్లు (ఆది. 3-14), లక్కబొమ్మ (కు. సం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2-45), లక్కాకు : స్త్రీలు చెవులందు ధరించెడి లక్కపూసిన తాటాకు (రుక్మాం. 4-89), < ప్రా. లక్ఖ, లక్ఖా, అప. లక్ఖ, అమాగ. లక్ఖ, లక్ఖా, పా. లాఖా, మా. లశ్కా, సం. లాక్షా.

క. అరగు, త. మ. అరక్కు, త. ఇలాక్కై, తు. అరకు, అరగు, ఒరయాన్. లాహీ, లహీ, బ్రాహూఈ. లాక్.

సంస్కృత లాక్షా శబ్దము 'రాక్షా' కు వికృతి యని కొందఱు, **Ind, Anti. VIII**, 1879, p. 110; 'లాక్షా', 'రాక్షా' కు మాండలికమని కొందఱు, **Manfred Mayrhofer, Ind. Linguistics, XII, p.** 19.

1835. **లక్కనము** : వ్యాకరణాది శాస్త్రము (కవిసర్ప. 1ఆ), గుఱుతు (శ. ర., బ్రౌ.), < ప్రా. లక్ఖణం : వ్యాకరణ శాస్త్రము, హేతువు, గుర్తు, అప. లక్ఖణ-, లక్ఖణా : శుభ చిహ్నము, అమాగ. పా. లక్ఖణం : గుర్తు, శుభచిహ్నము, సం. లక్షణమ్ : గుర్తు, సంకేతము, గుణము, నిర్వచనము, ఆకృతి, రీతి.

క. లక్కణ, త. ఇలక్కణమ్, ఇలచ్చణమ్ : నిర్వచనము, గుణము, గుర్తు, వ్యాకరణాది శాస్త్రము, ఇలక్కణి : వ్యాకర్త, మ. ఇలక్కణం : గుర్తు, లక్షణము, వ్యాకరణము.

1836. **లక్కమ** : రూ. లకుమ. వ్యక్తి నామము. లక్కమాంబ (కావ్యా. చూ. 1-4, భోజరా. 1-15), లక్కమాంబిక (నై. 1-26), < పా. లక్ఖమ-, పా. లక్ఖీ : లక్ష్మి, సం. లక్ష్మీ.

క. లకుమి : సంపద, అదృష్టము, ఆనందము, లక్ష్మీదేవి, లక్కి, త. ఇలక్కుమి, ఇలట్చుమి, తు. లక్కిమి, కువి. లక్కివరదినా : లక్ష్మి వారము.

1837. **లక్కుమనుఁడు** : రూ. లక్కుముఁడు. లక్ష్మణుడు, సౌమిత్రి (అచ్చ. రా. అయో. 81), < ప్రా. లక్ఖణ, లక్ఖమణ, లఖమణ : శ్రీరాముని భ్రాతయగు లక్ష్మణుడు, ఒకానొక జైనముని, అమాగ. లక్ఖణ-: దశరథ పుత్త్రుడు, జైమహా. లక్ఖణో, శౌ. లక్ఖణ (ఉత్తరరా.), సం. లక్ష్మణః.
క. లకుమణ, త. ఇలక్కుమణన్, ఇలక్కుమన్, ఇలక్కువన్, మ. ఇలక్కణన్.

లక్కుముఁడు : చూ. లక్కుమనుఁడు (ఆం. భా.).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1838. **లగనము** : సుముహూర్తము, లగ్నము (కావ్యా. చూ. 2-32, యయా. 4-101, నీలా. 3-80), మేషాదిరాశి (అచ్చ. రా. బాల. 84), < సం. లగ్న- : మేషాదిరాశుల ఉదయము, అమాగ. లగ్గ : మేషాదిరాశులలో సూర్యప్రవేశము, పా. లగనం, లగ్గనం, ప్రా. లగ్గం : లగ్నము.

క. లగున, త. ఇలక్కినమ్, తు. లగన, ఒరయాన్. లగన్ : నిర్ణీతమగు శుభముహూర్తము.

1839. **లగువు**[1] : దాట, గంతు (ఆం. వాచ. 2204), < సం. లఘుః (సూ.ని.).

1840. **లగువు**[2] : చులుకనిది, లఘువు, చులుకుదనము (భాగ. 10, ఉ. 896), < సం. లఘు- : అమాగ. లహు : చిన్న, అల్పము, హ్రస్వము, శీఘ్రత, పా. లఘు, ప్రా. లహు, శౌ. లహు-.

క. లగు : తేలిక, శీఘ్రముగా, త. ఇలకు, తు. లగు.

1841. **లగ్గ** : ముట్టడి (నిర్వ. 4-54), ముట్టడించి కోట నెగబ్రాకుట (పి. శకుం. 3-225), లగ్గపట్టు : ముట్టడించి కోటనెక్కు (భా. రా. యు. 1642), < ప్రా. లగ్గ- : సంసక్తము, సంబద్ధము, లంఘణం, అతిక్రమించుట, సం. లగ్న-, లంఘన-.

క. లగ్గె : ముట్టడిలో ప్రాకారలంఘనము, త. ఇలంకి : లంఘించుట, దాటుట.

లంఘశబ్దభవమని కిట్టెల్, 1353.

1842. **లగ్గము** : లగ్నము (సూ. ని.), < ప్రా. లగ్గం : మేషాది రాశ్యుదయము, అప. లగ్గ-, అమాగ. పా. శౌ. లగ్గం, సం. లగ్నమ్.

క. లగ్గె : మేషాదిరాశ్యుదయము.

1843. **లగ్గు** : మేలు, క్షేమము (ఆది. 7-23), శ్రాద్ధము (భీమ. 4-83), < ప్రా. లగ్గ- : శుభకాలము, సం. లగ్నమ్ : శుభప్రదమయినది, శుభ ముహూర్తము.

1844. **లంకణము** : జ్వరాదులచే చేసెడి ఉపవాసము (వై. దీ. 99), < ప్రా. లంఘణం : అభోజనము, ఉపవాసము, లంఘ- : అభోజనముండు-, సం. లంఘనమ్ : ఉపవాసము, ఆకలి, ఉపవాస విధానము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త. ఇలంకనమ్ : ఉపవాసము, బ్రాహూఈ. లంగడ్ : పస్తుండుట, లంగడీ : పస్తు.

లంకించు : లంకెవేయు (శాంతి. 4-40), దొరకించుకొను (ఉ. హరి. 3-62), తగులు, ఆసక్తమగు (భీమ. 3-162), ధరించు (ద్వి. పరమ. 55), లంకించుకొను : ఉపాయముచే స్వాధీనపఱుచుకొను (కళా. 3-268) చూ. లంకియ.

1845. **లంకియ** : రూ. లంకె. రెంటిని కూడగట్టిన కట్టు (శాంతి. 4-40), < సం. లంగః : సంగమము.

లంకె : చూ. లంకియ. రెంటిని కూడగట్టినకట్టు (పి. శకుం. 4-96), సంగమము (భాగ. 9-418), తగులము (ప్రబోధ. 5-14), కూడిక (వైజ. 3-80).

1846. **లంగ** : దాటు, లంఘనము (చంద్రా. 2-122), < ప్రా. లంఘ- : దాటుట, పా. లంఘక్- : గడసాదనకాడు, సం. లంఘా.

1847. **లంగిణి** : ఒకవిధమగు కళ్లెము (ఉ.హరి. 4-213), < సం. లంఖనీ : కళ్లెము యొక్క భాగము.

1848. **లచ్చ** : ఒక సంఖ్య, నూఱువేలు (వైజ. 2-86), < ప్రా. లచ్ఛ, లక్ఖ- : నూఱువేలు, అమాగ. జైమహా. పా. లక్ఖ-, మా. లశ్కం, సం. లక్ష-.

త. ఇలక్కమ్, ఇలట్చమ్, : లక్ష, తు. లచ్చ.

లచ్చన : చూ. లచ్చనము. గుఱుతు (ద్వి. పరమ. 319).

1849. **లచ్చనము** : రూ. లచ్చన. వ్యాకరణాది శాస్త్రము (కవిజనా. అవ తారిక. 4), శుభచిహ్నము (సుదంతా. 1-64), చిహ్నము (ధరాత్మజా. 4-9), < ప్రా. లచ్ఛణం : గుఱుతు, వస్తుస్వరూపము, వ్యాకరణాదిక సూత్రము, అమాగ. లచ్ఛణం : చిహ్నము, సం. లక్షణమ్.

క. లచ్చణ, త. ఇలట్చణమ్, తు. లచ్చణ, ఒరయాన్. లఛన్.

లాంఛన శబ్ద భవమని అప్పకవి (అప్ప. 1-99).

1850. **లచ్చి** : లక్ష్మి, విష్ణుపత్ని (ఆర. 2-116, ఆం. భా. భూ. 21, ద్వా. 2-121), సంపద (ఉద్యో. 1-242, భాగ. 10, పూ. 328), శోభ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(హంస. 2-221), రాలచ్చి (నిర్వ. 9-83), లచ్చికోడలు : రతి (ఉ.రా. 4-156), సరస్వతి (ఆం. భా. 1-42), లచ్చిచనుదోయి (భీమ. 4-127), < ప్రా. లచ్ఛీ : విష్ణుపత్ని, సంపద, వైభవము, కాంతి, ముత్యము, శోభ, అప. లచ్ఛీ, అమాగ. జైమహా. జైశౌ. పై. శౌ. లచ్ఛీ, సం. లక్ష్మీ.

క. లచ్చి త. ఇలక్కుమి, ఇలట్చుమి, ఎచ్చి, లెక్షుమి, లెచ్చి, తు. లక్కిమి, లచ్చిమి, ఒరయాన్. లఛ్మీ : గోధనము.

1851. **లజ్జ** : సిగ్గు, మందాక్షము (ఆది. 3-38, కు. సం. 7-69, నిర్వ. 8-32), < ప్రా. లజ్జా, అప. అమాగ. శౌ. లజ్జ, పా. లజ్జా, మా. లయ్జ్జ, సం. లజ్జా.

క. లజ్జె, త. ఇలచ్చై, మ. లజ్జ, లెజ్జ, తు. లజ్జ, లజ్జె, కుఇ. లజ, లజ్జ, కువి. లజ్జ, ఒరయాన్. లజ్జే, బ్రాహూఈ. లజ్, లజ్జీ.

1852. **లంచము** : తన పనిని చక్కబెట్టుటకై యొకనికి రహస్యముగా నిచ్చు ధనము (ఉద్యో. 3-159. దశకు. 5-65), లంచమువెట్టు (కేయూ. 3-124), < ప్రా. లంచా, అమాగ. లంచా, పా. లంచ- : బహుమతి, లంచము, సం. లంచా.

క. లంచ, లంచె, త. ఇలంచమ్, తు. లంచ, కువి. లంజొమి.

1853. **లంజియ** : రూ. లంజె. వెలయాలు, వేశ్య (కు. సం. 8-139, నిర్వ. 6-72, దశకు. 5-12), < ప్రా. లంజిఆ : వారకాంత, అప. లంజిఅ : దాసి, సం. లంజికా.

క. లంజె : రంకుటాలు.

లంజె : చూ. లంజియ (మార్కం. 2-164), లంజెతనము (ఉ. హరి. 1-75), లంజెతల్లి (క్రీడా. పు. 89), లంజెసాని (వైజ. 3-103).

1854. **లట్టువ** : చిటితాళము (వైజ. 3-109), < సం. లట్వా : సంగీత సాధన విశేషము.

1855. **లడ్డిగ** : రూ. లడ్డిగము. నేయి మున్నగు వానిని బోసికొనెడి సన్నని మూతిగల పాత్రవిశేషము (చంద్రా. 2-41, శుక. 3-453, హంస.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1-172), 'లడ్డిగయసంగ వేణుపాత్రంబు చెలగు' (ఆం. భా. 2-24), < సం. లట్టః (సూ. ని.).

లడ్డిగము : చూ. లడ్డిగ (ఆము. 2-97).

1856. **లడ్డువము** : రూ. లడ్వము. చక్కెరపాకము సెనగపిండి మున్నగు వానితోజేయు మధురపదార్థము (నై. 6-134, హర. 6-55), < ప్రా. లడ్డుఅ, లడ్డుగ- : మోదకములు, అప. లడ్డుయ, అమాగ. లడ్డుగ, సం. లడ్డుః, లడ్డుకః.

క. లడ్డిగె, లడ్డు, లడ్డుగె, త. ఇలట్టు, ఇలట్టుకమ్, ఇలట్టువమ్, మ. లడ్డు, తు. లడ్డిగె, లడ్డు, కుఇ. లెట, ఒరయాన్. లడ్డు.

లడ్వము : చూ. లడ్డువము (రం. రా. బాల. 13, నై. 6-120).

1857. **లత్తుక** : లాక్షా రసము(ఆది. 2-200, కు. సం. 4-115, నృ. 3-33, నై. 6-44), < ప్రా. అలత్త, అలత్తయ, అలత్తము, పా. అలత్తక : లత్తుక, సం. అలక్తక, లక్తక.

క. అలతగె, అలతికె, అలతిగె, అలతె, అలతెగె, త. అరత్తమ్ : ఎఱ్ఱలక్క, అలత్తకమ్ : స్త్రీలువాడు లత్తుక.

1858. **లద్ది** : గుఱ్ఱములోనగు వాని మలము (సకలనీతి. 1-82, హంస. 5-51), < ప్రా. లద్దీ : ఏనుగు, గుఱ్ఱము మొ., వాని మలము, దేప్రా. లద్దీ, లిండ, లిండియ, లిద్దా, సం. లద్దీ.

క. లద్ది, త. ఇలత్తి, ఇలత్తై, లత్తి, మ. లత్తి, లెత్తి, తు. లద్ది, కు.వి. లద్ది : బురద, బ్రాహూఈ. లద్ : పశువుల పేడ.

cf. Turner, *laddi* p. 554 and Kulkarni, pp. 632, 635.

లప్ప : చూ. లెప్పము. పాత్ర విశేషము (క్రీడా. 167), రాశి, ముద్ద (ఘటికా. 2-145, కళా. 6-252).

లప్పము : చూ. లెప్పము. రాశి, ప్రోవు (చమ. 2-36), మ్రానిపెట్టెలోనగు వాని సందు గొందులను మెత్తెడు ఒక దినుసు సున్నపు ముద్ద (శ. ర.),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1859. **లంపు** : మేత (భాగ. 10 పూ. 499), దొంగమేత (ఆం. భా. 3-35), లంపులమారి : దొంగమేత మేయు స్వభావము గలది (హంస. 5-66), < ప్రా. లంపిక్ఖ- : దొంగ.

1860. **లంబు** : గొప్పతనము (శశాం. 3-48), స్థౌల్యము (ద్వి.తి.సా.), < ప్రా. లంబ-: దీర్ఘము, పా. లంబో, సం. లంబః.

క. లంబు.

1861. **లంబెస** : హారభేదము (ఆం.భా. 2-148), < ప్రా. లంబూసం : కందుకాకృతి గల యొక ఆభరణ విశేషము.

క. లంబళ : పొడుగాటి దండ.

లయ : చూ. లయ్య. లయకారి : మోసకాడు (వైజ. 4-92).

1862. **లయ్య** : రూ. లయ. వేశ్య. 'లంజకులయ్య' (అప్ప. 1-99).

లవణి : చూ. లవుడి. పాశము, త్రాడు (వరాహ. 11-105).

1863. **లవుడి** : రూ. లవణి, లవుణి, లౌడి. ఆయుధ విశేషము (జై. 6-173), < ప్రా. లఉడ, లఉల, లగుడ : యష్టి, దుడ్డుగఱ్ఱ, అప. లఉడ, లఉడి, లక్కుడియ, లాకూడ్, అమాగ. లఉడ, లగడ, లగుడ : దండము, టక్కి. లగుడ, పా. లకుట, లగుళ, సం. లకుట, లగుడ.

క. లకుట, లగుడ, లవుడి : ఇనుపగుదియ, బ్రాహూఈ. లక్కడ్, లవడీ : కఱ్ఱ. ఇందలి మూల ధాతు భాగమగు లక్-, లగ్-, ఆస్ట్రో ఏషియాటిక్ భాషా సంబంధి యని కొందఱు. చూ. **Historical Grammar of Apabhramsa, p. 436.**

లవుణి : చూ. లవుడి. ఆయుధ విశేషణము (ద్వి.భాగ. 4-71).

లా-

1864. **లాగము** : నేర్పు, సులువుగాబనిసేయు తెలివి (హరి. పూ. 7, జై. 7-167), లాఘవము (ద్వి.పరమ. 290), లాగి : చులుకనిది, లఘువు (వాల్మీ. 1-19), సులభము (శశాం. 4-58), < ప్రా. లాఘవ-, అమాగ. ప్రా. లాహవ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1865. **లాగు** : ఆకర్షించు, హరించు (చంద్రా. 1-10), ఇష్టము, సమ్మతము (ఉ. హరి. 3-120), < ప్రా. లగ్గ- : సంసక్తము, సంబద్ధము, సం. లగ్న- : ఆసక్తము, తగులుకొనినది.

1866. **లాఁగు** : లంఘనము (విరా. 1-81), నాట్యవిశేషము (ఉ.రా. 6-139), మొగ్గ (విజయ. 1-15), మల్లబంధ విశేషము (ప్రబంధ. 78), చల్లదము (సారంగ. 1-116), లాఁగించు : లంఘించు (రం. రా. ఉ. 46), అశ్వశిక్షచేయు (పి. శకుం. 1-112), అతిక్రమించు (సమీర. 1-94), < ప్రా. లంఘ్ : లంఘించు, లంఘ- : లంఘనము, సం. లంఘన-. క. లాగ : మొగ్గ, లాగు : దూకు, మ. లాకుక, తు. లాగియుని : దూకు, లాగ, లాగ్య : దాటు.

నిర్బంధుకమని అప్పకవి. 'లంఘకు లాగు' (అప్ప. 1-99).

1867. **లాఁచు** : పొంచు (ద్వి. హరిశ్చ. ఉ. 1052), కవియు (వేం. పంచ. 2-194), ప్రియపడు (ఆము. 2-58), పెనగులాడు (వసు. 2-65), లాఁచుకొను : పొంచు (భాగ. 1-445), చూ. లాఁగు.

cf. *laacu*, **TVB, item No.** 1107.

1868. **లాడె** : లాటదేశము (కువల. 2-88), < ప్రా. లాడో : దేశవిశేషము, సం. లాటః.

1869. **లాతము** : రూ. లాతాము. సన్యాసులు చేతబట్టెడు దండము (హర. 2-83, విక్ర. 2-7, వరాహ. 6-83), < ప్రా. లత్తా, లత్తియా : దండము.

లాతాము : చూ. లాతము (మను. 1-59).

1870. **లాబము** : లాభము, లాబగాఁడు : లాభము నొందువాడు (వరాహ. 2-180), < ప్రా. లాభ-, లాహ-, అమాగ. లంభ, లాభ, లాహ, పా. లాభ-, సం. లాభః.

క. లాబ, త. ఇలాపమ్, కుఇ. లాబ, కువి. లబొమె, బ్రాహూఈ. లబ్ : లంచము, కన్యాశుల్కము.

1871. **లాయము** : అశ్వశాల (విరా. 1-95, నృ. 2-125), వాహనములుండు చోటు (జై. 6-104, కువల. 1-41), < సం. ఆలయ-, ఆలాయ-. క. లాయ, త. మ. లాయమ్, తు. లాయ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1872. **లావుక** : ఒకానొక జాతి పక్షి (ఆది. 8-299, కు. సం. 1-38, యయా. 2-34), < ప్రా. లావక, లావ, లావగ, లావయ : పక్షి విశేషము, అమాగ. లావగ, లావయ, సం. లావకః.

క. లావగ, లావిగె, లావుగె, తు. లావక్కి : లావక్కి పక్కి.

లి-

1873. **లిక్కి** : దోకుడు కొడవలి, గడ్డిలోనగువానిగోసెడు చిన్నకొడవలి (ఆ. మ. క. 59, ఆం. భా. 2-231), < సం. లిఖ్- : గీఱు, త్రవ్వు, చీల్చు.

1874. **లిద్ది** : దంచుటచే మిక్కిలి లోతు పడిన ప్రాని జోకిటి కొట్టెడు గూటము (ద్వి. భాగ. 10, శ. ర.), < ప్రా. లిద్దీ, లిద్దా : ముద్ద, రాశి, పా. లేడ్డు : మట్టిముద్ద.

1875. **లిబ్బి** : నిధి (ఘటికా. 1-19), ధనము (దశా. 2-55, బహు. 1-20), రాశి (హంస. 3-21), లిబ్బిగుబ్బెత : లక్ష్మీదేవి (ఉ. రా. 5-208), < ప్రా. లిబ్బ- : ఆస్వాదించు.

1876. **లియ్యము** : రూ. లీయము, లెయ్యము. మిక్కిలికలియుట (నై. 1-75), మిక్కిలికలిసినది (పైడి. 6-75, సారంగ. 2-49), < ప్రా. లియ- : సక్తమయిన, లీనమయిన, పా. లీయతి : అదుకుకొను, జాఱు.

లీ-

లీయము : చూ. లియ్యము, కలిసినది, సక్తము (ద్వి. పరమ. 11).

లు-

1877. **లుక్కు** : అశ్వనీచగతి (సారంగ. 1-82), < ప్రా. లుక్క- : భగ్నము, అస్వస్థత, సం. రుగ్ణ-.

1878. **లులి** : లోటు, తక్కువ (పండితా. దీక్షా. 60), < ప్రా. లులిఅ : ఘూర్ణితము, చలితము, సం. లులిత-.

లె-

1879. **లెక్క** : అంకె (నై. 3-184), సంఖ్య (విక్ర. 1-75), ధనము, సొమ్ము (ద్వి. హరిశ్చ. ఉ. 2186), చొప్పు, వంతు (భాగ. 10 పూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

44), ఆయవ్యయపట్టిక (ఆము. 6-70), లక్ష్యము (మను. 4-34), గణితము (ఆం. భా. 2-188), లెక్కించు : గణించు (ఆది. 5-166), లెక్కగొను : లక్ష్యపెట్టు (ఉద్యో. 1-319), లెక్కలెక్కు (ఆం. భా. భూ. 99), లెక్కయిడు (అర. 7-199), < ప్రా. లేక్ఖ- : వ్యవహారము, వ్యాపారము, ఆయవ్యయపట్టిక, పా. లేఖ్ఖ-, మా. లిక్ఖా : గణనము, సం. లేఖ్య-.

క. లెక్క : సంఖ్య, గణించుట, మ. లెక్క, లెక్కం : సంఖ్య, లక్క : లక్ష్యము, లక్కం : సంఖ్య, తు. లక్కె : ఒక పరిమాణము, గుర్తు, లెక్క, కుఇ. లెక : వ్రాత, సాక్ష్య పత్రము, ఆయవ్యయ వివరము, కువి. లెక్క : గణించుట, ఒరయాన్. లెఖా.

1880. **లెప్పము** : రూ. లప్ప, లప్పము. సున్నము మొదలగు వాని పూత (కళా. 8-169), < ప్రా. లేప్పం : భిత్తి, లేప్యము, లిప్ప, లేవ- : లేపనము, అమాగ. లిప్ప, లేప్ప : పైపూతకు వాడునది, లేప్పా : పూత పూయుట, పా. లేపో, శౌ. లేవణ : పూయుట (మృచ్ఛ.), సం. లేపః.

క. లెప్ప : గార, త. ఇలేపమ్, ఇలేప్పై, మ. లెప్పం, బ్రాహూఈ. లేప్-.

లెయ్యము : చూ. లియ్యము (కు. సం. 11-53).

1881. **లెస్స** : మేలు (ఆర. 2-136, భా. రా. అర. 2-44), యుక్తము, మంచిది (ఉద్యో. 1-97), శ్రేష్ఠము (పైది. 3-222), క్షేమయుక్తము (శాంతి. 1-275), సుఖప్రాప్యము (పైది. 4-317), క్షేమము (రం. రా.అయో. 89), మంచిపని (అను. 4-18), అనుకూలము (హరి. 4-28), లెస్సదనము : యోగ్యత (ఉద్యో. 1-378), లెస్సవాఁడు : యోగ్యుడు (హరి. ఉ. 8-240), < ప్రా. లేసా, లేస్సా : తేజము, దీప్తి, కిరణము, బింబము, మండలము, దేహసౌందర్యము, ఆసక్తి, అమాగ. లేసా, లేస్సా : ప్రభ, కాంతి, సౌందర్యము, మానసిక పరిణామము. సం. లేశ్యా : కాంతి, ప్రకాశము.

లే-

1882. **లేక** : జాబు (తాళ్ల. 4-151, ప్రభా. 4-43), < ప్రా. లేఖ, లేహ- : ఉత్తరము, అప. లీహ-, అమాగ. లేఖ-, పా. లేఖ-, సం. లేఖః.

త. ఇలేకనమ్ : లేఖనము, కుఇ. లెక : వ్రాత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1883. **లేట** : లేటమొగము : విముఖత్వము (భాగ. 10 ఉ. 423), లేట మొగము పడు : పెడమొగము పెట్టు (నిర్వ. 4-48, విరా. 4-243), < ప్రా. లేట్ఠు- : కంకర, గులకరాయి, సం. లేష్టుః : మంటిముద్ద.

1884. **లేపు** : పటపు (వేంక. 126, హంస. 1-69), పాన్పుపై పఱచు దుప్పటి (ఆం.భా. 2-163) ఏనుగుమీద పఱచెడి చిత్రకంబళము (పైడి. 2-195), < సం. లేపః : పూత, పొర, పా. లేపో, ప్రా. లేవ-.

క. లేపు : సెజ్జ, దుప్పటి.

1885. **లేమ** : స్త్రీ (విరా. 2-86, నై. 3-98), < మా. లామా : సుందరి, ప్రా. లామ- : రమ్యము, సం. రామా.

1886. **లేవ** : గుజ్జుపుతలాటము, నకిషీచేసిన ముఖభాగము (చంద్ర. 2-16, చంద్రా. 2-69), < ప్రా. లేవ- : లేపనము, సం. లేపః : వర్ణ లేపనము, వర్ణాలంకృతి,

1887. **లేసు** : చులుకన, సులభము (పురుషోత్తమ కవీయము, 120), < ప్రా. లేసో : అల్పము, లవము, సంక్షేపము, అమాగ. పా. లేస-, సం. లేశః.

త. ఇలేచమ్ : చిన్నముక్క, స్వల్పపరిమితి, ఇలేచు : తేలిక, సులువు, అల్పము.

లో-

లోటు : చూ. లొట్ట. అణగినది (ద్వి. హరిశ్చ. ఉ. 1903).

1888. **లోటారము** : సారాభావము (శుక. 3-161, తపతీ. 2-23), బొక్క (ఆం. భా. 1-146), రిత్త, వట్టివి (పైడి. 3-15), < ప్రా. లోట్ఠాఆర, లోట్ఠార- : మట్టియిల్లు, సం. లోష్ఠాగార-.

'లోష్ఠారవము : కుండపెంకులధ్వని, పటహారవము : పటారము, పైకి గొప్ప లోపల లేమి' అని నిడుదవోలు వారి నిరూపణము, చూ- శ. ర. అను. పు. 93.

లోటిపిట : చూ. లొట్టియ (ఆం. భా. 2-265).

లోటిపిట్టు : చూ. లొట్టియ (పైడి. 2-265).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1889. **లొట్ట** : రూ. లొట, లొత్త. అణగినది (ద్వి. హరిశ్చ. ఉ. 108), రంధ్రము (దశా. 5-108), కనుగ్రుడ్డు అవియుట (వేంక. 126), లొట్టకంటివాడు (ఆం. భా. 2-120), < ప్రా. లోట్ట- : వట్టిది, సం. లోష్టమ్.

క. లొట్టె : శూన్యము, బోలు, మ. లొట్ట : శూన్యము, చిన్నది.

1890. **లొట్టి** : కల్లు తీసెడు ముంత (చెన్న. 5-252), < ప్రా. లోట్ఠ- : మట్టిముద్ద, సం. లోష్టః.

లొట్టిపిట్ట : చూ. లొట్టియ (ద్వా. 9-77).

1891. **లొట్టియ** : రూ. లొటిపిట, లొటిపిట్ట, లొట్టిపిట్ట, లొట్టె. ఒంటె (సభా. 1-268), < ప్రా. లోట్ట, లోట్టయ : ఏనుగుగున్న, అమాగ. లోట్టయ : ఏనుగుగున్న, లొట్టియా : ఆడేనుగుపిల్ల, కువి. లొట్టిపిట.

లొట్టె : చూ. లొట్టియ (ఆం. భా. 2-265), లొట్టేనుగు : ఒంటె (శాంతి. 3-83).

లొత్త : చూ. లొట్ట. కన్నము (ఆం. భా. 1-146).

లొద్దు : చూ. లొద్దుగ (యయా. 2-48).

1892. **లొద్దుగ** : రూ. లొద్దు, లొద్దుగు. గాలవము, ఒక జాతి చెట్టు (ఆం. భా. 2-45), < ప్రా. లోద్ధగ- : వృక్ష విశేషము, లుద్ధం : గంధద్రవ్య విశేషము, అమాగ. లుద్ధం : గంధద్రవ్య విశేషము, లోద్ధ- : లోధ్ర వృక్షము, పా. లోద్ద-, సం. లోధ్రః, లోధ్రకః.

లొద్దుగు : చూ. లొద్దుగ (అచ్చ. రా. సుం. 25, హంస. 4-11).

1893. **లొల్ల** : దున్నిననేల మిట్టపల్లములు లేకుండగ సరుదునట్టి బల్ల (బ్రౌ.), లొల్లకాఁడు : దరిద్రుడు (నిరం. 2-128), లొల్లగాఁడు (శుక. 4-111), < ప్రా. లోల- : చలించునది, సం. లోల- : అటునిటు కదలునది.

లో-

1894. **లోడు** : ద్రవ ద్రవ్యమును చేయు మున్నగువానిచే కలియబెట్టు (ధాతుమా.), లొడ్డుపు, లొడపెట్టు, < సం. లోడనమ్ : క్షోభించుట, కలతనొందుట, లోగతి, లోడిత, లోడ్యతే.

cf. Bh. Krishnamurti, TBV, items, 1114, 1117.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1895. **లోవి** : వంటకుండ, స్థాలి (బసవ. 3,427, భాగ. 1-364. యమా. 3-149), < ప్రా. లోహి : లోహమయ పాత్రము. సం. లోహీ : లోహనిర్మితమగు భాజన విశేషము.

1896. **లోహండి**: వంటచేయు పాత్రము, స్థాలి(కాశీ. 3-121, 5-62, ఆము. 2-97), < ప్రా. లోహఖండ-, సం. లోహభాండః : లోహపాత్రము.

లౌడి : చూ. లవుడి. పరిఘము, ఒకానొక ఆయుధము (ప్రబంధ. 782).

వ-

1897. **వక్క** : ఉడుకబెట్టిన పోకచెక్క (ద్వి. హరిశ్చ. ఉ. 1474, ఉ. రా. 4-223), < ప్రా. వక్క-, సం. వల్క-.

వక్కణ : చూ. వక్కాణము. జాబు నందు మొదట వ్రాయు పద్ధతి (దశా. 7-225), జాబునందలి వృత్తాంతము (ఇందు. 5-16), వ్యాఖ్యానము (పార్వ. 3-57).

వక్కణము : చూ. వక్కాణము. వ్యాఖ్యానము, వివరణము (రుక్మా. 1-52), వక్కణించు : వచించు, పలుకు (పాండు. 4-92).

1898. **వక్కరము** : రూ. వక్కళము. వంకర, వంకరైనది. వక్కరాలు : కుటిలబుద్ధిగల స్త్రీ (జై. 2-115), వక్కరించు : ప్రతిఘటించు (పండితా. పురా. 342, విక్ర. 8-44, శివరా. 2-61), విడుచు (పైది. 2-90), < ప్రా. వక్కర- : కుటిలత్వము, అమాగ. వక్కర-, సం. వక్రమ్.

క. ఒక్కర : వంకరయైన, కుటిలమైన, ఒక్కరిసు : వెనుదీయు.

వక్కళము : చూ. వక్కరము. ప్రతిఘటించుట, మాఱుమలయుట (ఉ. హరి. 3-64), వక్కళించు : ప్రతిఘటించు (పైది. 6-60, క్రీడా. 223).

వక్కాణ : చూ. వక్కాణము. వక్కాణించు : ప్రకటించు (ఆది. 1-67), వివరించి చెప్పు (నై. 7-73), స్తుతించు (జై. 1-6), చెప్పు (ఉ. రా. 5-200).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1899. **వక్కాణము** : రూ. వక్కణ, వక్కణము, వక్కాణ. వైఖరి, రీతి (విక్ర. 8-26), జాబునందు వ్రాయబడు వృత్తాంతము (జై. 8-89), < ప్రా. వక్ఖాణం : వివరణము, కథనము, అర్థప్రరూపణము, వక్ఖాణి : వ్యాఖ్యాత, వక్ఖాణిఅ : వ్యాఖ్యానము, అప. వక్ఖాణ-, వఖాణ-, అమాగ. వక్ఖాణం : ఉపదేశము, బోధ, జైమహా. వక్ఖాణ-, శౌ. వక్ఖాణ-, సం. వ్యాఖ్యానమ్.

క. ఒక్కణె, వక్కణె : రచనారీతి, వ్యాఖ్య, జాబునందువ్రాయు విలాసము మొ. వాని రీతి, త. వక్కణం : జాబు మొదట వ్రాయు బిరుదావళి, వక్కాణమ్ : వివరణము, మ. వక్కాణం : వివాదము, కలహము, తు. వక్కణె, వక్కనె : జాబులలోనిరీతి, వొక్కణె : శీర్షిక, బిరుదావళి.

1900. **వగ్గము** : వేదభాగము (ఘటికా. 2-30), < ప్రా. గ్రంథపరిచ్ఛేదము, సజాతీయ సమూహము, సం. వర్గః : ఋగ్వేదమునందలి అధ్యాయము యొక్క భాగము.

1901. **వగ్గెర** : వల (వేం.పంచ. 2-12), < ప్రా. వగ్గురా : మృగబంధనము, పశువులను పట్టు జాలము, వగ్గురిఅ : మృగయుడు, సం. వాగురా : ఉచ్చు, బోను, వల.

1902. **వంక** : రూ. వాంక. వక్రత కంది (కు.సం. 3-63), తప్పు (ఉద్యో. 3-235), వక్రత (నై. 7-150), వంపు (ఆము. 5-122), కుత్సితపు పని (ఇందు. 4-43), ఇబ్బంది (నీలా. 3-21), < ప్రా. వంకో : కుటిలము, కుటిలత్వము, నదియొక్కవంపు, అప.అమాగ.జైమహా.పా. వంక-, సం. వక్రః.

క. వంక, బంక, తు. ఒంకు, వొంకు.

1903. **వంకదారి** : కోటవాకిటికి ముందుండు వంకరదారి (ఉ.హరి. 3-34, క్రీడా. 112), < ప్రా. వంకదారం : వక్రద్వారము, సం. వక్రద్వారమ్. క. వంకదర, వంకదార, వంకబార.

1904. **వంకర** : వక్రము (భీమ. 4-77), వక్రోక్తి (గంగ. 1-122), వంకరకొంకర : మిక్కిలి వంకర (వరాహ. 2-45), వంకరబోను : మృగాదులనుబట్టు వల (యయా. 1-42), < ప్రా. వంకర-'బింద్వాగమో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వక్రపదాది మధ్యే' 17 కుసుమ - 5 స్తబక, ప్రాకృత కల్పతరు. ప్రాచ్యా. బంకుడ : వంకర, సం. వక్రః.

వంకాయ : చూ. వంగ (ఆం. భా. 2-69).

1905. **వంకి**[1] : రూ. వంకిణి. వంకకత్తి (యయా. 5-74, ఉ.రా. 7-395, ష. చ. 2-59), < ప్రా. వంకిఅ, పా. వంకక : కొడవలి మొ. వాని వలె వంకరగా నుండునది, సం. వక్ర-.

క. వంకి, వంకుడి : చురకత్తి, త. వంకు : చురకత్తి, మ. వంకి : పైది, వాంకు : బాకు.

1906. **వంకి**[2] : స్త్రీలు సందిట ధరించు భూషావిశేషము (పార్వ. 5-137, వేం. మా. 1-130), < ప్రా. వంకిఅ : వంకరగా చేయబడినది, సం. వక్రిత-.

క. ఒంకి, బంకి, వంకి : ఒక దినుసు దండనగ.

వంకిణి : చూ. వంకి.[1] బాకు (రామా. 6-149, చంద్రా. 3-117),

1907. **వంకియ** : ఏనుగును శిక్షించు సాధనము, అంకుశము (అచ్చ. భా. 3-38), < ప్రా. వంకిఅ : వంగినది, కుటిలమైనది, సం. వక్రిత.

1908. **వంగ** : రూ. వంకాయ. వార్తాకము (పండితా. మహి. 209), < ప్రా. వంగమ్, అమాగ. వాఇంగణీ, పా. వాతింగనో, ప్రా. వాఇంగణ-, వాఇంగణీ, వాఇంగిణీ, సం. వృన్తాకినీ, వృన్తాకీ.

క. బదనె, త. వఱుతల, మ. వఱుదిన, తు. బదనె, కోలామీ. వంగె, వాంగె, బ్రాహూఈ. వాంగడ్.

“కుండ, పనస శబ్దములవలె స్త్రీ సమరూప మాత్రముచేతనే వైకృతత్వ సిద్ధి యని యెఱుంగునది” (శ. ర.).

వంగడము : చూ. వంగసము. సంబంధి (హరి. ఉ. 6-124, ఉ. హరి. 3-5), వ్యాకరణ సంబంధి వర్గము (కావ్య. 7-36), వంశము (జై. 5-171).

1909. **వంగసము** : రూ. వంగడము. వంశము (ప్రబంధ. 115, ఆం. భా. 2-170), < ప్రా. వంసో : కులము, సంతతి, పా. వంసో : జాతి, కుటుంబము, సంప్రదాయము, వంశము, సం. వంశ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. వంగడ : గుంపు, సమూహము, వంగడీసు : ఒకచోట చేరు. దేశ్యమని కిట్టెల్. 1370.

1910. **వంగు** : వక్రమగు, నమ్రమగు (నై. 1-137, విక్ర. 2-155), <సం. వంకః : వంకరగా పోవుట, పా. వంగతి : వంకరగా పోవుట. ప్రా. వంక-.

cf. Bh. Krishnamurti, TVB, item No. 1122.

1911. **వచ్ఛ** : ఇచ్ఛ (సూ.ని.), < ప్రా. వచ్ఛ- : కాంక్షించు, అభిలషించు, వంఛా : ఇచ్ఛ, కోరిక, అమాగ. వంఛా.

1912. **వజ** : వస, ఓషధీవిశేషము (ఆం.భా. 2-55), < ప్రా. వచా. వయా: ఓషధీవిశేషము, సం. వచా.

క. వజె, బజె : ఒకానొక నీటిమొక్క.

1913. **వజ్జము** : విషఘటికా క్రాంత సమయము (ద్వి. పరమ. 154), <ప్రా. వజ్జ- : వర్జితము, సం. వర్జ్యమ్.

1914. **వంచె** : తూమెడు గింజలు పట్టుగోనె (ఆం. భా. 2-266), < ప్రా. ఓంచా : వెనుకభాగము, ఉచ్ఛంగ, సం. ఉత్సంగ.

1915. **వంజ**[1] : చూ. వంజు. గొడ్డుటావు (విరా. 1-101), గొడ్రాలు (పల్నా) < ప్రా. వంఝా : గొడ్రాలు, అపవిత్ర స్త్రీ, వంఝ- : శూన్యము, వర్జితము, అమాగ. వంఝ : నిష్ఫలము, నిరర్థకము, వంఝా : వంధ్యాస్త్రీ, పా. వంఝా, సం. వంధ్యా.

క. బంజె : గొడ్రాలు, బంజరు : బీడు, మ. మచ్చి, తు. బంజె, కుఇ. వంజి, వంజురి, వాంజీ, పర్జి. వఇల్, వఇట్, ఒల్లారి. బంజి, కొలామీ. వాంజుటే, నాయకీ. వాంజటే.

cf. BSOAS, XII, 392.

1916. **వంజ**[2] : గొడుగు లోపలి శలాక పూతగా నేర్పఱిచిన కమ్ములు (హరి. పూ. 7-178), < ప్రా. వంజ : మీగిరెత్తుట.

వంజు : చూ. వంజ[1]. వంజువాఱు : బలహీనుడగు (ద్వి. భార. విరా. 59).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1917. **వఠర** : రూ. వటారి. వదరుబోతు (ద్వి. పరమ. 322), సమర్థుడు, నేర్పరి (ఆం. భా. 3-3), < సం. వఠర- : శఠుడు, మందబుద్ధి, మూర్ఖుడు.

1918. **వటారము** : రూ. వటారు. విడిది, మార్గమధ్యము నందలి మకాము (వరాహ. 6-88), < ప్రా. వట్టహర, వట్టఘర, వట్టాఅర, సం. వర్త్మగృహ-, వర్త్మాగార-.

వటారి : చూ. వఠర (ఉ. హరి. 6-129).

వటారు : చూ. వటారము. రాజభవనము (హరిశ్చ. 5-112), వటారు బంటు : నగరిసేవకుడు (తపతీ. 3-52).

1919. **వట్టు** : వృషణము, అండకోశము (శ్రీనా. చాటువు), < ప్రా. వట్ట- : వర్తులము, గోళాకారము, అమాగ. వట్ట- : గుండ్రని. పా. వట్ట- : గుండ్రని, వృత్తము, సం. వృత్త-.

క. బట్ట, బట్టు, బట్టగె, వట్టు : గుండ్రని, త. వట్టమ్, వట్టు : గుండ్రదనము, మ. వట్టం : గోళము, వృత్తము, తు. బట్ట : గోళము, గుండ్రని.

1920. **వట్టము** : న్యూనత (పండితా. దీక్షా. 74, హర. 2-139), చిల్లర మార్చునపుడు పెట్టునష్టము, తరుగు (బసవ. 5-14, ఆం.భా. 2-192), < ప్రా. వట్ట- : ఖర్చు, అమాగ. పా. వట్ట, సం. వృత్త-.

క. వట్ట : తరుగు, మ. వట్టం : మాఱకము, తరుగు, కువి. వట్టొమి : నష్టము.

వ్రట : చూ. వ్రటువ. గుండ్రము, వ్రటించు : తిరుగు (హరి. ఉ. 1-105).

వ్రటము : వక్కాకు తిత్తి (శుక. 1-420, హంస. 1-233), చూ. వ్రటువ.

1921. **వ్రటువ** : రూ. వ్రట. గుండ్రము, వర్తులము (ఆది. 4-44, ఆర. 3-103), వ్రటువదనము (శాంతి. 3-476), వ్రటుసుడి (అప్ప.4-49), < ప్రా. వట్టుల, వత్తుల : వృత్తాకారము, అప. వట్టుల : వర్తులము, పా. వట్టుల : గుండ్రని, సం. వర్తులః.

క. వ్రట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1922. **వడ** : గారె (భీమ. 1-60, సమీర. 5-115), < ప్రా. వడ, వడగ, వడయ, వడీ : ఖాద్యవిశేషము, అమాగ. వడగ, వడీ, సం. వట-, వటక-.

క. వడె, బొడె, త. వటకమ్, వడై, మ. వట, వటకం, తు. వడె.

1923. **వడము** : దండ (దశకు. 3-77), < ప్రా. వడ- : త్రాడు, పా. వటక : త్రాడు, తంతి, సం. వట-.

మ. వటం : త్రాడు.

1924. **వడి** : యతి (రుక్మాం. 1-27), < సం. వలిః (సూ.ని.).

1925. **వడియము** : భోజనములో నంజుకొను వ్యంజనవిశేషము (కాశీ. 7-185, జై. 3-50), < ప్రా. వడియం, వడగం : ఖాద్యవిశేషము, అమాగ. వడగం, సం. వటకమ్ : భక్ష్యవిశేషము.

వడుగఁడు : చూ. వడుగు. బ్రహ్మచారి (భాగ. 9-688).

1926. **వడుగు** : రూ. వడుగఁడు, వడుపు, వడ్గు. బ్రహ్మచారి (కేయూ. 1-44, జై. 6-128), ఉపనయనము (బసవ. పు. 40, విజ్ఞా. 1-189), '....తీర్థాలు తెచ్చెడి కావడి వడుగునకు....' (ద.హిం.శా. 10, పు.226, క్రీ.శ. 1269) 'వటునకు వడుగు' (అప్ప. 1-99), < ప్రా. వడుగ, బడు, బడుఅ : వటుపు, అమాగ. బడుఅ : బాలుడు, మా. వడువ్వ: తైర్థికుడు, సన్న్యాసి. సం. వటుకః.

వడువు : చూ. వడుగు. బ్రహ్మచారి (ఆది. 6-248, సకలనీతి. 4-52), కుమారుడు (ఆ. మ. క. 27).

1927. **వడె** : చిలుకకొయ్య (ఆం. భా. 2-20), < ప్రా. వడయ, సం. వటక, వటికా.

వడ్గు : చూ. వడుగు. బ్రహ్మచారి (ద్వి. హరిశ్చ. ఉ. 1839).

1928. **వడ్డ** : వడ్డవారము. 'వడ్డవారము' : సౌరిదినము, శనివారము (ద.హిం. శా. 4, నెం. 666, క్రీ. శ. 1139), < పా. వడ్ఢ-, వడ్ఢ-, అమాగ. జైమహా. జైశౌ. శౌ. వడ్ఢ-, సం. వృద్ధ-.

వడ్డగి : చూ. వడ్రంగి (చే. శా. శ. 1135, సూ. ని.).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1929. **వడ్డన** : వడ్డించుట (బసవ. 4-31, ఆం. భా. 2-260), < ప్రా. వడ్డన- : వడ్డించుట, వడ్ఢేతి : భోజనము తయారగు, వడ్డించు, సం. వర్ధన- : విభాగించుట, పంచుట, పోషించుట, మరాఠీ. వాఢణేం : వడ్డించు. క. బడిసు : వడ్డించు, బడిగ : వడ్డించువాడు, త. వట్టి- : వడ్డించు. ఉపపాద్య శబ్ద భవమని కులకర్ణి.

వడ్డవి : చూ. వడ్రంగి (దా. శా. 1384, సూ. ని.).

1930. **వడ్డి** : అప్పిచ్చిన వానికి అప్పు పుచ్చుకొన్నవాని వలన నెలకు నూటి కింతయని పెచ్చుగావచ్చు ధనము (శాంతి. 4-443, 5-249, విజ్ఞ. 3-66, సకలనీతి. 4-107), < ప్రా. వడ్ఢి, విడ్ఢి, అప. అమాగ. వడ్ఢి, అశోకప్రా. వఢి (షాబాజ్, ధౌలి), పా. శౌ. వడ్ఢి, సం. వృద్ధిః.

క. బడ్డి, త. వట్టి, మ. వడ్డి, తు. బడ్డి, కువి. వొడ్డి : అప్పు, బ్రాహూఈ. వడ్డీ : లంచము.

1931. **వడ్రంగి** : రూ. వడ్డిగి, వడ్డలి, వడ్లంగి. కఱ్ఱపనిచేయువాడు (బసవ. పు. 238), < పా. వడ్ఢకి, వడ్ఢకీ, వడ్ఢక : వడ్రంగి, దర్జీ, శిల్పి, అమాగ. ప్రా. వడ్డఇ : వడ్రంగి, సం. వర్ధకిన్.

క. బడగి, బడగియవ, బడిగ, బడిగి, బడిగె, బడిగ్యా, బడ్డగి, తు. బడిగె, కొడగు. బడిగె, పర్జి. బడెయ్, గొండీ. వాడె : కమ్మరి, కొలామీ. వడ్గి : వడ్రంగి, ఒరయాన్. బడ్‌హిస్ : వడ్రంగి.

1932. **వడ్రము** : వడ్రంగిపని (ఆం. భా. 2-284). చూ. వడ్రంగి.

వడ్లంగి : చూ. వడ్రంగి. వర్ధకి (సకలనీతి. 3-165).

1933. **వంతెను** : సీమైక దేశము (ఆం. భా. 2-7), < ప్రా. వంటయ, వంటగ- : భాగము, సం. వంటక- : భాగము, పాలు, పంపకము.

వతి : చూ. వత్తి. ఒక ధూప ద్రవ్యము (పండితా. పర్వత. 428).

1934. **వత్తి** : రూ. వతి. దీపపు వత్తి, దీపము వెలుగుటకై దూది మొదలగు వానితో జేసి యుపయోగించు వస్తువు (నై. 6-9, వరాహ. 7-52, మను. 5-7) '....వత్తి....' (ద. హిం. శా. 10, క్రీ. శ. 1165), < ప్రా. వత్తి, వట్టి, అమాగ. వత్తి, వట్టి, పా. వట్టి, శౌ. వత్తిఆ, సం. వర్తిః, వర్తీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. బత్తి, మ. వట్టి, తు. బత్తి, కుఇ. బొతి, కొలామీ. వర్తి : బ్రాడు. బ్రాహూఈ. వట్.

1935. **వత్తె** : వస్త్రిపుబద్దె (ఆం. భా. 2-153), < ప్రా. వత్థియ- : వస్త్రసంబంధి, వత్తి : సీమ, పా. వత్తి : అంచు, కైవారము, సం. వస్తి-.

1936. **వదనిక** : రూ. బదనిక, బవనిక. జీవంతిక (ఆం. భా. 2-54), < సం. వృక్షాదనీ.

వదిన : చూ. వదినె. భార్యయక్క (విక్ర. 8-93), అన్నభార్య, (ఉ. రా. 2-301).

వదినియ : చూ. వదినె (పండితా. పురా. 341).

1937. **వదినె** : రూ. వదిన, వదినియ. అన్నభార్య (శల్య. 1-11, భా. రా. అర. 1-149), < సం. వధూనీ, అప. వహు, వహుఅయ, అమాగ. వహుఅయా, వహూ, దేప్రా. వహుణ్ణీ, నాగరఅప. వహు-, పా. వధుకా, వధూ, ప్రా. వధూ, వహుణీ, వహూ.

క. మదువె : పెండ్లి, త. మతని : కోడలు, మతిని : వదినె, తు. మైతిది : కోడలు, కొడగు. మైమె : పెండ్లి కూతురు, పర్జి. ఓదిర్ : పెండ్లి ఊరేగింపు, ఒల్లారి. ఓదుర్ : పెండ్లి, కొండేకోర్‌గదబ. ఓదుర్ : పైది, కొలామీ. నాయకీ. వన్న, వన్నా : అన్న భార్య.

దేశ్యమని **DED**, 3838.

1938. **వనిక** : పత్రిక, చీటి, జాబు (చంద్రా. 3-37), < ప్రా. వణ్ణికా, సం. పర్ణకా, వర్ణికా : వర్ణములు గలది, వ్రాత.

1939. **వంద** : రూ. వందె. తృణతతి విశేషము, ఒక విధమగు తృణ సముదాయము (ఆం. భా. 2-77), < ప్రా. వంద : సమూహము, సం. వృందమ్.

వందె : చూ. వంద (ఆం. భా. 2-77).

1940. **వన్నియ** : రూ. వన్ను, వన్నువ, వన్నువు, వన్నె[1]. శ్వేతాదివర్ణము, రంగు (పండితా. పర్వత. 341), చక్కదనము, ఒప్పిదము (దశకు. 6-64), పసిద్ధి (విక్ర. 1-35), కాంతి, శోభ (పారి. 1-120), ఇంపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(వసు. 3-33), వర్ణన (పైది. 6-85), ప్రశస్తి, ఉత్కర్ష (ఉ. రా. 4-163), బంగారము యొక్క మేలిమి (దశా. 3-116), రంగు చీర (ధనాభి. 3-38), రీతి (విప్ర. 4-27), < ప్రా. వణ్ణయ : వర్ణన గ్రంథము, వణ్ణియ : వర్ణ్యము, వణ్ణిఆ, వన్నిఆ : నమూనా, ఎఱుపు రంగు, వణ్ణ- : ప్రశంస, కీర్తి, అక్షరము, జాతి, వర్ణన, విలేపనక్రియ, చిత్రము, అప. వణ్ణ, అమాగ. వణ్ణ : రంగు, అందము, కీర్తి, వర్ణన, వణ్ణ : రంగు, దృశ్యము, కాంతి, అందము, రీతి, లావణ్యము, వణ్ణియ- : రంగువేయుట, పై. వన్న, సం. వర్ణక-, వర్ణికా, వర్ణిత-.

క. బణ్ణ : రంగు, రీతి, గుణము, త. వణ్ణమ్ : రంగు, మ. వణ్ణం : ఆకృతి, రీతి, రంగు, అందము, తు. బణ్ణ, ఒరయాన్. బన్నా.

వన్ను : చూ. వన్నియ. రంగు (కు. సం. 9-10).

వన్నువ : చూ. వన్నియ. రంగు వేయుట (కు. సం. 5-118), విధము (బసవ. 7-167).

వన్నువు : చూ. వన్నియ. వన్నె, రంగు (కు. సం. 9-11, 10-28).

వన్నె[1] : చూ. వన్నియ. బంగారము యొక్క మేలిమి (కు.సం. 1-32) శ్వేతాది వర్ణము (ఉద్యో. 2-114), కాంతి, శోభ (విక్ర. 1-44), చక్కదనము (పైది. 8-50), శృంగారచేష్ట (ప్రబోధ. 1-75), ప్రసిద్ధి (వరాహ. 3-92), ప్రశస్తి (ఆము. 6-105), వర్ణన (రాఘవ. 1-4), అలంకారము (దశా. 8-82), రంగు చీర (విజయ. 3-13), రీతి (హంస. 5-313).

1941. **వన్నె**[2] : ఒకానొక కులము (హంస. 3-28), < ప్రా. వణ్హి : అగ్ని, అమాగ. వణ్హి : యాదవ కులము (ఉత్తరరా.), సం. వహ్ని-, లేక వృష్ణి-.

వన్నెకుల క్షత్రియులు, తాము అగ్నికుల క్షత్రియులందురు. చూ. వానె.

1942. **వన్నె**[3] : ఆటవికజాతి, వన్నెకాంతలు : ఆటవికస్త్రీలు (కు.సం. 6-44) < సం. వన్య-.

1943. **వన్నె**[4] : అంకవన్నె, గుఱ్ఱము నెక్కుటకిరుపక్కల నమర్చిన యినుప మెట్టు (సారంగ. 1-82), < ప్రా. వహణ- : వహించునది, వణ్హి : అగ్రభాగము, సం. వహ్నిః : మోయునది, భరించునది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వయారము : చూ. ఒయ్యారము (కృ. శకుం. 2-136).

1944. **వయాళి** : రూ. వయ్యాళి. వహారము, అసివారువోవుట (దశా. 2-69), చం.రా. 6-73), < ప్రా. వాహియాలీ : గుఱ్ఱములపై సవారిచేయు ప్రదేశము, అప. వాహియాలి, సం. వాహ్యాలీ. గుఱ్ఱములునడచుమార్గము.

క. ఒయాళి, ఒయ్యాళి, వయ్యాళి, వైహాళి : గుఱ్ఱపుస్వారి, తు. బయ్యాళి : నడక.

1945. **వయినము** : రూ. వైనము. వివరణము (పార్వ. 2-57, మల్లుపు. 2-57), క్రమము (విష్ణు.పూ. 3, శ.ర.), '....సాని వృత్తులు పెట్టిన వైయినము' (ద. హిం. శా. 10, పు. 209, క్రీ.శ. 1261), < ప్రా. వయణం : ఉక్తి, కథనము, వయణిజ్జ-: వాక్యము, కథితము, వచనము, అప. వయణు : వచనము, మాట, ఆమాగ. వయణం : పలుకు, భాషణము, సం. వచనమ్.

క. వయిన : విధము, సాధనము, మార్గము, త. వయణమ్, వయనమ్ : రీతి, స్థితి, వివరణము, ఘ్రభత, హేతువు, తు. వయన, వయిన : యుక్తి, రీతి, నేర్పు.

వ్యాఖ్యాన శబ్ద భవమని కొందఱు, వై.దీ. 102, పురుషోత్తమ కవీయము 127, వహన శబ్ద భవమని కిట్టెల్, 1376, దేశ్యమని **DED**, 4296.

1946. **వయ్యంది** : కమ్మరి కొలిమి, అంగారధానిక (ద్వా. 4-95), < సం. వార్యంత-?

వయ్యము : చూ. వాయము. వ్యర్థము (హర. 3-66, భోజరా. 4-272).

వయ్యారము : చూ. ఒయ్యారము (ప్రబంధ. 282).

వయ్యాళి : చూ. వయాళి. స్వారి, విహారము (దశకు. 7-9, సారంగ. 1-136).

1947. **వరగ** : రూ. వరిగ, వరువు : పెద్దారుగుపైరు (విష్ణు.పూ. 3. శ.ర.), < సం. వరకః, పా. వరక-, ప్రా. వరయ.

క. బరగ, బరగు, త.మ. వరకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1948. **వరసంది** : ఒకజాతిగట్టు (ఆం. భా. 2-8), < ప్రా. వరసంధి- : అదుకు, సం. వరసంధి.

1949. **వరసము** : అశ్వశిక్షాభేదము (పి. శకుం. 1-112), < ప్రా. వరసి- వర్షము, సం. వర్ష-.

1950. **వరహా** : రూ. వరా. వరాహముద్రగల బంగారు నాణెము (యయా. 1-28, శుక. 3-50). 'వరుహా' (ద. హిం. శా. 10, పు. 276, క్రీ. శ. 1314), < ప్రా. వరాహ-, పా. వరాహ-, సం. వరాహః, మరాఠీ. వరఈ, వరాఈ, ఒక బంగారు నాణెము.

వరా : చూ. వరహా (రా. వి. 2-72, శుక. 3-404).

వరిగ : చూ. వరగ : సస్యవిశేషము (కాశీ. 3-23).

వరువు : చూ. వరగ (ద. హిం. శా. 4, 1384).

1951. **వరుసము** : సంవత్సరము (రం. రా. ఉ. 92), < ప్రా. వరసి, వరిసం : సంవత్సరము, సం. వర్షః.

1952. **వలయు** : చుట్టి తిరుగు (వేం. పంచ. 2-235), < ప్రా. వలయ- : వర్తులత, గోళాకారము, సం. వలయ-.

1953. **వల్లియ** : రూ. వల్లె.[1] వల్లెత్రాడు, పశుబంధన రజ్జువు (హరి. పూ. 6-128, పద్మ. 7-238), ఆకర్షకము (విప్ర. 2-25), వల్లియత్రాడు (అ. మ. క. 45), < ప్రా. వల్లిఆ, సం. వల్లి, వల్లికా, వల్లీ : లత.

1954. **వల్లె[1]** : చూ. వల్లియ. పశుబంధనరజ్జువు (ఉ.హరి. 4-308), వాగుర, ఉచ్చు (వేం. పంచ. 2-200).

1955. **వల్లె[2]** : మత్స్యవిశేషము (వేం. పంచ. 1-194), < పా. వల్లయ, సం. వల్లకః : జలజంతువు.

1956. **వస[1]** : ఓషధీ విశేషము, ఉగ్రగంధ (భా. రా. యు. 1260, నై. 1-17, విక్ర. 6-83), < ప్రా. వచా, వయా : ఒకానొక మూలిక, సం. వచా.

క. బజి, బజె, వజె.

వస[2] : చూ. వసము (పండితా. పురా. 114).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1957. **వసది** : జైనాలయము (పండితా. మహి. 257, బసవ. 144, పు.) < సం. వసతి, ప్రా. వసఇ-, పా. వసతి, మా. వశధి.
క. ఒసతి, బసతి, బసది, బస్తి.

1958. **వసము** : రూ. వస², వసి. శక్యము (కు. సం. 10-15, శాంతి. 4-174, బసవ. పు. 379), అధీనము (హరి.పూ. 5-142), < ప్రా. వస : అధీనము, ఆయత్తము, పరతంత్రత, ప్రభుత, ఆజ్ఞ, సామర్థ్యము, అమాగ. పా. వసం, సం. వశః.
క. బస, వస, తు. వస.
వసి : చూ. వసము. ఉత్సాహము (పండితా. దీక్షా. 6).

1959. **వహి** : ప్రసిద్ధి (పాండు. 2-12), విధము (ఉ. రా. 2-50), < ప్రా. వాహి : కథితము, ఉక్తము, ఆహ్వానము, సం. వ్యాహృత-.

వా-

వాఁక : చూ. వంక. వంకర (పరమ. 4-205).

1960. **వాఁగు** : మ్రోగు, ధ్వనించు (విజయ. 1-118), వదరు, ప్రేలు (వేణు. శ. 7), < ప్రా. వాయ్ : పఠించు, సం. వచ్.

1961. **వాఁచు** : వాయించు (వాల్మీ. 3-125, చం. రా. 2-98), < ప్రా. -వాయ- : వాద్యములు వాయించు.
cf. Bh. Krishnamurti, TVB, item No. 1150.
వాగ : చూ. పాగ. పాదుక (ద్వి. హరిశ్చ. ఉ. 135).
వాగము : చూ. వాగియ (శ్రీరం. 2-294).

1962. **వాగియ** : రూ. వాగము, వాగె. గుఱ్ఱము నోటి కళ్లెమునకు దగిలించెడు పగ్గము (ద్వి. పరమ. 230), < ప్రా. వగ్గా : లగాము, సం. వల్గా.
క. వాగె, వాఘె, బ్రాహూఈ. వాగ్.
వాగె : చూ. వాగియ (శాంతి. 2-158, చిత్రభా. 4-36).

1963. **వాడ** : వీధి (బసవ. పు. 54, నై. 3-82), పేట (కేయూ. 3-295), ఇండ్ల వరుస (ద్వి. హరిశ్చ. పూ. 110), వరుస, పంక్తి (వరాహ. 3-64), వాడవాడలు (పండితా.మహి. 179), వెలివాడ (శివరా. 3-100),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాడబులవాడ (క్రీడా. పు. 36), వాడపడినె : జారిణి (వేం. పంచ. 3-252), వాడల వాడల (రసా. 2, పు. 16), < ప్రా. వాడ, వాడి, వాడిఆ, వాడీ : ఆవరణము, తోట, పేట, ఆయా వృత్తులవారు నివసించు పేట, అమాగ. వాడ, వాడగ, వాడి : ముండ్లకంచె, పా. వాట- : ఆవరణము, సం. వాట-, వాటికా, వాటీ.

క. వాడి : పల్లె, పేట, ఆవరణము, వాడిగె : పూదోట, బాడగ, కుఇ. వాడ : ఇండ్లవరుస, కొలామీ. వాడ : దుర్గము, బ్రాహూఈ. వాడ్ : పసులదొడ్డి.

1964. **వానియము** : వర్తకము (కేయూ. 3-160), < ప్రా. వాణిఅం : వ్యాపారము, సం. వాణిజ్య-.

వానీఁడు : చూ. వానె. కుబేరుడు (సాంబ. దే. 14).

1965. **వానె** : ఒకజాతి కోమటి (కాశీ. 5-63, ఆము. 4-35), వానెకోమటి (హర. 2-141), < ప్రా. వాణియ- : వర్తకుడు, వణి, వణిఅ, వాణి : వైశ్యుడు, అప. అమాగ. వణి, వణియ : బేహారి, అమాగ. వాణియ, వాణియగ, వాణిజ్జ : వ్యాపారము, నాగరఅప. వణి, సం. వాణిజ, వాణిజిక, వాణిజ్య-.

క. వాణియ. త. వాణియర్, మ. వాణియన్ : తైలికుడు.

1966. **వాయనము** : వ్రతకాలమందు దేవతకు, విశేషించి బ్రాహ్మణునకు, ముత్తైదవలకు నిచ్చెడి భక్ష్యపదార్థముల ఉపహారము, ఉఆయణం, ఉవాయణం : కానుక, అమాగ. వాయణం, పా. ఉపాయనం : కానుక, సం. ఉపాయనమ్, వాయనమ్ : బహుమతి, దేవతలకు నివేదించెడిది.

క. బాగిన, బాయిన, వాయన.

తత్సమమని శ. ర., సూ. ని.

1967. **వాయము** : రూ. వయ్యము, వ్యర్థము (ఉద్యో. 4-201, మార్కం. 4-217), < ప్రా. వాయ- : శుష్కము, మరాఠీ. వాయ- : వ్యర్థము, నిష్ప్రయోజనము, సం. వృథా.

దేశ్యమని శ. ర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1968. **వాయి** : వాతరోగము (ఆం. భా. 2-125), < ప్రా. వాయ : గాలి, వాయువు, అమాగ. వాఉ, వాయ, సం. వాత.

1969. **వాయించు** : మ్రోగింపు (హరి.పూ. 6-101), < ప్రా. వాఏ : వాయించు, వాయ : మ్రోయించుట, వాయణ- : వాదనము, వాయగ : సంగీత సాధకుడు, అమాగ. వాయ : వాయించు, వాఇఅ : వాద్యములను వాయించు విద్య.

వాయింపు : వాయించుట (ఆం. భా. 1-26) చూ. వాయించు.

1970. **వాయిదము** : వాద్యము (యయా. 4-84, నీలా. 3-48), వాయిదకాడు (ద్వి. పరమ. 551), వాయిదకాలి (వైజ. 1-123), < ప్రా. వాయిత్తం, వజ్జం, వాద్యము, అమాగ. వాయిత్తం : సంగీతసాధనము, సం. వాదిత్ర-, వాద్య-.

వారిజము : చూ. బాడిదము (ఆం. భా. 2-43).

వారిదము : చూ. బాడిదము (అచ్చ. రా. యు. 504).

1971. **వారు** : ఉడుగు. వారక : ఉడుగక (శాంతి. 5-249), వారని : ఉడుగని (పి. శకుం. 2-105), వారని : తక్కువకాని (ఆది. 5-42), < ప్రా. వార : నిషేధించు, నిరోధించు, పా. వారేతి : నివారించు, అడ్డగించు, సం. వారయతి.

క. బారిసు, వారిసు : తొలగించు, వెనుదీయు, ఆగు, నిర్మూలించు. ఈ ధాతువునకు వ్యతిరేక క్త్వార్థక, వ్యతిరేకార్థక విశేషణ రూపములు మాత్రము కానవచ్చుచున్నవి.

cf. Bh. Krishnamurti, TVB, item No. 1154.

1972. **వారువము** : రూ. వార్వము, వాపురము. గుఱ్ఱము (కు. సం. 11-6, నిర్వ. 7-24, కాశీ. 3-10), వాహనము (నీలా. 1-6), వారువపు జన్నము : అశ్వమేధ యాగము (అచ్చ. రా. బాల. 58), < ప్రా. వాడవా : గోడిగ, పా. వళవా, బళవా, సం. వాడబం, వాడవం, వడబ : వడవా సంబంధి.

క. వారువ : గుఱ్ఱము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అశ్వాశబ్దభవమని సూరకవి, అర్వాశబ్దభవమని పై. పా., పు. 66,దేశ్యమని శ.ర.

వార్వము : చూ. వారువము (రుక్మాం. 1-60, కళా. 3-62).

1973. **వాలము** : బెబ్బులి (సారంగ. 1-102), < ప్రా. వాల- : క్రూర జంతువు, పా. వాళ- : మృగము, సం. వ్యాలః.

త. ఆళి : సింహము.

1974. **వాలు** : కత్తి (ఆది. 2-155, భీష్మ. 2-191), < ప్రా. వాల-, సం. వాలః.

క. బాళె, త. వాళై, మ. వాళమీన్, తు. బాలదె, బాలెమీను, కొడగు. బాళెమీను.

1975. **వాలుగ** : రూ. వాలలగు, వాలువ, వాలువు. చేప (దశా. 1-136, రసిక. 3-55), వాలుగపాము : మత్స్యవిశేషము. < ప్రా. వాలగ : పాము, అమాగ. వాలగ, వాల, బాలగ : పాము, సం. వ్యాళక-.

క. బాళె, త. వాళై, మ. వాళమీన్, తు. బాలదె, బాలెమీను, కొడగు. బాళెమీను.

వాలుగు : చూ. వాలుగ (విరా. 2-83).

1976. **వాలుమీకి** : వాల్మీకి, వాలుమీకేసుడు : వాల్మీకి ప్రతిష్ఠితుడగు నొక దేవుడు (బసవ. పు. 300) < సం. వాల్మీకిః, అమాగ. పా. శౌ. వమ్మీఇ.

వాలువ : చూ. వాలుగ (వేం. పంచ. 4-133).

వాలువు : చూ. వాలుగ (కు. సం. 11-156, ద్వా. 1-221).

1977. **వావి** : శాస్త్రీయమైన సంబంధ యోగ్యత, అనుకూలమైన సంబంధ యోగ్యత (ఆర. 1-362, శాంతి. 1-313), < ప్రా. వావిఅ : పరిపూర్ణత, వాయ : వివాహము, వేవజ్జ : వివాహము, అమాగ. వావి : వ్యాపించుట, వావిత్తం : వ్యాపిత్వము, సం. వ్రాయ- : వివాహము, ? భావ-.

క. వావి, హావె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాపురము : చూ. వారువము. వాహనము (వరాహ. 9-88), గుఱ్ఱము (ఆం. భా. 2-196, రా. వి. 1-71).

వాస : చూ. వాసము (అని. 1-48).

1978. **వాసము** : రూ. వాస. ఇంటిమీదబఱచెడి పట్టె (ఆము. 4-127, కవిచో. 90) < ప్రా. వంస- : వెదురు, వేణువు, అమాగ. వంస-, వంసగ- : అడ్డదూలము, పా. వంస- : వెదురు, మరాఠీ. వాసా, వాంసా : అట్టపట్టె, వాసము, సం. వంశ-.

క. బంచ, వంచె : వెదురు, బాసె : వాసము, త. వాచమ్ : అడ్డుపట్టె, మ. వంచి : వెదురు, పర్జి. వాచొం, అడ్డపట్టె, కొలామీ. వాచ : దూలము, గోండీ. వాసాం.

1979. **వాసి** : ఆధిక్యము (రం. రా. యు. 287), లాభము (హర. 2-139), గొప్పతనము (పారి. పీఠి. 9), అందము (విజయ. 2-45), ప్రసిద్ధి, కీర్తి (పైడి. 2-184). పరాక్రమము (రా. వి. 5-5), ఔన్నత్యము (ఆం. భా. 2-123), < సం. వాసి- : గర్జించుట, పాడుట, కేక వేయుట, సింహనాదము, నాదము, భాషణము - లేక - వాచి : పలుకు, వాగ్దానము, ధ్రువీకరణము.

క. వాసి : నిర్ణయోక్తి, వాగ్దానము, సద్గుణము, ఆధిక్యము, ఎన్నిక, త. వాచి : గుణము, స్వభావము, అర్హత, ఔచిత్యము, ఉత్తమస్థితి, మ. వాసి : పెచ్చు. తు. వాసి : కీర్తి, బాగుపడుట.

1980. **వాసె**[1] : పిల్లన గ్రోవి (యయా. 4-12), వాసెగ్రోలు : మురళి (బసవ. పు. 141, ద్వా. 8-170, ఆము. 4-35), 'వాసికాడు' (ద. హిం. శా. 10, పు. 87, క్రీ. శ. 1171), 'వాసెకానికి' (పైడి, పు. 227, క్రీ. శ. 1269), < ప్రా. వంసిఅ : మురళినూదువాడు, వంస, వంసీ : వాద్యవిశేషము, మురళి, అమాగ. వంస, వంసీ : మురళి, పా. వంస : వెదురుతోజేసిన మురళి, సం. వంశీ.

క. వాస : వేణువు, వాసగార : మురళి వాయించువాడు, వాసరద : మురళిరవము, మ. వంచి, వఙ్ఞో : వెదురు, కొలామీ. వస్ : మురళి, నాయకీ. వచ్చె : మురళి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1981. **వాసె²** : వైశ్యుడు, కోమటి (ఆం. వాచ. 2318), < ప్రా. వఇస, వఇస్స, వేసిఇ, వేస్స, వర్ణవిశేషము, వణిగ్జాతి, వేసీ : కోమటిది, అమాగ. వఇస్స, వెస్స, పా. వేస్స. సం. వైశ్య-.

1982. **వాసెన** : కుండముతి మూయగట్టిన గుడ్డ (పండితా. పురా. 443), వాసెనకట్టు : వాసెనగుడ్డ కట్టువలె తలకు కట్టెడు కట్టు (పారి. 1-99, సారంగ. 2-150, శుక. 4-38, రాధికా. 3-57), < ప్రా వాసణం : వసనము, వస్త్రము, పా. వాసనం : గుడ్డలు, సం. వాసనమ్ : వస్త్రము, ఆచ్ఛాదనము, కప్పు, ఆచ్ఛాదకవస్త్రము.

వాహి : చూ. వహి : ప్రసిద్ధి (ఘటికా. 2-164).

వి-

విగడము : వికటము (పి.శకుం. 1-86), < ప్రా. విగడ, విఅడ, సం. వికటః.

1983. **విగడియ** : గడియలో అఱువదవభాగము (రామా. 8-64), < ప్రా. విఘడిఆ, సం. విఘటికా : ఒకానొక కాల పరిమాణము, గడియలో ఇరువది మూడవవంతు.

1984. **వింగడము** : రూ. వింగళము, వెంగడము. సుందరము (ఆము. 4-50), విశాలము, విస్తృతము (పైది. 5-4), విపరీతము (విజయ. 2-8), వింగడించు : వేఱుపఱుచు (హ.న. 2-113), దుముకు (ప్రబంధ. 84), < ప్రా. విఘడణం, విహాడణం : విడదీయుట, వేర్పఱుచుట, ప్రకటించుట, సం. విఘటనమ్ : వేర్పఱుచుట.

క. వింగడ : విభజించుట, వియోగము, వింగడిసు : వింగడించు, త. వింకట, వింకల. విశంకట శబ్దభవమని సూ.ని.

వింగళము : చూ. వింగడము. వింగళింపు : మల్లబంధ విశేషము (ప్రబంధ. 78, మల్లుపు. 3-69), వింగళించు : దుముకు (ప్రబంధ. 791).

1985. **విచ్ఛాయ** : రత్నదోషవిశేషము (శ. ర.) < ప్రా. విచ్ఛాయ : నిస్తేజము, కాంతిరహితము, సం. విచ్ఛాయ-.

VN-43

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1986. **వింజము** : వింధ్యపర్వతము (భా. రా. యు. 729, ఉద్యో. 3-255), వింజకోన : వింధ్యపర్వతము యొక్క లోయ (ఇందు. 2-50), < ప్రా. వింఝ-: వింధ్యాచలము, అప. అమాగ. జైమహా. శౌ. వింఝ-: వింధ్య పర్వతము, సం. వింధ్యః.

1987. **విటతటము** : రూ. విటతాటనము, విటతాటము, వీటతాటము. తాఱు మాఱు, వ్యత్యాసము (మై. 3-82), < సం. వ్యత్యస్తమ్.

విటతాటనము : చూ. విటతటము (విరా. 5-56, మొ.రా.- సుం. 141).

విటతాటము : చూ. విటతటము (రం. రా. యు. 333), తుత్తుమురు (వి. పు. 8-59), విటతాటమాడు : తాఱుమాఱుచేయు (పండితా. వాద. 205), తుత్తుమురుచేయు (పైడి. వాద. 200).

విడియ : చూ. వీడియము. తాంబూలము (బసవ. 5-201), ధనము నించు సంచి (పైడి. 5-275).

విడియము : చూ. వీడియము (కు. సం. 7-132, పండితా. పర్వత. 353).

విడెము : చూ. వీడియము (పండితా. పర్వత. 428, తాళ్ల. 4-129, విజయ. 3-198, దశా. 2-130, రాధికా. 1-129).

1988. **విడ్డూరము** : ఉపద్రవము (పల్నా. పం. 338), మౌర్ఖ్యము (శ.ర.), < ప్రా. విడ్డరం, విడ్డిరం : ఆటోపము, ఆడంబరము, భయంకరము, విడ్డురీ : ఆడంబరము, సం. విడ్వరః (సూ. ని.).

క. విడూర, విడ్డూర : ద్వేషము, తు. విడూర, విడ్డూర : ఆటంకము,

విడ్డెము : చూ. వీడియము (అప్ప. 1-99).

విడ్యము : చూ. వీడియము (పరాహ. 1-14, యయా. 4-119).

1989. **విత** : రూ. వితా. వ్యర్థము (శశాం. 3-73, అచ్చ. రా. బాల. 50), వితవిత (శుక. 2-138), < సం. వృథా, ప్రా. విథా, విహా : నిరర్థకము, వ్యర్థము.

క. వితె : అనావశ్యకము, వ్యర్థముగా, తప్పుగా, సోమరిగా, నిష్ప్రయో జనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1990. **వితము** : విధము (ఘటికా. 2-124, యయా. 5-42, రాధికా. 2-141), ఉపాయము (ఉ. రా. 7-181), వితమరి : కార్యపద్ధతి నెఱిగినవాడు (అప్ప. 4-327), < సం. విధః, అప. ప్రా. విహ- : భేదము, ప్రకారము, ప్రా. విహో, పా. విధ- : రీతి, క్రమము, విధా : రీతి, పద్ధతి, క్రమము, దినుసు. విధా శబ్ద భవమని సూ. ని.

వితా : చూ. విత (దశా. 4-34, చం.రా. 2-84), వితావిత (దశా. 7-297, శశాం. 2-20).

1991. **వితాకు** : సంతాపము (ఘటికా. 1-14), పరాకు (ఉ. రా. 4-12), పారవశ్యము (శశాం. 2-78), పరవశత నందిన వ్యక్తి (విజయ. 1-138), నిశ్చేష్టితుడు (రాధికా. 3), వితాకుడు : నిశ్చేష్టితుడు (వరాహ. 10-8). వితాకుపడు : నిశ్చేష్టితుడు (ద్వా. 3-21), వితాకురాలు (సారంగ. 3-153), < ప్రా. విగ్ధక్క-, విధక్క- : విరోధిగా జేయుట, విత్థక్క- : విలంబముచేయు, విరోధించు, ? సం. వ్యథాక-.

1992. **విత్త** : మిక్కిలి చిన్నగోనె (వి.పు. 6-24, ఆం.భా. 2-266), < ప్రా. విత్థ- : బంగారము, సం. విస్తః, విస్తా : బంగారుయొక్క ఒక తూనిక.

1993. **విది** : అదృష్టము, స్థితి (శ్రీ పర్వము, కూచిమంచి తిమ్మనచే ఉదాహృతము), < సం. విధః, అమాగ. ప్రా. విహి.

క. బిది : బ్రహ్మ, తు. బిబి, బిబియ : విధి.

1994. **విదియ** : పక్షమందు రెండవ తిథి (భా. రా. ఆర. 1-280, అను. 3-161, హరి.పూ. 2-134, ఆర. 5-207, మార్క. 3-216, హర. 3-23, జై. 8-48), '....విదియను....' (ద. హిం. శా. 10, అనుబంధము 2, పుట. 59, క్రీ. శ. 1122), < సం. ద్వితీయా, అప. దుఇజ్జ, దుఇయ, బిఇజ్జయ, బిదిఅ, బియఅ, బీఅయ, బీయఅ : ద్వితీయ, అమాగ. దుచ్చ, బిఇయ, బీయ, విఇయ, అశోక ప్రా. బితియ (కార్లే.), జైమహా. దుఇయ, బిఇయ, బీయ, పా. దుతియ, దుతీయక : రెండవ, ప్రా. దుఇఅ, దుఇజ్జ, మతీఅ : రెండవ, భీఆ : విదియ, మా.శౌ. దుదిఅ : ద్వితీయము.

క. బిదిగె, బిదియె, తు. బిదిగె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1995. **విద్దె** : చదువు (రం. రా. బాల. 21, సకల నీతి. 1-68), దంభ వాక్యము, బడాయి (బసవ. పు. 340), మాయ (చంద్ర. 2-128), విద్దెల తల్లి : సరస్వతి (శేష. 5), < సం. విద్యా, అప. విజ్జ : విద్య, విజ్జాసాల : విద్యాశాల, అమాగ. విజ్జా : కళ, శాస్త్రము, పా. విజ్జా : ప్రా. విజ్జా : శాస్త్రజ్ఞానము, కళ, మంత్రము.

క. బిజ్జ, బిజ్జె, విద్దె : విద్య, బిజ్జెగ : విద్యావంతుడు, త. విచ్చై, విత్తై, మ. విచ్చ : నేర్పు, ఆశ్చర్యము.

1996. **విద్దెము** : తొలుసారి బాలకులు లేచి నిలువబడుట, బాల క్రీడా విశేషము (భా. రా. యు. 263, ద్వా. 3-49, దశా. 5-71, ఇందు. 2-17, అని. 2-21), < సం. విద్యా.

మ. విచ్చ : క్రీడాపరత్వము.

వినపము : చూ. విన్నపము (ప్రబంధ. 165).

విన్న : చూ. విన్నన. వివర్ణమైనది, కాంతిహీనము (నిర్వ. 8-40, ద్రో. 1-26).

1997. **విన్నన** : రూ. విన్న. వైవర్ణ్యము, కాంతిహీనత (భీష్మ. 1-300), < సం. వికీర్ణ-.

విన్ననువు : చూ. విన్నాణము. నేర్పు (కు. సం. 11-95, శాంతి. 4-179, హరి. పూ. 8-15), విధము, రీతి (ఉ. హరి. 6-108).

1998. **విన్నపము** : రూ. వినపము. మనవి (ఆర. 3-13, కు. సం. 3-102, భా. రా. యు. 767, పండితా. పర్వత. 543, నృ.1-1), 'విజ్ఞాపనము నకు విన్నపంబు' (అప్ప. 3-54), '....విన్నపం సేస్తేను' (ద.హిం.శా. 10, పు. 388, క్రీ. శ. 1530), < ప్రా. విన్నప్పం, విణ్ణవం, విన్నవం, విన్నవణం : నివేదనము, విజ్ఞాపనము, విణ్ణత్తి : ప్రార్థన, అప. విణ్ణవ, అమాగ. విణ్ణవణం, విణ్ణవణా : ప్రార్థన, విన్నప్పం : అభ్యర్థన, పా. విఞ్ఞాపన-, సం. విజ్ఞాపన-.

క. బిన్నప, బిన్నవ, బిన్నహ, త. విణ్ణపం, తు. బిన్నయ, బిన్నహ.

1999. **విన్నాణము** : రూ. విన్ననువు. మల్లబంధము (భా. రా. యు. 718, విరాట. 2-15, భాగ. 10, పూ. 1346), నేర్పు (భాగ. 10, పూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1478), ఒప్పిదము (వసు. 2-138), 'విజ్ఞానమునకు ఖావింప భిన్నా ణంబు' (అప్ప. 3-54), విన్నాణి : సన్న్యాసి (విజ్ఞ. 2-87), సమర్థుడు (భాగ. 2-16), నేర్పరి (చిత్రభా. 8-124), < ప్రా. విణ్ణాణం, విన్నాణం : సద్బోధ, జ్ఞానము, కళ, శిల్పము, మేథ, బుద్ధి, అమాగ. విణ్ణాణం, విన్నాణం : బోధ, జ్ఞానము.

క. బిన్నణ, బిన్నాణ, విన్నాణ : ఎఱుక, నేర్పు, శిల్పము, యుక్తి, బిన్నాణి : నేర్పరి.

2000. విబూది : భూతి, బూది (ఆం. భా. 1-48), < సం. విభూతిః, ప్రా. విభూఇ.

క. ఇబత్తి, ఈబూతి, ఊబత్తి.

2001. **వియ్యంకుఁడు** : వియ్యమందినవాడు, పెండ్లి కుమార్తె తండ్రియు, పెండ్లి కొడుకు తండ్రియు పరస్పరము వియ్యంకులు (ఆం.భా. 2-114), చూ. వియ్యము.

2002. **వియ్యము** : రూ. వీయము. వియ్యంకుడు (విరా. 5-365), వియ్యపు రాలు (దశకు. 12-25), చుట్టము (ఉద్యో. 3-341, 4-15), చుట్ట ఱికము (ఆర. 7-195, కేయూ. 4-118), వైవాహిక సంబంధము (ఉ. హరి. 5-31, నా. పంచ. 3-269), వినయము (కృ. శకుం. 1-14), < ప్రా. విఆహ : పరిణయము, వేవాహిఆ : సంబంధి, వివాహ సంబంధి, అమాగ. వీఇ : సంబంధము, చుట్టఱికము, బిఅం : జోడు, యుగ్మము, పా. వివాహ, మరాఠీ ఇవాంయీ, వ్యాహీ : వియ్యంకుడు, బెంగాలీ. వేహాఈ, బేహాఇ, బేయాఇ : వైవాహికము, బేఇ : వియ్యంకుడు, అస్సామీ. బియా : వివాహము, పంజాబీ. బియాహ్, విఆహ్, నేపాలీ. బిహా : పరిణయము, గుజరాతీ. వేవఇ, సం. వివాహ-, వైవాహిక.-

క. బియ్యగ, బీగ : వివాహసంబంధి, వియ్యంకుడు, బీగతి : వియ్యపు రాలు, తు. బీగె : వియ్యము, బీగతన : వియ్యము

దేశ్యమని **DED**, 4476.

2003. **విరటుడు** : విరాటరాజు (విరా. 1-228, 2-257, 3-69, కర్ణ. 2-82), < సం. విరాటః, ప్రా. విరాడ- : దేశవిశేషము, వఇరాడ- : ఒకానొకదేశము - మత్స్యదేశరాజధాని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరలి : చూ. విరాళి. విరలిగొను : మోహపడు, వలచు (కు. సం. 4-113, 5-45).

2004. విరాడము : ఒకవిధమయిన పన్ను, నజరానా (ద్వి. పరమ. 197), < ప్రా. విరల- : అల్పము, అరుదైనది, సం. విరల- : క్వాచిత్కము. 'విరాళము' అని వ్యవహారము.

విరాళము : చూ. విరాళి. విరహము (నీలా. 1-103), వలపు, మోహము (పైడి. 2-26).

2005. విరాళి : రూ. విరలి, విరాళము. మోహము (నై. 4-32, మను. 2-9), భక్తి (వి. పు. 2-286), మోహముకలది (ధనాభి. 2-60), వియోగము కలది (రా. వి. 3-8), విరాళిగొను : మోహపడు (విక్ర. 8-48), విరాళిగొలుపు (హర. 5-53), < ప్రా. విరహ-, పా. విరహ-, సం. విరహ.

2006. విరుపాచ్చ : విరూపాక్షుడు, 'వేగమింతేలయ్య విరుపాచ్చదేవ' (బసవ. 7 ఆ), < సం. విరూపాక్ష : విషమనేత్రుడు.

2007. వివరము : విస్పష్టత (ద్వి. పరమ. 335), వివరకట్టు : స్పష్టపడు (మల్లుపు. 4-65), వివరపట్టు : విశదమగు (వేం. పంచ. 3-295), వివరించు : స్పష్టపఱుచు (మార్కం. 1-111), విచారణచేయు (కళా. 2-31), చెప్పు (ద్వి. పరమ. 335), < ప్రా. వివరణం : వ్యాఖ్యానము, సం. వివరణమ్.

క. వివరు, తు. వివర.

2008. వివరి : విచారణశక్తికలవాడు, వివేకి (ద్వా. 1-18). చూ. వివరము.

2009. వివ్వచ్చుఁడు : అర్జునుఁడు (ఆది. 8-185, విరా. 4-181, దశకు. 8-10, హర. 7-41), < ప్రా. బీభచ్ఛ-, బీహచ్ఛ-, బీభత్త, బిభచ్ఛ- : భయంకరము, భయజనకము, బీభత్సరసము, అమాగ. జైమహా. శౌ. బీభచ్ఛ-, శౌ. బీహచ్ఛ-, మా. బీహశ్చ-, సం. బీభత్స-. 'వివ్వచ్చము' అను నారోపమును కొన్ని నిఘంటువుల ఉద్ధృతము. చూ. కాంబెల్, 534, శ. ర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2010. **విసదారి** : సర్పము, పాము (అచ్చ. రా. బాల. 5). < ప్రా. విసధారి, విసహర- : పాము, సం. విషధారీ : పాము.

2011. **విసము** : గరళము, విషము (పండితా. వాద. 606, పర్వత. 546, బసవ. పు. 559, నృ. 4-41), నీరు (యయా. 1-28), విసపుమేఁతరి: శిపుడు (మృ. వి. 1-22), విసప్రమాను : విషవృక్షము (నీలా. 1-80), < ప్రా. విసం : గరళము, జలము, అప. అమాగ. జై మహా. పా. శౌ. విసం, మా. విశం (మృచ్ఛ.) సం. విషమ్.

క. బిస, విస, త. మ. విటమ్, తు. ఇస, విశ, విస, కుఇ. బీస, కువి. విషొమి, ఒరయాన్. బిక్ష్, బిస్, బిసీ.

2012. **విసరు** : ఆడించు (ఆను. 2-270), త్రిప్పు (ఉ. హరి. 1-166), రువ్వు (హర. 1-27), < ప్రా. విసర- : తొలగు, జరుగు, సం. విసరః : ప్రసరించుట, వ్యాపించుట.

cf. **Bh. Krishnamurti, TVB, item No.** 1175.

2013. **విసుమానము** : ఆశ్చర్యకరము (విరా. 3-7, కాశీ. 4-178), ఎగుడు డిగుడైనది (మను. 4-73), ఆశ్చర్యము (ద్వి.పరమ. 51), < సం. విస్మయ-, విస్మాపన-, అప.అమాగ.జై మహా.పా.ప్రా.శౌ. వింహయం, చూపై. పై. పిసుమఅ, మా. విశ్మఅ, ప్రా. వింహావణం, వింహావణా : విస్మయమును కల్గించునది.

క. విసుమయ, మ. విస్మయం.

2014. **విసువాసము** : నమ్మకము, విసువాసి : నమ్మకముకలవాడు (ఆం.భా. 3-10), < సం. విశ్వాసః, అమాగ. పా. శౌ. విస్సాస, శౌ. వీసస-, ప్రా. విస్సస-విశ్వసించు, విస్సాస, వీసాస : శ్రద్ధ, ప్రతీతి.

క. ఇసవాస, త. విచువాచమ్.

2015. **విస్స** : విస్సయ్య : వ్యక్తివాచకము (బసవ. పు. 537), 'విస్సయ' (**Ep. Ind.** V, **p.** 63, *Karkuluru* **plates of** *Allaya doDD*., 1430 **A.D.**), < ప్రా. విస్స-, సం. విశ్వ- (విశ్వనాథ, విశ్వంభర, విశ్వేశ్వర-).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2016. విస్సందు : మల్లబంధవిశేషము (ప్రబంధ. 78, మల్లుపు. 3-68), < ప్రా. విస్సంద-: జారు, బొట్టుబొట్టుగా పడు, సం. విష్యందః, విస్యంద : ప్రవహించుట, స్రవించుట, విష్యంద్ : స్రవించు, పైకిపొరలు.

వీ-

వీటతాటము : చూ. విటతటము. భిన్నము, భగ్నము (ద్రో. 1-275, కేయూ. 2-103).

2017. **వీడియము** : రూ. విడియ, విడియము, విడెము, విడ్డెము, విద్యము, వీడె, వీడెము, వీడ్యము. సజ్జిత తాంబూలము (పండితా. పర్వత. 373, క్రీడా.పు. 96, కాశ. 1-35, పాండు. 1-29, విజయ. 3-198, దశా. 8-108), < ప్రా. వీడిఆ, బీడగం, బీడి, బీడీ : తములము, సం. వీటకమ్, వీటికా, వీటీ.

క. వీళయ, వీళిగె, వీళె, వీళియ, వీళ్య, త. వీటికై, మ. వీటిక, తు. వీళె, వీళ్య. అనార్యభాషలనుండి ఎరవు తేబడిన పదము కానోపునని కొందఱు. చూ. R.L. Turner, N.D., p. 447.

వీడె : చూ. వీడియము (కు. సం. 4-96).

వీడెము : చూ. వీడియము (ఉ. హరి. 3-147, నై. 6-141, ఆము. 1-60, వైజ. 4-24).

వీడ్యము : చూ. వీడియము (పండితా. పురా. 167, కాశీ. 2-81, పాండు. 3-4).

2018. **వీణియ**[1] : రూ. వీణె[1], వీనియ. విపంచి, వాద్య విశేషము (క్రీడా. పు. 95, కళా. 6-217, వైజ. 1-118), < ప్రా. వీణిఆ, వీణా, పా. వీణా, అమాగ. వీణ, సం. వీణా, వీణికా.

క. బీణె, వీణె, తు. ఈణె, బీణె, వీణె.

2019. **వీణియ**[2] : రూ. వీణె[2]. కస్తూరి మృగము యొక్క కస్తూరి యుండెడు బొడ్డుకాయ (భల్లా. 3, శ.ర.), < ప్రా. విణయా, సం. వినతా : ఒక దినుసు బుట్ట.

వీణె[1] : చూ. వీణియ[1]. (కు. సం. 3-82).

వీణె[2] : చూ. వీణియ[2]. (విజయ. 2-90).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2020. **వీది** : వాడ, వీధి, ఇండ్లవరుసలు రెంటికి నడిమిత్రోవ (దశకు. 9-41), ఆకసవీది (చిత్రభా. 6-127), ఉప్పరవీది (విరా. 3-176), వినువీది (భీష్మ. 3-224), వీది వీదుల (పండితా. దీక్షా. 122), వీది వీదులు (అచ్చ. సుం. 164), < సం. వీథీ, అమాగ. వీహి, పా. వీథి, ప్రా. వీహి, వీహియా, వీహీ.

క. బీది, వీది, మ. వీతి, వీది, తు. బీది.

వీనియ : చూ. వీణియ[1] (యయా. 4-13).

వీయము : చూ. వియ్యము. వైవాహిక సంబంధము (దశకు. 7-69), వీయమందు : సంబంధము చేయు (చం. రా. 3-108), వీయపురాలు (విజయ. 3-126).

వీరమద్దియ : చూ. వీరముద్దియ. స్త్రీలు కాలి పెద్ద వ్రేలిని ధరించెడు భూషణ విశేషము (ఉ. హరి. 5-64).

2021. **వీరమద్దెల** : వాద్య విశేషము (కు. సం. 11-51), < ప్రా. వీర మద్దలో, సం. వీర మర్దలః.

2022. **వీరముద్దియ** : రూ. వీరమద్దియ, వీరముద్దె. స్త్రీలు కాలి పెద్ద వ్రేలిని ధరించెడు భూషణ విశేషము (నై. 6-44), < ప్రా. వీరముద్దిఆ, సం. వీరముద్రికా : కాలి నడిమి వ్రేలిని ధరించెడు భూషా విశేషము.

వీరముద్దె : చూ. వీరముద్దియ (కళా. 7-66).

2023. **వీరవట్టము** : వీరులు ధరించు బిరుద చిహ్నము (పండితా. పర్వత. 362), < ప్రా. వీరవట్టం, సం. వీరపట్టః : వీరులు ధరించెడి యొక విధమైన వేషము.

2024. **వీసము** : రూకలో పదునాఱవ భాగము (కాశీ. 6-277, జై. 2-109, రుక్మాం. 3-58, రాయవా. 2-11), '....వీసము గొనెడిది....' (ద. హిం. శా. 10, పు. 226, క్రీ. శ. 1269), < ప్రా. వీసం, వీసా : ఇరువది, అప. వీస, వీసఇ, అమాగ. వీస, వీసఇ : ఇరువది, అశోక ప్రా. వీస (నాసిక), జైమహా. వీస, వీసం. పా. వీసతి, సం. వింశ-, వింశతి. క. వీస, త. వీచమ్ : పదాఱవపాలు, మ. వీశం : బంగారు నాణెములో పదాఱవపాలు, తు. వీస, వీసు : పదాఱవపాలు, బంగారు తూనిక, కుఇ. వీస : మూడు పౌనుల తూనిక.

దేశ్యమని శ. ర., **DED**, 4478.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2025. **వీసర** : కొఱత, వెలితి, వీసరవుచ్చు : వెలితిపడజేయు (జై. 1-56), వీసరవోవు (శాంతి. 2-335), వీసరవోవు (నై. 1-70), < ప్రా. వీసర, వీసరిఅ, విసరిఅ, విస్సర : విస్మృతము, జైమహా. విస్సరియ, జైశౌ. వీసరిద, మా. విసుమలేది : విస్మరించుట, శౌ. విసుమర, సం. విస్మృ-, విస్మర, విస్మృత-.

క. బీసర : నాశము, తుది.

2026. **వీసె** : నలువది పలముల యెత్తు, నూట ఇరువది తులముల తూనిక (ఆం. భా. 2-269), వీసెడు (అప్ప. 5-72), < ప్రా. వీసియా : ఇరువదింటి మొత్తము, సం. వింశక, వింశికా : ఇరువది, వీశః : ఒకానొక తూనిక. చూ. వీసము.

వె-

2027. **వెకలి** : రూ. వెక్కలి. మూఢుడు (రం. రా. సుం. 251), వెఱ్ఱిది, అర్థము కానిది (విక్ర. 8-8), ఆసక్తము (ప్రబోధ. 5-59), ఆసక్తురాలు (పాండు. 3-62), అర్థములేనిది (వాల్మీ. 1-33), వెకలితనము : మూఢత్వము (చంద్రా. 2-145), < ప్రా. వికల, విఅల, విగల : వ్యాకులము, హీనము, వంధ్యము, సం. వికలః.

వెక్కలి : చూ. వెకలి (నవనా. 3 భా., శ. ర.).

2028. **వెక్కసు** : వికృతము (ద్వి. హరిశ్చ. పూ. 1484), వికారముగలవాడు (భాగ. 7-254), క్షుద్రము (అప్ప. 1-348), 'వెక్కురు నాగను వికృతంబు విలసిల్లు' (ఆం. భా. 1-132), వెక్కిరించు : అపహాస్యము చేయు (కు. సం. 10-145), వికారచేష్టలు చేయు (భాగ. 10. ఉ. 544), ఇతరుల వేషభాషాచేష్టలననుకరించుచు హాస్యముకావించు (అని. 1-12), < ప్రా. విక్కిరియా : వికృతి, వికారము, సం. విక్రియా : కోపరాగాది సూచకమగు మనోవికారము, మార్పు, వైకల్యము.

2029. **వెగ** : వెగవెగ : శీఘ్రముగా నడచుటయందగు ధ్వనికనుకరణము (కృష్ణ. 3-46), < ప్రా. వెగ్గ : వేగము, సం. వేగ-.

2030. **వెగటు** : విరసము (పరమ. 3-37), అనిష్టము (ఇందు. 2-177), వైరస్యము (హన. 2-18, కువల. 2-15), < సం. వికట- : రోత కల్గించునది, ప్రా. విగడ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2031. **వెగడు** : భయము (ఆది. 2-131, కు. సం. 12-108), దుఃఖము (నిర్వ. 8-109), తడబాటు (విరా. 1-276), తల్లడము (పైది. ౕ-336), < ప్రా. విగడ, విఅడ, అమాగ. విగడ : మార్పాటునంది నది, విహ్వలము, సం. వికృత-, వికట-.

క. విగడ : దుష్టుడు, విగడిసు : అడ్డముతిరుగు, తు. విగడ : భయంకరము, తీక్ష్ణము, ప్రతికూలము, బెగడుని : భయపడు, తల్లడపడు.

2032. **వెగ్గము** : పంతము (ద్వి. పరమ. 336), < ప్రా. విగ్గహ- : కలహము, యుద్ధము, వివాదము, సం. విగ్రహః.

వెంగడము : చూ. వింగడము. తాఱుమాఱయినది (విజయ. 2-8).

2033. **వెంగెము** : వ్యంజనచేత తెలియదగిన యర్థము, విపరీతార్థము (నీతి. 76), వెంగెమాడు : వ్యంగ్యార్థము వచ్చునట్టు మాటాడు, పరిహాసము చేయు (శృం. వత్త. శ. 101), వెంగెములాడు : ఎగతాళిచేయు (ద్వి. పరమ. 315), < ప్రా. విఅంగియ : నిందితము, సం. వ్యంగ్యమ్.

2034. **వెచ్చము** : వ్యయము (విక్ర. 2-167, రుక్మాం. 4-102), ఇంటి వాడకమునకు కావలసిన చిల్లర సరకులయప్పు (పి. శకుం. 1-78), ఇంటివాడకమునకు కావలసిన చిల్లర సరకు (శుక. 2-183, వైజ. 3-102), దినవెచ్చము (శ్రీనా. చాటువు, పాండు. 3-16), వెచ్చకాఁడు : విటుడు (జాహ్న. 4-41), వెచ్చపడు : వ్యయమగు (పరమ. 5-57), వెచ్చపెట్టు : వెచ్చించు (విక్ర. 2-163), వెచ్చించు (భీమ. 4-32), < ప్రా. విచ్చ : వ్యయము సేయు, విచ్చ, వెచ్చ, వెచ్చఇ, సం. వ్యయః.

క. వెచ్చ : ఖర్చు, వ్యయము, వెచ్చిసు : వెచ్చించు, పంచు, తు. వెచ్చ. సంస్కృత 'వ్యయ' శబ్దమును మూలమనుట సందేహాస్పదమని కొందఱు. చూ. **R. L. Turner, ND,** 455.

'విసర్జన' శబ్దభవమని సూ.ని.

2035. **వెజ్జు** : వైద్యుడు (ఆర. 3-191, కు.సం. 5-235, ఉద్యో. 3-26, దశకు. 2-89), '....వెజ్జునావైద్యుండు....' (కావ్యా. చూ. 9-15), వెజ్జులికము (విజ్ఞా. 2-67), వెజ్జుదనము : వైద్యత్వము (మను. 5-13), వేల్పువెజ్జు (భీమ. 4-96), < ప్రా. వెజ్జో, విజ్జో, వెజ్జగ, వెజ్జయ :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చికిత్సకుడు, అమాగ. విజ్జో, వెజ్జో, జైమహా. వెజ్జో, పా. వెజ్జ-, వెజ్జకమ్మ- : వైద్యచికిత్స, శౌ. వెజ్జ-, సం. వైద్యః.
క. బెజ్జ, బెజ్జు, ఒనయాన్. బైద్స్, బైదస్, బైధస్.

2036. **వెట్టి** : ప్రతిఫలములేక చేయుపని (పండితా. పురా. 521, బసవ. పు. 309, భా.రా.అర. 2-13, మార్కం. పీఠిక. 35, భోజరా. 6-302), వెట్టిగొను, ప్రతిఫలమీకయే పని చేయించు (భా. రా. అర. 2-105), ముప్వెట్టి (హర. 3-11), < ప్రా. వెట్ఠి, విట్ఠి, సం. విష్టిః, వైష్టికః.
క. బిట్టి, విట్టి, త. పెట్టి, మ. వేట్టువన్, తు. బిట్టి, బిడ్డి, కుఇ. బెటి : కూలి ఈనిపని, ఒరయాన్. బిట్ఠీ.

2037. **వెడ్డంగము** : ప్రదర్శనవిశేషము (పండితా. పర్వత. 435), < ప్రా. వెడ్ఢగ- : ఆవలించియుండునది, శిరోవేష్టనము, ఉత్తరీయము, సం. వేష్టక-.

2038. **వెడ్డు** : వంచన (దశకు. 5-88), కపటయుక్తము (పద్మ. 9-372), వెడ్డుకొలుపు : పీడించు (క్రీడా. 287), వెడ్డువెట్టు : వంచించు (శాంతి. 6-301, విజ్ఞా. 1-122), వెడ్డరి : వంచకురాలు (పండితా. పురా. 116), < ప్రా. వేడ్ఢ-, వేఢ- : వర్ణన గ్రంథము, సం. వేష్ట- : కప్పియుండునది.

2039. **వెణుతురు** : కరీరము, ఒకానొక చెట్టు (హంస. 4-9, ఆం. భా. 2-53), < సం. వేల్లంతరః : వీరతరువు.

2040. **వెంటి** : మెలిపెట్టిన గడ్డి, కసవుపిరి (రుక్మాం. 2-9, ద్వా. 3-60), వెంటిగొను : పిరిగొను (భా. రా. యు. 1430), < ప్రా. వెంట, వెట్టి : వరిగడ్డి త్రాడు, వింటఇ : చుట్టును చుట్టుట, వింటిఅ : మోపు, అప. వింట, అమాగ. వంట : వృంతము, వింటిఆ : మోపు, వింట, వెంట, వెంటిఆ : మోపు, పా. వంట, మా. వెంట, శౌ. వెంట, సం. వేంటికా.
క. వెంటణిసు : ఆవరించు, ఆక్రమించు, వేట : పిరి, గడ్డిపిరి, మ. వెంట.

2041. **వెత** : కష్టము (భా. రా. అర. 1-269), దుఃఖము (పండితా. మహి. 156), బాధ (పి. శకుం. 3-194, నా. పంచ. 1-331), < సం. వ్యథా, పా. వ్యథన, పా. వహో, వహం, బెంగాళి. నేపాలీ. బేధా.
క. బెతె, వెతె, వెథె, తు. వెథె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2042. **వెత్తెసము** : వ్యత్యాసము (రా.వ్యా.సూ. 174), < సం. వ్యత్యాస-, అమాగ. వచ్చాస-, ప్రా. వచ్చాస- : విపర్యయము, భ్రాంతి.

క. వెత్యాస, మ. విత్యాసం, తు. విత్యాస, వెత్యాస.

2043. **వెనకయ్య** : వినాయకుడు (భీమ. 2-88, యయా. 1-85, శివలీ. 2-143), < సం. వినాయకః, ప్రా. విణాయగ- : గణపతి.

క. బెనక, తు. బెనకె.

వెన్నలి : చూ. వేనలి (ద్వా. 3-165).

2044. **వెన్నుఁడు** : కృష్ణుడు (ఉద్యో. 3-348, కర్ణ. 1-203, హరి.ఉ. 6-32, ఉ.హరి. 2-67), విష్ణుడు (బసవ.పు. 484, హరి.పూ. 1-42, నై. 8-115), 'విష్ణుడు వెన్నుండు' (కావ్యా.చూ. 9-15, సర్వ.ల.సా. సం. 1-30), < ప్రా. విజ్హూ, విన్హూ, అప. బిట్ఠు, విట్ఠు-, అమాగ. విజ్హూ, అవంతీ. విట్ఠు, జైమహా. విజ్హూ, పా. వెజ్హూ, మా. విశ్ణు, శాసన ప్రా. విణ్హూ (నాసిక) వేణ్హు (కణ్హేరి), సం. విష్ణుః.

క. విట్టు, త. విట్టు, విట్టుణు, వింటు, మ. విట్టు, విణ్ణు.

2045. **వెయము** : ఖర్చు, వెచ్చము (రా. వ్యా. 65), < సం. వ్యయ-, అమాగ. విఅం, ప్రా. వఇఅ : వ్యయమయిన, వయ-: వ్యయము.

క. బియ్య, బీయ : వ్యయము, మ. వేయం : ఖర్చు.

వెయి : చూ. వేయి. అనేకము (రం. రా. యు. 331, విక్ర. 5-124, సకలనీతి. 1-122), సహస్రము (వీర. 2-21).

వెయ్యి : చూ. వేయి (ఉ.రా. 4-185, ఇందు. 1-73).

2046. **వెర్తుఁడు** : వ్యర్థుడు (తాళ్ల. 5-19), < సం. వ్యర్థః.

2047. **వెలవ** : కాపుడుగంజి (ఆను. 3-48), < ప్రా. విలేవ, విలేవియా : పానవిశేషము, సం. విలేపీ : బియ్యపుగంజి.

2048. **వెవసాయము** : కృషి (తాళ్ల. 9-175), < సం. వ్యవసాయ-.

2049. **వెసనము** : కామక్రోధాదులవలన గలుగు దోషము. వ్యసనము (హంస. 1-218, 1-220), < సం. వ్యసనమ్, అమాగ. వసణం : నొప్పి, దుఃఖము, చిక్కు, పా. బ్యసనఁ, వ్యసనం : దురదృష్టము, బాధ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాశము, నష్టము, ప్రా. వసణం : విపత్తు, దుఃఖము, రాజాదికృతమగు ఉపద్రవము, వసణి : వ్యసనము కలవాడు.

క. బసన, బెసన, యెసన, వెషన : ఆపద, దురదృష్టము, నాశము, పరాజయము, మ. విసనం : వ్యసనము.

వే-

వే[1] : చూ. వేయి. అనేకము (ఆది. 6-190, ఉ. హరి. 3-115), సహస్రము (కు. సం. 3-26, హరి. పూ. 4-86, ఉ. హరి. 5-21).

2050. **వే**[2] : వేగముగా (కు. సం. 6-14, భీష్మ. 3-40), శీఘ్రముగా, వెంటనే (ద్రో. 2-219), < ప్రా. వేల, సం. వేగః.

2051. **వేగి** : పులి (ఆం. భా. 2-82), < ప్రా. విఅగ్ఘ, వగ్ఘ, వగ్ఘీ : వ్యాఘ్రము, అప. వగ్ఘ-, వగ్ఘీ, వియగ్ఘ, చూపై. వఖ-, పా. బ్యగ్ఘ, వెయ్యగ్ఘ, వ్యగ్ఘ, వియగ్ఘినీ, సం. వ్యాఘ్రః, వ్యాఘ్రీ, మరాఠీ. గుజరాతీ. సింధీ. వాఘ్-.

క. బగ్గ, బగ్గు, చెంచు. బాగ్.

ఇది సబిందుకమను నాంధ్రనిఘంటుకారుల మతము చింత్యము.

2052. **వేగిరము** : రూ. వేరము.[2] వేగము (ఉద్యో. 1-163), తొందర (ఆము. 6-28), త్వరితముగా (కాశీ. 2-121), వేగిరపడు (కర్ణ. 2-331), వేగిరపాటు (భా. రా. యు. 490), వేగిరపెట్టు (విరా. 5-267), వేగిరించు (హరి. ఉ. 1-75), < ప్రా. వేగ, వేఅ : శీఘ్రగతి, అమాగ. పా. వేగ-, సం. వేగః.

క. బేగ, త. వేకమ్, మ. వెక్కం, తు. బేగ, వేగ.

2053. **వేడబము** : వంచన-, మోసము (బసవ. పు. 280, ఉ. హరి. 4-182), కపటప్రవర్తనము (భాగ. 10, పూ. 129), వేషము (కాశీ. 7-46), < ప్రా. వేడంబ, వేడంబగ, వేలంబ, విడంబ, విడంబణా : కపట వేషము, వంచన, తిరస్కారము, సం. విడంబ-.

2054. **వేడించు** : పరివేష్టించు, ముట్టడించు (రం. రా. యు. 348), చుట్టివచ్చు (అ. మ. క. 262) ప్రసరించు (ద్వి. పరమ, 381). చూ. వేడెము.

2055. **వేడెము** : గుఱ్ఱముల మండలాకారగతి (రాజ. చ. 2-29, రా. వి. 5-15, చుట్టు తిరుగుట (వసు. 6-97, ఘటికా. 2-97), వేడెపెట్టు :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుట్టుముట్టు (జై. 7-147), వేడె పెట్టించు : పరివేష్టించు (భాగ. 9-289), వేడెంపు గట్టు : చక్రవాళ పర్వతము (రామా. 7-65), < ప్రా. వేఢ- : రుమాలును చుట్టు, వేఢ- : చుట్టు, వేఢిఅ : ఆవరణంబు, వేట్ఠణం : రూమలు, తలపాగ. అప. విటల-, అమాగ. వేఢ- : చుట్టుట, వేఢణగ : భూషణము, వేఢేఇ, ఛండాలికా. వేఢ:, పా. వేఠ, వేఠక, వేఠన, శౌ. వేఢిద, సం. వేష్టః.

క. వేడె : ఆవరణము, ఆక్రమణము, వలయము, కంచె, వేడెయ : కంచె, బ్రాహూఈ. వేడ్.

2056. **వేనలి** : రూ. వెన్నలి. జడ, వేణి (కు. సం. 5-70, నై. 7-194), సిగ, జుట్టు (విరా. 1-308), ధమ్మిల్లము (పారి. 2-11), < ప్రా. వేణి, వేణీ, అమాగ. పా. వేణి, సం. వేణి.

2057. **వేపారి** : మధ్వమతస్థుడైన ఉద్యోగస్థుడు (హంస. 3-99), < సం. వ్యాపారి-.

2058. **వేయి** : రూ. వెయి, వెయ్యి, వే. సహస్రము (ఆది. 1-82, 2-140), అనేకము (ద్రో. 2-145, నై. 2-16), 'వేయి గోవుల....' (ద. హిం. శా. 10, పు. 353, క్రీ. శ. 1105), <? ప్రా. సహస్స, సాహస్స అప. సహస, అమాగ. సహస్స, సాహస్స, అశోకప్రా. సహస (ధౌలీ) జైమహా. జైశౌ. సహస్సం, పా. సహస్స, మా. శహశ్శ, శౌ. సహస్స, సం. సహస్ర-.

క. సాయిర, సావర, సావిర, సాసిర్, సాసిర, త. మ. ఆయిరమ్, తు. సాయిర, సావిర, సార, కొడగు. ఆయిర.

ఇది యింకను సువిచారితము కావలసియున్నది.

వేరమి : చూ. వేరము[1] (సభా. 2-266),

2059. **వేరము**[1] : వేరమి, వేరిమి. విరోధము, పగ. (ఉద్యో 4-3), దశకు. 2-89), 'వేరంబు వైరము' (ఆం. భా. భూ. 22), < ప్రా. వేరం : శత్రుత్వము, వయిర, వఇరి, వేరి, వేరిఅ : శత్రువు, అప. వేరిఅ, అమాగ. వేరం : పగ, వేరి : వైరి, వఇరం : వైరము, జైమహా. వేరం, పా. వేరం, మా. వేలం, వైరము, వేలిఅ, శౌ. వేరం, సం. వైరమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. బేర, తు. యెవుర, వైర, ఒరయాన్. బైర్ : ద్వేషము, బైరీ : శత్రువు, విరోధి, బ్రాహూఈ. బేర్ : ప్రతీకారము, వేర్, వేరీ : శత్రువు.

వేరము[2] : చూ. వేగిరము (ఆం. భా. 3-48).

వేరమి : చూ. వేరము[1] (ఉద్యో. 3-74).

2060. **వేళము** : త్వరితముగా (ఉ.రా. 4-147), < ప్రా. వేలా, సం. వేలా.

2061. **వేసడము**[1] : కంచరగాడిద (మా. 1-37, ఆర. 4-249), సంకర జాతిది (క్రీడా. 1-59, నా. పంచ. 1-200), < ప్రా. వేసరో : అశ్వతరము, సం. వేసరః.

2062. **వేసడము**[2] : రూ. వేస్డము. ఒకజాతి డేగ (పి. శకుం. 1-111, మను. 4-58), ప్రా. వేసరో : పక్షివిశేషము, సం. వేసరః, వేశరః, వేగసరః.

2063. **వేసదారి** : మాయలమారి (తాళ్ళ. 4-55, సారంగ. 3-204), < ప్రా. వేసధారీ, సం. వేషధారిన్. చూ. వేసము.

2064. **వేసము** : లేని సిగ్గు మొదలగునవి అభినయించుట, నటనము (హర. 7-133), వేషము (మను. 4-73, యయా. 1-120), < ప్రా. వేస- : వేషము, అమాగ. పా. శౌ. వేస-, సం. వేషః.
క. తు. వేస.

2065. **వేసులు** : వ్యాసుడు, పూజ్యతయందు బహుత్వము 'వేసులుమాకుఁజెప్ప విన భారతముగాఁగ' (తాళ్ళ. 6-162), < ప్రా. వియస-, వాస-:ఒకానొక ఋషి. సం. వ్యాసః.

వేస్డము : చూ. వేసడము[2] (ప్రబంధ. 191).

వై-

వైడము : చూ. వైళము. శీఘ్రముగా (ప్రభు. 68).

వైనము : చూ. వయినము. ఉపాయము (పార్వ. 2-111), నేర్పు (రాధికా. 4-77).

2066. **వైరవులు** : రూ. వైరాలు. కట్టెనిప్పు, అంగారము (ఆం.భా.2-242), < ప్రా. వయిరో : నిప్పురవ్వ, అగ్నికీలిక, సం. వజ్ర-.

వైరాలు : చూ. వైరవులు (ఆం. భా. 2-242).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2067. **వైశము** : రూ. వైడము. శీఘ్రము, సత్వరము (ఉ. హరి. 5-129), సమయము (క్రీడా. 137), విధము (కృ. శకుం. 3-131). చూ. వేశము.

2068. **వైసర** : మల్లయుద్ధ విశేషము (ప్రబంధ. 78), < ప్రా. వయిసార-, సం. వ్యతిసృ-, వ్యతిసృత్య : ప్రతిపర్యాయమును.

2069. **వైసరము** : పెచ్చరికపదము (ప్రబంధ. 605), < ప్రా. వయిసర-, సం. వ్యతిసార- : కథనము.

2070. **వైసిక** : కపటము, వ్యాజము (షోడ. 2), < సం. వైశిక-: వేశ్యా వృత్తి సంబంధి, ప్రా. వఇసిఅ : వేషరచనయే జీవికగాకలవాడు.

క. వైసిక : కపటము, మోసము, దుష్ప్రవర్తనము.

వాజ్యశబ్దభవమని కొందఱు, ఆం. వాచ. 2434, చూ. ఆం.భా.చ. 143.

2071. **వైసు** : ప్రాయము, వయస్సు, వైసుది : జవరాలు (సాంబ. మాన. 13), < సం. వయస్, అమాగ. ప్రా. వయం, వయో.

వైహాళి : చూ. వయాళి. విహారము (దశకు. 7-157).

పెద్దసభ యను నర్థమున ఆం.వాచ. 2586.

వ్రే-

2072. **వ్రే** : గొల్లకులము (నీలా. 3-52), వ్రేఁడు : గొల్లవాడు (విజ్ఞా. 2-10), వ్రేత : గొల్లది, గోపిక (హరి. పూ. 7-37), వ్రేపల్లె (ద్రో. 1-97), వ్రేపాప : గొల్లపిల్లడు (పారి. 3-38), వ్రేజేఁడు (ఉ. హరి. 2-171), వ్రేవాడ : గొల్లపల్లి (బసవ. 6,880), < సం. వ్రజః : గోశాల, గొల్లల విడిది, అమాగ. వయ : గోశాల, ప్రా. వయ- : గోకులము, గోపికా సమూహము.

దేశ్యమని ఆంధ్ర నిఘంటువులు.

స-

2073. **సకి** : రూ. సకియ, సకుఁడు, స్త్రీ (విజయ. 3-39), చెలికత్తె (దశా. 7-206, అచలా. 2-2), < సం. సఖీ, అప. సహి, సహియ, అమాగ.

VN-44

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహి, సహీ : చెలి, జైమహా. సహీ, పా. సఖ్ఖి, సక్ఖీ, సఖీ, ప్రా. సహి, సహీ, శాబరీ. శహి, శౌ. సహి (రత్నా.).

క. తు. సకి, కుఇ. సక : స్నేహము, చెలిమి.

సకిన : చూ. సకినము (వసు. 6-74).

2074. **సకినము** : రూ. సకిన, సగిన. శుభాశుభ చిహ్నము (ఆం. భా. 1-98), సకినాల పులుగు (వేంక. 101), సం. శకున-, అప. సఉన : శకునము, సఉని : శకునపక్షి, అమాగ. సఉణ- : శకునము, శకునపక్షి, పా. సకుణ- : ఒకానొక పక్షి, సకుణక, సకుణికా, ప్రా. సఉణ- : శుభాశుభ సూచక శరీరావయవ స్పందనము, కాక దర్శనాదికము, ఒకానొక పక్షి. స. సకున : సకునవక్కి : శకున పక్షి, సకునగార- : భవిష్యత్తును జెప్పువాడు, మ. చకునం. తు. సకణ : శకునము, కువి. హుగుని : పైది.

సకియ : చూ. సకి. స్నేహితురాలు (నై. 5-103, హర. 4-27), స్త్రీ (శ్రీరాధా. 4-116, విజయ. 3-138, దశా. 4-19), భార్య (దశా. 8-43, హంస. 4-42).

సకుఁడు : చూ. సకి. చెలికాడు (వేంక. 28).

2075. **సగటు** : చదరంగము నందలి శకటము (వై. దీ. 108), < సం. శకటమ్, అమాగ. సగడ, సగడియా, సగడీ : బండి, సాగడ- : బండ్ల గుంపు, పా. సకట-, ప్రా. సగడ-, సగడియ, సగడీ, సయడ- : బండి, సాగడిఅ : బండి తోలువాడు, సఅఢ- : యానవిశేషము, మా. శఅళ-, శౌ. సఅడ.

క. చకడా, చకడె, చక్కడి : పయినపుబండి, త. చకట, చకటం, చకటు, చకటై, చకాటు, చాటు, మ. చకటు, చాడు : మూతబండి.

ద్రావిడ భాషల నుండియే సంస్కృతము దీనిని స్వీకరించియుండుననుట యుక్తి సహమని ఆచార్య బరోగారి అభిప్రాయము, **T. Burrow, Dr. Studies VI, p.** 135. సంస్కృతమున దీని వ్యుత్పత్తి అనిర్దిష్టమని మోనియర్ విల్యామ్సు, పు. 1046.

సగము : చూ. సాము[2] (పండితా. పర్వ. 535, విరా. 1-85).

సగిన : చూ. సకినము (విక్ర. 8).

సగ్గాలి : చూ. సగ్గాలము (వి. పు. 4).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2076. **సగ్గాలము** : చూ. సగ్గారి. నక్క (వై. దీ. 108), < ప్రా. సిగాల, సిగాలీ, సిఅల, అప. సిఅల, అమాగ. సిగాల, సియాల, సియాలగ : నక్క, జైమహా. సియాల, పా. సిగాల : నక్క, సిగాలీ : ఆడునక్క, సిగాలిక : సృగాల సంబంధి, సేగాలక : నక్కఊళ, మా. శిఆలీ, శౌ. సిఆలీ, సం. సృగాలః, శృగాలః, సృగాలీ, సృగాలికా, సృగాలినీ. త. ఇకలమ్, ఇకాలమ్, కుఇ. కొలిఅ, పర్జి. గోలి, ఒల్లారీ. కొల్య, కొండేకోర్‌గదబ. కొల్య, ఒరయాన్. చిగాలో : నక్క.

2077. **సంక** : సంఖ్య (ఆం. కౌ. 2), < ప్రా. సంఖా, సం. సంఖ్యా.

సంకము : చూ. సంకు[1]. శంఖము (పండితా. పర్వత. 341).

2078. **సంకలియ** : రూ. సంకిలియ, సంకెల. గొలుసు (భా. రా. యు. 2658, పండితా. పర్వ. 408), అరదండాలు (నిర్వ. 7-75, దశకు. 6-143), < ప్రా. సంఖలా, సంఖిలిఆ, సంఖిలీ, సంఖిలా, అప. సంకల, సంఖల, అమాగ. సంకల, సంకలా, సంకలియా, జైమహా. సంకలియా, పా. సంఖలా, సంఖలికా, మా. శంఖలా, శౌ. సంకలా, సంఖలా, సం. శృంఖలా, శృంఖలికా.

క. సంకలె, త. చంకిల, మ. చఙ్ఙ, తు. సంకలె, సంకొలె, సంకోలె, కొడగు. చఙ్ఙోలె, కుఇ. సికల, సికలి, కువి. హిక్ని, హిక్రి, హిక్లి, పర్జి. చక్రిల్, గోండీ. సంకర్.

సంకిలియ : చూ. సంకలియ (హర. 2-15).

2079. **సంకు[1]** : రూ. సంకము. శంఖము (భీష్మ. 3-430, నృ. 2-91, ఉ. హరి. 6-25), సంకులు : శంఖవలయము (కు. సం. 7-91, విరా. 1-228), సంకుదారి : విష్ణువు (సాంబ. 4), సంకుపూసలు (క్రీడా. 72) సంకుజిగివాఁడు (అచ్చ. పీఠిక. 13), < ప్రా. సంఖో : శంఖము, అమాగ. సంఖి-, సంఖణగ : చిన్నశంఖము, సంఖిఆ, పా. సంఖ- : శంఖము, ముత్తెపుచిప్ప, సం. శంఖః, శంఖమ్.

క. సంక, సంకు, మ. చఙ్ఙు, శంక, ఒరయాన్. సంఖ : శంఖము, ఆలిచిప్ప.

సంకు[2] : చూ. సుంకము. కన్యాశుల్కము, ఓలి (ఆం. భా. 2-179)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకుడు : చూ. సుంకము : ఓలి (పురుషోత్తమకవీయము, 127, ఆం. వాచ. 2528).

సంకెల : చూ. సంకలియ (పండితా. వాద. 538, సకలనీతి. 4-155).

2080. **సంగడము**[1] : దుఃఖము, బాధ (పండితా. పర్వత. 401), < ప్రా. సంకడ- : విషమము, దుఃఖము, సం. సంకట-.

క. సంగట : ఆర్తి, బాధ, పీడ, తు. సంకడ.

2081. **సంగడము**[2] : రూ. సంగడి. సాయము (భీష్మ. 1-93, నృ. 4-59), చేరిక (ద్రో. 4-64), పక్షము (హరి.పూ. 7), సమీపము (భాగ. 9), పరివారము (మను. 5-61), కుతూద్వయసంగతము (ఆం. భా. 2-243), < ప్రా. సంఘాడ-, సంఘాడగ-: సమూహము, యుగలము, సం. సంఘాత-.

క. సంగడ : సమీపించినది, సంధి, కలయిక, సంగడి, సంగడిక : మిత్రుడు, సంగడితన : స్నేహము, సంగడిగిత్త : చెలిమికత్తె, తు. సంగడిగె : సహచరుడు, మిత్రుడు, ద్రాహూరః. సంగలీ : స్నేహము, సంభోగము.

సంగతి : చూ. సంగడము.[2] వెనుక (భా. రా. కి. 205, కవిగ. 47, భోజరా. 6-306), స్నేహితుడు (పండితా. పర్వ. 398), విధము (ఉ.హరి. 4-213), సమీపము (కాశీ. 6-126), పార్శ్వము (వైటి. 7-82), సమూహము (మొ.రా.సుం. 121), సంగడికాడు (ఆది. 5-203), సంగడేడు (ద్వా. 1-240).

2082. **సంగాతము** : స్నేహము, సంగాతి : నెచ్చెలి (వేంక. 12), < సం. సంఘాత-: సమూహము, అమాగ.ప్రా. సంఘాడ, సంఘాడగ : జోడు గుంపు.

క. సంగాత : కలయిక, బృందము, సంగాతి : నెచ్చెలి, తు. సంగాతె : సహచరుడు, మిత్రుడు.

2083. **సచ్చము** : చిల్లర రొక్కముప్పు (వేం. పంచ. 1-763), < ప్రా. సచ్చంకార-: సంచకరము, పా. సచ్చకార : శాకట్టు, ముందుగా చెల్లించుట, సం. సత్యంకారః : సంచకరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2084. **సజ్జ[1]** : శయ్య (కేయూ. 3-343, 4-20, హర. 7-133), 'శయ్యా యనెడు చోట సజ్జ, సెజ్జ' (సర్వ.ల.సా.సం. 1-31), 'శయ్యము సజ్జ' (కావ్యా.చూ. తాళపత్రప్రతి), సజ్జపట్టు : శయ్యాతలము (ఆను. 228). < ప్రా. సజ్జా, అమాగ. సజ్జా : మంచము, సం. శయ్యా.

క. చజ్జె, సజ్జె. చూ. సెజ్జ.

2085. **సజ్జ[2]** : సస్యవిశేషము, గంటె (రా.వి. 2-35), < ప్రా. సజ్జ-, సం. సర్జః.

2086. **సజ్జారము** : పడుకటిల్లు. 'ననసెజ సజ్జారమునను జేర్చి' (రాధికా. 3-130), < ప్రా. సజ్జాఆర, సజ్జార-, సం. శయ్యాగార-.

ఇట 'ఏనుగును కట్టు చోటు' అను నర్థము సరిపడదు.

2087. **సంచకరము** : రూ. సంచకరువు, సంచకర్వు, సంచకారము. క్రయ విక్రయములు మొదలైనవాని గట్టికై ముందిచ్చెడు ధనము (ఉ. హరి. 4-163), < ప్రా. సచ్చంకార- : ముందిచ్చెడు ధనము, సం. సత్యంకారః.

క. సంచకర, సంచకార, సంచగార, త. అచ్చకారమ్, అచ్చారమ్, మ. అచ్చారం, తు. సంచకార, సంచగార, సంచిగార, కువి. ధంజకర.

సంచకరువు : చూ. సంచకరము (సకలనీతి. 4-107).

సంచకర్వు : చూ. సంచకరము (శివరా. 3-68).

సంచకారము : చూ. సంచకరము (హంస. 1-218).

2088. **సంచి** : ధనము మొదలైనది యుంచెడు గుడ్డలు మొదలైనవానితో గుట్టిన తిత్తి (సకలనీతి. 2-319), కత్తులున్న సంచి (నా. పంచ. 1-203), సంచి మొదలు : పెట్టుబడి, మూలధనము (మను. 1-50, పాండు. 1-112), < ప్రా. సంచియ- : సంచితము, సంగృహీతము, అమాగ. సంచియ-, సం. సంచిత-, చంచః, చంచా.

క. చంచి, సంచి, మ. సంచి, తు. తంచి.

2089. **సంజ** : సంధ్యాకాలము (భా.రా.యు. 531, భీష్మ. 3-65), ఇరుసంజల (కు.సం. 7-38), కడసంజ (కళా. 8-10), నెలసంజ (వైది. 2-99, వై. 8-156), మొదలిసంజ (క్రీడా. పు. 20), సంజకెంపు (ద్రో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3-44), < ప్రా. సంఝా : సంధ్య, అప. సంఝు, అమాగ. జై మహా. పా.శౌ. సంఝా, సం. సంధ్యా.

క. చంజె, సంజె, సందె, సంజెగెంపు : సంధ్యారుణిమ, సంజెహొత్తు : సందెప్రొద్దు, త.మ. అంతి, చంతి, తు. తంజ, సంజ, సంజె, మరియా గోండీ. సాంఝున్, ఒరయాన్. సంఝోల్ : సందెకుడుపు, సంధ్యాకాలము.

2090. **సట** : రూ. సటము, కపటము, మోసము (పారి. 3-32), < ప్రా. సట్టం : ధూర్తత, సఢ- : ధూర్తుడు, మాయావి, కపటి, వక్రత, కుటిలత, సం. శఠ-.

క. సటె : అసత్యము, మోసము, సటెమాతు : అసత్యవచనము, సటెగ, సటెగార : కపటి, మాయావి.

సటము : చూ. సట (పండితా. పర్వత. 519, 525).

2091. **సడపు** : అపహరించు (ప్రభా. 4-101), < ప్రా. సడ- : పోవు, గతించు, సం. శద్- : ఖండించు, అపహరించు, తొలగించు.

2092. **సడలు** : రూ. సడిలు, సళ్లు. ఊడు (పండితా. మహి. 43), విడిచి పెట్టు (కావ్యా. చూ. 1-42), సన్నగిల్లు (అచ్చ.రా. ఆర. 74), సడలించు : పోగొట్టు (నీలా. 2-81), < ప్రా. సఢిలో, సిఢిలో : శక్తి హీనము, మందవీర్యము, వదలుట, అమాగ. సిథిల, సిఢిలియా, సిఢిలియ, ఖరోష్ఠీ. శిశిల-, శౌ. సిథిల, సిఢిలదా, సం. శిథిల-, శృథిల-.

క. సడల్, సడలు, సడిల్, సడిలు, సడ్లు : జాఱు, వదులగు, తు. సడిలు, సడ్లు : శిథిలము, సడ్లాపుని : శిథిలమగు, కొడగు. శిథిలత.

దేశ్యమని కిట్టెల్, 1490, శ్లథశబ్ద భవమని కొందఱు.

2093. **సడవ** : త్రోవ, మార్గము (ఆం. భా.), < ప్రా. సడ- : పోవు, వెడలు. సం. శద్-

2094. **సడికియ** : రూ. సడికె. కుక్కమెడత్రాడు (ఆం. భా.), < ప్రా. సాడగ, సాడిఆ : వస్త్రము, సం. శాటక-, శాటికా, శాటీ.

సడికె : చూ. సడికియ (ద్వి. భాగ. 5, శ.ర.).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2095. **సడించు** : దంచు, సడింపులు : ఎసటిపోతలుగా దంచినవి (ఆము. 6), < ప్రా. సడ- : చీల్చు, వేఱుచేయు, సడణ- : విశరణము, విదారణము, సం. శట్, శటతి : వేఱుచేయు, చీల్చు.

క. జడి : దంచు, జడత, జడిత : దంచుట, తు. జడిపిని, జడిపుని, జడియుని, పర్జి. చడ్ప్- : కొట్టు, సమ్మెటతో కొట్టు.

దేశ్యమని DED, 1895.

సడిలు : చూ. సడలు (హరి. ఉ. 8-150).

2096. **సడ్డ** : అక్కఱ (అను. 97). ఆసక్తి (ద్వా. 11-19), సడ్డలు సేయు (బసవ. పు. 445), సడ్డసేయు (తాళ్ళ. 4-30, విజయ. 2-198), < ప్రా. సడ్డా : అభిలాష, వాంఛ, ఆదరము, సమ్మానము, చిత్త ప్రసన్నత, అమాగ. జైమహా. సడ్ఢా, పా. సద్ధా, సం. శ్రద్ధా : అక్కఱ, ఆసక్తి.

క. సడ్డి, సడ్డె : గౌరవ బుద్ధి, త. చట్టై, తు. సడ్డు : నిర్లక్ష్యము, తేలికదనము.

2097. **సడ్డకుఁడు** : తోడియల్లుడు (వై. దీ. 109), < ? సం. స్యాలీవోఢృ-. క. సడ్డక, త. చట్టకన్, తు. సడ్డుకె, కుఇ. సడు, గోండీ. సగ్లల్.

చూ. R. L. Turner, 598; షడ్ఢక శబ్దభవమని వై. దీ. 109.

2098. **సణుగు** : బాధ (ఉ. హరి. 5-159), గొణుగు, నసుకు (ద్వి. పరమ. 323), < ప్రా. సణ : శబ్దము, ధ్వని, అమాగ. పా. సణ- : ధ్వని, సం. స్వన- : ధ్వని, గర్జన, హోరు.

క. సొన : శబ్దము, గోల, మాట, ధ్వని, మ. చినక్కుక : గొణుగు.

దేశ్యమని శ. ర. cf. TVB, item No. 1216.

సత : చూ. సత్తా. సతనాలుకలు (వేంక. 16), సతపేరుతత్తిడి (సాంబ. దేవ. 9), సతతపసులు (వేంక. 17), సతపసుమాదణి : సూర్యుడు (ఆం. పదా. సుర. 21), సతగిబ్బలు (నీలా. 2-44), సతప్రోళ్ళు (అచ్చ. రా. బాల. 6).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2099. **సతతము** : శాశ్వతము (హరి. పూ. 4-30, నా. పంచ. 1-518), < సం. సతతమ్, అమాగ. సయయ- : నిరంతరము, పా. సతత-, ప్రా. సతత-, సయయ-.

2100. **సత్తరువు** : అన్నదాన గృహము, సత్రము (యయా. 1-38, రామలిం. శ.), < సం. సత్త్రిమ్ : ధర్మశాల, శరణాలయము, సమావేశము, ఒకానొక యాగము, ప్రా. సత్తం : ధర్మశాల.

క. చత్ర, తొద. సొతిర్మ్.

2101. **సత్తా** : రూ. సత. ఏడు, ఆఱునొకటి (ఉ. హరి. 3-121), < ప్రా. సత్త, సత : ఆఱునొకటి, అప. అమాగ. జైమహా. పా. శౌ. సత్త, మా. శత్త, సం. సప్తన్.

క. సత్త, కుఇ. సాతొ, కువి. సాత, చెంచు. సాత్.

2102. **సత్తి** : పార్వతి (నీలా. 1-52), వసిష్ఠుని కొడుకు (అచ్చ. రా. అయో. 44), ఆయుధ విశేషము (సాంబ. దేవ. 7), బలిమి (చంద్రా. 2), < ప్రా. సత్తి : సామర్థ్యము, అస్త్రవిశేషము, విద్యా విశేషము, అప. సత్తి : శక్తి, అమాగ. సత్తి : ఆయుధము బలము, వసిష్ఠుని కుటుంబము, పా. సత్తి : సామర్థ్యము, బలము, సం. శక్తిః.

క. సకతి, సకుతి, త. చత్తి, తు. సక్తి, సగుతి, సత్తి, బ్రాహూఈ. సత్తీ.

2103. **సత్తు**[1] : పేలపిండి, సక్తువు (ఆం. భా. 2-254), పేలసత్తు (హంస. 1-105), < ప్రా. సత్తు, సత్తుల, సత్తుగ, అమాగ. సత్తు, సత్తుగ, సత్థుగ, పా. సత్తు, సం. సక్తు-, శక్తు-.

క. సత్తుగ, బ్రాహూఈ. సత్తూ.

2104. **సత్తు**[2] : సత్యము (సకలనీతి. 4-204), < సం. సత్యమ్, అమాగ. పా. ప్రా. సచ్చం, ప్రా. సత్తం : వాస్తవము, యథార్థము.

తు. సతు : సత్యము, ధర్మము, కువి. సత్తి : వినయము.

2105. **సత్తు**[3] : సీసము, యశదము < ప్రా. జసద-, సం. యశద-, గుజరాతీ. మరాఠీ. జస్త, నేపాలీ. జస్తా, దస్తా.

క. సతువు, సత్తు.

దేశ్యమని ఆంధ్ర నిఘంటువులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్తు[4] : చూ. సత్తువ. సత్తుగిత్త : బలముగలయెద్దు (నీలా. 1-118).

2106. **సత్తువ** : రూ. సత్తు[4], సత్తువు. దేహబలము, శక్తి. 'సత్తువసబల్మి' (ఆం. రత్నా.), < సం. సత్త్వ- : బలము, పా. ప్రా. సత్త : బలము, పరాక్రమము, మానసికోత్సాహము, శాసనప్రా. సతు (కర్ణాటక).

క. సతవు, సతువు, సత్తువ, తు. చత్తువమ్, మ. చత్తువం, సత్వం, తు. సతు, సతువ : జీవము, వీర్యము, శక్తి, సారము, తొద : తొత్మ్, బ్రాహూఈ. సత్ : ధైర్యము, సత్తీ : ధీరురాలు.

సత్తువు : చూ. సత్తువ (వేంక. 68).

2107. **సత్తెము** : సత్యము (తాళ్ల. 8-60, బసవ. 5-165), < సం. సత్యమ్, అమాగ. పా. సచ్చం, ప్రా. సచ్చం, సత్తం, శాబరీ. శయ్చం, శౌ. సచ్చం (శకున్తలా).

తు. సచ్చ, సతు, కువి. సత్తి : వినయము.

2108. **సద** : ఆకుమీది నూగు (ఆం. భా.), < సం. ఛద-.

2109. **సదమదము** : నలిగినది (మను. 6-69, వసు. 4-23, యయా. 5-152), సదమదమొనరించు : చంపు (అచ్చ. రా. కి. 51), < సం. సదామద- : నిరంతరమదము, నిరంతరపారవశ్యము, నిరంతరసుఖము, 'ఒక్క కాంతతో సదమదమై కడంగిరతి సల్పుట' అను మను. ప్రయోగమును, 'మదనకదనంబున సదమదంబులగు సంగంబులు' అను వసు. ప్రయోగమును, 'మరుపోటుములన్ సదమదమగుచుండిరి యమ్మదితయు రాపేడు' అను యయా. ప్రయోగమును 'సదామద' వ్యుత్పత్తికి సాధకములు. సమ్మర్ద శబ్దభవమును నాంధ్ర నిఘంటువుల అంచనా చింత్యము. దేశ్యమని శ. ర.

2110. **సదాప** : ఒకానొక చెట్టు, మధురిక (హంస. 4-132), < సం. శతపుష్పా (వై. దీ. 109), అమాగ. ప్రా. సయపుప్ఫా, సతపుప్ఫీ, పా. సతపుప్ఫా, నేపాలీ. సుఁప్, మరాఠీ. సేప్, సోప్.

క. సదగుప్పె, సదాప, సదాబు, సబ్బసిగె, సోవు, మ. చతకుప్ప, తు. సదాపు, సదాబు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2111 **సద్దు** : చప్పుడు, మ్రోత, ధ్వని (వేంక. 58, సత్య. పు. 64, అచ్చ. రా. బాల. 145), < ప్రా. సద్దో : ధ్వని, అప. అమాగ. జైమహా. పా. శౌ. సద్ద-, సం. శబ్దః.

క. సద్ద, సద్దు, సబుద, మ. చెత్తం, తు. సదు, సద్దు, కుఇ. సద.

2112. **సనగ** : రూ. సనిగ, సెనగ, సెనిగె. సస్యవిశేషము (విష్ణు.పూ.3.శ.ర), < ప్రా. చణగ, చణ, చణఅ, అమాగ. చణగ, చణఇయా, చలగ, పా. ఛణక-, సం. చణకః, చణః.

క. చణంగ.

2113. **సని** : శని, నోరిసని : నోటిసని, తినుటకుపయోగము లేకపోవుట, అనుభవించుటకు అదృష్టము లేకపోవుట (ఆము. 6 82), < ప్రా. సణి, సని : గ్రహవిశేషము, శనైశ్చరుడు, అప. సణిఉం, అమాగ. సణి, శౌ. సణి, సం. శని.

క. సణి, సని, సణివార, మ. శెని, తు. సని : శని, సనియార : శని వారము, కుఇ. సౌనిబారొ : శనివారము.

సనిగ : చూ. సనగ. సనిగలు (రాధికా. 3-67).

సనె : చూ. సన్నియ. సనెకల్ : సన్నెకల్లు (కాశీ. 5-311).

2114. **సంత**[1] : వేదపాఠము (పాండు. 3-24), < ప్రా. సంథవ- : స్తుతి. పా. సంథవ- : పరిచయము, సం. సంస్తవ- : చక్కనిస్తుతి, సంస్తావ- : బృందగానముచే స్తుతించుట.

క. సంతె : పాఠమును వల్లె వేయుట, వల్లెసేసెడి పాఠము.

2115. **సంత**[2] : గొడవ (బసవ. పు. 46), నిర్ణయింపబడిన దినమునందుంచెడి అంగళ్లవరుస (పైడి. పు. 235, కేయూ. 2-9) బజారు (ఉ. హరి. 1-73, ద్వా. 3-55), మైలసంత (క్రీడా. పు. 24), సంతనమ్మె (తాళ్ళ. 4-116), < ప్రా. సంధా : గుంపు, పా. సంధాగార- : కొలువుకూటము, బౌసం. సంస్థాగార, సం. సంస్థా : సభ, సమావేశము, సంధా : సమ్మర్దము, కలయిక, క్రిక్కిరిసి యుండుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. సంతి, సంతె, త. చంతై, మ. చంత, తు. సంతె, తొద. సొత్క్య, కొండ. సత, సత్త. సంస్థాశబ్ద భవమని కిట్టెల్, 1499.

2116. సంత[3] : చెంత, సమీపము (రసిక. 6), < ప్రా. సంథా, సంఠా : ఉండుట, ఉనికి, సం. సంస్థా.

2117. **సంతన** : చేరిక, సంతనకట్టు : సంఘీభవించు (ఆది. 2-21). ఆయిత్త పడు (ఆర. 7-64, భీమ. 4-96), సంతనచేయు : ప్రోవుసేయు (యయా. 4-74), < ప్రా. సంఢాణ, సంఠాణ- : సన్నివేశము, సం. సంస్థాన-: చేరియుండుట. సంధాన శబ్ద భవమని వై. దీ. 107.

2118. **సంతసము** : రూ. సంతొసము, సంతోసము. ఆనందము (ఆది. 2-236, 6-6, 6-148), సంతసపడు (పైది. 6-170, 7-226), సంతసిల్లు (పైది. 4-28, 4-60, 4-64), 'పరగ సంతోష శబ్దతద్భవముసేయఁ జనును సంతోసమును సంతసంబటంచు నిరుదెఱంగులఁబలుకంగనెల్ల కృతుల....' (కవిసం. 1-18), < ప్రా. సంతోస- : తృప్తి, ఆనందము, అమాగ. సంతోస-, పా. సంతోస-, సం. సంతోష.

క. సంతస, త. చంతోటమ్, మ. తంతోటం.

2119. **సంతు** : కలము (ఆం. భా. 2-170), సంతానము (కవిసం. 83) < ప్రా. సంతఇ : సంతతి, అమాగ. సంతఇ, పా. సం. సంతతి.

మ. తంతతి.

సంతొసము : చూ. సంతసము (నిర్వ. 7-14)

సంతోసము : చూ. సంతసము (నృ. 1-49, భోజరా. 5-207), సంతోసిల్లి (ఆది. 8-197), సంతోసిల్లుచు (ద్రో. 2-131).

2120. **సందడి** : రాసికొను జనసమూహము (కు. సం. 11-5), జనసమూహ ధ్వని (పండితా. వాద. 575), సంకులసమరము (ఉ. హరి. 4-229), అతిశయము (వేం. పంచ. 5-6), సందడిపడు : అతిశయించు (కవిగ. 4, భాగ. 5, 2-118), < ప్రా. సంధణ- : అనుసంధానము, చేరుట, జతయగుట, సం. సంధాన-.

క. సందణి, సందవణి : గుంపు, రాశి, కలయిక.

దేశ్యమని శ. ర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2121. **సందరము** : రూ. సందిరము, సంద్రము. సముద్రము (రుక్మి. 4-14), 'తెలుఁగు లెక్కకొన్నిదేవతాభాషనె తద్భవంబులగుచుఁ దనరుచుండు : ధరణిఁగొన్ని ప్రాకృతముననె యగుచుండుఁ దెలియవలయు వాని తెలుఁగు లెల్ల' (అప్ప. 1-88), 'ప్రాకృతముసంటక నిలింపభాషనయ్యెఁదజ్జము సముద్రమునకు సంద్రంబటంచు....' (పైది. 1-89), < సం. సముద్రః, అమాగ.పా.ప్రా. సముద్ద-.

త. చముత్తిరమ్, కుఇ. సొముద్రొ, కువి. సందురి, బ్రాహూఈ. సముందర్.

2122. **సంది** : రూ. సందు. నడిమిచోటు (పండితా. పర్వత. 383), కీలు (బసవ.పు. 303), దండచేయి (ఆం.భా. 2-138), సందిదండ (హంస. 2-134), < ప్రా. సంధి : ఛిద్రము, వివరము, సంధానము, సంబంధము, కలయిక, అమాగ.పా.సం. సంధి.

క. సంది, సందు : మూల, కలయిక, అవకాశము, యోని, ఇఱుకుదారి, త. చంతి : కీలు, చంతు : పిఱుదులు, ఇఱుకుదారి, చీలిక, మ. చంతు, చంది : పిఱుదులు, తు. సంది : కలయిక, ఎడము, సందు : కీలిక, చిల్లి, కొడగు. చంది : గుదము, యోని, కుఇ. సంది : మేర, అంచు, బ్రాహూఈ. సంద్ : కీలు.

2123. **సందియము** : సందేహము (ఆది. 8-56, కు.సం. 4-69, శాంతి. 2-251, నృ. 5-152), < ప్రా. సందేహో : సంశయము, శంక, అమాగ.పా. సందేహ-, సం. సందేహ-.

క. సందయ, సందెగ, సందెయం, తు. చెందయ.

సందిరము : చూ. సందరము. 'అందందయుద్భవించెను - సందిరమున నిందిరాను సంజాతములై' (హర. 6-181).

సందు : చూ. సంది. ఇఱుకు వీథి (నిర్వ. 8-52), అదను (శల్య. 2-377, ద్వా. 3-106), ఎడము (అచ్చ.రా.యు. 503), సందుకట్టు : మధ్యకాలము (నృ. 3-81), సందుగొందుల (ద్వి. హరిశ్చ. పు. 31), సందువంకలు : ప్రగాఢ నఖక్షతములు (వేంక. 75).

2124. **సందె** : సంధ్యాకాలము (అను. 4-119), సందెజపము (విజయ. 2-147), సందెజాము (నా. పంచ. 1-329), సందెప్రొద్దు (వైజ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2-121), సందెవేళ (దశా. 3-96), < సం. సంధ్యా, అప. సంఝ, అమాగ. జైమహా. పా. ప్రా. శౌ. సంఝా.

క. సందె, సంజె, త. అంతి : సంధ్య, చంతి : సాయంసంధ్య, మ. అంచి : సాయంసంధ్య.

సంద్రము : చూ. సందరము (భా. రా. యు. 109, యయా. 2-66, దశా. 1-228), సంద్రుఁడు (యయా. 3-34), పాలసంద్రము (అచ్చ. రా. అయో. 20).

2125. **సన్న** : రూ. సన్య. హస్తాదులచేత చేసెడు సంజ్ఞ (సభా. 2-248, పాం. 1-88), కనుసన్న (విరా 2-12), కన్నులసన్న (కు. సం. 9-122), కనుసన్న సేయు (నై. 5-65), చేసన్న (కు. సం. 7-157), సన్నలు గావించు (శ్రీ రాధా. 5-112), సన్న సేయు (సకల నీతి. 3-193), సంజ్ఞకు సన్న (అప్ప. 3-54, సర్వ. ల. సా. సం. 1-30), సంజ్ఞ కరయసన్న (సు. సా. పు. 48), < ప్రా. సణ్ణా, సన్నా : సంకేతము, ఆఖ్య, గుర్తు, అమాగ. సణ్ణా, సన్నా, పా. సఞ్ఞా, సం. సంజ్ఞా.

క. సన్నె, సొన్నె, త. చన్నై, తు. సన్నె.

2126. **సన్నము** : సూక్ష్మము (భా. రా. అయో. 348, నై. 3-191, అచ్చ. రా. అర. 27), సన్నపుఁగార్యముల్ (భా. రా. యు. 141), సన్నపుఁ దలయేరు (మను. 5-22), సన్నపుఁజినుకులు (కేయూ. 3-268), సన్నపుఁదలఁపు (హరి. పూ. 1-127), సన్నంపుంబని (భా. రా. యు. 867), సన్నపువారల (నా. పంచ. 1-414), సన్నవిన్నాణము (విరా. 2-15), < ప్రా. సణ్హా-, సన్హ : మృదువు, మందము, మసృణము, అల్పము, అమాగ. పా. సణ్హా-, సం. శ్లక్ష్ణ-.

క. సణ్ణ, త. చన్న, తు. సణ్ణ, సన్న, కొడగు. చణ్ణ, సణ్ణ.

సన్నశబ్దభవమని కిట్టెల్, 1491.

దేశ్యమని శ. ర., ద్రావిడపదమే సంస్కృతీకరింపబడెనని ఆల్ఫ్రెడ్ మాష్టర్, చూ. Alfred Master, JBBRAS, V, 1929, p. 110;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్ణాటాంధ్రములలో నివి ఎరవు పదమేయని బరోగారు. చూ. **Dr. Studies, III,** 123.

2127. **సన్నాసి** : యతి (వేంక. 34, సాంబ. మాన. 8), దొరకోలుసన్నాసి : వేసములు వేసి నమ్మించిసపిమ్మట అపహరించువాడు (ప్రబంధ. 394, ఆం. భా. 2-291), < ప్రా. సణ్ణాసి : యతి, సంసారత్యాగి, సణ్ణాస- : సంసారత్యాగము, సం. సన్న్యాసిన్. కువి. హన్నసి : తైర్థికుడు.

2028. **సన్నియ** : రూ. సనె, సన్నె. పేషణశిల (కు. సం. 5-139). < ప్రా. సణ్ణిఅ, సం. సంజ్ఞా : అడుగు జాడ, దారి, అంజ.

క. సణ్ణిగె, కుఇ. సెని : కొయ్యఁజోలు.

సన్నె : చూ. సన్నియ. సన్నెకల్లు (సుద. 5-162, తారాశ. 5-190).

సన్య : చూ. సన్న (ఆం. భా. 2-295).

సపము : చూ. సబము (ఆం. పదా. నర. 98).

2029. **సప్పము** : పాము (సుమతి, ఆం. నా. పం. 84), < ప్రా. సప్ప-, అప. అమాగ. పా. సప్ప, సప్పి, సం. సర్ప-.

త. అరవమ్, చరుపమ్, చర్ప్పమ్, చెంచు. సాంప్.

సబడి : చూ. సవళి (కు. సం. 12-5).

2130. **సబము** : రూ. సపము. పీనుగు (బసవ. పు. 380, హర. 7-55, ఆం. భా. 2-225), < ప్రా. సవం, ఛవం, సం. శవమ్.

క. సబ, సవ : శవము, సా : చచ్చు, సావు : చావు, శవము, త. చా : చచ్చు, చావు : మరణము, మ. చకం, చవం : శవము, చా : చచ్చు, తు. సావు : మరణము, కుఇ. సావ : చచ్చు, కువి. షమొమి : శవము, హా- : చచ్చు, హాకి : చావు, పర్జి. చా-, కొలామీ. సౌ-, బ్రాహూఈ. కహింగ్ : చచ్చు.

దీని మూల ధాతువు ద్రావిడ భాషలకు నిసర్గము, కాని ప్రస్తుతారోపము మాత్రము ఆర్య భాషలనుండి ప్రతిదేయము, చూ. **Kittel,** 1505, **Gundart,** 529, **Caldwell,** 461; **T. Burrow, TPS,** 1946, **p.** 120.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సబళము : చూ. సవళి, ఆయుధ విశేషము (శాంతి. 3-11, ఉ. హరి. 6-59).

2131. **సబాము** : స్వభావము (అను. 2-427), < ప్రా. సభావ-, సహావ-, అప. సహాఅ, సహాసహాబ, అమాగ. సభావ, సహావ, పా. సభావ, శౌ. సభావ (శకున్త), సం. స్వభావ-.

సబిడీ : చూ. సవళి (అచ్చ. రా. యు. 289).

2132. **సబ్బిణి** : అమాయకురాలు (శుక. 4-42), < సం. సభ్వాణి (ఆం. వాచ. 2585), ఇంకను విచార్యము.

2133. **సమరత** : రూ. సమర్త. ప్రథమార్తవము (ఉ. హరి. 5-85, శుక. 1-452), < సం. సమర్తు, సమబుతు- (పురుషోత్తమకవీయము, 130).

సమర్త : చూ. సమరత (శివరా. 3-84).

2134. **సమసకము** : శుద్ధాంధ్ర పదముల సమాసము (ఆం. భా. 1-112), < సం. సమాసక-, పా. సూస-, ప్రా. సమాస-.

2135. **సమసారము** : జన్మము, ఆలుబిడ్డలతోడి యునికి (వీర. 2-144), < సం. సంసార-. ప్రా. సంసార-.

క. సంసర : బలగము, పరివారము, ప్రపంచము.

2136. **సమేలము** : ఒద్దిక (విష్ణు. పు. 5, శ. ర.), < ప్రా. సమ్మేల-, సం. సమ్మేల-.

సంపంగి : చూ. చసుపకము (ఉ. హరి. 1-151, హర. 2-107, విజయ. 3-41).

సంపంగియ : చూ. చసుపకము (యయా. 5-97).

సంపంగె : చూ. చసుపకము (సాంబ. 57, నీలా. 3-90).

2137. **సంపాసారి** : కోమటి, వైశ్యుడు (ద్వి. హరిశ్చ. ఉ.), < ప్రా. సంపసారగ, సంపసారయ : తిరుగువాడు, పచారు కొట్టువాడు, సం. సంప్రసారః, సంప్రసారకః : విస్తరించువాడు, వ్యాపించువాడు. గణనిర్వాహము నిమిత్తము సంపసారి, సంపాసారియైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వి. 'కోటికిఁబడగెత్తికోరు వస్తువులు
పాటించి యొసఁగు సంపాసారులార.'

సంపెంగ : చూ. చనుపకము (పండితా. పర్వత. 355, నై. 1-97, భీమ. 5-94, క్రీడా. పు. 32, శ్రీరాధా. 4-67).

సంపెట[1] : చూ. సమ్మెట[1]. కళ (హరిశ్చ. 2-141).

సంపెట యని శ. ర. పాఠము, సమ్మెట యని ముద్రిత పాఠము.

2138. **సంపెట**[2] : రూ. సమ్మెట[2]. సుత్తి (రత్న.), < సం. సంఘేట, సంస్ఫేట- : పరస్పర సంఘర్షణము, లేక ప్రా. చమ్మేట్ఠ- : ప్రహరణ విశేషము, చర్మవేష్టిత పాషాణము, సం. చర్మేష్ట- (పాఇఅ సద్దమహణ్ణవో, 400), అమాగ. చమ్మేతగ : కమ్మరివాని ఇనుమును సాగగొట్టెడి సుత్తి. దేశ్యమని DED, 1941.

సంబడము : చూ. సంబళము. దారిబత్తెము (జై. 1-133), బత్తెము (అచ్చ. రా. సుం. 154).

ఇట సంబళము అని ముద్రిత పాఠము.

2139. **సంబరము** : రూ. సంభ్రమము, వేగిరపాటు (పండితా. పర్వత. పురా. 459), సంతోషము (పైడి. పర్వత. 357), పండుగ (పైడి. పు.359), < సం. సంభ్రమ-, ప్రా. సంభమ- : ఆదరము, భయము, క్షోభ. తు. సంబుర్మ : సంభ్రమము, సంతోషము, వైభవము, హాయి.

2140. **సంబరి** : రూ. సంబళి. చర్మకారుడు, చండాలుడు (హరిశ్చ. 4-215), < ప్రా. చమ్మయర, చమ్మార-, చమ్మారయ- : చర్మకారుడు, ముచ్చి, సం. చర్మకారః.

సంబరి యని శ.ర. పాఠము, సంబళి యని ముద్రిత పాఠము.

2141. **సంబళము** : రూ. సంబడము, బత్తెము (చంద్రా. 3), జీతము (ఆం. భా.), దారి బత్తెము (హంస. 1-226), < ప్రా. సంబలం : పాథేయము, దారిబత్తెము, పా. సంబలం, సం. శంబలమ్.

క. సంబల, సంబళ : దారిబత్తెము, త. చంపళమ్ : జీతము, బత్తెము, మ. చంపళం, శంపళం : జీతము, తు. సంబళ : జీతము, కూలి, తొద. సొబుళ్మ : రోజుకూలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంబళి : చూ. సంబరి (భా.రా.బాల.).

దేశ్యమని శ.ర.

సంబళిక : చూ. సంబెల. తాంబూలాదిక సత్కారము (హంస.1-207).

2142. **సంబవులు** : బహువ., రూ. సంబాళిగలు, సంబువులు, సమ్మాళిగలు, సమ్మళిగెలు. చర్మ నిర్మితమగు పాదరక్షలు. (కు.సం. 6-17, బసవ. పు. 300), < ప్రా. చమ్మపాఉఆ, సం. చర్మపాదుకా.

క. చమ్మాళిగె : తోలుచెప్పు, త. చెమ్మాళి.

2143. **సంబారము** : రూ. సంబారు. ఉప్పు చింతపండులోనగు వేశవారము (భీమ. 1-61, హంస. 1-105), < ప్రా. సంభార- : మసాలా దినుసులు, ద్రవ్యసంచయము, సమూహము, పా. సంభార- : వెంట తీసికొనిపోవునది, భోజన సామగ్రి, సం. సంభారః.

క. చంబార, సంబర, సంబార : పోపుదినుసులు, తు. సంబర, సంబార.

సంబారు : చూ. సంబారము (వై. దీ. 108).

సంబాళిగలు : చూ. సంబవులు (యయా. 1-27).

సంబాళిగలని శ.ర. పాఠము, సంబళికలని ముద్రిత పాఠము.

2144. **సంబుఁడు** : శివుడు (బసవ. పు. 302), < ప్రా. సంభు- : శివుడు, సంబ- : శివుడు, అమాగ. సంబ- : శివుడు, సం. శంభు-, సాంబ-.

క. సంబు.

సంబువులు : చూ. సంబవులు (పండితా. పర్వత. 306).

2145. **సంబెరము** : జలాంజలికై ఇచ్చుజలము (హర. 3-92, 3-93), సంబెరము చూపు : జలాంజలినొసగు (కు. సం. 5-83), < సం. శంబర-: జలము.

జలము అని నిడుదవోలువారు, శ.ర. అను. 96, 'సానుభూతి' యని నన్నెచోడ పదప్రయోగ సూచిక, 365, సూచిక సూచన చింత్యము.

క. సంబర : నీరు.

2146. **సంబెల** : రూ. సంబళిక, సంబెళ. వక్కలాకులతిత్తి, అడపము (పండితా. పర్వత. 351, శివరా. 2-56), ఆకుసంబెల (హంస. 3-51),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

< ప్రా. సంపుడ-, పా. సంపుట-, సం. సంపుటక, సంపుటికా : పెట్టె బుట్ట.

క. సంబళిగె : ముతగల పెట్టె, త. చంపళి : అదపముత్తి.

దేశ్యమని శ.ర.

సంబెళ : చూ. సంబెల (రుక్మాం. 4-35), ఆకు సంబెళ (హంస. 5-142).

సంభ్రమము : చూ. సంబరము (యయా. 3-135).

సమ్మాళిగలు : చూ. సంబవులు (కళా. 2-17).

సమ్మాళిగెలు : చూ. సంబవులు (వేంక. 68).

2147. **సమ్మెట[1]** : రూ. సంపెట.[1] కొరడా, కళ (భీష్మ. 3-234, ద్రో: 3-48, హరిఉ. 1-142) 'సమ్మెటయె చర్మయష్టి' (ఆం. భా. భూ. 22), < ప్రా. చమ్మట్ఠి : చర్మదండము, చర్మమయమగు యష్టి, చమ్మేట్ఠ- : చర్మవేష్టిత పాషాణము, ప్రహరణ విశేషము, అమాగ. చమ్మిట్ఠ : సాముచేయుటలో వాడు ఉపకరణము, చమ్మేఠ : ఆయుధ విశేషము, సం. చర్మయష్టిః.

క. చమటగె, చమటికె, చమటిగె, చమ్మట్టిగె, సమటిగె : సమ్మెట, త. చమిట్టి, మ. చమ్మట్టి : కొరడా.

శింబళి శబ్ద భవమని ఆం. వాచ. 2604, చర్మ పట్టికాశబ్ద సంబంధియని కిట్టెల్, 1507.

సమ్మెట[2] : చూ. సంపెట[2] (భీమనచాటువు).

2148. **సయి-** : రూ. సై., తోడ, చేరిక, సహశబ్దార్థకము. సయిదోడు (నృ. 1-49, వరాహ. 4-13), సయ్యాట : సహక్రీడ (యయా. 3-42), లీల (ఆం. కౌ. 2) సయ్యాటము (కాశీ. 4-103), < ప్రా. సఇస, సహ, సం. స్వ, సహ.

2149. **సయిగ** : చూ. సైగ. హస్తాదులచే అభిప్రాయమును వ్యక్తపఱచుట (వై.దీ. 110), < సం. సంజ్ఞా.

క. సయ్‌గె : సంజ్ఞె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2150. **సయించు** : రూ. సైంచు. రుచించు (ద్వి. భాగ. 3), సహించు (అచ్చ. రా. అయో. 14), < ప్రా. సహ- : సహిష్ణుత, అమాగ. సహఈ, సం. సహ్- : భరించు.

క. సయిసు, సహిసు, త. ఛకి- : సహించు, క్షమించు, భరించు, చకిప్పు : సైచుట, మ. సహిక్క : ఓర్చు, భరించు, క్షమించు, తు. సయిసుని, సహిసుని : ఓర్చు, భరించు, బలపఱుచు.

2151. **సయితము** : రూ. సైతము. కూడ (భా. రా. అయో. 201). 'సయిత మయి' (ద. హిం. శా. 10, పు. 224, క్రీ. శ. 1268), < సం. సహితమ్, అమాగ. ప్రా. సహిఅ, సహియ : యుక్తము, సమన్వితము, పా. సహిత-

2152. **సరకు** : వస్తువు (మౌ. 1- అచ్చ.రా.బాల. 141), సొమ్ము (పండితా. దీక్షా. 56), అమ్మదగిన వస్తువు (హంస. 2-231), < సం. సరక- : కదలుట, బయలుదేరుట, వర్తకులబిడారు.

క. సరకు, సర్కు : క్రయవిక్రయవస్తువులు, త. చరక్కు : వస్తు సామగ్రి, అమ్మకపు దినుసులు, మ. చరక్కు : అమ్మకపు దినుసులు, తు. చరకు, సరకు, కువి. హర్కు : నగలు, ఉపకరణము, పనిముట్టు, సామగ్రి.

దేశ్యమని శ.ర., చూ. **DED**, 1944

2153. **సరగు** : వేగము (సభా. 2-238), < సం. స్రాక్-: వేగముగా, శీఘ్రముగా.

క. సరక్కనె : వేగముగా, త. చరక్క : త్వరితగతి.

cf. **DED**, 1943.

2154. **సరడు** : రూ. సరుదు. సమభాగముగాపంచు (పరమ. 4-236), చూ. సరసు. దేశ్యమని శ.ర.

2155. **సరమ** : రూ. సెమము. శ్రమ. సరమగొను : శ్రమపడు (రామా. 7), < సం. శ్రమ-, అమాగ. పా. ప్రా. సమ-: ఖేదము, ఆయాసము, పరిశ్రమ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. సవ, మ. చిరమం.

సరము[1] : చూ. సొరము. ముక్కుగాలి (ఉ.హరి. 3-120).

2156. సరము[2] : బాణము (పురుషోత్తమకవీయము, 131, ఆం.వాచ. 2606), < ప్రా. సర-: బాణము, అమాగ. పా. సర-, సం. శరః.

క. సర, మ. చరం.

2157. సరస : ప్రాంతము (పండితా. పర్వత. 288), చేరువ (ఉ హరి. 6-65), వెనుక (భాగ. 10, పూ. 154), < ప్రా. సరిస : తుల్యము, సమానము, అప. అమాగ. జైమహా. జైశౌ. పా. శౌ. సరిస : పోలిక, సదృశము, సం. సదృశ-.

క. సరిస : సమత, సామ్యము.

ఇది దేశ్యమను ఆంధ్ర నిఘంటువుల అంచనా చింత్యము.

2158. సరసు : రూ. సరుసు. చాలని వస్తువునైనను చాలిన వస్తువునైనను అందఱకు పంచిపెట్టు (సారంగ. 2-153), సరసెడువాడు : సరుదు నతడు (త్రివర్గ. పు. 137), < ప్రా. సరిజ, సరిస : సమానము, అప. అమాగ. జైమహా. జైశౌ. పా. శౌ. సరిస : సమానము, సామ్యము, సం. సదృశ-.

క. సరి : సరిచేయు, క్రమములో నుంచు, సరిస : సరియైనది, సమత, త. చరి : యుక్తము, సదృశము, మ. సరి : సరియైనది, సదృశము, తు. సరి : సదృశము, కొడగు. సరి : సరియయినది.

దేశ్యమని ఆంధ్రనిఘంటువులు, cf. TVB, item No. 1219.

2159. సరి : సమము, సదృశము (ఆది. 3-216, కు. సం. 11-22, భా.రా. యు. 525, శాంతి. 3-95, ఉ. హరి. 6-117, పారి. 1-58), సరిగాపు (సభా. 1-60), < ప్రా. సరి, సరిక్ఖ, సరిజ, సరీఅ, సరిస, సరీస : తుల్యము, అప. సరి, సరిస, అమాగ. సరి, సరిస, సరిసగ, సరిసయ : సదృశము, అవంతీ. సరిచ్ఛ, జైమహా. జైశౌ. సరిస, పా. సదిస, సరిస : పోలిక, పోలుట, మా. శలిశ (మృచ్ఛ.), శాకరీ. సలిచ్ఛ, శౌ. సరిక్ఖ, సరిస, సం. సదృక్, సదృశ-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. సరి, సరు, త. చరి, మ. సరి, తు. సరి, కొడగు. సెరి, తొద. సరి, కుఇ. సర్నా : తిన్నని.

2160. **సరిగ** : రూ. సరిగె. హారము, సూఱుపేటలహారము (ఉ.హరి. 2-171), < సం. సరికా : ముత్యాలహారము, ప్రా. సరిఆ : మాల, సరీ : హారము.

క. సరిగె, సలిగె : స్త్రీలకంఠాభరణము, తు. సరిగె : జలతారుపోగు, సందిదండ.

సరిగె : చూ. సరిగ (పండితా. పర్వత. 341).

సరుదు : చూ. సరదు (ధాతుమాల, 90).

సరును : చూ. సరసు (ధాతుమాల, 90).

2161. **సలగ** : సలగవార (శ. ర.), < ప్రా. సల్లగ : శలాక, బాణము, సం. శల్యక-.

2162. **సలాక** : బంగారులోనగుధాతువు కమ్మి (శ్రీనా. చాటువు, శివలీ. 1-103, కవి సం. పు. 68), < ప్రా. సలాకా, సలాగా, సలాయా, అమాగ. సలాగా, సలాయా, సిలాగా, సిలియా, పా. సలాకా, సం. శలాకా.

క. సలగె, సలాకి, సలాకె : అనుపచువ్వ.

2163. **సలుగు** : ఏదుపంది (మను. 4-37), < ప్రా. సల్లగ, పా. సల్లక : ఏదుపంది, సం. శల్ల, శల్లక, శల్యక.

2164. **సళించు** : దుఃఖించు (నీలా. 2-84), సళింపఁగ (పైది. 2-93), < ప్రా. చల- : చలించు, సం. చల్, చల-.

సళ్లు : చూ. సడలు (ధాతుమాల. 91).

సవడి : చూ. సవళి. సవడికాడు : ఈటెకాడు (కు. సం. 11-39).

2165. **సవతి** : తోడి పెండ్లాము, సపత్ని (ఆది. 2-7, భా. రా. అయో. 60, దశకు. 10-110, కేయూ. 4-192), సవతాలు (ఆసు. 1-205), సవతి కొడుకు (ఆర. 6-298), సవతి తనము (భా. రా. అయో. 131), సవతి తల్లి (ద్వా. 1-76), సవతి పొత్తు (పైది. 1-193), సవతి బిడ్డలు (దశా. 5-55), < ప్రా. సఉత్తీ, సవత్తి, సవత్తిణీ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్తియా, సవత్తీ, అప. సాయత్త, అమాగ. సవత్త : విపక్షి, శత్రువు, సవత్తియా, సవత్తీ, జైమహా. సవత్తీ, పా. సపటీ, సపత్తీ, శౌ. సవత్తీ, సం. సపత్నీ.
క. తు. సపత్ని, సవతి.

2166. **సవతు** : సమానము (నృ. 5-88), సామ్యము (భోజరా. 3-224, జై. 8-164, చిత్ర భా. 3-69), < ప్రా. సవత్తో : శత్రువు, తుల్యుడు, అమాగ. సవత్త- : విపక్షి, ప్రతిస్పర్థి, పా. సపత్త : విరోధి, విరోధము, సం. సపత్న-. సమతా శబ్ద భవమనుట చింత్యము. వివరములకు చూ. 'నన్నయ-అన్య దేశ్యాభాసములు', సాహితి, మార్చి, 1963.

2167. **సవదరించు** : ధరించు, వహించు (ఉ. హరి. 6-252, కాశీ. 4-18), < సం. సావధారణ-.

సవము : చూ. సాము.[2] (ఆం. నా. సం. 61), సవరెయి (పాండు. 5-286), సవసవ : సగముసగము (మను. 5-27).

2168. **సవర** : ఒకానొక కొండజాతి (శృ. ర.), < ప్రా. సవర, సమర, సబర : ఒక అనార్య దేశము, ఆ దేశమునందలి జనులు, అప. సమర, అమాగ. సబర, సబరియా, సబరీ, సవర : ఒకానొక అనార్యజాతి, జైమహా. పా. శౌ. సవర- : ఒకానొక ఆటవిక జాతి.

2169. **సవరము** : రూ. సౌరము. చమర మృగముతోక (పండితా. పర్వత. 436, భోజరా. 5-274, 275, 278, యయా. 1-119), 'గొప్ప సరంబునా కొప్పులో ముడిచేపు' (తాళ్ళ. 4-98), < ప్రా. చమరం, చామరం, అప. చఉరియ, పా. చామరం, సం. చమర-, చామర-.
క. చవర, చవరి, చవురి, చవుల, చౌరి, మ. చవరి : చమరీ మృగము, తు. చవర్.

2170. **సవళి** : రూ. సబడి, సబళము, సబిడీ, సవడి. ఈటె, లోహదండము (కు. సం. 11-109), < ప్రా. సవ్వల, సవ్వలా : ఈటె, సబ్బలం : అస్త్రవిశేషము, అమాగ. సబ్బలం : ఈటె, సం. శర్వలా, సర్వలా : లోహదండము.
క. సబళ, త. చవళమ్, మ. చవళం, తు. సపలియె, సపలె, సపల్యె, సపళె : ఈటెకాడు, జాలరి, సబ్బళు : గడ్డపార, కుఇ. సబలి : గడ్డపార.
సని : చూ. సన్నెము. పైరు (వేంక. 84, నీలా. 2-43).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2171. **సస్సెము** : రూ. ససి. పైరు (ఆం. నా. సం. 70), < ప్రా. సస్సం, సాసం : క్షేత్రగత ధాన్యము, సస్సియ- : కృషీవలుడు, అప. సామ, అమాగ. సస్సం, సాసం : ధాన్యము, పంట, పా. సస్సం : సస్యము, సస్సకాల- : కోతలతతి, సస్సకమ్మ : వ్యవసాయము, సం. సస్య-.

క. ససి : చిన్నమొక్క. ససి, సౌసి : సస్యము, మ. తై : మొలక, తు. తై, దై : మొలక.

2172. **సహారువు** : కూడిక, జూదమునందలి పరిభాష (ఉ. హరి. 3-117), < ప్రా. సహారో : ఆశ్రమము, ఆధారము, ఉపకారము, సం. సహకార-. సమాహార శబ్ద భవమని నిడుదవోలువారు, చూ. శ. ర. అను. 96.

సా-

సా- : చూ. సాము.² అర్ధశరీరము (ఆం. నా. సం. 14), సాంబాలు (సాంబ. 41).

2173. **సాకతము** : అనుగ్రహము (నిర్వ. 9-46), ఊఅడింపు (నృ. 4-107), అనుబంధము (హర. 5-5), < సం. స్వాగతమ్, అమాగ. సాగయ, ప్రా. సాఅదం, సాగయం, మా. శాఅదం, శౌ. సాఅదం.

2174. **సాకిరి** : సాక్షి (తాళ్ల. 10-107), చెయ్యువలసాకిరి (ఆం. నా. సం.), < ప్రా. సక్ఖ- : సాక్ష్యము, సక్ఖి-, సక్ఖిజ్జ : సాక్షిత్వము, అమాగ. సక్ఖ, సక్ఖి, జైమహా. పా. శౌ. సక్ఖి-, మా. శహ్కీ (మృచ్ఛ.) సం. సాక్షి, సాక్ష్య-.

సాక్ + ఇరి < ప్రా. -ఇర : విధి, ఆదర్శకృషి, ధర్మము, స్వభావము. (వరరుచి 4-24), హేమచంద్ర (2-145), ఉదా. గవ్విర : గర్వితుడు, లజ్జిరీ : లజ్జావతి.

క. సక్కి, సాక్కి, తు. సాకి, తొద. సోక్య్, కుఇ. కువి. సాకి.

2175. **సాజము** : సహజము (తాళ్ల. 9-141, ఆం. భా. 1-142), < ప్రా. సహజ- : స్వభావము, సం. సహజ-.

క. సాజ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

